GOVERNMENT OF TAMIL NADU

పదకొండవ తరగతి

HIGHER SECONDARY FIRST YEAR

వాణిజ్యశాస్త్రము

COMMERCE

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

Introduction.indd 1 22-02-2023 10:31:35

Government of Tamil Nadu

First Edition - 2022

Revised Edition - 2023

Reprint - 2024

(Published Under New Syllabus)

Content Creation

State Council of Educational
Research and Training

© SCERT 2022

Printing & Publishing

Tamil NaduTextbook and Educational
Services Corporation

www.textbooksonline.tn.nic.in

Introduction.indd 2 22-02-2023 10:31:35

విషయసూచిక

వాణిజ్యశాస్త్రము

భాగం	అధ్యాయము	పాఠ్యశీర్షిక	పుట సంఖ్య	నెల
భాగం I వ్యాపార ప్రాథమిక అంశాలు	1	**భారత ఉపఖండంలోని వాణిజ్యం చారిత్రక నేపథ్యం** 1.01 పరిచయం 1.02 వస్తుమార్పిడి విధానం 1.03 వాణిజ్యం అడ్డంకులు (ఆటంకాలు) (అవరోదాలు) 1.04 వాణిజ్య అడ్డంకులు మరియు వాటిని తొలగించే మార్గాలు	01	జూన్
	2	**వ్యాపార లక్ష్యాలు** 2.01 పరిచయం 2.02 ఆర్థిక కార్యకలాపాల రకాలు 2.03 వ్యాపారం యొక్క లక్షణాలు 2.04 వ్యాపార – లక్ష్యాలు	10	జూన్
	3	**వ్యాపార కార్యకలాపాల వర్గీకరణ** 3.01 పరిశ్రమ 3.02 వాణిజ్యం 3.03 వర్తకం	17	జూన్
భాగం II వ్యాపార సంస్థల రకాలు	4	**ఏక స్వామ్య వ్యాపారం** 4.01 పరిచయం 4.02 సొంత వ్యాపారి నిర్వచనము 4.03 లక్షణాలు 4.04 ప్రయోజనాలు మరియు లోపాలు	23	జూన్
	5	**సమిష్టి హిందూ కుటుంబం మరియు భాగస్వామ్యం** 5.01 సమిష్టి హిందూ కుటుంబం పరిచయం 5.02 భాగస్వామ్యం – అర్థం, నిర్వచనం 5.03 భాగస్వామ్య ఒప్పందం అందులోని అంశాలు 5.04 భాగస్తుల హక్కులు మరియు విధులు 5.05 భాగస్తులలోని రకాలు 5.06 నమోదు చేయు విధానం 5.07 భాగస్వామ్యాన్ని నమోదు చేయకపోవడం వలన కలిగే దుష్పరిణామాలు 5.08 భాగస్వామ్యం రద్దు	30	జూన్
	6	**జాయింట్ స్టాక్ కంపెనీ** 6.01 కంపెనీ యొక్క అర్థం మరియు నిర్వచనం 6.02 కంపెనీల రకాలు 6.03 సంస్థాపన పత్రం 6.04 నియమావళి 6.05 పరిచయ పత్రం	47	జూలై

Introduction.indd 3 22-02-2023 10:31:35

	7	**సహకార సంస్థ** 7.01 అర్థం మరియు నిర్వచనం 7.02 సహకార సంఘ సూత్రాలు 7.03 సహకార సంఘం లక్షణాలు 7.04 ప్రయోజనాలు మరియు లోపాలు 7.05 సహకార సంఘాల రకాలు	60	జూలై
	8	**బహుళ జాతీయ సంస్థలు (MNCs)** 8.01 బహుళ జాతీయ సంస్థల అర్థం మరియు నిర్వచనం 8.02 ప్రయోజనాలు మరియు లోపాలు 8.03 MNC ల ఉదాహరణలు	70	జూలై
	9	**ప్రభుత్వరంగ సంస్థ** 9.01 డిపార్ట్‌మెంటల్ అండర్‌టేకింగ్ యొక్క అర్థం మరియు లక్షణాలు 9.02 ప్రయోజనాలు మరియు లోపాలు 9.03 పబ్లిక్ కార్పొరేషన్ యొక్క అర్థం మరియు లక్షణాలు 9.04 ప్రయోజనాలు మరియు లోపాలు 9.05 ప్రభుత్వ కంపెనీ యొక్క అర్థం మరియు లక్షణాలు 9.06 ప్రయోజనాలు మరియు లోపాలు	76	జూలై
భాగం III సేవ వ్యాపారం - I	10	**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** 10.01 సేవా వ్యాపారంపై అధ్యయనం అవసరం 10.02 బ్యాంకింగ్ సేవ 10.03 భారతదేశంలో బ్యాంకుల చారిత్రక అభివృద్ధి 10.04 బ్యాంక్ నిర్వచనం 10.05 సెంట్రల్ బ్యాంక్ నిర్వచనం 10.06 ఆర్బిఐ యొక్క మూలం 10.07 ఆర్బిఐ యొక్క సంస్థాగత నిర్మాణం 10.08 ఆర్‌బిఐ విధులు	86	జూలై
	11	**బ్యాంకుల రకాలు** 11.01 పరిచయం 11.02 బ్యాంకుల రకాలు	97	ఆగస్టు
	12	**వాణిజ్య బ్యాంకుల విధులు** 12.01 ప్రాథమిక విధులు 12.02 ద్వితీయ విదులు 12.03 వైవిధ్యభరితమైన బ్యాంకింగ్ విదులు 12.04 ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ విధులు 12.05 సంపూర్ణతలో అన్ని వాణిజ్య బ్యాంకుల విదులు	106	ఆగస్టు
	13	**గిడ్డంగీకరణ** 13.01 గిడ్డంగి మరియు గిడ్డంగీకరణ యొక్క అర్థం 13.02 గిడ్డంగులు మరియు గిడ్డంగీకరణ మధ్యతేడాలు 13.03 గిడ్డంగుల రకాలు 13.04 గిడ్డంగులు యొక్క విధులు 13.05 గిడ్డంగుల ప్రయోజనాలు మరియు లోపాలు 13.06 గిడ్డంగి పత్రాలు 13.07 భారతదేశంలో గిడ్డంగి	118	ఆగస్టు

Introduction.indd 4 22-02-2023 10:31:35

	14	**రవాణా** 14.01 రావాణా యొక్క అర్థం మరియు నిర్వచనం 14.02 రవాణా రకాలు 14.03 రవాణా ఇటీవలి ధోరణులు 14.04 రవాణాలో ఉపయోగించే పత్రాలు 14.05 కామన్ క్యారియర్	127	ఆగస్టు
	15	**భీమా** 15.01 భీమా యొక్క అర్థం మరియు నిర్వచనం 15.02 భీమా సూత్రాలు 15.03 భీమా రకాలు 15.04 ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా	139	ఆగస్టు
భాగం IV **సేవా వ్యాపారము - II**	16	**భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న సేవా వ్యాపారములు** 16.01 ప్రాంచైజింగ్ 16.02 ఫ్యాక్టరింగ్ 16.03 లాజస్టిక్ 16.04 అవుట్ సోర్సింగ్ 16.05 ఈ – కామర్స్	152	సెప్టెంబరు
భాగం V **వ్యాపారం యొక్క సామాజిక బాధ్యత మరియు వ్యాపార నీతి - III**	17	**వ్యాపారం యొక్క సామాజిక బాధ్యత** 17.01 సామాజిక బాధ్యత భావనం 17.02 సామాజిక బాధ్యత అవసరం 17.03 సామాజిక బాధ్యత కొరకు పర మరియు వ్యతిరేక వాదనలు 17.04 సామాజిక బాధ్యత రకాలు	168	సెప్టెంబరు
	18	**వ్యాపార నీతి మరియు కార్పొరేట్ పరిపాలన** 18.01 వ్యాపారము యొక్క నైతిక భావనము 18.02 వ్యాపారములోని ముఖ్య నైతిక అంశాలు 18.03 వ్యాపార నైతిక నియమావళి 18.04 కార్పొరేట్ పాలన	178	సెప్టెంబరు
భాగం VI **వ్యాపార ఆర్థికము**	19	**వ్యాపార ఆర్థిక వనరులు** 19.01 వ్యాపార ఆర్థికము యొక్క అర్థం మరియు స్వభావం 19.02 వ్యాపార ఆర్థిక వనరులు 19.03 వ్యాపార ఆర్థికము ఎంపికపై ప్రభావం చూపించే కారకాలు 19.04 పొదుపు – పొదుపు యొక్క ప్రాముఖ్యత 19.05 వ్యక్తిగత పెట్టుబడి మార్గాలు	185	సెప్టెంబరు
	20	**అంతర్జాతీయ ఆర్థికము** 20.01 అంతర్జాతీయ ఆర్థికము 20.02 విదేశీయ ప్రత్యేక్ష పెట్టుబడి మరియు కర్మాగార ఆవిష్కర్తలు 20.03 అంతర్జాతీయ మూలధన మార్కెట్ (సంత) 20.04 ప్రపంచస్థాయి నిల్వ రశీదులు 20.05 అమెరికా డిపాజిట్ రసీదులు 20.06 అంతర్జాతీయ చలామణి మార్పు పత్రములు	199	సెప్టెంబరు

Introduction.indd 5 22-02-2023 10:31:35

	21	**సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు మరియు స్వయం సహాయక సంఘాలు** 21.01 సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు 21.02 సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా సంస్థల పాత్ర మరియు ప్రాముఖ్యత 21.03 భారతదేశ ఆర్థికాభివృద్ధిలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల పాత్ర 21.04 తమిళనాడులోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు 21.05 స్వయం సహాయక సంఘాలు	206	అక్టోబరు
భాగం VII **వర్తకం**	22	**వర్తకం యొక్క రకాలు** 22.01 వర్తకం – అర్థం 22.02 స్వదేశీ వర్తకం యొక్క లక్షణాలు 22.03 విదేశీ వర్తకం – అర్థం	214	అక్టోబరు
	23	**పంపిణీ మార్గాలు** 23.01 పంపిణీ మార్గాలు – అర్థం 23.02 పంపిణీ మార్గాల రకాలు 23.03 పంపిణీ మార్గాన్ని నిర్ణయించే కారకాలు 23.04 మధ్యవర్తులు 23.05 వర్తక ఏజెంట్లు లేదా ఏజెంట్ మధ్యవర్తులు రకాలు 23.06 టోకు వర్తకులు 23.07 టోకు వర్తకుల లక్షణాలు 23.08 చిల్లర వర్తకులు – అర్థం 23.09 చిల్లర వర్తకుల లక్షణాలు 23.10 టోకు వర్తకులు మరియు చిల్లర వర్తకుల మధ్య వ్యత్యాసం	219	అక్టోబరు
	24	**చిల్లర వర్తకం** 24.01 పరిచయం 24.02 చిల్లర వర్తక వ్యవస్థల రకాలు	233	అక్టోబరు
భాగం VIII **అంతర్జాతీయ వర్తకం**	25	**అంతర్జాతీయ వర్తకం** 25.01 అంతర్జాతీయ వర్తక స్వభావం 25.02 అంతర్జాతీయ వర్తక అంతర్జాతీయ వర్తకం యొక్క భావన, అర్థం మరియు నిర్వచనం 25.03 అంతర్జాతీయ వర్తకాన్ని నిర్వహించే విధానం 25.04 అంతర్జాతీయ వర్తక యొక్క లక్షణాలు 25.05 అంతర్జాతీయ వర్తకం యొక్క ప్రాముఖ్యత 25.06 స్వదేశీ వర్తకం మరియు అంతర్జాతీయ (విదేశీ) వర్తకం మధ్య తేడాలు 25.07 అంతర్జాతీయ వర్తక రకాల 25.08 అంతర్జాతీయ వర్తకం యొక్క ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు	244	అక్టోబరు
	26	**ఎగుమతి మరియు దిగుమతి విధానాలు** 26.01 ఎగుమతి వర్తకం 26.02 దిగుమతి వర్తకం	255	నవంబరు

Introduction.indd 6 22-02-2023 10:31:35

	27	**అంతర్జాతీయ వర్తకంలో సమన్వయకర్తలు** 27.01 ప్రపంచ వర్తక సంస్థ (WTO) 27.02 ప్రపంచ బ్యాంకు 27.03 అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) 27.04 దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సంఘం (SAARC)	276	నవంబరు
	28	**వర్తకపుశేషం మరియు చెల్లింపుల శేషం** 28.01 చెల్లింపు సమతుల్యత (BOP) 28.02 వ్యాపార శేషం (BOT)	286	నవంబరు
భాగం IX భారతదేశ ఒప్పంద చట్టం	29	**ఒప్పందము యొక్క అంశాలు** 29.01 అర్థము మరియు నిర్వచనము 29.02 క్రమబద్ధమైన ఒప్పందపు అంశాలు 29.03 ఒప్పందముల వర్గీకరణం– ఒప్పందముల రకాలు	291	నవంబరు
	30	**ఒప్పంద ఆచరణ** 30.01 పరిచయం 30.02 ఒప్పందమును ఎవరు ఆచరించవచ్చును? 30.03 పరస్పర వాగ్దానాలు (సెక్షన్ 2 (f)	298	నవంబరు
	31	**ఒప్పందము రద్దు మరియు ఉల్లంఘన** 31.01 ఒప్పంద రద్దు 31.02 ఒప్పంద ఉల్లంఘన – పరిష్కారాలు	304	డిసెంబర్
భాగం X ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులు	32	**ప్రత్యక్ష పన్నులు** 32.01 పన్ను యొక్క అర్థం 32.02 ఆదాయపు పన్ను	309	డిసెంబర్
	33	**పరోక్ష పన్నులు** 33.01 పరోక్ష పన్ను అర్థం 33.02 వస్తువులు మరియు సేవల పన్ను (GST) – అర్థం 33.03 వస్తువులు మరియు సేవల పన్ను బోర్డు	314	డిసెంబర్

38NEY

E-Book

6LFHJ

Assessment

Introduction.indd 7 22-02-2023 10:31:35

Dear Students!

There is a wonderful treasure on your hands now in the form a text book, which is going to make you a really resourceful and an able person in future. You have to believe it first so that you can develop a multi-dimensional personality in your own self with a thorough knowledge in Commerce.

This is for you to know, how you could make use of the book for the best understanding of various useful and valuable knowledge sources hidden within the text. These tips would certainly make a difference in you while learning the units, lessons and relevant concepts thereof.

Actually the book is divided into 10 Units, 33 Chapters where in there are several sections are written in a student friendly way. An attempt is made here to explain how to use them for a better learning experience.

HOW TO USE THE BOOK

UNITS

The units are broad heading of the book which contains several Chapters in each of them so that you can understand the section specific knowledge in various parts of Commerce Education. This is the usual way of learning. There are three Chapters, for example, in Unit I, which gives you the basic and introductory aspects of Commerce Education. Similarly the remaining Units give you the specialized knowledge on the different Unit headings so required at the level of Eleventh Standard. Omission any unit may lead to loss of knowledge continuity.

CHAPTERS

All the 33 Chapters in the book are a real treasure for one who wants to learn the theory and practice of Commerce today. So you have to look into these chapters as useful, informative and capacity building capsules in any individual student who wants to learn the elements and fundamentals of Commerce. Omission of any Chapter would lead to loss of knowledge in real terms and other related benefits.

SUB-HEADINGS

These headings are given for you to remember the major divisions of a chapter with conceptual clarity and information sequence in an orderly manner so as to arrange your learning method made easy. So you have to learn the subject content of a chapter, mainly based on the 'sub-headings' of a chapter. This is the simple way of learning.

Introduction.indd 8 22-02-2023 10:31:35



This section of the Chapters in general would give you various tips on the present or past events or bits of useful information in the field of Commerce so relevant to the subject matter discussed in a specific Chapter, of course in almost all Chapters.

SUCCESS STORY

This section is an attempt to explain you how some people or organisations have been able to grow from nothing to top today and those who set an example by their way of becoming the role models. You can understand the way of growing and also you can follow such role models for achieving your own future ambition.



Case study

This section is given to test your 'applied knowledge' on the subject matter of a Chapter or Chapters wherein you have to think and analyze about the case and give your best ability to understand the situation and explanation thereof / relevant answers so as to depict yourself as a student with practical knowledge or applied knowledge on the chosen case study.

PROJECT WORK

This is an exercise given to you to do either class work or home work on the chosen theme or subject matter in each chapter or chapters. Commerce Education is required to have practical exposure to various forms of business organizations around the world. Project work will ensure your ability to bring about a solution to present crisis in an organization or give plans for future development of the same.



FOR OWN THINKING

There is an useful section in all chapters for ' your own thinking ' either with some meaning of concepts or practical situation for your understanding. Repeated thinking of these aspects would ensure your ability to understand developments in Commerce and capacity to do your own business in future.



FOR FUTURE LEARNING

This section is attempted to make the students to learn about necessary concepts or section of Commercial knowledge by doing home work or by doing further study through browsing or learning from reference books.

Introduction.indd 9 22-02-2023 10:31:35

KEY TERMS

Students are expected to be thorough about certain concepts which are chapter specific and related to the knowledge dealt in that chapter. This would enable the students to be clear about various concepts which is essential for clarity of thought and able learning about the subject matter.



QUESTIONS

As you are aware of, this section is essential to evaluate your ability to answer specific questions, may be long answer or short answer or fill in the blanks or choosing the correct one from among the multiple-choice of answers. Scoring high marks is an indicator of your knowledge level for higher studies and hence you need to prepare for these questions well in advance to the schedule of examination time-table. You can try to find answers before your teachers direct you to answer them. Prevention is better than cure.



This is an interesting section of many a chapter in the book wherein you can have the learning experience through the online support, using an Android phone with applied QR Code app. You can listen to short lectures or demonstrations by experts or experienced teachers. Of course this is mostly home work or leisure time exercises, unless or otherwise the class teachers wanted to display them in class-rooms during working hours.

GLOSSARY

This is a section ear-marked for your food for thought wherein you can try to understand the major concepts used in the book. This will help you understand the overall subject matter from the collection of terms placed in an order for cross examination of your memory and recalling the meaning of various concepts studied in the book.

We wish you a meaningful and successful learning and at the same time we want to remind you that HARD WORK ALONE LEADS TO COMPLETE SUCCESS.

Team of Authors.

Introduction.indd 10 22-02-2023 10:31:36

SCOPE OF "COMMERCE" EDUCATION

"Commerce" as a field of knowledge is all pervasive in nature. It offers enormous opportunities for higher education and employment both in India and abroad. The scope after higher secondary programme in Commerce is given below:

EDUCATIONAL OPPORTUNITIES

Any of the following Degree Programmes can be pursued by the students both on Regular mode and Distance Education mode.	Any of the following professional courses/ programmes.	Any of the following programmes in India or abroad after a Formal Degree Programme. Anywhere in colleges. Universities or Indian Institute of Management (IIM)	Any of the following professional courses/ programmes after a Formal Degree Programme	Any of the Research Programme after a Formal Post Graduation in Commerce/
• B.Com., Bachelor of Commerce (General) • B.Com., (Hons.) • B.Com., (Accounting & Finance) • B.Com., (Corporate Secretaryship) • B.Com., (Computer Application) • B.Com., (International Business) • B.Com., (Bank Management) • B.B.A., (Bachelor of Business Administration) • B.B.M., (Bachelor of Bank Management) • B.A., (Co-operation) • M.Com., (Master of Commerce – Five year Integrated programmed) • Any Diploma Programme offered by a Standard Institute	• C.A., Chartered Accountant as an Integrated Programme. • CMA(ICWA) • ACS • B.L., Bachelor of Law – Five year Integrated Programme. • B.Com., (LLB) Bachelor of Law – Five year Integrated Programme in India or Abroad • CIMA (Chartered Institute of Management Accountants (UK)) • ACCA (Association of Chartered Certified Accountants (UK)) • CPA (Certified Public Accountant (USA))	• M.Com., Master of Commerce. • M.Com., (Accounting and Finance) • M.Com., (International Business and Banking) • M.Com., (Computer Applications) • M.Com., (Co operative Management) • M.B.A., Master of Business Administration • M.B.A., (Finance) • M.B.A., (Marketing) • M.B.A., (Human Resource Management) • M.B.A., (Advertisement and Salesmanship) • M.B.A., (Hospital Management) • MHRM (Master of Human Resource Management) • MLM (Master Labour Management)	• Chartered Accountancy • Cost and Management Accounting (ICWA) • Associate Company Secretary • Bachelor of Loss (LLB) • Union Public Sercice Commission (UPSC) • Indian Administrative Service (IAS) • Indian Police Service (IPS) • Indian Foreign Service (IFS) • Indian Revenue Service (IRS) • Indian Audit and Account Service (IA&AS) etc.	• M.Phil., (Commerce) Master of Philosophy • Ph.D., (Commerce) Doctor of Philosophy • D.Litt., (Commerce) Doctor of Letters • UGC – National Eligibility Test (NET) • SET – State Eligibility Test • B.Ed., (Bachelor of Education) and followed by M.Ed., (Master of Education) Programmes • Any PG Diploma programme offered by a standard Institute

EMPLOYMENT OPPORTUNITIES

a) For self employment there are a number of Enterpreneurial Development and Training Programmes sponsored by District Industries Centres (DIC) throughout Tamil Nadu. Any Higher Secondary student can approach DIC in their own District Headquarters to train up themselves to start their own Agri-business, small trade, Self Help Group, Departmental stores or any General Mercantile Shop.
b) After gaining a Formal Degree Programme, the commerce graduate can gain access to Bank Finance or Institutional lending for business start-up
c) After Higher Secondary Course, the students can appear for Group IV and after formal degree programme, they can appear for Group I and Group II for Govt Postings through TNPSC/UPSC, including services in police to postal departments, besides bank employees in public sector.
d) Commerce graduates can become Income Tax practitioners and GST consultants with due qualifications.

Introduction.indd 11 22-02-2023 10:31:36

SCOPE ABROAD

The commerce students have a wide range of scope abroad as listed below.

1. The Bachelor Degree holders in commerce can join MBA in any university in developed countries like England. The USA, Australia and so on.
2. The commerce graduates with 'Tally' Accounting package can get employed in any part of world as Accountants in business enterprises.
3. The Master Degree holders in commerce can join Ph.D. Programmes in any foreign University with fellowships abroad.
4. B.Ed/M.Ed/M.Phil/Ph.D holders in commerce can gain teaching jobs abroad both in schools and colleges (This is not only for younger but also those who are retired from service in India)
5. Commerce graduates are permitted by foreign governments to start-up export business ventures in their respective Nations, If their projects are valid.
6. Commerce graduates can become foreign exchange dealers through proper and authorised certification by the respective National Governments in various countries.
7. Commerce graduates can become bank employees abroad after a formal selection by them. Based on required qualification.
8. Commerce graduates have great scope for Management consultancy/Export and Import consultancy/ Clearing and Forwarding agencies/Economic Advisories/ Project consultancies/planning divisions/ share market speculators/security brokers/portfolio advisors/ Insurance advisors/ Advertisement agencies/ Secretariats of Business Tycoons/ Board personnel /Financial Advisors/Associates of Tax consultancies/Treasury Management/Scrap Dealers/ Bullion Trader/ Advisors to various purchase committees.

SCOPE OF AREA OF RESEARCH

- Marketing
- Management
- Finance
- Human Resource Management
- Entrepreneurship
- Retailing
- Supply Chain Mangement
- Logistic Mangement
- Financial Services
- Financial Markets
- Services Industries
- International Business
- Organisational Behaviour
- Digital Marketing
- Taxation



Institute of Chartered Accountants Of India

Introduction.indd 12 22-02-2023 10:31:38

యూనిట్ - I వ్యాపార ప్రాథమిక అంశాలు

అధ్యాయం
1

భారత ఉపఖండంలోని వాణిజ్య చారిత్రక నేపథ్యం
HISTORICAL BACKGROUND OF COMMERCE IN THE SUB-CONTINENT

"வாணிகம் செய்வார்க்கு வாணிகம் பேணிப்
பிறவும் தமபோற் செயின்".

– குறள் 120

Couplet:

The true merchandise of merchants is to guard and do by the things of others as they do by their own.

అభ్యసన లక్ష్యాలు

ఈ అధ్యాయం నేర్చుకొన్న తరువాత, విద్యార్థులు:

i. భారత ఉపఖండంలోని వాణిజ్య చారిత్రక నేపథ్యాన్ని గురించి తెలుసుకోవడం

ii. వాణిజ్యం మరియు వర్తకం యొక్క ఆటంకాలను తెలుసుకోవడం

iii. వస్తుమార్పిడి విధానం లక్షణాల గురించి తెలుసుకోవడం

1.01 పరిచయం

వాణిజ్యం ప్రాచీన కాలం నుండి వాడుకలో ఉంది. ఇది రాజైనా లేదా సాధారణ పౌరుడు అయినా మానవ జీవితంలో అంతర్భాగం అయింది. వాణిజ్యం ఆర్థిక కార్యకలాపంగా అభివృద్ధి చెందింది. వస్తువుల కోసం వస్తువులు మార్పిడి చేస్తారు, దీన్నే మనం వస్తుమార్పిడి విధానం అని అంటాము. పొరుగు గ్రామాలు, నగరాలు, రాష్ట్రాలు మరియు దేశాల మధ్య డబ్బు వంటివి లేనప్పుడు వస్తు మార్పిడి పద్ధతిని పాటించేవారు. వస్తువుల మార్పిడిని సులభతరం చేయడానికి డబ్బు సృష్టించిన తరువాత, అవసరమైన వస్తువుల ద్రవ్య విలువ ప్రకారం వస్తువులు బదిలీ చేయబడింది, (విక్రయించబడ్డాయి) తరువాత, వస్తు మార్పిడి వస్తువులు వాణిజ్యంగా మారినప్పుడు మార్పిడి ఆర్థిక వ్యవస్థ ద్రవ్య ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందింది.

నాగరికత అభివృద్ధి అనేక రాజవంశాల పెరుగుదల మరియు పతనాన్ని చవి చూసినప్పటికీ, వాణిజ్య కార్యకలాపాలు మన దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా విస్తరించింది. తమిళనాడు వాణిజ్యం మరియు వర్తకంలో ప్రధాన పాత్ర పోషించిందని సంగం సాహిత్యం తెలుపుతొంది.

మొత్తం వాణిజ్య కార్యకలాపాలు వస్తు మార్పిడి విధానం నుండి ద్రవ్య వ్యవస్థ మెయిల్– ఆర్డర్ వ్యాపారం అద్దె కొనుగోలు విధానం, వాయిదాల కొనుగోలు విధానం మొదలైన వాటితో బహుముఖ శాస్త్రీయ వ్యవస్థగా ఉద్భవించాయి. సాంకేతికతతో నడిచే సమాజంలో ఈ రోజు మళ్ళీ వాణిజ్య కార్యకలాపాలు ఇ–కామర్స్ ద్వారా నగదు రహిత వ్యవస్థ వైపు వెలుతోంది, అంటే ఆన్‌లైన్ ట్రేడింగ్, మొబైల్ బ్యాంకింగ్ మరియు ఇ మార్కెటింగ్ వంటి ఎలక్ట్రానిక్ మోడ్‌ల ద్వారా వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించబడ్డాయి.

11th_Commerce_Telugu_Chapter 1.indd 1 26-07-2022 14:13:57

ఈ సందర్భంలో, సాధారణంగా దేశంలో ముఖ్యంగా తమిళనాడులో వాణిజ్య విస్తరణ మరియు అభివృద్ధి యొక్క చారిత్రక నేపథ్యాన్ని ఏ విద్యార్థి అయినా నేర్చుకోవడం చాలా ముఖ్యం, ఈ రోజు వాణిజ్యం యొక్క పరిమాణాన్ని నిర్ధారించడానికి ఆటువంటి చరిత్రను వివరించే ప్రయత్నం చేయడం ఈ అధ్యాయంలో జరిగింది.

భారతదేశంలో మొట్టమొదటి వాణిజ్యం చేసినది సింధు లోయ ప్రజలు, వారు 'వర్తకం' అనే' పదాన్ని ఉపయోగించారు. వనియం లేదా వనిపం అనే పదానికి ద్రావిడ బాష మూలం ఉండేది. ప్రారంభంలో తమిళులు తమ ఉత్పత్తులను మరియు వస్తువులను తమ భూములలో ఉత్పత్తి చేసి, వారి మిగులును మార్చుకున్నారు, ఈ విధంగా వర్తకం చేసారు. పురాణానూరు మరియు తిరుక్కురల్ వంటి సంగం సాహిత్యంలో వనిగం' అనే పదాన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అలగర్మలై, పుగలూరు మరియు శ్రీలంకలో లభించిన తమిళ- బ్రాహ్మి శాసనాలు బంగారం, చమురు, నాగలి, వస్త్రం మొదలైన వాటితో వర్తకం చేసినట్లు తెలుస్తున్నది.

సంగం కాలంలో దేశీయ మరియు విదేశీ వాణిజ్యం అభివృద్ధి చెందింది. మధ్యయుగ కాలంలో వ్యాపారం వివిధ ప్రాంతాలను అనుసంధానించడానికి దారి తీసింది. సంగం పని అంటే పెద్ద వ్యాపారాలు, వారి భద్రతా దళాలు, మార్కెట్లు, దుకాణాలు మరియు వ్యాపార సంఘాలను సూచిస్తాయి. పర్వత ప్రాంత ప్రజలు, పశువులు, పాలు మరియు పాల ఉత్పత్తుల కోసం కొండ ప్రజలు తేనె, పండ్లు మరియు దుంపలను మార్చుకున్నారు. పశువులు కొన్నిసార్లు అదే కాలంలో (డబ్బుగా) మారక వస్తువులుగా పనిచేస్తాయి. మార్పిడిలో చాలా వరకు దేశీయ వాణిజ్యంలో ఉప్పును మార్పిడి మాధ్యమంగా (ప్రత్యామ్నాయంగా) ఉపయోగించారు. వరి కొంతకాలంగా ప్రత్యామ్నాయ వస్తువుగా ఉంది. కాబట్టి, వ్యాపారం పరస్పర ఆధారితమైనది. విదేశీ వాణిజ్యంలో వస్తువుల మార్పిడి ప్రయోజనం కోసం నాణేలు తరువాత ఉపయోగించినప్పుడు మార్పిడి వ్యవస్థ అంతర్గతంగా వారి సంబంధాన్ని సుస్థిరం చేసుకుంది.



1453 లో కాన్స్టాంటినోపుల్ నోబుల్ ఒట్టోమన్ సామ్రాజ్యం మరియు బైజాంటైన్ సామ్రాజ్యం పతనం పట్టు మరియు పరిమళ ద్రవ్యాలలో వాణిజ్య మార్గాలను అడ్డుకుంది, అట్లాంటిక్ మహాసముద్రం అంతటా సముద్ర అన్వేషణకు మార్గం సుగమం చేసింది. ఈ చిత్రంలో మీరు తమిళుల సముద్ర మార్గాన్ని చూడవచ్చు.

పాండియా పాలనలో (రాజవంశంలో) వర్తకం మరియు వర్తకులు (Trade and Traders in the Pandiya Dynasty)

వర్తకం మరియు వాణిజ్యం పాండియా రాజవంశానికి చాలా సాధారణం. విదేశీ ప్రయాణికులు, నావికులు మరియు ప్రాచీన చరిత్రకారుల డైరీల నుండి సేకరించిన సమాచారం ప్రకారం పాండ్య రాజ్యంలో వాణిజ్య సంపదను ఎత్తిచూపారు. ఏడెన్, అలెగ్జాండ్రియా, జావా, సుమత్రా మరియు చైనా వంటి హిబ్రూ మరియు లాటిన్ సాహిత్యాలలో పురావస్తు పరిశోధనలు పాండ్య దేశంలో వ్యాపార కేంద్రాలు ఉన్నాయని సూచిస్తున్నాయి. ఈ కాలంలో రాగి, వస్త్రం, ఉప్పు, పువ్వులు, గంధం, చేపలు, వరి, ధాన్యాలు, ముత్యాలు మొదలైనవి వర్తకం జరిగింది. సరుకులను విక్రయించిన స్థలాన్ని వారి కాలంలో 'అంగడి' అని అంటారు. మధురై – కంచిలోని సిలప్పతికారంలోని సెయింట్ కవి ఇళంగో ప్రకారం పగటిపూట మార్కెట్‌ను 'నలంగాడి' మరియు రాత్రిపూట మార్కెట్‌ను 'అల్లంగాడి' అంటారు. అతను మధురైని నిద్రలేని నగరం అని కూడా సూచించారు. దీనిని ద్వంద్వ నగరం అని కూడా పిలుస్తారు. విరామం

11th_Commerce_Telugu_Chapter 1.indd 2 26-07-2022 14:13:57

లేకుండా 24 గంటలూ వ్యాపారం జరిగిందని దీని అర్థం.

ప్రాచీన తమిళనాడులో తీరప్రాంత వాణిజ్యం (Coastal Trade in Ancient Tamil Nadu)

పూంపూహార్ వంటి పెద్ద నగరాల్లో 'మరువరప్పకం (లోతట్టు పట్టణం) మరియు 'పట్టినపక్కం' (తీర పట్టణం) ఉన్నాయి. దుకాణాలు మరియు టోకు వ్యాపారులు ఉన్నారు, ఇక్కడి అనేక రకాల వ్యాపారులు ఒకరినొకరు కలుసుకుంటారు. వివిధ రకాల వస్తువులు మరియు ఆహార వస్తువులు వర్తకం (అమ్మడం లేదా కొనడం) జరిగింది. తొండి, కోర్కై, పూంపుహార్ మరియు ముసిరి ఓడరేవులు ఎగుమతి మరియు దిగుమతులకు ప్రధాన స్థానాలు, చురుకైన వాణిజ్యంలో, తీరప్రాంత ప్రజలు, తీరప్రాంత వాణిజ్యంలో నిమగ్నమై, వారి ఖండాంతర వాణిజ్య సంబంధాలను అభివృద్ధి చేసుకున్నారు. వారు వివిధ రకాల ఫిషింగ్, ముత్యాల వ్యాపారంలో నిమగ్నమయ్యారు, మరియు శంఖాలు, లవణాలు ఉత్పత్తి చేసి ఓడలను నిర్మించారు. 'పడగు', 'తిమిల్', 'తోని', 'అంబు', 'ఒడంపునై' మొదలైన పడవలను దేశీయ వాణిజ్యం కోసం నదులు దాటడానికి ఉపయోగించగా, కలాం, మరకాలం, వంగం, నవై మొదలైనవి విదేశీ వాణిజ్యం కోసం మహాసముద్రాలను దాటడానికి ఉపయోగించారు.

తమిళనాడులోని ముఖ్యమైన ప్రాచీన వాణిజ్య కేంద్రాలు :

1. అలగంకుళం (అందమైన చెరువు), రామనాధపురం
2. మైలార్పాన్ (మైలాపూర్, చెన్నై సమీపంలో)
3. కేబ్రిస్ (కవేరిపుంపట్టినం)
4. పోడ్యూక్ లేదా పోడ్యూస్ (అరికమేడు, పుదుచ్చేరి)
5. సోప్తనా (మరకనం)
6. నికం (నాగపట్నం)
7. పెరియపట్టణం
8. కాయలపట్టినం
9. కొల్చి (కోర్కై)
10. కోమరి (కన్యాకుమారి)

ప్రాచీన తమిళనాడు వాణిజ్యంలో ప్రభుత్వ పాత్ర (Role of the Government during Ancient Tamil Nadu)

వ్యాపార వ్యవహారాలు జరిపిన విదేశీయులను యవనార్లు అని పిలుస్తారు. తమిళంతో వర్తకం చేసే అరబ్బులను 'జోనగర్' అని పిలిచేవారు. ప్రభుత్వ సాయంతో వివిధ భాషలు మాట్లాడే అధునాతన విదేశీయులకు కవిరిపూంపట్టినామ్ నగరం ఒక సమావేశ ప్రదేశంగా మారినట్లు పట్టిపాలెంలో పేర్కొనబడింది.

పన్నుల వసూలు వాణిజ్య మరియు పరిపాలన యంత్రాంగం ఉండడానికి తగిన మౌలిక సదుపాయాలు అనే రెండు అంశాలకు సంబంధించి వాణిజ్యంలో ప్రభుత్వ పాత్ర ఉంది. సంగం కాలంలో, ప్రధాన వాణిజ్య మార్గాలు పశ్చిమ కనుమల మీదుగా దట్టమైన అడవిలో ఒక రహదారి నిర్మించబడింది. ఈ వాణిజ్య మార్గాల్లోని వ్యాపారులు, యాత్రికులను దొంగలు మరియు వన్యప్రాణుల నుండి ప్రభుత్వం రక్షించింది. పెరువాలి అని పిలువబడే ప్రధాన రహదారులు ఉపరితల రవాణా కోసం నిర్మించబడింది. విదేశీ వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి

అలంబరాయ్



స్థానం : కాంచీపురం జిల్లాలోని మధురాంతకం నుండి దక్షిణంగా 20 కి.మీ. దూరంలో ఉంది.

ప్రాముఖ్యత : ఇది వాణిజ్యానికి సంపన్నమైన ప్రదేశం

11th_Commerce_Telugu_Chapter 1.indd 3 26-07-2022 14:13:57

ఓడరేవులు, లైట్‌హౌస్‌లు, గిడ్డంగి మొదలైన షిప్పింగ్ కోసం ప్రభుత్వం విస్తరించిన మౌలిక సదుపాయాలతో ఇలాంటి అనేక ఓడరేవులను సంగం కాలంలో అభివృద్ధి చేశారు. చోళుల కాలంలో, 'కావేరి పూంపట్టినం' తూర్పు తీరంలో 'నాగపట్నం' మరక్కనం మరియు అరిక్కమేడు వద్ద ఒక ప్రధాన ఓడరేవు మరియు చిన్న ఓడరేవులు. అదేవిధంగా పాండ్యుల కాలంలో విదేశీ వాణిజ్యం కోసం కోర్కై, సాలియూర్, కాయలపట్టణం, మరుంగపూర్ పట్టణం మరియు కుమారి ప్రముఖ ప్రదేశాలను అభివృద్ధి చేశారు. టోల్‌లను (సుంకం) సేకరించడానికి రహదారులు మరియు ఓడరేవులలో తనిఖీ కేంద్రా (చెక్ పోస్టు)లను ఏర్పాటు చేసారు.

వ్యాపారంలో కౌటిల్యుని పాత్ర (Contribution of 'Kautilya' to Trade)

కౌటిల్యుని అర్థశాస్త్రం ఉత్తర భారతదేశంలో మౌర్యుల కాలం నాటి ఆర్థిక పరిస్థితిని వివరిస్తుంది. దీని ద్వారా మీరు 2000 సంవత్సరాల క్రితం మార్కెటింగ్ విదానాలను తెలుసుకోవచ్చు. మధ్యయుగంలో వ్యాపారం ఒకే చోట కేంద్రీకృతమై ఉందని కౌటిల్యుడు తెలిపాడు. ఉత్పత్తి చేసిన వస్తువులన్నీ ప్రభుత్వం పేర్కొన్న ప్రదేశంలో అమ్మకానికి తీసుకురాబడతాయి. నగరానికి తీసుకువచ్చిన వస్తువులపై సుంకాలను విధించింది మరియు సుంకం చెల్లించిన తర్వాత విక్రయించవచ్చు. ప్రభుత్వ వర్తక చీఫ్ కంట్రోలర్లు నిర్ణయించిన ధరలకు విక్రయించడానికి కొంతమంది వ్యాపారులు మాత్రమే వర్తకంలో పాల్గొనడానికి అధికారం పొందారు. వ్యాపారులకు అనుమతించిన లాభం దేశీయ వస్తువులకు 5 శాతం మరియు దిగుమతి చేసుకున్న వస్తువులకు 10 శాతం మధ్య ఉంటుంది. దిగుమతి చేసుకున్న విదేశీ వస్తువులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రోత్సహించబడ్డాయి. ప్రభుత్వం ఖజానా, పన్ను, పరిశ్రమ, వాణిజ్యం, వ్యవసాయం మరియు సహజ వనరులకు ప్రాధాన్యత ఇచ్చింది. అర్థశాస్త్రం సంపద సృష్టికి ప్రాధాన్యతనిచ్చింది. వ్యాపార కార్యకలాపాల ద్వారా ప్రభుత్వం నిర్వహణ మరియు ప్రజల సంక్షేమం రెండింటి మధ్య సమతుల్యతను పాటించాలని ఆయన సూచించారు.

తమిళనాడు తీర ప్రాంతాల్లో ముఖ్యమైన పురాతన వాణిజ్య కేంద్రాలు

1. అలంబరై
2. అలగుంకుళం
3. పూంపుహార్
4. మరక్కణం
5. వాసవసముద్రం
6. మైలాపూర్



వైగైనది

అలగంకుళం

స్థానం : బంగాళాఖాత తూర్పు తీరంలో ఉన్న ఒక గ్రామం – రామనాథపురం జిల్లా. అట్టంకరై – శ్రీలంక సమీపంలో ఉన్న వైగై నది సంగమం.

ప్రాముఖ్యత : మధ్యధరా దేశాల నుండి పెద్ద సంఖ్యలో కుండలు కనుగొనబడ్డాయి. వాలైంటైన్ – 2 రాజ్యం, ఆర్కేడ్ మరియు థియోడోసియస్ –2 కుండల మరియు రోమన్ ఓడ భాగాలు రోమన్ నాణేలు కనుగొనబడ్డాయి. ఈజిప్ట్ నుండి రెండు బంగారు విగ్రహాలు, తమిళ బ్రాహ్మీ మరియు శ్రీలంక బ్రాహ్మీ అక్షరాలు కనుగొనబడ్డాయి. పురావస్తు శాఖ ఎనిమిది తవ్వకాలను నిర్వహించింది మరియు ఇండో-రోమన్ వాణిజ్య సంబంధాన్ని బాహ్య ప్రపంచానికి తీసుకువచ్చింది.

11th_Commerce_Telugu_Chapter 1.indd 4 26-07-2022 14:13:57

ఉత్తర భారతదేశంలో వాణిజ్యం మరియు వర్తకం (Commerce and Trade in North India)

రాజకీయ మార్పులు ఉన్నప్పటికీ భారతదేశం 12వ శతాబ్దం నుండి 16వ శతాబ్దం వరకు అభివృద్ధి చెందింది. బాల్బన్ మొదటి సుల్తాన్. అతను దట్టమైన అడవిలో ఒక మార్గాన్ని ఏర్పరిచాడు మరియు వ్యాపారానికి మార్గం సుగమం చేసాడు. అలౌద్దీన్ ఖిల్జీ వస్తువుల ధరలను తగ్గించడం ద్వారా వ్యాపార వృద్ధిని పెంచడానికి మార్గం సుగమం చేసాడు. అతను పర్షియా నుండి విదేశీ వస్తువుల దిగుమతిని సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించాడు. అరబ్బులు భారతదేశ విదేశీ వాణిజ్యంలో ఆధిపత్యం వహించారు.



పూంపుహార్

పూంపుహార్ తమిళనాడులోని దక్షిణ తీర ప్రాంతంలో ఒక పట్టణం. నగరంలో యూరోపియన్ వలసరాజ్యం మాత్రమే కాకుండా తీరప్రాంతంలోని అనేక ప్రదేశాలకు అంతర్జాతీయ వాణిజ్య కేంద్రాలు ఉన్నాయి. ఇది క్రీస్తుపూర్వం 2వ శతాబ్దం వరకు పూంపుహార్ అని పిలువబడే ప్రదేశం. సముద్రతీర పట్టణం, చోళ సామ్రాజ్యం యొక్క రెండవ రాజధాని, తూర్పు మరియు పడమరల మధ్య అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన కేంద్రం. ఇక్కడి నుండి ఎగుమతి చేసుకున్న ప్రధాన వస్తువు పట్టు. పురాతన ఓడరేవు ధ్వంసం చేయబడింది మరియు ఇప్పుడు పురావస్తు శాస్త్రవేత్తలు 5 కి.మీ. వరకు సముద్రంలో మునిగిపోయినట్లు నివేదించారు. దీనికి కారణం భూమి కోత లేదా సునామీ కారణాలుగా పేర్కొనబడింది.

తమిళులు, గుజరాతీలు వంటి భారతీయ వర్తకులను అణిచివేయాలని వారు ఎన్నడూ ఆలోచించలేదు. సముద్రతీర వాణిజ్యం మార్వాడీలు మరియు గుజరాతీయుల చేతిలో ఉంది. మధ్య మరియు పశ్చిమ ఆసియాలో భూభాగం వాణిజ్యం హిందువులు మరియు ఆఫ్ఘను, ఇరానియన్లు మరియు ఖురాసానీలు అయిన ముల్తానీల చేతిలో ఉంది. సుల్తానేట్ కాలంలో, వెండి మరియు రాగి ఆధారంగా కరెన్సీ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల వాణిజ్యం వృద్ధి చెందింది.

క్వెట్టా, ఖైబర్ పాస్, ఇరాక్ మరియు బుఖారా లతో భూ మార్గం ద్వారా భారతదేశం విదేశీ వాణిజ్యాన్ని నిర్వహించింది. మలబార్, గుజరాత్ వ్యాపారులు మరియు కాలికట్, ఖంబాట్ మరియు మంగుళూరు ఓడరేవులలోని విదేశీ స్థిరనివాసులు ఓడరేవు నగరాల్లో ఒక ప్రధాన వ్యాపార రంగాన్ని నియంత్రించారు.

మూరిష్ యాత్రికుడు గుజరాత్‌లోని గంగానది మైదానం, మాల్వార్ మరియు దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాలలో ఉన్న మార్కెట్ గురించి వివరించాడు. ఢిల్లీ, బొంబాయి, అహ్మదాబాద్, సోనార్, సోనార్‌గూన్, జౌన్‌పూర్ మరియు లాహౌర్ ప్రధాన వాణిజ్య కేంద్రాలు. అభివృద్ధి చెందుతున్న విదేశీ వాణిజ్యం పట్టణాలు మరియు గ్రామాల్లో మార్కెట్ స్థలాన్ని అభివృద్ధి చేయడానికి దారితీసింది. భారతదేశ హస్తకళలు విదేశీ మార్కెట్‌ని ఆదేశించింది. భారతదేశం కాబూల్, అరేబియా, యూరప్, పశ్చిమ ఆసియా మరియు చైనా నుండి గుర్రాలు, ఎండిన పండ్లు, విలువైన రాళ్లు, గాజుసామాన్లు, అధిక నాణ్యత వస్త్రాలు, ముడిపదార్థాలు, పగడాలు, సువాసన గల నూనెలు, వెల్వెట్ మొదలైన వాటిని దిగుమతి చేసుకుంది. భారతీయ ఉత్పత్తులు తూర్పు ఆఫ్రికా, మలయా, చైనా, ఆఫ్ఘనిస్తాన్, మధ్య ఆసియా మరియు పర్షియాకు ఎగుమతి చేయబడ్డాయి. క్వెట్టా, ఖైబర్ పాస్, ఇరాక్ మరియు బుఖారా నుండి వచ్చిన వలసదారులు (ప్రజలు) మలబార్, గుజరాత్, కాలికట్, ఖంబాట్ మరియు మంగళూరులలో స్థిరపడ్డారు మరియు వారి నియంత్రణలో పెద్ద వ్యాపార ప్రపంచాన్ని కలిగి ఉన్నారు.

11th_Commerce_Telugu_Chapter 1.indd 5 26-07-2022 14:13:57

రోమ్, చైనా మరియు ఐరోపాతో వాణిజ్యం (Trade with Rome, China and Europe)

రోమన్ మరియు గ్రీకు వర్తకులు పురాతన చోళ, చేర మరియు పాండ్య రాజులను కలుసుకోవడానికి మరియు వాణిజ్య సంబంధాలను ఏర్పరచుకోవడానికి పురాతన తమిళనాడుకు వచ్చారు. చైనీస్ సాంగ్ రాజవంశం చోళులతో బలమైన వాణిజ్య సంబంధాలను కలిగి ఉంది. చోళులు ఇండోనేషియా మరియు మలేషియాను పాలించిన శ్రీ విజయనగర సామ్రాజ్యాన్ని జయించి స్వాధీనం చేసుకొని చైనాతో తీరప్రాంత వాణిజ్యాన్ని కొనసాగించారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలను చైనాకు చెందిన యువాన్జువాంగ్ కనుగొని తన దేశాన్ని సూచించాడు.

యూరోపియన్ కంపెనీలతో వాణిజ్యం కారణంగా భారతదేశం యొక్క విదేశీ వాణిజ్యం 16 మరియు 18వ శతాబ్దాలలో విపరీతంగా విస్తరించింది. వాస్కోడగామా క్రీస్తుశకం 1496 లో ఐరోపా నుండి కేప్ ఆఫ్ గుడ్ హోప్ మీదుగా భారతదేశానికి వచ్చినప్పుడు, అతను అన్ని కొత్త సముద్ర మార్గాలను కనుగొన్నాడు మరియు నాగరిక ప్రపంచంపై గొప్ప ప్రభావాన్ని చూపాడు. భారతదేశంలో పోర్చుగీసుల రాక తరువాత ఇతర యూరోపియన్ సంఘాల రాకకు మార్గం సుగమం చేసింది. అందువల్ల భారతదేశ తీరప్రాంత వాణిజ్యం యూరోపియన్లపై గుత్తాధిపత్యంగా మారింది.

ఒకానొక సమయంలో, 17వ శతాబ్దం వరకు, భారతదేశ ప్రపంచ వాణిజ్యం 55 శాతంగా ఉంది. 21వ శతాబ్దంలో, ఇది ఇప్పుడు 2 శాతానికి తగ్గింది. భారతదేశానికి వచ్చిన యూరోపియన్ వ్యాపారులు క్రమంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో అనేక మంది రాజులను విభజించే విన్యాసాల ద్వారా పడగొట్టారు. భారతదేశ సముద్ర వాణిజ్యం ద్వారా వారు బలమైన నౌకా శక్తిని పొందారు. కాలక్రమేణా, వాణిజ్య ప్రయోజనాల కోసం వచ్చిన ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రాదేశిక ఆశయంగా మారాయి, ఇది ఇక్కడ బ్రిటిష్ సామ్రాజ్యంగా మారింది. భారతదేశ మొత్తాన్ని వారి పాలనలోనికి తెచ్చారు.

17వ మరియు 18వ శతాబ్దాలలో యూరోపియన్ వాణిజ్యం ఫలితంగా భారతదేశంలో వస్త్రాలు మరియు ఓడల నిర్మాణం ప్రాచుర్యం పొందాయి. బ్రిటిష్ వారు క్రమంగా భారతీయ భూభాగాలలో యువరాజుల ఆదేశాలను రద్దు చేశారు. ఆ విధంగా బ్రిటిష్ పాలనలో భారతీయ వస్తువులకు డిమాండ్ తక్కువగా ఉంది. ప్రత్యేకించి, వారు భారతీయ వస్త్రాలు మరియు హస్తకళల వంటి సాంప్రదాయ వస్తువుల ఎగుమతులపై అంక్షలు విధించారు.

1600ల ప్రారంభం నుండి 19వ శతాబ్దం వరకు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆసియా అంతటా తమ వాణిజ్యాన్ని విస్తరించింది. ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రారంభంలో లాభాలను ఆర్జించడమే లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, వారి ఏకైక దృష్టి వాణిజ్యాన్ని స్థాపించడంపై దృష్టి పెట్టింది. ఆసియా పసిఫిక్ అంతటా గుత్తాధిపత్తులుగా మారారు మరియు బ్రిటిష్ వలస సామ్రాజ్యవాదం యొక్క పూర్తి సమయం ఏజెంట్లుగా మారారు.

1.02 వస్తుమార్పిడి విధానం (Barter System)

డబ్బు ఆవిష్కరణకు ముందు వస్తువుల కోసం వస్తువులు మార్పిడి చేశారు. దిగువ పేర్కొన్న కొన్ని షరతులపై వస్తుమార్పిడి విధానం అమలవుతుంది.

1. వ్యాపారం జరగడానికి ప్రతి ఒక్కరూ తమకు అవసరమైన దానికంటే ఎక్కువ సరుకులను మిగులు నిల్వలలో ఉండాలి.
2. కొనుగోలుదారులు మరియు అమ్మకందారులు ఇద్దరికీ ఒకరికొకరికి వస్తువులు అవసరం ఉండాలి.
3. కొనుగోలుదారు మరియు విక్రేత మార్పిడిని ప్రభావితం చేయడానికి వ్యక్తిగతంగా కలవాలి.

వస్తుమార్పిడి విధానంలో వర్తకానికి ఆటంకాలు (Constraints in Barter System)

వస్తుమార్పిడి అనేది డబ్బు ప్రమేయం లేకుండా ఒక వస్తువుకు బదులు మరొక వస్తువును ఇవ్వడం దిగువ వివరించిన విధంగా వాణిజ్యం సజావుగా సాగడానికి ఇది కొన్ని అవరోదాలున్నాయి.

11th_Commerce_Telugu_Chapter 1.indd 6 26-07-2022 14:13:57

1. ఇద్దరి అవసరాల మధ్య సమ్మతి లేకపోవడం

రెండింటిలో మొదటిదాని యొక్క మిగులు రండవదాని అవసరానికి మరియు రెండవదాని మిగులు మొదటిదాని అవసరానికి అనుగుణంగా ఉండాలి. లేదంటే మార్పిడి జరగదు. (మిగులు ఉన్న ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు కలిగి ఉన్న వస్తువులకు గిరాకీ ఉంటే తప్ప మార్పిడి సాధ్యం కాదు.) ఉదాహరణకు A లో మిగులు వేరుశెనగ మరియు B లో మిగులు బియ్యం కలిగి ఉంటాయి. ఈ సందర్భంలో A కి B కలిగి ఉన్న బియ్యం అవసరం కావాలి, ఎందుకంటే రెండోది A కలిగి వేరుశెనగ అవసరం. ఈ "యాదృచ్ఛికాలు" లేకుండా, మార్పిడి జరగదు.

2. వస్తువు విలువ కట్టడానికి సరైన విధానం లేకపోవడం

ప్రతి వస్తువును మూల్యాంకనం చేయడానికి సాధారణంగా ఆమోదయోగ్యమైన విధానం లేకపోవడం వల్ల వస్తు మార్పిడి విధానం ద్వారా మార్పిడి చేసిన వస్తువుల విలువను నిర్ణయించడం సాధ్యం కాదు. ఆమోదయోగ్యమైన మార్పిడి మాధ్యమం లేనప్పుడు అన్ని వస్తువుల విలువలను సరిపోల్చడం కష్టం.

3. తయారీదారు మరియు వినియోగదారుల మధ్య ప్రత్యక్ష సబంధం లేకపోవడం

వస్తువుల కోసం వస్తువులను మార్పిడి చేయడానికి కొనుగోలుదారులు మరియు విక్రేతలు అనేక సదర్భాలలో ముఖాముఖీ కలవడం సాధ్యం కాదు. ఇది ఆచరణలో మార్పిడి ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది.

4. మిగులు నిల్వ లేకపోవడం

మార్పిడి విధానంలో తగినంత సరుకు నిల్వ లేనట్లయితే, వ్యాపారం జరగడానికి వీలు లేదు. కొనుగోలుదారులు మరియు విక్రేతలకు మిగులు లేనప్పుడు మార్పిడి సాధ్యం కాదు.

డబ్బు ఆవిష్కరణ (సృష్టి)

పైన పేర్కొన్న అన్ని అడ్డంకులను తొలగించడానికి డబ్బు అనేదాన్ని ఆవిష్కరించడం మార్పిడి కోసం ఒక ప్రమాణంగా మారింది. వస్తువులను ఉత్పత్తి స్థలం నుండి వినియోగ ప్రదేశానికి చేరడానికి స్థలం, సమయం, రిస్క్ మరియు మేధో, ఆర్థికంతో సహా అన్ని అడ్డంకులను తొలగించడానికి ఇది సహాయపడింది. ఈ అధ్యాయం యొక్క తరువాతి విభాగాలలో వీటిని వివిధ యంత్రాంగాలు వివరంగా తెలియజేస్తాయి.

1.03 వాణిజ్యం అడ్డంకులు (ఆటంకాలు) (అవరోదాలు) (Hindrances of Commerce)

మానవ అవసరాలకు అనుగుణంగా వస్తువులు మరియు సేవల ఉత్పత్తి చేయడం పరిశ్రమ యొక్క ప్రధాన లక్ష్యం. ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవలు ప్రజలకు చేరాలి. తయారీదారు మరియు వినియోగదారుల మధ్య వాణిజ్యం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ఇద్దరి మధ్య వస్తువులు మరియు సేవల చేరడానికి ఎలాంటి అనుమతి లేదా అడ్డంకి లేకుండా పూర్తయ్యేలా చేయడానికి అనేక రకాల సేవలను అందిస్తుంది. దీని ప్రకారం, వాణిజ్యాన్ని "పారిశ్రామిక ప్రపంచ సభ్యుల మధ్య వస్తువులు మరియు సేవల మార్పిడి కోసం వ్యవస్థీకృత వ్యవస్థ" గా నిర్వచించవచ్చు. ఇది అన్ని రకాల వాణిజ్యం, టోకు, రిటైల్, దిగుమతి, ఎగుమతి మరియు వ్యవస్థాపక సేవలను కలిగి ఉంటుంది. ఇవి బ్యాంకింగ్, రవాణా, గిడ్డంగులు, భీమా మరియు ప్రకటనల వంటి వ్యాపార కార్యకలాపాలకు సహాయపడతాయి.

1.04 వాణిజ్య అడ్డంకులు మరియు వాటిని తొలగించే మార్గాలు (Elimination of Hindrances of Commerce)

వ్యాపారం అన్ని పరిశ్రమలు మరియు వాణిజ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది వస్తువుల ఉత్పత్తి మరియు పంపిణీని సులభతరం చేసేటప్పుడు అనేక అడ్డంకులను తొలగించడానికి మరియు అనేక సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగపడుతుంది. వ్యాపారం ద్వారా తొలగించబడిన వివిధ అడ్డంకులు (అవరోధాలు) క్రింది విధంగా ఉన్నాయి.

11th_Commerce_Telugu_Chapter 1.indd 7 26-07-2022 14:13:58

1. వ్యక్తికి సంబంధించిన ఆటంకం (అవరోధం)

తయారీదారులకు వినియోగదారుల స్థలం (ప్రదేశం) మరియు ముఖం తెలియదు. వినియోగదారుల అభిరుచుల ప్రాధాన్యత మరియు స్థానం చిల్లర వ్యాపారులకి తెలుసు. టోకు వ్యాపారులు, ఏజెంట్లు మరియు చిల్లర వ్యాపారులతో కూడిన మధ్యవర్తుల గొలుసు ఉత్పత్తిదారులు మరియు వినియోగదారుల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తుంది.

2. స్థలానికి సంబంధించిన ఆటంకం

ఉత్పత్తి ఒక ప్రదేశంలో జరుగుతుంది మరియు వినియోగదారు దేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉండవచ్చు. రైలు, వాయు, సముద్రం మరియు భూ రవాణా సరుకులను వినియోగదారులున్న ప్రదేశానికి చేరవేస్తుంది.

3. సమయానికి సంబంధించిన ఆటంకం

వినియోగదారులు డబ్బు, సమయం మరియు కొనుగోలు చేయాలనుకున్నప్పుడు వస్తువులు కావలనుకొంటారు. అటువంటి అవసరాలను ఊహించి వస్తువులు తయారు చేస్తారు. వాటిని వివిధ ప్రాంతీయ కేంద్రాలలోని గిడ్డంగులలో భద్రపరుస్తారు, తద్వారా వాటిని వినియోగదారులకు సకాలంలో పంపిణి చేయవచ్చు.

4. నష్ట ప్రమాదానికి సంబంధించిన ఆటంకం

అగ్ని ప్రమాదం, దొంగతనాలు, వరదలు మరియు ప్రమాదాలు వ్యాపారానికి భారీ నష్టాన్ని కలిగించవచ్చు. భీమా కంపెనీలు అటువంటి నష్టాలను భర్తీ చేయడానికి సహాయపడతాయి.

5. వస్తుపరిజ్ఞానానికి సంబంధించిన ఆటంకం

ప్రకటనలు మరియు కమ్యూనికేషన్ కొత్త ఉత్పత్తుల రాకను మరియు వాటి ఉపయోగాలను ప్రజలకు తెలియజేయడానికి సహాయపడతాయి.

6. ఆర్థికపరమైన ఆటంకం

తయారీదారులు మరియు వ్యాపారులకు అవసరమైన సమయంలో అవసరమైన నిధులు ఉండకపోవచ్చు. బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలు నిధులను అందిస్తాయి మరియు వ్యాపారాన్ని సజావుగా నిర్వహించడానికి నిధులు బదిలీకి సహాయపడతాయి.

ముఖ్యమైన పదాలు

వనగం నల్లంగడి

అల్లంగడి ఆటంకాలు

వస్తుమార్పిడి విధానం

అభ్యాసము

I. సరైన సమాధాన్ని ఎంపిక చేయండి.

1. పాండ్య రాజవంశంలో వస్తువులు విక్రయించే ప్రదేశం _____

   ఎ) అంగడి

   బి) మార్కెట్

   సి) నలంగడి

   డి) అల్లంగాడి

2. స్థలం ఆటంకం _____ ద్వారా తొలగించబడుతుంది.

   ఎ) రవాణా బి) గిడ్డంగి

   సి) విక్రేత డి) భీమా

3. “అర్థశాస్త్రం” ఎవరు వ్రాశారు?

   ఎ) కౌటిల్య

   బి) కంబర్

   సి) తిరువళ్లువర్

   డి) ఎలంగోవాడిగల్

11th_Commerce_Telugu_Chapter 1.indd 8 26-07-2022 14:13:58

4. వర్తకం మరియు వాణిజ్యం _____ రాజవంశానికి సాధారణమైనది.

ఎ) పల్లవ

బి) చోళ

సి) పాండ్య

డి) చేర

5. _____ మొట్టమొదటి సూల్తాన్, దట్టమైన అడవిలో మార్గం సుగమం చేశాడు మరియు వ్యాపారులు, తమ వాణిజ్య యాత్రికుల కోసం ఒక వ్యాపార ప్రదేశం నుండి ఇతర వ్యాపార ప్రదేశాలకు వెళ్లడానికి సహాయం చేశారు.

ఎ) బాల్బన్

బి) వాస్కోడా గామా

సి) అక్బర్

డి) అల్లావుద్దీన్ ఖిల్జీ

జవాబులు

1. ఎ 2. ఎ 3. ఎ 4. సి 5. ఎ

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. వస్తుమార్పిడి విధానం (బార్టర్ వ్యవస్థ) అనగానేమి?
2. నల్లంగడి అనగానేమి?
3. అలంగాడి అనగానేమి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. "వనిగం" అనే పదం యొక్క అర్థాన్ని వివరించండి.
2. మరువరపాక్కం మరియు పట్టినపాక్కం యొక్క అర్థాన్ని పేర్కొనండి.
3. పాండియ రాజ్యం అభివృద్ధి చేసిన ఓడరేవులు (పోర్టులు) ఏవి?

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. వాణిజ్యంలోని ఆటంకాలు ఏవి? (ఏవేని 5)
2. వస్తు మార్పిడి విధానంలోని ఆటంకాలను పేర్కొనండి
3. ప్రాచీన తమిళనాడులో తీర ప్రాంత వాణిజ్యాన్ని క్లుప్తంగా వివరించండి.

11th_Commerce_Telugu_Chapter 1.indd 9 26-07-2022 14:13:58

యూనిట్ - I వ్యాపార ప్రాథమిక అంశాలు

అధ్యాయం **2**

వ్యాపార లక్ష్యాలు
(OBJECTIVES OF BUSINESS)

అభ్యసన లక్ష్యాలు

ఈ అధ్యాయం నేర్చుకొన్న తరువాత, విద్యార్థులు:

i. మానవ కార్యకలాపాల అర్థం మరియు రకాలను తెలుసుకోవడం.
ii. ఆర్థిక కార్యకలాపాలు మరియు ఆర్థికేతర కార్యకలాపాల గురించి తెలుసుకోవడం.
iii. ఉద్యోగం, వృత్తి మరియు వ్యాపారం వంటి ఆర్థిక కార్యకలాపాల రకాలను తెలుకోవడం.
iv. వ్యాపార భావనను అర్థం చేసుకోవడం.
v. వ్యాపార కార్యకలాపాల లక్షణాలను వివరించడం
vi. వ్యాపారం యొక్క లక్ష్యాలను విశ్లేషించడం
vii. వ్యాపారం, వృత్తి మరియు ఉద్యోగాన్ని పోల్చి తెలుసుకోవడం



2.01 పరిచయం

మానవ కార్యకలాపాలు (Human Activities)

మానవ కార్యకలాపాలు ప్రతి వ్యక్తి తన నిజజీవితంలో తన సొంత అవసరాలను, కోర్కెలను సంతృప్తిపపరచుకోవడానికి చేపట్టే చర్యలు. మానవ కార్యకలాపాలను ఆర్థిక కార్యకలాపాలు మరియు ఆర్థికేతర కార్యకలాపాలుగా విభజించవచ్చు. కింది చిత్రం ద్వారా మానవ కార్యకలాపాలను సులభంగా తెలుసుకోవచ్చు.

I. ఆర్థిక కార్యకలాపాలు (Economic Activities)

నగదు సంపాదించే లక్ష్యంతో చేపట్టిన కార్యకలాపాలను ఆర్థిక కార్యకలాపాలు అంటారు.

ఉదాహరణలు:

i. ఉత్పత్తిదారుల ద్వారా వస్తువుల ఉత్పత్తి
ii. టోకు వ్యాపారుల ద్వారా వస్తువుల పంపిణి
iii. చిల్లర వ్యాపారుల ద్వారా వస్తువుల అమ్మకం
iv. వైద్యులు అందించిన వైద్య సలహా
v. చార్టర్డ్ ఆకౌంటెంట్స్ అందించే అకౌటింగ్ సేవలు

II. ఆర్థికేతర కార్యకలాపాలు (Non-Economic Activities)

సామాజిక మరియు మానసిక అవసరాలను తీర్చడానికి చేపట్టిన కార్యకలాపాలను ఆర్థికేతర కార్యకలాపాలు అంటారు. దాని ఉద్దేశం డబ్బు సంపాదించడం కాదు.

11th_Commerce_Telugu_Chapter 2.indd 10 26-07-2022 14:15:13

ఆర్థిక కార్యకలాపాలు మరియు ఆర్థికేతర కార్యకలాపాల మధ్య వ్యత్యాసాలు

ఆర్థిక కార్యకలాపాలు	ఆర్థికేతర కార్యకలాపాలు
1. నిర్వచనం : జీవనోపాధి మరియు ఆర్థిక ప్రయోజనం కోసం అవసరమైన డబ్బు సంపాదించడానికి నిర్వహించే కార్యకలాపాలను ఆర్థిక కార్యకలాపాలు అంటారు. ఉదాహరణ : పండ్ల విక్రేత పండు అమ్మడం.	ఆనందం కోసమే, ప్రేమ, కరుణ (సానుభూతి), మనోభావాలపై ఆధారపడిన కార్యకలాపాలు ఆర్థికేతర కార్యకలాపాలు అంటారు. ఉదాహరణ : తల్లి తన కుటుంబానికి ఆహారాన్ని తయారు చేయడం.
2. ఉద్దేశ్యం : డబ్బు లేదా ఆర్థిక ప్రయోజనమే ఏకైక ఉద్దేశ్యం. ఉదాహరణ : ఒక న్యాయవాది తన వృత్తి చేయడం.	సామాజిక, మానసిక మరియు భావోద్వేగ అవసరాలను తీర్చడానికి తీసుకున్న చర్యలు. ఉదాహరణ : దేవాలయాన్ని సందర్శించడం
3. ద్రవ్య ఆధారంగా కొలుస్తారు. అన్ని ఆర్థిక కార్యకలాపాలను ద్రవ్య విలువ ఆధారంగా కొలవవచ్చు. ఉదాహరణ : డాక్టర్ సంప్రదింపు రుసుము రూ. 500 వసూలు చేయడం	ఆర్థికేతర కార్యకలాపాలను ద్రవ్య పరంగా కొలువలేము. ఆలోచనలు మరియు భావాల వ్యక్తీకరణ మొదలైనవి. ఉదాహరణ : ఒక NGO పేద పిల్లలకు ఉచిత బట్టలు పంపిణీచేయడం.
4. సంబంధం : ఆర్థిక కార్యకలాపాలు సంపద సృష్టికి సంబంధించినవి. ఉదాహరణ : రామ్ తన జీతంలో కొంత భాగాన్ని తన సొంత ఇల్లు కొనడానికి ఆదా చేయడం.	ఆర్థికేతర కార్యకలాపాలు సంపదను సృష్టించవు. ఉదాహరణ : దాన ధర్మాల కోసం విరాళంగా ఇచ్చిన డబ్బును ఖర్చు చేయడం.
5. ఫలితం : అన్ని ఆర్థిక కార్యకలాపాలు వస్తువులు మరియు సేవల ఉత్పత్తి, కొనుగోలు, పంపిణీ మరియు వినియోగానికి కారణమవుతాయి. ఉదాహరణ : నోకియా భారతదేశవ్యాప్తంగా సెల్‌ఫోన్‌లను తయారు చేసి పంపిణీదారుల ద్వారా పంపిణీ చేయడం.	ఆర్థికేతర కార్యకలాపాల అంతిమ ఫలితం చేసి వ్యక్తి యొక్క మానసిక, భావోద్వేగ మరియు మానసిక సంతృప్తి. ఉదాహరణ : సోనా అనాథాశ్రమంలో పిల్లలకు విద్యనందిస్తూ సంతోషిస్తోంది.
6. వ్యవధి: ఆర్థికకార్యకలాపాలు పునరావృతమవుతాయి. వారు జీవనోపాధి కోసం రోజూ చేస్తారు. ఉదాహరణ : కుల్ఫీ ఐస్‌క్రీమ్ విక్రేత ప్రతిరోజు సాయంత్రాలలో విక్రయిస్తాడు.	ఆర్థికేతర కార్యకలాపాలు క్రమం తప్పకుండా చేపట్టకపోవచ్చు. సాధారణంగా అవి ఖాళీ సమయంలో జరుగుతాయి. ఉదాహరణ : శంకర్ తన ఖాళీ సమయంలో అనాథాశ్రమాన్ని సందర్శించడం.
7. ప్రారంభానికి కారణం : మానవ కోరికలు మరియు అవసరాలను తీర్చడానికి ఆర్థిక కార్యకలాపాలు ప్రారంభించబడతాయి.	భావోద్వేగ మనోభావ ఆనందాన్ని అనుభవించడానికి ఆర్థికేతర కార్యకలాపాలు ప్రారంభించబడతాయి.

11th_Commerce_Telugu_Chapter 2.indd 11 26-07-2022 14:15:13

ఉదాహరణలు:

i. ఒక తల్లి తన కుటుంబానికి ఆహారం తయారు చేయడం
ii. పండుగలను (వేడుకలను) జరుపుకోవడం
iii. థియేటర్లలో సినిమాలు చూడటం
iv. ధ్యానం చేయడం

2.02 ఆర్థిక కార్యకలాపాల రకాలు (Types of Economic Activities)

డబ్బు సంపాదించడానికి ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. ప్రజలు సాధారణంగా రోజూ చేసే కార్యకలాపాలను వృత్తులు అంటారు. అటువంటి వృత్తులను ఈ క్రింది విధంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

అ. ఉద్యోగం
ఆ. వృత్తి
ఇ. వ్యాపారం

అ. ఉద్యోగం (Employment)

ఇది ప్రజలు ఇతరుల కోసం పనిచేసి వేతనాలు లేదా జీతాల రూంలో పారితోషికం పొందే వృత్తి. ఇతరులను నియమించుకున్న వ్యక్తిని యజమాని అంటారు. మరియు అతని ద్వారా నియమించబడిన వారిని ఉద్యోగులు అంటారు.

నిర్వహకులు, గుమస్తాలు, బ్యాంక్ అధికారులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైనవారు ఉద్యోగులకు ఉదాహరణలు.

లక్షణాలు (Characteristics)

యజమాని మరియు ఉద్యోగి మధ్య ఒక ఒప్పందం ఉంటుంది. ఉద్యోగి తనకు అప్పగించిన పని ప్రకారం పనిని నిర్వహిస్తాడు. సేవల విలువను అందించినందుకు ఉద్యోగులకు పారితోషికం చెల్లించబడుతుంది. ఉద్యోగి అతడిని నియమించిన సంస్థ నియమాలు మరియు నిబంధనలకు కట్టుబడి ఉండాలి.

బి. వృత్తి (Profession)

ప్రత్యేకమైన చదువు, నైపుణ్యం కలిగిన వృత్తిపరమైన సేవలను అందించడంలో నిమగ్నమయ్యే పనులను వృత్తులు అంటారు. వృత్తి అంటే ఉద్యోగం కంటే ఉన్నతమైనది. ఇది తమ తమ రంగాలలో ప్రతిభావంతులైన (సమర్థులైన) వారికి వృత్తి. ఇది మార్గదర్శికాలు లేదా వృత్తిపరమైన సంస్థలు నిర్దేశించిన ప్రవర్తన నియమాలకు లోబడి వృత్తిపరమైన కార్యకలాపాలను నిర్వర్తిస్తుంది. వృత్తిలో నిమగ్నమైన వారిని నిపుణులు అంటారు మరియు వారు వృత్తిపరమైన రుసుములను వసూలు చేయడం ద్వారా ఆదాయాన్ని పొందుతారు.

లక్షణాలు (Characteristics)

ఒక క్రమబద్ధమైన జ్ఞానం ఉండాలి. సభ్యులు అధికారిక జ్ఞానాన్ని పొందాలి. ఈ నిపుణులు వారిని నియత్రించే సంస్థ యొక్క ప్రవర్తన నియమాలకు అనుగుణంగా పనిచేస్తారు. వృత్తిపరంగా సేవలందించే వ్యక్తుల మనస్సులలో సేవాదృక్పథం ప్రధానమైనదిగా ఉండాలి.

సి. వ్యాపారం (Business)

వ్యాపారం అంటే వస్తుసేవల ఉత్పత్తి, పంపిణీ, కొనుగోలు మరియు అమ్మకం ద్వారా లాభం సంపాదించడానికి క్రమం తప్పకుండా నిర్వహించే ఏదైనా మానవ కార్యకలాపాలను సూచిస్తుంది. వ్యాపార కార్యకలాపాలు వస్తుసేవలను సేకరించటం, ఉత్పత్తి చేయడం లేదా ప్రక్రియకు (ప్రాసెసింగ్‌కు) సంబంధించినవి. వ్యాపారాలు వస్తువులను మధ్యంతర వినియోగం అనగా వినియోగదారుల

వ్యాపారాన్ని "లాభం సంపాదించే ఉద్దేశంతో వస్తువుల అమ్మకం, బదిలీ మరియు మార్పిడికోసం వస్తు సేవలను క్రమం తప్పకుండా ఉత్పత్తి చేయడం లేదా కొనుగోలు చేయడం" అని నిర్వచించవచ్చు.

జేమ్స్ స్టీఫెన్‌సన్ ప్రకారం వ్యాపార "లాభాలను సంపాదించడానికి చేపట్టే ఆర్థిక కార్యకలాపాలు" అని సూచిస్తుంది.

హెచ్.హనీ ప్రకారం, "వస్తువుల కోనుగోలు, అమ్మకం ద్వారా సంపదను సృష్టించడం లేదా సేకరించడంలో నిమగ్నమయ్యే మానవ కార్యకలాపంగా నిర్వచించవచ్చు".

11th_Commerce_Telugu_Chapter 2.indd 12 26-07-2022 14:15:13

తుది వినియోగం కోసం ఉపయోగపడే విధంగా ముడి పదార్థాలను తీసుకురావడం జరుగుతుంది.

వ్యాపార కార్యకలాపాల వర్గీకరణ

వ్యాపార కార్యకలాపాలను పరిమాణం, యాజమాన్యం మరియు విధులు ఆధారంగా వర్గీకరించబడ్డాయి.

1. వ్యాపార పరిమాణం ఆధారంగా కార్యకలాపాలు :

వ్యాపార కార్యకలాపాలు పరిమాణం ఆధారంగా రెండు ప్రధాన వర్గాలుగా వర్గీకరించవచ్చు.

ఎ. చిన్న తరహా వ్యాపారాలు

చిన్న తరహా వ్యాపారులకు తక్కువ మూలధనం అవసరం. వారు తక్కువ సంఖ్యలో కార్మికులను నియమించుకుంటారు మరియు తక్కువ స్థాయిలో వస్తువులను ఉత్పత్తి చేస్తారు. ఉదాహరణ : చేనేత వస్త్రాలు లేదా మర మగ్గాలలో వస్త్రాలు తయారీ.

సాంప్రదాయ చెక్క కవ్వం (చర్నర్) ద్వారా వేరుశనగ, నువ్వులు వంటి విత్తనాల నుండి నూనెను తీయడం.

బి. భారీ వ్యాపారాలు

భారీ వ్యాపారులకు ఎక్కువ మూలధనం అవసరం. వారు పెద్ద సంఖ్యలో కార్మికులను నియమించుకుంటారు. మరియు భారీ ఎత్తున వస్తువులను ఉత్పత్తి చేస్తారు.

ఉదాహరణలు:

(i) పెద్ద వస్త్ర మిల్లులో వస్త్రాల తయారీ, ఉదాహరణ : రేమండ్స్, రామ్‌రాజ్ కాటన్

(ii) చమురు (ఆయిల్) మిల్లులలో చమురు (నూనె) విత్తనాల నుండి తినదగిన నూనెను తీయడం. ఉదాహరణ : సఫోలా, పొద్దుతిరుగుడు

2. యాజమాన్యం ఆధారంగా కార్యకలాపాలు:

వ్యాపార కార్యకలాపాలు యాజమాన్యం ఆధారంగా ప్రధానంగా మూడు వర్గాలుగా విభజించవచ్చు.

ఎ. ప్రైవేట్ సంస్థలు

ప్రభుత్వంచే కాకుండా కొందరి వ్యక్తుల యాజమాన్యం, నిర్వహణ మరియు నియంత్రణలో పని చేసే వ్యాపార సంస్థలను ప్రైవేట్ సంస్థలు అని అంటారు.

(i) సొంత వ్యాపారం. ఉదాహరణ – సుందర్ స్టేషనరీలు

(ii) భాగస్వామ్య సంస్థలు. ఉదాహరణ – రమేష్ బ్రదర్స్

బి. పబ్లిక్ సంస్థలు

ప్రభుత్వం లేదా ప్రభుత్వ అధీకృత ఏజన్సీలు లేదా రెండింటి యాజమాన్యంలో నిర్వహించబడే మరియు నియంత్రించబడే వ్యాపారాలను పబ్లిక్ సంస్థలు అని అంటారు. పబ్లిక్ సంస్థలను అనేక రకాలుగా నిర్వహించవచ్చు.

(i)డిపార్ట్‌మెంటల్ సంస్థలు – పబ్లిక్ వర్క్స్ డిపార్టెమెంట్ (PWD)

(ii)పబ్లిక్ కార్పొరేషన్ – ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ONGC)

(iii)ప్రభుత్వ కంపెనీ – స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ (STC)

సి. సంయుక్తరంగ సంస్థలు (జాయింట్ ఎంట్రప్రైజెస్)

ప్రభుత్వ మరియు ప్రైవేట్ వ్యవస్థాపకులచే స్థాపించిబడి, నిర్వహణ మరియు నియంత్రించబడే వ్యాపారాలను సంయుక్తరంగ సంస్థలు అని చెప్పవచ్చు.

3. విధుల ఆధారంగా కార్యకలాపాలు

వ్యాపార కార్యకలాపాలను విధుల ఆధారంగా రెండు రకాలుగా విభజించవచ్చు.

ఎ. పరిశ్రమ

పరిశ్రమలో వినియోగ వస్తువులను, మూలధన వస్తువులను ఉత్పత్తి చేసే ప్రక్రియకు సంబంధించినది. ఉదాహరణ – రొట్టె, వెన్న, జున్ను, బూట్లు లేదా యంత్రాలు వంటి మూలధన వస్తువులు.

11th_Commerce_Telugu_Chapter 2.indd 13 26-07-2022 14:15:13

బి. వాణిజ్యం

ఇది వస్తువుల ఉత్పత్తిదారులు మరియు వినియోగదారుల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తుంది. వ్యాపారంలో ఎలాంటి అవరోధాలు లేకుండా తయారీదారు నుండి వినియోగదారునికి వస్తువులు సులభంగా చేరడానికి సహాయపడే అన్ని కార్యకలాపాలను వాణిజ్యం చేపడుతుంది.

2.03 వ్యాపారం యొక్క లక్షణాలు (Characteristics of Business)

వ్యాపారానికి ఉండే ముఖ్యమైన లక్షణాలను క్రింది విధంగా పేర్కొనవచ్చు :

i. వస్తువుల ఉత్పత్తి లేదా సమీకరణ

మానవుల కోరికలను సంతృప్తిపరచడానికి వస్తువులను ఉత్పత్తి చేయడం లేదా సమీకరించడం తప్పనిసరి.

ii. అమ్మకం, బదిలీ లేదా మార్పిడి

వస్తుసేవల అమ్మకం లేదా ప్రతిఫలానికి బదిలీ అనేది వ్యాపారానికి అత్యంత అవసరమైన లక్షణం. ఒక వ్యక్తి తన వ్యక్తిగత వినియోగం కోసం వస్త్రాన్ని నేసినప్పుడు, అది వ్యాపారం కాదు. ఎందుకంటే ఇక్కడ బదిలీ లేదా అమ్మకం ఉండదు.

iii. వస్తుసేవలతో సంబంధం

ఉత్పత్తి చేసిన లేదా సేకరించిన వస్తువులు వస్త్రం, పెన్నులు, బ్రష్‌లు, బ్యాగులు మొదలైన వినియోగ వస్తువులు లేదా ప్లాంట్లు మరియు యంత్రాల వంటి

వ్యాపారం, వృత్తి మరియు ఉద్యోగం మధ్య పోలికలు

వ్యాపారం	వృత్తి	ఉద్యోగం
1. పని స్వభావం : సామాన్య ప్రజలకు వస్తువులు మరియు సేవలను అందించడం.	ప్రత్యేక సేవను అందించడం	ఉద్యోగులకు అప్పగించిన పనిని నిర్వహించడం
2. అర్హతలు : కనీస విద్యార్హత అవసరం లేదు.	ఒక నిర్దిష్ట విభాగంలో ప్రత్యేక విద్యార్హత / శిక్షణ పొందడం	కనీస విద్యార్హత తప్పనిసరి
3. మూలధనం : సంస్థ పరిమాణాన్ని బట్టి మూలధన అవసరం.	దీని నిర్వహణకు పరిమిత మూలధనం అవసరం.	మూలధనం అవసరం లేదు.
4. ప్రాథమిక ఉద్దేశ్యం : సమాజం యక్క అవసరాలను తీర్చడం ద్వారా లాభాలను ఆర్జించడం.	సేవ అందించడం	యజమానికి సేవ చేయడం ద్వారా వేతనాలు లేదా జీతం సంపాదించడం
5. ప్రతిఫలం : లాభాలు	వృత్తిపరమైన రుసుములు	జీతం లేదా వేతనాలు
6. రిస్క్ : లాభాలు ఖచ్చితంగా మరియు అనిశ్చతంగా వుంటుంది.	రుసుము ఖచ్చితంగా మరియు స్థిరంగా వుంటుంది.	స్థిర వేతనం / జీతం ప్రమాదం వుండదు.

11th_Commerce_Telugu_Chapter 2.indd 14 26-07-2022 14:15:13

ఉత్పత్తి వస్తువులు కావచ్చు. సేవలలో విద్యుత్, గ్యాస్ లేదా తాగునీటి సరఫరా, రవాణా, బ్యాంకింగ్, బీమా మొదలైన కార్యకలాపాలను సూచిస్తాయి.

iv. వ్యవహారాలు పునరావృతం కావాలి

వ్యక్తిగతంగా కొనుగోలు మరియు అమ్మకం వ్యాపారం కాదు. వ్యాపార కార్యకలాపాలు నిరంతరం కొనసాగాలి. ఉదాహరణకు, ఒక వ్యక్తి తన సొంత ఉపయోగం కోసం ఒక మోటార్‌సైకిల్‌ను కొనుగోలు చేసి, కొంతకాలం తర్వాత లాభమునకు విక్రయిస్తే, అది వ్యాపారం కాదు. వస్తువులను కొనడం మరియు విక్రయించడం వంటి కార్యకలాపాలు కొనసాగుతున్నట్లయితే మాత్రమే అది వ్యాపారంగా పరిగణించబడుతుంది.

v. లాభార్జనే ధ్యేయం

వ్యాపారం యొక్క అతి ముఖ్యమైన లక్షణం లాభార్జన. వ్యాపారం అనేది మానవ జాతి దాని అవసరాలను తీర్చినప్పుడు మరియు దాని ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది. లాభం కోసం ఎక్కువ మంది వ్యక్తులు వ్యాపారం చేస్తారు.

vi. నష్టభయం, అనిశ్చిత పరిస్థితి

వ్యాపారంలో ఆశించే లాభం ఎల్లప్పుడూ అనిశ్చితంగా ఉంటుంది. ఒక వ్యక్తి తన వ్యాపారాన్ని సమర్థవంతంగా నిర్వహించినప్పటికీ లాభం ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, అవి వినియోగదారుల ప్రాధాన్యతలో మార్పు, ముడి పదార్థాల కొరత, రవాణా సమస్యలు, విద్యుత్ కొరత మొదలైనవి. దీని ద్వారా లాభం పొందడం అనిశ్చితం. అందుకే సంక్షోభాన్ని ఎదుర్కొన్నందుకు లాభం పొందడం ప్రతిఫలంగా పరిగణించబడుతుంది. అందువల్ల అన్ని వ్యాపార కార్యకలాపాలు నష్టాలను కలిగి ఉంటాయి.

2.04 వ్యాపార – లక్ష్యాలు (Objectives of Business)

ప్రతి వ్యాపార సంస్థ కొన్ని లక్ష్యాలను కలిగి ఉంటుంది. ఇది కార్యకలాపాలను ప్రారంభించేటట్లు, నియంత్రించేటట్లు చేస్తుంది. పనితీరు మరియు ఫలితాలు వ్యాపార మనుగడ మరియు శ్రేయస్సును నేరుగా ప్రభావితం చేసే ప్రతి అంశానికి లక్ష్యాలు అవసరం. వ్యాపారం యొక్క వివిధ లక్ష్యాలను ఐదు రకాలుగా విభజించవచ్చు.

ఎ) ఆర్థిక లక్ష్యాలు (Economic Objectives)

వ్యాపారం యొక్క ఆర్థిక లక్ష్యాలు అనేది లాభాలను సంపాదించే లక్ష్యాన్ని మరియు లాభాల లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన ఇతర అంశాలను కూడా సూచిస్తాయి. ఇందులో వినియోగదారులను సృష్టించడం, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించడం మరియు మరింత లాభాన్ని పొందడానికి వనరులను పూర్తిగా ఉపయోగించడం వంటి లక్ష్యాలు చాలా ముఖ్యమైనవి.

బి) సామాజిక లక్ష్యాలు (Social Objectives)

వ్యాపారం యొక్క సమాజిక లక్ష్యాలు, సమాజానికి మేలు చేసే విధంగా ఉండాలి. వ్యాపారం తన వనరులను ఉపయోగించడం ద్వారా సమాజంలో పనిచేస్తుంది. కాబట్టి, సమాజం ప్రతిఫలంగా దాని సంక్షేమానికి ఏదైనా ఆశిస్తుంది. సమాజానికి ఇబ్బందులు కలిగించే వ్యాపార కార్యకలాపాలను అనుమతించకూడదు.

సి) సంస్థాగత లక్ష్యాలు (Organizational Objectives)

సంస్థాగత లక్ష్యాలు ఆర్థిక వ్యవస్థలో విస్తరణ మరియు ఆధునీకరణ, వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందించడం, వినియోగదారుని సంతృప్తిపరచడం మొదలైన వాటిని ఒక సంస్థ సాధించాలనుకుంటున్న లక్ష్యాలుగా సూచిస్తుంది.

డి) మానవ లక్ష్యాలు (Human Objectives)

మానవ ఉద్దేశ్యాలు వికలాంగులు, అధికారిక విద్య మరియు శిక్షణ కోల్పోయిన వారి శ్రేయస్సు కొరకు మరియు ఉద్యోగుల అంచనాలను నెరవేర్చడాన్ని సూచిస్తాయి. వ్యాపారం యొక్క మానవ లక్ష్యాలలో ఉద్యోగుల ఆర్థిక శ్రేయస్సు, ఉద్యోగుల సామాజిక మరియు మానసిక సంతృప్తి మరియు మానవ వనరుల అభివృద్ధి ఉండవచ్చు.

11th_Commerce_Telugu_Chapter 2.indd 15 26-07-2022 14:15:13

ఇ) జాతీయ లక్ష్యాలు (National Objectives)

దేశం యొక్క లక్ష్యం తన పౌరుడికి ఉపాధి అవకాశాన్ని కల్పించడం, రాష్ట్ర ఆదాయాన్ని సంపాదించడం, వస్తువులు మరియు సేవల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడం, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం మొదలైనవి. దేశంలోని ఈ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలి. దీనిని వ్యాపారం యొక్క జాతీయ లక్ష్యాలు అని అంటారు.

ముఖ్యమైన పదాలు

మానవ కార్యకలాపాలు
ఆర్థిక కార్యకలాపాలు
ఆర్థికేతర కార్యకలాపాలు
వ్యాపారం
వృత్తి
ఉద్యోగం

4ZY8V

సొంత ఆలోచన కోసం

వైట్‌కాలర్, బ్లూక్ కాలర్, పింక్ కాలర్ ఉద్యోగాలున్నాయని మీకు తెలుసా? వాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి చర్చించండి.

అభ్యాసము

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. వ్యాపారం యొక్క ప్రాథమిక లక్ష్యం
   ఎ. లాభార్జన బి. లాభార్జన కాదు
   సి. ప్రత్యేక నైపుణ్యం డి. పైవి ఏవీ కావు
2. వైద్యుని వృత్తి
   ఎ) ఉద్యోగం బి) వ్యాపారం
   సి) వృత్తి డి) సొంత వ్యాపారం
3. క్రింది వాటిలో వ్యాపార కార్యకలాపం కానిది.
   ఎ) వస్తువులు మరియు సేవల ఉత్పత్తి
   బి) ప్రమాదం (రిస్క్) వుండడం
   సి) వస్తువులు మరియు సేవల అమ్మకం లేదా మార్పిడి
   డి) జీతం లేదా వేతనాలు
4. ప్రేమ మరియు ఆప్యాయతతో లేదా సామాజిక సేవా ఉద్దేశ్యంతో చేపట్టిన కార్యకలాపాలను అంటారు.
   ఎ) ఆర్థిక కార్యకలాపాలు
   బి) ద్రవ్య కార్యకలాపాలు
   సి) ఆర్థికేతర కార్యకలాపాలు
   డి) ఆర్థిక కార్యకలాపాలు

జవాబులు

1. ఎ 2. సి 3. డి 4. సి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. ఆర్థిక కార్యకలాపాలు అనగానేమి?
2. వ్యాపారం అనగానేమి?
3. ఉద్యోగం అనగానేమి?

III. చిన్న సమాధానం ప్రశ్నలు

1. మానవ కార్యకలాపాలు అనగానేమి? వివరించండి.
2. క్రింది వాటికి క్లుప్తంగా సమాధానాలు వ్రాయండి.
   ఎ) వ్యాపారం బి) వృత్తి
3. 'వ్యాపారం' వర్గీకరణను వివరించండి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. వ్యాపారం యొక్క లక్షణాలను వివరించండి (ఏదైనా 5)
2. వ్యాపారం, వృత్తి మరియు ఉద్యోగంతో పోల్చండి (ఏదైనా 5)
3. వ్యాపారం యొక్క ఏదైనా ఐదు లక్ష్యాలను చర్చించండి.

పరిశీలనా గ్రంథాలు

1. Gupta C.B, Business Organization and Management, Sultan Chand & Sons, Education Publishers, New Delhi.
2. Balaji C.D, and Prasad G., Principles of Commerce, Margham Publications, Chennai.
3. Sundar. K 2017, Business Organisation, First Edition, Vijay Nicole Imprints Pvt Ltd., Chennai.

11th_Commerce_Telugu_Chapter 2.indd 16 26-07-2022 14:15:13

యూనిట్ - I వ్యాపార ప్రాథమిక అంశాలు

అధ్యాయం 3

వ్యాపార కార్యకలాపాల వర్గీకరణ
CLASSIFICATION OF BUSINESS ACTIVITIES

பொருள்கருவி காலம் வினையிடனொடு ஐந்தும்
இருள்தீர எண்ணிச் செயல். -குறள் 675

Couplet:
Do an act after a due consideration of the (following) five, viz. money, means, time, execution and place.

అభ్యసన లక్ష్యాలు

ఈ అధ్యాయం నేర్చుకొన్న తరువాత, విద్యార్థులు:

i. వ్యాపార కార్యకలాపాల వర్గీకరణను వివరించడం.
ii. పరిశ్రమ యొక్క అర్థాన్ని అర్థం చేసుకోవడం.
iii. పరిశ్రమలను ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ పరిశ్రమలుగా వర్గీకరించడం.
iv. పరిశ్రమ, వాణిజ్యం మరియు వర్తకాన్ని సరిపోల్చడం.
v. వాణిజ్యంలో సహాయక కార్యకలాపాలను వివరించడం

పరిచయం

ఉత్పత్తిదారులు వినియోగదారుల కోసం నిర్దిష్ట ప్రదేశంలో వస్తువులను ఉత్పత్తి చేస్తారు. తమ వస్తువులను తుది వినియోగదారునికి టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు, డీలర్లు మరియు పంపిణీదారులు, వంటి మధ్యవర్తుల ద్వారా పంపిణీచేస్తారు. వస్తువుల ఉత్పత్తి స్థానం నుండి వినియోగదారుల కేంద్రాల వరకు జరిగే అన్ని కార్యకలాపాలను సమిష్టిగా వ్యాపార కార్యకలాపాలు అని అంటారు. వ్యాపార కార్యకలాపాలను పరిశ్రమ మరియు వాణిజ్యం అనే రెండు రకాలుగా విభజించవచ్చు.

3.01 పరిశ్రమ (Industry)

పరిశ్రమ అనేది సహజ వనరులను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చే ఆర్థిక కార్యకలాపాలను సూచిస్తుంది. ఉత్పాదక కార్యకలాపాలు పరిశ్రమగా సూచించబడుతుంది. పరిశ్రమ అనే పదాన్ని సాధారణంగా యాంత్రిక పరికరాలు మరియు సాంకేతిక నైపుణ్యాలకు సంబంధించిన కార్యకలాపాలను వివరించడానికి ఉపయోగిస్తారు. వీటిలో వస్తు ఉత్పత్తి ప్రక్రియతో పాటు జంతువుల పెంపకం మరియు పెరుగుదలకు సంబంధించిన కార్యకలాపాలు ఉన్నాయి.

పరిశ్రమ అనే పదాన్ని సారూప్య లేదా ఒకే రకమైన వస్తువులను ఉత్పత్తి చేసే సంస్థల సమూహాన్ని సూచించడానికి కూడా ఉపయోగిస్తారు. ఉదాహరణకు, వస్త్ర పరిశ్రమ పత్తి నుండి వస్త్రాలను ఉత్పత్తి చేసే అన్ని ఉత్పత్తి రంగాలను సూచిస్తుంది. అదేవిధంగా, ఎలక్ట్రానిక్ పరిశ్రమలో ఎలక్ట్రానిక్ వస్తువులను ఉత్పత్తి చేసే అన్ని సంస్థలు ఉంటాయి. అలాగే, సాధారణ పరిభాషలో, బ్యాంకింగ్ మరియు భీమా వంటి నిర్దిష్ట సేవలను బ్యాంకింగ్ పరిశ్రమ, భీమా పరిశ్రమ అని అంటారు.

11th_Commerce_Telugu_Chapter 3.indd 17 26-07-2022 14:16:23



పరిశ్రమలలో రకాలు (Kinds of Industries)

పరిశ్రమలను స్థూలంగా రెండు రకాలుగా విభజించవచ్చు.

ఎ) కార్యకలాపాల ఆధారంగా మరియు

బి) పరిమాణం ఆధారంగా

ఎ) కార్యకలాపాల ఆధారంగా (On the Basis of Activities)

పరిశ్రమలను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి 1. ప్రాథమిక పరిశ్రమలు 2. ద్వితీయ పరిశ్రమలు 3. తృతీయ పరిశ్రమలు లేదా సేవా పరిశ్రమలు

1. ప్రాథమిక పరిశ్రమలు (Primary Industries)

ప్రకృతి సహాయంతో వస్తువులను ఉత్పత్తిచేయడాన్ని 'ప్రాథమిక పరిశ్రమలు' అంటారు. ఇది ప్రకృతి సంబంధిత పరిశ్రమ. దీనికి మానవ ప్రయత్నం చాలా తక్కువగా ఉంటుంది. ఉదాహరణకు వ్యవసాయం, అడవుల పెంపకం, చేపలు పట్టడం,



తోటల పెంపకం మొదలైనవి. ఈ పరిశ్రమలను ఈ క్రింది విధంగా విభజించవచ్చు :

(i) ఉద్గ్రహణ పరిశ్రమలు (Extractive Industries)

ప్రకృతి వనరుల నుంచి ముడి పదార్థాలను సేకరించడం లేదా పొందడంలో నిమగ్నమైయ్యే పనులను ఉద్గ్రహణ పరిశ్రమలు అంటారు. ప్రకృతి వనరుల నుంచి తీసిన ప్రాథమిక ముడి పదార్థాలను ఈ పరిశ్రమ పంపిణీ చేస్తుంది. ఈ వస్తువులనుపయోగించి తయారీ పరిశ్రమలు ఉపయోగకరమైన వస్తువులను తయారుచేస్తుంది. వ్యవసాయం, గనుల త్రవ్వకం, పెట్రోలు / సహజ వాయువులు వెలికి తియ్యడం, చేపలు పట్టడం, వేటాడడం లాంటి కార్యకలాపాలు దీని క్రిందికే వస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 3.indd 18 26-07-2022 14:16:24



(ii) ప్రజనన పరిశ్రమలు (Genetic Industries)

మొక్కలను పెంచడం, జంతువులను పెంచి వాటి పునరుత్పత్తి ద్వారా ఆదాయాన్ని పొందడంలో నిమగ్నమయ్యే పనులను 'ప్రజనన పరిశ్రమ'లంటారు. విత్తనాలు, నర్సరీలు, కొళ్ళపెంపక కేంద్రాలు, పశు సంరక్షణ కేంద్రాలు, తేనెటీగలను పెంచే కేంద్రాలు మొదలైనవి దీనికి ఉదాహరణలు.

2. ద్వితీయ పరిశ్రమలు (Secondary Industries)

ఈ పరిశ్రమ ఇప్పటికే ప్రాథమిక దశలో వెలికితీసిన వస్తువులను ఉపయోగించి కొత్త వస్తువులను తయారు చేయడానికి సంబంధించినది. ఈ పరిశ్రమలు అటువంటి వస్తువులను తుది వినియోగానికి లేదా తదుపరి ప్రక్రియ ద్వారా వస్తువులను ఉత్పత్తి చేయడానికి ఇతర పారిశ్రామిక సంస్థలకు ఉపయోగం కోసం తయారు చేస్తారు. ఉదాహరణకు ఇనుము ఖనిజాన్ని తవ్వడం ఒక ప్రాథమిక పరిశ్రమ, అయితే ముడి ఇనుములను తదుపరి ప్రక్రియ ద్వారా ఉక్కును ఉత్పత్తి చేయడం ద్వితీయ పరిశ్రమ, ద్వితీయ పరిశ్రమలను ఈ క్రింది విధంగా విభజించవచ్చు.

(i) ఉత్పాదక పరిశ్రమలు (Manufacturing Industries)

ముడి పదార్థాలు, కొంత వరకు తయారైన వస్తువులను పూర్తి అయిన వస్తువులుగా మార్చడాన్ని ఉత్పాదక పరిశ్రమలు అంటారు. ఈ పరిశ్రమలు ముడి పదార్థాలను వినియోగానికి ఉపయోగపడే వస్తువులుగా తయారు చేస్తుంది. ఉత్పత్తి ప్రక్రియ పద్ధతుల ఆధారంగా దీనిని నాలుగు రకాలుగా విభజించవచ్చు.

ఎ) **విశ్లేషణాత్మక పరిశ్రమ :** ఈ రకమైన పరిశ్రమలలో ప్రాథమిక ముడిపదార్థాల నుండి వేర్వేరు ఉపయోగకర మూలకాలను విడగొడతారు. ఉదాహరణ ముడి పెట్రోలును శుద్ధి చేసే పరిశ్రమ.

బి) **జోడింపు (సింథటిక్) పరిశ్రమ :** రెండు అంతకంటే ఎక్కువ ముడిపదార్థాలను కలిపి ఒక కొత్త వస్తువును తయారు చేస్తారు. ఉదాహరణకు సిమెంట్ పరిశ్రమ ఈ రకమైన పరిశ్రమల వర్గంలోకి వస్తుంది.

సి) **ప్రక్రియాత్మక (ప్రాసెసింగ్) పరిశ్రమలు :** ఈ రకమైన పరిశ్రమలలో వస్తువు తయారీ ఒక దాని తర్వాత మరొకటి వేర్వేరు వరస ప్రక్రియలలో ఉంటుంది. కాగితం, పంచదార తయారీ లాంటివి ఈ రకమైన పరిశ్రమలలోకి వస్తాయి.

డి) **సమీకరించే (ఎసెంబ్లింగ్) పరిశ్రమలు :** ఈ రకమైన పరిశ్రమలలో విడి భాగాలను ఒక కొత్త వస్తువు తయారీ నిమిత్తం సమీకరించడం (ఎసెంబ్లింగ్) జరుగుతుంది. టెలివిజన్ సెట్లు, కంప్యూటర్లు, మోటారు వాహనాల తయారీ ఈ రకమైన పరిశ్రమలకు ఉదాహరణలు.

(ii) నిర్మాణ పరిశ్రమలు (Construction Industries)

ఉత్పాదక పరిశ్రమలలో లభించే సిమెంటు, స్టీలు, ఉద్గ్రహణ పరిశ్రమలలో లభించే కలప లాంటి వస్తువుల నుంచి భవనాలు, వంతెనలు, రోడ్లు మరియు ఆనకట్టలు లాంటి నిర్మాణాలను చేపట్టే పరిశ్రమలను నిర్మాణ పరిశ్రమలు అంటారు.

3. తృతీయ పరిశ్రమలు లేదా సేవా పరిశ్రమలు (Tertiary industries or Service industries)

ఈ రకమైన పరిశ్రమలలో వస్తు తయారీ ఉండదు. బదులుగా సేవలను వారు లాభం కోసం విక్రయిస్తారు. వర్తకం, పరిశ్రమ మరియు వాణిజ్యానికి సేవలందిస్తారు. ఉదాహరణ : సేవా పరిశ్రమలో బ్యాంగింగ్, భీమా, ప్రకటనలు మరియు గిడ్డంగి వంటి వాటికి సంబంధించిన అనుబంద పరిశ్రమలు ఉన్నాయి.

11th_Commerce_Telugu_Chapter 3.indd 19 26-07-2022 14:16:24

ఈ రకమైన పరిశ్రమలు క్రింది విధంగా వర్గీకరించబడ్డాయి.

i. **వ్యక్తిగత సేవ :** వ్యక్తులు మరియు ప్రైవేట్ సంస్థలు తమ సేవలను ఇతరులకు విక్రయించడం అనేది వ్యక్తిగత సేవ క్రిందికి వస్తుంది. ఉదాహరణ : ప్లంబర్లు మరియు పనిమనిషి.

ii. **ప్రజా సేవ :** ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, పోలీసు స్టేషన్లు మరియు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే వారు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రభుత్వం తరపున ప్రజలకు సేవలందిస్తారు.

iii. **పంపిణీ సేవ :** రవాణా, అమ్మకాలు, గిడ్డంగులు, షిప్పింగ్ మొదలైనవి ఈ రకమైన సేవ క్రిందికి వస్తుంది.

iv. **ఆర్థిక సేవ :** బ్యాంకింగ్, ఫ్యాక్టరింగ్, అకౌంటింగ్ మరియు భీమా మొదలైనవి ఈ రకమైన సేవ క్రిందికి వస్తుంది.

v. **క్వాటర్నరీ సేవ :** ఈ రకమైన సేవలను అందించడానికి వృత్తిపరమైన లేదా ప్రత్యేక నైపుణ్యాలు మరియు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించబడతాయి. ఉదా: సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, ఆడిటింగ్, పరిశోధన మరియు అభివృద్ధి మొదలైనవి.

vi. **ప్రత్యేక సేవ :** వినూత్న ఆలోచనను అభివృద్ధి చేయడం, క్రొత్త సాంకేతికతను అభివృద్ధి చేయడం మరియు నిర్దిష్ట సామర్థ్యం వున్న వ్యక్తికి వినూత్న విధానాలను అందజేయడం వంటిది దీని క్రిందికి వస్తుంది. వారి నిర్ణయాలు దేశాలు, అంతర్జాతీయ సమస్యలు మొదలైన వాటిని ప్రభావితం చేస్తాయి.

బి) పరిమాణం ఆధారంగా (On the basis of Size)

పరిశ్రమల పరిమాణం లేదా కార్యకలాపాల స్థాయి ఆధారంగా పరిశ్రమలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

1. సూక్ష్మ పరిశ్రమలు
2. చిన్న పరిశ్రమలు
3. మధ్య తరహా పరిశ్రమలు మరియు
4. భారీ పరిశ్రమలు

3.02 వాణిజ్యం (Commerce)

వస్తువులను ఉత్పత్తి స్థానం నుంచి అంతిమంగా వినియోగించే ప్రదేశానికి చేరవేయడానికి చేపట్టే చర్యలన్నింటినీ వాణిజ్యం అంటారు. ఎవెలిన్ థామస్ ప్రకారం, "వాణిజ్య కార్యకలాపాలు వస్తువుల కొనుగోలు మరియు అమ్మకం, వస్తువుల మార్పిడి మరియు అంతిమ వస్తువుల సహకారంతో వ్యవహరిస్తాయి. వాణిజ్యం అనేది వర్తకం మాత్రమే కాకుండా రవాణా, గిడ్డంగులు, ప్యాకేజింగ్, భీమా, బ్యాంకింగ్ మరియు అమ్మకాల వృద్ధి వంటి ఇతర సేవలను కూడా దీని క్రిందికే వస్తుంది. ఇవి యాదృచ్ఛిక లేదా వాణిజ్యానికి అనుబంధంగా వుండవచ్చు. (మరింత సమాచారం కోసం రెండవ అధ్యాయం చూడండి) వాణిజ్యంలో క్రింది కార్యకలాపాలు ఉంటాయి.

3.03 వర్తకం (Trade)

i) వర్తకం (Trade)

వాణిజ్యంలో ప్రధాన భాగం వర్తకం. వర్తకం అనే పదాన్ని కొనుగోలు, అమ్మకాలను సూచించడానికి ఉపయోగిస్తారు. ఇది ఉత్పత్తియైన వస్తువులు తుది వినియోగదారులకు చేరవేస్తుంది. అందువల్ల కొనుగోలు, అమ్మకాలు చేపట్టే వ్యక్తిని వర్తకుడు అంటారు. వర్తకుడు ఉత్పత్తిదారు, వినియోగదారు మధ్య వ్యక్తి. వర్తకాన్ని స్వదేశీ వర్తకం విదేశీ వర్తకం టోకు వర్తకం, చిల్లర వర్తకంగా విభజించవచ్చు.

ii. రవాణా (Transportation)

ఉత్పత్తి చేసిన వస్తువులు ఉత్పత్తి చేసిన ప్రాంతంలోనే అన్ని వస్తువులు విక్రయించడం సాధ్యం కాదు. రవాణా అనేది దేశవ్యాప్తంగా లేదా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో నివసించే వినియోగదారులకు వాటిని చేరవేసే పనిని చేపడుతుంది. తయారీదారు నుండి వినియోగదారునికి వస్తువులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలించే మాధ్యమాన్ని రవాణా అంటారు.

11th_Commerce_Telugu_Chapter 3.indd 20 26-07-2022 14:16:24

పరిశ్రమ, వాణిజ్యం మరియు వర్తకం మధ్య పోలిక

పరిశ్రమ	వాణిజ్యం	వర్తకం
1.**అర్థం:** ఉపయోగకరమైన ఉత్పత్తుల సంగ్రహణ, పునరుత్పత్తి, మార్పిడి, ప్రక్రియాత్మక మరియు నిర్మాణం.	వస్తువులు మరియు సేవల పంపిణీకి సంబంధించిన కార్యకలాపాలు	వస్తువులు మరియు సేవల కొనుగోలు మరియు అమ్మకం
2. **పరిధి :** ముడి పదార్థాలు, పాక్షికంగా పూర్తి చేసిన ఉత్పత్తులను పూర్తి చేసిన వస్తువులుగా మార్చడం వంటి అన్ని కార్యకలాపాలు ఉంటుంది.	వర్తకం, వర్తకానికి అనుబంద కార్యకలాపాలు ఉంటుంది.	వస్తు సేవల మార్పిడి ఉంటుంది.
3. **మూలధనం :** సాధారణంగా పెద్ద మొత్తంలో మూలధనం అవసరం	తక్కువ మూలధనం అవసరం	సరుకు నిల్వ నిర్వహించడానికి మరియు రుణం మంజూరు చేయడానికి తక్కువ మూలధనం అవసరం
4. **నష్ట భయం :** సాధారణంగా నష్టభయం ఎక్కువ	సాదారణంగా నష్టభయం తక్కువ	నష్ట భయం తక్కువ
5. **విభాగం** ఇది వస్తువులు మరియు సేవల సరఫరా విభాగంను సూచిస్తుంది.	ఇది వస్తు సేవలలో డిమాండ్‌ను సూచిస్తుంది.	ఇది సరఫరా మరియు డిమాండ్ రెండింటినీ సూచిస్తుంది.
6. **ప్రయోజనాల సృష్టి :** ఇది పదార్థాల రూపం లేదా ఆకారాన్ని మార్చడం ద్వారా వినియోగ ప్రయోజనాన్ని సృష్టిస్తుంది.	ఇది ఉత్పత్తిదారుల నుండి వినియోగదారులకు వస్తువులను తరలించడం ద్వారా స్థల ప్రయోజనాన్ని సృష్టిస్తుంది.	ఇది మార్పిడి ద్వారా స్వాధీనతా ప్రయోజనాన్ని మాత్రమే సృష్టిస్తుంది.

iii. బ్యాంకింగ్ (Banking)

నేడు బ్యాంకు లావాదేవీలు లేని వ్యాపారాన్ని ఊహించలేము. వ్యాపారాన్ని ప్రారంభించడానికి లేదా సజావుగా నడపడానికి డబ్బు అవసరం. బ్యాంకులు డబ్బు అందజేస్తాయి. ఆస్తులను సంపాదించడానికి, ముడిసరుకులను కొనుగోలు చేయడానికి మరియు ఇతర ఖర్చులను చెల్లించడానికి నిధులు అందుబాటులో ఉంటే తప్ప వ్యాపార కార్యకలాపాలు నిర్వహించలేము. బ్యాంకు నుంచి అవసరమైన నిధులు పొందవచ్చు. అందువలన, బ్యాంకింగ్ ఆర్థిక సమస్యను అధిగమించడానికి వ్యాపార కార్యకలాపాలకు సహాయం చేస్తుంది.

iv. భీమా (Insurance)

వ్యాపారంలో అనేక నష్టాలు కలిగే అవకాశం వుంది. ప్యాక్టరీ భవనం, యంత్రాలు, పర్నిచర్ మొదలైనవి అగ్ని ప్రమాదం దొంగతనం మరియు ఇతర ప్రమాదాల నుండి రక్షణ కావాలి. సరుకు నిల్వ ఉన్నప్పుడు లేదా రవాణాలో ఉన్నప్పుడు పదార్థాలు మరియు వస్తువులు నష్టానికి గురవుతాయి. ఉద్యోగులు ప్రమాదాలు మరియు వృత్తిపరమైన ప్రమాదాల నుండి రక్షణ కావాలి. అటువంటి సందర్భాల్లో భీమా కవరేజీని అందిస్తుంది. నామమాత్రపు ప్రీమియం చెల్లించినప్పుడు నష్టం లేదా నష్టం మొత్తం మరియు గాయానికి పరిహారం ఏదైనా ఉంటే, భీమా సంస్థ నుండి తిరిగి పొందవచ్చు.

v. గిడ్డంగులు (Warehousing)

ఉత్పత్తి అయిన సరుకు మొత్తం వెంటనే అమ్ముడు పోవడంకాని వినియోగించడం జరగదు. అది అమ్ముడు పోయెంతవరకు నిల్వ చేయాలి. సరుకు పాడవకుండా ప్రత్యేకంగా వాటిని నిలువ చెయ్యాలి. గిడ్డంగులు వ్యాపార సంస్థల సరుకు అమ్ముడు పోయెంత వరకు వాటిని భద్రపరిచే సౌకర్యం కలిగిస్తుంది. సరుకు నిరంతర సరఫరా వలన ధరల స్థిరీకరణకు అవకాశం కలిగింది.

11th_Commerce_Telugu_Chapter 3.indd 21 26-07-2022 14:16:24

vi. సమాచార పంపిణీ (Communication)

ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సమాచారాన్ని పంపడం లేదా వినిమయం చేయడాన్ని కమ్యూనికేషన్ అంటారు. ఇది మౌఖికంగాగాని, లిఖితపూర్వకంగాగాని ఉండవచ్చు. వస్తువుల ధరలు, అనుమతించిన డిస్కౌంట్, అరువు సదుపాయం మొదలైన విషయాలల్లో తుది నిర్ణయం తీసుకోవడానికి సమాచారం ఒకరి నుంచి మరొకరికి స్పష్టంగా అందాలి. ఆధునిక కమ్యూనికేషన్ పద్ధతుల్లో టెలిఫోన్, టెలెక్స్ టెలిగ్రాఫ్, ఈ-మెయిల్, టెలీకాన్ఫరెన్స్ లాంటివి ఉత్పత్తిదారులు వ్యాపారస్తులకు వినియోగదారుల మధ్య అనుబంధం ఏర్పడడానికి ఎంతో దోహదపడుతున్నాయి.

vii. ప్రకటనలు మరియు అమ్మకపు దారిత్వం : (Advertising and salesmanship)

మార్కెట్లోని వివిధ వస్తువుల ఉపయోగాలను, లభించే ప్రదేశాలను ఉత్పత్తిదారులు తయారుచేసే వివిధ వస్తువుల గురించిన సమాచారాన్ని ప్రకటనలు అందజేస్తాయి. సమాచార లోపం అనే అవరోధాన్ని అధికమించడానికి ప్రకటనలు తోడ్పడతాయి. రేడియో వార్తాపత్రికలు, మాగజైన్లు, టీవీ, ఇంటర్నెట్ మొదలైనవాటి ద్వారా ప్రకటనలు జారీ చేయవచ్చు.

అమ్మకపు దారిత్వం వాణిజ్య వస్తువులను అమ్మే నైపుణ్యకళ. ఇది వ్యక్తి అమ్మకానికి అవకాశం కన్పిస్తుంది. చాలా సందర్భాలలో డిలర్లు లేదా వినియోగదారుల నుంచి సరుకు ఆర్డరు పొందడానికి అమ్మకపు సిబ్బంది అవసరం. సేవారంగం, పారిశ్రామిక ఉత్పత్తుల అమ్మకానికి ఇది అవసరం.

ముఖ్యమైన పదాలు

పరిశ్రమ
వాణిజ్యం
వర్తకం

అభ్యాసము

I. సరైనా సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. ఇనుప ఖనిజం వెలికితీతలో నిమగ్నమైన పరిశ్రమలను _____ అంటారు.
   ఎ. నిర్మాణ పరిశ్రమలు
   బి. ఉత్పాదక పరిశ్రమలు
   సి. ఉద్గ్రహణ పరిశ్రమలు
   డి. ప్రజనన పరిశ్రమలు



2. తుది వినియోగ వస్తువులను తయారు చేయడానికి అనేక దశలు కలిగి ఉన్న ఉత్పత్తిని _____ అంటారు.
   ఎ. విశ్లేషణాత్మక పరిశ్రమ
   బి. జోడింపు (సింథటిక్) పరిశ్రమలు
   సి. ప్రక్రియాత్మక (ప్రాసెసింగ్) పరిశ్రమలు
   డి. పైవి ఏవీ కాదు
3. _____ లో సాధారణంగా అధిక స్థాయి ప్రమాదం ఉంటుంది.
   ఎ. పరిశ్రమ బి. వాణిజ్యం
   సి. వర్తకం డి. పైన ఉన్నవన్నీ

జవాబులు
1. సి 2. సి 3. ఎ

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. వాణిజ్యాన్ని నిర్వచించండి?
2. పరిశ్రమ అనగానేమి?
3. వర్తకం అనగానేమి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. తృతీయ పరిశ్రమలు లేదా సేవా పరిశ్రమలు అంటే ఏమిటి?
2. రవాణా పై చిన్న జ్ఞాపిక వ్రాయండి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. పరిశ్రమ, వాణిజ్యం మరియు వర్తకాన్ని సరిపోల్చండి (ఏవేని 5)
2. దీనిపై చిన్న గమనికలను వ్రాయండి :
   ఎ) విశ్లేషణాత్మక పరిశ్రమలు
   బి) ప్రజనన పరిశ్రమలు
   సి) నిర్మాణ పరిశ్రమలు

11th_Commerce_Telugu_Chapter 3.indd 22 26-07-2022 14:16:24

యూనిట్ II వ్యాపార సంస్థల రకాలు

అధ్యాయం
4

ఏక స్వామ్య వ్యాపారం (SOLE PROPRIETORSHIP)

எண்ணித் துணிக கருமம் துணிந்தபின்
எண்ணுவம் என்பது இழுக்கு. – குறள் 467

Couplet:
Consider, and then undertake a matter; after having undertaken it, to say "We will consider," is folly.

అభ్యసన లక్ష్యాలు

ఈ అధ్యాయం నేర్చుకొన్న తరువాత, విద్యార్థులు:

1. వ్యాపార సంస్థల రకాలను – అర్థం చేసుకోవడం
2. సొంత వ్యాపార అర్థం, లక్షణాలు, ప్రయోజనాలు, లోపాలు.

4.01 పరిచయం

వ్యాపార వ్యవస్థ అనేది పారిశ్రామిక లేదా వాణిజ్య కార్యకలాపాలను చేపట్టునటువంటి వ్యవస్థ. వాణిజ్య కార్యకలాపాలు చేపట్టుడానికి అవసరమయ్యే సంస్థగతా ఏర్పాట్లు ఇందులో ప్రతిఫలిస్తుంది. ఇది ఒకే వ్యక్తి యాజమాన్యం మరియు నియంత్రణలో వుండవచ్చు లేదా అధికారికంగా లేదా అనధికారకంగా ఒప్పందం కుదుర్చుకొని కొంతమంది వ్యక్తులు వ్యాపారాన్ని చేపట్టవచ్చు.

ప్రతివ్యాపార సంస్థకు ప్రత్యేకమైన మరియు విభిన్నమైన వ్యాపారాలు వుండవచ్చు. ఈ సంస్థ తన సొంత గుర్తింపును ప్రత్యేకమైన యాజమాన్యమును కలిగి వుండవచ్చు. ఈ సంస్థలు యాజమాన్యం, నిర్వహణ మరియు నియంత్రణలో ఇతర సంస్థలలో వేరుగా వుండవచ్చు.

"వీలర్" ప్రకారం "ఒకే వ్యక్తి లేదా కొంత మంది వ్యక్తుల యాజమాన్యం క్రింద నిర్దిష్ట విధానాలలో నిర్వహించబడుతూ కొనుగోలు మరియు అమ్మకాలు చేపట్టే సంస్థ లేదా కంపెనీయే వ్యాపార సంస్థ" అని నిర్వచించెను.

వ్యాపార సంస్థలన్నీ ప్రత్యక్షంగాకాని, పరోక్షంగాకాని వస్తు సేవల వినిమయాన్ని చేపడుతాయి. వస్తు సేవల కొనుగోలు, అమ్మకాలను నిరంతరం కొనసాగిస్తూ లాభార్జనే ముఖ్యధ్యేయంగా పనిచేస్తాయి.దీని కోసం వివిధ రకాల ఉపద్రవాలను (risks) లను ఎదుర్కొంటారు.

సొంత వ్యాపారం / ఏకస్వామ్య వ్యాపారం (Sole Trading Business)

ఏకస్వామ్య వ్యాపారం సంస్థలో ఒకే వ్యక్తి మూలధనం తీసుకువస్తాడు అతనికి గల సొంత వ్యాపార పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని ఉపయోగించి వ్యాపారాన్ని నిర్వహిస్తాడు. వ్యాపార వ్యవహారాల ఫలితానికి అతనే బాధ్యత వహిస్తాడు. సొంతవ్యాపారి ఒక్కడే వ్యాపారంలో పాల్గొంటాడు లేదా ఉద్యోగుల సహాయం తీసుకొంటాడు. సొంతవ్యాపారం వ్యాపార వ్యవస్థల పరిమాణక్రమంలో మొదటి దశకు చెందినది, కావున ఇది ఈ క్రమంలో పురాతనమైనది.

దీనిని ఏకవ్యక్తి వ్యవస్థాపకత అనికూడ అంటారు. వ్యాపారం నిర్వహణకు అవసరమైన

11th_Commerce_Telugu_Chapter 4.indd 23 08-02-2023 14:55:05



మూలధనం కోసం చాలా వరకు తన సొంత పొదుపు పై ఆధారపడుతాడు లేదా వ్యాపారానికి అవసరమయ్యే మూలధనంలో కొంత మొత్తం లేదా పూర్తి మొత్తాన్ని తన మిత్రులు లేదా బంధువులు లేదా ఆర్థిక సంస్థల నుంచి సమీకరిస్తాడు.

వ్యాపారాన్ని తన సొంత ఇంటిలో ప్రారంభించవచ్చు. ఏదైన నిర్ధిష్ట వ్యాపారానికి తప్ప ఇతర వ్యాపారాలు ప్రారంభించడానికి చట్ట బద్దమైన లాంఛనాలు ఏమి లేవు. ఉదాహరణకు రెస్టారెంట్ ప్రారంభించాలంటే పురపాలక సంఘంలోని ఆరోగ్య విభాగం నుంచి లైసెన్స్ పొందవలసి వుంటుంది.

4.02 సొంత వ్యాపారి నిర్వచనము (Definition of Sole Trader)

> సొంత వ్యాపారి అనగా వ్యాపారం కొరకు ఒకే వ్యక్తి మూలధనం తీసుకువచ్చి వ్యాపార నష్టానికి, వ్యాపార నిర్వహణకు అతనే బాధ్యత వహించే వ్యక్తి.
>
> –జె.ఎల్ హాన్‌సెన్.

4.03 లక్షణాలు (Characteristics)

సొంత వ్యాపారి లక్షణాలు క్రింది విధంగా వుంటుంది.

1. ఒకే వ్యక్తి యాజమాన్యం (Ownership by one man)

సొంతవ్యాపారి ఒక్కడే కావలసిన మూలధనం తీసుకువస్తాడు. అతనే ఆ వ్యాపారానికి యజమాని.

> "ఏకస్వామ్యం అనే వ్యాపార వ్యవస్థలో యాజమాన్యం, నియంత్రణ ఒకే వ్యక్తిచేత వుంటుంది. అతనే పూర్తి లాభాన్ని స్వీకరిస్తాడు లేదా నష్టాన్ని భరిస్తాడు. సంస్థ విజయంలో లేదా అపజయంలో అతని ఆస్తులన్ని బాధ్యత వహిస్తుంది
>
> – వీలర్.

అతను వ్యాపారానికి యజమాని మాత్రమే కాదు, అన్ని వ్యాపార కార్యకలాపాలను అతనే నిర్వహిస్తాడు.

2. పనిలో స్వేచ్ఛ మరియు సత్వర నిర్ణయాలు (Freedom of work and Quick Decisions)

వ్యాపార యజమాని అతనే, నిర్ణయాలు తీసుకోవడానికి అతను ఎవరిని సంప్రదించనవసరంలేదు. కావున త్వరగా నిర్ణయాలు తీసుకోవచ్చు.

3. అపరిమిత రుణబాధ్యత (Unlimited Liability)

వ్యాపార అప్పులను తీర్చడానికి వ్యాపార ఆస్తులు అమ్మినా చాలకపోతే తన సొంత ఆస్తులు అమ్మి అప్పు తీర్చవలసిన బాధ్యత వుంది.

4. మొత్తం లాభం అతనే స్వీకరిస్తాడు (Enjoying Entire Profit)

సొంత వ్యాపారి వ్యాపార అభివృద్ధికి, విస్తరణకు అవిశ్రాంతంగా కృషి చేస్తాడు. దాని తాలూకు పూర్తి ఫలితాన్ని అతనే స్వీకరిస్తాడు.

11th_Commerce_Telugu_Chapter 4.indd 24 08-02-2023 14:55:06

5. ప్రభుత్వ నిబంధనలు లేకపోవడం (Absence of Government Regulation)

సొంత వ్యాపార సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ లేదు. దాని ఏర్పాటు, నిర్వహణ మరియు వ్యాపారం మూసి వేసే సందర్భంలో చట్టబద్దమైన లాంఛనాలు లేవు.

6. ప్రత్యేక సత్వంలేదు (No Separate Entity)

సొంత వ్యాపారి మరణం, వైకల్యం, పిచ్చి పట్టడం మరియు దివాలా తీసినట్లైతే సొంత వ్యాపారాన్ని మూసి వేయ వలసిందే.

7. రహస్యాల నిర్వహణ (Maintenance of Secrecy)

సొంత వ్యాపారే వ్యాపారాన్ని నిర్వహిస్తాడు. కావున వ్యాపార రహస్యాలు బయట వారికి తెలియదు.

4.04 ప్రయోజనాలు మరియు లోపాలు (Advantages and Disadvantages)

సొంత వ్యాపార ప్రయోజనాలు

ఈ అధ్యాయం నేర్చుకొన్న తరువాత, విద్యార్థులు, సొంత వ్యాపార ప్రయోజనాలు క్రింది విధంగా వున్నాయి

1. సులభంగా ప్రారంభించవచ్చు (Easy Formation)

సొంతవ్యాపారాన్ని ప్రారంభించాలంటే చట్టబద్దమైన లాంఛనాలు ఏమి లేవు. కాంట్రాక్టు కుదుర్చుకోగల సామర్థ్యం కలిగి వుండి, వ్యాపారాలు ప్రారంభించడానికి తగిన వనరులు వున్న వ్యక్తి వ్యాపారం ప్రారంభించవచ్చు.

2. పనికి తగిన ప్రోత్సాహం (Incentive to Work hard)

ఇక్కడ పనికి – ప్రతిఫలానికి ప్రత్యక్ష సంబందం వుంది. వ్యాపార లాభాన్ని సొంతవ్యాపారి ఒక్కడే స్వీకరిస్తాడు. కావున అతను నిరంతర కృషితో ఫలితం మొత్తం తానే స్వీకరించవచ్చని కష్టపడి పని చేస్తాడు.

3. తక్కువ మూలధనం (Small Capital)

సొంత వ్యాపారాన్ని తక్కువ మూలధనంలో ప్రారంభించవచ్చు. తక్కువ మూలధనంలో ఈ వ్యాపారం ప్రారంభించవచ్చు అనేది ఇందులో ప్రత్యేక ప్రయోజనం.

మురుగప్పా గ్రూపు విజయగాథ



భారతీయ వ్యాపార సమ్మేళనంలో మురుగప్ప కుటుంబం మురుగప్ప గ్రూపు ఎక్కువగా సంస్థలను స్థాపించి నిర్వహిస్తున్నది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా, బాంబే స్టాక్ ఎక్ఛేంజ్‌లో పదకొండు లిస్టెడ్ కంపెనీలలో సహా 28 వ్యాపార సంస్థలు ఈ గ్రూపునకు చెందినవి ఉన్నాయి. దీని ప్రధాన కార్యాలయం చెన్నైలో వుంది. ఈ గ్రూపులో ప్రధాన సంస్థలు కార్బోరుండం యూనివర్సల్ లిమిటెడ్,చోళ మండలం ఇన్వెస్ట్మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చోళమండలం, ఎమ్. ఎస్. జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్, కొరమాండల్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్, కోరమాండల్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్, ఇవెడి ప్యారీ (ఇండియా) లిమిటెడ్, ప్యారీ అగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, ట్యూబ్ ఇవ్వెంట్ మెంట్‌ఆప్ ఇండియా లిమిటెడ్, వెంట్ట్ (ఇండియా) లిమిటెడ్ మరియు శాంతి గేర్స్ లిమిటెడ్ (కోయంబత్తూరు) అబ్రసివ్స్ ఆటో వస్తువులు, సైకిళ్ళు, చక్కెర, వ్యవసాయ ఇన్పుట్లు, ఎరువులు, తోటలు, బయోప్రోడక్ట్స్ మరియ న్యూట్రా స్యూటికల్ వంటి అనేక విభాగాలలో సంస్థ ఉత్పత్తులు ఉన్నాయి. ఈ గ్రూపు అంతర్జాతీయ సంస్థలైన గ్రూపే బిమిక్ ట్యూనీషియన్, పోస్కోర్, కార్గిల్, మిత్సుయి సుమిటోమో, మోర్గిన్ కూస్రిబుల్ మరియు సోసిడాడ్ క్విమికావై మినెరా డి చివీ (SQM) కలిసి పసిచేస్తున్నది. ఈ గ్రూపు భారతదేశంలో 13 రాష్ట్రాలలో, ప్రపంచ వ్యాప్తంగా ఐదు ఖండాలలో విస్తరించి వుంది.

బి ఎస్ ఎ హెర్క్యులస్, బాల్ మాస్టర్, అజాక్స్, ప్యారీస్, చోళ, గ్రోమోర్ మరియు ఫారంపాస్ బ్రాండ్లు మురగప్పా బ్రాండ్ల నుంచి వచ్చినవే. ఈ సంస్థల యందు 32,000 మంది ఉద్యోగులున్నారు.

11th_Commerce_Telugu_Chapter 4.indd 25 08-02-2023 14:55:06

టివి ఎస్ గ్రూపు విజయగాథ



టి.వి,ఎస్ మోటారు కంపెనీ భారతదేశంలో మూడవ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఈ సంస్థ 2016-17 లో 13,000 కోట్లు (2 బిలియన్ డాలర్లు) ఆదాయాన్ని, సంపాదించింది. ఇది 2014-15 40000 కోట్లు (6 జాతియన్ డాలర్లు) సంపాదించింది. ఈ సంస్థ 4 మిలియన్ యూనిట్ల పైగా తయారి సామర్థ్యం కలిగి వుంది.దీని వార్షిక అమ్మకాలు 3 మిలియన్ యూనిట్లుగా వుంది. టి వి ఎస్ మోటరు కంపెనీ 60 కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తూ భారతదేశంలో రెండవ పెద్ద ఎగుమతి దారుగా వుంది. టి వి ఎస్ గూప్రుకు చెందిన టి వి ఎస్ మోటరు కంపెనీ లిమిడెడ్ (టి వి ఎస్ మోటారు) పరిమాణం మరియు టర్నోవర్ పరంగా అతిపెద్ద సంస్థ 3 కోట్లుకు పైగా వినియోగదారులు టి వి ఎస్ మోటారు వాహనాలను నడుపుతున్నారు. టి వి ఎస్ ను టి. వి సుందరం స్థాపించారు. అతను 1911 లో డిల్లిలో మొదటి బస్సు సర్వీసు ప్రారంబించాడు. సదరన్ రోడ్ వేస్ లిమిటెడ్ పేరుతో పెద్ద సంఖ్యలో ట్రక్కులు మరియు బస్సులలో రవాణ వ్యాపారం ప్రారంభించాడు. ఇతను టి.వి, సుందరం అండ్ సన్స్ లిమిటెడ్ అనే సంస్థను స్థాపించాడు. అతను 1955 లో మరణించినపుడు అతని కుమారులు అటో మొబైల్ రంగంలో పైనాక్స్, ఇన్సూరెన్స్, ద్విచక్ర వాహనాలు / మూడు చక్రాల వాహనాలు, టైర్లు మరియు విడిబాగాలు, హౌసింగ్, ఏవియేషన్, మొదలైన అనేక సంస్థలతో ముందుకుసాగారు. ఈ గ్రూపులోని అన్ని సంస్థలు ఆరు బిలియన్ యు. ఎస్ డాలర్ల టర్నోవర్‌ను కలిగివుంది.

4. అప్పుతెచ్చుకొనే సామర్థ్యం (Credit Standing)

వ్యాపార అప్పులు తీర్చడానికి వ్యాపారి సొంత ఆస్తులు అమ్మికూడ తీర్చవలసి వుంటుంది. కావున ఇతర సంస్థలలో పోలిస్తే సొంత వ్యాపారికి అప్పు తెచ్చుకొనే సామర్థ్యం ఎక్కువ.

5. వినియోగదారులతో వ్యక్తిగత పరిచయం (Personal Contact with the Customers)

సొంత వ్యాపారికి ప్రతి వినియోగదారులతో వ్యక్తిగతంగా పరిచయం వుంటుంది. కావున వారి అభిరుచులు. ప్రాదాన్యతలకు అనుగుణంగా సరుకులను సరఫరా చేస్తాడు. తద్వారా వినియోగదారులతో వ్యక్తిగత సంబంధాన్ని పెంచుకొంటాడు.

6. మార్పుకు అనువైనది (Flexibility)

సొంత వ్యాపారాన్ని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవచ్చు.

అప్రయోజనాలు (Disadvantages)

సొంత వ్యాపారంలో క్రింది లోపాలు కూడ వున్నాయి.

1. పరిమిత మూలధనం (Limited Capital)

ఈ వ్యాపారంలో సొంత వ్యాపారి ఒక్కడు మాత్రమే మూలధనం తీసుకొస్తాడు కావున వ్యాపారి కార్యకలాపాలు కూడ పరిమిత స్థాయిలోనే వుంటుంది.

2. పరిమిత నిర్వహణ నైపుణ్యం (Limited Managerial Skill)

సొంత వ్యాపారి వ్యాపారంలోని ప్రతి వ్యవహారంపై దృష్టిపెట్టాలి, కావున అతని నిర్వహణ సామర్థ్యం పరిమితంగా వుంటుంది. అతని వ్యాపార పరిజ్ఞానం, అనుభవం ఒక దశలో సరిపోదు.

3. అపరిమిత రుణ బాధ్యత (Unlimited Liability)

వ్యాపార అప్పులు తీర్చడానికి వ్యాపార అస్తులు చాలకపోతే సొంత వ్యాపారి సొంత ఆస్తుల నుండి కూడా అప్పులను తిరిగి పొందే హక్కు రుణదాతలకు వుంటుంది.

4. ప్రత్యేకీకరణకు అవకాశంలేదు (Lack of Specialisation)

వ్యాపార సంస్థ చిన్నదిగా వుంటుంది, ఆర్థిక వనరులు పరిమితంగా వుంటుంది. కావున వ్యాపారంలో గరిష్ఠ ప్రయోజనాలు పొందడానికి వివిధ రంగాలకు చెందిన నిపుణులను నియమించలేము.

11th_Commerce_Telugu_Chapter 4.indd 26 08-02-2023 14:55:06

5 తొందరపాటు నిర్ణయాలు (Hasty Decisions)

సొంత వ్యాపారి ఎవరిని సంప్రదించనవసరం లేదు కనుక ఒక్కొసారి తొందర పాటు నిర్ణయాలు తీసుకొనే అవకాశం వుంది.

ముఖ్యమైన పదాలు:

వ్యాపార వ్యవస్థ
ఏక స్వామ్యం
అపరిమిత రుణబాధ్యత
నిర్వహణ నైపుణ్యం
న్యాయసత్వం
అప్పు తెచ్చుకొనే సామర్థ్యం

సొంత ఆలోచనకోసం

1. తిను బండారాలను తయారు చేసే యూనిట్‌ను ఇంటివద్ద ఎలా ప్రారంబించాలి.
2. ఎండు చేపల వర్తకాన్ని వివరించండి.
3. వ్యక్తిగత్తంగా – కొత్త పట్టబద్రులు స్వతంత్రంగా నడుపుతున్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు.

సందర్భ పరిశీలన

రాజేంద్రన్ ఈ సంవత్సరం బి. కాం పూర్తి చేశాడు, అతను ఒక మంచి వ్యాపారం చేపట్టాలను కొంటున్నాడు. అతని తండ్రి కేశవన్ సొంతవ్యాపారి, సేలంలో బనియన్లు తయారు చేసే ప్లాంటును నిర్వహిస్తున్నాడు. అతను తనతో పాటు తన వ్యాపారంలో బాగస్తునిగా చేరమని కోరాడు. కాని రాజేంద్రన్ తను సొంతగా వ్యాపారం ప్రారంభించాలనుకొంటున్నాడు. ఈ విషయమై వారిద్దరి మధ్య చర్చ జరుగుతోంది. ఈ సమయంలో రాజేంద్రన్ తండ్రికి స్నేహితుడు న్యాయవాదిమైన అరుల్ వారిద్దరికి సలహా ఇచ్చాడు. ఇందులో రాజేంద్రన్, కేశవన్, అరుల్ యొక్క పాత్రను ఉహించి మీ యొక్క వాదనలను తెలపండి.

భవిషత్ అభ్యసన కోసం

అ. మహేష్ ఒక యువ గ్రాడ్యుయేట్ అతనికి కుటుంబపొదుపు మొత్తం నుంచి లక్షరుపాయలు వారసత్వంగా వచ్చింది. ఇతను ఒకే వారసుడు కావడంలో కుటుంబంనకు ఇల్లు పూర్తి హక్కులతో వుంది. ఇతను ప్లాస్టిక్ బొమ్మలు తయారుచేసే చిన్న ప్యాక్టరీ ప్రారంభించాలను కొంటున్నాడు. మీరు అతనికి ఏరకమైన వ్యాపార సంస్థను ప్రారంభించవచ్చని సలహాయిస్తారు.

ఆ. అమర్ సొంతంగా ఒక వ్యాపారాన్ని ప్రారంభించాడు. అతని తండ్రి లెక్కలు వ్రాయడంలోను, సోదరుడు సాయింత్రవేళ కష్టమర్లను చూసుకోవడంలో సాయపడుతున్నారు. అమర్ వారిద్దరికి జీతం ఇస్తున్నాడు. ఇది ఏరకమైన వ్యాపార సంస్థో గుర్తించండి.

FI06G

అభ్యాసము

I. సరియైన సమాదానాన్ని ఎంపిక చేయండి.

1. వ్యాపార సంస్థలలో అతిపురాతనమైనది ఏది?

ఎ) సొంత వ్యాపారం
బి) భాగస్వామ్యం
సి) సహకార సంఘం
డి) కంపెనీ

2. ఏరకమైన వ్యాపారంలో యజిమాని, వ్యవస్థాపకుడు మరియు నిర్వాహకుడిగా ఒకరే వుంటారు?

ఎ) జాయింట్ – స్టాక్ కంపెని
బి) ప్రభుత్వ కంపెని
సి) సహకార సంస్థ
డి) సొంత వ్యాపారం

11th_Commerce_Telugu_Chapter 4.indd 27 08-02-2023 14:55:06

3. సొంత వ్యాపారంలో వున్న ముఖ్యమైనలోపం

ఎ) పరిమిత రుణబాధ్యత

బి) అపరిమిత రుణబాధ్యత

సి) సులభంగా ప్రారంబించవచ్చు

డి) సత్వర నిర్ణయాలు

4. క్రింది వాటిలో ఏది కంపెనీ తరహా వ్యాపారం కాదు.

ఎ) జాయింట్‌స్టాక్ కంపెనీ

ఆ) సొంతవ్యాపారం

సి) పభుత్వ కంపెనీ

డి) సహకార సంఘాలు

జవాబులు

1. ఎ 2. డి 3. బి 4. బి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. సొంత వ్యాపారము అనగానేమి?
2. కంపెనీయేతర (Non-Corporate) సంస్థలు ఏవి?
3. కంపెనీ తరహా సంస్థలు ఏవి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు.

1. ఏకస్వామ్య వ్యాపారం / సొంత వ్యాపారంలో వ్యాపార రహస్యాలు బయటపడుకుండా ఎలా కాపాడవచ్చు?
2. అపరిమిత రుణ బాధ్యత అనగా నేమి?
3. సొంత వ్యాపారానికి కొన్ని ఉదాహరణలిమ్ము?

IV. దీర్ఘ సమాదాన ప్రశ్నలు.

1. సొంత వ్యాపారం యొక్క లక్షణాలను వివరించండి (ఏవేని 5)
2. సొంత వ్యాపారం యొక్క ప్రయోజనాలేవి? (ఏవేని 5)
3. సొంత వ్యాపారంలోని అప్రయోజనాలేవి?

పరిశీలన గ్రంథాలు

1. Kathiresan & Radha - "Business Organisation", Tenth Edition, Prasanna Publishers, Chennai.
2. Subhanjali Chopra - Business Organisation and Management

11th_Commerce_Telugu_Chapter 4.indd 28 08-02-2023 14:55:06



అంతర్జాల కృత్యము

మీ స్వంత మైండ్ మ్యాప్‌ను సృష్టించండి

Create your own Mind Map



సోపానములు:

- బ్రౌజర్‌ను తెరచి ఇవ్వబడిన URL లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము.
- EDRAW Mind Master Download పేజి తెరపై కనిపించును. Download ను క్లిక్ చేసి ఆ సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసుకొనుము.
- మీ కంప్యూటర్‌లో ఇన్‌స్టాల్ అయిన తరువాత దానిని తెరచి అందులో ఇవ్వబడిన ఏదైనా “templates” ఎన్నుకొని “Create” అను ఎంపికను క్లిక్ చేసినచో మీరు పొందదలచిన మైండ్‌మ్యాప్ పేజి తెరుచుకొనుము.
- ఆ పేజిలో “Main Idea” అను పెట్టె కనిపించును. అందులో శీర్షికను టైపు చేయుము. మీరు ఆ పెట్టెపై కర్సర్‌ను కదిల్చినచో “+” సంకేతము ప్రత్యక్షమగును. దానిని మీరు క్లిక్ చేసినచో తదుపరి గడి ప్రత్యక్షమగును. ఇదేవిధముగా మీకు కావలసినచో ఈ పెట్టెను మీరు సృష్టించవచ్చు. పిదప సంబంధిత శీర్షికలను ఆ పెట్టెలపై టైపు చేసినచో మీ మైండ్‌మ్యాప్ సిద్ధమగును.
- మీరు మైండ్‌మ్యాప్ రంగును బ్యాక్‌గ్రౌండ్‌ను మార్చవచ్చు. మీరు దీనిని సేవ్ చేయవచ్చు మరియు HTML లో ఎడిట్ కూడా చేయవచ్చు. మీరు ఈ చిత్రములను ఇతర పైళ్ళలో కూడా ఉపయోగించవచ్చు.
- దీనిని మరింత ఆకర్షణీయంగా కూడా మీరు తయారుచేయవచ్చు.



సోపానము 1



సోపానము 2



సోపానము 3

URL:

https://www.edrawsoft.com/download-mindmaster.php

Alternative: Android Play store app-



*చిత్రములు చూచనలకు మాత్రమే.

11th_Commerce_Telugu_Chapter 4.indd 29 08-02-2023 14:55:06

యూనిట్ II వ్యాపార సంస్థల రకాలు

అధ్యాయం
5

ఉమ్మడి హిందూ కుటుంబం మరియు భాగస్వామ్యం
(HINDU UNDIVIDED FAMILY AND PARTNERSHIP)

இதனை இதனால் இவன்முடிக்கும் என்றாய்ந்து
அதனை அவன்கண் விடல். - குறள் 517

Couplet:
'This man, this work shall thus work out,' let thoughtful king command;
Then leave the matter wholly in his servant's hand.

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. ఉమ్మడి హిందూ కుటుంబ వ్యాపారం – అర్థాన్ని లక్షణాలను తెలుసుకోవడం
ii. భాగస్వామ్యం – అర్థాన్ని, లక్షణాలను, దాని ప్రయోజనాలను మరియు లోపాలను తెలుసుకోవడం.
iii. భాగస్వామ్య ఒప్పందాన్ని మరియు అందులోని అంశాలను అభ్యసించడం.
iv. భాగస్తుల హక్కులు, బాధ్యతలను వివరించడం.
v. భాగస్వామ్యంలోని రకాలను, భాగస్తుల రకాలను తెలుసుకోవడం.
vi. భాగస్వామ్య – నమోదువిదానం, నమోదు చేయకపోతే కలుగు నష్టాలు గురించి, భాగస్వామ్యం రద్దు గూర్చి అర్థం చేసుకోవడం.

ఉమ్మడి హిందూ కుటుంబం



5.01 ఉమ్మడి హిందూ కుటుంబం పరిచయం (Introduction to HUF)

ఉమ్మడి హిందు కుటుంబ వ్యాపారం విలక్షణమైనది. ఇది భారతదేశంలో మాత్రమేవుంది. ఈ సంస్థ చట్టం ద్వారా సృష్టించబడింది. ఈ సంస్థకు దాని సభ్యులనుండి ప్రత్యేక న్యాయ సత్వం లేదు. ఉమ్మడి హిందూ కుటుంబ వ్యాపారం హిందూచట్టం ప్రకారం నియంత్రించ బడుతుంది. ఈ రకమైన వ్యాపార సంస్థలో సభ్యత్వం ఉమ్మడి కుటుంబంలో పుట్టుకతో లేదా ఆ కుటుంబంలో మగవారిని వివాహం చేసుకోవడం వలన మాత్రమే పొందవచ్చు.

ఉమ్మడి హిందూ కుటుంబం అర్థం (Meaning of HUF)

కుటుంబాలు కలిసి పనిచేయడానికి, జీవించడానికి అంగీకరించి, వారి వనరులను, శ్రమను సంయుక్తంగా పెట్టుబడిపెట్టి, వ్యాపార లాభనష్టాలను ఉమ్మడిగా అందరూ పంచుకొనే కుటుంబాన్ని మిశ్రమ కుటుంబం లేదా ఉమ్మడి హిందూ కుటుంబం అంటారు.

ఉదాహరణ : సి. రామ్ & కో (చార్టర్డ్ అకౌంట్ సంస్థ)

హిందూచట్టం ప్రకారం రెండు రకాలు కలవు. ఒకటి దాయబాగా, ఇది మనదేశంలో బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో మాత్రం అమలులో వుంది. మరొకటి మితాక్షర మిగిలిన రాష్ట్రాలలో అమలులో

11th_Commerce_Telugu_Chapter 5.indd 30 19-07-2022 12:31:41

వుంది. మితాక్షర చట్టం ప్రకారం ఉమ్మడి కుటుంబ ఆస్తులు కుమారునికి పుట్టుక లోనే హక్కు వుంది. అనగా కుటుంబంలో మగ పిల్లవాడు జన్మించినపుడు అతను కుటుంబం సంయుక్తంగా కలిగివున్న ఆస్థిపై హక్కు ఉంటుంది. ప్రస్తుతం సమిష్ట హిందూ కుటుంబంలోని స్త్రీ, పురుషులకు హిందూ వారసత్వ చట్టం 2005 వర్తిస్తుంది.

లక్షణాలు (Characteristics)

ఉమ్మడి – హిందూ కుటుంబ వ్యాపారం ముఖ్య లక్షణాలు క్రింద ఇవ్వడం జరిగింది.

1. హిందూ చట్టం ప్రకారం నిర్వహించడం జరుగుతుంది

ఉమ్మడి హిందూ కుటుంబ వ్యాపారం హిందూచట్టం ప్రకారం నిర్వహించడం, నియంత్రించడం జరుగుతుంది.

2. నిర్వహణ (Management)

ఉమ్మడి హిందూ కుటుంబ వ్యాపార నిర్వహణ, నియంత్రణ ఒకే వ్యక్తి చేతిలో వుంటుంది. అతనిని 'కర్త' లేదా మేనేజర్ అంటారు. కుటుంబ పెద్దను కర్త అంటారు కుంటుంబ సభ్యులందరూ కర్తపై పూర్తి విశ్వాసం, నమ్మకం కలిగివుంటారు. కర్త మాత్రమే బయటి వ్యక్తులలో వ్యవహారాలు నిర్వహిస్తాడు. కర్త అనుమతిలో కుటుంబ సభ్యులు వ్యాపార వ్యవహాలను బయటి వ్యక్తులతో జరపవచ్చు.

3. పుట్టుకతో సభ్యత్వం (Membership by Birth)

ఆకుటుంబంలో పుట్టుకతో మాత్రమే సభ్యత్వం పొందుతారు. కుటుంబంలో బిడ్డ పుట్టిన వెంటనే సభ్యుడువుతాడు. సభ్యత్వం పొందడానికి కుటుంబ సభ్యుల సమ్మతి లేదా వారి మధ్య ఒప్పందం అవసరంలేదు.

4. రుణ బాధ్యత (Liability)

కర్త మినహా మిగిలిన సభ్యులందరి రుణబాధ్యత వ్యాపారంలో వారి వాటాకు పరిమితం. మిగిలిన అప్పు మొత్తాన్ని కర్త ఆస్తి నుంచి పొందవచ్చు. అనగా కర్త రుణబాధ్యత అపరిమితం.

5. శాశ్వతంగా కొనసాగడం (Permanent Existence)

కుటుంబ సభ్యుల మరణం, మతీ స్థిమితం లేక పోవడం. లేదా దివాళతీసినప్పటికి వ్యాపారం శాశ్వతంగా కొనసాగుతుంటుంది.

6. కర్త అధికారం (Implied Authority of Karta)

ఉమ్మడి కుటుంబ సంస్థలో, సంస్థ అప్పుల కొసం బయటి వారితో ఒప్పందం కుదుర్చుకోవడానికి వ్యాపారాల సాధారణ ప్రయోజనం కోసం సంస్థ ఆస్తిని తాకట్టు పెట్టడానికి కర్తకు మాత్రమే అధికారం వుంటుంది.

7. మైనర్ కూడా సహవారసుడు (Minor also a co-parcener)

ఉమ్మడి హిందూకుటుంబ వ్యాపారసంస్థలో అప్పుడే పుట్టిన శిశువుకూడ సహవారసుడు కావచ్చు.

8. రద్దు (Dissolution)

కుటుంబ సభ్యులందరి అంగీకారంతో మాత్రమే ఉమ్మడి హిందూ కుటుంబ వ్యాపారాన్ని రద్దు చెయ్యవచ్చు కానీ ఒక్క సభ్యుడు కొరితే వ్యాపారాన్ని రద్దు చేయ చేయడం కుదరదు.

FDHKR

5.02 భాగస్వామ్యం – అర్థం, నిర్వచనం (Meaning and Definition of Partnership)

పరిచయం

సొంత వ్యాపార సంస్థ విస్తరణ ఫలితంగా భాగాస్వామ్య సంస్థ ఏర్పడింది. సొంత వ్యాపారంలో పరిమిత మూలధనం, పరిమిత నిర్వహణ సామర్థ్యం, అభివృద్ధికి విస్తరణకు తక్కువ అవకాశాలు వంటి సమస్యలతో సతమవుతున్నదని ఇదివరకే వివరించడం జరిగింది. దీని ఫలితంగా సొంత వ్యాపారికి ఇతరుల సహకారం అవసరమైంది. ఇతరుల సహకారంలో మారుతున్న పరిస్థితులను

11th_Commerce_Telugu_Chapter 5.indd 31 19-07-2022 12:31:41

సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని బావించాడు. సాధారణంగా సొంత వ్యాపారి వ్యాపార విస్తరణ అభివృద్ధి విషయంలో సమస్యలు ఎదుర్కొన్నప్పుడు అతను భాగస్తుడ్ని తీసుకొంటాడు. ఈ విధంగా వ్యాపార సంస్థల పరిమాణ దశలు తదుపరి దశకు దారితీసింది.

భాగస్వామ్యంలోకి ప్రవేశించే భాగస్తులను వ్యక్తుల పరంగా 'భాగస్తులు' అని అంటారు. ఉమ్మడిగా 'సంస్థ' అని అంటారు. భాగస్వామ్యచట్టం 1932 సెక్షన్ 4 ప్రకారం అందరూ లేదా అందరి తరపున ఒకరు వ్యాపారాన్ని నిర్వహిస్తూ అందులో వచ్చిన లాభాన్ని పంచుకొనే ఉద్దేశంలో కొందరి వ్యక్తుల మధ్య ఏర్పడిన సంబంధమే "భాగస్వామ్యం" అని నిర్వచించింది.

భాగస్వామ్యం నిర్వచనం

ప్రొపెసర్ హనీ "లాభార్జనే ధ్యేయంగా చట్ట బద్దమైన వ్యాపారన్ని నిర్వహించడానికి ఒప్పందాలు చేసుకోవడానికి అర్హులైన వ్యక్తుల మధ్య ఏర్పడిన సంబందమే భాగస్వామ్యం" అని నిర్వచించెను.

స్ప్రిగల్ "భాగస్వామ్యంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులుంటారు. ప్రతిఒక్కరు భాగస్వామ్యంలోని తప్పనిసరి అవసరాలకు బాధ్యత వహించాలి మరియు ప్రతి భాగస్వామి ఇతర భాగస్తులకు బాధ్యత వహించలి. బాగస్వామ్య అప్పులకు భాగస్తుల స్వంత ఆస్తులు కూడా తీసుకోవచ్చు" అని నిర్వచించెను.

లక్షణాలు (Characteristics)

భాగస్వామ్యం యొక్క లక్షణాలు క్రింద ఇవ్వడమైనది.

1. ఒప్పందం కుదుర్చుకొనే సామర్థ్యం (Contractual Relationship)

భాగస్వామ్యం అనేది ఒప్పందం ఫలితంగా ఏర్పడుతుంది. ఈ ఒప్పందం నోటిమాటల ద్వారా లేదా వ్రాత పూర్వకంగాను వుండవచ్చు. ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి అర్హత లేని వ్యక్తులు (ఉదా : మైనర్లు) దీనిని ఏర్పాటు చేయలేరు.



2. కొంత మంది వ్యక్తుల నమూహం (Plurality of persons)

భాగస్వామ్యం అనేది కొంత మంది వ్యక్తుల మధ్య ఒప్పందం ఫలితంగా ఏర్పడుతుంది. కావున దీనిని ఏర్పాటుచేయడానికి కనీసంగా ఇద్దరు, గరిష్టంగా 50 మందికి మించి వుండకూడదు.

3. వ్యాపారం ఏర్పాటు (Existence of business)

భాగస్వామ్యం ఒప్పందం ప్రకారం చట్టబద్దమైన వ్యాపారాన్ని లేదా వృత్తి చేపట్టాని వ్యాపారాన్ని చేపట్టు నట్లైతే భాగస్వామ్యం లేనట్లేలెక్కు మరో మాటలో చెప్పాలంటే భాగస్వామ్యం అనేది ఒక క్లబ్ లేదా చారిటబుల్ సంఘం లాంటిదికాదు.

4. లాభాల పంపిణీ (Sharing profits)

భాగస్వామ్య వ్యాపారం ద్వారా సంపాదించిన లాభాన్ని భాగస్వాములందరితో పంచుకోవాలనే ఉద్దేశ్యంతో కొనసాగించాలి. వ్యాపారకార్యకలాపాలను నిర్వహించడానికి ఒప్పందం లాభదాయకత పూర్తిగా లేనందున భాగస్వామ్యాన్ని ఏర్పరచదు.

5. పరస్పరం ఏజన్సీ లాంటిది (Mutual Agency)

నిజానికి పరస్పర ఏజన్సీ అనేది భాగస్వామ్యంలో ముఖ్య అవసరం ఈ వ్యాపారాన్ని భాగస్తులు లేదా భాగస్తులందరి తరపున ఒకరు వ్యాపారాన్ని నిర్వహిస్తున్నప్పటికి ప్రతి భాగస్వామి ప్రిన్సిపాల్ మరియు ఏజంట్‌గా వ్యవహరిస్తారు. భాగస్తుడు

11th_Commerce_Telugu_Chapter 5.indd 32 19-07-2022 12:31:41

బయటి వారికి ప్రిన్సిపాల్ ఇతర భాగస్తులకు అతను ఏజంట్ లాంటివాడు.

ప్రయోజనాలు (Advantages)

భాగస్వాయ్యం యొక్క ప్రయోజనాలను క్రింద ఇవ్వడమైనది.

1. సులభంగా ప్రారంభించవచ్చు (Easy formation)

ఇతర సంస్థలతో పోలిస్తే భాగస్వామ్య వ్యాపారాన్ని ప్రారంబించాలంటే చట్టపరమైన లాంచనంగా తక్కువ భాగస్వామ్య ఒప్పందం ఉంటే చాలు.అది నోటిమాటల ద్వారా వుండవచ్చు లేదా వాత్రపూర్వకంగానైనా వుండవచ్చు. ఈ సంస్థను నమోదు (రిజిస్ట్రేషన్) చెయ్యవచ్చు లేదా చెయ్యకపోవచ్చు ఒక వేళ నమోదు చెయ్యాలంటే కూడా నమోదు విధానం కూడా సులభమే.

2. పెద్ద మొత్తంలో వనరుల లభ్యత (Availability of larger resources)

భాగస్తులందరి సమిష్ట మూలధనం అప్పు తెచ్చుకొనే సామర్థ్యం ఎక్కువ కావున పెద్దమొత్తంలో ఆర్థిక వనరులను సమకూర్చుకోనే అవకాశంవుంది. కొత్తభాగస్తులను భాగస్వామ్యంలోనికి తీసుకోవడం ద్వారా అధనపు మూలధనం సమకూర్చుకోవచ్చు. ఫలితంగా వ్యాపార విస్తరణను చేపట్టవచ్చు.

3. సంప్రదింపుల ప్రయోజనం (Benefit of consultation)

వ్యాపార విషయాలను, సమస్యలను ఒకరి కంటే ఇద్దరు వ్యక్తులు కలిసి క్షణంగా చర్చించి మంచి నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇక్కడ తొందర పాటు నిర్ణయాలకు అవకాశం వుండదు.

4. పని విభజన మరియు ఎక్కువ నిర్వహణసామర్థ్యం (Division of Work and greater managerial efficiency)

నిర్వహణ పనిని భాగస్తుల అనుభవనం అనుభవం, విషయ పరిజ్ఞానం, అభరుచికి అనుగుణంగా భాగస్తులకు విభజించి అప్పగించడం జరుగుతుంది. ఉదాహరణకు ఒకరికి కొనుగోళ్ళు, మరొకరికి అమ్మకాలు, ఇంకోకరికి అకౌంటింగ్‌ను అప్పగించవచ్చు. ఫలితంగా పనిభావం తేలికవుతుంది, నిర్వాహక పనిలో భాగస్తులకు అప్పగించన దానిని సమర్థవంతంగా పర్యవేక్షిస్తాడు. దీని వల్ల సంస్థ నిర్వహణ సామర్థ్యం పెరుగుతుంది.

5. నష్టభారం తగ్గుతుంది (Reduced Risk)

సంస్థకు వచ్చిన నష్టాన్ని భాగస్తులందరూ పంచుకొంటారు. కావున నష్టభారం తగ్గుతుంది.

6. అపరిమిత రుణబాధ్యత అప్పసామర్థ్యం (Unlimited liability and credit standing)

భాగస్తుల రుణబాధ్యత అపరిమితం.వ్యాపార ఆస్తులు అమ్మినా రుణదాతలకు చెల్లించవలసిన మొత్తానికి చాలకపోతే భాగస్తుల సొంత ఆస్తులు కూడా అమ్మివారికి చెల్లించు వలసి వుంటుంది. అందువల్ల రుణదాతలు అప్ప ఇవ్వడానికి ముందుకువస్తారు. భాగస్తులు బ్యాంకులు సరఫరాదారులు నుంచి ఎక్కువ రుణాలు తెచ్చుకోవచ్చు.

7. మైనారిటి భాగస్తుల ఆసక్తిరక్షణ (Safeguard of the Minority Interest)

ముఖ్యమైన విషయాలన్నింటిలో భాగస్తులందరి ఏకాభిప్రాయం అవసరం. సమ్మతి లేకపోతే ఆనిర్ణయాలను సమ్మతించరు.

8. సులభంగా రద్దు చేయవచ్చు (Easy Dissolution)

భాగస్వామ్యంను రద్దు చేయడం చాలా సులువు. ఇష్టాపూర్వక బాగాస్వామ్యంలు ఎవకైన భాగస్తుడు భాగస్వాయ్యం రద్దుకోసం 14 రోజులు ముందు నోటీసు ఇస్తే చాలు సంస్థ రద్దుకు చట్టపరమైన అవరోధం ఏమీ లేదు.

లోపాలు (Disadvantages)

భాగస్వామ్యం లోని ప్రధాన లోపాలు క్రింది ఇవ్వడం జరిగింది.

1. సామరస్యం లేకపోవడం (Lack of harmony)

సంస్థ కొన్ని సంవత్సరాలు కొనసాగిన తర్వాత భాగస్తుల మధ్య సామరస్యలోపం ఘర్షణ తలెత్తవచ్చు. భాగస్తులు మోసపూరిత వ్యవహారాలు చేపట్టవచ్చు. పరస్పర వివాదాలు, జట్టుగా పనిచేయలేక పోవడం సంస్థ రద్దుకు దారి తీయవచ్చు.

11th_Commerce_Telugu_Chapter 5.indd 33 19-07-2022 12:31:41

2. చట్టపరమైన స్థాయి లేకపోవడం మరియు అస్థిరత (Absence of Legal Status and Instability)

భాగస్వామ్య సంస్థకు ప్రత్యేక న్యాయసత్వం లేదు. అనగా సంస్థ, అందులోని భాగస్తు వేరుకాదు. ఫలితంగా భాగస్తుని మరణం లేదా దివాళా వలన సంస్థ మనుగడ ముగిస్తుంది.

3. పరిమిత వసరులు (Limited Resources)

భాగస్వామ్య సంస్థలో గరిష్ఠంగా బ్యాంకింగ్ వ్యాపారమైతే 10 మంది, ఇతర తరహా వ్యాపార సంస్థ కైతే గరిష్టంగా 20 మందికి మించకూడదు. కానీ ఆచరణలో ఈ సంస్థకంటే తక్కువ మంది భాగస్తులుంటున్నారు. అందువల్ల తక్కువ మొత్తంలో వనరులు అందుబాటులో వుంటుంది. కావున పెద్దమొత్తంలో మూలధనం అవసరమయ్యే భారీతరహా వ్యాపారం ప్రారంభించలేము.

4. పరిమితంగా రిస్క్ తీసుకోవడం (Limited Risk-taking)

భాగస్తుల రుణబాధ్యత అపరిమితం కావున భాగస్తులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తారు. కావున వారు నష్టభయం వలన కొత్త వ్యాపారాలు చేపట్టరు.

5. ఆగంతకు బాధ్యత ప్రమాదం (Risk of implied authority)

ప్రతి భాగస్వామి చర్యలకు సంస్థ, ఇతర భాగస్తులు కూడ బాధ్యత వుంటుంది. కావున తోటిభాగస్తుని మూర్ఖత్వం, మోసంనకు అందురు భాగస్తులందరూ బాధ్యత వహించ వలసివుంటుంది.

6. ప్రజల విశ్వాసం కొరవడడం (Lack of public confidence)

భాగస్వామ్య సంస్థ ఖాతాలను ఆడిట్ చేసి పచురించనవసరం లేదు. కనుక ప్రజలు దీనిపై విశ్వాసాన్ని కోల్పోతారు.

5.03. భాగస్వామ్య ఒప్పందం అందులోని అంశాలు (Partnership Deed and its Contents)

భాగస్వామ్య ఒప్పందం వ్రాత పూర్వకంగా వుండనవసరం లేనప్పటికీ అపార్థాలను నివారించడానికి ఒప్పందం ముసాయిదా వలన భాగస్తుల మధ్య తలెత్తే అభిప్రాయ భేదాలు తొలగించవచ్చు. ఇది భాగస్వామ్య వ్యాపారం సజావుగా సాగడానికి దాహదపడుతుంది: దీనికి తగినంత స్టాంపులు అతికించి నమోదు (రిజిస్ట్రేషన్) చెయ్యాలి.

భాగస్వామ్య ఒప్పందంలోని అంశాలు (Contents of Partnership Deed)

1. సంస్థ పేరు.

2. ప్రతిపాదిత వ్యాపారం యొక్క స్వభావం.

3. భాగస్వామ్య కాలవ్యవధి

(Duration of partnership)

భాగస్వామ్య వ్యాపారం నిర్ణీతకాలం వరకు మాత్రం నడపు బడుతుదా? లేదా నిర్దిష్టమైన పని పూర్తైయ్యేవరకు కొనసాగిన తర్వాత రద్దు చేస్తారా? అనేది వ్రాసుకోవాలి.

4. మూలధనం సమకూర్పు

(Capital contribution)

సంస్థ అవసరమయ్యే మూలధనాన్ని భాగస్తులు సమకుర్చాలి. ఒక్కొసారి భాగస్తుల దానికి బదులుగా తనకున్న వ్యవస్థాపక శక్తిని, వ్యాపార చతురతను, నిర్వహణనైపుణ్యాన్ని అందించి భాగస్తుడుగా చేరవచ్చు.

5. సంస్థనుంచి నగదు తీసుకోవడం

(Withdrawal from the firm)

భాగస్తులు లాభనష్టాలను పంచుకోనే నిష్పత్తిని ఇక్కడ పొందుపరచాలి. లేకుంటే భాగస్తులందరు లాభనష్టాలను సమాసంగా పంచుకోవాలి.

6. లాభనష్టాలు పంచుకోవలసిన నిష్పత్తి

(Profit/loss sharing)

లాభం పంచుకునే నిష్పత్తి ఒప్పందంలో పేర్కొనకపోతే భాగస్తులందరూ లాభాలను పంచుకోవాలి మరియు నష్టాలను సమానంగా భరించాలి.

7. మూలధనంపై వడ్డీ (Interest on capital)

మూలధనంపై వడ్డీని అనుమతించాలా? వద్దా అనేది వ్రాయాలి. వడ్డీ అనుమతిస్తే ఎంతశాతం ఇవ్వాలి అనేది వ్రాయాలి. ఒకవేళ ఒప్పందపత్రంలో

11th_Commerce_Telugu_Chapter 5.indd 34 19-07-2022 12:31:41

ఏమి వ్రాయనట్లైతే భాగస్వాయ్యచట్టంలో మూలధనంపై వడ్డీకి సంబందించిన నియమాలు వర్తిస్తుంది.

8. సొంతవాడకాలపై వడ్డీ రేటు
(Rate of interest on drawing)

సొంతవాడకాలపై వడ్డీ అనుమతించినట్లైతే వడ్డీ ఎంత శాతం అనే విషయాన్ని తెలియజెయ్యాలి.

9. భాగస్తులనుండి రుణం అనుమతించడం
(Loan from partners)

భాగస్తుల నుంచి సంస్థ రుణాలు తీసుకోవడానికి అనుమతించి నట్లైతే, దానిపై ఎంత వడ్డీ చెల్లించాలి.

10. ఖాతా నిర్వహణ (Account keeping)

ఖతాల నిర్వహణ మరియు ఆడిట్

11. భాగస్తులకు జీతం మరియు కమీషన్
(Salary and Commission to Partners)

భాగస్తులు అందించేసేవలకు ప్రతిఫలంగా చెల్లించవలసిన జీతం లేదా కమీషన్ మొత్తం (దీనిని ప్రత్యేకంగా తెలియచేయకపోతే ఏభాగస్తునికి జీతం చెల్లించరు)

12. విరమణ (Retirement)

భాగస్తుల పదవీ విరమణకు సంబందించిన విషయాలు ఇందులో పొందుపరచాలి. విరమించిన లేదా మరణించిన భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించే విధానం గూర్చి తెలపాలి.

13. గుడ్ విల్‌ను విలువ కట్టడం
(Goodwill valuation)

భాగస్తుని ప్రవేశం, మరణం లేదా విరమణ సందర్భంలో గుడ్‌విల్‌ను విలువకట్టే పద్ధతి.

14. బాధ్యత పంపిణీ
(Distribution of responsibility)

ప్రతి భాగస్తుని అప్పగించిన పనిని ఒప్పందంలో తెలియజెయ్యాని.

15. రద్దు చేసే విధానం
(Dissolution procedure)

సంస్థను రద్దుచేసే విధానం ఆ తర్వాత ఖాతాలు పరిష్కార విధానాన్ని తెలపాలి.

16. వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం

భాగస్తుల మధ్య వివాదాలు ఏర్పడినపుడు మధ్యవర్తిత్వం. వివాదాల పరిష్కారానికి లేదా అభిప్రాయ పద్ధతిని తొలగించుకోవాలి. ఈ క్లాజు ద్వారా ఖరీదైన వ్యాజ్యాలను నివారించవచ్చు.

భాగస్వామ్య ఒప్పదం – నమూన
(Format of Partnership Deed)


भारतीय गैर न्यायिक
एक सौ रुपये
Rs. 100
रु. 100
ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
தமிழ்நாடு TAMIL NADU
02AB 335525
K.MAHALAKSHMI
Deed of Partnership
This deed of partnership is made on [Date, Month, Year] between:
1. [First Partner's Name], [Son/Daughter] of [Mr. Father's Name], residing at [Address Line 1, Address Line 2, City, State, Pin Code] hereinafter referred to as FIRST PARTNER.
2. [Second Partner's Name], [Son/Daughter] of [Mr. Father's Name], residing at [Address Line 1, Address Line 2, City, State, Pin Code] hereinafter referred to as SECOND PARTNER.
3. [Third Partner's Name], [Son/Daughter] of [Mr. Father's Name], residing at [Address Line 1, Address Line 2, City, State, Pin Code] hereinafter referred to as THIRD PARTNER.
4. [Fourth Partner's Name], [Son/Daughter] of [Mr. Father's Name], residing at [Address Line 1, Address Line 2, City, State, Pin Code] hereinafter referred to as

continued...

5.04 భాగస్తుల హక్కులు మరియు విధులు
(Rights and Duties of Partners)

భాడస్తుల హక్కులు మరియు బాధ్యతలను సాధారణంగా భాగస్వామ్య ఒప్పందంలో పెర్కొంటారు. ఒప్పందంలో ఏమి పెర్కొననపుడు భాగస్వామ్య చట్టం లో క్రింద పెర్కొన్న నిబంధనలు వర్తిస్తాయి.

1. భాగస్తుని హక్కులు
(Rights of a Partner)

1. వ్యాపారంలో పాల్గొనే హక్కు
(Right to take part in business)

ప్రతి భాగస్తునికి వ్యాపార నిర్వహణలో పాల్గొనే హక్కు వుంటుంది.

2. సంప్రదించవలసిన హక్కు
(Right to be consulted)

ప్రతి భాగస్తుడు సంస్థకు సంబందించిన అన్ని విషయాలను ఇతర భాగస్తులలో సంప్రదించ

11th_Commerce_Telugu_Chapter 5.indd 35 19-07-2022 12:31:41

వలసిన హక్కు వుంటుంది. సాధారణ విషయాలలో మెజారిటీ భాగస్తుల అభిప్రాయం జరుగుతుంది. కానీ, కొత్తభాగస్తుని ప్రవేశం, వ్యాపార మార్పు వంటి ప్రాథమిక అంశాల విషయమై నిర్ణయాలు తీసుకోనేటప్పుడు భాగస్తులందరి ఏగ్రీవ సమ్మతి అవసరం.

3. పుస్తకాలు, రికార్డులు మరియు పత్రాలను పరిశీలించే హక్కు :

ప్రతి భాగస్తుడు ఖాతా పుస్తకాలను, రికార్డులను పరిశీలన నిమిత్తం కాపీ చేసుకొనే హక్కువుంది.

4. లాభం పంచుకొనే హక్కు:

ప్రతి భాగస్తునికి అంగీకరించిన లాభ–నష్టాలు పంపిణీ నిష్పత్తి ప్రకారం లాభం పంచుకోనే హక్కువుంది. ఒప్పంద పత్రంలో లాభ– నష్టాల పంపిణీ నిష్పత్తిని పేర్కొనకపోతే, భాగస్తులందరూ సమానంగా పంచుకోవాలి.

5. వడ్డీ పొందె హక్కు:

భాగస్తుడు సంస్థకు ఇచ్చిన రుణాలపై అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం వడ్డీ తీసుకొనే హక్కువుంది. వడ్డీ రేటు నిర్ణయించనపుడు చట్టప్రకారం 6% వడ్డీని పొందవచ్చు.

6. నష్టపరిహారం పొందే హక్కు:

సాధారణ వ్యాపార వ్యవహారాలలో ఇతర భాగస్తుల చర్యలకు సంస్థ ద్వారా నష్ట పరిహారం పొందే హక్కు ప్రతి భాగస్తునికి వుంటుంది. సంస్థ తరపున భాగస్తులు చేసిన ఖర్చులను తిరిగి పొందే హక్కు వారికి వుంటుంది. కాకుంటే భాగస్తుడు వివేకంతో వ్యవహరించాలి.

7. వ్యాపారం కోసం భాగస్వామ్య ఆస్తిని వినియోగించే హక్కు :

ప్రతి భాగస్తునికి భాగస్వామ్య ఆస్తిని భాగస్వామ్యం కొరకు ఉపయోగించే హక్కు వుంది.

8. పదవీ విరమణ హక్కు :

ఏ భాగస్తుడైన ఒప్పంద పత్రంలోని నిబంధనల ప్రకారం లేదా భాగస్తుల సమ్మతిలో భాగస్వామ్యం నుంచి విరమించే హక్కువుంది. ఇష్టాపూర్వక భాగస్వామ్యంలో భాగస్తుడు ముందస్తు నోటీసు ఇచ్చి ఏప్పుడైన భాగస్వామ్యం నుంచి విరమించవచ్చు.

9. కొనసాగే హక్కు :

ప్రతి భాగస్తునికి సంస్థలో కొనసాగే హక్కు వుంటుంది. భాగస్వామ్య ఒప్పందంలోని నిబంధనల మేరకు మాత్రమే భాగస్తుని పరిష్కరించడానికి వీలవుతుంది.

2. భాగస్తుని విధులు (Duties of Partner)

1. వ్యాపారం కొనసాగించ వలసిన కర్తవ్యం:

ప్రతి భాగస్తుడు అందరి భాగస్తులకుప్రయోజనం సమకూర్చే విధంగా వ్యాపారన్ని కొనసాగించాలి.

2. నిజాయతీగా నడుచుకోవలసిన విధి:

భాగస్తులు ఒకరిపట్లఒకరు నిజంగా, న్యాయంగా, నమ్మకంగా ఉండాలి. వారిమధ్య అత్యంత విశ్వాసం న్వాయమైన వ్యవహారాలుండాలి.

3. ఖాతాలను సక్రమంగా నిర్వహించవలసిన విధి:

భాగస్తుడు భాగస్వామ్యం యొక్క వాస్తవమైన పూర్తి ఖాతాపుస్తకాలను నిర్వహించడానికి కట్టబడివుండాలి. అతను చేసిన ఖర్చుకు తగిన వోచర్లను సమర్పించాలి. వారి దగ్గరకు వచ్చిన సంస్థ సొమ్ము మొత్తం అప్పగించాలి.

4. సంస్థకు జరిగిన నష్టపరిహారం చెల్లించవలసిన కర్తవ్యం:

వ్యాపార నిర్వహకాలో భాగస్తుల మోసపూరిత ప్రవర్తన ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం వలన సంస్థకు నష్టం జరిగితే నష్టపరిహారం చెల్లించాలి.

5. నష్టాన్ని పంచుకోవలసిన కర్తవ్యం :

భాగస్తులందరు అంగీకరించిన నిష్పత్తి ప్రకారం నష్టాన్ని పంచుకోవాలి. నిష్పత్తిని పెర్కొననప్పుడు అందురూ నష్టాన్ని సమాసంగా పంచుకోవడానికి కట్టుబడి వుండాలి.

6. పారితోషికం పొందే విధి:

భాగస్తుల మధ్య ఒప్పందం ఉంటే తప్ప నిర్వహణ భాగస్తునిలో సహా ఏ భాగస్తుడు తాను చేసిన పనికి పారిలోషికం (జీతం లేదా కమీషన్) తీసుకోకూడదు.

7. సొంత ఉపయోగం కోసం సంస్థ ఆస్తిని ఉపయోగించకూడదనే విధి:

భాగస్వామ్యంనకు చెందిన ఆస్తి భాగస్తులకు చెందినదైనప్పటికి, వానిని భాగస్తులు తన సొంత ప్రయోజనం కోసం ఉపయోగించ కూడదు.

11th_Commerce_Telugu_Chapter 5.indd 36 19-07-2022 12:31:41

8. పోటీ వ్యాపారం చేపట్టకూడదనే విధి:

ఏ భాగస్తుడు కానీ పోటిగా అదే వ్యాపారాన్ని చేపట్టుకూడదు. ఒక వేళ చేపట్టినట్లైతే ఆవ్యాపారలాభాన్ని మొత్తం సంస్థకు అప్పగించాలి. ఏ భాగస్తుడు రహస్య లాభాన్ని ఆర్జించకూడదు.

9. తన అధికార పరిధిలోపల పనిచేయువిధి:

ప్రతి భాగస్తుడు తన అధికార పరిధికి లోబడి నడుచుకోవడం అతని విధి.

10. భాగస్వామ్యంలో తన వాటాను ఇతరులకు కేటయించడానికి లేదా బదిలీ చేయడానికి ముందు ఇతర భాగస్తులను సంప్రదించ వలసిన విధి:

సంస్థలోని ఇతర భాగస్తుల సమ్మతి లేకుండా ఏ భాగస్తుడు కానీ ఇతరులకు సంస్థలోని తన వాటును బదిలీ చేయడానికి వీలు లేదు.

3. భాగస్తుని బాధ్యతలు (Liabilities of Partner)

1. రుణబాధ్యత వ్యక్తిగతము, ఉమ్మడిగతము:

సంస్థ చర్యలకు భాగస్తులందరూ వ్యక్తిగతంగాను, ఉమ్మడిగాను భాద్యత వహించాలి. అనగా సంస్థ రుణదాతల అప్పుతీర్చడానికి సంస్థ ఆస్తులు చాలకపోతే వారి స్వంత ఆస్తులనుంచి కూడ రుణదాతలు తమకు రావలసిన అప్పును వసూలు చేసుకోవచ్చు.

2. మూడవ వ్యక్తికి కలిగిన నష్టానికి సంబంధించిన బాధ్యత :

సాధారణ వ్యాపార వ్యవహారాలలో తప్పుల వలన మూడవ వ్యక్తికి నష్టం సంభవించినట్లైతే సంస్థ బాధ్యత వహించాలి. అనగా ప్రతి భాగస్తుడు బాధ్యత వహించాలి.

3. మూడవ పార్టీ వలన కలిగిన నష్టానికి భాద్యత :

భాగస్తుడు సంస్థకు చెందిన డబ్బులేదా ఆస్తిని మూడవ వ్యక్తి నుండి స్వీకరించి దానిని దుర్వినియోగం చేసినట్లైతే సంస్థ నష్టాన్ని పొందే హక్కువుంది.

భాగస్వామ్యంలో రకాలు (Types of Partnership)



1. ఐచ్ఛిక భాగస్వామ్య (Partnership at will)

ఒక నిర్ణీత కాల పరిమితి లేకుండా వ్యాపారాన్ని కొనసాగించే విధంగా భాగస్వామ్యంను ఏర్పాటు చేసినట్లైతే దానిని ఐచ్ఛిక భాగస్వామ్యం అంటారు. మరోమాటలో చెప్పాలంటే సంస్థ కొనసాగే కాల పరిమితిని పెర్కొనరు. ఎవరైన భాగస్తులు రద్దు కోరుతూ నోటీసు జారీ చేసినట్లైతే ఇవి రద్దువుతుంది. భాగస్తుల మధ్య పరస్పర సహకారం విశ్వాసం ఉన్నంతవరకు ఈ రకమైన భాగస్వామ్యం తన కార్యకాలపాలను కొనసాగిస్తుంది. భాగస్తులెవరైన సంస్థ రద్దుకోరుతూ నోటీసు ఇచ్చినట్లైతే ఇది రద్దవుతుంది. కావున దీనిని ఐచ్ఛిక భాగస్వామ్యం అంటారు.

2. నిర్ణీత కాలవ్యవధి భాగస్వామ్యం

ఒక నిర్ధిష్ట కాలవ్యవధిలో ఏర్పాటు చేసిన భాగస్వామ్యంను నిర్ణీత కాల వ్యవధి భాగస్వామ్యం అంటారు. నిర్ధిష్ట కాలం ముగిసిన తర్వాత భాగస్వామ్యం ముగిస్తుంది. నిర్ధిష్ట కాలం తర్వాత కూడా భాగస్వామ్యం కొనసాగినట్లైతే అది ఐచ్ఛిక భాగస్వామ్యం అవుతుంది. తర్వాత భాగస్తులు ఎవరైన దీని రద్దు కోరుతూ నోటీసు ఇచ్చినట్లైతే అది రద్దువుతుంది.

11th_Commerce_Telugu_Chapter 5.indd 37 19-07-2022 12:31:42

3. ప్రత్యేక భాగస్వామ్యం (Particular partnership)

ఒక నిర్ధిష్టమైన పనిని లేదా వ్యాపారాన్ని చేపట్టడానికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భాగస్వామ్యంను 'ప్రత్యేక భాగస్వామ్యం' అంటారు. ఈ సంస్థ నిర్ధిష్ట పనిపూర్తైయ్యే వరకు కొనసాగుతుంది. పనిపూర్తయిన వెంటనే రద్దవుతుంది. సంస్థను రద్దు చేయకుండా కొత్త కార్యకలాపాలు చేపట్టినట్లైతే భాగస్తుల హక్కులు బాధ్యతలు అసలు భాగస్వామ్యంలో లాగే వుంటుంది. భాగస్తులు ఎవరైన రద్దుకోరుతూ నోటీసు ఇచ్చినట్లైతే సంస్థ రద్దవుతుంది.

పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం (Limited Liability Partnership (LLP) Act, 2008)

భారతదేశంలో "పరిమిత రుణ బాధ్యత భాగస్వామ్య (ఎల్ఎల్పి) చట్టం 2008" జనవరి 9, 2009 న భారతదేశ అధికారిక గెజిట్‌లో ప్రచురితమైంది. ఈ చట్టం మార్చి, 31, 2009 నుండి అమలులోకి వచ్చింది. మొదటి ఎల్ఎల్పి 2.4.2009 ఏర్పడింది.

ప్రస్తుతం 'పరిమిత రుణబాధ్యత చట్టం క్రింద సుమారు 10,000 ఎల్ఎల్పి ఏర్పాటు చేసి, నమోదు చేయబడింది ఎల్ఎల్పి చట్టం, 2008 ఒక ప్రత్యేక చట్టం దీనికి భారతబాగస్వామ్య చట్టం 932లోని నిబంధనలు వర్తించవు. ఇది భాగస్తుల మధ్యగల ఒప్పందం ద్వారా నియంత్రించబడుతుంది. ప్రతి పరిమిత రుణ బాధ్యత బాగస్వామ్యం "పరిమిత బాధ్యత భాగస్వామ్యం" అనే పదాలను కాని దాని ఎక్రోనిం "ఎల్ఎల్పి"ని కాని దాని పేరు చివరన వుండాలి.

4. పరిమిత రుణబాధ్యత భాగస్వామ్యం (ఎల్ఎల్పి) (Limited Liability Partnership-LLP)

పరిమిత రుణ భాద్యత గల భాగస్వామ్యం సేవారంగం, చిన్న తరహా వ్యాపార సంస్థలలో బాగా ప్రాచుర్యం పొందింది. పరిమిత రుణ బాధ్యత భాగస్వామ్యం అంటే సంస్థ అప్పులు చెల్లించడానికి వ్యాపార ఆస్తులు మాత్రమే అమ్మి చెల్లిస్తారు, భాగస్తుల స్వంత ఆస్తులకు బాధ్యత లేదు. ఇవి కాస్ట్ అకౌంటెంట్లు, కంపెనీ సెక్రటరీలు, చార్టర్డ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, వైద్యులు వంటి ప్రముఖ నిపుణులలో ఇది మంచి ప్రాచుర్యం పొందింది. యు.ఎస్.ఎ., సింగపూర్, థాయ్‌లాండ్, యూ.కె. వంటి దేశాలు ఇది అమలులో వుంది. ఇది భారతదేశంలో 2008 నుండి అమలులోకి వచ్చింది. పరిమిత రుణ బాధ్యత భాగస్వామ్యం (ఎల్ఎల్పి) చట్టం, 2008.

5.05 భాగస్తులలోని రకాలు (Types of Partners)

1. సక్రియ భాగస్తుడు/క్రియాశీల భాగస్తుడు (Active Partner)

భాగస్వామ్య వ్యాపార వ్యవహారాలలో చురుగ్గా లేదా క్రియాశీలంగా వ్యవహరించే భాగస్తున్ని సక్రియ భాగస్తుడు లేదా క్రీయాశీల భాగస్తులు వుంటారు. భాగస్వామ్యం లోని ప్రతిభాగస్తునికి వ్యాపార నిర్వహణలో పాల్గొనే హక్కు వున్నప్పటికి అందరూ పాల్గొనకపోవచ్చు.

2. నిద్రపోయే భాగస్తుడు (Sleeping Partner or Dormant Partner)

ఈ తరహా భాగస్తుడు మూలధనాన్ని సమకూర్చుతాడు లాభనష్టాలలో తన వాటాను పంచుకొంటాడు. కానీ వ్యాపార నిర్వహణలో పాల్గొనడు. బయట ఇతను భాగస్తుడని కూడా తెలియదు. ఇతను ఇతర భాగస్తులలాగ అపరిమిత రుణ బాధ్యత కలిగి, మూడవ వ్యక్తికి బాధ్యత వహిస్తాడు.

3. నామ మాత్రపు భాగస్తుడు (Nominal Partner)

ఈ తరహా భాగస్తుడు సంస్థకు మూలధనం అందించడం వ్యాపార నిర్వహణలో పాల్గొనడం కానీ జరగదు. తన పేరును మాత్రం సంస్థకు ఇస్తాడు. సంస్థ ఇతనికి వున్న మంచిపేరు, ఖ్యాతిని వుపయోగించి అధనపు వ్యాపారాన్ని

11th_Commerce_Telugu_Chapter 5.indd 38 19-07-2022 12:31:42



ఆకర్షించవచ్చు, నిధులను సులభంగా సేకరిస్తుంది. ఈ భాగస్తుడు అసలు భాగస్తులు లాగ సంస్థ చర్యలకు అప్పులకు బాధ్యత వహించినప్పటికీ ఇతనికి సంస్థ లాభాలలో వాటా వుండదు.

4. లాభాలలో మాత్రం భాగస్తుడు (Partner in Profits only)

సంస్థలో భాగస్తుడుగా చేరేటప్పుడు సంస్థ లాభాలలో మాత్రం నిర్ణీతశాతం వాటాలో చేరినట్లైతే ఆ భాగస్తున్ని లాభాలలో మాత్రం భాగస్తుడు అంటారు. దీని అర్థం ఈ భాగస్తుడు సంస్థ నష్టాలతో సంబంధం లేదు. కానీ ఇతర భాగస్తుల మాదిరిగానే మూడవ పార్టీ అప్పులకు బాధ్యత వహిస్తాడు. సాధారణంగా ఈ రకమైన భాగస్తులు వ్యాపార నిర్వహణలో పాల్గొనరు.

5. ఎస్టోపెల్ భాగస్తుడు (Partner by Estoppel)

ఒక వ్యక్తి తనంతట తాను తన మాటల ద్వారా కానీ, చర్యల ద్వారా కానీ ఫలాన సంస్థలో భాగస్తుడుని ఆసంస్థలో నిజానికి భాగస్తుడు కాకపోయినప్పటికీ నమ్మిస్తాడు. ఇటువంటి భాగస్తుడ్ని ఎస్టోపెల్ భాగస్తుడు అంటారు. దీనిని నమ్మి బయటి వ్యక్తులు సంస్థకు అప్పు ఇచ్చినట్లైతే దానికి ఇతను బాధ్యత వహించాలి.

6. ప్రకటిత భాగస్తుడు (Partner by Holding out)

ఒక వ్యక్తిని ఫలాన సంస్థలో భాగస్తుడని ప్రకటించినపుడు అతనికి ఆ విషయం తెలిసిన తర్వాత కూడ దానిని ఖండించనపుడు, దానిని నమ్మి బయటి వ్యక్తులు సంస్థకు అప్పుఇచ్చినట్లైతే దానికి అతను బాధ్యత వహించాలి.

7. రహస్య భాగస్తుడు (Secret Partner)

సంస్థలో పలాన వ్యక్తి భాగస్తుడని ఎవరికి తెలియదు. ఇతర భాగస్తులవలె ఇతనికి అన్ని హక్కులు, బాధ్యతలు వుంటాయి.

8. మైనర్ భాగస్తుడు (Minor Partner)

ఇండియన్ మెజారిటీ చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండని వ్యక్తి మైనరు. మైనర్‌కు సంరక్షకున్ని నియమించినట్లైతే 21 సంవత్సరాలు నిండే వరకు అతనిని మైనర్‌గా భావించాలి. భాగస్వామ్య ప్రయోజనాల కోసం అతనిని భాగస్తుడుగా చేర్చుకోవచ్చు. ఒప్పందం ఫలితంగా భాగస్వామ్యం ఏర్పడుతుంది. మైనర్‌కు కాంట్రక్టు కుదుర్చుకోనే అర్హత లేదు. కావున మైనర్ భాగస్తుడుగా కొత్త భాగస్వామ్యం ఏర్పాటు చేయలేము. కానీ ఇది వరకే ఏర్పాటుచేసి కొనసాగుతున్న సంస్థలో అందరీ భాగస్తుల అనుమతిలో సంస్థ ప్రయోజనానికి మైనర్‌ను భాగస్తునిగా చేర్చుకోవచ్చు.

11th_Commerce_Telugu_Chapter 5.indd 39 19-07-2022 12:31:42

భాగస్వామ్య నమోదు (Registration of Partnership)

భారత భాగస్వామ్యచట్టం ప్రకారం భాగస్వామ్య నమోదు తప్పనిసరి కాదు. దాని నమోదు ఐచ్చికం. భాగస్వామ్యంలో ఉత్పన్నమయ్యే కొన్ని పరిణమాల వలన దాని నమోదు తప్పనిసరియైనది.

5.06 నమోదు చేయు విధానం (Procedure for Registration)

నమోదు కోసం క్రింది వివరాలలో ఒక ప్రకటన తయారు చేయాలి.

1. సంస్థ పేరు.
2. వ్యాపార ప్రధాన కేంద్రం
3. సంస్థ వ్యాపారం నిర్వహించే ఇతర ప్రదేశాలపేర్లు
4. భాగస్తులందరి పేర్లు వారి చిరునామా.
5. ప్రతి భాగస్తుడు సంస్థలో చేరిన తేది.
6. సంస్థ వ్యాపారం చేసే కాల వ్యవధి.

పై వివరాలలో ఒక నివేదికను తయారుచేసి భాగస్తులందరు సంతకం చేసి అవసరమైన ఫీజుతోపాటు భాగస్వామ్య సంస్థల రిజిస్ట్రార్ కు సమర్పించాలి.

పై వివరాలలో ఏదైన మార్పువుంటే మార్పుచేసిన 14 రోజుల లోపల రిజిస్ట్రార్‌కు తెలియచెయ్యాలి.

5.07 భాగస్వామ్యాన్ని నమోదు చేయకపోవడం వలన కలిగే దుష్పరిణామాలు (Drawbacks of Non-Registration of Partnership)

1. ఇతరులపై దావా వేసే హక్కువుండదు:

నమోదు కానీ సంస్థ తమకు రావలసిన మొత్తాల మహలు కొరకు మూడవ పార్టీ మీద దావా చేయుటకు వీలుకాదు. దాని రుణదాతలు దాఖలు చేసిన ఏ దాఖలు పెట్-ఆప్ చేయమని డిమాండ్ చేయడానికి కూడ దీనికి హక్కు లేదు.

2. హక్కుకోసం దావా వేసే హక్కు:

ఒప్పందం ప్రకారం తమ హక్కు కోసం ఇతరులపై దావా వేయవచ్చు. ఉదాహరణకు పేటంట్ హక్కు ట్రెడ్ మార్క్ ఉల్లంఘనకు సంస్థ దావా చేయవచ్చు.

3. సంస్థ పై దావా చేయడానికి మూడవ పార్టీకి హక్కు:

సంస్థ నమోదు కానప్పటికి దాని పై దావా వేయడానికి మూడవ పార్టీకి హక్కువుంది. అనగా సంస్థపైన, దాని భాగస్తుల పైన బయటి వ్యక్తులు దావా వేయవచ్చు.

నమోదుకానీ సంస్థ యొక్క భాగస్తుడు భాగస్వామ్య ఒప్పందంలోని తన హక్కుల అమలుకోసం సంస్థ పైన సహ భాగస్తుల పైన దావా వేయలేదు. కానీ సంస్థ రద్దు కోరుతూ లేదా రద్దయిన సంస్థ ఖాతాల కోసం లేదా రద్దయిన సంస్థలో ఆస్తులలో తనవాటాకోసం భాగస్తుడు దావా వేయవచ్చు.

క్లుప్తంగా సంస్థ ను నయోదు చేయనప్పటికి క్రింది హక్కులను ప్రభావితం చేయదు.

1. దావా విలువ ₹100 కు మించనపుడు
2. భారతదేశంలో వ్యాపారం చేయని సంస్థలు లేదా ఆ సంస్థలోని భాగస్తుల హక్కులు
3. దివాళ తీసిన భాగస్తుని యొక్క ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి నియమించిన అసైనీ లేదా రిసీవర్ యొక్క అధికారం
4. పైన వివరించిన విధంగా ఒప్పందంలో లేని విషయాలు పై దావా వేసినపుడు
5. సంస్థలు లేదా దాని భాగస్తుల పైన మూడవ పార్టీకి వున్న హక్కులు
6. పైన తెలిపిన విధంగా సంస్థ రద్దుకోరుతూ లేదా రదైన సంస్థ ఖాతాల కోసం లేదా రద్దయిన సంస్థలో ఆస్తులలో తన వాటా కోసం భాగస్తుడు దావా వేయవచ్చు.

సంస్థను ఎప్పుడైన రిజిస్ట్రేషన్ చేయవచ్చు. సంస్థను రిజిస్ట్రేషన్ చేసినప్పుడు అన్ని సమస్యలు అదృశ్యమవుతుంది.

11th_Commerce_Telugu_Chapter 5.indd 40 19-07-2022 12:31:42

5.08 భాగస్వామ్యం రద్దు (Dissolution of Partnership)

భాగస్వామ్యం రద్దు, భాగస్వామ్య సంస్థ రద్దు వేరువేరు. భాగస్తులందరి మధ్యసంబంధం ముగిసినట్లైతే దానిని సంస్థ రద్దు అయినట్లు సంస్థలో భాగస్తులలో ఎవరైన అనర్హతకు గురైనట్లైతే, భాగస్వామ్యం రద్దవుతుంది. కానీ ఇతర భాగస్తులు కొత్త భాగస్వామ్య ఒప్పందం లో సంస్థను కొనసాగించవచ్చు.

అ) సంస్థరద్దు (Dissolution of firm)

సంస్థ రద్దు చేసినట్లైతే భాగస్వామ్యం కూడ రద్దువుతుంది. సంస్థ రద్దులో భాగస్వామ్య వ్యాపారం ముగుస్తుంది. దాని ఆస్తులను అమ్మి రుణదాతలకు చెల్లిస్తారు. సంస్థ రద్దు తర్వాత వ్యాపారం కొనసాగదు.

ఉదాహరణ : ఎ.బి.సి లు ఒక వ్యాపారంలో భాగస్తులు భాగస్తులందరు కలిసి వ్యాపారాన్ని రద్దు చెయ్యాలను కొంటే దానిని సంస్థ రద్దు అంటారు.

ఆ) భాగస్వామ్యం రద్దు (Dissolution of partnership)

భాగస్వామ్యం రద్దు అంటే భాగస్వామ్య ఒప్పందం ముగియడం అని అర్థం. భాగస్వామ్యం భాగస్తుని దివాళ, విరమణ, భాగస్వామ్య కాలవ్యవధి ముగియడం వలన రద్దవుతుంది. భాగస్వామ్య రద్దు తర్వాత కూడ వ్యాపారం కొనసాగుతుంది. ఉదాహరణకు: ఎ,బి,సి,లు ఒక వ్యాపారంలో భాగస్తులు. 'ఎ' వ్యాపారం నుంచి

విరమించుకోంటే 'బి' మరియు 'సి' లు వ్యాపారన్ని కొనసాగిస్తే దీనిని భాగస్వామ్యం రద్దు అంటారు.



భాగస్వామ్య సంస్థ రద్దుకు దారితీసే వివిధ పరిస్థితులను రద్దు (Dissolution) అనే ఆంగ్ల పదంలోని తొలి అక్షరం తీసుకొని క్లుప్తంగా వివరించడమైనది.

D - భాగస్తుని మరణం

I - భాగస్తుని అసమర్థత

S - ప్రత్యేక భాగస్వామ్యం విషయాంలో నిర్ణీతకాలం ముగిసినపుడు

S - భాగస్తుని తీవ్రమైన దుష్ప్రవర్తన.

O - పని పూర్తి కావడం (ప్రత్యేక భాగస్వామ్యం)

L - భాగస్తునికి మతి స్థిమితం లేకపోవడం

U - అని వార్యమైన నిరంతర నష్టం

T - సంస్థ యొక్క ఆసక్తి బదిలీ

I - భాగస్తుని దివాలా.

O - అభ్యంతకరమైన, చట్టవిరుద్ద లక్ష్యాలు

N - భాగస్తుడు రద్దు కోరుతూ నోటీసు ఇచ్చినపుడు.

భాగస్వామ్యం రద్దు, భాగస్వామ్య సంస్థ రద్దు మధ్య ప్రాథమిక తేడా ఏమిటంటే, భాగస్వామ్య రద్దయినపుడు సంస్థ రద్దుకాదు, కానీ సంస్థ రద్దయినపుడు భాగస్వామ్యం కూడ రద్దవుతుంది.

భాగస్వామ్యం రద్దు క్రింది సందర్భాలలో జరుగుతుంది.

1. లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మారినపుడు
2. కొత్త భాగస్తుని ప్రవేశం
3. భాగస్తుని విరమణ లేదా మరణం సందర్భలో
4. భాగస్తుని దివాలా
5. భాగస్వామ్యం కాల వ్యవధి ముగిసినపుడు
6. నీర్ణీత పని పూర్తి చేసినపుడు
7. ఒప్పందం ద్వారా రద్దు.

11th_Commerce_Telugu_Chapter 5.indd 41 19-07-2022 12:31:42



i. భాగస్వామ్య సంస్థ రద్దు రెండు విధాలుగా జరుగుతుంది.

అ. కోర్టు ఉత్తర్వులు లేకుండా

ఆ. కోర్టు ఉత్తర్వులలో

అ.కోర్టు ఉత్తర్వులు లేకుండా (Without the order of the court)

i. **ఒప్పందం లేదా పరస్పర అంగీకారంలో :** సంస్థ వ్యవహారాలను నిలిపివేయాలని భాగస్తులందరు అంగీకరించినపుడు సంస్థ రద్దవుతుంది. ఒప్పందం ద్వారా భాగస్వామ్యం ఏర్పడినట్లైతే ఒప్పందం ద్వారా రద్దు చేయవచ్చు.

ii. **ఒకరు తప్ప భాగస్తులందరు దివాలా తీసినపుడు:** భాగస్తులలో ఒకరుగాని లేదా భాగస్తులందరు దివాలా తీసినపుడు తప్పనీసరిగా సంస్థ రద్దవుతుంది.

iii. **వ్యాపారం చట్ట విరుద్ధమైనపుడు:** భాగ్యస్వామ్యం ద్వారా చేసే వ్యాపారం చట్టవిరుద్దమైనదిగా ప్రకటించినపుడు సంస్థ రద్దవుతుంది.

11th_Commerce_Telugu_Chapter 5.indd 42 19-07-2022 12:31:42



పోర్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విజయగాథ భాగస్వామ్య సంస్థ కంపెనీగా అభివృద్ధి చెందింది)

సమాజానికి నాణ్యతలో కూడిన ఆరోగ్యం సంరక్షణను అందించాలనే దృడ సంకల్పంలో 1977 లో పోర్ట్స్ సంస్థను ఏర్పాటు చేశారు. 35 సంవత్సరాలుగా ఫార్మా పరిశ్రమలో ఆరోగ్య సంరక్షణలో రాణిస్తున్నది. పోర్ట్స్ రోగులను వినూత్నమైన అంకిత భావంలో విలువ ఆధారిత ఉత్పత్తుల శ్రేణిని అందుబాటులోనికి తెచ్చింది. దీని ప్రధాన కేంద్రం చెన్నైలోవుంది.

పోర్ట్స్ ఉత్పత్తులను దేశ విదేశాలలోని వైద్యులు వెంటనే ప్రాక్టీస్ కొరకు అంగీకరిస్తున్నారు. ఈ సంస్థ ఉత్పత్తులు బారతదేశంతో సహా ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాలలో అమ్ముడు పోతున్నది. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఔషద సంస్థలలో ఇది ఒకటి. ఔషద పరిశ్రమ రంగంలో సుశిక్షుతులైన 1500 మంది నిపుణుల బృందం పనిచేస్తున్నది.

iv. నోటీసు ద్వారా రద్దు:

ఐచ్చిక భాగస్వామ్యంలో సంస్థ రద్దు కోరుతూ ఇతర భాగస్తులకు నోటీసు పంపినపుడు సంస్థ రద్దవుతుంది

v. అనుకోని సంఘటనలు జరిగినపుడు:

భాగస్వామ్యం రద్దులో సంస్థను కూడా రద్దు చేయవలసి రావచ్చు. భాగస్తులు దానిని కొనసాగించదలిస్తే తప్ప సంస్థ రద్దవుతుంది.

i. నిర్ణీత కాల వ్యవధిగల భాగస్వామ్యంలో వ్యవది ముగిసినపుడు

ii. ప్రత్యేక భాగస్వామ్యంలో నిర్ధిష్ట పని పూర్తయిన తర్వాత

iii. భాగస్తుని మరణం

iv. భాగస్తుని విరమణ

v. భాగస్తుని దివాళ.

పైన పెర్కొన్న సందర్భాలలో మిగిలిన భాగస్తులు వ్యాపారం కొనసాగించక పోయినట్లైతే సంస్థ తనంతటతాను రద్దవుతుంది.

ఆ. కోర్టుద్వారా రద్దు (Dissolution through court)

క్రింది సందర్భాలలో భాగస్తులెవరైన సంస్థ రద్దుకోరుతూ కోర్టును ఆశ్రయించినపుడు సంస్థను రద్దు చేయమని కోర్టు ఉత్తర్వులు జారీ చేయవచ్చు.

ఎ. భాగస్తుడు మతిస్థిమితం కొల్పోయినపుడు

బి. భాగస్తులవరైన శాశ్వతంగా అమర్ధతకు గురైనపుడు

సి. భాగస్తుడు మోసపూరిత ప్రవర్తన

డి. ఒప్పంద ఉల్లంఘన వలన వ్యాపారం నిర్వహణ అసాధ్యమైనపుడు

ఇ. మూడవ వ్యక్తికి తన ఆసక్తిని బదిలీ చేసినపుడు

ఎఫ్. నిరంతర నష్టం

జి. సంస్థను రద్దు చేయడం సమంజసమని కోర్టు భావించినపుడు.

11th_Commerce_Telugu_Chapter 5.indd 43 19-07-2022 12:31:42

ముఖ్యమై పదాలు:

కర్త	మితాక్షర
దాయభాగ	సహభాగస్తులు
ప్రత్యేక న్యాయసత్వం	రద్దు.



భవిష్‌త్ అభ్యాసన కోసం:

ఎ) రాయన్ హస్తకళల వ్యాపారాన్ని ఉమ్మడి-హిందూ కుటుంబం వ్యాపారంగా తన కుటుంబ సభ్యులతో కొనసాగిస్తున్నాడు. కుటుంబ పెద్ద అయిన రాయన్ కర్త గా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. వ్యాపారానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి అతనికి అధికారం వుంది. కుటుంబ సభ్యులకు తెలియకూడా అతను చాలా సార్లు నగదుకు సరుకును అమ్మాడు. దీని ఫలితంగా లాభాలు తగ్గాయి. ఇతను కుటుంబ ఆస్తిని అమ్మితన కుమారైకు వివాహ కానుకగా ఇచ్చాడు. పై సందర్భాలలో కర్తగా అతను ఏ విలువలు పాటించలేదు.

బి) పళణి ఒక ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్ ఇద్దరు వ్యాపారస్తులలో కలిసి తనలో పాటు భాగస్వామ్యంలో పాల్గోని టేప్‌రికార్డర్లు తయారిలో వ్యాపారంలో పాల్గోనమని కోరాడు. వారు పెట్టుబడి పెట్టడానికి సిద్దపడ్డారు. అతని లాభాలలో 4 వ వంతు లాభం ఇవ్వడానికి అంగీకరించారు. నీవు ప్రత్యేకంగా పళణికి ఏమి సలహాఇస్తారు?



స్వీయ ఆలోచనకోసం:

i. మీ సమీప ప్రాంతంలో ఉమ్మడి హిందు కుటుంబం నిర్వహించే రెండు ఆసుపత్రులను వ్రాయండి?
ii. ఉమ్మడి హిందూ కుటుంబం ద్వారా ఎగుమతి వ్యాపారం ఎలా నిర్వహిస్తావు?
iii. ఉమ్మడి హిందూ కుటుంబం ద్వారా బస్సులను నడుపు వ్యాపారం ఏలా చేస్తావు?
iv. చట్ట ప్రకారం బాగస్వామ్య వ్యాపారాన్ని నీ స్నేహితులతో కలిసి నిర్వహిస్తావు?
v. మీ సమీప పట్టనంలోని బాగస్వామ్య సంస్థల పేర్లు తెలపండి.



సందర్భ పరిశీలన:

ఎ) ఒక తండ్రి సొంతంగా వ్యవసాయ భూమి కలిగి ఉండెను అతను ఆభూమిని తన ముగ్గురి కుమారుల పేరిట మార్చాడు. రెవెన్యూ రికార్డులలో ఒక్కొక్క, కుమారుని పేరు 1/3 వంతు భూమి వున్నట్లు రికార్డు చేసారు. తండ్రి ఇటీవల చనిపోయాడు. భూమి ముగ్గురి అన్నదమ్ములకు భౌతికంగా పంచలేదు. తండ్రి చనిపోయిన తర్వాత పెద్దకొడుకు భూమిని నిర్వహిస్తున్నాడు. భూమి ముగ్గురి అన్నదమ్ములకు అనువంశిక ఆస్థి కాదా? ఆ ఆస్థిని ఉమ్మడి హిందూ కుటుంబ ఆస్థిగాభావించ వచ్చా? భావించనట్లైతే అది తండ్రి మరణానంతరమా? లేక భూమి కుమారుల పేరిట వ్రాసిన తేదీనుంచా?

బి) నీవు ఉమ్మడి హిందూ కుటుంబంలో వ్యాపారం నిర్వహిస్తున్నట్లు భావించి కుటుంబ వంశ వృక్షంను పటం రూపంలో గీయండి.

11th_Commerce_Telugu_Chapter 5.indd 44 19-07-2022 12:31:42

అభ్యాసము

7Z8AX

I. సరైన సమాధానమును ఎంపిక చేయండి

1. ఉమ్మడి హిందూ కుటుంబం యొక్క సంస్థ ఎవరిచే నిర్వహించబడుతుంది?

ఎ. యజమాని

బి. కర్తా

సి. నిర్వాహకుడు

డి. భాగస్వామి.

2. ఉమ్మడి హిందూ కుటుంబ సంస్థలో, సభ్యత్వం ఎలా పొందుతారు?

ఎ. ఒప్పందం ద్వారా

బి. పుట్టుక ద్వారా

సి. పెట్టుబడి పెట్టుబడి ద్వారా

డి. మేనేజింగ్ ద్వారా

3. ఉమ్మడి హిందూ కటుంబంలోని సభ్యులను _____ అంటారు.

ఎ. కర్తా

బి. సహ వారసుడు

సి. తరాలు

డి. భాగస్వాములు

4. కుటుంబంలోని మగ సభ్యులకు మాత్రమే పుట్టుకతో వారసత్వ హక్కు లభిస్తుంది _____.

ఎ. హిందూ చట్టం

బి. మితాక్షరలా

సి. దయభాగా చట్టం

డి. ఇవి ఏవి కావు

5. భాగస్వామ్యం _____ చేత ఏర్పడుతుంది.

ఎ. ఒప్పందం

బి. వ్యక్తుల మధ్య సంబంధం

సి. ప్రభుత్వ దిశ

డి. స్నేహం

జావాబులు

1. బి 2. బి 3. బి
4. బి 5. ఎ

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. కర్త అని ఎవరిని పిలుస్తారు?
2. హిందూ చట్టం యొక్క రెండు రకాలు ఏమి?
3. భాగస్తుడు అని ఎవరిని అంటారు?
4. నిద్రపోయే భాగస్తుడు అని ఎవరినంటారు?
5. రద్దు ఎన్ని రకాలు?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. HUF యొక్క ఏదైనా 3 లక్షణాలను వ్రాయండి.
2. భాగస్వామ్య సంస్థలో కనీస మరియు గరిష్ట సభ్యుల సంఖ్య ఎంత ?
3. భాగస్వామ్య ఒప్పందం యొక్క అర్థం ఏమి?

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. భాగస్వామ్య ఒప్పందంలోని అంశాలేవి? (ఏవేని. 5)
2. భాగస్వామ్య సంస్థ రద్దు చేసే విధానాలను వివరించండి? (ఏవేని. 5)
3. ఒక సంస్థ యొక్క రిజిస్ట్రేషన్ విధానాన్ని వ్రాయండి.

11th_Commerce_Telugu_Chapter 5.indd 45 19-07-2022 12:31:42

పరిశీలన గ్రంథాలు

1. Bhushan,Y.K, 2013, Business Organisation and Management
2. Sundar,K 2017, Business Organisation
3. Sherlekar,S.A., Sherlekar,V.S, Business Organisation and Management
4. Rao,V.S.P,2012, Business Organisation,
5. https://in.kompass.com

11th_Commerce_Telugu_Chapter 5.indd 46 19-07-2022 12:31:42

భాగం II వ్యాపార సంస్థల రకాలు

అధ్యాయం
6

జాయింట్ స్టాక్ కంపెనీ (JOINT STOCK COMPANY)

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i.. జాయింట్ స్టాక్ కంపెనీ – అర్థం

ii. లక్షణాలు, ప్రయోజనాలు, అప్రయోజనాలు

iii. కంపెనీల రకాలు

iv. కంపెనీ సంస్థాపనా పత్రం – అందులోని అంశాలు

v. కంపెనీ నియమావళి – అందులోని అంశాలు

vi. పరిచయ పత్రం – అందులోని అంశాలు

6.01 కంపెనీ – అర్థం మరియు నిర్వచనం

జాయింట్ స్టాక్ కంపెనీ అనేది సొంతవ్యాపారం మరియు భాగస్వామ్యంలోని పరిమితులను అధిగమిస్తూ ఏర్పడిన ఒక ప్రత్యేకమైన వ్యాపార సంస్థ. సైన్స్ అండ్ టెక్నాలజీలో పురోగతి మరియు పారిశ్రామిక విప్లవం యొక్క ఫలితంగా పెద్ద ఎత్తున పరిశ్రమను నడపడానికి పెద్ద మొత్తంలో మూలధన పెట్టుబడి మరియు అత్యంత అధునాతన నిర్వాహక నైపుణ్యం అవసరమైంది. భాగస్వామ్యంలోని పరిమిత మూలధనం నిర్వాహక సామర్థ్యం మరియు అపరిమిత బాధ్యత వలన ఆధునిక కాలంలో పెద్ద ఎత్తున పరిశ్రమను నడపడానికి వీలుకాదు. అందువల్ల జాయింట్ స్టాక్ కంపెనీ ఏర్పాటు చేయవలసి వచ్చింది.

భారతదేశంలోని జాయింట్ స్టాక్ కంపెనీలను కంపెనీల చట్టం 2013 (ఇంతకుముందు కంపెనీల చట్టం 1956) ద్వారా నిర్వహించబడతాయి. కొత్త చట్టం 470 విభాగాలతో 29 అధ్యాయాలుగా విభజించబడింది.

ఈ చట్టం 12 సెప్టెంబర్ 2013 నుండి కొన్ని మార్పులతో అమల్లోకి వచ్చింది. మునుపటి ప్రైవేట్ కంపెనీలో గరిష్ట సభ్యుల సంఖ్య 50. ఇప్పుడు అది 200 కి పెరిగింది. ఒక వ్యక్తి అనే కొత్త రకం కంపెనీని ఈ చట్టంలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా చేర్చారు.

నిర్వచనం

"ఒక కంపెనీ అనేది ఒక సాధారణ స్టాక్‌కు డబ్బు లేదా డబ్బు విలువను అందించి దానిని వాణిజ్యం లేదా వ్యాపారంలో పెట్టుబడిపెట్టి తద్వారా ఉత్పన్నమయ్యే లాభం లేదా నష్టాన్ని (ఒకవేళ) పంచుకునే కొంత మంది వ్యక్తుల సంఘం" – లార్డ్ లిండ్లీ.

" ప్రత్యేక న్యాయసత్వం, శాశ్వత వారసత్వం, అధికార ముద్ర లక్షణాలుగా చట్టం సృష్టించిన కల్పిత వ్యక్తి కంపెనీ" – అని కంపెనీల చట్టం 2013 సెక్షన్ 2 నిర్వచించింది.

లక్షణాలు (Characteristics)

ఒక కంపెనీ అనేక విభిన్న లక్షణాలను కలిగి ఉండి, ఒక ప్రత్యేక సంస్థగా ఏర్పడింది. కంపెనీ యొక్క ముఖ్యమైన లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి.

11th_Commerce_Telugu_Chapter 6.indd 47 22-02-2023 10:43:34

i. ప్రత్యేక న్యాయసత్వం (Separate Legal Entity)

కంపెనీని దాని సభ్యులతో పోలిస్తే ప్రత్యేక న్యాయసత్వం కలిగివుంటుంది. కంపెనీ వేరు, అందులోని సభ్యులు వేరు. దీనికి దాని స్వంత అధికార ముద్ర మరియు స్వంత పేరును కలిగివుంటుంది. దాని ఆస్తులు మరియు అప్పులు దాని సభ్యుల నుండి వేరుగా ఉంటుంది. ఇది ఆస్తిని సొంతం చేసుకోవడం, అప్పులు చేయడం మరియు డబ్బు తీసుకోవటం, ఉద్యోగులను నియమించడం, బ్యాంక్ ఖాతా కలిగి ఉండటం, ఒప్పందాలలోకి ప్రవేశించడం మరియు దావా వేయడం మరియు విడిగా కేసు పెట్టడం వంటివి చేయవచ్చు. సంక్షిప్తంగా, దీనిని చట్టం ద్వారా సృష్టించబడిన ఒక కృత్రిమ వ్యక్తిగా పరిగణించవచ్చు.

ii. పరిమిత బాధ్యత (Limited Liability)

కంపెనీ యొక్క సభ్యుల రుణ బాధ్యత అతని వద్ద ఉన్న వాటాల ముఖ విలువ వరకు, సంస్థ యొక్క ఆస్తులకు పరిమితం. ఒక సభ్యుడు తన వద్ద ఉన్న వాటాలపై చెల్లించని డబ్బును మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. సంస్థ యొక్క ఆస్తులు అప్పులను చెల్లించడానికి సరిపోకపోతే, వాటాదారుల వ్యక్తిగత ఆస్తులు బాధ్యత వహించవు.

iii. శాశ్వత వారసత్వం (Perpetual Succession)

కంపెనీ ప్రత్యేకంగా అది ఏర్పడిన పని పూర్తయితే తప్ప రద్దుకాదు. కంపెనీ సభ్యులు మారినప్పటికి అది సంస్థ జీవితాన్ని ప్రభావితం చేయదు. కంపెనీ చట్టం ద్వారా సృష్టించబడుతుంది మరియు ఇది చట్టం ద్వారా మాత్రమే రద్దు అవుతుంది.

iv ప్రత్యేక ఆస్తి (Separate Property)

కంపెనీ ఒక ప్రత్యేకమైన న్యాయసత్వం కలిగి వుంటుంది. సంస్థ ఉనికిలో ఉన్నప్పుడు సభ్యుడు కంపెనీ ఆస్తికి యజమాని అని చెప్పుకోలేరు



కంపెనీ ఏర్పాటు

మీకు తెలుసా?

కంపెనీల చట్టం, 2013 లోని ముఖ్యాంశాలు

- కంపెనీ చట్టం, 1956లోని 658 సెక్షన్లకు బదులు 2013 చట్టం 470 విభాగాలను కలిగి ఉంది.
- మొత్తం చట్టం 29 అధ్యాయాలుగా విభజించబడింది.
- రిజిస్టర్డ్ వాల్యూయర్స్ (అధ్యాయం.17); వంటి అనేక కొత్త అధ్యాయాలు ప్రవేశపెట్టబడ్డాయి. ప్రభుత్వసంస్థలు (అధ్యాయం.23) సమాచారం లేదా గణాంకాలను అందించే కంపెనీలు (అధ్యాయం. 25). నిధిలు (అధ్యాయం. 26); నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ & అప్పీలేట్ ట్రిబ్యునల్ (అధ్యాయం. 27) ప్రత్యేక కోర్టులు (అధ్యాయం. 28)
- ఈ చట్టం తన విధానాన్ని పరిశీలించి నియమాలు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ప్రతినిధి చట్టం ద్వారా (సెక్షన్ 469 మరియు ఇతరులు)
- కంపెనీల చట్టం, 2013 ప్రభుత్వం అనుసరించిన వివరణాత్మక సంప్రదింపుల ప్రక్రియ ఫలితం

11th_Commerce_Telugu_Chapter 6.indd 48 22-02-2023 10:43:34

v. వాటాల బదిలీకి అవకాశం (Transferability of Shares)

కంపెనీ వాటాలను స్వేచ్ఛగా అమ్ముకోవచ్చు. ఒక సభ్యుడు తన వాటాలను మరొక వ్యక్తికి బదిలీ చేసినప్పుడు ఆ వాటాలకు సబంధించి బదిలీదారు యొక్క అన్ని హక్కులను పొందుతాడు. ప్రైవేట్ సంస్థల విషయంలో వాటాల బదిలీలో పరిమితులు ఉన్నాయి.

vi. అధికార ముద్ర (Common Seal)



కంపెనీ కృత్రిమ వ్యక్తి శారీరక ఉనికిని కలిగి ఉండదు. అందువల్ల, ఇది తన డైరెక్టర్ల బోర్డు ద్వారా తన కార్యకలాపాలను నిర్వహించడం మరియు వివిధ ఒప్పందాలను కుదుర్చుకోవడం చేస్తుంది. ఇటువంటి ఒప్పందాలకు కంపెనీ యొక్క అధికార ముద్ర కింద ఉండాలి. అధికార ముద్ర కంపెనీ యొక్క అధికారిక సంతకం వలె పనిచేస్తుంది. సంస్థ పేరు అధికార ముద్రపై చెక్కబడి ఉంటుంది. కంపెనీ ముద్రను లేని ఏదైనా పత్రం ప్రామాణికమైనదిగా అంగీకరించబడదు మరియు చట్టపరంగా చెల్లదు.

vii. దావా వేయడానికి మరియు దావాను ఎదుర్కొనే అర్హత

కంపెనీ తన సభ్యుల పేరు మీద కాకుండా తన పేరు మీద దావా వేయవచ్చు లేదా దావా ఎదుర్కొనే అర్హత వుంది.

viii. ప్రత్యేక నిర్వహణ

కంపెనీని దాని నిర్వాహక సిబ్బంది నిర్వహిస్తారు అనగా డైరెక్టర్ల బోర్డు నిర్వహిస్తుంది. వాటాదారులు కేవలం కంపెనీలో వాటాలను కలిగి ఉంటారు తప్ప కంపెనీ నిర్వాహకులుకారు.

ix. ఒక వాటా – ఒక ఓటు

కంపెనీలో ఒక వాటా – ఒక ఓటు, అంటే ఒక వ్యక్తికి 10 వాటాలు ఉంటే, అతనికి సంస్థలో 10 ఓట్లు ఉన్నట్లు. ఇది ఒక సహకార సమాజం యొక్క ఓటింగ్ సూత్రానికి పూర్తి విరుద్దం. అక్కడ “ఒక సభ్యుడు – ఒక ఓటు” సూత్రం వర్తిస్తుంది, అనగా వాటాల సంఖ్యతో సంబంధం లేకుండా, ఒక సభ్యుడికి ఒక ఓటు మాత్రమే ఉంటుంది.

ప్రయోజనాలు (Advantages)

జాయింట్ స్టాక్ కంపెనీకి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అవి క్రింద ఇవ్వబడ్డాయి.

i. ఎక్కువ మూలధనం (Large Capital)

సొంత వ్యాపారి లేదా భాగస్వామ్యంతో పోలిస్తే కంపెనీకి ఎక్కువ మూలదనం అవసరం. పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహించడానికి పెద్ద మొత్తంలో మూలధనం అవసరం. ఉదా: రిలయన్స్ తన టెలికాం వెంచర్‌లో 25,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టింది. ఇంత పెద్ద మొత్తంలో నిధులను సేకరించడం సొంతవ్యాపారం, భాగస్వామ్యంలో పూర్తిగా అసాధ్యం.

ii. పరిమిత బాధ్యత (Limited Liability)

వాటాదారు యొక్క రుణ బాధ్యత పరిమితం. కంపెనీ పూచీ పరిమిత కంపెనీ అయితే అతని బాధ్యత కంపెనీని మూసివేసే సందర్భంలో సహకారం అందించడానికి అతను హామీ ఇచ్చిన మొత్తానికి అతని రుణ బాధ్యత పరిమితం చేయబడింది.

11th_Commerce_Telugu_Chapter 6.indd 49 22-02-2023 10:43:34

iii. వాటాల బదిలీ (Transferability of Shares)

ఇద్దరు వ్యక్తుల మధ్య వాటాల లావాదేవీ సులభం. కాబట్టి పెట్టుబడి ద్రవ్యతకు అవకాశం వుంది. వాటాదారుడు తన వాటాలను అమ్మడం ద్వారా తన వాటాలను సులభంగా డబ్బుగా మార్చుకోవచ్చు.

iv. శాశ్వత వారసత్వం (Perpetual Succession)

కంపెనీ శాశ్వతంగా లేదా నిరంతరం కొనసాగుతుంది. సభ్యులు వెళ్ళవచ్చు, కొత్త సభ్యులు రావచ్చు, కానీ కంపెనీ కొనసాగుతూ వుంటుంది. ఇది కార్యకలాపాల నిరంతర కొనసాగింపును నిర్ధారిస్తుంది మరియు సంస్థ దీర్ఘకాలిక పెట్టుబడులను చేపట్టవచ్చు.

v. పొదుపు మరియు పెట్టుబడి అలవాటును ప్రోత్సహించడం.

జాయింట్ స్టాక్ కంపెనీ వ్యవస్థ ప్రజలను పొదుపు చేయమని ప్రోత్సహిస్తుంది. కొద్ది మొత్తాన్ని కూడా వాటాల కొనుగోలుకు ఉపయోగించవచ్చు. ఒక వ్యక్తి కంపెనీ యొక్క ఒక వాటాను కూడా కొనుగోలు చేయవచ్చు.

vi. నష్టం భరించే సామర్థ్యం

కంపెనీ నష్టం పెద్ద సంఖ్యలో వున్న వాటాదారులకు పంపిణీ చేయబడుతుంది. కాబట్టి ప్రతి వాటాదారుడు చాలా తక్కువ మొత్తంలో నష్టాన్ని భరిస్తాడు. అందువల్ల కంపెనీకి నష్టాన్ని భరించే సామర్థ్యాన్ని ఎక్కువగా ఉంటుంది.

vii. భారీస్థాయి వ్యాపార కార్యకలాపాల వల్ల ప్రయోజనం

జాయింట్ స్టాక్ సంస్థ పెద్ద ఎత్తున వ్యాపారాన్ని చేపడుతుంది. ఫలితంగా ఇది పెద్ద ఎత్తున ఉత్పత్తి ప్రయోజనాలను పొందవచ్చు. ఉదా: ప్రపంచంలో అతిపెద్ద ద్విచక్ర వాహనాల అమ్మకందారుడు హీరో మోటో కార్ప్ లిమిటెడ్ 2015 మోటారుబైక్‌లను పెద్ద ఎత్తున తయారు చేస్తుంది మరియు తక్కువ ఖర్చు సామర్థ్యాన్ని ఆస్వాదించగలదు.

పరిమిత బాధ్యత యొక్క ఉదాహరణ

ఒక్కొక్కటి రూ. ₹10 విలువ గల 500 షేర్లను కలిగి ఉన్న శ్యామ్ కంపెనీలో వాటాదారుడు, దీనిపై అతను ఇప్పటికే రూ. ఒక్కో షేరుకు ₹7 రూపాయాలు చెల్లించాడు. నష్టాలు లేదా లేదా కంపెనీ అప్పులు చెల్లించడంలో విఫలమైతే, శ్యామ్ రూ. ₹1,500 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. (అనగా, 500 షేర్లలో చెల్లించని రూ.₹3)

viii. ఆర్థికాభివృద్ధి (Economic Development)

జాయింట్ స్టాక్ కంపెనీ వ్యవస్థలో దేశాలలో పరిశ్రమలు మరియు వాణిజ్యం వేగంగా వృద్ధి చెందడానికి కారణమైంది. జాయింట్ స్టాక్ కంపెనీలకు పెద్ద ఆర్థిక వనరులు ఉన్నందున, వారు పెద్ద ఎత్తున ఉత్పత్తిని చేపట్టగలుగుతారు, ఎక్కువ సంఖ్యలో వినియోగదారుల అవసరాలను తీర్చగలరు, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టించగలరు, సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహిస్తారు మరియు పన్నుల చెల్లింపు ద్వారా ప్రభుత్వానికి గణనీయంగా తోడ్పడతారు.

అప్రయోజనాలు (Disadvantages)

కంపెనీ తరహా వ్యవస్థల్లో క్రింది అప్రయోజనాలున్నాయి

i. ఖర్చుతో కూడుకొన్నది మరియు ఏర్పాటు కష్టతరమైనది

కంపెనీ ఏర్పాటులో చట్టబద్ధమైన లాంఛనాలు ఎక్కువ. ఈ చట్టపరమైన లాంచనాలను గమనించడానికి, ప్రమోటర్లు ఎక్కువ సమయం మరియు డబ్బు ఖర్చు చేయాల్సివుంటుంది.

ii. నిజాయితీ లేని మరియు నిష్కపటమైన నిర్వహణకు అవకాశం

డైరెక్టర్లు జీతం తీసుకొనే అధికారుల సహాయంతో సంస్థను నిర్వహిస్తారు. డైరెక్టర్లు నిజాయితీ

11th_Commerce_Telugu_Chapter 6.indd 50 22-02-2023 10:43:34

లేనివారైతే, వారు సంస్థ ఖర్చుతో వ్యక్తిగత లాభం పొందవచ్చు. వారు తమ అధికారాన్ని, స్థానాన్ని దుర్వినియోగం చేయవచ్చు.

iii. నిర్వహణ కొంత మంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళడం

కొంతమంది ధనవంతులు సంస్థ వ్యవహారాలపై నియంత్రణ పొందవచ్చు. అందువల్ల జాయింట్ స్టాక్ కంపెనీ నిర్వహణ కొంతమంది ధనవంతుల చేతుల్లోకి వెళ్ళవచ్చు. (ఒలిగార్కి అంటే ఒక చిన్న సమూహం ప్రజలు నియంత్రణను కలిగి ఉంటారు)

iv. సెక్యులేషన్

కంపెనీపై నియంత్రణ సాధించడానికి కొంతమంది వ్యక్తులు వాటాలను కార్నర్ చేయవచ్చు.

v. ఆసక్తి లోపించడం

సంస్థ అధికారులకు కష్టపడి పనిచేయడానికి ప్రోత్సాహం లేనప్పుడు వారు సాధారణంగా రిస్క్ తీసుకోవటానికి మొగ్గు చూపరు.వారికి చొరవ వుండదు.

vi. కార్మికులలో సత్సంబంధాలు లేకపోవడం

సొంత వ్యాపారంలో వ్యక్తిగత పర్యవేక్షణకు అవకాశం వుంది. కంపెనీలో యజమానులు మరియు కార్మికుల మధ్య వ్యక్తిగత సంబంధం వుండదు. తత్ఫలితంగా కంపెనీ తరహా వ్యాపారంలో పారిశ్రామిక వివాదాలకు అవకాశం ఉంది.

vii. అధికపన్ను

జాయింట్ స్టాక్ కంపెనీలు ఇతర రకాల సంస్థలతో పోలిస్తే అధిక రేట్లకు పన్ను చెల్లించాలి.

6.02 కంపెనీల రకాలు (Types of Companies)

1. వ్యవస్థాపన ఆధారంగా కంపెనీల వర్గీకరణ

ఎ) చార్టర్డ్ కంపెనీలు

చార్టర్డ్ కంపెనీలను ఒక దేశం యొక్క రాజు లేదా రాణి జారీ చేసే ఉత్తర్వులో ఏర్పడుతుంది. చార్టర్డ్ కంపెనీ యొక్క అధికారాలు చార్టర్డ్‌లో పేర్కొంటారు. చార్టర్‌ను రద్దు చేసే అధికారం రాజు / రాణికి వుంటుంది. ఉదాహరణలు : ఈస్ట్ ఇండియన్



11th_Commerce_Telugu_Chapter 6.indd 51 22-02-2023 10:43:34

కంపెనీ, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, హడ్సన్ బే కంపెనీ, కంపెనీల చట్టం వారికి వర్తించదు. ఇటువంటి సంస్థలను భారతదేశంలో ప్రారంభించలేము

బి) శాసనాత్మక కంపెనీలు

పార్లమెంట్ / రాష్ట్ర అసెంబ్లీలో చేసిన ప్రత్యేక చట్టం ద్వారా ఈ కంపెనీలు స్థాపించబడతాయి. సంస్థ యొక్క రాజ్యాంగం సంస్థాపన పత్రంలో (MOA) లో పేర్కొంటారు.

శాసనాత్మక కంపెనీల రోజువారీ నిర్వహణకు సంబంధించిన నియమాలు నియమావళి (AOA) లో పేర్కొనబడ్డాయి. ఈ కంపెనీల ఆడిట్ ఆడిట్ను కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (CAGI) నిర్వహిస్తుంది. CAGI నివేదికను సంబంధిత పార్లమెంట్/ రాష్ట్ర అసెంబ్లీకి సమర్పిస్తుంది. ఉదాహరణలు : ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసి, జిఐసి, ఆర్బిఐ, ఎస్బిఐ, ఐడిబిఐ, శాసనాత్మక కంపెనీలు స్వయంప్రతిపత్తి హోదాను పొందుతాయి. దాని పేరు పక్కన 'లిమిటెడ్' అనే పదాన్ని ఉపయోగించాల్సిన అవసరం లేదు.

సి) లాభాపేక్ష లేని కంపెనీ :

కంపెనీల చట్టం (2013) సెక్షన్ 8 ప్రకారం, కేంద్ర ప్రభుత్వం దాని పేరులో భాగంగా 'పరిమిత' లేదా 'ప్రైవేట్ లిమిటెడ్' అనే పదాలను ఉపయోగించకుండా, పరిమిత బాధ్యత కలిగిన సంస్థగా నమోదు చేసుకోవచ్చని కంపెనీకి లైసెన్స్ మంజూరు చేయవచ్చు. లాభాపేక్షలేని అసోసియేషన్ కోసం మాత్రమే లైసెన్స్ మంజూరు చేస్తారు. మరో మాటలో చెప్పాలంటే, కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందితేనే లైసెన్స్ మంజూరు చేస్తుంది.

(i) పరిమిత కంపెనీగా ఏర్పడబోయే సంఘం క్రీడలు, వాణిజ్యం, కళ, విజ్ఞాన శాస్త్రం, మతం, స్వచ్ఛంద సంస్థ లేదా ఏదైనా ఇతర ఉపయోగకరమైన వాటిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఉండాలి.

(ii) లాభాలు ఏదైనా వుంటే దానిని దాని లక్ష్యాల సాధనకోసం ఉపయోగించాలి.

(iii) ఇది దాని సభ్యులకు డివిడెండ్ చెల్లించడాన్ని నిషేధిస్తుంది.

ఇటువంటి కంపెనీలు ప్రభుత్వ లేదా ప్రైవేట్ కంపెనీలు కావచ్చు ఇవి వాటా మూలధనం కలిగి ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు.

2. ప్రజల ఆసక్తి కంపెనీల వర్గీకరణ (Classification of Companies on the basis of Membership)

ఎ) ప్రైవేట్ కంపెనీ (Private Company)

ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కనీసం ఇద్దరు వాటాదారులు మరియు ఇద్దరు డైరెక్టర్లతో ఏర్పడుతుంది. ఈ కంపెనీకి కనీసం రూ. 1,00,000 అధీకృత లేదా చెల్లించిన మూలధనం అనే అంశాన్ని కంపెనీల (సవరణ) చట్టం, 2015w.e.f. 29 మే 2015లో తొలగించారు. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యొక్క మరొక కీలకమైన షరతు ఏమిటంటే, దాని నియమావళి ద్వారా దాని వాటాలను బదిలీ చేసే హక్కును పరిమితం మరియు సంస్థ యొక్క ఏదైనా సెక్యూరిటీల కోసం పరిచయ పత్రాన్ని ప్రజలకు ఆహ్వానించడాన్ని కూడా నిషేధించింది. ఒక ప్రైవేట్ కంపెనీలో గరిష్టంగా 200 మంది వాటాదారులు ఉండవచ్చు. ప్రైవేట్ సంస్థ పేరు చివర ప్రైవేట్ లిమిటెడ్ లేదా (పి) ఎల్టిడి అని వ్రాయాలి. సైంటిఫిక్ పబ్లిషింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై. ఒక ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మూడు విధాలుగా ఏర్పాటు చేయవచ్చు.

ఎ) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా బి) ఒక చిన్న ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా సి) ఏక వ్యక్తి కంపెనీగా (OPC)

బి) పబ్లిక్ కంపెనీ (Public Company)

ప్రైవేటు కంపెనీ కాని కంపెనీని పబ్లిక్ కంపెనీ అని చెప్పవచ్చు.

(i) కనీసం 7 మంది సభ్యులను కలిగి ఉండాలి.

(ii) కనీస చెల్లించిన మూలధనం రూ.5,00,000 లేదా ఎక్కువ చెల్లించిన మూలధనం ఉంటే సూచించాలి.

(iii) ఒక ప్రైవేట్ సంస్థ కాని సంస్థకు అనుబంధ కంపెనీ

11th_Commerce_Telugu_Chapter 6.indd 52 22-02-2023 10:43:34

(iv) దాని వాటాల బదిలీ హక్కును పరిమితం కాదు.

(v) కంపెనీ వాటాలు లేదా డిబెంచర్ల జారీకి పరిచయ పత్రం జారీ చేయవచ్చు.

(vi) డిపాజిట్ల ఆహ్వానం లేదా అంగీకారానికి నిషేదం లేదు. (పబ్లిక్ కంపెనీ పేరును ఎల్‌టిడితో జతచేయాలి. ఉదా: నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్, చెన్నై)

3. రుణ బాధ్యత ఆధారంగా కంపెనీల వర్గీకరణ (Classification of Companies on the basis of Liability)

ఎ) వాటా పరిమిత కంపెనీ (Company Limited by Shares)

వాటా పరిమిత కంపెనీలో సభ్యుల రుణబాధ్యత దాని సంస్థాపన పత్రంలో వాటాలపై చెల్లించని మొత్తానికి (ఏదైనా ఉంటే) పరిమితం చేయబడింది. వాటాల పరిమితం కంపెనీలు ప్రభుత్వ సంస్థలు లేదా ప్రైవేట్ సంస్థలు కావచ్చు. ఒక సభ్యుడు పూర్తి మొత్తంలో వాటాలను చెల్లించినట్లయితే, అతనికి బాధ్యత ఉండదు.

ఈ విధంగా సంస్థ యొక్క రెండు ప్రధాన లక్షణాలు

వాటా పరిమిత కంపెనీల రెండు ప్రధాన లక్షణాలు

(i) దాని సభ్యుల రుణ బాధ్యత వారు కలిగి ఉన్న వాటాలపై చెల్లించని మొత్తానికి (ఏదైనా ఉంటే) పరిమితం.

(ii) సంస్థ యొక్క జీవిత కాలంలో లేదా సంస్థ మూసివేసేటప్పుడు ఇటువంటి బాధ్యతను అమలు చేయవచ్చు.

బి) పూచీ పరిమిత కంపెనీలు Company Limited by Guarantee

పూచీ పరిమిత కంపెనీలోని సభ్యుల రుణబాధ్యత సంస్థాపన పత్రంలో కనపరచిన మేరకు వుంటుంది. సంస్థ ఆస్తులు అప్పుల చెల్లింపుకు చాలకపోతే సభ్యులు ఇచ్చిన పూచీ మొత్తాన్ని చెల్లించవలసి వుంటుంది. ఇటువంటి కంపెనీలు సాధారణంగా వాణిజ్యం, కళ, విజ్ఞానం, మతం, చారిటీ లేదా ఏదైనా ఇతర ఉపయోగకరమైన వాటి ప్రోత్సాహం కోసం ఏర్పడతాయి. పూచీపరిమిత కంపెనీలు ప్రైవేట్ కంపెనీలు లేదా పబ్లిక్ కంపెనీలుగా వుండవచ్చు.

సి) అపరిమిత రుణ బాధ్యత కంపెనీలు (Unlimited Company)

అపరిమిత కంపెనీ అంటే దాని సభ్యుల రుణబాధ్యత దాని సంస్థాపన పత్రంలో పెర్కొన మొత్తానికి పరిమితం కాదు. మరో మాటలో చెప్పాలంటే, సభ్యుల రుణబాధ్యత అపరిమితమైనది, అంటే సభ్యుల బాధ్యతపై పరిమితి లేదు. అటువంటి కంపెనీలు సభ్యులు వారి వ్యక్తిగత ఆస్తి నుండి కంపెనీ నష్టాలను చెల్లించాల్సి ఉంటుంది. అటువంటి సంస్థలకు ప్రత్యేక న్యాయసత్వం ఉన్నందున, దాని రుణదాతలు సభ్యులపై నేరుగా దావా వేయలేరు. కంపెనీ మూసివేత కోసం రుణదాతలు కోర్టుకు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. తరువాత లిక్విడేటర్ సంస్థ యొక్క ఆస్తులను అమ్మి దాని అప్పులను తీర్చడానికి సభ్యులను ఆదేశిస్తుంది.

4. నియంత్రణ ఆధారంగా కంపెనీల వర్గీకరణ (Classification of Companies on the Basis of Control)

ఎ) ప్రభుత్వ కంపెనీలు (Government Companies)

భారత కంపెనీల చట్టం 1956 క్రింద ఏర్పాటు చేసిన పబ్లిక్ లిమిటెడ్ కంపెనీని ప్రభుత్వ కంపెనీ అంటారు. ఇది కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యంలో వుండవచ్చు. కంపెనీల చట్టం, 1956లోని సెక్షన్ 617 "ప్రభుత్వ సంస్థలను" ఇలా నిర్వచిస్తుంది, ఇందులో చెల్లించిన వాటా మూలధనంలో ప్రభుత్వం వాటా 51% కన్నా తక్కువ లేని సంస్థ.

1. కేంద్ర ప్రభుత్వం; లేదా

11th_Commerce_Telugu_Chapter 6.indd 53 22-02-2023 10:43:34

2. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ; లేదా

3. పాక్షికంగా కేంద్ర ప్రభుత్వం మరియు పాక్షికంగా ఒకటి లేదా మరిన్ని రాష్ట్ర ప్రభుత్వాలు.

ప్రభుత్వ కంపెనీ యొక్క అనుబంధ కంపెనీని ప్రభుత్వ కంపెనీగా పరిగణించాలి. ఈ కంపెనీలు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా నమోదు చేసినప్పటికీ వాటి నిర్వహణ మరియు వాటి నియంత్రణ ప్రభుత్వం చేతిలో ఉంటుంది. ఈ రకమైన సంస్థలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ వ్యక్తులు వాటాదారులు వుండవచ్చు. కొన్నిసార్లు ఈ సంస్థలను మిశ్రమ యాజమాన్య సంస్థగా పిలుస్తారు.

ఉదాహరణలు : స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, అయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్

బి) హోల్డింగ్ కంపెనీలు (Holding Companies)

సెక్షన్ 2 (87) ప్రకారం "అనుబంధ సంస్థ" లేదా "అనుబంధ" , మరే ఇతర కంపెనీ చేతిలో వుంటే ఆ కంపెనీ (అంటే హోల్డింగ్ కంపెనీ అని చెప్పడం) హోల్డింగ్ కంపెనీ అవుతుంది.

(i) డైరెక్టర్ల బోర్డు కూర్పును నియంత్రిస్తుంది; లేదా

(ii) మొత్తం వాటా మూలధనంలో సగం కంటే ఎక్కువ దాని స్వంతంగా లేదా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అనుబంధ సంస్థల నియంత్రణలో వుంటాయి.

నిర్దేశించబడిన అటువంటి రకం లేదా హోల్డింగ్ కంపెనీల రకాలు నిర్దేశించబడిన సంఖ్యలకు మించి అనుబంధ సంస్థలను కలిగి ఉండకూడదు.

సి) అనుబంధ కంపెనీలు (Subsidiary Companies)

"అనుబంధ కంపెనీ" లేదా "అనుబంధ" మరే ఇతర కంపెనీకి సంబంధించి (అంటే హోల్డింగ్ కంపెనీ అని చెప్పాలి) హోల్డింగ్ కంపెనీ చేతిలో వుంటుంది.

(i) డైరెక్టర్ల బోర్డు కూర్పును నియంత్రిస్తుంది ; లేదా

(ii) మొత్తం వాటా మూలధనంలో సగం కంటే ఎక్కువ స్వంతంగా ఆ కంపెనీ చేత లేదా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అనుబంధ సంస్థలతో కలిసి వుండవచ్చు.

ఉదాహరణలు: హెచ్ లిమిటెడ్, ఎస్ లిమిటెడ్ యొక్క ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 50% కంటే ఎక్కువ కలిగి ఉంది. ఇప్పుడు హెచ్ లిమిటెడ్, ఎస్ లిమిటెడ్ యొక్క హోల్డింగ్ కంపెనీ, మరియు ఎస్ లిమిటెడ్, హెచ్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ.

5. జాతీయత ఆధారంగా కంపెనీల వర్గీకరణ (Classification of Companies on the Basis of Nationality)

ఎ) స్వదేశీ కంపెనీలు (Domestic Companies)

కంపెనీల చట్టం ప్రకారం విదేశీ కంపెనీగా పేర్కొనలేని సంస్థను స్వదేశీ కంపెనీగా పరిగణిస్తారు.

బి) విదేశీ కంపెనీలు (Foreign Companies)

కంపెనీ అంటే ఆ దేశం యొక్క చట్టం ప్రకారం భారతదేశం వెలుపల ఉన్న దేశంలో ఏర్పాటు చేసిన సంస్థ. భారతదేశంలో వ్యాపారం ఏర్పాటు చేసిన తరువాత, ఈ క్రింది పత్రాలను సంస్థ రిజిస్ట్రార్ వద్ద ఏర్పాటుచేసిన తేదీ నుండి 30 రోజులలోపు దాఖలు చేయాలి.

(i) కంపెనీని చార్టర్ కంపెనీ / శాసనాత్మక కంపెనీగా ఏర్పాటు చేశారా? అని ధృవీకరించే పత్రం, కంపెనీ సంస్థాపన పత్రం, నియమావళి అంగ్లంలోనికి అనువదించి సమర్పించాలి.

(ii) సంస్థ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం యొక్క పూర్తి చిరునామా

(iii) సంస్థ డైరెక్టర్లు మరియు కార్యదర్శుల జాబితా

(iv) కంపెనీ తరపున, చట్టపరమైన ప్రక్రియ యొక్క సేవ మరియు కంపెనీ అందించిన ఏదైనా నోటీసును అంగీకరించడానికి అధికారం కలిగిన భారతదేశంలో నివసించే వ్యక్తి పేరు మరియు చిరునామా.

11th_Commerce_Telugu_Chapter 6.indd 54 22-02-2023 10:43:34

(v) భారతదేశంలో సంస్థ యొక్క ప్రధాన వ్యాపార కేంద్రం యొక్క పూర్తి చిరునామా.

సి) బహుళ జాతీయ కంపెనీలు (Multi National Companies)

బహుళ జాతీయ కంపెనీ (ఎంఎన్‌సి) ఒక భారీ పారిశ్రామిక వ్యవస్థ

(i). ఒకటి కంటే ఎక్కువ దేశాలలో వ్యాపారం నిర్వహిస్తుంది.

(ii) ఆ దేశాలలో అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తి, మార్కెటింగ్ మరియు పరిశోధన కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

(iii) ప్రపంచవ్యాప్తంగా లాభాలను పెంచడానికి ప్రయత్నిస్తుంది. ఒక దేశీయ సంస్థ లేదా ఒక విదేశీ సంస్థ MNC కావచ్చు.

ఉదాహరణలు: మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్, నోకియా కార్పోరేషన్, నెస్లే, కోకాకోలా, ఇంటర్నేషనల్ బిజినెస్ మెషిస్, పెప్సికో, సోనీ కార్పొరేషన్.


854816/2

THE COMPANIES ACT, 1948

REGISTERED 21 JUL 1965

COMPANY LIMITED BY GUARANTEE AND NOT HAVING A SHARE CAPITAL

Memorandum of Association

— OF —

THE FIRST NEW CLUB OF PADDINGTON LIMITED

1. The name of the Company (hereinafter called "the Club") is "THE FIRST NEW CLUB OF PADDINGTON LIMITED".

2. The registered office of the Club will be situate in England.

3. The objects for which the Club is established are :—

To help and educate young people, including particularly those who FIRST ANY people, through their leisure time activities as to develop their physical, mental and spiritual capacities, that their conditions of life may be improved and that they develop a sense of responsibility in the use of their abilities, and in furtherance of the above objects:-

(a) To purchase, take on lease or in exchange, hire or otherwise acquire any real or personal property and any rights or privileges necessary for the promotion of its objects, and to construct, maintain and alter any buildings or erections necessary

continued...

6.03 సంస్థాపన పత్రం (Memorandum of Association)

సంస్థాపన పత్రం (MOA) అనేది వాటాదారులతో కంపెనీ సంబంధాన్ని నిర్వచించడానికి, పరిమిత రుణ బాధ్యత కంపెనీని ఏర్పాటు సమయంలో నమోదు ప్రక్రియలో తయారు చేసే చట్టపరమైన పత్రం. ఇది అన్ని అధికారాలను కలిగి ఉండి మరియు కంపెనీ చేపట్టడానికి అనుమతించబడిన కార్యకలాపాలను వెల్లడిస్తుంది. సంస్థ తన సంస్థాపన పత్రంలో పేర్కొన్న పరిధి దాటి ఏ చర్యయైన అల్ట్రా వైరస్ అని చెప్పవచ్చు మరియు దానిపై కంపెనీ కట్టుబడి ఉండదు. ఇది బాహ్య ప్రపంచానికి సంబంధించి సంస్థ యొక్క రాజ్యాంగం. ఇది పబ్లిక్ డాక్యుమెంట్ సంస్థతో వ్యవహరించే ఏ వ్యక్తికైనా కంపెనీ గురించి తగినంత పరిజ్ఞానం కలుగుతుందని భావించవచ్చు. ఇది కంపెనీ యొక్క ప్రాథమిక పత్రం.

సంస్థాపన పత్రంలోని అంశాలు (Contents)

1. నామధేయపు క్లాజు (Name Clause)

కంపెనీ యొక్క చట్టపరమైన గుర్తింపు పొందిన పేరును పేర్కొనడానికి నామధేయపు క్లాజు అవసరం. ఇప్పటికే ఉన్న కంపెనీ పేరుతో ఏ విధమైన సారూప్యతలను కలిగి ఉండకపోతే కంపెనీ పేరు నమోదు చేయడానికి అనుమతించబడుతుంది. ఇది కంపెనీలు మాత్రమే.

2. కార్యాలయపు క్లాజు (Situation Clause)

కార్యాలయపు క్లాజు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యలయం యొక్క భౌతిక స్థానాన్ని కనపరచవలెను. కంపెనీ రిజిస్టర్లన్నింటినీ ఈ కార్యలయంలో ఉంచడం అవసరం. వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడానికి ముందు రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి.

3. ధ్యేయాల క్లాజు (Objective Clause)

ధ్యేయాల క్లాజులో కంపెనీ స్థాపించడానికి ప్రధాన లక్ష్యాలను ఆర్థిక వనరుల అవసరాలను, వాటి వినియోగాన్ని సూచనగా చెప్పాలి. అనుబంధ

11th_Commerce_Telugu_Chapter 6.indd 55 22-02-2023 10:43:34

లక్ష్యాలను పేర్కొనడం అవసరం; అంటే,, ప్రధాన లక్ష్యాల సాధనకు అవసరమైన లక్ష్యాలు చట్టాలకు లేదా ప్రజల మంచికి విరుద్ధంగా వుండకూడదు

4. రుణ బాధ్యత క్లాజు (Liability Clause)

కంపెనీ రద్దు సందర్భంలో కంపెనీ యొక్క రుణ బాధ్యతలకు కంపెనీ వాటాదారులు ఎంతవరకు బాధ్యత వహిస్తారో రుణ బాధ్యతక్లాజు తెలియజేస్తుంది. వాటా పరిమిత కంపెనీ మరియు పూచీ పరిమిత కంపెనీలు ఉన్నాయి.

5. మూలధన క్లాజు (Capital Clause)

మూలధన క్లాజు ప్రకారం కంపెనీ అధీకృత వాటా మూలధనం, వివిధ రకాల వాటాలు మరియు వాటాల నామమాత్ర విలువ (ప్రతి షేరుకు కనీస విలువ) ఈ క్లాజు ప్రకారం కంపెనీ ఆస్తులను జాబితా చేయడం కూడా అవసరం.

6. వ్యవస్థాపన క్లాజు (Association Clause)

వాటాదారులు సంస్థాపన పత్రంలోని నిబంధనలమేరకు ఇష్టపూర్వకంగా స్వచ్ఛందంగా కంపెనీని ఏర్పాటు చేస్తున్నారని వ్యవస్థాపన క్లాజు నిర్ధారిస్తుంది. ఒక పబ్లిక్ కంపెనీకి సంస్థాపన పత్రం సంతకం చేయడానికి ఏడుగురు సభ్యులు మరియు ఒక ప్రైవేట్ సంస్థ యొక్క సంస్థాపన పత్రంపై ఇద్దరు వ్యక్తుల కంటే తక్కువ కాకుండా సభ్యులు సంతకం అవసరం. సాక్షి సమక్షంలో సంతకం చేయాలి, సాక్షి తన సంతకాన్ని కూడా చెయ్యాలి.

6.04 నియమావళి (Articles of Association)

నియమావళి (AOA) కంపెనీ యొక్క ఉద్దేశ్యంతో పాటు దాని సభ్యుల విధులు మరియు బాధ్యతలను తెలిపే పత్రం. ఇది కంపెనీల రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయవలసిన ముఖ్యమైన పత్రం. కంపెనీ వ్యాపారం కొనసాగించాల్సిన విధానం మరియు పద్ధతిని నిర్వచించే కంపెనీ యొక్క బైలాస్ ఇవి. కంపెనీల చట్టంలో, కంపెనీ నియమావళికి టేబుల్ ఎ ఒక నమూనా లాంటిది. టేబుల్ ఎ అనేది ఒక సంస్థ యొక్క అంతర్గత నిర్వహణ నియమాలు మరియు నిబంధనలను కలిగి ఉన్న పత్రం. ప్రత్యేక AOA లేని సంస్థ టేబుల్ ఎ ను స్వీకరించవచ్చు

నియమావళిలోని అంశాలు (Contents)

(i) వాటాల మొత్తం, మూలధనం మరియు వాటాల రకాలు వాటి విలువ.

(ii) ఓటింగ్, డివిడెండ్, మూలధన రాబడికి సంబంధించి వివిధ వాటాదారుల హక్కులు

(iii) వాటాలు మరియు డిబెంచర్ల జారీకి సంబంధించిన నియమాలు

(iv) వాటాల పిలుపులకు సంబంధించిన విధానాలు మరియు నిబంధనలు.

(v) వాటాల బదిలీ, వాటాల జప్తు

(vi) డివిడెండ్ల ప్రకటనలు

(vii) రుణాలు తీసుకొనే అధికారం

(viii) డైరెక్టర్ల నియామకం, వేతనం, తొలగింపుకు సంబంధించిన నియమాలు

(ix) సాధారణ సమావేశాలు, ప్రత్యేక సమావేశాలు నిర్వహించే విధానం

(x) ఖాతా పుస్తకాలు మరియు ఆడిట్లను నిర్వహించే పద్ధతి

(xi) కంపెనీ అధికారముద్ర

(xii) కంపెనీ రద్దు పద్ధతి

6.05 పరిచయ పత్రం (Prospectus)

కంపెనీల చట్టంలోని సెక్షన్ 2 (36) ప్రకారం, తన వాటాలను లేదా డిబెంచర్లను కొనండని ప్రజలను ఆహ్వానించే ఏదైనా పత్రం ప్రాస్పెక్టస్ యొక్క నిర్వచనం క్రింద వస్తుంది. ప్రజల నుండి డిపాజిట్లను ఆహ్వానించే ప్రకటనలకు కూడా ఇది వర్తిస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 6.indd 56 22-02-2023 10:43:34

పరిచయ పత్రంలోని అంశాలు (Contents)

పరిచయ పత్రం అనేది "కాబోయే పెట్టుబడిదారుడు కంపెనీ యొక్క వెంచర్ యొక్క పరిపుష్టిని పరిశీలించడానికి ఏకైక మార్గం. అందువల్ల ఇది షెడ్యూల్ 2 ప్రకారం కనీసం ఈ క్రింది విషయాలను పేర్కొనాలి.

(i) పరిచయ పత్రంలో కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు, సంస్థాపన పత్రం మీద సంతకం చేసిన వారి పేర్లు మరియు చిరునామాలు మరియు వారు తీసుకున్న వాటాల సంఖ్యను తెలపాలి.

(ii) డైరెక్టర్లు మరియు మేనేజింగ్ డైరెక్టర్ల పేరు, చిరునామా మరియు వివరాలు.

(iii) జారీ చేసిన వాటాలు మరియు డిబెంచర్ల సంఖ్య వాటి రకాలు.

(iv). డైరెక్టర్ల అర్హత వాటా మరియు సంస్థ ప్రమోషన్ కోసం డైరెక్టర్ల ఆసక్తి.

(v) గత రెండు సంవత్సరాల్లో నగదు కాకుండా జారీ చేయడానికి అంగీకరించబడిన వాటాలు లేదా డిబెంచర్ల సంఖ్య, వివరణ

(vi). కంపెనీ కొనుగోలు చేసిన ఆస్తి అమ్మకందారుల పేరు మరియు చిరునామాలు మరియు చెల్లించిన లేదా చెల్లించవలసిన మొత్తం.

(vii) డైరెక్టర్లు, కార్యదర్శులు మరియు కోశాధికారి మరియు వారి పారితోషికం గురించి వివరాలు.

(viii) కనీస చందా మొత్తం

(ix) కంపెనీ వ్యాపారాన్ని కొనసాగిస్తుంటే, అటువంటి వ్యాపారాల కొనసాగిస్తున్న కాలం.

(x) ప్రాథమిక ఖర్చుల అంచనా మొత్తం

(xi). సంస్థ యొక్క ఆడిటర్లు, బ్యాంకర్లు మరియు న్యాయవాదుల పేర్లు మరియు చిరునామాలు.

(xii) ఆస్తి అప్పుల పట్టీ లాభాలు మరియు నష్టాల ఖాతా మరియు ఆడిటర్ నివేదికలను పరిశీలించే సమయం మరియు ప్రదేశం.

(xiii) పరిచయ పత్రం జారీకి ముందు 5 ఆర్థిక సంవత్సరాల లాభనష్టాల ఖాతా ఆడిటర్ నివేదికను సమర్పించాలి.

(xiv) ఏదైనా లాభం లేదా రిజర్వ్‌ను కాపిటలైజ్ చేసినట్లైతే అటువంటి క్యాపిటలైజేషన్ యొక్క వివరాలు పరిచయ పత్రంలో పేర్కొనాలి.

ముఖ్యమైన పదాలు

పూచీ

సంస్థాపనా పత్రం

పరిచయ పత్రం

అధికారముద్ర

శాశ్వతంగా కొనసాగడం

కృత్రిమ మానవుడు

స్వంత ఆలోచన కోసం:

1. ప్రభుత్వ యాజమాన్యలోని రెండు జాయింట్ స్టాక్ కంపెనీల పేర్లు వ్రాయండి.
2. ప్రైవేటు యాజమాన్యంలోని రెండు జాయింట్ స్టాక్ కంపెనీల పేర్లు తెలపండి.
3. ప్రైవేటు యాజమాన్యంలోని కంపెనీలో విదేశీయ వాటాదారులున్న కంపెనీల పేర్లు వ్రాయండి.

11th_Commerce_Telugu_Chapter 6.indd 57 22-02-2023 10:43:34

భవిష్యత్ అభ్యసన కోసం

ప్రజలు తమ వాటాలను కొనండని ఆహ్వానిస్తూ మూడు కంపెనీలు జారీ చేసే ప్రకటనను (పరిచయ పత్రం) ను తీసుకొని కంపెనీలకు చెందిన క్రింది అంశాలను పోల్చి చూడండి.

ఆర్టికల్స్	కంపెనీ ఎ	కంపెనీ బి	కంపెనీ సి
పేరు			
లక్ష్యాలు			
చందాయైన వాటాల రకాలు			
జారీ చేసిన మొత్తం			
జారీ చేసిన వాటా విలువ			

సందర్భ పరిశీలన

సందర్భం-1: అశోక్ ఇండస్ట్రీయల్ డిజైనర్‌గా శిక్షణ పొందాడు. అతను జర్మనీలో శిక్షణపొందుతున్న సమయంలో ఫైబర్ గ్లాసు తయారీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకొనే అవకాశం కలిగింది. అతను ఫైబర్ గ్లాసు తయారీకి ఒక ప్లాంటును ఇండియాలో ఏర్పాటు చేయ్యాలనుకొంటున్నాడు. దీనికి ప్రారంభపెట్టుడిగా ₹ 50 లక్షలు అవసరమవుతుందని అంచనా. అశోక్, ఇతరులు కలిసి కంపెనీ ఏర్పాటు చేయ్యాలని నిర్ణయించుకొన్నారు. దీనిని వారు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా ఏర్పాటు చేయ్యవచ్చా? చెయ్యాలంటే వారు ఏమి చెయ్యాలి. వద్దనుకొంటే వారికి ప్రత్యామ్నయం ఏమి సూచిస్తావు? నీ సూచన మేరకు కంపెనీని ఏర్పాటు చెయ్యాలంటే పాటించవలసిన లాంచనాలేవి?

సందర్భం -2 రోజు వారి వినియోగానికి ఏదైన 10 రకాల వస్తువులను కొనుగోలు చేసి, వాటి తయారీ సంస్థల పేర్లను వ్రాయండి. ఆ కంపెనీలను ప్రైవేటు కంపెనీ, పబ్లిక్ కంపెనీలుగా వర్గీకరించండి. అందులో బహుళ జాతి సంస్థలు ఉన్నాయా?

అభ్యాసము

I. సరైన సమాధానమును ఎంపిక చేయండి

1. బయటి వారికి మరియు కంపెనీకి మధ్య సంబంధం _____ లో నిర్వచించబడింది.

ఎ) పరిచయ పత్రం

బి) నియమావళి

సి) సంస్థాపనా పత్రం

డి) నమోదుపత్రం

2. కంపెనీల చట్టం యొక్క పట్టిక _____

ఎ) మినిట్స్ పుస్తకం నమూనా

బి) ఆస్తి-అప్పులపట్టీ నమూనా

సి) నియమావళి నమూనా

డి) సంస్థాపనా పత్రం నమూనా

3. కింది వాటిలో పార్లమెంటు ప్రత్యేక చట్టం లేదా రాష్ట్ర అసెంబ్లీలలో సృష్టించబడినది ఏది?

ఎ) చార్టర్డ్ కంపెనీ

బి) విదేశీ సంస్థ

11th_Commerce_Telugu_Chapter 6.indd 58 22-02-2023 10:43:35

సి) ప్రభుత్వ సంస్థ

డి) శాసనాత్మక కంపెనీ

4. ఒక సంస్థ యొక్క డైరెక్టర్ల బోర్డు _____ చేత ఎన్నుకోబడుతుంది.

ఎ) రుణదాతలు

బి) రుణగ్రస్తులు

సి) డిబెంచర్ హోల్డర్స్

డి) వాటాదారులు (సభ్యులు)

5. ఒక దేశం యొక్క రాజు లేదా రాణి మంజూరు చేసిన చార్టర్ ఫలితంగా స్థాపించబడిన సంస్థలను అంటారు.

ఎ) చార్టర్డ్ కంపెనీలు

బి) శాసనాత్మక కంపెనీలు

సి) రిజిస్టర్డ్ కంపెనీలు

డి) విదేశీ కంపెనీలు

జావాబులు

1. సి 2. సి 3. డి 4. డి 5. ఎ

II. చాలా చిన్న సమాధానం ప్రశ్నలు

1. వివిధ రకాల కంపెనీలు ఏవి?
2. కంపెనీని నిర్వచించండి.
3. పరిమిత బాధ్యత అనగానేమి?
4. కంపెనీ యొక్క ఏదైనా రెండు లక్షణాలను వివరించండి?
5. చార్టర్డ్ కంపెనీ అనగానేమి?

III. చిన్న సమాధానం ప్రశ్నలు

1. కంపెనీల ప్రయోజనాలు ఏవి? (ఏదైనా 3)
2. ప్రభుత్వ కంపెనీ అనగానేమి?
3. విదేశీ కంపెనీ అనగానేమి?

IV. దీర్ఘ జవాబు ప్రశ్నలు

1. సంస్థాపనా పత్రంలోని అంశాలేవి? (ఏవేని 5)
2. నియమావళిలోని అంశాలేవి? (ఏవేని 5)
3. కంపెనీ అనగానేమి?

పరిశీలన గ్రంథాలు

1. Sundar, K 2017, Business Organisation
2. www.company-formation.co.in

11th_Commerce_Telugu_Chapter 6.indd 59 22-02-2023 10:43:35

యూనిట్ II వ్యాపార సంస్థల రకాలు

అధ్యాయం
7

సహకార సంఘం
(COOPERATIVE ORGANISATION)

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. సహకార సంఘాలు యొక్క అర్థం
ii. లక్షణాలు, ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు
iii. సహకార సంఘాల సూత్రాలు
iv. సహకార సంఘాల రకాలు గురించి తెలుసుకోవడం

7.01 అర్థం మరియు నిర్వచనం (Meaning and Definition)

సహకార సంఘం అనేది దాని ఉత్పత్తులు, సరఫరాను లేదా సేవలను ఉపయోగించే వ్యక్తుల యాజమాన్యంలో మరియు నియంత్రణలో ఉండే ఒక రకమైన సంస్థ. ఈ సంఘాలు రకాలలో మరియు సభ్యత్వ పరిమాణంలో తేడా ఉన్నప్పటికీ, ఇవన్నీ సభ్యుల యొక్క నిర్దిష్ట లక్ష్యాలను తీర్చడానికి ఏర్పడ్డాయి మరియు సభ్యుల మారుతున్న అవసరాలకు తీర్చేందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తారు. తమ వ్యాపార కార్యకలాపాల్లో సమైక్యతను సాధించడానికి తమలో తాము సమన్వయం చేసుకునే వ్యక్తులలో సహకారాలు ఏర్పడతాయి.



మీకు తెలుసా?

1844లో, ఇంగ్లాండ్‌లో, 28 వీవర్స్ (రోచ్‌డేల్ పయనీర్స్) మొట్టమొదటి సహకార సంఘాన్ని ప్రారంభించారు.

సమాజంలో బలహీన వర్గానికి చెందిన సభ్యుల ప్రయోజనాలను ప్రోత్సహించడానికి సహకార సంఘాలు ఉపయోగపడతాయి. రైతులు, ఉత్పత్తిదారులు, కార్మికులు మరియు వినియోగదారులు వారు వ్యక్తిగతంగా చేయగలిగిన దానికంటే ఎక్కువ సమిష్టిగా సాధించగలరని దీనిని ఏర్పాటు చేసుకొన్నారు.

మానవ చరిత్రలో ప్రజలు తమ పరస్పర ప్రయోజనం కోసం కలిసి పనిచేస్తున్నప్పటికీ, పారిశ్రామిక విప్లవం సందర్భంగా వ్యాపార సంస్థగా సహకార సంఘం ప్రారంభమైంది. మొదట, సహకార ఉద్యమాన్ని రాబర్ట్ ఓవెన్ 1844 సంవత్సరంలో ప్రారంభించారు. అతను ఇంగ్లాండ్‌లో 28 మంది కార్మికులే సభ్యులుగా సహకార సంఘాన్ని "రోచ్‌డేల్ సొసైటీ ఆఫ్ ఈక్విటబుల్ పయనీర్స్"ను ఏర్పాటు చేశాడు. ఇది క్రమంగా ప్రపంచవ్యాప్తంగా క్రెడిట్, వ్యవసాయం, మార్కెటింగ్, ప్రక్రియ, గృహ, రవాణా, భీమా, మత్స్య, పౌల్ట్రీ, డెయిరింగ్ మొదలైన ఆర్థిక కార్యకలాపాలకు చెందిన వివిధ రంగాలలో సహకార సంస్థలు ఏర్పడడానికి దారితీసింది. సహకార ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యం సహకార వాణిజ్యం ద్వారా సాధారణ ఆర్థిక ప్రయోజనాలను అనుసరించడం ద్వారా పేదవారికి ఓదార్పు మరియు మంచి సౌలభ్యం కలిగించింది. ఈ సంఘాలకు లాభార్జన ప్రధాన లక్ష్యం కాదు.



11th_Commerce_Telugu_Chapter 7.indd 60 22-02-2023 10:44:21

నిర్వచనం

సహకార సంఘానికి ఉదాహరణలు

దీనిలో సభ్యులందరు తమ ఆర్థిక ప్రయోజనాల ప్రోత్సాహానికి సమానత్వం ఆధారంగా స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకొన్న సంఘం
– హెచ్.కాల్వర్ట్

సహకారం అనేది "మంచి వ్యవసాయం, మంచి వ్యాపారం మరియు మంచి జీవనం"
– సర్ హొరేస్ ప్లంకెట్

(i) ఇండియన్ కాఫీ హౌస్

(ii) మదర్ డెయిరీ

(iii) శ్రీమహిలా గ్రిహ ఉద్యోగ్ లిజ్జత్ పాపడ్

(iv) ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కో ఆపరేటివ్ లిమిటెడ్

(v) ది ఇండియన్ ఎయిర్లైన్స్ (కార్గో) C.G.H.S.Ltd.

i. స్వచ్ఛంద మరియు అందరికి సభ్యత్వం

సహకార సంఘాలు స్వచ్ఛంద సంస్థలలో లింగ, సామాజిక, జాతి, రాజకీయ లేదా మత వివక్ష లేకుండా, దాని సేవలను ఉపయోగించగల మరియు సభ్యత్వ బాధ్యతలను అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న ప్రజలందరు సభ్యులుగా చేరవచ్చు.

ii. ప్రజాస్వామ్యయుతంగా సభ్యులచే నియంత్రణ

సహకారాలు అంటే వారి సభ్యులచే నియంత్రించబడే ప్రజాస్వామ్య సంస్థలు – వస్తువులను కొనుగోలు చేసేవారు లేదా సహకార సేవలను ఉపయోగించేవారు వారు విధానాలను రూపొందించడంలో మరియు నిర్ణయాలు తీసుకోవడంలో చురుకుగా పాల్గొంటారు.

iii. సభ్యుల ఆర్థిక భాగస్వామ్యం

సభ్యులు సహకార సంఘ మూలధనాన్ని సమానంగా సమకూర్చి ప్రజాస్వామ్య యుతంగా నియంత్రిస్తారు. ఇది పెట్టుబడి పెట్టిన మూలధనం కంటే సహకారంతో వారు చేసే వ్యాపారానికి అనులోమానుపాతంలో సభ్యులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

iv. స్వయంప్రతిపత్తి మరియు స్వాతంత్ర్యం

సహకార సంఘాలు వారి సభ్యులచే నియంత్రించబడే స్వయంప్రతిపత్తి గల స్వయం సహాయక సంఘం. సహకార సంస్థ ఇతర సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొన్నా లేదా బయటి వనరుల నుండి మూలధనాన్ని పెంచుకొన్నా సభ్యులచే ప్రజాస్వామ్య నియంత్రణను నిర్ధారించే మరియు సహకార స్వయంప్రతిపత్తిని కొనసాగించే నిబంధనల మేరకే ఇది జరుగుతుంది.

v. విద్య, శిక్షణ మరియు సమాచారం

సహకార సంఘం తమ సభ్యులు, ఎన్నుకోబడిన ప్రతినిధులు, నిర్వాహకులు మరియు ఉద్యోగులకు విద్య మరియు శిక్షణను అందిస్తుంది. తద్వారా వారు వారి సహకార సంఘ అభివృద్ధికి సమర్థవంతంగా సహకరిస్తారు. సభ్యులు సహకార సంస్థల స్వభావం మరియు ప్రయోజనాల గురించి సాధారణ ప్రజలకు తెలియజేస్తారు.

vi. సహకార సంస్థల మధ్య సహకారం

సహకార సంస్థలు తమ సభ్యులకు అత్యంత ప్రభావవంతంగా సేవలు అందించడానికి, స్థానిక, జాతీయ, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ సంఘాలతో కలిసి పనిచేయడం ద్వారా సహకార ఉద్యమాన్ని బలోపేతం చేస్తుంది.

vii. సమాజాభివృద్ధి కోసం సంఘం

సహకార సంఘాలు సభ్యుల అవసరాలపై దృష్టి సారించేటప్పుడు, సభ్యులు అంగీకరించిన విధానాలు మరియు కార్యక్రమాల ద్వారా సమాజ స్థిరమైన అభివృద్ధి కోసం పనిచేస్తాయి.

మీకు తెలుసా?



అంతర్జాతీయ సహకార ఉద్యమంలో ఏడు రంగుల గల ఇంద్రధనస్సు జెండాను ఆవిష్కరించారు. 1922 లో అంతర్జాతీయ సహకార కూటమి 1923 జూలైలో తొలి సహకార దినం సందర్భంగా అంతర్జాతీయ లోగోను జెండాను ఆవిష్కరించారు.

11th_Commerce_Telugu_Chapter 7.indd 61 22-02-2023 10:44:21

7.03 సహకార సంఘం లక్షణాలు (Features of Cooperatives)

సహకార సంఘాల యొక్క కొన్ని ముఖ్యమైన లక్షణాలు క్రింద వివరించడమైనది.

i. స్వచ్ఛంద సభ్యత్వం

ఏ వ్యక్తి అయినా సంఘంలో సభ్యత్వం పొందవచ్చు మరియు దాని నుంచి ఎప్పుడైనా బయటకు రావచ్చు.

ii. సమాన హక్కులు

సంఘంలోని ప్రతి సభ్యునికి సమానమైన ఓటు హక్కు మరియు యాజమాన్యం హక్కు వుంటుంది. ప్రతి వాటాదారునికి ఒక ఓటు మాత్రం ఉంటుంది.

iii. ప్రజాస్వామ్యం

నిర్ణయాలు తీసుకునేటప్పుడు ప్రజాస్వామ్య సూత్రం అవలంబిస్తుంది. మెజారిటీ సభ్యుల నిర్ణయం గౌరవించబడుతుంది.

iv. నిజాయితీ

ఇది ఈ సంఘం యొక్క ప్రాథమిక సూత్రం. దాని సభ్యులు నిజాయితీగా ఉండాలి. స్వార్థపరులు సహకార సంఘ వ్యాపారాన్ని నడపలేరు.

v. పరస్పర విశ్వాసం

పరస్పర విశ్వాసం అనేది సహకార సంఘానికి పునాది. సమాజంలోని సభ్యులు ఒకరినొకరు విశ్వసించి జట్టుగా పనిచేయాలి.

vi. సంక్షేమం ప్రధాన లక్ష్యం

దాని ప్రధాన లక్ష్యం దాని సభ్యులకు తక్కువ ధరకు వస్తువులు మరియు సేవలను అందించడం.

vii. నగదు చెల్లింపు

సంఘంలో అరువు వ్యవహారాలు నిషేదం. నగదు చెల్లింపుపై దాని సభ్యులకు వస్తువులు సరఫరా చేస్తారు.

viii. పొదుపుగా వ్యవహరించడం

సంఘ సభ్యుడు పొదుపు సూత్రంపై ఆదారంగా పనిచేయాలి. వారు సంఘం యొక్క మూలధనాన్ని దుర్వినియోగం చేయకూడదు మరియు సంఘం యొక్క ఆసక్తిని ఎల్లప్పుడూ దృష్టిలో ఉంచుకోవాలి.

ix. లాభాల పంపిణీ

సహకార చట్టం ప్రకారం సభ్యుల మధ్య లాభం పంపిణీ చేయ్యాలి. లాభంలో నాలుగవ వంతు (1/4) ని రిజర్వులో ఉంచాలి. 10 శాతం లాభం సభ్యులకు సౌకర్యాలు కల్పించడానికి ఉపయోగించవచ్చు.

x. స్వయం సేవ

అన్ని వ్యాపార కార్యకలాపాలను సభ్యులే స్వయంగా నిర్వహిస్తారు. అందరూ యజమాని మరియు అందరూ వినియోగదారులే. కాబట్టి సంస్థలో స్వయం సేవా నియమం ఉపయోగించబడుతుంది.

7.04 ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు (Advantages and Disadvantages)

ప్రయోజనాలు (Advantages)

సహకార సంఘాల ముఖ్యమైన ప్రయోజనాలు క్రింది విధంగా వుంది.

i. స్వచ్ఛందంగా ఏర్పడిన సంస్థ

సహకార సంఘం సభ్యత్వం తీసుకోవడానికి అందరికీ అవకాశం వుంది. సాధారణంగా ఒకే రకమైన ఆసక్తి ఉన్న ఏ వ్యక్తి అయినా సభ్యత్వం పొందవచ్చు. సభ్యత్వ రుసుము తక్కువగా ఉంటుంది. తద్వారా ప్రతి ఒక్కరూ సహకార సంఘంలో చేరి ప్రయోజనం పొందగలిగారు. అదే సమయంలో ఇందులోని సభ్యులు ఎప్పుడైనా స్వేచ్ఛగా బయటకు పోవచ్చు. ప్రవేశం లేదా నిష్క్రమణకు అడ్డంకులు లేవు.

ii. సులభంగా ఏర్పాటు చేయవచ్చు

కంపెనీతో పోల్చితే సహకార సంఘాలను సులభంగా ఏర్పాటు చేయవచ్చు. మెజారిటీ సాధించిన 25 మంది సభ్యులు సాధారణ చట్టపరమైన లాంచనాలను పాటించి సహకార సంఘం ఏర్పాటు చేయవచ్చు.

iii. ప్రజాస్వామ్యం

సహకార సంఘం 'ఒక మనిషికి ఒక ఓటు' అనే సూత్రంపై నడుస్తుంది. సంస్థ యొక్క వ్యవహారాల నిర్వహణలో సభ్యులందరికి సమాన హక్కులు ఉంటాయి. డబ్బు ఉన్న సభ్యులు మెజారిటీ

11th_Commerce_Telugu_Chapter 7.indd 62 22-02-2023 10:44:22

వాటాలను కొనుగోలు చేయడం ద్వారా నిర్వహణపై ఆధిపత్యం చెలాయించలేరు.

iv. మిగులు లాభాల పంపిణి

సహకార సంఘాలలో మిగులు లాభాన్ని సభ్యులందరికి సమానంగా పంపిణీ చేయబడుతుంది. అందువల్ల సహకార సంఘంలోని సభ్యులందరికీ ప్రయోజనం ఉంటుంది. సమాజం కూడా ప్రయోజనం పొందుతుంది ఎందుకంటే మిగులులో 10 శాతానికి మించని మొత్తాన్ని సహకార సంఘం ఉన్న ప్రాంతం యొక్క సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగించుకోవచ్చు.

v. పరిమిత బాధ్యత

సహకార సంఘంలోని సభ్యుల రుణబాధ్యత వారి మూలధనానికే పరిమితం. సంఘం అప్పులకు వారు వ్యక్తిగతంగా బాధ్యత వహించరు.

vi. ప్రత్యేక న్యాయసత్వం వుంది

సహకార సంఘం వేరు దాని సభ్యులు వేరు. దీని ప్రత్యేక న్యాయ సత్వం వుంది. అందువల్ల దాని కొనసాగింపుకు దాని సభ్యుల మరణం, పిచ్చితనం లేదా దివాలా ద్వారా ఏ విధంగానూ ప్రభావితం కాదు. ఇది శాశ్వతంగా కొనసాగుతుంది.

vii. ఒకరి కోసం అందరు – అందరికోసం ఒకరు

స్వయంసేవ మరియు పరస్పర సహాయం ఆధారంగా సహకార సంఘాలు ఏర్పడతాయి. అందువల్ల సభ్యులు తమ ఉమ్మడి సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి వారి ప్రయత్నాలను అందిస్తారు.

viii. ఆసక్తుల గుర్తింపు

ఇది పరిమిత భౌగోళిక ప్రాంతంలో పనిచేస్తుంది. మరియు సభ్యులలో ఆసక్తికి ఎక్కువ గుర్తింపు ఉంది. సభ్యులు ఒకరితో ఒకరు పరిచయం వుంటుంది. వారు సంఘం కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

ix. ప్రభుత్వ సహకారం

సహకార సంఘాల వృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారికి అన్ని సహకారాన్ని అందిస్తుంది. ప్రభుత్వం తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తుంది, రాయితీలు అందిస్తుంది.

x. మధ్యవర్తుల తొలగింపు

సహకార సంఘాలు ఉత్పత్తిదారులతో మరియు అంతిమ వినియోగదారులతో నేరుగా వ్యవహరిస్తారు. అందువల్ల వారు మధ్యవర్తులపై ఆధారపడరు మరియు మధ్యవర్తులు అనుభవిస్తున్న లాభాలను ఆదా చేయవచ్చు.

xi. పన్ను రాయితీలు

సహకార ఉద్యమాన్ని ప్రోత్సహించడానికి మరియు ఇది లాభాపేక్షలేని సంస్థ కనుక, ప్రభుత్వం వివిధ మినహాయింపులు మరియు పన్ను రాయితీలను అందిస్తుంది.

xii. గ్రామీణ క్రెడిట్

వడ్డీ వ్యాపారుల నుండి గ్రామస్థులను విముక్తి చేయడంలో సహకార సంఘాలు గణనీయంగా దోహదపడ్డాయి. అంతకుముందు, వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీరేట్లు వసూలు చేసేవారు మరియు గ్రామస్తుల సంపాదన వడ్డీకి చెల్లించడానికి సరిపోయేది. సహకార సంస్థలు తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నాయి. గ్రామీణ సమాజానికి ప్రయోజనం చేకూర్చాయి. సహకార సంస్థల స్థాపన తరువాత, గ్రామీణ ప్రజలు వడ్డీ వ్యాపారుల కబంద హస్తాల నుండి బయటకు రాగలిగారు.

అప్రయోజనాలు (Disadvantages)

i. పరిమిత నిధులు

సహకార సంఘాలు పరిమిత సభ్యత్వాన్ని కలిగి ఉంటాయి మరియు బలహీన వర్గాలచే స్థాపించబడతాయి. వసూలు చేసిన సభ్యత్వ రుసుము తక్కువ. అందువల్ల సహకార సంస్థలతో లభించే నిధులు పరిమితం. ఒక వ్యక్తికి ఒక ఓటు మరియు పరిమిత డివిడెండ్లు కూడా సభ్యుల ఉత్సాహాన్ని తగ్గిస్తుంది. పరిమిత ఆర్థిక వనరులు ఉన్నందున వారు తమ కార్యకలాపాలను నిర్దిష్ట స్థాయికి మించి విస్తరించలేరు.

ii. ప్రభుత్వ నిధులపై ఎక్కువ ఆధారపడటం

సహకార సంఘాలు తమ సొంత వనరులను పెంపొందించలేకపోతున్నాయి. వారి ఆర్థిక వనరులు

11th_Commerce_Telugu_Chapter 7.indd 63 22-02-2023 10:44:22

పరిమితం కావున అవి ప్రభుత్వ నిధులపై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం విడుదల చేసే నిధులు మరియు నిధుల మొత్తం అనిశ్చితంగా ఉంది. అందువల్ల సహకార సంస్థలు తమ కార్యకలాపాలను సరైన పద్ధతిలో నిర్వహించలేవు.

iii. ప్రభుత్వమే ప్రారంభించడం

పాశ్చాత్యదేశాలలో, సహకారసంఘాలు బలహీన వర్గాలచే స్వచ్ఛందంగా ప్రారంభించబడ్డాయి. వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం మరియు వ్యాపారవేత్తల దోపిడీ నుండి తమను తాము రక్షించుకోవడం దీని లక్ష్యం. కానీ భారతదేశంలో, సహకార ఉద్యమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది మరియు స్థాపించింది. అందువల్ల విస్త ృత భాగస్వామ్యం లోపించింది. అందువల్ల సహకార సంస్థల ప్రయోజనం ఇంకా చాలా మంది పేద వర్గాలకు చేరలేదు.

iv. గ్రామీణ ధనికులకు ప్రయోజనం :

సహకార సంస్థలు గ్రామీణ పేదలకు కాకుండా గ్రామీణ ధనికులకు ప్రయోజనం చేకూర్చుతున్నాయి. ధనవంతులు తమను మేనేజింగ్ కమిటీకి ఎన్నుకోబడతారు. వారు వారి స్వంత ప్రయోజనం కోసం సహకార వ్యవహారాలను నిర్వహిస్తారు. చిన్న రైతుల వ్యవసాయ ఉత్పత్తులు వారి కుటుంబ అవసరాలను తీర్చడానికి సరిపోతాయి. వారికి మార్కెట్‌కు మిగులులేదు. మిగులు పరిమాణంలో విస్తారమైన భూమిని కలిగి ఉన్న ధనిక రైతులు ప్రాసెసింగ్, గ్రేడింగ్, సరైన వెయిట్మెంట్ మరియు సరసమైన ధరలు వంటి సహకార సంస్థల సేవలు వారికి మాత్రమే ప్రయోజనం చేకూర్చుతున్నాయి.

v. గ్రామీణ రుణాలు సరిపోవు :

సహకార సంఘాలు రుణాలు ఉత్పాదక ప్రయోజనాల కోసం ఇస్తారు కాని వ్యక్తిగత లేదా కుటుంబ ఖర్చుల కోసం ఇవ్వరు. అందువల్ల గ్రామీణ పేదలు వివాహం, వైద్య సంరక్షణ, సామాజిక కట్టుబాట్లు మొదలైన ఖర్చులను తీర్చడానికి వడ్డీ వ్యాపారులపై ఆధారపడటం కొనసాగిస్తున్నారు. కావున గ్రామీణ పేదలను వారి బారి నుండి విడిపించడంలో సహకార సంస్థలు విజయవంతం కాలేదు.

vi. నిర్వాహక నైపుణ్యాలు కొరవడడం

సహకార సంఘాలను దాని సభ్యులు ఎన్నుకున్న మేనేజింగ్ కమిటీ నిర్వహిస్తుంది. మేనేజింగ్ కమిటీ సభ్యులకు అవసరమైన అర్హత, నైపుణ్యం లేదా అనుభవం ఉండకపోవచ్చు. దీనికి పరిమిత ఆర్థిక వనరులు ఉన్నందున, దాని ఉద్యోగులకు జీతాలు ఇచ్చే సామర్థ్యం కూడా పరిమితం. అందువల్ల ఇది ఉత్తమ ప్రతిభ గలవారిని ఉపయోగించదు. నిర్వాహక నైపుణ్యాలు లేకపోవడం వల్ల అసమర్థ నిర్వహణ, పేలవమైన పనితీరు మరియు లక్ష్యాలను సాధించడంలో ఇబ్బంది ఏర్పడుతుంది.

vii. ప్రభుత్వ జోక్యం

సహకార సంఘాలు వారి స్వయంప్రతిపత్తిని, మార్పును ప్రభుత్వ నిబంధనలు ప్రభావితం చేస్తుంది. వివిధ నిబంధనలకు కట్టుబడి వుండవలసినందున నిర్వహణకు ఎక్కువ సమయం మరియు కృషిని అవసరమవుతుంది.

viii. నిధుల దుర్వినియోగం :

మేనేజింగ్ కమిటీ సభ్యులు అవినీతిపరులైతే వారు సహకార సంఘం యొక్క నిధులను దుర్వినియోగం చేయవచ్చు. అవినీతి మరియు నిధుల దుర్వినియోగం కారణంగా అనేక సహకార సంఘాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాయి మరియు మూసివేయబడ్డాయి.

ix. అసమర్థత నష్టాలకు దారితీస్తుంది

సహకార సంఘాలు పరిమిత ఆర్థిక వనరులతో పనిచేస్తాయి. అందువల్ల వారు ఉత్తమ ప్రతిభను కనబరచేవారని నియమించలేరు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందలేరు లేదా ఆధునిక నిర్వహణ పద్ధతులను అవలంబించలేరు. ఇవి సాంప్రదాయ అచ్చులో పనిచేస్తాయి. ఇవి ఆధునిక వ్యాపార వాతావరణంలో సరిపోవు అందువల్ల నష్టాలను చవిచూస్తాయి.

x. గోప్యత లేకపోవడం

ఏదైనా వ్యాపార సంస్థ యొక్క పోటీతత్వానికి వ్యాపార రహస్యాల నిర్వహణ కీలకం. సహకార సంఘంలో వ్యాపార రహస్యాలు గోప్యత కష్టం.

11th_Commerce_Telugu_Chapter 7.indd 64 22-02-2023 10:44:22

ఎందుకంటే సభ్యులందరికీ సంస్థ యొక్క కార్యకలాపాల గురించి తెలుసు. ఇంకా, నివేదికలు మరియు ఖాతాలను సహకార సంఘాల రిజిస్ట్రార్‌కు సమర్పించాలి. అందువల్ల కార్యకలాపాలు, ఆదాయాలు, సభ్యులు మొదలైన వాటికి సంబంధించిన సమాచారం బహిర్గతం అవుతుంది.

xi. సభ్యులలో విభేదాలు

సహకార సంఘాలు సహకార సూత్రాలపై ఆధారపడి ఉంటాయి, అందువల్ల సభ్యులలో సామరస్యం ముఖ్యం. కానీ ఆచరణలో, సభ్యులలో అంతర్గత రాజకీయాలు, అభిప్రాయ భేదాలు, తగాదాలు మొదలైనవి ఉండవచ్చు. ఇవి వివాదాలకు దారితీయవచ్చు. ఇటువంటి వివాదాలు సహకార సంఘాల పనితీరును ప్రభావితం చేస్తాయి.

xii. పరిమిత పరిధి

అన్ని పరిశ్రమలలో సహకార సంఘాలను ప్రవేశపెట్టలేము. సంఘాల పరిధి కొన్ని రంగాలకు మాత్రమే పరిమితం. అందుబాటులో ఉన్న నిధులు పరిమితం కాబట్టి అవి పెద్ద ఎత్తున కార్యకలాపాలు చేపట్టలేవు మరియు పెద్ద పెట్టుబడులు అవసరమయ్యే పరిశ్రమలకు తగినవి కావు.





7.05 సహకార సంఘాల రకాలు (Types of Cooperatives)

సహకార సంస్థలను రుణ సహాయ సహకార సంస్థలు మరియు రుణేతర సహాయ సహకార సంస్థలు అని రెండుగా వర్గీకరించవచ్చు. రుణ సహకార సంస్థలను వ్యవసాయ రుణ మరియు వ్యవసాయేతర రుణ సహకార సంస్థలుగా వర్గీకరించవచ్చు. అయితే ప్రారంభంలో సహకార సంస్థలు ఈ క్రింది విధంగా వర్గీకరించారు.



ఎ. వినియోగదారుల సహకార సంస్థలు (Consumers Cooperatives)

వినియోగదారుల సహకార సంస్థలు వారు కొనుగోలు చేసిన వస్తువులు లేదా సేవలలో మెరుగైన ధరలు లేదా నాణ్యతను సాధించాలనుకునే వినియోగదారులచే నిర్వహించబడతాయి. సాంప్రదాయ రిటైల్ దుకాణాలు లేదా సేవా ప్రదాతలకు విరుద్ధంగా, ఆ వస్తువులు లేదా సేవలను అమ్మడం ద్వారా లాభాలను పెంచుకోవటానికి బదులు వస్తువులు లేదా సేవలను అందించడానికి వినియోగదారుల సహకార సంస్థలు ఏర్పడ్డాయి. ఈ సంస్థలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా అవసరమైన వస్తువులను కూడా సరఫరా చేస్తాయి. జాతీయంగా, విస్తృతంగా ఉపయోగించబడుతున్న సహకార సంఘం క్రెడిట్ యూనియన్, ఇందులో 90 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. క్రెడిట్ యూనియన్ ఆస్తులు మూడు దశాబ్దాలలో వంద రెట్లు పెరిగాయి. రుణ సంఘాలు తప్పనిసరిగా బ్యాంకింగ్ సేవలను ఉపయోగించే ప్రజల సహకార సంస్థలు. భారతదేశ సహకార సంఘాలపై ఏర్పాటు చేసిన విద్యార్థుల సహకార దుకాణాలు, సహకార కిరాణకొట్లు మరియు సూపర్మార్కెట్లు ఈ రకానికి ఉదాహరణలు.

11th_Commerce_Telugu_Chapter 7.indd 65 22-02-2023 10:44:22

బి. ఉత్పత్తిదారుల సహకార సంస్థలు (Producers Cooperatives)

ఉత్పత్తిదారుల సహకార సంస్థలను ఉత్పత్తిదారులే స్థాపిస్తారు వారే నిర్వహిస్తారు. మార్కెటింగ్ అవకాశాలను మరియు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడటానికి ఉత్పత్తిదారులు కలిసి లేదా ప్రత్యేక సంస్థలుగా పనిచేయాలని నిర్ణయించుకోవచ్చు. వారు తమ స్వంత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి, మార్కెట్ చేయడానికి మరియు పంపిణీ చేయడానికి నిర్వహిస్తారు. ఉత్పత్తిదారుల పరస్పర ప్రయోజనంతో ప్రతి ప్రాంతంలో ఖర్చులు మరియు ఇబ్బందులను తగ్గించడానికి ఇది సహాయపడుతుంది.

ఉదాహరణ :

సహకార చేనేత సంఘాలు, సహకార వడ్రంగి యూనిట్లు, సహకార అగ్గిపెట్టెల కర్మాగారాలు.

సి. మార్కెటింగ్ సహకార సంస్థలు

సహకార మార్కెటింగ్ సంఘాలు వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే ఉద్దేశ్యంతో ఏర్పడిన చిన్న ఉత్పత్తిదారుల సంఘాలు. మార్కెటింగ్ సహకార సంస్థలు గ్రేడింగ్, గిడ్డంగులు, ప్రకటనలు వంటి కొన్ని మార్కెటింగ్ విధులను నిర్వహిస్తాయి. అవి సుదూర మార్కెట్లకు కూడా వస్తువులను రవాణా చేయడం ద్వారా సభ్యులకు మంచి ధరలు లభించేటట్లు చేస్తాయి. సహకార సంస్థలో నిల్వ చేసిన ఉత్పత్తులపై సభ్యులకు అడ్వాన్స్ కూడా ఇస్తారు. అందువల్ల వ్యవసాయదారులు, చిన్న ఉత్పత్తిదారులు మరియు చేతివృత్తులవారికి ఒక వరంలాంటిది. ఈ సహకార సంస్థలు లేనప్పుడు తక్కువ ధరలకు మధ్యవర్తులకు విక్రయించవలసి వచ్చేది.

డి. రుణ సహకార సంస్థలు (Credit Cooperatives)

రుణ సహకార సంస్థలు వారి సభ్యులకు స్వల్పకాలిక ఆర్థిక సహాయం అందించే ఉద్దేశ్యంతో ఏర్పడినవి. వ్యవసాయవేత్తలు, చేతివృత్తులవారు, పారిశ్రామిక కార్మికులు, జీతాల ఉద్యోగులు మొదలైనవారు ఈ రుణ సంఘాలను ఏర్పరుస్తారు.









బ్యాంకుల నుండి ఆర్థిక సహాయ పొందలేక పోవడం వల్ల వారు అధిక వడ్డీ రేట్లు వసూలు చేసే వడ్డీ వ్యాపారులపై ఆధారపడతారు. ఈ దోపిడీని అంతం చేయడం మరియు సభ్యులలో పొదుపును ప్రోత్సహించడం ఈ సంఘాల లక్ష్యం. క్రెడిట్ సొసైటీలు వ్యవసాయ రుణ సంఘాలు లేదా వ్యవసాయేతర రుణ సంఘాలుగా వర్గీకరించవచ్చు.

11th_Commerce_Telugu_Chapter 7.indd 66 22-02-2023 10:44:23

ఇ. గృహ సహకార సంస్థలు (Housing Cooperatives)

గృహ సహకార సంస్థలు వారి సభ్యులకు యాజమాన్య ప్రాతిపదికన లేదా అద్దెకు వసతి కల్పించటానికి ఉద్దేశించినవి. సొంతంగా ఇళ్ళు నిర్మించాలనుకునే వ్యక్తులు కలిసి హౌసింగ్ సొసైటీలను ఏర్పాటు చేస్తారు. ఈ సంఘాలు సభ్యులకు రుణాలు ఇస్తాయి, 15 నుండి 20 సంవత్సరాల వరకు తిరిగి చెల్లించవచ్చు. హౌసింగ్ బిల్డింగ్ సొసైటీలు, మరోవైపు, వారి సభ్యులకు రుణాలు ఇవ్వడానికి బదులు ఇళ్ళు నిర్మిస్తాయి. ఇవి గృహ నిర్మాణ సంఘాలు, ఇవి భూమిని సంపాదించడం, ఇళ్ళు నిర్మించడం మరియు సభ్యులకు అద్దెకు ఇవ్వడం. సభ్యుడు – అద్దెదారు అయితే, ఖర్చు చెల్లించిన తరువాత ఇళ్లను సొంతం చేసుకోవచ్చు.

ఎఫ్. సహకార వ్యవసాయ సంఘాలు (Cooperative Farming Societies)

ఒక గ్రామంలోని వివిధ రైతులు కలిసి తమ భూమిని పూల్ చేసి, పూల్ చేసిన భూమిని సాగు కోసం ఒక పెద్ద వ్యవసాయ క్షేత్రంగా పరిగణించడానికి, సాగుకు అవసరమైన ఇన్పుట్లను కొనుగోలు చేయడానికి మరియు పంటలను సంయుక్తంగా మార్కెట్ చేయడానికి అంగీకరించినప్పుడు, సహకార వ్యవసాయ సంఘం వారు ఏర్పరచినట్లు భావించబడుతుంది. అటువంటి సంఘం, దాని నిర్వహణ కోసం ఒక సభ్యుడు – ఒక ఓటు ఆధారంగా తన కార్యవర్గాన్ని ఎన్నుకుంటుంది.

వివిధ రైతుల భూమిని పూల్ చేసిన తరువాత ఏర్పడే కొత్త పొలం సాగును కార్యవర్గం చూసుకుంటుంది. భూమి యొక్క యాజమాన్యం ఇప్పటికీ సమాజంలోని సంబంధిత సభ్యులకే వుంటుంది. వారు ఇష్టపడినప్పుడల్లా వారు సంఘం నుండి వైదొలగవచ్చు.

భూమితో పాటు రైతులు వివిధ ఉత్పాదక ఆస్తులతో పాటు సాగు కోసం వారి శ్రమను కూడా అందిస్తారు. వారు తమ భూమి మరియు ఉత్పాదక ఆస్తులను అద్దెకు తీసుకుంటే, వారి శ్రమకు వేతనాలు లభిస్తాయి.

ముఖ్యమైన పదాలు

స్వచ్ఛంద సంఘం
పరిమిత మూలధనం
ఓటు వేసే హక్కు
వినియోగదారుల సహకార సంఘాలు
సేవా దృక్పథం
మార్కెటింగ్ సహకార సంఘాలు
గృహ సహకార సంఘాలు
రుణ సహకార సంఘాలు

భవిష్యత్ అభ్యసన కోసం

ఎ) సహకార సంస్థగా విడిభాగాలతో స్కూటర్లను తయారు చేసే సంస్థను ఏర్పాటు చేయ్యని మెకానికల్ ఇంజనీర్లు, అటోమోబైల్ ఇంజనీర్లు చేతులు కలిపారు. వారు దానిని ఎలా ఏర్పాటు చేయాలి? వారు ఏ సూత్రాన్ని వారు దృష్టిలో పెట్టుకోవాలని నీవు చెబుతావు. ఏ విధంగా వారు ఆర్థిక వనరులను సమకూర్చుకొంటారు? దాని మార్కెటింగ్‌ను ఎలా చేస్తారు?

బి) ఈ రోజుల్లో మనం బహుళ అంతస్తుల భవనంలో నివసిస్తున్నాము. ఈ భవనాలు భవన నిర్మాణదారులచేత గాని, భవన నిర్మాణ సంఘం నిర్మించబడినది. మీ పరిసరాలలోని రెండు సహకార గృహ సంఘాల వివరాలను సేకరించండి.

క్రింది సమాచారాన్ని సేకరించండి :

సంఘం యొక్క పేరు, నమోదు పత్రం, సంఘాన్ని నమోదు చేసే విధానం, సంఘ నిర్వాహకులను ఏ విధంగా ఎన్నుకోవాలి. వారు ఏ విధులను నిర్వర్తించాలి. దీనికి సంబంధించి చట్టబద్దమైన లాంచనాలు ఏవి? దీనికి సంబందించిన విసయాలు నీకేదైనా తెలిస్తే? వాటిని సేకరించాలి.

11th_Commerce_Telugu_Chapter 7.indd 67 22-02-2023 10:44:23

సందర్భ పరిశీలన

చెన్నై నగరంలో, శ్రామికుల కాలనీలో ట్రెడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొంటున్నాడు. అతను శ్రామికుల సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేసే వ్యక్తి. అతను గత కొన్ని నెలలుగా స్థానికంగా శ్రామికులకు నిత్యవసర సరుకులను అమ్మెవర్తకులు అధిక ధరలకు అమ్ముతూ అధిక లాభాలను సంపాదించడాన్ని గమనిస్తున్నాడు. ఈ సమస్యను అధికమించడానికి కాలనీలో వినియోగదారుల సహకార సంఘం ఏర్పాటు చేయ్యాలని ఆలోచించారు. అతను కాలనీలోని కొంతమంది పెద్దవారైన కార్మికులను పిలిచి, కాలనీలోని వర్తకుల దోపిడిని వివరించి, దాని పరిష్కారానికి గల అవకాశాలను వారితో చర్చించాడు. ఇతర శ్రామికులతో కూడా చర్చించాడు. కొంత మంది దీని లాభదాయకత, విజయవంతంపై తమ సందేహాలను వెలిబుచ్చారు. ఈ విషయమై శ్రామికులను వాదనలను వ్రాయండి.

స్వీయ ఆలోచన కోసం

1. ఏదేని రెండు సహకార సంస్థల పేర్లను వ్రాయండి.
2. ఏదేని రెండు రాష్ట్ర స్థాయి సహకార సంస్థల పేర్లను వ్రాయండి.
3. మీ ప్రాంతంలోని 3 గ్రామస్థాయి ప్రాథమిక సహకార సంఘాల పేర్లను వ్రాయండి.

అభ్యాసము

8FEMK

I. సరైన సమాధానం ఎంపిక చేయండి.

1. సహకార సంఘాలలో సభ్యత్వం

ఎ) అందరు సభ్యులు కాలేరు
బి) ఎంపిక చేసిన వారికే
సి) అందరు సభ్యులు కావచ్చు
డి) వీటిలో ఏదీ కాదు

2. సహకార సంఘాలు దీని వలన విఫలమైంది.

ఎ) అపరిమిత సభ్యత్వం
బి) నగదు వ్యాపారం
సి) నిర్వహణ లోపం
డి) నష్టాల వలన

3. అన్ని సహకార సంఘాలు ఏ ఉద్దేశంతో స్థాపించబడ్డాయి?

ఎ) దాతృత్వ ఉద్దేశ్యం
బి) సేవా ఉద్దేశ్యం
సి) లాభం ఉద్దేశ్యం
డి) సంస్కరణ ఉద్దేశ్యం

4. వినియోగదారుల సహకారం మొదటిసారిగా _____ లో విజయవంతమైంది.

ఎ) ఇంగ్లాండ్ బి) యు ఎస్ ఎ
సి) స్విట్జర్లాండ్ డి) ఇండియా

5. సమానమైన మార్గదర్శకుల రోచ్‌డేల్ సొసైటీని _____ ప్రారంభించింది.

ఎ) రాబర్ట్‌ఓవెన్స్ బి) హెచ్.సి.కాల్వర్ట్
సి) టాల్మాకి డి) లాంబెర్ట్

జావాబులు

1. సి 2. సి 3. బి 4.ఎ 5.ఎ

11th_Commerce_Telugu_Chapter 7.indd 68 22-02-2023 10:44:23

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. సహకార సంఘం అనగానేమి?
2. సహకార సంఘాలను నిర్వచించండి?
3. రుణ సహకార సంఘాలు అనగానేమి?
4. రోచాడేల్ మార్గదర్శకులు ఎవరు?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. సహకార సంఘాలలోని అప్రయోజనాలేవి?
2. గృహ సహకార సంఘాలపై ఒక గమనిక రాయండి.
3. ఉత్పత్తిదారుల సహకా సంఘం అనగానేమి?

IV. దీర్ఘ జవాబు ప్రశ్నలు

1. సహకార సంఘాలను సూత్రాలు ఏవి? (ఏదైనా 5)
2. సహకార సంఘం యొక్క ప్రయోజనాలు ఏవి?
3. సహకార సంఘం యొక్క రకాలు ఏవి?

పరిశీలన గ్రంథాలు

1. Haney, L.H, Business Organisation
2. Krishnamoorthy,O.R, Fundamental of Cooperation
3. https://accountlearning.com

11th_Commerce_Telugu_Chapter 7.indd 69 22-02-2023 10:44:23

యూనిట్ II వ్యాపార సంస్థల రకాలు

అధ్యాయం
8

బహుళ జాతి సంస్థలు
(MULTI NATIONAL CORPORATIONS (MNCs))

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. బహుళ జాతి సంస్థల అర్థం
ii. బహుళ జాతి సంస్థల ప్రయోజనాలు, అప్రయోజనాలు
iii. బహుళ జాతి సంస్థల గురించి తెలుసుకోవడం

8.01 బహుళ జాతి సంస్థల అర్థం మరియు నిర్వచనం

ఒక బహుళజాతి సంస్థ ఒక దేశంలో ఏర్పాటు చేస్తారు, (స్వదేశంలో) కానీ దీని కార్యకలాపాలు మాతృదేశానికి దాటి విస్తరించి ఉంటాయి మరియు ఇది స్వదేశానికి అదనంగా ఇతర దేశాలలో (హోస్ట్ దేశాలు అని పిలుస్తారు) వ్యాపారాన్ని నిర్వహిస్తుంది.

ఒక బహుళజాతి సంస్థ యొక్క ప్రధాన కార్యాలయం స్వదేశంలోనే ఉంటుంది.



గ్లోబల్ ఎంటర్ప్రైజ్, ఇంటర్నేషనల్ ఎంటర్ప్రైజ్, వరల్డ్ ఎంటర్ప్రైజ్, ట్రాన్స్నేషనల్ కార్పొరేషన్ మొదలైన వివిధ పేర్లతో బహుళజాతి సంస్థను పిలుస్తారు.

బహుళ జాతి సంస్థల నిర్వచనం

"ఒక బహుళ జాతి సంస్థ రెడు లేదా అంతకంటే ఎక్కువ దేశాలలో వ్యాపారాన్ని కలిగి ఉండి మరియు దానిని నిర్వహిస్తుంది"

– నీల్ హెచ్. జాకోబీ

"బహుళ జాతి సంస్థ అనేక దేశాలలో పనిచేసే ఒక సంస్థగా నిర్వచించబడింది, కానీ ఒక దేశం నుండి నిర్వహించబడుతుంది"

ఒలిగోపోలీ : ఇది ఒకే ఉత్పత్తి శ్రేణిలో చాలా తక్కువ మంది విక్రేతలు ఉన్న మార్కెట్ పరిస్థితి.

గ్లోబల్ ఎంటర్ప్రైజెస్ ఒకటి కంటే ఎక్కువ దేశాలలో పనిచేసే వ్యాపార సంస్థలు. అవి ఒకటి కంటే ఎక్కువ దేశాలలో పనిచేస్తున్నందున వాటిని మల్టీనేషనల్ కంపెనీలు అని కూడా పిలుస్తారు.

8.02 ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు

ప్రయోజనాలు :

తక్కువ ఖర్చుతో కూడిన శ్రమ :

బహుళ జాతి సంస్థ (MNC) తక్కువ శ్రమ ఖర్చు ఉన్న దేశాలలో తమ సంస్థను ఏర్పాటు చేస్తుంది మరియు తక్కువ ఖర్చుతో వస్తువులు / సేవలను ఉత్పత్తి చేస్తుంది. ఇది ఖర్చు ప్రయోజనాన్ని పొందుతుంది మరియు మంచి నాణ్యత గల దాని

11th_Commerce_Telugu_Chapter 8.indd 70 22-02-2023 10:47:16

ఉత్పత్తులను మరియు సేవలను తక్కువ ఖర్చుతో విక్రయిస్తుంది. ప్రాంతీయ స్థాయిలో పనిచేసే చిన్న కంపెనీలకు ఈ ప్రయోజనం కలుగదు.

నాణ్యమైన ఉత్పత్తులు :

పరిశోధన మరియు అభివృద్ధి రంగంలో MNC ల యొక్క వనరు, అనుభవం మరియు నైపుణ్యం హోస్ట్‌దేశానికి దాని పరిశోధన మరియు అభివృద్ధి వ్యవస్థను స్థాపించడానికి వీలు కల్పిస్తుంది. ఇది నాణ్యమైన వస్తువులు మరియు సేవలను కనీసం సాధ్యమైన ఖర్చుతో ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

నిష్క్రియ వనరుల సరైన ఉపయోగం :

వారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా, MNC లు ఆతిథ్య దేశంలో పనిలేకుండా ఉండే భౌతిక మరియు మానవ వనరులను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వలన ఆతిథ్య దేశం యొక్క జాతి ఆదాయం పెరుగుతుంది.

చెల్లింపుల శేషం యొక్క బ్యాలెన్స్ మెరుగుదల :

MNC లు తమ ఎగుమతులను పెంచడానికి ఆతిథ్య దేశాలకు సహాయం చేస్తాయి. అందువల్ల, వారు ఆతిథ్య దేశం యొక్క చెల్లింపుల శేషం యొక్క బ్యాలెన్స్ స్థితిని మెరుగుపరచడానికి సహాయం చేస్తారు.

సాంకేతిక అభివృద్ధి :

సాంకేతిక అభివృద్ధి 10 హోస్ట్ దేశాల ప్రయోజనాలను MNC లు కలిగి ఉన్నాయి. వాస్తవానికి, సాంకేతిక అభివృద్ధిని ఒక దేశం నుండి మరొక దేశానికి బదిలీ చేయడానికి MNC లు ఒక వాహకం లాంటిది. MNC ల కారణంగా పేద హోస్ట్ దేశాలు కూడా సాంకేతికంగా అభివృద్ధి చెందడం ప్రారంభిస్తాయి.

నిర్వాహక అభివృద్ధికి అవకాశం :

MNC లు తాజా నిర్వహణ పద్ధతులను ఉపయోగిస్తాయి. MNC లచే నియమించబడిన వ్యక్తులు నిర్వహణలో చాలా పరిశోధనలు చేస్తారు. ఒక విధంగా, నిర్వహణ సిద్ధాంతం మరియు అభ్యాసం యొక్క తాజా మార్గాల్లో నిర్వహణను ప్రొఫెషనలైజ్ చేయడానికి ఇవి సహాయపడతాయి. ఇది హోస్ట్ దేశాలలో నిర్వాహక అభివృద్ధికి దారితీస్తుంది.

స్థానిక గుత్తాధిపత్యాలకు ముగింపు :

MNC ల ప్రవేశం ఆతిథ్య దేశాలలో పోటీకి దారి తీస్తుంది. హోస్ట్ దేశాల స్థానిక గుత్తాధిపత్యాలు తమ ఉత్పత్తులను మెరుగుపరచడం ప్రారంభిస్తాయి లేదా వాటి ధరలను తగ్గిస్తాయి. అందువల్ల స్థానిక గుత్తాధిపతుల దోపిడీ వాణిజ్య పద్ధతులకు MNC లు ముగింపు పలికాయి. వాస్తవానికి MNC లు దేశీయ కంపెనీలను వారి సామర్థ్యం మరియు నాణ్యతను మెరుగుపరచడానికి బలవంతం చేస్తాయి. ఎంఎస్‌సిలు ఎదుర్కొంటున్న పోటీ భయంతో భారతదేశంలో అనేక భారతీయ కంపెనీలు ఐఎస్ఓ – 9000 నాణ్యతా ధృవీకరణ పత్రాలను పొందాయి.

జీవన ప్రమాణంలో మెరుగుదల :

మంచి నాణ్యమైన ఉత్పత్తులు మరియు సేవలను అందించడం ద్వారా, హోస్ట్ దేశాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి MNC లు సహాయపడతాయి.

అంతర్జాతీయ సోదరభావం మరియు సంస్కృతి యొక్క ప్రచారం :

MNC లు వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానిస్తాయి. వారి అంతర్జాతీయ వ్యవహారాల ద్వారా, MNC లు అంతర్జాతీయ సోదరభావం మరియు సంస్కృతిని ప్రోత్సహిస్తాయి మరియు ప్రపంచ శాంతి మరియు శ్రేయస్సు కోసం మార్గం సుగమం చేస్తుంది.

అప్రయోజనాలు :

దేశీయ పరిశ్రమలకు ప్రమాదం :

MNC లు, వారి విస్తారమైన ఆర్థిక శక్తి కారణంగా, దేశీయ పరిశ్రమలకు ప్రమాదం కలిగిస్తాయి; ఇవి ఇప్పటికీ అభివృద్ధి ప్రక్రియలో ఉన్నాయి. దేశీయ పరిశ్రమలు ఎంఎస్‌సిలు ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కోలేవు. MNC ల నుండి ముప్పు ఫలితంగా అనేక దేశీయ పరిశ్రమలు మూసివేయవలసి వస్తుంది. ఆ విధంగా ఆతిథ్య దేశాల ఆర్థిక వృద్ధికి ఎంఎస్‌సిలు వలన ఎదురుదెబ్బ తగులుతాయి.

11th_Commerce_Telugu_Chapter 8.indd 71 22-02-2023 10:47:16

పాత సాంకేతిక పరిజ్ఞానం యొక్క బదిలీ :

MNC లు పాత సాంకేతిక పరిజ్ఞానం ఆతిథ్య దేశానికి బదిలీ చేస్తే, అది ఎటువంటి ప్రయోజనం కలగదు.

పేద ప్రజలకు ప్రయోజనం లేదు :

MNC లు ధనవంతులు ఉపయోగించే వాటిని మాత్రమే ఉత్పత్తి చేస్తాయి. అందువల్ల, ఆతిథ్య దేశాల పేద ప్రజలకు MNC ల నుండి సాధారణంగా ఎటువంటి ప్రయోజనం లభించదు.

స్వాతంత్ర్యానికి ప్రమాదం :

ప్రారంభంలో MNC లు ఆతిథ్య దేశ ప్రభుత్వానికి అనేక విధాలుగా సహాయపడతాయి; ఆపై క్రమంగా ఆతిథ్య దేశం యొక్క రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం ప్రారంభిస్తుంది. అప్పుడు, దీర్ఘకాలంలో, ఆతిథ్య దేశం యొక్క స్వాతంత్ర్యానికి ఒక అవ్యక్త ప్రమాదం ఉంది.

స్థానిక ప్రజల ఉద్యోగ అవకాశాల కొరత :

MNC లు స్వదేశీ ప్రజలకు ఉద్యోగ అవకాశాలను కల్పించకపోవచ్చు.

శక్తివంతమైన స్థితి దుర్వినియోగం :

MNC లు శక్తివంతమైన ఆర్థిక సంస్థలు. వారు స్థానిక పోటీని ముగించి గుత్తాధిపత్యాన్ని సాధించిన భారీ లాభాలను సంపాదించాలనే ఆశతో వారు చాలాకాలం నష్టాలను భరించగలరు. ఆతిథ్య దేశం నుండి స్థానిక పోటీదారులను తుడిచిపెట్టడానికి MNC ల యొక్క తప్పుడు మార్కెటింగ్ వ్యూహం ఇది కావచ్చు.

సహజ వనరుల దోపిడీ :

MNC లు ఆతిథ్య దేశం యొక్క సహజ వనరులను నిర్లక్ష్యంగా ఉపయోగించుకుంటాయి. అవి హోస్ట్ దేశం యొక్క పునరుత్పాదక సహజ వనరులలో కొన్ని వేగంగా క్షీణతకు కారణమవుతాయి. ఈ విధంగా, MNC లు ఆతిథ్య దేశం యొక్క ఆర్థిక అభివృద్ధికి శాశ్వత నష్టాన్ని కలిగిస్తాయి.

స్వార్థపూరిత ప్రమోషన్ సంస్కృతి :

MNC లు తమ ఉత్పత్తులను విక్రయించడానికి హోస్ట్ దేశంలో స్వార్థపూరిత సంస్కృతిని ప్రోత్సహిస్తాయి. వారు తమ సొంత సాంస్కృతిక వారసత్వం గురించి ప్రజలను మరచిపోయేలా చేస్తారు. భారతదేశంలో, ఉదా: MNC లు సింథటిక్ ఆహారం, శీతల పానీయాలు మొదలైన వాటిపై అభిరుచిని సృష్టించాయి. MNC లు విదేశీ సంస్కృతిని ప్రోత్సహించడం ప్రజల ఆరోగ్యానికి కూడా హానికరం.

స్వదేశీ పారిశ్రామిక మరియు ఆర్థిక వృద్ధి నిర్లక్ష్యం చేస్తుంది :

హోస్ట్ దేశాలలో పెట్టుబడి మరింత లాభదాయకంగా ఉంటుంది, MNC లు స్వదేశీలను పారిశ్రామిక మరియు ఆర్థిక అభివృద్ధిని విస్మరించవచ్చు.

8.03 MNC ల ఉదాహరణలు :

విదేశీ ఎంఎన్‌సిల భారతీయ అనుబంధ సంస్థల జాబితా

విదేశీ బహుళజాతి	ఇండియన్ అఫిలియేట్ / సబ్సిడియరీ	కంపెనీ లోగో
బాటా కార్పొరేషన్	బాటా ఇండియా	Bata India
కోల్‌గేట్ పామోలివ్	కోల్‌గేట్ ఇండియా	COLGATE-PALMOLIVE
సోనీ కార్పొరేషన్	సోనీ ఇండియా	SONY make.believe
సుజుకి మారుతి	సుజుకి	MARUTI SUZUKI
టైమెక్స్	టైమెక్స్ గడియారాలు	TIMEX

11th_Commerce_Telugu_Chapter 8.indd 72 22-02-2023 10:47:16

భారతీయ బహుళ జాతి కంపెనీల జాబితా మరియు వాటి లోగో (మీకు తెలుసా?)

కంపెనీ ప్రధాన కార్యాలయం	కంపెనీ	లోగో
మైక్రోమాక్స్ ఇన్ఫర్మేటిక్స్	గుర్గావ్	
హీరో మోటోకార్ప్	న్యూఢిల్లీ	
బజాజ	పూనే	
బ్రిటానియా	బెంగళూరు	
టీవిఎస్	చెన్నై	
టాటా	ముంబై	
ఇన్ఫోసిస్	బెంగళూరు	

ముఖ్యమైన పదాలు :

ఒలిగో పొలి ప్రపంచ సంస్థలు
దోపిడీ ఆతిథ్య దేశము
స్వదేశీ పరిశ్రమలు



స్వీయ ఆలోచన కొరకు

1. భారతదేశానికి చెంది ఇతర దేశాలలో వ్యాపారం నిర్వహించే రెండు బహుళ జాతి కంపెనీల పేర్లను తెలపండి.

2. భారతదేశంలో వ్యాపారం నిర్వహించే రెండు విదేశీ కంపెనీల పేర్లను వ్రాయండి.



భవిష్యత్తు, అభ్యసన కోసం

బహుళ జాతి సంస్థలు అభివృద్ధి చెందుతున్న దేశాలలో తమ శాఖలను ఏర్పాటుచేస్తాయి. ఆ దేశాలలో వినియోగ వస్తువులు, విలాస వస్తువులు అమ్మడం ద్వారా అధిక లాభాలను సంపాదిస్తున్నారు. ఈ సంస్థలు వివిధ రకాల వస్తువులను స్థానిక చిల్లర వర్తకుల కంటే తక్కువ దరకు అమ్ముతారు. వారు వ్యాపారం బాగా ఏర్పడిన తర్వాత దరలను పెంచుతారు.

అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రభుత్వాలు బహుళజాతి సంస్థలను తమ దేశంలో అనుమతించేటప్పుడు ఆవేశం విలువల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి.

బహుళజాతి సంస్థలు ఏ విలువలను అతిక్రమిస్తున్నాయి.



సందర్భ పరిశీలన :

దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేస్తారు. ఈ సంస్థల నిర్వహణ, నియంత్రణ కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖ లేదా ప్రభుత్వ అధికారుల చేతిలో వుంటుంది. చాలా వరకు ఈ సంస్థల పనితీరు బాగా లేనందున నష్టాల్లో నడుస్తున్నాయి. పెద్ద వ్యాపార సంస్థలు తమ పరపతిని ఉపయోగించి తమకు అనుకూలంగా విధానాలను రూపొందిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు విజయవంతం కావాలంటే వాటి విధాల రూపకల్పనలో మంత్రులు లేదా ప్రభుత్వం యొక్క పాత్రను తెలపండి.

11th_Commerce_Telugu_Chapter 8.indd 73 22-02-2023 10:47:16

అభ్యాసము

WMIZG

I. సరైన సమాధానం ఎంపిక చేయండి

1. బహుళజాతి సంస్థను ఈ విధంగా నిర్వచించవచ్చు.

ఎ) ఏ ప్రభుత్వ నియంత్రణకు మించినది

బి) ప్రపంచంలోని టాప్ 200 సంస్థలలో ఓకటి

సి) ఒకటి కంటే ఎక్కువ దేశాలలో కంపెనీలను కలిగి ఉంది

డి) పైవన్నీ

2. బహుళ జాతి సంస్థలలో కేంద్రీకృత నియంత్రణ అనేది అమలుచేసే నియంత్రణను సూచిస్తుంది.

ఎ) శాఖలు

బి) అనుబంధ సంస్థలు

సి) ప్రధాన కార్యాలయం

డి) పార్లమెంట్

3. అనేక దేశాల్లో పనిచేస్తున్నప్పటికీ ఒక దేశం నుండి నిర్వహించబడే సంస్థను ____ అంటారు

ఎ) ప్రభుత్వ సంస్థ

బి) బహుళజాతి సంస్థ

సి) ప్రైవేట్ సంస్థ

డి) జాయింట్ వెంచర్

4. ప్రధాన కార్యాలయం ద్వారా శాఖలు / అనుబంధ సంస్థలు / అనుబంధ సంస్థలకు నిర్ణయం తీసుకునే అధికారాన్ని _____ అంటారు.

ఎ) కేంద్రీకరణ　　బి) వికేంద్రీకరణ

సి) పవర్　　డి) ఇంటిగ్రేషన్

5. కోకాకోలా కంపెనీకి ఉదాహరణ _____

ఎ) బహుళ జాతి సంస్థ

బి) ప్రభుత్వ సంస్థ

సి) అనుబంధ సంస్థ

డి) పబ్లిక్ కంపెనీ

జావాబులు

1. సి　2. సి　3. బి　4. బి　5. ఎ

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. బహుళజాతి కంపెనీని నిర్వచించండి.
2. ఓలిగోపోలి అనగానేమి?
3. బహుళ జాతి సంస్థలకు రెండు ఉదాహరణలు ఇవ్వండి.

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. ఒక దేశంలో నమోదై ఒకటి కంటే ఎక్కువ దేశాల్లో వ్యాపారం చేస్తున్న కొన్ని బహుళజాతి సంస్థల పేర్లను వ్రాయండి.
2. భారతీయ బహుళజాతి సంస్థలలో ఏదైనా మూడింటిని పేర్కొనండి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. బహుళ జాతి సంస్థల (MNC's) యొక్క ప్రయోజనాలు ఏమిటి?
2. బహుళ జాతి సంస్థల (MNC's) యొక్క ప్రతికూలతలు ఏమిటి?

పరిశీలన గ్రంథాలు

1. Mathur, B.S, Business Organisation
2. Shukula, M.C. Business Organisation.

11th_Commerce_Telugu_Chapter 8.indd 74　22-02-2023 10:47:16



అంతర్జాల కృత్యము

ఇవ్వబడిన సంస్థల లోగోలను పరిశీలించుము

సంస్థల 'లోగో'లను గుర్తించుము



సోపానములు:

- బ్రౌజర్‌ను తెరచి ఇవ్వబడిన URL ను టైపు చేయుము లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము.
- "COMMERCE" అనెడి అభ్యాస పుస్తకము తెరపై కనిపించును. అందులో గల వివిధ అభ్యాస పేజిలలో "check the logos of given organisations" అను అభ్యాస పుటను తెరువుము.
- సంస్థల పేర్ల ముందు ఉన్న పెట్టెలను క్లిక్ చేయుము.
- పైన చూపించిన విధముగా సంబంధిత సంస్థల 'లోగో'లు తెరపై కనిపించును.



సోపానము 1



సోపానము 2



సోపానము 3

URL:

https://ggbm.at/b9jZFxRE

*చిత్రములు సూచనకు మాత్రమే

11th_Commerce_Telugu_Chapter 8.indd 75 22-02-2023 10:47:17

యూనిట్ II వ్యాపార సంస్థల రకాలు

అధ్యాయం
9

ప్రభుత్వరంగ సంస్థ
(GOVERNMENT ORGANISATION)

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. శాఖపరమైన సంస్థలు యొక్క అర్థం, లక్షణాలు, ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు
ii. పబ్లిక్ కార్పొరేషన్ యొక్క అర్థం, లక్షణాలు, ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు
iii. ప్రభుత్వ రంగ సంస్థ యొక్క అర్థం, లక్షణాలు, ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు గురించి తెలుసుకోవడం

పరిచయం

పబ్లిక్ ఎంటర్ప్రైజ్, వ్యాపార సంస్థ ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచంలోని చాలా దేశాలలో ఆర్థిక ప్రాముఖ్యతను పొందింది. ఇరవై శతాబ్దంలో, వివిధ ప్రభుత్వాలు పారిశ్రామిక మరియు వాణిజ్య కార్యకలాపాల్లో పాల్గొనడం ప్రారంభించాయి. గతంలో ప్రభుత్వ పాత్ర శాంతిభద్రతల నిర్వహణకు మాత్రమే పరిమితం చేయబడింది. పారిశ్రామిక విప్లవం పరిశ్రమల వృద్ధికి సహాయపడింది. ప్రైవేట్ వ్యవస్థాపకులు లాభం కోసం మాత్రమే పనిచేస్తారు. ప్రైవేట్ వ్యవస్థాపకులు వినియోగదారులను మరియు కార్మికులను దోపిడి చేయడం చాలా సాధారణం. పరిశ్రమల అభివృద్ధి ప్రైవేటు సంస్థల తీర్పుకు వదిలివేయబడింది. అందువల్ల, యుఎస్ఎ మరియు యుకె వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వ జోక్యం అవసరం అయ్యింది.

ప్రభుత్వం పరిశ్రమ మరియు వ్యాపారాన్ని రెండు విధాలుగా తన సొంతం చేసుకోవచ్చు. నియంత్రించవచ్చు :

i. క్రొత్త యూనిట్‌ను ప్రారంభించడం ద్వారా
ii. ప్రైవేట్ వ్యక్తుల యాజమాన్యంలో ఉన్న పారిశ్రామిక లేదా వాణిజ్య విభాగాన్ని స్వాధీనం చేసుకోవడం ద్వారా

9.01 శాఖపరమైన సంస్థలు యొక్క అర్థం మరియు లక్షణాలు

రాష్ట్ర సంస్థలచే నిర్వహించబడే డిపార్ట్‌మెంట్ రకం సంస్థ పురాతనమైనది. ఆ రోజుల్లో, ప్రభుత్వం మరియు ప్రభుత్వ సంస్థల యొక్క సాధారణ పనుల మధ్య తేడా ఉండేది కాదు. అందువల్ల ప్రారంభంలో ప్రభుత్వ యజమాన్యంలోని చాలా సంస్థలు డిపార్ట్‌మెంటల్ సంస్థలకు ఉత్తమ ఉదాహరణలు.

ఉదాహరణకు, భారత రైల్వేలను రైల్వే మంత్రిత్వశాఖ నిర్వహిస్తుంది. పోస్ట్ మరియు టెలిగ్రాఫ్ సేవలు కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ క్రింద ఒక విభాగంగా నడుస్తుంది. ఢిల్లీ మిల్క్‌స్కీమ్, ఆల్ ఇండియా రేడియా, దూరదర్శన్ వంటివి డిపార్ట్‌మెంటల్ అండ్‌టేకింగ్ మొ॥నవి.

శాఖపరమైన సంస్థ యొక్క ముఖ్య లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

i. అంతిమ బాధ్యత :

శాఖపరమైన సంస్థ నిర్వహణకు సంబంధించి అంతిమ బాధ్యత సంబంధిత మంత్రిపై ఉంటుంది. శాఖపరమైన సంస్థ యొక్క వ్యవహారాలకు పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభకు బాధ్యత వహిస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 9.indd 76 22-02-2023 10:57:30

మంత్రి, తన అధికారాన్ని శాఖపరమైన సంస్థలో, ఇతర నిర్వహణ స్థాయిలకు అప్పగిస్తాడు.

ii. ప్రభుత్వ ఫైనాన్సింగ్ :

పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ వార్షిక బడ్జెట్ కేటాయింపుల ద్వారా శాఖపరమైన సంస్థకు నిధులు సమకూర్చుతాయి. ఈ సంస్థ యొక్క ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు చెల్లిస్తారు.

iii. అకౌంటింగ్ మరియు ఆడిట్ :

శాఖపరమైన సంస్థ సాధారణ బడ్జెట్, అకౌంటింగ్ మరియు ఆడిట్ విధానాలకు లోబడి ఉంటుంది. ఇవి అన్ని ప్రభుత్వ విభాగాలకు వర్తిస్తాయి.

iv. సివిల్ సర్వంట్స్‌చే నిర్వహించడం:

శాఖపరమైన సంస్థను సివిల్ సర్వంట్స్‌చే నిర్వహిస్తారు, వారు ప్రభుత్వ సివిల్ సర్వంట్స్‌చే వర్తించే సేవా పరిస్థితులకు లోబడి నిర్వహిస్తారు.

v. సార్వభౌమాధికారం :

ప్రభుత్వ అనుమతి లేకుండా, ఏదేని శాఖపరమైన సంస్థపై ఎవరైనా కేసు పెట్టలేరు.

9.02 ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు :

ప్రయోజనాలు :

సులువుగా ఏర్పాటుచేయవచ్చు :

శాఖపరమైన సంస్థను ఏర్పాటు చేయడం సులభం. శాఖపరమైన అండర్‌టేకింగ్ అనేది ప్రభుత్వ పరిపాలనా నిర్ణయం ద్వారా సృష్టించబడుతుంది, దాని ఏర్పాటుకు చట్టపరమైన లాంఛనాలు లేవు.

పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభ యొక్క ప్రత్యక్ష నియంత్రణ:

శాఖపరమైన సంస్థకు సంబంధిత మంత్రిత్వశాఖ పార్లమెంటుకు లేదా రాష్ట్ర శాసనసభకు నేరుగా బాధ్యత వహిస్తుంది.

రహస్యాలు కాపాడవచ్చు :

రక్షణ, అణుశక్తి వంటి వ్యూహాత్మక పరిశ్రమలను ప్రభుత్వ విభాగాలు కాకుండా నిర్వహించలేము. శాఖపరమైన సంస్థలు వారి పనిలో గోప్యతను పాటిస్తుంది.

ప్రజలపై పన్ను భారం తగ్గించడం:

శాఖపరమైన అండర్‌కెండింగ్ ఆదాయాలు పూర్తిగా ప్రభుత్వ ఖజానాలోకి చెల్లించబడతాయి. దీని ఫలితంగా ప్రజలపై తక్కువ పన్ను భారం పడుతుంది.

సామాజిక మార్పు సాధనం:

శాఖపరమైన సంస్థల ద్వారా ప్రభుత్వం ఆర్థిక, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించగలదు. అందువల్ల, ఒక శాఖపరమైన సంస్థను ప్రభుత్వం సామాజిక మార్పుకు సాధనంగా ఉపయోగించవచ్చు.

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం తక్కువ :

శాఖపరమైన సంస్థ ప్రభుత్వ బడ్జెట్, అకౌంటింగ్ మరియు ఆడిట్ విధానాలకు లోబడి ఉంటుంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం చాలా తక్కువ.

మంత్రిత్వ శాఖ యొక్క నియమాలు మరియు నిబంధనల ద్వారా మార్గనిర్దేశం చేయబడుతుంది.

శాఖపరమైన సంస్థ యొక్క అధికారులు మంత్రిత్వ శాఖ యొక్క ప్రత్యక్ష పరిపాలనా నియంత్రణ పర్యవేక్షణలో ఉంటారు. ప్రజా సంక్షేమంపై దృష్టి సారించి, మంత్రిత్వ శాఖ యొక్క నియమాలు మరియు నిబంధనల ద్వారా వారు మార్గనిర్దేశం చేస్తారు.

ప్రతికూలతలు / అప్రయోజనాలు :

శాఖపరమైన సంస్థ యొక్క ప్రధాన ప్రతికూలతలు / అప్రయోజనాలు

రెడ్ – టాపిజం :

చాలా విధానాలు పాటించాలి. కావున నిర్ణయాలు ఆలస్యమవుతుంది. వాణిజ్య సంస్థ నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం మంచిది కాదు.

11th_Commerce_Telugu_Chapter 9.indd 77 22-02-2023 10:57:30

అదనపు పన్నుల బారం :

శాఖపరమైన ఎంటర్ప్రైజ్ వల్ల కలిగే నష్టాలు ఖజానా నుండి చెల్లిస్తారు. ఇది చాలా తరచుగా అదనపు పన్నును తప్పనిసరి చేస్తుంది. దీని భారం సామాన్యులపై పడుతుంది.

పోటీ లేకపోవడం :

వ్యాపార దృక్పథం లేదా వాణిజ్య అనుభవం లేని ఈ సంస్థలపై సివిల్ సర్వంట్స్ నియంత్రణలో పనిచేస్తుంది. కాబట్టి వినియోగదారుల సార్వభౌమత్వాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వారు తమదైన రీతిలో ఈ పనిని నడుపుతున్నారు.

పని చేయడానికి సాధారణ విధానం :

శాఖపరమైన సంస్థ యొక్క అధికారులు తరచూ బదిలీలకు లోబడి ఉంటారు. వారు పని చేయడానికి సాధారణ భావనను కలిగి వుంటారు. తత్ఫలితంగా, కార్యకలాపాల యొక్క కార్యాచరణ సామర్థ్యం చాలా తగ్గుతుంది.

ప్రభుత్వ జోక్యం :

సంస్థలో అధిక ప్రభుత్వ జోక్యం మరియు నియంత్రణ ఉంటుంది. ఈ సంస్థలకు వారి స్వంత విధానాలను నిర్ణయించే స్వేచ్ఛ ఉండదు. కేంద్రీకృత నియంత్రణ చర్య ఆలస్యం అవుతుంది. రెడ్–టాపిజం మరియు బ్యూరోక్రసీ ఈ సంస్థల యొక్క పరిమితి లక్షణాలుగా మారాయి.

ప్రొఫెషనల్ మేనేజ్మెంట్ లేకపోవడం మరియు విమర్శల భయం :

వృత్తిపరమైన నిర్వహణ నైపుణ్యాలు లేని పౌర సేవకులు ఒక శాఖపరమైన సంస్థను నిర్వహిస్తారు. అంతేకాకుండా, ఈ నిర్వహకులు వినూత్నంగా ఉండటానికి వీలులేదు, ఎందుకంటే మంత్రి లేదా పార్లమెంటు విమర్శలకు భయపడతారు.

ఆర్థికంగా ఆధారపడటం :

శాఖపరమైన సంస్థ ఆర్థికంగా ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులపై ఆధారపడి ఉంటుంది. అందుకని ఇది దాని స్వంత స్వతంత్ర దీర్ఘకాల పెట్టుబడి నిర్ణయాలను కలిగి ఉండకూడదు.

9.03 పబ్లిక్ కార్పొరేషన్ యొక్క అర్థం మరియు లక్షణాలు :

పబ్లిక్ కార్పొరేషన్ అంటే పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ యొక్క ప్రత్యేక చట్టం ద్వారా స్వయంప్రతిపత్తి యూనిట్‌గా ఏర్పాటు చేసిన ప్రజా సంస్థ.

ఒక పబ్లిక్ కార్పొరేషన్ ఒక శాసనం ద్వారా సృష్టించబడినందున; దీనిని చట్టబద్ధమైన కార్పొరేషన్ అని కూడా అంటారు.

శాసనం పబ్లిక్ కార్పొరేషన్ యొక్క లక్ష్యాలు, అధికారాలు మరియు విధులను నిర్వచిస్తుంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్, అయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ మొదలైనవి. భారతదేశంలోని పబ్లిక్ కార్పొరేషన్‌కు కొన్ని ఉదాహరణలు.

ఇండియన్ శాఖపరమైన సంస్థలు మరియు వారి లోగో జాబితా :

కంపెనీ	కేంద్ర కార్యాలయం	కంపెనీ లోగో
భారత రైల్వే	న్యూఢిల్లీ	
ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ	న్యూఢిల్లీ	
తమిళనాడు పోలీసు శాఖ	చెన్నై	

పబ్లిక్ కార్పొరేషన్ యొక్క లక్షణాలు

ప్రత్యేక శాసనం

పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభ యొక్క ప్రత్యేక చట్టం ద్వారా పబ్లిక్ కార్పొరేషన్ ఏర్పడుతుంది. ఈ చట్టం దాని అధికారాలు, లక్ష్యాలు మరియు

11th_Commerce_Telugu_Chapter 9.indd 78 22-02-2023 10:57:30

మంత్రిత్వ శాఖ మరియు పార్లమెంటు (లేదా రాష్ట్ర శాసనసభ) తో సంబంధాలను నిర్వచిస్తుంది.

ప్రత్యేక న్యాయసత్వం :

పబ్లిక్ కార్పొరేషన్ అనేది శాశ్వత వారసత్వం మరియు అధికార ముద్రతో ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థ. ఇది ప్రభుత్వానికి స్వతంత్రంగా ఉనికిని కలిగి ఉంది. ఇది ఆస్తులను స్వంతం చేసుకోవచ్చు. కాంట్రాక్టులు మరియు ఫైల్ సూట్లను దాని స్వంత పేరుతో చేయవచ్చు.

ప్రభుత్వం మూలధనం సమకూర్చుతుంది :

ప్రభుత్వ సంస్థ యొక్క మూలధనాన్ని ప్రభుత్వం లేదా ప్రభుత్వం నియంత్రించే ఏజెన్సీలు అందిస్తాయి. అయితే, అనేక ప్రభుత్వ సంస్థలు కూడా మూలధన మార్కెట్ నుండి డబ్బును సేకరించడం ప్రారంభించాయి.

ఆర్థిక స్వయంప్రతిపత్తి :

ఒక పబ్లిక్ కార్పొరేషన్ ఆర్థిక స్వయంప్రతిపత్తిని కలిగి వుంటుంది. ఇది దాని స్వంత బడ్జెట్ను సిద్ధం చేస్తుంది. మరియు దాని సంపాదనను దాని వ్యాపారం కోసం నిలుపుకోవటానికి మరియు ఉపయోగించుకునే అధికారం ఉంది.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా నిర్వహణ :

దీని నిర్వహణ ప్రభుత్వం నియమించిన లేదా నామినేట్ చేసిన డైరెక్టర్ల బోర్డు చేతిలో వుంటుంది. కానీ కార్పొరేషన్ యొక్క రోజువారీ పనిలో ప్రభుత్వ జోక్యం ఉండదు.

సొంత సిబ్బంది :

ప్రచురణ సంస్థకు దాని స్వంత సిబ్బంది ఉన్నారు. వీరి నియామకం, వేతనం మరియు సేవా పరిస్థితులను కార్పొరేషన్ నిర్ణయిస్తుంది.

సేవా ఉద్దేశ్యం :

ప్రభుత్వ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం సేవ – ఉద్దేశ్యం; అయినప్పటికీ ఇది స్వయం సహాయక మరియు సహేతుకమైన లాభాలను పొందుతుంది.

ప్రజలకు జవాబుదారీతనం :

పబ్లిక్ కార్పొరేషన్ తన పనిపై వార్షిక నివేదికను సమర్పించాలి. దీని ఖాతాలను కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ఆడిట్ చేస్తుంది. పబ్లిక్ కార్పొరేషన్ యొక్క వార్షిక నివేదిక మరియు ఆడిట్ చేయబడిన ఖాతాలను పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభలకు సమర్పిస్తారు.

9.04 ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు

ప్రయోజనాలు :

కార్యాచరణ స్వయంప్రతిపత్తి కారణంగా ధైర్యంగా నిర్వహిస్తారు.

పబ్లిక్ కార్పొరేషన్ అంతర్గత కార్యాచరణ స్వయంప్రతిపత్తిని పొందుతుంది; ఇది ప్రభుత్వ నియంత్రణలో వుండదు. అందువల్ల ఇది వ్యాపార తరహాలో నడుస్తుంది. నిర్వహణ సమర్థవంతంగా ఉంటుంది. వ్యాపార పరిస్థితులను సద్వినియోగం చేసుకొని దాని కార్యకలాపాలలో ప్రయోగాలతో కూడిన నిర్ణయాలు తీసుకొంటుంది.

శాసన నియంత్రణ :

దీని యొక్క వ్యవహారాలు పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ కమిటీల పరిశీలనకు లోబడి ఉంటాయి. ప్రెస్ కూడా దీని యొక్క పనిపై నిఘా ఉంచుతుంది. ఇది ప్రజా సంస్థ నిర్వహణలో అనారోగ్యకరమైన పద్ధతులను అవలంభించదు.

అర్హత కలిగిన సిబ్బంది :

పబ్లిక్ కార్పొరేషన్ సృష్టించబడిన ప్రత్యేక చట్టం, పబ్లిక్ కార్పొరేషన్ యొక్క నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి అనుగుణంగా తయారు చేయవచ్చు. తద్వారా కార్పొరేషన్ తన లక్ష్యాలను సాధించడానికి ఉత్తమ పద్ధతిలో పనిచేయగలదు.

రాజకీయ మార్పుల వల్ల ప్రభావితం కాదు

ప్రత్యేకమైన చట్టపరమైన సంస్థ కావడంతో, రాజకీయ మార్పుల వల్ల ప్రజా సంస్థ పెద్దగా ప్రభావితం కాదు. ఇది విధానాలను మరియు కార్యకలాపాల కొనసాగింపును కొనసాగించగలదు.

11th_Commerce_Telugu_Chapter 9.indd 79 22-02-2023 10:57:30

దోపిడీకి తక్కువ అవకాశం :

దీని యొక్క డైరెక్టర్ల బోర్డులో కార్మిక, వినియోగదారులు మొదలైన వివిధ ఆసక్తి గల సమూహాల ప్రతినిధులు ఉంటారు. ప్రభుత్వం నామినేట్ చేసింది. అందుకని, సమాజంలోని ఏ వర్గాన్ని అయినా ప్రభుత్వ సంస్థ దోపిడీ చేసే అవకాశం తక్కువ.

సహేతుకమైన ధర విధానం :

పబ్లిక్ కార్పొరేషన్ ఖర్చు – ప్రయోజన విశ్లేషణ ఆధారంగా సహేతుకమైన ధర విధానాన్ని అనుసరిస్తుంది. అందువల్ల, ప్రజా కార్పొరేషన్ ద్వారా వస్తువులు మరియు సేవలను అందించడం పట్ల ప్రజలు సాధారణంగా సంతృప్తి చెందుతారు.

అప్రయోజనాలు / పరిమితులు

స్వయంప్రతిపత్తి మరియు మార్పుకు అనువైనది అనేది సిద్ధాంతంలో మాత్రమే

ప్రభుత్వ సంస్థ యొక్క స్వయంప్రతిపత్తి మరియు మార్పుకు అనువైనది అనే ప్రయోజనాలు సిద్ధాంతంలో మాత్రమే ఉన్నాయి. ఆచరణలో, మంత్రులు, ప్రభుత్వ అధికారులు మరియు ఇతర రాజకీయ నాయకులు ప్రభుత్వ సంస్థ పనిలో జోక్యం ఉంటుంది.

గుత్తాధిపత్య అధికార దుర్వినియోగం :

ప్రభుత్వ సంస్థలు తరచూ తమ కార్యకలాపాల రంగంలో గుత్తాధిపత్యాన్ని పొందుతాయి. అందుకని, ఒక వైపు వారు వినియోగదారుల అవసరాలు మరియు సమస్యలపై భిన్నంగా ఉంటారు. మరోవైపు, తరచుగా వినియోగదారులను దోపిడీ చేయడానికి వెనుకాడరు.

కఠినమైన రాజ్యాంగం :

దీని యొక్క రాజ్యాంగం చాలా కఠినమైనది. దాని ఏర్పాటు యొక్క శాసనాన్ని సవరించకుండా, దానిని మార్చలేము. అందువల్ల, ఒక ప్రజా సంస్థ దాని కార్యకలాపాలలో సరళంగా ఉండదు.

తక్కువ నిర్వాహక సామర్థ్యం :

నిర్వహణ పరిజ్ఞానం మరియు నైపుణ్యాలు లేని సివిల్ సర్వంట్స్‌ను తరచుగా దీని యొక్క డైరెక్టర్ల బోర్డులో ప్రభుత్వం నియమిస్తుంది. అందుకని, ప్రభుత్వ సంస్థ యొక్క నిర్వాహక సామర్థ్యం ప్రైవేట్ వ్యాపార సంస్థలలో కనిపించేంతగా లేదు.

ప్రత్యేక చట్టం ఆమోదించకుండా దీనిని ఏర్పాటు చేయలేము; ఇది సమయం తీసుకునే మరియు కష్టమైన ప్రక్రియ. అందువల్ల ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేసే అవకాశం చాలా పరిమితం.

విభిన్న ఆసక్తుల మధ్య ఘర్షణ :

పబ్లిక్ కార్పొరేషన్ యొక్క డైరెక్టర్ల బోర్డులో, వివిధ సమూహాల ప్రతినిధులలో విభేదాలు తలెత్తవచ్చు. ఇటువంటి ఘర్షణలు కార్పొరేషన్ యొక్క సమర్థవంతమైన పనితీరును పై ప్రభావం చూపుతుంది. మరియు దాని వృద్ధికి ఆటంకం కలిగిస్తాయి.

9.05 ప్రభుత్వ కంపెనీ యొక్క అర్థం మరియు లక్షణాలు

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 2 (45) ప్రకారం "ప్రభుత్వ కంపెనీ" నిర్వచించబడింది "చెల్లించిన వాటా మూలధనంలో 51% కన్నా తక్కువ లేని ఏ సంస్థ అయినా కేంద్ర ప్రభుత్వం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలు, లేదా పాక్షికంగా కేంద్ర ప్రభుత్వం మరియు పాక్షికంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాలు, లేదా అటువంటి ప్రభుత్వ సంస్థ యొక్క అనుబంధ సంస్థ అయిన ఒక సంస్థను కలిగి ఉంటాయి".

ప్రభుత్వ కంపెనీ యొక్క లక్షణాలు :

కంపెనీల చట్టం క్రింద రిజిస్ట్రేషన్ :

కంపెనీల చట్టం, 1956 కింద రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వ కంపెనీ ఏర్పడుతుంది. మరియు ఇతర సంస్థల మాదిరిగానే ఈ చట్టం యొక్క నిబంధనలను లోబడి ఉంటుంది. కాని కంపెనీల

11th_Commerce_Telugu_Chapter 9.indd 80 22-02-2023 10:57:30

చట్టంలోని ఏదైనా నిబంధనలు ప్రభుత్వ సంస్థకు వర్తించవని లేదా కొన్ని మార్పులతో వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించవచ్చు.

ప్రభుత్వ కార్యనిర్వాహక నిర్ణయం :

పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ ఆమోదం పొందకుండా ప్రభుత్వ కార్యనిర్వాహక నిర్ణయం ద్వారా ప్రభుత్వ కంపెనీ సృష్టించబడుతుంది.

పబ్లిక్ కార్పొరేషన్ల జాబితా మరియు వాటి లోగో :

కంపెనీ	కేంద్ర కార్యాలయం	కంపెనీ లోగో
ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ)	న్యూఢిల్లీ	Golden Jubilee Year 2014-2015 50 Food Corporation of India
ONGC	న్యూఢిల్లీ	ओएनजीसी ONGC
టూరిజం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా	న్యూఢిల్లీ	MINISTRY OF TOURISM GOVERNMENT OF INDIA

ప్రత్యేక చట్టపరమైన సంస్థ :

ప్రభుత్వ సంస్థ అనేది ప్రభుత్వం నుండి వేరుగా ఉన్న చట్టపరమైన సంస్థ. ఇది ఆస్తిని పొందగలదు; ఒప్పందాలు చేసుకోవచ్చు మరియు దాని స్వంత పేరుతో దావను దాఖలు చేయవచ్చు.

మొత్తం లేదా మెజారిటీ మూలధనం ప్రభుత్వం అందిస్తుంది.

ప్రభుత్వ కంపెనీ యొక్క మూలధనంలో మొత్తం లేదా మెజారిటీ (కనీసం 51%) ప్రభుత్వం అందిస్తుంది. కానీ కంపెనీ యొక్క ఆదాయాలు ఖజానాలో జమ చేయబడవు.

మెజారిటీ ప్రభుత్వ డైరెక్టర్లు :

వాటా మూలధనంలో ఎక్కువ భాగం కలిగి ఉన్నందున, ప్రభుత్వ సంస్థ యొక్క డైరెక్టర్ల బోర్డులో, మెజారిటీ డైరక్టర్లను నియమించే అధికారం ప్రభుత్వానికి ఉంది.

సొంత సిబ్బంది :

ప్రభుత్వ కంపెనీ సొంత సిబ్బందిని కలిగి వుంటుంది. డిప్యూటేషన్‌పై పంపిన ప్రభుత్వ అధికారులు తప్ప. దాని ఉద్యోగులు సివిల్ సర్వీస్ నిబంధనల ద్వారా నిర్వహించబడరు.

విధాన నియంత్రణలు ఉండదు :

ప్రభుత్వ కంపెనీ యొక్క వార్షిక నివేదిక పార్లమెంట్ లేదా శాసనసభ ముందు ఉంచబడుతుంది.

9.06 ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు :

ప్రయోజనాలు :

సులభంగా ఏర్పాటు చేయవచ్చు :

ప్రభుత్వ కార్యనిర్వాహక నిర్ణయం ద్వారా కంపెనీలు, చట్టం ప్రకారం ప్రభుత్వ కంపెనీని సులభంగా ఏర్పాటు చేయవచ్చు.

అంతర్గత స్వయం ప్రతిపత్తి :

ఒక ప్రభుత్వ కంపెనీ తన వ్యవహారాలను స్వతంత్రంగా నిర్వహించగలదు. ఇది రోజువారీ పనితీరులో, మంత్రి నియంత్రణ మరియు రాజకీయ జోక్యం సాపేక్షంగా వుండదు.

ప్రైవేట్ భాగస్వామ్యం :

ప్రభుత్వ కంపెనీ ప్రభుత్వం ద్వారా, ప్రైవేటు రంగం మరియు విదేశాల నుండి నిర్వహణ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మరియు నైపుణ్యాన్ని పొందవచ్చు. ఉదాహరణకు, హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్ ..... పశ్చిమ జర్మనీ మరియు యు.కె నుండి సాంకేతిక మరియు ఆర్థిక

11th_Commerce_Telugu_Chapter 9.indd 81 22-02-2023 10:57:30

సహాయం భిలై, రూర్కెలా మరియు దుర్గాపూర్ వద్ద ఉక్కు కర్మాగారాల కోసం పొందింది.

మార్చడం సులభం :

పార్లమెంటు ఆమోదం పొందకుండా, సంస్థ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ను మార్చడం ద్వారా ప్రభుత్వ సంస్థ యొక్క లక్ష్యాలు మరియు అధికారాలను మార్చవచ్చు.

క్రమశిక్షణ :

ప్రభుత్వ కంపెనీ, కంపెనీల చట్టంలోని నిబంధనలకు లోబడి ఉంటుంది. ఇది సంస్థ నిర్వహణను చురుకుగా, అప్రమత్తంగా మరియు క్రమశిక్షణతో ఉంచుతుంది.

వృత్తి నిర్వహణ :

ప్రభుత్వ కంపెనీ వృత్తిపరంగా అర్హత కలిగిన నిర్వాహకులను నియమించగలదు; ఎందుకంటే దీనికి దాని స్వంత సిబ్బంది విధానాలు ఉన్నాయి.

ప్రజా జవాబుదారీతనం :

ప్రభుత్వ సంస్థ యొక్క వార్షిక నివేదికను పార్లమెంట్ / రాష్ట్ర శాసనసభకు సమర్పిస్తారు. ఈ నివేదికలను అక్కడ చర్చించవచ్చు.

అప్రయోజనాలు / పరిమితులు :

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 'అవును-మెస్'తో నిండిపోయింది :

ప్రభుత్వ సంస్థ యొక్క డైరెక్టర్ల బోర్డులో, ప్రభుత్వం నియమించిన డైరెక్టర్లు ఉన్నారు (ప్రభుత్వం ప్రధాన వాటాదారు) ప్రభుత్వానికి చెందిన 'అవును – మెస్'లో నిండిపోతుంది. ఎవరు వారు వ్యాపార తరహాలో కంపెనీని నడపలేరు.

స్వయంప్రతిపత్తి పేరుకు మాత్రమే :

ప్రభుత్వ కంపెనీ యొక్క స్వతంత్ర పాత్ర పేరులో మాత్రమే ఉంది. వాస్తవానికి, రాజకీయ సంస్థ, మంత్రులు, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ సంస్థ యొక్క రోజువారీ పనిలో అధికంగా జోక్యం చేసుకుంటారు.

కంపెనీల చట్టం మరియు రాజ్యాంగాలలో మోసం :

ఒక ప్రభుత్వ కంపెనీ కంపెనీల చట్టం మరియు రాజ్యాంగంలో మోసం అని విమర్శించబడింది. కంపెనీల చట్టంలోని అనేక నిబంధనలను వర్తింపజేయడం నుండి ప్రభుత్వం ఒక ప్రభుత్వ సంస్థకు మినహాయింపు ఇవ్వగలదనే కారణంతో ఈ విమర్శ వచ్చింది. ఒక ప్రభుత్వ కంపెనీని సృష్టించేటప్పుడు పార్లమెంటు విశ్వాసంలోకి తీసుకోరు.

బహిర్గత భయం :

ప్రభుత్వ కంపెనీ యొక్క వార్షిక నివేదికను పార్లమెంట్ / రాష్ట్ర శాసనసభ ముందు ఉంచుతారు. సంస్థ యొక్క పని పత్రికా విమర్శలకు గురవుతుంది. అందువల్ల, ప్రభుత్వ సంస్థ నిర్వహణ తరచుగా నిరాశకు గురవుతుంది మరియు వినూత్నమైన వాటితో బయటకు వచ్చి అమలు చేయడానికి చొరవ తీసుకోకపోవచ్చు.

డిప్యూటషనిస్టులలో నైపుణ్యం లేకపోవడం :

ప్రభుత్వ కంపెనీ యొక్క ముఖ్య సిబ్బంది తరచుగా ప్రభుత్వ విభాగాల నుండి నియమించబడతారు. ఈ డిప్యుటేషనిస్టులకు సాధారణంగా నైపుణ్యం మరియు నిబద్ధత ఉండదు; ప్రభుత్వ సంస్థ యొక్క తక్కువ కార్యాచరణ సామర్థ్యాన్ని కలిగిస్తుంది.

స్వార్థపూరిత పనితీరు

ప్రభుత్వ కంపెనీ ప్రభుత్వానికి లేదా ప్రజలకు అనువుగా పెద్దగా పనిచేయదు. ఇది కంపెనీలు పనిచేసే మరియు దాని విధానాలను నిర్దేశించే వ్యక్తుల వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది.

11th_Commerce_Telugu_Chapter 9.indd 82 22-02-2023 10:57:30

ప్రభుత్వ కంపెనీ మరియు వారి లోగో జాబితా

కంపెనీ	కేంద్ర కార్యాలయం	కంపెనీ లోగో
కోల్ ఇండియా లిమిటెడ్	కోలకతా	
స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ	న్యూఢిల్లీ	
తమిళనాడు స్టేట్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ లిమిటెడ్	చెన్నై	
గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్	న్యూఢిల్లీ	

ముఖ్యమైన పదాలు :

డిపార్టుమెంటల్ అండర్‌టేకింగ్
పబ్లిక్ కార్పొరేషన్
ప్రభుత్వ కంపెనీ
జాతీయకరణ

స్వీయ ఆలోచన కోసం :

1. డిపార్టుమెంట్ అండర్‌టేకింగ్ వ్యాపారంనకు రెండు ఉదాహరణలిమ్ము.
2. పబ్లిక్ కార్పొరేషన్‌కు రెండు ఉదాహరణలిమ్ము.
3. ప్రభుత్వ కంపెనీకి రెండు ఉదాహరణలిమ్ము.

భవిష్యత్ అభ్యసన కోసం :

అ. "భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలు తమ లక్ష్యాల సాధనలో విఫలమైనాయి" అనే శీర్షిక మీద మీ తరగతిలో చర్చాగోష్టిని ఏర్పాటు చేయండి. ఇందుకు గాను బాగా మాట్లాడేవారిని ఎంపిక చేయండి. వారి చేత దీనికి అనుకూలంగా ప్రతికూలంగా కొన్ని అంశాలను ప్రతిపాదించండి.

ఆ. ఇటీవల "ప్రభుత్వ రంగ సంస్థల లక్ష్యాలు" అనే శీర్షిక మీద చెన్నై సిటీలోని ప్రయివేటు సంస్కృతిక సంఘం యొక్క మిత్రుల బృందం చర్చను నిర్వహించింది. ఈ చర్చలో రమేష్ అనే సంఘసేవకుడు పాల్గొన్నాడు. ప్రభుత్వరంగ సంస్థల లక్ష్యం సమాజసేవేకాని లాభారన కాదని అన్నాడు. న్యాయవాది అయిన 'డీపేష్' రమేష్ యొక్క వాదనను వ్యతిరేకించాడు. ఈ విధంగా వాదన కొనసాగుతున్న సమయంలో నీవు ఈ చర్చలో పాల్గొన్నట్లైతే ఏ వాదనను సమర్థిస్తావు? ఎందుకు.

సందర్భ పరిశీలన :

1. నీవు "విదేశీ టూరిస్ట్ బస్ రవాణా కంపెనీ"కి కొత్తగా నియమితులైన యం.డి. సిటీలోని బస్సు రవాణా నిర్వహణ ఎక్కువ మంది టురిస్టులను ఆకర్షించలేకపోతున్నాయి. కొన్ని రవాణా మార్గాలలో మినిబస్సులు ప్రయాణికులను చేర వేస్తుస్నాయి. అందువల్ల ఈ సంస్థకు నష్టాలు వస్తున్నాయి. అందువల్ల సంస్థ నిర్వాహకులు తమ ధరల విధానంను సంస్కరించాలనుకొంటున్నారు. సంస్థ ముఖ్యకార్యనిర్వాహణాదికారిగా లేదా మేనేజింగ్ డైరెక్టరుగా నీ సలహాలు ఏవి? వివరించు.

11th_Commerce_Telugu_Chapter 9.indd 83 22-02-2023 10:57:30

సందర్భం : 2 సుదన్ బి.కాం మొదటి సంవత్సరం చదువుచున్నాడు. అతని తండ్రి సోము చెన్నైలో ఒక పెద్ద వ్యాపారవేత్త. సుదన్‌కు యుటిలిటీస్ గురించి ఏమి తెలియదు. కాని అతను అతని తరగతికి ఈ విషయమై పాఠం తయారు చేయవలసి వుంది. ఈ విషయమై తనకు సాయం అందిచమని తన తండ్రిని కోరుతాడు. ఈ సందర్భంగా అతని తండ్రి వ్యాపారానికి పబ్లిక్ యుటిలిటీస్ తేడా లేదు. పబ్లిక్ యుటిలిటీస్‌లో ప్రయివేట్ వ్యక్తులకు బదులు ప్రభుత్వంచే నియంత్రించబడుతుంది. అని వివరించాడు. ఈ సమయంలో సోము స్నేహితుడు చంద్రశేఖర్ అక్కడికి వచ్చాడు. అతను చెన్నై విద్యుత్ సరఫరా సంస్థలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ జోక్యం చేసుకొని వారి వాదనలు సరికాదని తెలియజేస్తూ, పబ్లిక్ యుటిలిటీస్‌లో కొన్ని ప్రత్యేక అంశాలు కలవని అన్నాడు. మీరు సుదన్, సోము, చంద్రశేఖర్ పాత్రదారులుగా భావించి మీ అభిప్రాయములనఱు తెల్పండి.

అభ్యాసము

I. సరైన సమాధానం ఎంపిక చేయండి :

1. ప్రభుత్వ కంపెనీలో వాటా మూలధనం కంటే తక్కువ ఉండకూడదు.

ఎ) 75% బి) 60%

సి) 95% డి) 51%

2. ప్రభుత్వ రంగంలో సంస్థ యొక్క పురాతన రూపం

ఎ) ప్రభుత్వ రంగ సంస్థలు

బి) శాఖపరమైన సంస్థలు

సి) బహుళ జాతి సంస్థలు

డి) చట్టబద్ధమైన సంస్థలు

3. ఒక ప్రభుత్వ కంపెనీ ఎవరి పేరిట వాటాలను కొనుగోలు చేస్తుంది

ఎ) ప్రధానమంత్రి

బి) రాష్ట్రపతి

సి) భారత ప్రధాన న్యాయమూర్తి

డి) రాష్ట్ర ముఖ్యమంత్రి

4. ప్రభుత్వరంగ సంస్థల ప్రాథమిక లక్ష్యం

ఎ) లాభం సంపాదించడం

బి) ఉపాధి కల్పించడం

సి) ప్రజలకు సేవ చేయడం

డి) పైవి అన్నీ

జవాబులు

1.డి 2. బి 3. బి 4. సి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. పబ్లిక్ కార్పొరేషన్‌కు రెండు ఉదాహరణలిమ్ము.
2. శాఖ పరమైన సంస్థకు రెండు ఉదాహరణలు ఇవ్వండి.
3. రెడ్ – టేపిజం అనగానేమి?

III. చిన్న సమాధానం ప్రశ్నలు

1. శాఖ పరమైన సంస్థలు అనగానేమి?
2. ప్రభుత్వ రంగ సంస్థలు అనగానేమి?
3. పబ్లిక్ కార్పొరేషన్ అనగానేమి?

11th_Commerce_Telugu_Chapter 9.indd 84 22-02-2023 10:57:30

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. శాఖపరమైన సంస్థలు యొక్క ప్రయోజనాలు ఏవి? (ఏవేని 5)
2. పబ్లిక్ కార్పొరేషన్ యొక్క లక్షణాలు ఏవి (ఏదైనా 5)
3. ప్రభుత్వ సంస్థ యొక్క లక్షణాలు ఏమిటి? (ఏదైనా 5)

పరిశీలన గ్రంథాలు

1. Bhushan,Y.K, Business Organisation and Management
2. Sundar,K, Business Organisation

11th_Commerce_Telugu_Chapter 9.indd 85 22-02-2023 10:57:30

యూనిట్ III సేవా వ్యాపారం - I

అధ్యాయం
10

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RESERVE BANK OF INDIA)

W8T2X

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. సెంట్రల్ బ్యాంక్ యొక్క అర్థం

ii. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క మూలం

iii. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క విధులను గురించి తెలుసుకోవడం

10.01 సేవా వ్యాపారంపై అధ్యయనం అవసరం (Need for the Study on Service Business)

విద్యా, వైద్య, ఆతిథ్యం మరియు ఇలాంటి సేవా వ్యాపారాలు శతాబ్దాలుగా ఉన్నాయి. ప్రపంచ వాణిజ్యంలో దాని ప్రాముఖ్యత ఇటీవలి అంటే 1970 తరువాత మైదలైంది. ప్రపంచ వాణిజ్యం మరియు ప్రపంచ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో సగానికి పైగా. 2015-16 లో స్థూల విలువ ఆధారిత వృద్ధిలో ఇది దాదాపు 66.1 శాతం భారతదేశ ఆర్థిక వృద్ధికి కీలకమైనదిగా ఉంది. ఇవి 2015-16 సంవత్సరానికి సంబంధించిన భారత బడెట్ అంచనాను ఉటంకిస్తోంది

10.02 బ్యాంకింగ్ సేవ (Banking Service)

బ్యాంకింగ్ సేవ ఒక దేశంలో పరిశ్రమ మరియు వాణిజ్యానికి నాడీ కేంద్రం వంటిది. వారి క్రమమైన పనితీరు మరియు అభివృద్ధికి అవసరమైన డబ్బును అందించడం ద్వారా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బ్యాంక్ అనే పదం సాధారణంగా వాణిజ్య బ్యాంకును సూచిస్తుంది. వివిధ రకాల సేవలను అందించే అనేక రకాల బ్యాంకులు ఉన్నాయి. వాటిలో సెంట్రల్ బ్యాంక్ చాలా ముఖ్యమైనది.

ప్రతి దేశానికి ఒక కేంద్ర బ్యాంకు ఉంటుంది. ఇది దేశ ప్రభుత్వానికి చెందినది. ఒక దేశం యొక్క మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థపై నియంత్రణ ఈ అపెక్స్ బ్యాంక్‌కు ఉంది. సెంట్రల్ బ్యాంకులను వివిధ దేశాలలో వేర్వేరు పేర్లతో పిలుస్తారు. వారి విధులు దేశం నుండి దేశానికి కూడా మారుతూ ఉంటాయి. సెంట్రల్ బ్యాంక్‌ను ఒక స్వయంప్రతిపత్తి లేదా క్వాసియోటానమన్ బాడీగా ఏర్పాటు చేస్తారు. దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క స్థిరత్వం మరియు వృద్ధి సెంట్రల్ బ్యాంక్ యొక్క ప్రధాన లక్ష్యాలు. భారతదేశంలో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) కేంద్ర బ్యాంకు.

10.03 భారతదేశంలో బ్యాంకుల చారిత్రక అభివృద్ధి (The Historical Development of Banks in India)

i. బ్యాంక్ ఆఫ్ హిందుస్తాన్ 1770లో స్థాపించబడిన భారతదేశంలో మొట్టమొదటి బ్యాంకు. ఇది 1932లో మూసివేయబడింది.

11th_Commerce_Telugu_Chapter 10.indd 86 22-02-2023 11:22:21

ప్రాచీన భారతదేశంలో బ్యాంకింగ్

మూలాధార బ్యాంకింగ్ కార్యకలాపాలు భారతదేశంలో 3500 సంవత్సరాల క్రితం (1500) జరిగాయి. వేద కాలంలో వడ్డి సంపాదించడం మరియు వడికడ (అసమంజసమైన వడ్డి) ప్రబలంగా ఉన్నాయి. 1200 సంవత్సరాల క్రితం (8వ శతాబ్దం, సాధారణ యుగం) తమిళనాడులో క్రింది పదాలు ఉపయోగించారు. డెబిట్, క్రెడిట్, వ్యయం, లాభం, నష్టం, వీటన్నింటినీ కలిపి 'ఇంతొగై' అంకణా అని అంటారు. 'పెరడు' అనగా ఆవర్జా అని సూచించారు.



రాజా రాజా చోళుని కాలంలో ఉపయోగించిన కాంస్య నాణేలు (క్రీ.పూ. 985-1014)

ii. జనరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1786లో స్థాపించబడింది మరియు 1791లో లిక్విడేట్ చేయబడింది.

iii. 1806లో స్థాపించబడిన మొట్టమొదటి జాయింట్ స్టాక్ బ్యాంక్ ఆఫ్ కలకత్తా. దీనిని 1809లో బ్యాంక్ ఆఫ్ బెంగాల్ గా మార్చారు.

iv. 1840 లో బ్యాంక్ ఆఫ్ బొంబాయి మరియు 1843లో బ్యాంక్ ఆఫ్ మద్రాస్ స్థాపించబడ్డాయి. "ఈ బ్యాంకులను ప్రెసిడెన్షియల్ బ్యాంకులు అని పిలుస్తారు" (బెంగాల్, బొంబాయి మరియు మద్రాస్ మాత్రమే)

1881 'ఆద్ బ్యాంక్' పుట్టుకకు సాక్ష్యమిచ్చింది, తరువాత 1894లో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌గా మార్చారు (19.05.1894)

ఈ ప్రెసిడెన్షియల్ బ్యాంకులు 27 జనవరి 1921 న ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయబడ్డాయి. ఇది తన కార్యకాపాలను పట్టణ రంగానికి పరిమితం చేసింది మరియు ఆ రోజుల్లో గ్రామీణ రంగం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. అందువల్ల, స్వాతంత్ర్యం తరువాత, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి పార్లమెంటులో ఒక చట్టం తెచ్చారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూలై 1, 1955 న ఆమల్లోకి వచ్చింది.

ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క స్టాంప్



10.4 బ్యాంక్ నిర్వచనం (Bank Definition)

బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 1949 ప్రకారం, "బ్యాంకింగ్ అంటే ప్రజల నుండి డిపాజిట్లను స్వీకరించి దానిని ఇతరులకు ఇవ్వడం లేదా పెట్టుబడి పెట్టడం, దానిని డిమాండ్ మీద తిరిగి చెల్లించటం లేదా చెక్, డ్రాఫ్ట్, పే ఆర్డర్ లేదా ఇతరత్రా ఉపసంహరించుకోవడం".

మీకు తెలుసా?

1969 లో భారతదేశంలో 14 బ్యాంకులు జాతీయం చేయబడ్డాయి

1980 లో భారతదేశంలో 6 బ్యాంకులు జాతీయం చేయబడ్డాయి

నబార్డ్ అంటే .....

11th_Commerce_Telugu_Chapter 10.indd 87 22-02-2023 11:22:22



11th_Commerce_Telugu_Chapter 10.indd 88 22-02-2023 11:22:22

10.05 సెంట్రల్ బ్యాంక్ నిర్వచనం (Definition of Central Bank)

1. "సెంట్రల్ బ్యాంక్ సాధారణంగా తన దేశ ద్రవ్య మరియు బ్యాంకింగ్ నిర్మాణానికి శిఖరాగ్రంగా ఉండే బ్యాంకుగా గుర్తించబడుతుంది ఇది జాతీయ ఆర్థిక ప్రయోజనంలో సాధ్యమైనంత ఉత్తమంగా పనిచేస్తుంది" డి కాక్ సెంట్రల్ బ్యాంక్ యొక్క ఏడు విధుల జాబితాను ఆయన ఇచ్చారు, వీటిని మెజారిటీ ఆర్థికవేత్తలు అంగీకరించారు.
2. "ఇది సాధారణ ప్రజా సంక్షేమం యొక్క ప్రయోజనాల కోసం డబ్బు పరిమాణం యొక్క విస్తరణ మరియు సంకోచాన్ని నిర్వహించే బాధ్యత కలిగిన సంస్థగా నిర్వచించవచ్చు." కెంట్.
3. " సెంట్రల్ బ్యాంక్ అనేది ఏ దేశంలోనైనా ఆ దేశంలో కరెన్సీ మరియు రుణ పరిమాణాన్ని నియంత్రించే బాధ్యతను అప్పగించిన బ్యాంకు" బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్ (బిఐఎస్)

10.06 ఆర్బిఐ యొక్క మూలం (Origin of RBI)

సెంట్రల్ బ్యాంక్ యొక్క నోట్లు జారీ మరియు ఇతర విధులను ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించింది. 1926 లో హిల్టన్ యంగ్ కమిషన్ లేదా రాయల్ కమిషన్ ఆఫ్ ఇండియన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్ (JM కీన్స్ మరియు సర్ ఎర్నెస్ట్ కేబుల్ దాని సభ్యులు) ఒక కేంద్ర బ్యాంకును రూపొందించడానికి సిఫారసు చేసారు. ఫలితంగా, ఆర్బిఐ చట్టం 1934 ఆమోదించబడింది. ఆర్బిఐ ఏప్రిల్ 1, 1935 నుండి కార్యకలాపాలను ప్రారంభించింది. ఆర్బిఐ రూ. 5 కోట్లను రూ. 100 షేర్లుగా విభజించి ఒక్కొక్కటి పూర్తిగా చెల్లించింది. మొత్తం వాటా మూలధనం ప్రైవేట్ వాటాదారుల సొంతం అయింది. దీని ప్రధాన కార్యాలయం కలకత్తాలో ఉంది ఇది 1937 లో ముంబైకి మారింది.



స్వాతంత్ర్యం తరువాత, భారత ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ (పబ్లిక్ యాజమాన్యానికి బదిలీ) చట్టవ, 1948 ను ఆమోదించింది మరియు ప్రైవేట్ వాటాదారులకు తగిన పరిహారం చెల్లించిన తరువాత ఆర్బిఐని తీసుకుంది. జనవరి 1,1949 నుండి, ఆర్బిఐ ప్రభుత్వ యాజమాన్యంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా పనిచేయడం ప్రారంభించింది. దీనికి మూడు విభాగాలు ఉన్నాయి. ఆర్బిఐ 1947 వరకు బర్మా కేంద్ర బ్యాంకు, జూన్ 1948 వరకు పాకిస్తాన్ సెంట్రల్ బ్యాంక్,

Emblem of RBI



11th_Commerce_Telugu_Chapter 10.indd 89 22-02-2023 11:22:23

10.07 ఆర్బిఐ యొక్క సంస్థాగత నిర్మాణం (Organisational Structure of RBI)

ఆర్‌బిఐ ప్రధాన కార్యాలయం ముంబైలో ఉంది. ఈ కేంద్ర కార్యాయంలో 2017 లో 33 విభాగాలు ఉన్నాయి. దీనికి ముంబై, డిల్లీ, కలకత్తా మరియు చెన్నైలలో నాలుగు మండల కార్యాలయాలు ఉన్నాయి. స్థానిక బోర్డులు క్రింది డిప్యూటీ గవర్నర్లు తమ అధిపతులుగా ఉన్నారు. దీనికి 19 ప్రాంతీయ కార్యాలయాలు మరియు 11 ఉప కార్యాలయాలు (2017) ఉన్నాయి. ఆర్‌బిఐని కేంద్ర డైరెక్టర్ల బోర్డు నిర్వహిస్తుంది. 21 సభ్యుల బోర్డును భారత ప్రభుత్వం నియమిస్తుంది. ఇందులో

ఎ) ఒక గవర్నర్ మరియు నలుగురు డిప్యూటీ గవర్నర్లు నాలుగు సంవత్సరాల కాలానికి నియమిస్తారు

బి) వివిధ రంగాలకు చెందిన పది మంది డైరెక్టర్లు

సి) ఇద్దరు ప్రభుత్వ అధికారులు

డి) నలుగురు డైరెక్టర్లు–స్థానిక బోర్డుల నుండి ఒక్కొక్కరు.

10.08 ఆర్‌బిఐ విధులు (Functions of RBI)

ఆర్బిఐ యొక్క విదులను మూడు రాకాలుగా వర్గీకరించవచ్చు

ఎ. నాయకత్వం మరియు పర్యవేక్షక విధులు
బి. సాంప్రదాయ విధులు మరియు
సి. ప్రచార విధులు

A. నాయకత్వం మరియు పర్యవేక్షక విధులు (Leadership and Supervisory Functions)

భారతదేశం ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచ వ్యవహారాలలో భారతదేశం ప్రధాన పాత్ర పోసిస్తుందని భావిస్తున్నారు. ఆర్బిఐ భారతదేశానికి బ్యాంకింగ్ సంస్థాగత అధిపతి కావడం ప్రపంచ సంస్థలలో ఒక భాగంగా ఉండాలి. ఇది భారతదేశంలోని బ్యాంకుల నాణ్యత మరియు పరిమాణాన్ని అభివృద్ధి చెందిన దేశాలలో బ్యాంకుల స్థాయికి మార్చాలి. ప్రస్తుత దృష్టాంతంలో ఇటువంటి విధులు ప్రాముఖ్యతను సంతరించుకోంది.

1. ప్రపంచ ఆర్థిక సంస్థలలో భారత ప్రతినిధి

అంతరాతీయ బ్యాంకింగ్ ప్రమాణాలకు అనుగుణంగా మరియు సామరస్యాన్ని కొనసాగించడానికి, ఆర్బిఐ 1997 నుండి బ్యాంకింగ్ పర్యవేక్షణపై బాసెల్ కమిటీ (బిసిబిఎస్, స్విట్జర్లాండ్) తో సంబంధం కలిగి ఉంది. ఆర్బిఐ ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్స్ట్రక్షన్ అండ్ డెవలప్మెంట్ (ఐబిఆర్డి అంటే ప్రపంచ బ్యాంక్) మరియు అంతర్జాతీయ ద్రవ్యంలో భారతప్రతినివిగా ప్రభుత్వాన్ని సూచిస్తుంది. ఫండ్ (IMF) దీనిలో డిసెంబర్ 27,1945 నుండి భారతదేశం సభ్యదేశం

2. భారత బ్యాంకింగ్ వ్యవస్థకు రెగ్యులేటర్ మరియు పర్యవేక్షకుడు

దేశంలో అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలకు విస్తృత మార్గదర్శకాలను ఆర్‌బిఐ రూపొందిస్తుంది. ఆర్‌బిఐ చట్టం, 1934 మరియు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949 ప్రకారం వాణిజ్య బ్యాంకులు లైసెన్స్‌లు, నియంత్రణ మరియు పర్యవేక్షణకు ఆర్‌బిఐకి అధికారం ఉంది. ఇది వాణిజ్య బ్యాంకుల తనిఖీని నిర్వహిస్తుంది మరియు వారి నుండి రాబడి మరియు ఇతర అవసరమైన సమాచారం కోరవచ్చు.

3. ద్రవ్య అధికారం

ఆర్బిఐ ధర స్థిరత్వాన్ని కొనసాగించడానికి, ద్రవ్యోల్బణ పోకడలను నియంత్రించడానికి మరియు ఆర్థిక వృద్ధిని సాధించడానికి దేశ ద్రవ్య విధానాన్ని సూత్రీకరిస్తుంది, అమలు చేస్తుంది మరియు పర్యవేక్షిస్తుంది. ఇది వ్యవసాయ ఫైనాన్స్ బ్యాంకింగ్ మరియు క్రెడిట్ మరియు అంతరాతీయ ఫైనాన్స్‌లను ప్రభావితం చేసే ప్రణాళికలు మరియు చట్టాలను అమలు చేయడానికి వనరుల సమీకరణకు సంబంధించి ప్రభుత్వానికి సలహాలు అందిస్తుంది.

4. ఆర్థిక కొలమానాలను దగ్గరగా పర్యవేక్షించడం

ఆర్థిక స్థిరత్వం మరియు వృద్ధిని సాధించడానికి ఉపాధి స్థాయి, ధర స్థాయిలు మరియు ఉత్పత్తి స్థాయిలు, వాణిజ్య చక్రాలు, విదేశీ పెట్టుబడి ప్రవాహాలు, చెల్లింపుల శేషం ఆర్థిక మార్కెట్లు మొదలైన విస్తృత ఆర్థిక కొలమానాలను

11th_Commerce_Telugu_Chapter 10.indd 90 22-02-2023 11:22:23

ఆర్‌బిఐ నిశితంగా పరిశీలిస్తుంది. దేశంలో ఈ ప్రస్తుత పరిణామాలన్నింటినీ నిశితంగా పరిశీలించడానికి ఆర్‌బిఐ యొక్క ఆర్థిక పర్యవేక్షణ బోర్డు (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల కమిటీ) కనీసం నెలకు ఒకసారి (ప్రతిరోజు నమయం ఉంటే) సమావేశమవుతుంది.

5. కొత్త సవాళ్ళకు వెంటనే స్పందించడం

భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థ ముందు సవాళ్లు ఎదురైనప్పుడల్లా, మాస్టర్ సర్క్యులర్‌లను జారీ చేయడం ద్వారా మరియు భారతీయ బ్యాంకింగ్‌ను విశ్లేషించడానికి, సమీక్షించడానికి మరియు బలోపేతం చేయడానికి కమిటీలను నిర్వహించడం ద్వారా ఆర్‌బిఐ వెంటనే హాజరవుతుంది. ప్రతి మాస్టర్ సర్క్యులర్ లేదా కమిటీ నివేదికలో సమాచార సంపదను చూడవచ్చు. ఉదాహరణ : " సమాచార భద్రత, ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్" పై గోపాలకృష్ణన్ కమిటీ, ఏప్రిల్, 2010

B. సాంప్రదాయ విధులు (Traditional Functions)

1. ప్రభుత్వానికి బ్యాంకర్ మరియు ఆర్థిక సలహాదారు

ఆర్‌బిఐ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖాతాల్లోకి డబ్బును స్వీకరించి వారి తరపున చెల్లింపులు చేస్తుంది. ఇది ప్రభుత్వ రుణాన్ని నిర్వహిస్తుంది మరియు కొత్త రుణాల జారీకి బాధ్యత వహిస్తుంది. కొత్త రుణాల పరిమాణం, సమయం మరియు నిబంధనలపై ఇది ప్రభుత్వానికి సలహా ఇస్తుంది. ఇది తాత్కాలిక ఆర్థిక అవసరాలను తీర్చడానికి ప్రభుత్వాలకు ' మార్గాలు మరియు మార్గాల పురోగతిని అందిస్తుంది. ఇది మిగులు ప్రభుత్వ నిధుల పెట్టుబడి బాధ్యతను తీసుకుంటుంది. ఇంటర్ గవర్నమెంట్ మరియు డిపార్ట్‌మెంటల్ అకౌంట్ సర్దుబాట్లను అర్‌బిఐ నిర్వహిస్తుంది.

2. నోట్ల జారీపై గుత్తాధిపత్యం

ఒక రూపాయి నోటు మినహా భారతదేశంలో అన్ని కరెన్సీ నోట్ల ముద్రణ మరియు జారీకి ఏకైక అధికారం ఆర్బిఐకి వుంది. మంచి నాణ్యమైన కరెన్సీ నోట్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడటం ఆర్‌బిఐ విధి. ఇది కరెన్సీని మార్పిడి చేస్తుంది మరియు నాణేలు చెలామణికి సరిపోయే ఒక రూపాయి నోటు, అన్ని నాణేలను ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేస్తుంది. కరెన్సీ నోట్లను నాసిక్, దేవాస్, సాల్బోని, మైసూర్ మరియు హోషంగాబాద్ వద్ద ముద్రించారు. (కరెన్సీ నోట్లను భారతదేశం వెలుపల ఎప్పుడూ ముద్రించరు)

3. బ్యాంకులకు బ్యాంకు

ఆర్‌బిఐ మరియు దేశంలోని ఇతర బ్యాంకుల మధ్య సంబంధం ఒక వాణిజ్య బ్యాంకు తన వినియోగదారులతో ఉన్న సంబంధం వలె ఉంటుంది. దేశంలోని అన్ని వాణిజ్య బ్యాంకుల కరెంట్ ఖాతాలను ఆర్‌బిఐ నిర్వహిస్తుంది. అన్ని షెడ్యూల్ బ్యాంకులు నగదు నిల్వలో ఒక శాతాన్ని ఆర్‌బిఐకి జమ చేయాలి. అన్ని బ్యాంకులు ఆర్బిఐ నుండి బిల్లులను తిరిగి డిస్కౌంట్ చేయడం ద్వారా మరియు ఆమోదించిన సెక్యూరిటీలపై రుణాలు పొందవచ్చు.

4. క్రెడిట్ మరియు లిక్విడిటీ (ద్రవ్య) యొక్క నియంత్రకుడు

చెలామణిలో ఉన్న క్రెడిట్ సొమ్మును నియంత్రించడం మరియు దేశంలో వడ్డీ రేటు ఆర్బిఐ యొక్క ప్రధాన విధి. ఈ ప్రయోజనం కోసం, ఆర్బిఐ క్రెడిట్ నియంత్రణ యొక్క పరిమాణాత్మక మరియు గుణాత్మక పద్ధతులను ఉపయోగిస్తుంది. వ్యాపార లావాదేవీలు మరియు ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి ప్రయోజనాల కోసం తగినంత నగదు మరియు క్రెడిట్ (లిక్విడిటీ) లభ్యతను నిర్ధారించడం ఆర్‌బిఐ బాధ్యత

(a) అరువు నియంత్రణ యొక్క పరిమాణ పద్ధతులు (Quantitative Methods of Credit Control)

భారతీయ ఆర్థిక వ్యవస్థలో మొత్తం రుణ మొత్తాన్ని ప్రభావితం చేసే పద్ధతులను పరిమాణాత్మక సాధారణ పద్ధతులు అంటారు. మొదటి మూడు చర్యల పెరుగుదల భారతదేశంలో చెలామణిలో ఉన్న డబ్బు పరిమాణాన్ని తగ్గిస్తుంది మరియు దీనికి విరుద్ధంగా నగదు పరిమాణాన్ని పెంచవచ్చు.

11th_Commerce_Telugu_Chapter 10.indd 91 22-02-2023 11:22:23

రెపో రేటు అనేది ఆర్బిఐ షెడ్యూల్డ్ బ్యాంకుల నుండి ప్రభుత్వ సెక్యూరిటీలను (ఇతర సెక్యూరిటీలను కూడా) తిరిగి కొనుగోలు చేసి రుణాలు ఇచ్చే పునర్ కొనుగోలు రేటు, రివర్స్ రెపో రేటు అంటే ఆర్బిఐ ఆ ప్రభుత్వ సెక్యూరిటీలను తిరిగి ఇవ్వడం ద్వారా వాణిజ్య బ్యాంకుల నుండి రుణాలు తీసుకునే రేటు.

i. **బ్యాంక్ రేట్ పాలసీ :** షెడ్యూల్డ్ బ్యాంకులు ఇచ్చిన బిల్లులను ఆర్బిఐ తిరిగి డిస్కౌంట్ చేసే రేటు బ్యాంక్ రేటు సూచిస్తుంది.

ii. **నగదు రిజర్వు నిష్పత్తి *(CRR)*** : షెడ్యూల్డ్ బ్యాంకులు వారి వద్ద ఉన్న మొత్తం సమయం మరియు డిమాండ్ అప్పులకు అనులోమానుపాతంలో ఆర్బిఐతో ఉంచిన నగదు నిల్వలు ఉన్న నిష్పత్తి.

iii. **స్టాట్యూటరీ లిక్విడిటీ రేషియో (ఎస్ఎల్ఆర్) :** ఇది మొత్తం సమయం మరియు డిమాండ్ అప్పులకు అనులోమానుపాతంలో బ్యాంకులో ఉంచబడిన డబ్బు మరియు డబ్బు సమానమైన నిష్పత్తి.

iv. **ఓపెన్ మార్కెట్ కార్యకలాపాలు :** ఆర్బిఐ నేరుగా నగదు మార్కెట్‌లోని సెక్యూరిటీలు మరియు బిల్లులను కొనుగోలు చేస్తుంది లేదా విక్రయిస్తుంది.

(b) గుణాత్మక రుణ నియంత్రణ చర్యలు (Qualitative Credit Control Measures):

ఈ పద్ధతులు ఆర్థిక వ్యవస్థలో ఎంచుకున్న లేదా నిర్దిష్ట రంగాలలో నగదు పరిమాణాన్ని ప్రభావితం చేస్తాయి.

i. **క్రెడిట్ రేషనింగ్ :** కొన్ని రంగాలకు లేదా నిర్దిష్ట ప్రయోజనాలకు రుణాలు ఇవ్వడానికి గరిష్ట పరిమితి నిర్ణయించబడుతుంది.

ii. **ఉపాంత అవసరం :** ఇది రుణాల జారీకి ముందు సమర్పించిన సెక్యూరిటీల విలువ యొక్క శాతాన్ని సూచిస్తుంది.

iii. **ప్రత్యక్ష చర్య :** ఆర్బిఐ తన మార్గదర్శకాలను పాటించని ఏ బ్యాంకు లేదా బ్యాంకులపై దిద్దుబాటు చర్యలు తీసుకుంటుంది. దీనిని ప్రత్యక్ష చర్య అంటారు.

iv. **నైతిక సూషన్ :** ఆర్బిఐ కొన్ని కాలాలలో ఉదార లేదా పరిమితం చేయబడిన రుణాలపై బ్యాంకులపై ఒత్తిడి తెస్తుంది.

5. అంతిమ రుణదాత

అత్యవసర సమయాల్లో భారతదేశంలోని ఏ బ్యాంకు అయినా ఆర్థిక సహాయం కోసం ఆర్బిఐని సంప్రదించవచ్చు. ఆర్బిఐ వారికి రుణం అందిస్తుంది. రుణ పొందే ఇతర వనరులు లేనప్పుడు, అన్ని బ్యాంకులు ఆర్బిఐ నుండి రుణం పొందవచ్చు మరియు అందువల్ల దీనిని అంతిమ రుణదాత అంటారు.

6. క్లియరింగ్ హౌస్ సేవలు

ఆర్బిఐ క్లియరింగ్ హౌస్‌గా పనిచేస్తుంది మరియు భారతదేశంలోని అన్ని వాణిజ్య బ్యాంకులకు క్లియరింగ్ వ్యవస్థను నిర్వహిస్తుంది. ఇతర బ్యాంకులపై ఆ బ్యాంక్ దావాను సూచిస్తాయి. క్లియరింగ్‌లో ప్రతి ఇతర బ్యాంకుపై అన్ని బ్యాంకులు ఇలాంటి వాదనలు చేస్తాయి. క్లియరింగ్ హౌస్ వద్ద నెట్ సెటిల్మెంట్ వస్తుంది మరియు తదనుగుణంగా వారి ప్రస్తుత ఖాతాలలో డెబిట్ లేదా క్రెడిట్ ఎంట్రీ ఇవ్వబడుతుంది. ఆర్బిఐ వద్ద బ్యాంకులు ఉంచిన నగదు నిల్వలు ఈ ప్రయోజనం కోసం ఉపయోగించబడతాయి. క్లియరింగ్ సిస్టమ్ సమయాన్ని అదా చేస్తుంది మరియు ఇంటర్-బ్యాంక్ సెటిల్మెంట్లో పాల్గొన్న వ్రాతపని మరియు ఇతర కష్టమైన (లేకపోతే పనులు) పనులను తొలగిస్తుంది. ఆర్బిఐ క్లియరింగ్ హౌస్ వ్యవస్థను నిర్వహిస్తున్నప్పటికీ 14 క్లియరింగ్ హౌస్‌లు మాత్రమే ఆర్బిఐకి చెందినవి, 840 ఎస్బిఐ మరియు 6 జాతీయం చేసిన బ్యాంకులు (మొత్తం 860) వున్నాయి.

7. విదేశీ మారక నిల్వల సంరక్షకుడు

ఆర్బిఐ బంగారం, విదేశీ కరెన్సీల నిల్వను నిర్వహిస్తుంది. చెల్లింపుల శేషం సమస్యను

11th_Commerce_Telugu_Chapter 10.indd 92 22-02-2023 11:22:23

తీర్చడానికి విదేశీ మారక నిల్వలు సరిపోనప్పుడు, అది అంతరాతీయ ద్రవ్య నిధి (IMF) నుండి రుణం తీసుకుంటుంది. ఇది దేశం యొక్క మార్పుకు నియంత్రణను కూడా నిర్వహిస్తుంది మరియు విదేశీ మారక నిర్వహణ చట్టం 1999 లోని నిబంధనలను అమలు చేస్తుంది. భారతదేశంలో విదేశీ మారక మార్కెట్ అభివృద్ధి మరియు నిర్వహణ కూడా ఆర్బిఐ యొక్క పని.

8. విదేశీ మారకపు రేటు నిర్వహణ

భారతదేశం యొక్క విదేశీ వాణిజ్యం మరియు చెల్లింపులను సులభతరం చేయడానికి ఆర్బిఐ రూపాయి మార్పిడి విలువను నిర్వహిస్తుంది. వాణిజ్యంలో సాధారణ స్వల్పకాలిక హెచ్చుతగ్గులు మారకపు రేటును ప్రభావితం చేయవని ఇది నిర్ధారిస్తుంది.

9. ప్రామాణిక సమాచార సేకరణ మరియు ప్రచురణ

బ్యాంకింగ్ మరియు ఆర్థిక వ్యవస్థ ఇతర ఆర్థిక రంగాలకు సంబంధించిన గణాంక సమాచారాన్ని సేకరించడం మరియు సంకలనం చేయడం కూడా దీనికి అప్పగించబడింది. ఆర్బిఐ నెలవారీ బులెటిన్ వార్షిక నివేదిక మరియు వివిధ కమిటీ నివేధికలలో ప్రామాణికమైన సమాచార యొక్క సంపద ఉంది.

(C) ప్రచార విధులు (Promotional Functions)

జాతీయ లక్ష్యాలకు సాధించడానికి ఆర్బిఐ విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

1. ప్రజలలో బ్యాంకింగ్ అలవాట్లను పెంపొందించడం

బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడుకోవడం ఆర్బిఐ బాధ్యత. ఇది డిపాజిటర్ల ఆసక్తిని రక్షిస్తుంది మరియు బ్యాంకింగ్ సేవలను పొందటానికి ఎక్కువ మందిని చేర్చడానికి ఖర్చుతో కూడిన బ్యాంకింగ్ సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థను ప్రాదేశికంగా మరియు క్రియాత్మకంగా బ్యాంకింగ్ లేని ప్రాంతాలకు విస్తరించే పనిని కూడా ఇది చేపట్టింది.

2. ఫిర్యాదులు పరిష్కార చర్యలు

20 రాష్ట్ర రాజధానులలో 20 (2017 వరకు) బ్యాంకింగ్ అంబుడ్స్‌మస్‌ను ఆర్బిఐ నియమించింది. బ్యాంకింగ్ అంబుడ్స్‌మస్ పథకం భారతదేశంలోని బ్యాంకులు అందించే కొన్ని సేవలకు సంబంధించిన కస్టమర్ ఫర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన మరియు చవకైన వేదిక.

3. వ్యవసాయ అభివృద్ధి

వ్యవసాయ పరిశ్రమను ఆర్బిఐ ప్రాధాన్యత రంగంగా పేర్కొంటుంది. అన్ని షడ్యూల్డ్ బ్యాంకుల రుణాలు ప్రాధాన్యతా రంగానికి ఇచ్చే రుణాల శాతాన్ని కలిగి ఉండాలి. భారతదేశంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ఇది నాబార్డ్‌తో సన్నిహిత సహకారంతో పనిచేస్తుంది.

4. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి

మైక్రో చిన్న మరియు మధ్యతరహా ఎంటర్ప్రైజెస్ ప్రాధాన్యత రంగంలో చేర్చబడ్డాయి. ఈ పరిశ్రమల ఫైనాన్సింగ్ కోసం అన్ని షెడ్యూల్డ్ బ్యాంకులు ప్రత్యేక శాఖలను తెరవాలి.

5. విదేశీ వాణిజ్యానికి అవకాశం కలిగించడం

ఎగుమతిదారులకు రుణం కోసం ఆర్బిఐ నిబంధనలను సరళీకృతం చేసింది, దీని ద్వారా వారు ఇప్పుడు బ్యాంకుల నుండి దీర్ఘకాలిక అడ్వాన్స్ పొందవచ్చు.

6. సహకార రంగానికి మద్దతు ఇస్తుంది

ఇది నిబంధనలను సడలించడం మరియు పరోక్ష ఫైనాన్సింగ్ అందించడం ద్వారా సహకార బ్యాంకులకు సహాయపడుతుంది. రూపాయి చిహ్నం రూ ను జూలై 15, 2010 న భారత ప్రభుత్వం "₹" కు మార్చింది. ఇతర దేశాలు ఇండోనేషియా, మారిషస్, నేపాల్, పాకిస్తాన్ మరియు సీషెల్స్ కూడా తమ కరెన్సీలను రూపాయి అని పిలిచినందున ఇది అవసరమైంది. గ్లోబల్ కరెన్సీలలో భారతీయ రూపాయికి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ INR (ఇండియాన్ రూపాయి) కోడ్ ఇచ్చింది.

11th_Commerce_Telugu_Chapter 10.indd 93 22-02-2023 11:22:23

ఆర్బీఐ సాధించిన విజయాలు

1. ఆర్బిఐ ప్రపంచంలోని ఉత్తమ కేంద్ర బ్యాంకులలో ఒకటి. భారత ఆర్థిక వ్యవస్థను కాపాడటానికి 2008-09 లో ప్రపంచ ఆర్థిక మందగమనంలో ఆర్‌బిఐ చురుకైన చర్యలు తీసుకుంది.
2. నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ఒకప్పుడు ఆర్‌బిఐకి అనుబంధ సంస్థ. ఇది మొత్తం ప్రపంచంలో ఇదే మొదటిది.
3. ఆర్‌బిఐ నాయకత్వ పాత్ర కారణంగా 2016-17 లో డీఓనిటైజేషన్ గొప్ప విజయాన్ని సాధించింది.



నగదు ఉపసంహరణ మరియు తిరిగి ద్రవ్వీకరణ

రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా సిఫారసు మేరకు, నవంబర్ 8,2016 నాడు, నగదు ఎ) నల్లధనమును వెలికి బి) చలామణిలో ఉన్న నకిలీ కరెన్సీని నిరోదించడానికి సి) నగదు ఆధారిత వ్యాపారాన్ని లాంచన ప్రాయం చేయడం డి) ఉగ్రవాదు, నక్సలిజంల యొక్క ఆర్థిక శక్తిని నిర్మూలించడం నోట్ల రద్దుకు ముందు 17.118 బిలియన్ల విలువ గల 500,1000 కరెన్సీ నోట్లు చలామణిలో ఉన్నాయి. వాటిలో సుమారు 2,203 కోట్ల రూపాయల నోట్లు ఉన్నాయి. వీటిలో 98.96 శాతం నోట్లను బ్యాంకులకు తిరిగి ఇచ్చేశారు. తరువాత తిరిగి ద్రవ్వీకరణ ద్వారా కొత్త 2000 మరియు 500 కరెన్సీ నోట్లు జారీచేయడం చేపట్టబడింది.

ముఖ్యమైన పదాలు

సంయోగము
అంతిమ రుణదాత
క్లియరింగ్ హౌస్
బ్యాంకింగ్ అంబుడ్స్మెన్



సొంత ఆలోచన కోసం

నగదు ఉపసంహరణ మరియు తిరిగి ద్రవ్వీకరణ చర్చా



భవిష్యతు అభ్యసన కొరకు

1. కొన్ని ఇతర దేశాల సెంట్రల్ బ్యాంకులను తెలుసుకోండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ రష్యా అనునది రష్యా యొక్క సెంట్రల్ బ్యాంక్
   శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ అనునది శ్రీలంక యొక్క సెంట్రల్ బ్యాంక్

   - USA యొక్క సెంట్రల్ బ్యాంక్. _____
   - పాకిస్థాన్ యొక్క సెంట్రల్ బ్యాంక్ _____

2. ఇతర మూడు దేశాలలో సెంట్రల్ బ్యాంకు పేర్లను పేర్కొనండి.
   i.....
   ii.....
   iii.....
3. ద్రవ్య అధికారం, బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ అని భావనలను అర్థం చేసుకోవడం.
4. RBI గవర్నర్ల పేర్ల సేకరణ
5. భారతదేశంలో కరెన్సీలు మరియు నాణేల భావ చిత్రాలను సేకరించడం

11th_Commerce_Telugu_Chapter 10.indd 94 22-02-2023 11:22:23

సందర్భ పరిశీలన

1. ను తగ్గించడానికి తీసుకున్న చర్యలవంటి NPA గురించి ఇటీవల వార్తాపత్రిక క్లిప్పింగ్ సంగ్రహించండి.
2. ఖాతాదారుల ఫిర్యాదులు మరియు బ్యాంకింగ్ అంబుడ్స్మెన్ కార్యాలయాల ద్వారా పరిష్కరించబడ్డ ఫిర్యాదులపై ఒక సామూహిక చర్యను ఏర్పాటంచేయండి..
3. ఏదైనా వార్షిక నివేదిక మొదలైన వాటిపై చరించడానికి www.rbi.org.in వెబ్సైటును సందర్శించండి.

అభ్యాసము

I. సరైన సమాధానమును ఎంపిక చేయండి

1. ఏ బ్యాంకుకు బ్యాంకు నోట్లను జారీ చేసే అధికారము ఉంటుంది?

ఎ) కేంద్ర బ్యాంకు
బి) వాణిజ్య బ్యాంకు
సి) సహకార బ్యాంకు
డి) విదేశీ బ్యాంకు

2. భారత దేశ కేంద్ర బ్యాంకు

ఎ) PNB
బి) SBI
సి) ICICI
డి) RBI

NK03D

3. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కార్యకలాపాలను ఏప్రిల్ 1 ..... సంవత్సరం నుండి ప్రారంభించింది.

ఎ) 1936 బి) 1935
సి)1934 డి) 1933

4. బ్యాంకర్లు ద్రవ్య ప్రతినిధులే కాకుండా మరియు దీని ప్రతినిధులు కూడా.

ఎ) ఆర్థికాభివృద్ధి
బి) వర్థకాభివృద్ధి
సి) పరిశ్రమ అభివృద్ధి
డి) సేవ అభివృద్ధి

5. క్రింది వాటిలో ఏది కేంద్ర బ్యాంకు యొక్క విధి కాదు?

ఎ) ఒక దేశం యొక్క బ్యాంకింగ్ వ్యవస్థను క్రమబద్ధం చేయడం
బి) సాధారణ ప్రజలతో వ్యవహరించడం
సి) ప్రధానంగా ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరిస్తుంది
డి) ఇతర అన్ని బ్యాంకులు యొక్క డిపాజిట్లను నిర్వహిస్తుంది.

జవాబులు

1. (ఎ) 2. (డి) 3.(బి) 4.(ఎ) 5. (బి)

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. సేవా వ్యాపారాల్లో చేర్చబడిన సేవలు ఏవి?
2. బ్యాంక్ అనే పదానికి అర్థం రాయండి
3. సెంట్రల్ బ్యాంకును గురించి క్లుప్తంగా వివరించండి.

III. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

1. RBI యొక్క విధులేవి? (ఏవేని 3)
2. RBI యొక్క ఆవిర్భావాన్ని వివరించండి.
3. RBI నిర్వహణలో పాల్గొనే వ్యక్తులు ఎవరు?

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. భారతీయ రిజర్వు బ్యాంకు యొక్క వివిధ విధులను వర్గీకరించండి. (ఏవేని 5)

11th_Commerce_Telugu_Chapter 10.indd 95 22-02-2023 11:22:23

పరిశీలన గ్రంథాలు

1. Gordon E and Natarajan. K, 2013, "Banking Theory, Law and Practice", 23rd ed., Himalaya Publishing House Private Limited, Mumbai-4
2. Kandasami K. P. and others, 2016, " Banking Law and Practice", S. Chand & Company Pvt. Ltd., New Delhi-55
3. Machiraju. H. R, 2013, "Indian Financial System", 4th ed., Vikas Publishing House Pvt. Ltd., New Delhi-14
4. Indian Institute of Banking and Finance, 2015, "Principles and Practices of Banking", 3rdedn. Macmillan Publishers India Private Limited, Chennai-2

11th_Commerce_Telugu_Chapter 10.indd 96 22-02-2023 11:22:23

యూనిట్ III సేవా వ్యాపారం - I

అధ్యాయం
11

బ్యాంకుల రకాలు (TYPES OF BANKS)

ZCHTB

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

1. వివిధ రకాల బ్యాంకులను అర్థం చేసుకోవడం
2. వివిధ రకాల బ్యాంకుల కార్యకలాపాలను వివరించడం
3. ఒక రకం బ్యాంకును మరొక రకంతో పోల్చడం

11.01 పరిచయం

వివిధ రకాల బ్యాంకులు వివిధ రకాల విధులను నిర్వర్తిస్తాయి. అన్ని రకాల బ్యాంకులు డబ్బుతో వ్యవహరిస్తున్నప్పటికీ, ప్రతి బ్యాంకు వివిధ రంగముల అవసరాలను తీరుస్తుంది. అందువలన అన్ని రకాల బ్యాంకుల అధ్యయనం అవసరమయింది. 10వ అధ్యాయంలో ఇచ్చిన పట్టిక ద్వారా వివిధ రకాల బ్యాంకులను అర్థం చేసుకోవచ్చు.

11.02 బ్యాంకుల రకాలు (Types of banks)

బ్యాంకులను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

అ. బ్యాంకుల యొక్క విధుల ఆధారంగా.

ఆ. RBI ఇచ్చిన స్థాయి ఆధారంగా– రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇ. యాజమాన్య సరళి ఆధారంగా

అ. బ్యాంకుల విధుల ఆధారంగా (Based on the functions of banks)

1. కేంద్ర బ్యాంక్–అధ్యాయము 10 ని పరిశీలన చేయండి.

2. వాణిజ్య బ్యాంకులు.

ప్రజల నుంచి డిపాజిట్లు స్వీకరించి, లాభాలను ఆర్జించడానికి వర్తకులు, వ్యక్తులు, వ్యవసాయదారులు, ప్రరిశ్రమలు, రావాణా మొదలైన వాటికి రుణాలు మంజూరు చేస్తాయి. వారి రుణాలు స్వల్ప మరియు అతి స్వల్ప మరియు మధ్య కాలానికి సంబంధించి ఉంటాయి. నిధుల చెల్లింపులు, విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవడం, చెక్కుల పై సొమ్ము సేకరణ, పరిపతి లేఖలు (letters of credit) జారీ వంటి ఇతర సేవలను కూడా ఇవి అందిస్తాయి. ఇవి ప్రధాన కార్యలయంతో పాటు దేశ వ్యాప్తంగా విస్తరించిన శాఖల కార్యాలయాల నెట్వర్క్‌తో పనిచేస్తాయి. వ్యాపారస్తులకు కూడా హామీ ఇస్తాయి. ఒక వ్యాపారవేత్త లేదా పారిశ్రామికవేత్త రుణాలపై యంత్రాలను కొనుగోలు చేసినప్పుడు లేదా పెద్ద ఒప్పందం కొరకు విన్నపం చేసినప్పుడు ఖాతాదారుడు విఫలమైనట్లయితే, బ్యాంకు చెల్లింపు చేస్తుంది.

ఉదాహరణలు:

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.
2. కరూర్ వైశ్యా బ్యాంక్
3. స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్

3. అభివృద్ధి బ్యాంకులు (Development Banks)

పెద్ద పరిశ్రమల విస్తరణ మరియు ఆధునీకరణకు అవసరమయ్యే పెట్టుబడులను భారీ ఫైనాన్స్‌ను అభివృద్ధి బ్యాంకులు అనే ప్రత్యేక తరహా బ్యాంకులు ద్వారా మంజూరు చేస్తాయి. వీటిని పారిశ్రామిక బ్యాంకులు అని కూడా అంటారు. అభివృద్ధి బ్యాంకుల లక్ష్యం లాభార్జన కాదు. దేశాన్ని అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించడమే వాటి లక్ష్యం. ఐదు నుంచి ఇరవై ఏళ్ళ వరకు మధ్య. దీర్ఘకాలిక ఆర్థిక సహాయందు వారు స్వీకరించవు.

11th_Commerce_Telugu_Chapter 11.indd 97 22-02-2023 11:23:37

పరిశ్రమల వాటాలు, డిబెంచర్లను వారు కొనుగోలు చేస్తారు. పారిశ్రామిక వేత్తలకు సాంకేతిక, నిర్వహణ సంప్రదింపు సేవలను అందిస్తాయి. 1964 లో ఉన్నత అభివృద్ధి బ్యాంకుగా (Apex Development Bank) ఏర్పాటైన IDBI బ్యాంక్ 2004 లో ప్రభుత్వ రంగ వాణిజ్య బ్యాంకుగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం ఇది అభివృద్ధి బ్యాంక్ మరియు వాణిజ్య బ్యాంకుల విధులు రెండింటిని నిర్వహిస్తుంది. దీని పేరు 2008 లో IDBI బ్యాంక్ లిమిటెడ్‌గా మారింది వ్యవసాయ, పరిశ్రమల అభివృద్ధి దేశం అభివృద్ధి అని అంటారు. జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృధి బ్యాంక్ (NABARD) అలాంటి బ్యాంకు.

ఉదాహరణలు:

i. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - IFCI
ii. స్మాల్ ఇండిస్ట్రీస్ డెవలప్ మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా -SIDBI
iii. ముద్రా బ్యాంక్ (సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధి కొరకు)

4. సహకార బ్యాంకులు (Cooperative Banks)

భారతదేశంలోని అన్ని సహకార బ్యాంకులు దాని ఖాతాదారులు లైన రైతులు, చిన్న వ్యాపారులు మరియు ఇతరులు దాని యాజమానులుగా ఉంటారు. భారతదేశంలో సహకార బ్యాంకులు పట్టణ ఆధారితమైనవి లేదా గ్రామీణ ఆధారితమైనవి. భారతదేశంలో గ్రామీణ సహకార బ్యాంకింగ్ నిర్మాణం స్వల్పకాలిక రుణాలు కొరకు మూడు అంచెల నిర్మాణం (చార్టును చూడండి) కలిగి ఉంది. ఈ రెండు నిర్మాణాలకు జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ NABARD ఉన్నతమైనది. తమిళనాడులోని అన్ని సహకార బ్యాంకులు తమిళనాడు సహకార సంఘాల చట్టం 1983 క్రింది నమోదు చేస్తారు. వీటిని RBI మరియు రాష్ట్ర ప్రభుత్వములు నియంత్రిస్తాయి. గ్రామీణ ప్రాంతాలలో సేవలు అందించడం వీటి ప్రధాన లక్ష్యం గ్రామీణ మరియు వ్యవసాయ అభివృద్ధి కాని లాభార్జన కాదు. వీటిని నగరాల కంటే పట్టణాల, గ్రామాల్లో ఏర్పాటు చేస్తారు. వాణిజ్య బ్యాంకులతో పోలిస్తే అన్ని గ్రామీణ బ్యాంకు కార్యకలపాలకు ఉపచట్టాలు అనుమలించవు. కనుక, తక్కువ రకాల సేవలను అందిస్తాయి. 1963 లో స్థాపించబడిన జాతీయ సహకార అభివృద్ధి (NCDC) కార్పోరేషన్ సహకార సంఘాలకు నిధులు సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు రుణాలు మరియు గ్రాంట్లను అందిస్తోంది. NCDC నీటి సంరక్షణ, నీటిపారుదల, వ్యవసాయ భీమా, గ్రామీణ పారిశుధ్యం మొదలైన ప్రాజెక్టులపై దృష్టిని సారించింది.

ఉదాహరణలు:

i. జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (NAFED) 1958 లో ఏర్పాటు చేయబడింది మరియు బహు రాష్ట్ర సహకార సంఘాల చట్టం క్రింది రిజిస్టర్ చేయబడింది.

ii. తమిళనాడు రాష్ట్ర అపెక్స్ సహకార బ్యాంక్ – ముఖ్య కార్యాలయం–చెన్నై

iii. మదురై జాల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్

iv. బట్లగుండు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ – దిండిగల్ జిల్లా

5. విదేశీ బ్యాంకులు (Foreign Banks)

విదేశంలో రిజిష్టర్ కార్యాలయం ఉండి భారతదేశంలో తమ శాఖాలు ఏర్పాటు చేసిన బ్యాంకులను 'విదేశీ బ్యాంకులు' అని అంటారు. ఈ బ్యాంకులు పెద్ద నగరాలు మరియు రేపు పట్టణాల్లో మాత్రమే తమ కార్యాలయాలను నిర్వహిస్తుంది. ఇవి ఎక్కువగా బహుళజాతి కంపెనీలు, ఉద్యోగులు మరియు ఇతర వ్యాపార సంస్థల ప్రయోజనాలకు ఉపయోగపడుతాయి. భారతీయ బ్యాంకుల కంటే వీటి లాభదాయకత ఎక్కువగా ఉంటుంది. 2017 లో భారతదేశములో 42 విదేశీ బ్యాంకులు ఉండగా, వారు తమ స్వంత దేశ బ్యాంకింగ్ నిబంధనలు మరియు RBI నిబంధనలను రెండింటినీ బాధ్యత వహించాల్సి ఉంటుంది.

11th_Commerce_Telugu_Chapter 11.indd 98 22-02-2023 11:23:37

LDBs లు మరియు సహకార పరపతి సంఘములు

1. 1920 లో భారతదేశంలో మొదటి భూ తాకట్టు బ్యాంకు (LMB) స్థాపించబడింది. 1930 లో భూతాకట్టు చట్టం ఆమోదించబడింది. ప్రధానంగా రుణ విమోచన కోసం ఈ బ్యాంకులు రైతులకు దీర్ఘకాలిక రుణాలను అందిస్తుంది. 1960 తరువాత LMB లు బావులు తవ్వడం, పంపెసెట్లు అమర్చడం మొదలైన ఉత్పాదక ప్రాజెక్టులకు నిధులు సమాకూర్చడం ప్రారంభించాయి. ఆ తర్వాత వాటిని భూమి అభివృద్ధి బ్యాంకులుగా పిలిచేవారు. LDB ల యొక్క విస్తృత పాత్ర దృష్ట్యా వాటిని ఇప్పుడు SCARDB లు అని పిలుస్తారు. భారతదేశంలో నేడు భూమి అభివృద్ధి బ్యాంకులు RBI నియంత్రణలో లేదు.
2. మొదటి సహకార సంఘాల చట్టంను 1961 లో తమిళనాడు ప్రభుత్వం ఆమోదించింది. 1983 లో దానిని రద్దు చేసి కొత్త చట్టం ఆమోదించారు. తమిళనాడులోని అన్ని సహకార బ్యాంకులు ఈ చట్టం ద్వారా నియంత్రించబడతాయి.
3. ఒకవేళ బ్యాంకు యొక్క కార్యకలాపాలు రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు విస్తరించినట్లయితే, బహుళ రాష్ట్రాల సహకార సంఘం చట్టం – 2002 క్రింద నమోదు చేయబడుతాయి.
4. భారతదేశంలో ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘాలు (92,789 చార్ట్‌ను పరిశీలించండి) బ్యాంకులుగా అంగీకరించలేదు మరియు వాటిని బ్యాంకులుగా RBI గుర్తించలేదు. ఈ సంఘములు ప్రజల నుండి డిపాజిట్లు పొందరాదు. డిపాజిట్ భీమా మరియు క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ నుంచి వారికి భీమా అందించబడుతుంది.

ఉదాహరణలు:

i. బ్యాంక్ ఆఫ్ అమెరికా - USA
ii. బార్క్లేస్ బ్యాంక్ - UK
iii. డ్యుయిఫ్ బ్యాంక్ - Germany

6. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (Regional Rural Banks - RRBs)

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను (Regional Rural Bank - RRB) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు చట్టం ప్రకారం, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రాయోజిత బ్యాంకు సంయుక్తంగా ఏర్పాటుచేస్తారు. వారి వాటా మూలధనం ఈ ప్రాయోజితుల ద్వారా 50:15:35 నిష్పత్తిలో అందించబడుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడం మరియు సహకార సంఘాలకు డిపాజిట్లు సమకూర్చి గ్రామీణ చేతివృత్తులవారికి, చిన్న పారిశ్రామికవేత్తలకు, రైతులకు ఆర్థిక సహాయం అందించి. వారిపై ఆధారపడుకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాయి. 31.3.2016 నాటికి 56 RRB లు భారతదేశంలో 14,494 శాఖాలు ఉన్నాయి. వీటిని NABARD ద్వారా నియంత్రించి పర్యవేక్షిస్తారు.

ఉదాహరణలు:

i. పల్లవన్ గ్రామ బ్యాంకు సేలం తమిళనాడు
ii. పాండియన్ గ్రామ బ్యాంక్ తిరుమంగళం మదురై జిల్లా తమిళనాడు
iii. వల్లలార్ గ్రామ బ్యాంక్ చిదంబరం– కడలూరు జిల్లా, తమిళనాడు
iv. పాడువై భారతియార్ గ్రామ బ్యాంకు, విల్లియనూరు, పుదుచేర్చి.

7. ప్రత్యేక బ్యాంకులు (Specialised Banks)

కొన్ని బ్యాంకులను ప్రభుత్వం ప్రత్యేక అవసరాల కోసం ఏర్పాటు చేసింది. ఎగుమతి మరియు దిగుమతి బ్యాంకు (Export and Import Bank of India) చట్టం 1981 ద్వారా ఎక్స్‌పోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఏర్పాటుచేశారు. భారతీయ వ్యాపారవేత్తల అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడమే దీని ప్రధాన లక్ష్యం. సాంకేతిక దిగుమతి, ఎగుమతి, ఉత్పత్తి, అభివృద్ధి , షిప్మెంట్ ముందు

11th_Commerce_Telugu_Chapter 11.indd 99 22-02-2023 11:23:37

మరియు షిప్మెంట్ తరువాత మరియు విదేశీ పెట్టుబడుల కొరకు EXIM బ్యాంక్ సహాయాన్ని అందిస్తుంది. జాతీయ గృహ బ్యాంకు (National Housing Bank) చట్టం 1987 క్రింది జాతీయ గృహ బ్యాంకు స్థాపించబడింది. ఇది RBI యొక్క పూర్తిగా యాజమాన్య అనుబంధం కూడి ఉంటుంది. భారతదేశంలో స్థానిక మరియు ప్రాంతీయ స్థాయిలో హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలను ప్రోత్సహించడం NHB యొక్క లక్ష్యం.

ఉదాహరణలు:

(i) ఎక్స్పోర్ట్–ఇంపోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (EXIM బ్యాంక్)

(ii) నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (NHB)

8. స్థానిక బ్యాంకులు (Local Area Banks)

1996 ఆగష్టులో RBI ద్వారా స్థానిక బ్యాంకుల (LAB) ప్రద్ధతి ప్రవేశపెట్టారు. గ్రామీణ మరియు చిన్న నగర ప్రాంతాల్లో LAB చిన్న ప్రైవేట్ రంగ బ్యాంకులు స్థాపించబడింది. ప్రతి బ్యాంకు రెండు మూడు జిల్లాలకు మాత్రమే పరిమితం. గ్రామీణ పొదుపు (డిపాజిట్లను ఆమోదించదు) సేకరించడం మరియు వాటిని ఒకే ప్రాంతాలో పెట్టుబడి పెట్టడం వీరి ప్రధాన లక్ష్యం. బలహీన వర్గాలకు రుణాలు అందించే లక్ష్యాలతో పాటు ప్రాధాన్య రంగాలకు రుణాలు అందించే లక్ష్యాలను కూడా వారు పాటించాల్సి ఉంటుంది. LAB ల ఏర్పాటుకు RBI దరఖాస్తులు స్వీకరించింది. 10 మంది ఆమోదం కోసం పరిగణించగా, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 22 ప్రకారం ఆరుగురికి అనుమతి (లైసెన్స్) ఇచ్చారు. ఇప్పుడు మూడు LAB లు మాత్రమే పనిచేస్తున్నాయి.

ఉదాహరణలు:

i. కోస్తా లోకల్ ఏరియా బ్యాంక్ – విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

ii. కృష్ణ భీమా స్మృద్ధి లోకల్ ఏరియా బ్యాంక్ – మహబూబ్ నగర్ తెలంగాణ.

iii. సుభద్ర లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ – కొల్హాపూర్, మహారాష్ట్ర.

LAB ల యొక్క అసలు సమూనాలో లోపాలు కనిపిస్తాయి. ఈ బ్యాంకుల నిర్వహణలో ఆచరణాత్మక ఇబ్బందులు ఉన్నాయి. 20 సంవత్సరాల తరువాత (1996-2017) LAB లు గ్రామీణాభివృద్ధిలో ప్రభావం చూపలేకపోయాయి. అందువల్ల LAB కు తదుపరి లైసెన్సింగ్ నిలిపివేయబడింది.

9. చిన్న ఆర్థిక బ్యాంకులు (Small Finance Banks)

చిన్న ఆర్థిక బ్యాంకులు (SFB) లు అనేవి దేశంలో బ్యాంకులులేని మరియు తక్కువ బ్యాంకులున్న ప్రాంతాల్లో ఏర్పాటుచేయబడ్డ ప్రైవేట్ రంగ బ్యాంకులు వాటి లక్ష్యాలు:

ఎ. గ్రామీణ పొదుపు మొత్తాలను సేకరించడం (డిపాజిట్లను ఆమోదించడం) మరియు

బి. వీరికి పరిపతి అందించడం.

i. చిన్న మరియు సన్నకారు రైతులు

ii. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు

iii అసంఘటిత పరిశ్రమలకు

2015 సెప్టెంబర్ లో RBI 8 బ్యాంకేతర ఆర్థిక కంపెనీలకు (NBFC) తాత్కాలిక అనుమతులు ఇప్పటికే మైక్రోఫైనాన్స్ లో నియగ్నమైన SFB లు మరియు ఇతర రెండు సంస్థలకు ఇచ్చారు. SFB లు తక్కువ ఖర్చు నిర్మాణ బ్యాంకులుగా పనిచేయును. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని 22 క్రింద ఇవి ఏర్పడ్డాయి.

ఉదాహరణలు:

i. ESAF SFB, తిరువనంతపురం, కేరళ.

ii. ఉజ్జీవన్ SFB లిమిటెడ్, బెంగుళూరు, కర్ణాటక (10,000 ఉద్యోగులు).

iii. ఫిన్ కేర్ SFB అహ్మదాబాద్, గుజరాత్‌లో అనేక రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న 25 విభాగాలు ఉన్నాయి.

10. చెల్లింపు బ్యాంక్ (Payment Bank)

చిన్న వ్యాపారులు, అల్పదాయ కుటుంబాలు మరియు వలస కార్మికులకు చెల్లింపు మరియు ఆర్థిక

11th_Commerce_Telugu_Chapter 11.indd 100 22-02-2023 11:23:37

దేశీయ బ్యాంకర్లు, వడ్డీ వ్యాపారులు, చిట్ ఫండ్స్, నిధి కంపెనీలు

1. మనుస్మృతి, ప్రాచీన న్యాయ గ్రంథం BCE 2 వ శతాబ్దంలో వివిధ వడ్డీ రేట్లు ఉన్నాయని తెలియజేస్తోంది, కొంతమంది సామాజిక ఆధారిత వ్యాపారవేత్తలు భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో వడ్డీ కొరకు రుణాలను అందించారు. నేడు ఏ వ్యక్తి అయినా, ఏ సంస్థ అయినా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డబ్బులు అప్పుగా ఇవ్వవచ్చు. వీరంతా దేశీయ బ్యాంకర్ల వడ్డీ వ్యాపారులే. వారు బ్యాంకర్లే కాదు. 2002 లో విడుదల చేసిన అధ్యయన బృందం RBI నివేదిక ప్రకారం, వడ్డీ వ్యాపారుల నుంచి రుణాలు మొత్తం భారత స్థాయిలో 25.7 శాతం తమిళనాడు స్థాయిలో 53.4 శాతం వ్యవసాయ గృహ రుణాలకు సంబంధించినవి. అవి అనివార్యంగా ఉనికికి కారణాలు: ఎ) రోజులో ఏ సమయంలో అయినా ఇంటి వద్ద సెక్యూరిటీతో లేదా లేకుండా వారు రుణాన్ని బట్వాడా చేస్తారు. బి) అవసరమైన సమయంలో అవసరమైన మొత్తాన్ని అవసరమైన సమయంలో అందిస్తారు. సి) చాలా తక్కువ డాక్యుమెంటేషన్ మరియు నియమాలు డి) తక్కువ ఆదాయ స్థాయిలతో రైతులు లేదా కూలీలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదు.

   చాలామంది వడ్డి వ్యాపారులు రోజుకు 20 శాతం వరకు అధిక వడ్డీని వసూలు చేస్తారు. (సంవత్సరానికి 1216 శాతం) దీనిని తమిళంలో "కందువడ్డి" లేదా "విమాన వడ్డి" అని పిలుస్తారు. ఇలాంటి వడ్డీ వ్యాపారస్తులు భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలోనూ, ఇతర దేశాల్లోనూ ఉన్నారు. భారత ప్రభుత్వం యొక్క U.S.R.I.R.S రుణాల చట్టం 1918 మరియు తమిళనాడు మధ్య నిషేధ చట్టం 2003 అటువంటి వడ్డీరేట్లను వసూలు చేయాడాన్ని నిషేధించింది.
2. తమిళనాడు వడ్డీ వ్యాపారుల చట్టం 1957 ప్రకారం డబ్బు అప్పు ఇచ్చే వ్యాపారం కోసం తహసీల్దార్లు లైసెన్స్ జారీ చేస్తారు. పాన్ బ్రోకర్లు తమిళనాడు పాక్ బ్రోకర్ల చట్టం, 1943 ప్రకారం లైసెన్స్ పొందుతారు.
3. చిట్ ఫండ్ చట్టం 1982 భారత దేశమంతటా చిట్ ఫండ్ (ఒక రకమైన పొదుపు పథకం) వర్తిస్తుంది. ఇవి RBI ద్వారా కాకుండా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నియంత్రించబడుతుంది.
4. నిధి కంపెనీలు పొదుపు అలవాటును సభ్యుల మధ్య పొదుపు అలవాటును ప్రోత్సహిస్తాయి మరియు అవి కంపెనీల చట్టం, 2013 క్రింది నమోదు చేయబడతాయి. కొన్ని నిబంధనలను నెరవేర్చే నిధి సంస్థలు మాత్రమే RBI ద్వారా రిజిస్టర్ చేయబడతాయి మరియు నియంత్రించబడతాయి. ఇతరులు క్రమబద్ధీకరించబడరు.

పైన పేర్కొన్నవన్నీ కూడా RBI ద్వారా గుర్తించబడ్డ బ్యాంకులు కావు మరియు ఇవి RBI యొక్క కఠినమైన నియంత్రణల కిందకు రావు.

సేవల వ్యాప్తిని విస్తరించడానికి చెల్లింపు బ్యాంకులు ఏర్పాటు చేశారు. ఈ బ్యాంకులు ప్రారంభం నుంచే పూర్తిగా నెట్‌వర్క్ పొందియుండాలి. వారు ఆ మొత్తానికి అనుగుణంగా నిర్దేశించిన చన్న ఫీజులకు డోర్ స్టెప్ బ్యాంకింగ్ చెల్లింపుచేస్తారు. వారు ATM బెబిట్ కార్డులు ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియ ఎదుటి వ్యక్తికి నిధుల మార్పిడి చేస్తారు. వారు అప్ప ఇవ్వలేరు మరియు క్రెడిట్ కార్డులు జారీ చేయలేరు. 2015 ఆగష్టులో RBI చెల్లింపు బ్యాంకులకు సూత్రప్రాయంగా అనుమతులు ఇచ్చింది.

ఉదాహరణలు:

i. ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్
ii. పేటిఎమ్ పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్
iii. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాండ్ లిమిటెడ్ IPPB (పబ్లిక్ సెక్టార్ బ్యాంక్).

11. బాహుపాక్షిక అభివృద్ధి బ్యాంకులు (Multilateral Development Banks - MDBs)

బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకును పల దేశాల ప్రభుత్వాలు కలిసి ఏర్పాటు చేస్తారు. సభ్యదేశాల్లో

11th_Commerce_Telugu_Chapter 11.indd 101 22-02-2023 11:23:37

అభివృద్ధి చెందిన దాత దేశాలు, రుణగ్రహీత దేశాలు ఉంటాయి. ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్ స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఆఫ్రికన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ మరియు యూరోపియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ వంటి కొన్ని MDB లు ఉన్నాయి.

B. RBI ఇచ్చిన స్థాయి ఆధారంగా (Based on the Status given by the RBI)

షెడ్యూల్డ్ బ్యాంకులు మరియు నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు (Scheduled Banks and Non Scheduled Banks)

RBI చట్టం 1934 లోని రెండో షెడ్యూల్లోని నిబంధనలను సంతృప్తి చేసిన అన్ని బ్యాంకులను షెడ్యూల్డ్ బ్యాంకులు అని అంటారు. అటువంటి బ్యాంకులకు RBI ద్వారా రాయితీ రేట్లకు ఆర్థిక వసతి మరియు చెల్లింపుల సదుపాయాలు ఇస్తారు. భారతదేశములో నాన్-షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు లేవు. (ప్రైవేట్ రంగ ప్రభుత్వ రంగ మరియు విదేశీ బ్యాంకులు) భారతదేశంలో ఐదు పట్టణ సహకార బ్యాంకులు మరియు మూడు స్థానిక గ్రామ బ్యాంకులు ఉన్నాయి. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం - 1949 లోని సెక్షన్ 22 ప్రకారం చిన్న తరహా బ్యాంకులు మరియు చెల్లింపు బ్యాంకులకు లైసెన్సులు ఇవ్వలేదు.

భారత్‌కు పెద్ద పెద్ద బ్యాంకులు అవసరం

పారిశ్రామిక మరియు వాణిజ్య బ్యాంకు ఆఫ్ చైనా 3,893.23 బిలియన్ డాలర్ల ఆస్తితో ప్రపంచంలో మొదటి శ్రేణి బ్యాంక్‌గా ఉంది. పంజబ్ నేషనల్ బ్యాంక్ , భారతదేశంలో అతిపెద్ద జాతీయ బ్యాంకు. ఇది 1000 కోట్లు అమెరికన్ డాలర్ల ఆస్తిని కలిగి ఉంది. SBI ఇక ప్రభుత్వ రంగ బ్యాంకు దాని యొక్క ఐదు అసోసియేట్ల మరియు విలీనం తరువాత దాసి ఆస్తి 573 బిలియన్ అమెరికన్ డాలర్లు (₹37 ట్రిలియన్లు) మొదటి ప్రధాన 50 బ్యాంకుల్లో ఇది (SBI ఇంతకు ముందు ర్యాంక్ 272) ఉత్తేజతపరచును నేషనల్ బ్యాంక్ ఆఫ్ ఆస్ట్రేలియా 578.46 బిలియన్ డాలర్ల ఆస్తిని కలిగి దాని ర్యాంకు 49 గా ఉంది. ప్రపంచంలో పెద్ద సైజు బ్యాంకులతో పోటీ పడాలంటే భారత్‌కు మరిన్ని పెద్ద సైజు బ్యాంకులు అవసరం. అందువల్ల అనేక జాతీయ బ్యాంకుల విలీనం పరిశీలనలో ఉంది.

C. యాజమాన సరళి ఆధారంగా (Based on the Ownership Pattern)

51 శాతం కంటే తక్కువ కాకుండ వాటా మూలధనం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఏ బ్యాంకునైనా ప్రభుత్వ బ్యాంకులు లేదా ప్రభుత్వ రంగ వాణిజ్య బ్యాంకులు (మొత్తం (21) అని అంటారు. అన్ని జాతీయ బ్యాంకులు (19 బ్యాంకులు, 2017 లో) SBI మరియు IDBI లిమిటెడ్ ప్రభుత్వ రంగ వాణిజ్య బ్యాంకులుగా చెప్పవచ్చు. ఇవన్నీ జాయింట్ స్టాక్ కంపెనీ తరహా బ్యాంకులు, కార్పొరేషన్ తరహా బ్యాంకును ప్రత్యేక పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పాటుచేసి పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలో ఉంటుంది.

ఉదాహరణలు:

IFCI, SIDBI, EXIM బ్యాంక్ మొదలగునవి.

ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న అన్ని బ్యాంకింగ్ సంస్థలను ప్రైవేటు రంగ వాణిజ్య బ్యాంకులని అంటారు. అన్ని సహకార బ్యాంకులు దాని సభ్యుల ఆధినంలో ఉంటాయి. 1969 నాటికీ 14 ప్రైవేటు బ్యాంకులు ఉండేవి. అవి నగరాలు మరియు పట్టణాలలో కేంద్రీకృతమై ఉన్నాయి. ఎక్కువ లాభాలు ఆర్జించడమే వీరి లక్ష్యం. ఈ వాణిజ్య బ్యాంకులతో కలిసి నిధులను జాతీయ ప్రాధాన్యతల దిశగా మళ్లించడానికి, వ్యవసాయ గ్రామీణ రంగాలను అభివృద్ధి చేయడానికి, బ్యాంకుల జాతీయం చేసి యజమానులకు నగదు చెల్లింలి ప్రభుత్వ బ్యాంకులుగా మార్చారు. దీనిని బ్యాంకుల జాతీయం అంటారు. 1980 లో మరో 6 బ్యాంకులు జాతీయం చేసారు. 1980 లో ఒక జాతీయ బ్యాంకైన న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ (2017) మాత్రమే ఉన్నాయి. ఉదాహరణలు:

11th_Commerce_Telugu_Chapter 11.indd 102 22-02-2023 11:23:37

బ్యాంకింగ్ కరస్పాండెంట్లు

బ్యాంకింగ్ కరస్పాండెంట్లు (BC) అనేది బ్యాంకు శాఖా ATM కాకుండా ఇతర ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో బ్యాంకింగ్ సేవలు అందించడం కొరకు బ్యాంకుల ద్వారా నియమించబడిన చిల్లర ప్రతినిధులు, అవి RBI చే వేరు వేరుగా గుర్తించబడిన బ్యాంకులుకావు. 2006 లో RBI ద్వారా ఇంటి వద్ద సేవలు అందించడానికి BC మోడల్ ప్రవేశపెట్టబడం జరిగింది. ప్రభుత్వేతర సంస్థలు లేదా పదవీ విరమణ పొందిన వ్యక్తులు BC లకు దరఖాస్తు చేసుకోవచ్చు. BC లను అనుమతించే బ్యాంకులు వాటి పనితీరుకు బాధ్యత వహిస్తాయి. ఒక దేశంలోని ఒక బ్యాంకు కరస్పాండెంట్ బ్యాంకుగా వ్యవరించడానికి వేరే దేశంలో మరో బ్యాంకును నియమించవచ్చు.

బ్యాంకింగ్ వ్యవస్థ

1. పైన పేర్కొన్న బ్యాంకులు కలిసి అనేక రకాల బ్యాంకింగ్ వ్యవస్థలు ఉన్నాయి. అవి: యూనిట్ బ్యాంకింగ్, బ్రాంచీ బ్యాంకింగ్, రిటైల్ బ్యాంకింగ్, మర్చంట్ బ్యాంకింగ్,యూనివర్సల్ బ్యాంకింగ్, రిలేషన్షిప్ బ్యాంకింగ్,హెూల్సేల్ బ్యాంకింగ్, ప్యూర్ బ్యాంకింగ్ మిక్స్డ్ బ్యాంకింగ్, చైయిన్ బ్యాంకింగ్, గ్రూప్ బ్యాంకింగ్, గ్రీస్ బ్యాంకింగ్ మొదలైన. ఇవి RBI ద్వారా గుర్తించబడిన వాటిలో ప్రత్యేకమైనవికావు.
2. ఇస్లామీయ బ్యాంకింగ్ విధానం ఇస్లామీయ బ్యాంకింగ్ లేదా షరియా ఆధారిత బ్యాంకింగ్ సూత్రాలపై ఆధారితమైనవి. ఇవి రెండు సూత్రాలు ఆధారితమైనవి. మొదట రుణాల పై ఎలాంటి వడ్డీ వసూలు చేయవు మరియు డిపాజిట్‌పై ఎలాంటి వడ్డీ ఇవ్వదు. బ్యాంకులు నుంచి రుణాలు పొందిన వ్యాపార సంస్థల లాభాల్లో వాటిని బ్యాంకులకు, బ్యాంకులు డిపాజిట్ చేసే వారికి వాటా ఇస్తాయి. UAE ఖతార్, పాకిస్థాన్, కువైట్, బ్రహెయిన్ తదితర దేశాల్లో దీన్ని ఆచరిస్తున్నారు.

ఎ. జాతీయ బ్యాంకులు: ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ తామర్స్‌జ

బి. పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, IDBI బ్యాంక్ లిమిటెడ్ మరియు అన్ని జాతీయ బ్యాంకులు.

సి. ప్రైవేట్ రంగ బ్యాంకులు: లక్ష్మీ విలాస్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్.

గమనిక: భారతీయ మహిళా బ్యాంకును 19 నవంబర్ 2018 న SBI లో విలీనం చేశారు.

వాణిజ్య బ్యాంకుల విధులు సవివరంగా ఈ అధ్యయనం తరువాత అధ్యాయంలో ఇవ్వబడింది.

సంస్థ ఆధారంగా బ్యాంకింగ్ యూనిట్ బ్యాంకింగ్ లేదా శాఖా బ్యాంకింగ్ కావొచ్చు. రుణ విధానాల ఆధారంగా ఇది స్వచ్ఛమైన బ్యాంకింగ్ లేదా మిశ్రమ బ్యాంకింగ్ కావొచ్చు. వారి పనుల ఆధారంగా ఇది చిల్లర బ్యాంకింగ్ లేదా పెద్ద తరహా బ్యాంకింగ్ కావచ్చు. ఇది చేపట్టే కార్యకలాపాల ఆధారంగా సంకుచిత బ్యాంకింగ్ లేదా సార్వత్రిక బ్యాంకింగ్ కావచ్చు. యాజమాన్య ఆధారంగా ఇది గొలుసు బ్యాంకింగ్ లేదా సామూహిక బ్యాంకింగ్ కావచ్చు పెట్టుబడి బ్యాంకింగ్, ఇస్లామిక్ బ్యాంకింగ్ వంటి కొన్ని ప్రత్యేక రకాల బ్యాంకులు ఉన్నాయి. ఆధునిక కాలంలో వర్చువల్ బ్యాంకింగ్ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు మొబైల్ బ్యాంకింగ్ బాగా ప్రజాదరణ పొందాయి.

ముఖ్యమైన పదములు

జాతీయము
బ్యాంకింగ్ కరస్పాండెంట్
సొంత బ్యాంకర్
బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకు

11th_Commerce_Telugu_Chapter 11.indd 103 22-02-2023 11:23:37

సొంత ఆలోచన కోసం

1. వివిధ బ్యాంకుల ప్రయోజనాల గురించి చర్చ
2. బ్యాంకు సందర్శన– మీరు సందర్శించిన బ్యాంకు గురించి వ్యాసం రాయండి.
3. మీకు రుణం కావలసినప్పుడు, మీరు బ్యాంకు నుంచి రుణాన్ని ఎలా పొందుతారు?

భవిష్యత్తు అభ్యసనకొరకు

1. మీ ప్రాంతాల్లో వాణిజ్య బ్యాంకులు, పారిశ్రామిక బ్యాంకులు, సహకార బ్యాంకులు మరియు విదేశీ బ్యాంకుల పేర్లను పేర్కొనండి .....
2. వివిధ రకాల బ్యాంకులకు సంబంధించిన చిత్రాలు సేకరణ?

సందర్భ పరిశీలన

1. మీరే వ్యవసాయ బ్యాంకు మేనేజర్: ఒక రైతు ట్రాక్టర్ మరియు ఇతర వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేయడం కొరకు మీ బ్యాంకు నుంచి రుణం కొరకు మీ వద్దకు వచ్చాడు, మీరు రుణం ఎలా మంజూరు చేస్తారు.
2. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతు రుణం తీర్చలేకపోయాడు. రుణం తిరిగి చెల్లించడానికి అతడికి మరో మార్గం లేదు. రైతు నుంచి రుణం ఎలా వసూలు చేస్తారు

అభ్యాసము

ZI2TN

I. సరైనా సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. పారిశ్రామిక బ్యాంకు కాని బ్యాంకు ఏది?
   (ఎ) ICICI
   (బి) HSBC
   (సి) SIDBI
   (డి) IDBI
2. స్థానిక ప్రాంతాల బ్యాంకులు దీనిని ప్రోత్సహిస్తుంది.
   (ఎ) గ్రామీణ పొదుపు
   (బి) వ్యాపారాలు పొదుపు
   (సి) పారిశ్రామిక అభివృద్ధి
   (డి)వ్యవసాయాభివృద్ధి
3. విదేశీ బ్యాంకులు తమ కార్యకలాపాలను ఏ సం॥ ప్రారంబించాయి.
   (ఎ) 1978
   (బి) 1979
   (సి) 1980
   (డి) 1981

జవాబులు

1. (b) 2. (a) 3. (c)

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. వాణిజ్య బ్యాంకులు అనగా అర్థం ఏమి?
2. పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకులు అనగానేమి?
3. విదేశీ బ్యాంకు అనగా నేమి?

11th_Commerce_Telugu_Chapter 11.indd 104 22-02-2023 11:23:37

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. స్థానిక ప్రాంతాల బ్యాంకులను గురించి క్లుప్తంగా రాయండి. రెండు ఉదాహరణలు ఇవ్వండి.
2. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల లక్ష్యాలు ఏవి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. విధుల ఆధారంగా వివిధ రకాల బ్యాంకులను వివరించండి. (ఏవేని 5)
2. బ్యాంకుల యొక్క రకాలను యాజమాన్యాల ఆధారంగా వివరించండి.

పరిశీలన గ్రంథాలు

1. నటరాజన్, ఎస్ మరియు పరమేశ్వరన్, ఆర్, 2004 "ఇండియన్ బ్యాంకింగ్", ఎస్. చంద్ అండ్ కంపెనీ లిమిటెడ్, పబ్లికేషన్స్ న్యూఢీల్లీ,
2. ధర్మరాజు. ఈ 2005 "బ్యాంకింగ్ సిద్ధాంతం, లా అండ్ ప్రాక్టీస్", సైటెక్ పబ్లికేషన్స్ చెన్నై.
3. అగర్వాల్ ఓ.పి 2012 "ఆధునిక బ్యాంకింగ్ ఇన్ ఇండియా", 2వ సంచిక హిమాలయా పబ్లిషింగ్ హౌస్, ముంబై.
4. మురళీధరీన్, 2013 ఆధునిక బ్యాంకింగ్ 3వ సంచిక PHI లెర్నింగ్ ప్రయివేట్ లిమిటెడ్ ఢీల్లీ-92

11th_Commerce_Telugu_Chapter 11.indd 105 22-02-2023 11:23:37

యూనిట్ III సేవా వ్యాపారం - I

అధ్యాయం
12

వాణిజ్య బ్యాంకుల విధులు
(FUNCTIONS OF COMMERCIAL BANKS)

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

1. వాణిజ్య బ్యాంకుల యొక్క ప్రాథమిక మరియు ద్వితీయ విధులను అర్థం చేసుకోవడం.
2. వైవిధ్యభరితమైన బ్యాంకింగ్ సేవలను వివరించడం
3. డెబిట్, క్రెడిట్ మరియు స్మార్ట్ కార్డుల యొక్క ఉపయోగాలను వివరించడం.

వాణిజ్య బ్యాంకుల విధులు
(Functions of Commercial Banks)

వాణిజ్య బ్యాంకులు అనేక విలువైన సేవలను అందిస్తాయి. వాణిజ్య బ్యాంకుల యొక్క ముఖ్యమైన విధులను దిగువ చార్టు సాయంతో వివరించవచ్చు.

12.01 ప్రాథమిక విధులు
(Primary Funtions)

వాణిజ్య బ్యాంకుల యొక్క ప్రాథమిక విధులు మూడు రకాలు అవి:

I. డిపాజిట్లను స్వీకరించడం

II. రుణాలు మరియు అడ్వాన్సులు మంజురు చేయడం

III.పరపతి కల్పించడం

I. డిపాజిట్లు స్వీకరించడం
(Accepting Deposits)

వాణిజ్య బ్యాంకులు అందించే ప్రాథమిక డిపాజిట్ ఖాతాలు దిగువ జాబితా చేయబడ్డాయి. ఈ రోజుల్లో బ్యాంకులు ఈ డిపాజిట్ ఖాతాలకు సదుపాయాలను సమకుర్చడం ద్వారా ఖాతాదారులను ఆకర్షించడానికి ఒకదానితో మరోకటి పోటిపడవచ్చు. విస్తృతంగా డిపాజిట్ ఖాతాలను డిమాండ్ డిపాజిట్లు మరియు టైమ్ డిపాజిట్లగా వర్గీకరించవచ్చు.

ఎ. డిమాండ్ డిపాజిట్లు
(Demand Deposits)

ఈ డిపాజిట్లు డిమాండు పై ఏ రోజు అయినా తిరిగి చెల్లిస్తారు. ఇందులో పొదుపు డిపాజిట్లు మరియు కరెంట్ డిపాజిట్లు ఉన్నాయి.

1. పొదుపు డిపాజిట్లు (Savings Deposits)

సాదారణ ప్రజలు తమ పొదుపును ఈ ఖాతాలో డిపాజిట్ చేస్తారు. ఈ ఖాతాను ఒక వ్యక్తి పేరుతో లేదా ఒకటి కంటే ఎక్కువ మంది పేర్లతో ప్రారంభించవచ్చు. సెక్షన్ 25 ప్రకారం కంపెనీలు కూడా పొదుపు ఖాతాలను ప్రారంభించవచ్చు. వ్యాపార సంస్థలు పొదుపు ఖాతాను తెరవడానికి అనుమతించరు. ఈ డిపాజిట్లపై అనుమతించిన వడ్డీ రేటు స్థిర (సిక్విడ్) డిపాజిట్ల కంటే తక్కువగా ఉంటుంది. మొత్తం నిల్వ మరియు ఖాతాలో ఉంచిన రోజులు సంఖ్య ఆధారంగా వడ్డీ చెల్లించబడుతుంది. బ్యాంకు చెక్ బుక్ ATM (Automated Teller Machine) కార్డు మొదలైన సదుపాయలను కల్పిస్తుంది. ఇతర బ్యాంకు ATM నుంచి మాత్రమే ATM కార్డు విత్‌డ్రాల సంఖ్య పరిమితి ఉంటుంది. ఈ డిపాజిట్ ఖాతాలో కనీస నిల్వలను ఉంచాలి. లేనిచో జరిమానా వడ్డీ వసూలు చేస్తారు. పరిమితి కన్నా ఎక్కువ సంఖ్య గల (20 లేదా 60) లీపులు గల చెక్ బుక్ పీజులో లభ్యం అవుతుంది. నామినేషన్ నమోదుచేసుకోవచ్చు. వేతన ఖాతా అనేది వేతన ఉద్యోగులకు అందించే ఒక రకమైన పొదుపు ఖాతా

11th_Commerce_Telugu_Chapter 12.indd 106 22-02-2023 12:41:23

దీనిలో శూన్య నిల్వను అనుమతించబడుతుంది. కొన్ని బ్యాంకులు ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయాన్ని అందిస్తాయి. దీర్ఘకాలం పాటు నిష్క్రియంగా ఉన్న ఖాతా నిష్క్రియ ఖాతాగా మారుతుంది.

2. కరెంట్ డిపాజిట్లు (Current Deposits)

ఈ ఖాతా వ్యాపార సంస్థలకు అనుకూలంగా ఉంటుంది. వ్యక్తులు కూడా ఈ ఖాతాను తెరవచ్చు. ఈ ఖాతాలో ఎక్కువ కనీస నిల్వను ఉంచాలి. ఒకవేళ జరిమానా విధించినట్లయితే వడ్డీ వసూలు చేయబడుతుంది. ఈ ఖాతాలోని నిల్వలకు ఎలాంటి వడ్డీని చెల్లించరు. ఈ ఖాతా పై బ్యాంకులు బ్యాంకు చార్జీలను వసులు చేయవచ్చు. కరెంట్ ఖాతాదారులకు ఓవర్ డ్రాఫ్ట్ (స్వల్పకొరిక అసురక్షిత రుణం) సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఈ ఖాతా నుంచి చెక్కులు లేదా విత్‌డ్రాలు మరియు డిపాజిట్ పై ఎలాంటి పరిమితులు లేవు. కరెంట్ ఖాతాదారుల పరిమిత సామర్థ్యాన్ని బ్యాంకులు మధ్య పంచుకోబడుతుంది.

బి. కాల అవది డిపాజిట్లు (Time Deposits)

వీటితో స్థిర డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు ఉంటాయి. ఇవి ఒక నిర్ణిత కాలము తరువాత మరల చెల్లించుబడుతుంది.

1. స్థిర డిపాజిట్లు (Fixed Deposits-FD)

నిర్ధిష్ట మొత్తాన్ని నిర్ధిష్ట వడ్డీరేటు కొరకు నిర్ధిష్ట కాలావది వరకు డిపాజిట్ చేయబడుతుంది. డిపాజిట్టుదారునికి FDR (ఫిక్సిడ్ డిపాజిట్ రసీదు) ఇవ్వబడుతుంది. పొదపు ఖాతా కంటే వడ్డీ ఎక్కువగా ఉంటుంది. పరిపక్వత తేదినాడు అసలుతో పాటుగా వడ్డీ చెల్లించబడుతుంది. ఖాతాదారుడు FDR డిపాజిట్లపై రుణాన్ని పొందవచ్చు. పరిపక్వత ముందే నగదు ఉపసంహరణ అవసరమైనచో పీనల్ చార్జీలు చెల్లించవలసివుంటుంది మరియు దీనిపై ఎలాంటి వడ్డీ వుండదు. పాక్షిక ఉపసంహరణ కూడా అనుమతించబడును. స్థిర డిపాజిట్ కాలము నెల నుంచి 10 సంవత్సరాలు వరకు ఉండవచ్చు. FD ని టర్మ్ డిపాజిట్ అని కూడా అంటారు.

2. రికరింగ్ డిపాజిట్లు (Recurring Deposits-RD)

ప్రతి నెలా ఒక సంవత్సరం లేదా ఐదు సంవత్సరాలు లేదా అంగీకరించిన కాలానికి కొంత మొత్తాన్ని ఖాతాలో జమా చేయబడుతుంది. వడ్డీ రేటు పొదుపు డిపాజిట్లు కంటే ఎక్కువగా ఉంటుంది మరియు స్థిర డిపాజిట్లకు సమానంగా ఉంటుంది. కాల అవది చివరిలో డిపాజిట్ చేయబడ్డ మొత్తాలతో పాటుగా వడ్డీని ఖాతాదారులకు

మి వినియోగదారుల (KYC) నిబంధనలను తెలుసుకోంది

KYC అంటే మీ వినియోగదారులను తెలుసుకోండి. ఖాతాదారుల గుర్తింపు మరియు చిరునామాకు సంబందించిన సమాచారం తెలుసుకోవడం సాదారణ నియమం. ఈ నిబంధన వలన బ్యాంకు సేవలు దుర్వినియోగం కాకుండా చూస్తామని హామి ఇస్తుంది. ఖాతాలు ప్రారంభించినపుడు KYC ప్రక్రియ పూర్తి చేయాలి. ఈ వివరాలను ఎప్పటికప్పుడు సమీకరించాలి. బ్యాంకు ఖాతా ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తి ఇటీవల చిత్రపటంతో పాటు గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువు సమర్పించాలి.

ఆరు పత్రాలను గుర్తింపు రుజువు కోసం భారత ప్రభుత్వం అధికారికంగా చెల్లుబాటు అయ్యే పత్రాలు (OVD) లు గా గుర్తింపబడింది. అవి పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్లు గుర్తింపు కొరకు పాస్ కార్డు UIDAI జారి చేసిన ఆధార్ కార్డు NREGA జాబ్ కార్డు ఈ పత్రాలలో ఏదైన ఒకదానిని గుర్తింపు రుజువుగా వ్యక్తి సమర్పించాలి. ఒకవేళ అటువుంటి పత్రములో అతడి/ఆమె చిరునామా వివరాలు ఉన్నట్లయితే అప్పుడు అది చిరునామా రుజువు గా ఆమెదించబడుతుంది. ఒకవేళ లేనట్లయితే చిరునామా వివరాలున్న మరో అధికారంగా చెల్లుబాటు అయ్యే పత్రాన్ని సమర్పించాలి.

11th_Commerce_Telugu_Chapter 12.indd 107 22-02-2023 12:41:23

తిరిగి చెల్లించబడుతుంది. ముందుగా డిపాజిట్ రద్దు చేసినచో కొంత ఫీజు లేదా డిస్కౌంట్‌లో అనుమతించబడుతుంది. నిల్వ ఆధాయం ఉన్న వ్యక్తులు పొదుపు చేయడము ద్వారా ఏకమొత్తం పొందడం ఆదర్శవంతమైనది. ఏ సంస్థ అయినా RD ఖాతా చేరవచ్చు. మైనర్లు లేదా విద్యార్థులు కూడా ఈ ఖాతాను తెరవచ్చు. ఈ డిపాజిట్లపై రుణం కూడా కొన్ని బ్యాంకులు అందిస్తున్నవి.

II. రుణాలు మరియు అడ్వాన్సులు మంజూరు చేయడం (Granting Loans and Advances)

వడ్డీ అర్జించడానికి డబ్బును అప్పుగా ఇవ్వడం వాణిజ్య బ్యాంకుల యొక్క రెండో ప్రధాన విధి బ్యాంకులు వడ్డీతో పాటు తిరిగి చెల్లించే రుణాలకు నిర్ధిష్ట మొత్తాన్ని అందిస్తాయి. డిమాండ్ ఉన్నప్పుడల్లా రుణాలను తిరిగి చెల్లించవచ్చు. వ్యాపార సముదాయములకు స్వల్పకాల (ఒక సంవత్సరం లోపు) రుణ సదుపాయం కల్పించబడుతుంది. అయితే రెండు పదాలు పరస్పరం వాడుతారు.

ఎ. అడ్వాన్స్‌లు (Advances)

1. ఓవర్ డ్రాఫ్ట్ (Overdraft)

ఇది ఎక్కువగా కరెంట్ ఖాతా దారులైన వ్యాపారస్థుల అటువంటి ఖాతాదారులకు కలిగించిన ఒక పరిపతి సదుపాయం. ఇది బ్యాంకర్లు మరియు పరతి ముఖ్యమైన ఖాతాదారుల మధ్య కుదిరిన ఒక ఏర్పాటు. అటువంటి ఖాతాదారులు సాదారణంగా 3 నెలల కాలానికి నిర్ధిష్ట మొత్తం వరకు ఓవర్ (డా చేయడానికి అనుమతించబడుతుంది. (ఖాతాలో నిల్వ డబ్బు లేనప్పుడు) దీనిని తదుపరి కాలం పాటు డ్రాఫ్టగా పొడిగించవచ్చు. ఉపసంహారణ చేయబడ్డ మొత్తం పై మాత్రమే వడ్డీ వసూలు చేయబడుతుంది. ఇది ఒక అసురక్షితమైన పరపతి ఆర్థిక పరికరాల భద్రత పై సురక్షిత ఓవర్ డ్రాఫ్ట్ ను కూడా కొన్ని బ్యాంకులు అందిస్తున్నాయి. డిమాండ్ మేరకు ఇది తిరిగి చెల్లించబడుతుంది.

2. నగదు పరిపతి (Cash Credit)

ఇది ఒక సురక్షితమైన పరిపతి సదుపాయం సామాన్యముగా వ్యాపార సంస్థలకు ఇవ్వబడుతుంది. చేతిలో ఉన్న సరకులు, ముడిపదార్థాలు, ఇతర స్థిర ఆస్తులు మొదలైనవి తాకట్టులో దీనిని అందిస్తారు. కొంత కాలానికి కొంత మొత్తాన్ని అప్పుగా అనుమతిస్తారు. మొత్తం పరపతి సౌలభ్యము పై కాకుండా ఉపసంహరణ చేయబడ్డ వాస్తవ మొత్తంపై వడ్డీ చెల్లించబడుతుంది. డిమాండ్ మేరకు ఇది తిరిగి చెల్లించబడుతుంది.

3. బిల్లుల డిస్కౌంట్ (Discounting of Bills)

వ్యాపార వినియోగదారులు యొక్క వాణిజ్య బిల్లులను డిస్కౌంట్ చేయడానికి బిల్లు మార్పిడి మరియు డబ్బును అందించడం కొరకు బ్యాంకులను సంప్రదిస్తారు. ఇది ఒక స్వల్పకాలిక పరపతి సాదనము. బిల్లులో పేర్కొన్న కాలానికి బ్యాంకులు డిస్కౌంట్ (వడ్డీ) ను మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని వ్యాపారులకు ఇస్తుంది. ఒకవేళ బిల్లు అనాదరణకు గురైతే బ్యాంకు ఖాతాదారుని నుండి మొత్తాన్ని పొందవచ్చు. ఇది ఒక అసురక్షితమైన పరపతి రకం.

బి. రుణాలు (Loans)

వ్యాపార సంస్థలు అర్హత కలిగి అనుసంగీకాలకు వాణిజ్య బ్యాంకులు స్వల్పకాలిక మరియు మధ్యకాలిక రుణాలను అందిస్తుంది. ఇది ఒక నిర్ధిష్ట కాలానికి అప్పు గా తీసుకున్న నిర్ధిష్ట మొత్తం రుణంపై పూర్తి వడ్డీ చెల్లించబడుతుంది. ఈ రోజుల్లో ప్రతి బ్యాంకు కూడా ఆధాయాన్ని పొందడానికి. మరిన్ని మార్గాలను అన్వేషించడం కొరకు రుణాలను కొనసాగిస్తున్నది. సాధారణంగా వాణిజ్య బ్యాంకులు ఈ క్రింది రుణాలను అందిస్తాయి.

1. గృహ రుణం (Housing Loan)

రుణగ్రహిత నెలవారీ ఆధాయం ఆధారంగా ఇంటి యొక్క హక్కు పత్రములను కోలట్రల్ సెక్యూరిటీగా తీసుకొని బ్యాంకులు మధ్యంతర మరియు దీర్ఘకాలిక రుణాలను ఇస్తుంది. ఖాతాదారుడు రుణాన్ని సమాన నెలవారి వాయిదాల్లో EMI తిరిగి చెల్లించవచ్చు. EMI లో అసలు మరియు వడ్డీ ఉంటుంది. ఏక మొత్తంగా పూర్తిగా చెల్లెంచలేని మధ్యతరగతి వేతన ఉద్యోగులకు ఇది వరప్రసాదము లాంటింది.

11th_Commerce_Telugu_Chapter 12.indd 108 22-02-2023 12:41:23

2. వినియోగదారుల రుణాలు (Consumer Loan)

వినియోగదారుల మన్నికైన రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండిషనర్, ల్యాప్ టాప్, వాషింగ్ మిషన్, టెలివిజన్ వంటి వాటిని బ్యాంకులు నుంచి వినియోగదారులు రుణాలతో కనుగోలు చేయవచ్చు. కనుగోలు చేయబడ్డ వస్తువు తాకట్ట చేయబడుతుంది. (రుణగ్రహిత) వద చరాస్థి ఉంటే సురక్షిత పరపతి ఏర్పాటు అనేది వినియోగదారుని రుణ మొత్తానికి భద్రతగా ఉంటుంది. వినియోగదారుడు నిర్ధిష్ట కాలానికి సమాన నెల వారీ వాయుదాల్లో చెల్లిస్తాడు.

3. వాహన రుణం (Vehicle Loan)

ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు మరియు ఇతన వాహనాలను బ్యాంకులనుంచి వాహవ రుణాలుగా వ్యక్తులు మరియు సంస్థలు పొంది కొనుగోలు చేయవచ్చు. పూర్తి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించేవరకు వాహనాలు బ్యాంకు ఆధీనములో నుండును. వాహనాలు రెజిస్ట్రేషన్ పుస్తకం బ్యాంకు వద్ద డిపాజిట్ చేయబడుతుంది. మరియు రుణము మొత్తం పూర్తిగా చెల్లించిన తరువాత దానిని వినియోగదారులకు అప్పగించడం జరుగుతుంది.

4. విద్యా రుణం (Educational Loan)

పట్టభద్రులు పోస్ట్ గ్రా డ్యుమేట్ లేదా వ్యత్తి పరమైన కోర్సులు చేయడం కొరకు విద్యార్థులకు బ్యాంకులు రుణం అందిస్తాయి. విద్యా పీజులు ప్రతి సంవత్సరం చెల్లించేందుకు రుణం తీసుకోవచ్చు. ఉద్యోగం వచ్చినతర్వాత రుణాన్ని తిరిగి చెల్లించాలి. రుణ మొత్తం చెల్లింపు మొదటి తేది నుంచి వడ్డీ వసూలు చేయబడుతుంది.

5. నగల పై రుణం (Jewel Loan)

ఖాతాదారులు తమ ఆభారణాలను తాకట్టు పెట్టి బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చు. మార్జిన్ (ప్రతి గ్రాము యొక్క విలువ శాతం) అనేది RBI ద్వార నిర్ణయించబడుతుంది. ప్రతి నెల వడ్డీ చెల్లించాలి లేదంటె వడ్డీ పై వడ్డీ వసూలు చేస్తారు. 12 నెలల్లోగా వినియోగాదారుల ఖాతా వియోచనం చేసుకోవచ్చు. లేదా మరలా తాకట్టు పెట్టవచ్చు తమ ఒకాయిలు తిరిగి రాబట్టుకునేందుకు నగలను జప్తు చేసిన తరువాత బ్యాంకులు వేలంలో విక్రయించిన ఆభరణాలను తిరిగి వాపస్సు ఇవ్వరు.

III. పరపతిని స్పష్టించడం (Creation of Credit)

RBI జారీ చేసే కరెన్సీలకంటె వాణిజ్య బ్యాంకులు సృష్టించిన చలమణిలో వుండే ద్రవ్యం మన దేశం యొక్క ఆర్థిక కార్యాకలాపాలను చాలా వరకు ప్రభావితం చేస్తాయి. వాణిజ్య బ్యాంకుల క్రెడిట్ కరెన్సీ చాల ఎక్కువగా ఉండును. ఇవన్నీ RBI సలహాల మేరకు వాణిజ్య బ్యాంకుల ద్వారా ఆములు చేస్తారు.

(2011 గుణాంకాలను అనుసరించి అన్ని భారతీయ వాణిజ్య బ్యాంకులు సృష్టించిన పరిపతి GDP లో 75.1% ఇది 233.3% చైనాలో 145.5% జపాన్ లో 340.9% గా ఉంది.)

12.02 ద్వితీయ విధులు (Secondary Functions)

మూల లేదా ప్రాథమిక విధులే కాకుండా వాణిజ్య బ్యాంకులు వివిధ ఇతర సేవలను కూడా అందిస్తున్నాయి. వీటిని ద్వితియ విధులు అని అంటారు. ఈ సేవలను ఏజెన్సీ సేవలు మరియు సాధారణ వినియోగా సేవలుగా విసృతముగా వర్గీకరించవచ్చును.

I. ఏజెన్సి విధులు (Agency Functions)

బ్యాంకులు ఖాతాదారులకు ఏజెంట్లుగా కొన్ని సేవలను అందిస్తాయి. వీటిని ఏజెన్సీ విధులు అని అంటారు. ఇవి దిగువన పేర్కొన్నవిధంగా ఉంటాయి.

1. నిదుల బదిలీ (Transfer of Funds)

బ్యాంకులు డిమాండ్ డ్రాఫ్ట్లు, బ్యాంకర్ల చెక్కులు ప్రయాణికుల చెక్కులు మొదలైన వాటిని జారీ చేస్తాయి. మరియు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నిధులను ఒదిలీ చేయడానికి సహాయపడతాయి. ఖాతాదారులు నగదు

11th_Commerce_Telugu_Chapter 12.indd 109 22-02-2023 12:41:23

తేసుకెళ్ళాల్సిన అవసరం లేకుండా వారు బ్యాంకు ద్వారా జారి చేయబడ్డ డ్రాఫ్ట్‌ని తీసుకొన్న సంస్థకు సిపారస్సు చేయవచ్చు. ఈ సేవ కోసం బ్యాంకులు తక్కువ కమిషన్ వసూలు చేస్తారు.

2. ప్రీమియంలు, అద్దె మొదలైనా వాటిని నియమానుసారంగా చెల్లించడం (Periodic Payment of Premiums, Rent, etc.)

ఖాతాదారుల నుంచి ఆదేశాలు వచ్చిన తరువాత, బ్యాంకులు నెల వారిగా బీమా ప్రీమియం , అద్దె, టెలిఫోన్ బిల్లు మొదలైన వాటిని వినియోగదారుల ఖాతాలు నుంచి చెల్లించవచ్చు. ప్రస్తుతం బ్యాంకులు అందించే ఎలక్ట్రానిక్ సిస్టమ్ (ECS) సదుపాయం ద్వారా ఈ చెల్లింపులు జరుగుతున్నాయి.

3. చెక్కుల సేకరణ మరియు చెల్లింపు (Collection and Payment of Cheques)

ఖాతాదారుల తరుపున బ్యాంకు ఇతర బ్యాంకుల నుంచి ఖాతాదారుల ఖాతాల్లో జమ చేసిన చెక్కులను సేకరించి ఖాతాదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తుంది. అదేవిధంగా ఖాతాదారుల ద్వారా జారీ చేయబడ్డ చెక్కులు గౌరవించబడుతాయి మరియు ఖాతాదారుల ఆదేశించిన విధంగా చెల్లించబడతాయి.

చెక్కు నిర్వచనం: అన్యాక్రాంత యోగ్యతా పత్రాల చట్టం 1881 ప్రకారం చెక్కు అనేది డిమాండ్ పై చెల్లించబడే ఒక నిర్ధిష్ట బ్యాంకు పై వ్రాయ బడిన మారకపు బిల్లు.

చెక్ క్రాసింగ్: చెక్కు ఎడమచేతి పై భాగములో రెండు సమాంతర రేఖలను గీయాలి. కౌంటర్ ద్వారా డబ్బు చెల్లించబడదని, బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే చెల్లించబడునని ఇది సూచిస్తుంది.

4. ఎక్సిక్యూటివులు, ధర్మకర్తలు మరియు అటార్నీలుగా వ్యవహరించడం (Acting as Executors, Trustees and Attorneys)

బ్యాంకులు ఖాతాదారుల యొక్క సంకల్పములను అమలు చేసే విధంగా వ్యవహరిస్తాయి మరియు వారి మరణానంతరం వారి సంకల్పాన్ని అమలు చేస్తుంది. ధర్మ కర్తాగా (ట్రస్టి) బ్యాంకు ఖాతాదారుల యొక్క నిదులపై శ్రద్ద వహిస్తుంది. ఖాతాదారులకు న్యాయవాది హోదాలో ఖాతాదారుల యొక్క సొత్తు బదిలి ఒప్పందంపై బ్యాంకర్ సంతకం చేస్తాడు.

5. వాటా మార్కెట్ లావాదేవీలను నిర్వహించడం (Conduct Share Market Transactions)

డిపాజిటరి పార్టిసిపెంట్ లో డిమ్యుట్ ఖాతాను ప్రారంభించాల్సి ఉంటుంది మరియు ఆ ఖాతాను వినియోగదారుల ద్వారా పొదుపు బ్యాంకు ఖాతాలో అనుసందానం చేయాలి. తరువాత ఖాతాదారుడు తన తరపున ఆన్‌లైన్ లో సెక్యూరిటీలను కొనుగోలు లేదా అమ్మకాలను నిర్వహించమని బ్యాంకును కోరవచ్చు.

6. ఆధాయపు పన్ను రిటర్న్ తయారీ (Preparation of Income Tax Return)

బ్యాంకులు ఖాతాదారుల తరపున వార్షిక ఆధాయపు పన్ను రిటర్న్ ను సిద్దం చేసి వారికి ఆధాయపు పన్ను సంబంధిత సలహాలను అందిస్తాయి.

7. విదేశీ మారక ద్రవ్య వ్యవహారము (Dealing in Foreign Exchange)

బ్యాంకులు ఖాతాదారుల తరపున విదేశీ కరెన్సీలను కనుగోలు మరియు విక్రమం చేస్తాయి.

8. కరస్పాండెంట్ గా (ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే వ్యక్తి గా) వ్యవహరించడం (Acting as Correspondent)

బ్యాంకులు ఖాతాదారులకు కరస్పాండెంట్ గా వ్యవహరించి, ప్రమాణ టికెట్, పాస్ పోర్ట్ తదితరాలు అందిస్తాయి.

II. సాధారణ ప్రయోజన విధులు (General utility functions)

ప్రాధమిక, ద్వితీయ ఏజెన్సి విధులతో పాటు, వాణిజ్య బ్యాంకులు ఖాతాదారుల సాదారణ సంక్షేమం కోసం కొన్ని సేవలను అందిస్తున్నాయి. వీటిని సాధారణ ప్రయోజన సేవలు అని అంటారు. అవి ఈ విధంగా ఉన్నాయి.

11th_Commerce_Telugu_Chapter 12.indd 110 22-02-2023 12:41:23

1. డిమాండ్ డ్రాఫ్ట్ లు మరియు బ్యాంకర్స్ చెక్కులు జారీ (Issue of demand drafts and bankers' cheques)

ప్రజలకు మరియు ఖాతాదారులకు కూడా జారీ చేస్తుంది. డబ్బు పంపడానికి బదులుగా విద్యా ఫీజులు మొదలైన వాటి కొరకు వీటిని జతచేయవచ్చు.

2. ఖాతాదారుల తరపున బిల్లు మార్పు ఆమోదించడం (Accepting Bills of Exchange on behalf of Customers)

బ్యాంకులు ఖాతాదారుల తరపున బిల్లులను ఆమోదించి, విదేశీ ఎగుమతిదారునికి చెల్లింపులు చేస్తాయి. ఆ తరువాత బ్యాంకులు ఖాతాదారుల నుండి వసూలు చేసుకొంటుంది.

3. భద్రత లాకర్లు (Safety lockers)

విలువైన పత్రాలు, ఆభరణాలు మొదలగు వాటిని అద్దెతో బ్యాంకు ద్వారా ఇచ్చిన భద్రత లాకర్లలో తమ విలువైన వాటిని భద్రంగా ఉంచుకోవచ్చు. ఈ లాల్ట్ రూమ్ ని ' బద్రత గది' అని పిలుస్తారు.

4. పరపతి లేఖలు (Letters of credit)

ఈ పత్రం దిగుమతి చేసుకున్న సరకుల చెల్లింపులకు హామిని ఎగుమతి చేయు ఖాతాదారులు దిగుమతి చేయడం కొరకు బ్యాంకు ద్వారా హామి (గ్యారింటీ) ఇవ్వబడుతుంది. అంతర్జాతీయ వాణిజ్యంలో ఇది చాలా ముఖ్యమైన పత్రం

5. ప్రయాణికుల చెక్కులు (Travellers cheques)

భారతదేశంలో లేదా విదేశాల్లో ప్రమాణ సమయంలో ఖాతాదారులు నగదు తీసుకెళ్ళవలసిన అవసరం లేదు. చెక్కులో డినామినేషన్ మరియు పదాలు ముద్రించబడును. ఇది దుకాణాలు, హోటళ్ళు, ట్రావెల్ ఎజెన్సిలు మొదలైన వాటిలో డబ్బుగా ఆమోదించబడుతుంది.

6. బహుమతి చెక్కులు (Gift cheques)

డినామినేషన్ ముద్రణ చెక్కులు ఆకర్షణీయమైన రూపకల్పనలో లభ్యం అవుతాయి. తద్వారా వివాహ, పుట్టిన రోజువిందులు మొదలైన సమయంలో దీనిని బహుమతిగా ఇవ్వవచ్చు.

7. సిఫార్సు సేవలు (Reference service)

వ్యాపార సంస్థలు తమ బ్యాంకు పేరును వాణిజ్య సంబంధాలను ఏర్పరచుకోవాలనే కోత్త వ్యాపార సంస్థకు సిపార్సు చేయవచ్చు. బ్యాంకులు తమ ఖాతాదారుల ఆర్థిక హోదాకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చేందుకు బ్యాంకు సముఖంగా వ్యవహరిస్తాయి.

12.03 వైవిధ్యభరితమైన బ్యాంకింగ్ విధులు (Diversified Banking Functions)

బ్యాంకింగ్ రంగంలో పోటీవలన వాటి లాభాలు తగ్గుతాయి. అందువల్ల వాణిజ్య బ్యాంకులు కొత్త మరియు వైవిద్య భరితమైన ఆర్థిక సేవలను గుర్తించడం మరియు అందించడం ప్రారంభించాయి. ఇవి కేవలం బ్యాంకింగ్ సేవలే కాకుండా ఇతర ఆర్థిక సేవలను అందించడం వలన విశ్వవ్యాప్త బ్యాంకింగ్ అని కూడా అంటారు. అటువంటి సేవలు దిగువ పేర్కొన్నవిదంగా ఉంటాయి.

1. బ్యాంక్ అస్యూరెన్స్ (Bank Assurance)

వివిద బీమా కంపెనీలతో కలిసి బ్యాంకు బీమా పాలసీలు లేదా ఇతర సేవలను కొనసాగిస్తాయి. RBI నిభందనలకు అనుగుణముగా బ్యాంకులు ఇన్సూరెన్స్ రెగ్యూటరి అండ్ డెవలప్‌మెంట్ అథారిటి ఆప్ ఇండియా (IRDA) నిబంధనలను అనుసరించాలి. కార్పొరేషన్ ఆప్ ఇండియాతో అనుసంధానమైనవి. భీమా సేవలను (ఉత్పత్తులను) విక్రయించడానికి ఒక ప్రైంచ్ కంపెనీ. BNP పరిభాస్ కార్డిష్ తో SBI చేతులు కలిపింది.

2. మర్చెంట్ బ్యాంకింగ్ (Merchant Banking)

మర్చెంట్ బ్యాంకులు నిత్య బ్యాంకింగ్ సేవలను అందించవు. ఒక వాణిజ్య బ్యాంకు లేదా దాని అనుబంధ మర్చెంట్ ఒక కంపెనిని ప్రారంభించడానికి అవసరమైప ప్రాజెక్ట్ కౌన్సింగ్ మరియు అండర్ రైటింగ్ వంటి సేవలను అందించవచ్చు. దీనిని మర్చెంట్ బ్యాంకింగ్ అని అంటారు. ఇవి ఎక్కువగా స్టాక్ మార్కెంట్ సంబంధిత

11th_Commerce_Telugu_Chapter 12.indd 111 22-02-2023 12:41:23

సేవలైయుండును. మర్చెంట్ బ్యాంకులు స్టాక్ ఎక్సేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (SEBI) నిబంధల ద్వారా కూడా నియంత్రితమై ఉంటాయి.

3. చిల్లర బ్యాంకింగ్ లేదా వ్యక్తిగత బ్యాంకింగ్ (Retail Banking (Personal Banking))

ఇది ఎక్కువ సంఖ్యలో వ్యక్తిగతముగా చివరి ఖాతాదారులను చేరుకొనే మార్కెట్ బ్యాంక్యింగ్ అని చెప్పవచ్చు. డిపాజిట్లను ఆమోదించడమే కాకుండా వారి సేవల్లో వ్యక్తిగత రుణాలు, వాహన రుణాలు, వినియోగదారల మన్నికైన రుణాలు, ఈక్విటి వాటాలపై రుణాలు, డెబిట్ మరియు క్రిడిట్ కార్టుల తాకట్టు మొదలైన సేవలు వుంటాయి.

4. హౌసింగ్ ఫైనాన్స్ (Housing Finance)

భూమి మరియు భవనాల యొక్క ఆస్తులు సెక్యురిటిలో గృహవసతి ఆర్థిక సహాయం అందించబడుతుంది. SBI బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి పలు బ్యాంకులు హౌసింగ్ ఫైనాన్స్ అనుబంధ సంస్థలను ఏర్పాటు చేశాయి.

5. పరస్పర నిధులు (Mutual Fund)

ఇది పెట్టుబడి మార్కెట్ మరియు ద్రవ్య వైవిద్య భరితమైన పోర్ట్ పోలియొ సెక్యూరీటిలో సమిష్టి పెట్టుబడి కోసం పెట్టుబడి దారుల పొదుపును సమీకరించే ఒక ఆర్థిక మధ్యవర్తి SBI ఇండియన్ బ్యాంకులు కూడ వీటిని ఏర్పాటు చేసాయి.

6. వెంచర్ క్యాపిటల్ ఫండ్ (Venture Capital Fund)

వెంచర్ క్యాపిటల్ పండ్ చిన్న రిజిస్టర్ కాని ప్రమాదములేనివి. నూతన మరియు చిన్న ప్రయివేటు వ్యాపారాలకు మరియు ముఖ్యంగా వ్యాపార ప్రారంభ వాటా మూలధనమును అందిస్తుంది. SBI కెనరా బ్యాంక్ వంటి పలు వాణిజ్య బ్యాంకులు వెచర్ క్యాపిటల్ ఫండ్ అనుబంధ సంస్థలు ఏర్పాటు చేశాయి.

7. ఫ్యాక్టరింగ్ (Factoring)

ఫ్యాక్టరింగ్ అనేది ఆర్థిక సహాయం మధ్యవర్తి (ఫ్యాక్టర్) మరియు వ్యాపార సంస్థ (క్లయింట్) మధ్య నిరంతర ఏర్పాటు: తద్వారా ఫ్యాక్టర్ సంస్థ (క్లయింటి) యొక్క ఖాతాలను కనుగోలు చేస్తుంది. SBI కెనరా బ్యాంక్ వంటి బ్యాంకులు అనుబంధ సంస్థలు ఏర్పాటు చేసి ఫ్యాక్టరింగ్ సేవలు అందిస్తున్నారు.

12.04 ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ విధులు (Electronic Banking Functions)

ఇది ఖర్చు మరియు సమయాన్ని తగ్గిస్తుంది మరియు ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలను సౌకర్యవంతంగా మారుస్తుంది. ఇది ఇంటర్నెట్ ద్వారా కొనసాగింపబడుతుంది. ఈ సేవా డ్రాప్ట్‌లు చెక్కులు మరియు ఇతర కాగిత ఆధారిత నిదుల బదిలికి ప్రత్యామ్నాయమైనది.

1. NEFT నేషనల్ ఎలాక్ట్రానిక్ పండ్స్ ట్రాన్స్ ఫర్ (NEFT - National Electronic Funds Transfer)

దీనిని 2005 లో RBI ప్రారంభించింది. ఈ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్ ఫర్ సిస్టమ్ ద్వారా భారతదేశం అంతటా నిర్ధిష్ట సమయంలో బ్యాంకు విభాగాల్లో పూర్తి చేయబడుతాయి. NEFT ద్వారా బ్యాంకు విభాగాలతో ఖాతాలను నిర్వహించే వ్యక్తులు మరియు సంస్థలు NEFT ని ఉపయోగించడానికి అర్హత కలిగి ఉంటాయి. రియల్ టైమ్ ఆధారంగా లావాదేవిలు జరగవు. ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు ప్రతీ అరగంటకు ఒకసారి రోజుకు 23 సెటీల్ మెంట్లను అనుమతిస్తారు. ఆదివారం మరియు బ్యాంకు సెలవు దినాల్లో NEFT బదిలీలు అనుమతించరు. NEFT మరియు RTGS లు రెండూ కూడా IFSC (ఇండియన్ ఫినాన్షియల్ సిస్టమ్ కోడ్) 11 అంకెల ఆల్ఫా న్యూమరిక్ కోడ్‌ని బ్యాంకు విభాగాన్ని గుర్తించడం కొరకు ఉపయోగిస్తారు. IDRBT (ఇన్స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రిసెర్చ్ ఆప్ బ్యాంకింగ్ టెక్నాలజి) హైదరాబాద్ ద్వారా అందించబడుతుంది.

2. RTGS రియల్ టైమ్ (గాస్ సెటిల్ మెంట్ సిస్టమ్ (RTGS - Real Time Gross Settlement Systems)

దీనిని 2013 లో RBI ప్రారంభించింది. లావాదేవీలు రియల్ టైమ్ ప్రాతిపదికపై పూర్తి

11th_Commerce_Telugu_Chapter 12.indd 112 22-02-2023 12:41:23

చేయబడుతాయి.స్థూల సెటిల్ మెంట్ అంటే. ఇతర లావాదేవీలను జోడించకుండానే ఒక బ్యాంకు మరియు మరో బ్యాంకు మధ్య లావాదేవి సెటిల్ చేయబడుతుంది. RTGS సౌకర్యం వారం రోజుల్లో ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు శనివారం మధ్యాహ్నం 2:00 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఒక్కరోజులో RTGS విధానము ద్వారా సుమారు 60 వేల లావాదేవీలు ₹2,700 బిలియన్లు మరియు 10,000 నగరాలు మరియు పట్టణాల్లో ఉన్న 52, 000 బ్యాంకు విభాగాలు RTGS ను ఉపయోగిస్తాయి. RTGS బదిలీలు ఆదివారాలు, బ్యాంకు సెలవుదినాల్లో అనుమతించబడువు. RTGS లావాదేవీలు కనీస పరిమితి 2 లక్షలు

3. ECS ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీసస్ (Electronic Clearing Services-ECS)

ECS ను 1995 లో RBI ప్రారంభించింది. ఇది ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు నిదులు బదిలికి సంబందించిన ఒక ఎలక్ట్రానిక్ విదానం. వేతనం డెవిడెంట్, వడ్డీ , పెన్షన్ మొదలైన వాటిని క్రెడిట్ చేయడానికి ECS ఉపయోగించబడుతుంది. మరియు నెలవారి టెలిపోన్ బిల్లులు విధ్యుత్ బిల్లులు సమాన నెలవాయిదాల (EMI) చెల్లింపులను డెబిట్ చేయడానికి ECS ఉపయోగించబడుతుంది. ఇందుకోసం ఆయా వ్యక్తులు, సంస్థలు కలిగి ఉన్న ఖాతాదారులు కొన్ని పత్రాలను బ్యాంకులకు సమర్పించాలి. బ్యాంకుల మధ్య ECS లావాదేవీలు క్లియరింగ్ హౌణస్ లో నిర్వహించబడే కరెంట్ ఖాతాలో) జమ చేయబడుతాయి.

4. కోర్ బ్యాంకింగ్ సోల్యూషన్స్ (CORE Banking Solutions)

'CORE' అంటే సెంట్రలైజ్ ఆప్‌లైన్ రియల్ టైమ్ ఎక్సెంజ్ అని అర్థం. బ్యాంకు యొక్క సెంట్రలైజ్డ్ సర్వర్ లో బ్యాంకు యొక్క అన్ని విభాగాల యొక్క అన్ని ఖాతాలు వివరాలు లభ్యం అవుతాయి. ఒక వినియోగదారుడు ప్రపంచవ్యాప్తిగా ఉన్న బ్యాంకు యొక్క ఏదైన విభాగం వద్ద చెక్కు ద్వారా డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. అదేవిధంగా ఎవరైనా ఖాతాలోకి డబ్బు డిపాజిట్ చేయవచ్చు. లావాదేవీలు యొక్క వాస్తవ కాలంలో బ్యాంకు యొక్క సెంట్రలైజ్ సర్వర్లో నమోదు చేయబడుతుంది మరియు బ్యాంకు యొక్క అన్ని విభాగాల్లో కూడా చూడవచ్చు. ఈ సదుపాయా కోర్ బ్యాంకింగ్ సోల్యూషన్స్ అని అంటారు.

5. ఇంటర్నెట్ బ్యాంకింగ్ లేదా వర్చువల్ బ్యాంకింగ్ (Internet Banking or Virtual Banking)

ఇంటర్నెట్ బ్యాంకింగ్ అంటే ఇంటర్నెట్ ద్వారా కంప్యూటర్లు మరియు మొబైల్ పోన్ ఉపయోగించి బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహించడం అని అర్థం. దీనిని వినియోగదారులు ఇంటివద్ద లేదా కార్యాలయం లేదా ప్రపంచంలోని ఏ మూలలోనైన మరియు 24 × 7 గంటలు వ్యవహారాలు కొనసాగిస్తారు.

6. మొబైల్ బ్యాంకింగ్ (Mobile Banking)

చాలా వరకు వాణిజ్య బ్యాంకులు స్మార్ట్ పోన్లతో డౌన్ లోడ్ చేసుకునే యాప్స్ కంప్యూటర్ ప్రోగ్రాములను డిజైన్ చేశాయి. ఈ యాప్ ద్వారా స్మార్ట్ పోన్ల లో వినియోగదారుడు తన ఖాతా లావాదేవీలను ఏ చోట నుంచినైన చేసుకోవచ్చు. ఈ సేవను మొబైల్ బ్యాంకింగ్ అంటారు.

7. ఆటోమేటడ్ టెల్లర్ మిషిన్ (ATM) మరియు CDM సదుపాయాలు (Automated Teller Machine (ATM) and CDM Facilities)

ఒక వినియోగదారుడు అతడు / ఆమె బ్యాంకు ఇచ్చిన ATM కార్డును ఉపయోగించి ATM యంత్రము నుంచి ఎప్పుడైనా, భారతదేశాంలో ఎక్కుడైనా డబ్బును ఉపసంహరణ చేసుకోవచ్చు. ATM యంత్రము వినియోగదారుని ఖాతాలలో వున్న బ్యాంకు నిల్వను చూపిస్తుంది. గత లావాదేవీలు యొక్క ఖాతా ప్రతిని అందిస్తుంది. ఇతర బ్యాంకు ATM లో డబ్బు ఉపసంహరణ చేయడం పరిమితం చేయబడుతుంది. నగదు డిపాజిట్ యంత్ర సదుపాయము ద్వారా ప్రజలు అదేవిధంగా ఖాతాదారులు ఎప్పుడైనా ఖాతాలోనికి నగదు డిపాజిట్ చేయడానికి ఎంతో ఉపయోగకరంగా

11th_Commerce_Telugu_Chapter 12.indd 113 22-02-2023 12:41:23

ఉంటుంది. అదేవిధంగా చేక్ డిపాజిట్ యంత్రాలు కూడా ఉంటాయి. వీటి ద్వారా ఎప్పుడైన చెక్ లను అంగీకరించవచ్చు.

8. IMPS తక్షణ చెల్లింపు సేవ (IMPS - Immediate Payment Service)

IMPS ను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2010 సవంబరులో ప్రారంభించింది. IMPS బ్యాంకింగ్ ఖాతాదారులు మరియు ఆమోదించబడ్డ బ్యాంకేతర భాగస్వాముల ద్వారా మొబైల్ ఫోన్ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా నిదులను బదిలి చేయడానికి అనుమతిస్తుంది. దీని లావాదేవీలు రియల్ టైమ్ ఆధారము పై ఉంటాయి. ప్రస్తుత గరిష్ట పరిమితి 2 లక్షలు చిల్లర రంగంలో రియల్ టైమ్ చెల్లింపులు ప్రపంచంలోనే భారత అగ్రగామిగా నిలిచింది.

9. SMS ద్వారా నిదులు బదిలి (Funds Transfer Through SMS)

ఏదైన మొబైల్ ఫోన్ నుంచి నిదులు బదిలి కొరకు 99 అనే నంబరు ఉపయోగిస్తారు. 2014 లో దీన్ని ప్రారంభించారు. భారతదేశంలో ప్రతి వ్యక్తి ఏ మూల నుంచి అయినా బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించవచ్చు.

10. డెబిట్ కార్డులు (Debit Cards)

ATM కార్డును డెబిట్ కార్డు అని కూడా అంటారు. ఈ కార్డు భారతదేశంలో ఎక్కడైన కనుగోలు చేయడానికి మరింత ఉపయోగకరంగా ఉంటుంది. విసా కార్డు మరియు మాస్ట్రో కార్డు సేవలు USA నుండి విసా కార్పోరేషన్ మరియు మాస్టర్ కార్డ్ చేత రెండూ అందించబడుతాయి. రూపే కార్డులు సేవలను నేషనల్ పేమింట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా 2012 మార్చిలో ప్రారంభించింది.



NACH, BBPS, BHIM

2008 లో స్థాపించబడిన నేషనల్ ఆటోమేటడ్ క్లియరింగ్ హౌస్ (NACH) అనేది ఒక బ్యాంకు నుండి మరోక బ్యాంకు ద్వారా అధిక పరిమాణంలో ఎలక్ట్రానిక్ లావాదేవీలను సులభతరం చేయడానికి ఒక వేబ్ ఆధారిత పరిష్కారం. ఇది పునరావృత మరియు కాలానుగున స్వభావం కలిగినది. భ్యాంకులు ఆర్థిక సంస్థలు, కార్పొరేట్లు ప్రభుత్వాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. దేశవ్యాప్తంగా అమలవుతున్న ఒహుళ ECS పద్ధతులను ఏకీకృతం చేయడం మరియు స్థానిక అడ్డంకులను తొలగించడం లక్ష్యంగా ఉన్న ఒక కేంద్రీకృత వ్యవస్థ.

భారత బిల్లు చెల్లింపు వ్యవస్థ అనేది ఆగష్టు 2016 నుంచి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా నిర్వహించబడే రిజర్వు బ్యాంకు సలహా పద్ధతి. ఇది అన్ని బిల్లుల కొరకు ఒకే చెల్లింపు వేదిక ఇది భారతదేశంలో నిశ్చయిత విశ్వసనీయత మరియు లాదాదేవీలు యొక్క భద్రతతో భారతదేశంలోని అన్ని వినియోగదారులకు ఎప్పుడైనా బిల్లు చెల్లింపు సేవలను అందిస్తుంది. భారత ఇంటర్ ఫేస్‌భార్ మని అనేది ఒక యాప్.

ఇది యూనిపైడ్ పెమెంట్స్ ఇంటర్ ఫెస్‌ను (యూపిఐ) ఉపయోగించి బ్యాంకు ఖాతాదారులకు సరళమైన, సులభమైన మరియు వేగవంతమైన చెల్లింపు లావాదేవీలు చేయడానికి అవకాశం కల్పిస్తుంది. బ్యాంకు ఖాతాదారులు బ్యాంకు చెల్లింపులు చేయడం మరియు కేవలం మొబైల్ నెంబర్ లేదా వర్చువల్ చెల్లింపు చిరునామా ఉపయోగించి డబ్బును చెల్లించవచ్చు మరియు డబ్బును సేకరించవచ్చు.

11. క్రెడిట్ కార్డులు (Credit Cards)

బ్యాంకులు ఖాతాదారులకు మరియు ఇతర అర్హత కలిగిన వారికి క్రిడిట్ కార్డులు జారి చేస్తుంది. ఈ కార్డు పొందినవారు భారతదేశంలోని ఏ దుకాణములోనైనను క్రిడిట్ పై వస్తువు మరియు సేవలను కనుగోలు చేయవచ్చు నిర్ణీత గడువులోగా

11th_Commerce_Telugu_Chapter 12.indd 114 22-02-2023 12:41:23

ఒకయిలు చెల్లిస్తె ఎలాంటి వడ్డీ వసూలు చేయరు. కార్డుదారుని యొక్క ఆధాయం ఆధారంగా జారిచేసే బ్యాంకు ద్వారా క్రెడిట్ పరిమితిని నిర్ణయించబడుతుంది.

12.05 అన్ని వాణిజ్య బ్యాంకుల విధులు (Functions of All Commercial Banks in Totality)



అన్ని వాణిజ్య బ్యాంకులు కలిపి దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కొన్ని విధులను నిర్వర్తిస్తుంది.

1. అధిక ఉత్పత్తి మరియు ఆర్థిక వృద్ధి (More production and economic growth)

ఈ బ్యాంకులు ఉత్పాదక రంగంలో సహా ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలకు ప్రోత్పహక డబ్బును సరఫరా చేయుటవలన అన్ని రంగాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయి.

2. మూలధన ఏర్పాటు (Capital formation)

బ్యాంకులు ప్రజలలో పొదుపు అలవాటును ప్రోత్సాహిస్తాయి మరియు వారి చిన్న పొదుపు ప్రోగు చేస్తుంది. ఈ నిదులను ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్పాతక ప్రయోజనాల కొరకు ఫలప్రదంగా మార్గదర్శం చేయవచ్చు.

3. కన్సార్టియా పైనాన్స్ (Consortium finance)

మెగా కర్మాగారాలు ఏర్పాటుకు అవసరమైన వేల కోట్లు ఒక్క వనరు నుంచి కూడా అందుబాటులో లేవు బ్యాంకులు కలసి కన్సార్టియ పైనాన్స్ ను అందిస్తాయి.

4. ద్రవ్యరహిత రంగాలా సేవా వ్యాప్తి (Service coverage to non-monetised sector)

గ్రామీణ ప్రాంతంలో బ్యాంకుల విభాగాలు ప్రారంభిస్తారు. తద్వారా బ్యాంకింగ్ లేని ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తారు.

5. సంతులిత ప్రాంతీయ అభివృద్ధి (Balanced regional development)

బ్యాంకులు మిగిలి ఉన్న ప్రాంతాలు నుంచి నిదులను బదిలీ చెస్తాయి మరియు వ్యాపార సంస్థల ఏర్పాటు మరియు కార్యాకలాపాల కొరకు కొరత ఉన్న జిల్లాలు లేదా ప్రాంతాల్లో వాటిని అందుబాటులోనికి తెస్తారు. ఈ విధులు ద్వారా వివిధ ప్రాంతాల అభివృద్ధి కూడా సాధించవచ్చు.

6. వర్తక వాణిజ్యాలు సజావుగా సాగడం (Smoothing of trade and commerce)

దేశంలోని అన్ని వర్తక మరియు వ్యాపార సంస్థలు సమర్థవంతంగా పనిచేయడం కొరకు వారి యొక్క నిధులను సురక్షితంగా ఉంచడం, నిదులు బదిలి చెల్లింపు మరియు అవసరమైనప్పుడు నిదుల సేకరణ చాలా అవసరం బ్యాంకులు ఈ విధిని నిర్వహిస్తాయి.

7. పరిశ్రమలు, వ్యవసాయం MSME లు SHG లు అభివృద్ధి (Development of industry, agriculture, MSMEs and SHGs)

బ్యాంకులు ప్రతి అంగానికి విభిన్నంగా పైనాన్స్ చేసే విధానాలు మరియు సాదనాలను రూపకల్పన చేసింది. చిన్న రైతులు, మధ్యతరహా వ్యాపారాలు అలాగే పరిశ్రమలకు ఆర్థిక సహయం అందిస్తాయి. ఉదాహరణకు స్వయం సహాయక సంఘంలో సూక్ష్మ రుణాలు , వ్యాపారులకు ఓవర్ డ్రాప్ట్ మరియు పైనాన్స్ చేయడానికి సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్స్ జారీ చేయడానికి బ్యాంకులు అనుమతిస్తాయి.

8. ద్రవ్య విధానం అమలు (Implementation of monetary policy)

బ్యాంకులు అన్ని ప్రభుత్వ మరియు వ్యాపార సంస్థలతో ఖాతాదారుల సంబందాన్ని ఏర్పాటు చేస్తాయి. శాఖల పలయాలు ఒక దేశ ద్రవ్య రంగానికి సంబందించి ప్రభుత్వం యొక్క విస్తృత మార్గదర్శకాలు లేదా నిబంధనలు అటువంటి బ్యాంకులకు వర్తించవు.

11th_Commerce_Telugu_Chapter 12.indd 115 22-02-2023 12:41:23

9. ఎగుమతి మరియు అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సాహించడం (Encourages export and international trade)

బ్యాంకులు విదేశీ శాఖాలను తెరవడం లేదా ఎగుమతి దారులకు సహాయం చేయడం విదేశాల్లోని బ్యాంకులతో సంబంధాన్ని ఏర్పాటు చేయడం, ఎగుమతిదారులు మరియు దిగుమతిదారులకు సహాయం చేయడానికి పరపతి లేఖ (తెటర్స్ ఆఫ్ క్రిడిట్) మరియు అంతర్జాతీయ ప్రాక్టారింగ్ సేవలు వంటి వాటిని చేపడతాయి.

10. కొత్త వ్యవస్థాపకులు మరియు ఉపాధి అవకాశాలు (New entrepreneurs and employment opportunities)

వ్యవస్థాపకులు ప్రాజిక్టు రుణాలను పొంది మరియు కొత్త వ్యాపార సంస్థలను ఏర్పాటు చేస్తారు. అవసరమైన పరపతిని బ్యాంకులు అందించడం ద్వారా మరిన్ని ఆర్థిక కార్యకలపాలు మరియు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

ముఖ్యమైన పదాలు

డిపాజిట్లు, రుణాలు, ఎలక్ట్రానిక్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, స్మార్ట్ కార్డు ,కోర్ బ్యాంకింగ్

సొంత ఆలోచన కోసం

అన్ని ATM కేంద్రాల్లో ఒకటి రెండు యంత్రాలు, కొన్ని సమయంలో నాలుగైదు యంత్రాలు ఉండొచ్చు. అన్ని ATM యంత్రాల లోపల కొంత మొత్తం డబ్బు ఉంటుంది. ఈ విధంగా చాలా కరెన్సి నోట్లు రోజు రోజు నింపుతారు. కరెన్సి నోట్ల యొక్క ఈ బ్యాకింగ్ పరిహరించడం కొరకు ప్రత్యామ్నయ మార్గం గురించి ఆలోచించండం. E-బ్యాంకింగ్ సేవల వ్యవస్థ భద్రతా సమస్యల గురించి చర్చించండి.

భవిష్యత్తు అభ్యసన కొరకు

క్షేత్ర సందర్శన – దగ్గరలో ఉన్న పొదుపు డిపాజిట్ స్థిర డిపాజిట్, కరెంట్ డిపాజిట్ మరియు రికరింగ్ డిపాజిట్ల పై చెల్లించే వడ్డీ రేటుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించండి.

మన దైనందిన జీవితంలో ఉపయోగించే వివిధ కార్డుల బావ చిత్రాలను సేకరించండి.

ఈ రోజుల్లో డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, స్మార్ట్ కార్డులు, ఇతర కార్డులను రోజువారి అవసరాలకు వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో మన అవసరాల కోసం అన్ని కార్డులను వాడవచ్చు.

సందర్భ పరిశీలన

ఒక వ్యక్తి డెబిట్ కార్డు యొక్క పాస్ వర్డ్ ని మర్చిపోయాడు, పాస్ వర్డ్ పొందాలి? అతనికి మార్గదర్శకాలు ఇవ్వండి.

అభ్యాసము

405GX

I. సరైనా సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ _____ ద్వారా చేయవచ్చు.

   (ఎ) కంప్యూటర్‌లు (బి) మొబైల్ ఫోన్‌లు

   (సి) ATM (డి) పైన పేర్కొన్నవన్ని

2. _____ ద్వారా కనీసము ఎంత మొత్తం బదిలి చేయవచ్చు?

   (ఎ) ఎంతమొత్తమైన (బి) 50,000

   (ఎ) 2 లక్షలు (బి) 5 లక్షలు

11th_Commerce_Telugu_Chapter 12.indd 116 22-02-2023 12:41:23

3. భారతదేశములో అతిపెద్ద వాణిజ్య బ్యాంకు

(ఎ) ICICI (బి) SBI

(సి) PNB (డి) RBI

4. ఏ ఖాతాలో నిర్ణిత సమయంలో నిర్ణిత మొత్తాన్ని డిపాజిట్ చేయడం తప్పనిసరి ?

(ఎ) పొదుపు డిపాజిట్

(బి) పిక్సిడ్ డిపాజిట్

(సి) కరెంటు డిపాజిట్

(డి) రికరింగ్ డిపాజిట్

5. ఈ క్రింది వాటిలో వాణిజ్య బ్యాంకు అందించబడే అడ్వాన్స్ సహాయం కాదు?

(ఎ) వ్యాపార సమాచారాన్ని సేకరించడం మరియు అందించడం

(బి) ఓవర్ డ్రాఫ్ట్

(సి) క్యాష్ క్రెడిట్

(డి) బిల్లులు డిస్కౌంట్

జవాబులు

1. డి 2. సి 3. బి 4. డి 5. ఎ.

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. మొబైల్ బ్యాంకింగ్ అనగా నేమి?
2. డెబిట్ కార్డు యొక్క అవసరాన్ని క్లుప్తంగా వివరించండి.
3. క్రెడిట్ కార్డు అనేపదాన్ని క్లుప్తంగా వివరించండి.
4. ATM అనగా నేమి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. E-బ్యాంకింగ్ అనగా నేమి?
2. RTGS గురించి క్లుప్తంగా రాయండి.
3. NEFT వివరించండి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు.

1. వాణిజ్య బ్యాంకులు నిర్వహించే వివిధ ప్రాథమిక విధులను చర్చించండి. (ఎవేని 5)
2. వాణిజ్య బ్యాంకుల వివిధ ద్వితీయ విధులను వివరించండి. (ఎవేని 5)

పరిశీలన గ్రంథాలు

1. బాలాజి. సీ.డీ మరియు ప్రసాద్ C.2016 వాణిజ్య సూత్రాలు మార్గమ్ పబ్లికేషన్స్ చెన్నై
2. నటరాజన్ ఎస్ అండ్ పరమేశ్వరన్ 2014 “ 3 ఇండియన్ బ్యాంకింగ్ ” ఎస్ అండ్ కంపెని లిమిటెడ్ ఢిల్లీ
3. ధర్మరాజు E, 2003 “ బ్యాంకింగ్ సిద్ధాంతం లా అండ్ ప్రాక్టిస్” సైటెక్ పబ్లికేషన్స్
4. సెల్వరాజ్ M. 2014 ఆధునిక బ్యాంకింగ్: బవాని పబ్లికేషన్స్.

11th_Commerce_Telugu_Chapter 12.indd 117 22-02-2023 12:41:23

యూనిట్ III సేవా వ్యాపారము -I

అధ్యాయం
13

గిడ్డంగీకరణ (WAREHOUSING)

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

1. గిడ్డంగీ మరియు గిడ్డంగీకరణ యొక్క అర్థం తెలుసుకోవడం.
2. వివిధ రకాల గిడ్డంగులను వివరించడం.
3. గిడ్డంగుల విధులను వివరించడం.
4. వివిధ గిడ్డంగీకరణ పత్రాలను గురించి తెలుసుకోవడం.

పరిచయం

"Ware" అనే పదానికి వస్తువులు లేదా సరకులు అని అర్థం "గిడ్డంగీకరణ" సాధారణంగా ముడి వస్తువులు మరియు తయారైన ఉత్పత్తులను నిల్వ ఉంచడం కొరకు కర్మాగారాలకి దగ్గరల్లో ఉండే నిల్వ ఉంచే స్థలం లేదా గిడ్డంగులు అని అర్థం. నిల్వ అనేది సరకులను నిల్వఉంచే కేంద్రము మాత్రమే. శ్రేణీకరణ, ప్రమాణీకరణ, కలపడం, మైనింగ్, ప్యాకింగ్ మొదలైన ఇతర మార్కెటింగ్ విధులను నిర్వహించడం కొరకు మార్కెట్‌కు దగ్గర్లో గిడ్డంగులు ఉంటుంది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుట వలన నిల్వ చేసే మార్గాలు మెరుగయ్యాయి. ఇది కాలపు అవరోధాన్ని తొలగిస్తుంది.

13.01 గిడ్డంగి మరియు గిడ్డంగీకరణ యొక్క అర్థం (Meaning of Warehouse and Warehousing)

గిడ్డంగులు (Warehouse)

ఇది సరకుల భవిష్యత్తు ఉపయోగం కొరకు నిల్వ చేయు కేంద్రం మరియు పంపిణి కేంద్రముగా పనిచేస్తుంది. నిల్వ చేయాల్సిన ఉత్పత్తుల స్వభావాన్ని బట్టి గిడ్డంగులను రూపొందిస్తారు. ఉదాహరణకు, పండ్లు మరియు కూరగాయలు వంటి శీఘ్రముగా పాడయ్యే వస్తువులను ఉంచడానికి. శీతల గిడ్డంగీలు అవసరం. కొన్ని ఔషధ ఉత్పత్తులను తగిన ఉష్ణోగ్రత వద్ద ఉంచాలి. పెట్రోల్, చమురు, మొలాసిస్ వంటి ద్రవాలకు ట్యాంకులు అవసరం. కాని బార్లీ, పప్పుధాన్యాలు మొదలైన ధాన్యాలకు విశాలమైన వెంటిలేటడ్ గదులు అవసరం. జె. స్టీఫెన్సన్ ప్రకారం. "గిడ్డంగి అనగా సరకులను నిల్వ చేసుకొనే లేదా ప్రోగుచేసుకొనే వ్యవస్థ.

గిడ్డంగీకరణ (Warehousing)

సరుకులు వెంటనే అవసరం లేనప్పుడు నిల్వ చెయ్యాలి మరియు నశించకుండా లేదా పాడైపోకుండా సంరక్షించడానికి వీటిని ఒక పద్ధతిగా ఉంచాలి. గిడ్డంగులు అనేది సరకులను నిల్వ చేయడం కొరకు నిర్మించ బడ్డ ఒక వాణిజ్య కట్టడం. నిల్వ చేయబడ్డ సరకులలో ఏదైనా ముడి వస్తువులు, ప్యాకింగ్ వస్తువులు, విడి భాగాలు, కూర్పు వస్తువులు లేదా తయారైన వస్తువులు, తయారీకి సంబంధించినవి ఈ స్థలములో చేర్చబడతాయి.

13.02 గిడ్డంగులు మరియు గిడ్డంగీకరణ మధ్యతేడాలు (Differences between Warehouse and Warehousing)

గిడ్డంగులు అనేది సరుకులు భవిష్యత్తు ఉపయోగం కొరకు నిల్వ చేసే ప్రదేశం, కాని గిడ్డంగీకరణ అనేది సరకులు నిల్వకు ఏర్పాటుచేయును. గిడ్డంగులు అనేవి సరకులు నిల్వ చేయడం కొరకు మాత్రమే ఉంటుంది. వస్తువు నాణ్యత మరియు పరిమాణం

11th_Commerce_Telugu_Chapter 13.indd 118 22-02-2023 12:42:23

క్షీణించకుండా సంరక్షించడం గిడ్డంగీకరణ యొక్క ఉద్దేశం

గిడ్డంగీకరణ యొక్క అవశ్యకత (Need for Warehousing)

అ) భారీగా ఉత్పత్తి (Mass production)

ఉత్పత్తి అనేది సరకుల కొరకు వచ్చే డిమాండుపై ఆధారపడి ఉంటుంది. పెద్ద కర్మాగారాలు, ఆధునిక ఉత్పత్తి విధానం నెలకొల్పడం ద్వారా బారీఎత్తున వస్తు ఉత్పత్తి జరుగుతుంది. ఇలాంటి వస్తువుల మార్కెట్ దేశమంతటా విస్తరించును. అందువల్ల ఈ ఉత్పత్తులను నిల్వ చేయడం కొరకు విభిన్న ప్రదేశాల్లో గిడ్డంగులను నిర్మించాలి మరియు డిమాండ్ ఏర్పడినప్పుడు అవసరమైన ఉత్పత్తులను సరపరాచెయ్యాలి.

ఆ) సరకుల స్వభావం (Nature of commodities)

కొన్ని వస్తువులు నశించిపోయే స్వభావం కలిగి ఉంటాయి అందువల్ల అవి పాడవకుండా ఉండటం కొరకు వాటిని సకాలంతో ఉపయోగించాలి. వాటిని శీతల గిడ్డంగులలో నిల్వ చేయడం ద్వారా వస్తువుల జీవితకాలం పొడిగించవచ్చు.

ఇ) ఋతుకాలాంలో ఉత్పత్తి అయినను నిత్య వినియోగం (Seasonal production but regular consumption)

గోధుమ, చక్కెర, పప్పుధాన్యాలు మొదలైన వ్యవసాయ ఉత్పత్తులు కేవలం ఆయా ఋతుకాలాలలో మాత్రమే ఉత్పత్తి అవుతుంది. అయితే ఈ ఉత్పత్తుల వినియోగం ఏడాది పొడవునా వుంటుంది. సరైన నిల్వ సదుపాయాలు కల్పించకపోయినచో ఈ సరకుల యొక్క నాణ్యత క్షీణిస్తుంది మరియు సరకుల ఉపయోగించడానికి వీలుకాకపోవచ్చు.

ఈ) ప్రతినిత్య ఉత్పత్తి అయినను ఋతుకాలా వినియోగం (Regular production but seasonal consumption)

సంవత్సరం పొడుగునా కొన్ని వస్తువులు క్రమం తప్పకుండా ఉత్పత్తి అవుతాయి. కొన్ని వస్తువులు ఋతుకాలాలలో మాత్రమే డిమాండ్ ఉంటుంది. ఉదాహరణకు, రెయిన్ కోట్లు, దుప్పట్లు, గొడుగు, మొదలైనవి. సంవత్సరం పొడవుగా నిల్వ చేయాల్సి ఉంటుంది. ఇవి వర్షాకాలంలో, శీతాకాలములలో భారీ డిమాండును తీర్చేందుకు వీటిసి అధిక మొత్తంలో విడుదల చేయవచ్చు.

ఉ) ఉత్పత్తి కేంద్రాలకు సమీపం (Proximity to production centers)

నిర్ణీత కేంద్రాల్లో ఉత్పత్తి అయిన వస్తువులను సకాలంలో అంతరాయం లేకుండా దేశవ్యాప్తముగా సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం వివిధ మార్కెట్ ప్రాంతాల్లో ఉన్న గిడ్డంగులకు సరకులు సరఫరా చేస్తారు.

13.03 గిడ్డంగుల రకాలు (Types of Warehouses)

గిడ్డంగులను దిగువ పేర్కొన్న విధంగా వర్గీకరించవచ్చు:

అ) యాజ్యమాన్య ప్రాతిపదికపై (On the Basis of Ownership)

అ) ప్రైవేటు గిడ్డంగులు
ఆ) ప్రభుత్వ గిడ్డంగులు
ఇ) పబ్లిక్ గిడ్డంగులు
ఈ) సహకార గిడ్డంగులు
ఉ) బాండెడ్ గిడ్డంగులు
ఊ) సంస్థాగత గిడ్డంగులు
ఎ) పంపిణి కేంద్ర గిడ్డంగులు

ఆ) నిల్వ చేయబడ్డ సరకు ప్రాతిపదికన (On the Basis of Commodities Stored)

అ) సాధారణ గిడ్డంగులు
ఆ) ప్రత్యేక సరుకు గిడ్డంగులు
ఇ) శీతల గిడ్డంగులు లేదా రిఫ్రిజిరేటెడ్ గిడ్డంగులు
ఈ) వాతావరణ నియంత్రణ గిడ్డంగులు

ఇ) యాజమాన్య ప్రాతిపదికపై (On the Basis of Ownership)

అ) ప్రవేటు గిడ్డంగులు (Private Warehouses)

ప్రవేటు గిడ్డంగులను ప్రవేటు వ్యాపార సంస్థల ద్వారా నిర్మించబడి వారి ద్వారా ఉత్పత్తి

11th_Commerce_Telugu_Chapter 13.indd 119 22-02-2023 12:42:23

చేయబడ్డ ఉత్పత్తులను నిల్వ చేయడం, ఇవి వారికి స్వంతమైనవి. ఇతర ఉత్పత్తి దారులు లేదా ఇతర వ్యాపార యూనిట్ల కొరకు కాకుండా ప్రత్యేకంగా వారి స్వంత ఉపయోగం కొరకు మాత్రమే ఇవి ఉంటాయి.

ఆ) ప్రభుత్వ గిడ్డంగులు (Government Warehouses)

వీటిని ప్రభుత్వం రూపొందించి మరియు ప్రభుత్వ కార్యక్రమాలు అమలుపరచడానికి నిర్వహించబడతాయి. వీరి సేవలు ఎక్కువగా ప్రభుత్వానికి మాత్రమే అందుబాటులో ఉంటాయి. పైన పేర్కొన్న అన్ని గిడ్డంగులు ఈ అధ్యాయం చివరల్లో సవివరంగా ఇవ్వబడింది.

ఇ) పబ్లిక్ గిడ్డంగులు (Public Warehouse)

ఇది ప్రజల కోసం తెరచి ఉంటుంది. చాలా వ్యాపార సంస్థలు, ముఖ్యంగా చిన్న మరియు మధ్య తరహా వ్యాపార సంస్థలు తమ స్వంత గిడ్డంగులను కలిగి ఉండవు. అవి ఒక వ్యక్తి లేదా ఏదో ఒక ఏజెన్సీ ఆధీనంలో ఉండవచ్చు. కాని ప్రభుత్వం ఏర్పాటు చేసిన నియమ నిబంధనల ప్రకారం ఈ గిడ్డంగులు పనిచేస్తాయి.

ఉ) సహకార గిడ్డంగులు (Co-operative Warehouses)

మార్కెటింగ్ సహకార సంఘములు లేదా వ్యవసాయ సహకార సంఘముల ద్వారా గిడ్డంగులు నిర్వహించబడతాయి మరియు యాజమాన్యము కలిగియుండును. తమ సభ్యులకు గిడ్డంగుల సదుపాయాలను కల్పించేందుకు వీటిని ఏర్పాటు చేస్తారు. ఉదాహరణకు, నేషనల్ కో– ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (NCDC)

ఊ) బాండెడ్ గిడ్డంగులు (Bonded Warehouses)

బాండెడ్ గిడ్డంగులు అనునవి దిగుమతిదారుల ద్వారా దిగుమతి సుంకము చెల్లించకపోవడం వల్ల క్లియర్ చేయబడని దిగుమతి చేయబడ్డ సరకుల యొక్క నిల్వను ఆమోదించడానికి ప్రభుత్వం ద్వారా లైసెన్స్ ఇవ్వబడుతుంది. గిడ్డంగులు శ్రేణికరణ చేపట్టవచ్చు. ఈ గిడ్డంగులు ద్వారా జారీ చేయబడ్డ రసీదును అనుసంగిక (కొలట్రిల్) సెక్యూరిటీగా సమర్పించడం ద్వారా బ్యాంకు రుణాలను పొందవచ్చు. సుంక అధికారులు వారి వ్యవహారాలు మరియు పనితీరుపై ఖచ్చితమైన పర్యవేక్షణ మరియు నియంత్రణ విధించబడుతుంది.

ఎ) సంస్థాగత గిడ్డంగులు (Institutional Warehouses)

వివిధ సంస్థలు తమ కార్యకలపాల స్వభావాన్ని బట్టి వారి స్వంత గిడ్డంగులను కలిగి ఉంటాయి. ఉదాహరణకు, బ్యాంకులు, రైల్వేలు మొదలైన వాటికి తమ కార్యకలాపాలు నిర్వహించడం కొరకు స్వంత గిడ్డంగులున్నాయి. వివిధ రవాణా ఏజెన్సీలు, పంపాల్సిన మరియు అందుకోబడ్డ సరకులను నిల్వ చేయడం కొరకు గిడ్డంగులను కూడా నిర్వహిస్తారు.

ఏ) పంపిణీ కేంద్ర గిడ్డంగులు (Distribution Center Warehouses)

ఒకటి లేదా రెండు రోజులు తాత్కాలికంగా నిల్వ చేయాల్సిన వస్తువులు, తద్వారా వాటిని ఇతర కార్యాలయాలకు పంపిణీ చేయడం లేదా వినియోగదారుల పంపిణీ కేంద్రలలో నిల్వ చేయబడతాయి. ఇవి తయారీదారులు లేదా టోకువర్తకుల ఆధీనంలో ఉంటాయి.

మీకు తెలుసా?

గ్రామ నిల్వ స్థావరం లేదా గిడ్డంగులు

భూగర్భ నిల్వ నిర్మాణాలను గ్రామాలలోని రైతుల ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి ఉపయోగిస్తారు. దొంగతనం, వర్షం లేదా గాలి వంటి బాహ్య వనరుల నుంచి ఏర్పడే ప్రమాదాల నుంచి ఇవి సురక్షితంగా కాపాడుకొంటాయి. మట్టితో కూడిన ప్రత్యేక పరిధీయ నిర్మాణాలను ఆహార ధాన్యాల కొరకు ఉపరితల నిల్వ నిర్మాణంగా ఏర్పాటు చేస్తారు. PAU బిన్, పూసా బిన్ , హాపూర్ టెక్కా మొదలైన వాటిని చిన్న తరహా గింజల నిల్వ కొరకు ఉపయోగిస్తారు, క్యాప్ స్టోరేజీ, సిలోస్ మొదలైనవి పెద్ద మొత్తంలో ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి ఉపయోగించబడతాయి.

11th_Commerce_Telugu_Chapter 13.indd 120 22-02-2023 12:42:23

అ) నిల్వ చేయబడ్డ వస్తు ప్రాతిపదికపై (On the Basis of Commodities Stored)

అ) సాధారణ గిడ్డంగులు (General Warehouses)

సాధారణ గిడ్డంగులు అనునవి చాలా వరకు పొడి ఆహార ధాన్యాలు, ఎరువులు మొదలైన వాటిని నిల్వ చేయడానికి ఉపయోగపడతాయి. ఎలుకలు, కీటకాలు మొదలైన వాటి నుంచి రక్షణ చర్యలు చేపట్టబడతాయి.

ఆ) ప్రత్యేక సరుకు గిడ్డంగులు (Special Commodity Warehouses)

పొగాకు, పత్తి, ఉన్ని వంటి నిర్దిష్ట రకాల వస్తువులను నిల్వ చేయడం కొరకు ఈ గిడ్డంగులు ప్రత్యేకంగా నిర్మిస్తారు. ఈ గిడ్డంగులు నాణ్యత మరియు పరిమాణం యొక్క నష్టాన్ని చాలా వరకు తగ్గిస్తాయి. పెట్రోల్ మరియు చమురు నిల్వ కొరకు ప్రత్యేక రకాలైన నిలువ (పర్టికల్), స్థూపాకార నిల్వ ట్యాంకుల అవసరం ఉండును.

ఇ) శీతల గిడ్డంగులు లేదా రిఫ్రిజిరేటెడ్ గిడ్డంగులు (Cold Storages or Refrigerated Warehouses)

సరకులను రిఫ్రిజిరేటెగడ్ కంటైనర్లలో రవాణా చేస్తారు మరియు రిఫ్రిజిరేటెడ్ నిల్వ చేయబడతాయి. పండ్లు, కూరగాయలు, గుడ్లు, వెన్న, చేపలు, మాంసం మొదలగు శీఘ్రముగా నశించే సరకులను నిల్వ చేయడం కొరకు ఈ గిడ్డంగులు ఉపయోగించబడతాయి. నాణ్యత లోపరహితంగా శీతల గిడ్డంగులు నిల్వ చేసిన వస్తువులను ఏడాది పొడవునా అందుబాటులో ఉంచవచ్చు.

ఈ) వాతావరణ నియంత్రణ గిడ్డంగులు (Climate Controlled Warehouses)

నియంత్రిత వాతావరణ పర్యావరణం వలన పండ్లు మరియు కూరగాయలలో జీవక్రియ రేటును తగ్గిస్తుంది. ఈ తేమ నియంత్రిత వాతావరణ గిడ్డంగులు పువ్వులు వంటి సున్నితమైన వస్తువులు కొరకు ధూళి లేని సదుపాయం ఉండును.

ఉ) ఆటోమేటెడ్ గిడ్డంగులు (Automated Warehouses)

ఒకే సమయంలో కొన్ని వందల కిలోగ్రాముల ఉత్పత్తిని నిర్వహణ చేయగల సామర్థ్యం ఈ ఆటోమేటెడ్ సదుపాయాలకు ఉండును. గిడ్డంగులు ఆవరణ లోపల వస్తువులు నింపు మైదానములకు తరలించడం ద్వారా భౌతిక పంపిణీ కార్యకలాపాలు నిర్వహించడతాయి (అంటే పెద్ద మొత్తంలో ప్రొడక్ట్‌ని కలిగి ఉండే ఫ్లాట్ ఫారాలు) దీనికి భారీ పెట్టుబడి, అత్యాధునిక సాంకేతిక మరియు ఎక్కువ మొత్తం సరకుల అవసరం అవుతుంది.

13.04 గిడ్డంగులు యొక్క విధులు (Functions of Warehouses)

గిడ్డంగులు ఈ క్రింద పేర్కొన్న విధులు నిర్వహించడం ద్వారా సమాజానికి అమూల్యమైన సేవలు అందిస్తాయి.

(i) నిల్వ (Storage)

ఉత్పత్తి కాలానికి, వినియోగ కాలానికి, గిరాకీ మరియు సరఫరాకు మధ్య అంతరం ఉండును. మిగులు వస్తువులను సరైన సమయంలో సరైన స్థలానికి సరఫరా చేయడానికి నిల్వ చేస్తారు.

(ii) ధరల స్థిరీకరణ (Price Stabilization)

గిడ్డంగులు సరుకులకు గిరాకీ ఏర్పడినప్పుడు సరకులను సరఫరా చేయడం ద్వారా ధరల

మీకు తెలుసా?

గిడ్డంగి అభివృద్ధి రెగ్యులేటరీ అథారిటి (WRDA)

భారతదేశంలో గిడ్డంగుల పరిశ్రమను అభివృద్ధి చేయడం మరియు క్రమబద్ధీకరించడం కొరకు, గిడ్డంగి అభివృద్ధి మరియు రెగ్యులేటరీ అథారిటి (అభివృద్ధి మరియు రెగ్యులేషన్) చట్టము 2007 కింద్ర ఏర్పాటు చేయబడింది. దేశంలో నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు మధ్యవర్తులు మరియు వ్యర్థాల్లో కోత విధించడం ద్వారా ఉత్పత్తిదారులు, రైతులు మరియు వినియోగదారులకు మెరుగైన సేవల సహాయాన్ని పొందడం దీని లక్ష్యం.

11th_Commerce_Telugu_Chapter 13.indd 121 22-02-2023 12:42:23

స్థిరీకరణను ధృవీకరిస్తుంది. ఇది ధర హెచ్చుతగ్గులను సరిచేసుకోవడానికి కుషన్ గా పనిచేస్తుంది మరియు సంవత్సరం పొడవునా దాదాపుగా ఒకే స్థిరమైన దరతో వస్తువులను సరఫరా చేస్తుంది.

(iii) డిమాండ్ మరియు సరఫరాను సమానం చేయడం (Equalization of Demand and Supply)

గిరాకీ లేనప్పుడు వాటిని నిల్వ చేయడం మరియు గిరాకీ ఉన్నప్పుడు వాటిని విడుదల చేయడం ద్వారా గిడ్డంగులు సరకుల యొక్క గిరాకీ మరియు సరపరాను సమానం చేస్తుంది. దీనితో గిరాకీ లేని (ఆఫ్ సీజన్) కాలములో కూడా వినియోగదారులు క్రమం తప్పకుండా సరకులు పొందవచ్చు.

4) వ్యాపార ఆర్థిక సహాయం (Business Finance)

గిడ్డంగులు డిపాజిట్ చేయబడ్డ సరకుల ఆధారంగా గిడ్డంగీదారుడు జారీ చేయబడ్డ రసీదును చూపించడం ద్వారా డిపాజిట్ దారుడు బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థల నుంచి ఆర్థిక సహాయాన్ని పొందవచ్చు.

5) నష్టభయాన్ని భరించడం (Risk bearing)

సరకులు నశించినచో, సరకుల యజమానికి కలిగే నష్టాన్ని గిడ్డంగీదారులు నష్టపరిహారమిస్తారు. అందువల్ల గిడ్డంగులలో సరకుల నిల్వ చేయడం వల్ల కలిగే నష్టభయాన్ని భరిస్తుంది.

6) అమ్మకానికి సిద్ధం చేయడం (Preparation for sale)

సరకులను మార్కెటింగ్ కొరకు సరకులను తగిన విధంగా తీర్చిదిద్దడం కోసం, సార్టింగ్ మరియు లేబులింగ్ యొక్క విధులను ఆధునిక గిడ్డంగులు చేపట్టును. అందువల్ల సరకులను అమ్మడానికి తగిన విధంగా చేయడం కొరకు గిడ్డంగులు అవసరం అవుతుంది.

7) మార్కెట్ ప్రాంతాన్ని విస్తరించడం (Widening the marketing area)

ఒక తయారీదారుడు శాఖా గిడ్డంగులను ఏర్పాటు చేయడం లేదా అవసరమైనచో అద్దె గిడ్డంగుల సేవలను తీసుకోవడం ద్వారా విభిన్న మార్కెటింగ్ ప్రాంతాలకు సరకులను విక్రయించవచ్చు. ఈ విధంగా గిడ్డంగీకరణ సరకు మార్కెట్టు ఇతర ప్రాంతాలకు విస్తరించవచ్చు.

8) విలువ ఆధారిత సేవలు (Value added services)

ట్రాన్సిటో మిస్సింగ్, శ్రేణీకరణ ప్యాకేజింగ్ మరియు లేబులింగ్ వంటి నిర్ధిష్ట విలువాధారిత సేవలను కూడా గిడ్డంగులు అందిస్తుంది. కొన్నిసార్లు, సంభావ్య కొనుగోలుదారుల ద్వారా తనిఖీ సమయంలో సరకులు తిరిగి ప్యాక్ చేసి, లేబుల్ వేయబడతాయి.

ట్రాన్సిట్ మిక్సింగ్ లో ఏముంది?

ఇది విభిన్న ప్రాంతాలు నుండి వస్తువులను అందుకుని మరియు వినియోగదారుని ప్రకారంగా వాటిని మిశ్రమము చేసి, రీప్యాక్ చేసే ప్రక్రియ

13.05 గిడ్డంగుల ప్రయోజనాలు మరియు లోపాలు (Advantages and Drawbacks of Warehousing)

ప్రయోజనాలు (Advantages)

1. నిల్వ వసతి లేని వర్తకుల సరకులను కాపాడుతుంది.
2. గిడ్డంగులలో పెద్ద మొత్తంలో నిల్వ చేయడం ద్వారా వర్తకుల యొక్క పంపిణీ ఖర్చును తగ్గిస్తుంది మరియు వర్తకుడు తన దుకాణానికి చిన్న చిన్న మొత్తాలలో సరకులను తీసుకెళ్లేందుకు అనుమతిస్తుంది.
3. పంపిణీ దిశా ఎంపికకు ఇది సహాయపడుతుంది. టోకు వర్తకుడు లేదా చిల్లర వర్తకులను నియమించాలా వద్దా అనే విషయాన్ని తయారుదారులు నిర్ణయిస్తారు.
4. ఇది నిరంతర అమ్మకాలను నిర్వహించడానికి సహాయపడుతుంది మరియు సరకు నిల్వ (అవుట్ ఆఫ్ స్టాక్) స్థాయిని పరిహరించడానికి దోహదపడుతుంది.
5. నైపుణ్యముగల మరియు నైపుణ్యములేని కార్మికులు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఇది ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 13.indd 122 22-02-2023 12:42:23

గిడ్డంగులు యొక్క లోపాలు
(Drawbacks of Warehousing)

గిడ్డంగులు క్రింది పేర్కొన్న కారణాల వల్ల సమర్థవంతంగా లేదు.

1. ఉత్పత్తి చేసే స్థలం మరియు గిడ్డంగుల మధ్య సరైన రవాణా సదుపాయాలు లేకపోవడం.
2. శీఘ్రముగా నశించు మరియు శీఘ్రముగా నశించని సరుకులు వంటి వివిధ సరుకులకు తగినంత నిల్వ సదుపాయాలు లేకపోవడం.
3. గిడ్డంగులలో సంక్లిష్టమైన నియమాలను పూర్తి చేయాలి. నిరక్షరాస్యులు, అమాయక రైతులు ఈ విధానాలను

పాటించలేరు.

4. బార్కోడ్ టెక్నాలజీ యొక్క సంక్లిష్ట ప్రక్రియ, కొంత మంది ఉత్పత్తిదారుల ద్వారా సరకుల యొక్క నిల్వను తగ్గిస్తుంది.
5. ఆర్థిక సహాయం పొందడంలో అనివార్యమైన ఆలస్యం వల్ల వస్తువుల యజమానికి నష్టం వాటిల్లవచ్చు.

13.06 గిడ్డంగి పత్రాలు
(Warehousing Documents)

గిడ్డంగులకు సంబంధించి ఈ క్రింది తెలిపిన పత్రాలు ఉపయోగించబడతాయి.

అ) గిడ్డంగి వారెంట్లు
(Warehouse Warrants)

యజమాని లేదా సరకులు డిపాజిట్ చేసిన వారి పేరిట గిడ్డంగిదారునిచే జారీ చేయబడిన పత్రమునే గిడ్డంగి వారెంట్ అని అంటారు. ఇది ఒక సరకుల శీర్షిక పత్రము (టైటిల్ డాక్యుమెంట్) మరియు దీనిని సరళమైన ఆమోదం మరియు డెలివరీ ద్వారా బదిలీ చేయవచ్చు. అన్ని సరకుల బదిలీ చేయడం కొరకు గిడ్డంగి వారెంట్ సరిపోతుంది. ఒకవేళ సరకుల కొంత భాగాన్ని మాత్రమే బదిలీ చేయాల్సి వస్తే, డెలివరీ ఆర్డరు అవసరం అవుతుంది. డెలివరీ ఆర్డరులో పాటుగా గిడ్డంగులు వారెంట్ కూడ ఉంటుంది.

ఆ) గిడ్డంగీదారుల రసీదు
(Warehouse Keeper's Receipt)

ఇది గిడ్డంగీదారుల ద్వారా జారీ చేయబడ్డ ఒక పత్రం. ఇది సరకుల డిపాజిట్‌దారుని నుంచి సరకులు అందుకున్న విషయాన్ని ధృవీకరిస్తుంది. గిడ్డంగులలో సరకులు నిర్ధిష్ట షరత్తులకు లోబడి ఉంచడం కొరకు ఒప్పందం యొక్క ఉనికిని కూడా ఇది తెలియజేస్తుంది. ఇది ఒక సరకుల శీర్షిక పత్రము (టైటిల్ డాక్యుమెంట్) కాదు మరియు ఇది బదలీ చేయబడదు.

ఇ) డాక్ వారెంట్ (Dock Warrant)

డాక్ అనునది నౌకాశ్రయంలో నౌకకు సరకులను ఎక్కించే ఇక ప్రదేశం డాక్ వారెంట్ అనేది డాక్ అధికారుల ద్వారా జారీ చేయబడ్డ సరకుల యొక్క శీర్షిక పత్రం, డాక్ అధికారులు సరకులను పొందియున్నారని ఈ ప్రతం ధృవీకరింస్తుంది. సరకుల డెలివరీ తీసుకోవడం కొరకు ఈ పత్రమును డాక్ అధికారులకు తిరిగి ఇవ్వాలి. సరకులు

గిడ్డంగి వారెంట్ మరియు గిడ్డంగి రసీదు మధ్య తేడాలు

గిడ్డంగి వారెంట్	గిడ్డంగి రసీదు
1. ఇది సరుకుల యొక్క శీర్షక పత్రము.	ఇది సరకుల యొక్క శీర్షక పత్రము కాదు.
2. ఇది సరకులు అందుకోవడం కొరకు అంగీకరించిన రసీదు మాత్రమే కాకుండా, యజమాని లేదా మూడో వ్యక్తి ద్వారా సరకులు డెలివరీ చేయడానికి కూడా అధికారం ఇస్తుంది.	ఇది సరకులు అందుకున్నదానికి అంగీకరించె రసీదు మాత్రమే.
3. దీనిని ఇతరులతో సంప్రదింపులు జరపవచ్చు లేదా బదిలీ చేయవచ్చు.	దీనిని ఇతరులకు బదిలీ చేయలేము.
4. ఆర్థిక సహాయం పొందడానికి అనుషంగిక (కొలట్రల్) సెక్యూరిటీగా ఇవ్వవచ్చు.	ఆర్థిక సహాయం పొందడానికి అనుషంగిక (కొలట్రల్) సెక్యూరిటీగా ఇవ్వలేము.
5. ఈ వారెంట్ను ఆమోదముతో అప్పగించడం ద్వారా సరకులను డెలివరీ చేయవచ్చు.	డిపాజిట్ దారుని అనుమతి రసీదును అప్పగించడం ద్వారా సరకులను డెలివరీ చేయబడుతుంది.

11th_Commerce_Telugu_Chapter 13.indd 123 22-02-2023 12:42:23

డెలివరీ పొందే హక్కును తృతీయ పక్షాలకు కూడా అప్పగించవచ్చు.

ఈ) డాక్ రసీదు (Dock Receipt)

డాక్ రసీదు అనేది డాక్ అధికారుల ద్వారా సరకుల యజమానికి జారీ చేయబడ్డ సరకు యొక్క రసీదు. ఇది సరకుల యొక్క శీర్షిక పత్రము కాదు. అందువల్ల, సరకులు డెలివరీ తీసుకునే హక్కు బదిలీ చేయలేము.

ఉ) డెలివరీ ఆర్డరు (Delivery Order)

ఈ పత్రము ద్వారా, పత్రములో పేర్కొనబడిన వ్యక్తికి లేదా బేరర్ కు నిర్దిష్ట సరకులు డెలివరీ చేయాలని డిపాజిటర్ గిడ్డంగీదారున్ని ఆదేశిస్తుంది. గిడ్డంగీదారుడు ఆదేశాలకు అనుగుణంగా సరకులను డెలివరీ చేస్తాడు. ఈ పత్రము ద్వారా యాజమాన్యం బదిలీ జరుగుతుంది.

13.07 భారతదేశంలో గిడ్డంగి (Warehousing in India)

భారతదేశము వ్యవసాయ దేశం అయినప్పటికీ 1950 వరకు గిడ్డంగుల ప్రాముఖ్యతను గ్రహించలేదు. మొత్తం GDP లో వ్యవసాయం 16 శాతం వాటా కలిగివుంది మరియు భారతీయ జనాభాలో సుమారు 52 శాతం ఉపాధిని కలిగివుంది. నిల్వ సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వల్ల మన వ్యవసాయ ఉత్పత్తిలో 40 శాతానికి పైగా వృధాగా ఉన్నాయని అంచనా.

అఖిల భారత గ్రామీణ పరపతి సర్వే కమిటీ సిఫార్సు మేరకు వ్యవసాయ ఉత్పత్తి (అభివృద్ధి మరియు గిడ్డంగీకరణ) కార్పొరేషన్ చట్టం 1956 లో రూపొందించబడి, వ్యవసాయ సహకార మరియు గిడ్డంగులను అభివృద్ధి చేయడానికి జాతీయ సహకార అభివృద్ధి మరియు గిడ్డంగీకరణ బోర్డును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు.





ప్రభుత్వ రంగంలో ప్రధాన గిడ్డంగుల ఏజెన్సీలు (Main Warehousing Agencies in the Public Sector)

పెద్ద మొత్తంలో గిడ్డంగి సదుపాయాలను అందించడంలో నిమగ్నమైన పబ్లిక్ రంగములోని మూడు ప్రధాన ఏజెన్సీలు:

అ) ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (Food Corporation of India -FCI)

ఆహార ధాన్యాలకు నిల్వ చేసే సదుపాయాలను ఇది కల్పిస్తుంది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మరియు ప్రయివేట్ పార్టీల వంటి ఇతర వనరుల నుంచి నిల్వ సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లభ్యం అవుతున్న నిల్వ సామర్థ్యం 74.6 మిలియన్‌టన్నులు.(ఆగష్టు 28,2013 ప్రభుత్వం లోక్ సభలో చెప్పింది) ఆహార పథకం యొక్క దిగువ అక్ష్యాలను నెరవేర్చడం కొరకు, ఫుడ్ కార్పొరేషన్ చట్టం 1964 కింద FCI ఏర్పాటు చేయబడింది:

1) ప్రజా పంపిణీ వ్యవస్థ కొరకు దేశవ్యాప్తంగా ఆహార ధాన్యాల పంపిణీ.
2) రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి సమర్థవంతమైన మద్దతుధర కార్యకలాపాల నిర్వహణ.
3) జాతీయ ఆహార భద్రత కొరకు ఆహార ధాన్యాల యొక్క నిర్వహణ మరియు బఫర్ స్టాక్ ల యొక్క సంతృప్తికరమైన స్థాయిని కాపాడం.

ఆ) కేంద్ర గిడ్డంగి కార్పొరేషన్ (Central Warehousing Corporation-CWC)

ఇది 1957 లో స్థాపించబడింది. కేంద్ర గిడ్డంగి కార్పొరేషన్ (CWC) యొక్క లభ్యయం అవుతున్న

11th_Commerce_Telugu_Chapter 13.indd 124 22-02-2023 12:42:23

నిల్వ సామర్థ్యం 11.17 మిలియన్ టన్నులు మరియు దేశవ్యాప్తంగా 464 గిడ్డంగీ కేంద్రాల నిర్వహించబడుతుంది. (30, సెప్టెంబర్, 2017 నాటికి).

కేంద్ర గిడ్డంగి కార్పొరేషన్ యొక్క విధులు (Functions of Central Warehousing Corporation)

1. వ్యవసాయ ఉత్పత్తులు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు మరియు ఇతర గుర్తింపబడిన వస్తువుల శాస్త్రీయ నిల్వకు ఏజెన్సీ సేవలను అందించడం.
2. సరకుల యొక్క యజమానులు అప్పులు పొందడం కొరకు నెగోషియబుల్ గిడ్డంగి రసీదు జారీ చేయడం.
3. తేమ మరియు తడి వల్ల కీటకాలు మరియు వివిధ రకాల చీమల నుంచి పాడైపోకుండా వాటిని సంరక్షించడం.
4. నిర్ధిష్ట సరకుల కొనుగోలు మరియు అమ్మకం, నిల్వ, పంపిణీ, మరియు రవాణాకు గిడ్డంగులు ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరించడం.
5. నిల్వ ఖర్చును తగ్గించి, సరైన శ్రేణీకరణ (గ్రేడింగ్) ద్వారా ఉత్పత్తుల మార్కెటింగ్ ని సులభతరం చేయడం.

ఇ) రాష్ట్ర గిడ్డంగి కార్పొరేషన్ (State Warehousing Corporation (SWC))

CWC నుంచి ఆమోదం పొందిన తరువాత ప్రతి రాష్ట్ర ప్రభుత్వం తన స్వంత గిడ్డంగి కార్పొరేషన్లను ఏర్పాటు చేసే అధికారాన్ని ఇస్తుంది. పెట్టుబడిలో 50% ద్వారా మరియు మిగిలిన 50% రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించబడుతుంది,

ఈ) తమిళనాడు గిడ్డంగి కార్పొరేషన్ (Tamil Nadu Warehousing Corporation - TNWC)

ఇది 1959 లో స్థాపించబడింది. TNWC యొక్క లభ్యం అవుతున్న సామర్థ్యం 6.83 లక్షల MT రాష్ట్రవ్యాప్తంగా 7 ప్రాంతీయ కార్యాలయాలు మరియు 256 గిడ్డంగులు ఉన్నాయి. ఇది రాష్ట్రంలో పనిచేస్తున్న అతిపెద్ద పబ్లిక్ గిడ్డంగులలో ఒకటి. ఇది విభిన్న ఖాతాదారులకు లాజిస్టిక్ సేవలను అందిస్తుంది.

ముఖ్యమైన పదములు

గిడ్డంగి, గిడ్డంగికరణ, బాండెడ్ గిడ్డంగులు, గిడ్డంగి వారెంట్, డాక్ వారెంట్, డాక్ రసీదు , ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా CWC సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్.

భవిష్యత్తు అభ్యసన కొరకు

గిడ్డంగి భవిష్యత్ : ఇది సమర్థతపై ఏవిధంగా ప్రభావం చూపేతుంది?

2019 నుంచి, వేర్ హౌసింగ్ మేసేజ్ మెంట్ సిస్టమ్ (WMS) ద్వారా గిడ్డంగులలో కొత్త సాంకేతిక విప్లవాత్మకంగా మరియు సమర్థతను మెరుగుపరుస్తుంది, ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్, 3 డి ప్రింటింగ్ మరియు డ్రైవింగ్ వాహనాలతో సహా సాంకేతలను మీరు అనుకున్నదానికంటే ముందుగానే గిడ్డంగులలో మరింత విస్తృతంగా ఉపయోగించవచ్చు. 2030 నాటికి శూన్య నికర శక్తిని సాధించేందుకు గిడ్డంగులు చొరవ చూపుతొంది. గిడ్డంగి భవనాలు 24X7X365 పనిచేయబడుతాయి మరియు స్థిరత్వముతో రూపొందిస్తారు. వ్యూహాలను రూపొందించడం ద్వారా, గిడ్డంగి ఖర్చులను ఆదా చేస్తుంది మరియు హానికరమైన ఉద్గారాలను నిరోధిస్తుంది. సోలార్ ప్యానెల్స్ గిడ్డింగులకు ప్రధాన ఇంధన వనరుగా మారనున్నాయి.

అభ్యాసము

ET8KU

I సరైన సమాధానాన్ని ఏంపిక చేయండి

1. _____ అవరోధాన్ని గిడ్డంగులు తొలగిస్తుంది.

ఎ) వ్యక్తి　　బి) సమయం

సి) అపాయం　　డి) జ్ఞానం

11th_Commerce_Telugu_Chapter 13.indd 125　　22-02-2023 12:42:23

2. గిడ్డంగులలోన సరకుల _____ కేంద్రంగా ఉంటుంది.

ఎ) మార్కెటింగ్ బి) సార్టింగ్

సి) పంపిణీ డి) అమ్మకం.

3. బ్యాంకు నుంచి ఆర్థిక సాయం పొందడం కొరకు కొలట్రల్ సెక్యూంటీగా _____ ఇవ్వబడుతుంది.

ఎ) డాక్ వారెంట బి) గిడ్డంగి రసీదు

సి) డాక్ రసీదు డి) గిడ్డంగి వారెంట్.

4. _____ గిడ్డంగులు ప్రభుత్వ అనుమతి పొంది మరియు బాండ్ పై సరుకులను ఆమోదించడానికి అనుమతించబడుతుంది.

ఎ) బాండెడ్ బి) కోల్డ్ స్టోరేజీ

సి) పబ్లిక్ డి) పైవన్నీ

5. పండ్లు, కూరగాయలు వంటి శీఘ్రముగా నశించే వస్తువులను నిల్వ చేయడానికి _____ ఉపయోగించడతాయి.

ఎ) బాండెడ్ బి) ప్రయివేట్

సి) శీతల గిడ్డంగులు డి) సహకారం

జవాబులు

1. బి 2. సి 3. డి 4. ఎ 5. సి 6. సి

II చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. గిడ్డంగి అనగా నేమి?
2. గిడ్డంగీకరణ అనగానేమి?
3. గిడ్డంగుల ఆవశ్యకతలను ఏదేని రెండింటిని తెలుపుము.
4. FCI పై లఘు టీకా ఇవ్వండి.

III చిన్న సమాధాన ప్రశ్నలు

1. గిడ్డంగి రసీదు నుంచి గిడ్డంగి వారెంట్ ను వేరు చేయండి. (ఏవేని 3)
2. శీతల గిడ్డంగిపై వ్యాఖ్యానించండి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. వివిధ రకాల గిడ్డంగులను వివరించండి. (ఏవేని 5)
2. గిడ్డంగుల విధుల యొక్క ప్రయోజనాలను వివరించండి (ఏవేని 5)

పరిశీలన గ్రంథాలు

1. కపూర్ N. D., వాణిజ్య సూత్రాలు.
2. గుల్షన్ ఎస్.ఎస్ మరియు ఎమ్ పిగుప్తా, కామర్స్ యొక్క ఎలిమెంట్లు
3. భూషణ్ Y. K. ఫండమెంటల్స్ ఆఫ్ బిజినెస్ ఆర్గనైజేషన్ అండ్ మేనేజ్‌మెంట్.

11th_Commerce_Telugu_Chapter 13.indd 126 22-02-2023 12:42:23

యూనిట్ II సేవా వ్యాపారము - 1

అధ్యాయం
14

రవాణా
(TRANSPORTATION)

CWQJZ

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. రవాణా యొక్క విభిన్న రకాలను అర్థం చేసుకోవడం.
ii. వ్యాపారానికి రవాణా యొక్క సేవలను వివరించడం.
iii. రవాణాలో ఉపయోగించే పత్రాలను తెలుసుకోవడం.
iv. కామన్ క్యారియర్ గురించి తెలుసుకోవడం.

పరిచయం

రావాణా సేవలు ఉత్పత్తిదారుని స్థలము నుంచి వినియోగదారుని స్థలము వరకు సాఫీగా రవాణా చేయడానికి దోహదపడుతుంది. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణ సౌకర్యం కూడా కల్పిస్తుంది. వివిధ రవాణా రకాలు దిగువన ఇవ్వబడ్డాయి.



14.01 రావాణా యొక్క అర్థం మరియు నిర్వచనం (Meaning and Definition of Transport)

రావాణా అనే పదం రోడ్డు, రైలు, కాలువ, సముద్ర మరియు వాయు రావాణా వంటి అన్ని రకాల క్లరికల్ మానసిక మరియు స్వాబావిక వృత్తి కలిగియుండుట అని అర్థం. వస్తువులు ఎక్కడ, ఎప్పుడు అవసరమైతే అప్పుడు అందుబాటులో ఉంచకపోతే ఎలాంటి ఉపయోగంఉండదు. రవాణ అనేది వాణిజ్యము యొక్క అంతర్గత భాగం. ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి (ఉత్పత్తి) మనుషులను, వస్తువులను తీసుకెళ్లడం వల్ల స్థలం మరియు సమయ ప్రయోజనమేర్పడును. ఇది స్థల అవరోదంను తొలగిస్తుంది.

K.K. సెక్సెనా ప్రకారం ఒక కొవ్వొత్తి చీకటి గదిలో ఎలా పనిచేయగలదో రవాణా వ్యవస్థ కూడ దాని వలే సేవ చేస్తుంది.

14.02 రవాణా రకాలు (Types of Transport)

రవాణా వ్యవస్థను రవాణా రకాలు, రవాణా మార్గాలు మరియు రవాణాలో ఉపయోగించే ప్రేరణ శక్తిని బట్టి వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు.

అ. ఉపరితల రవాణా (Surface Transport)

భూమి పై వాహనాల ద్వారా ప్రజలు మరియు సరుకులు రవాణాను ఉపరితల రవాణా అని అంటారు. దీనిని భూమి రవాణా అని కూడా అంటారు.

1. జంతువుల రవాణా (Pack Animals)

గుర్రం, కంచరగాడిద, గాడిద, ఒంటె, ఎనుగు మొదలైన జంతువులను ఉపయోగించి వెనుకబడిన ప్రాంతాలు, కొండలోయలు, అటవీ ప్రాంతాలు మరియు ఎడారి ప్రాంతాల రవాణాను జంతువుల రవాణా అని అంటారు. జంతువులను తక్కువ బరువులను తీసుకెళ్లడం కొరకు ఉపయోగిస్తారు. సాధారణంగా జంతువుల రవాణాను ఆధునత రవాణా సాధానాలు అందుబాటులో లేని ప్రాంతాలకు జంతువుల రవాణా కూడా గణనీయమైన పాత్రను పోషిస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 14.indd 127 22-02-2023 11:32:10

2. ఎద్దుల బండ్ల రవాణా (Bullock Carts)

భారతదేశంలో గ్రామీణ రోడ్డు రవాణా సరకుల రవాణా కొరకు మరియు కొండ మేదకు ప్రయాణికుల రవాణా కొరకు ఎద్దుల బండ్ల రవాణా ఒక ప్రధానమైనది. సమీప గ్రామాల నుండి రైల్వే నిలయాలు మరియు వివిధ గ్రామాలను అనుసంధానిస్తాయి. ఇది మార్కెట్టుకు సరకులను విక్రయించడానికి మరియు వినియోగ వస్తువులను గ్రామాలను తీసుకెళుతుంది.

దారి రవాణా (Pathways Transport)

ఇది కొండ ప్రాంతాలు అటవీ ప్రాంతాలు మరియు మారుమూల ప్రాంతాల ఒక పురాతర రావాణా రూపం. దీనిని రవాణా కోసం మనుషులు ఉపయోగిస్తారు.

3. రోడ్డు రవాణా (Road Transport)

రోడ్డు రవాణా అనేది అత్యంత ఆశాజనకమైన మరియు శక్తివంతమైన మార్గం దగ్గర మరియు మధ్యస్త దూర గ్రామల్లో నివసిస్తున్న అధిక సంఖ్యాకులను వివిధ ప్రాంతాలకు అనుసంధానం చేయడం ద్వారా దేశ ప్రధాన ప్రాంతాలలోకి తీసుకురావడానికి ఇది మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. ఇది సరళత్వం విశ్వసనీయత, వేగం మరియు నలుమూల సేవలు వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది ఇతర రవాణా విధానాల యొక్క సామర్థ్యాన్ని పెంపొందించడానికి సహాయపడును.

4. మోటార్ లారీలు మరియు బస్సులు (Motor Lorries and Buses)

నాగరికత ప్రారంభం నుండి ప్రజలు రోడ్లు ఏర్పాటు చేయడానికి మోటారు వాహనాలను ఉపయోగించడానికి కృషి చేస్తున్నారు. రోడ్డు రవాణాను విప్లవాత్మకంగా, వేగం, అధిక సామర్థ్యం గల వ్యవస్థను ప్రవేపెట్టి మోటారు లారీలు, బస్సులు మొదలగు రవాణాలకు చాలా ఘనత ఏర్పడింది. పెట్రోల్ యంత్రాలు మరియు డీజల్ యంత్రాల వాహనాలు ప్రవేశ పెట్టడం వల్ల రైల్వేలకు మంచి పోటిని ఇస్తోంది.



జంతువుల రవాణా



ఎద్దుబండ్ల రవాణా

5. ట్రామ్వేస్ (Tramways)

19 వ శతాబ్దంలో పెద్ద నగరాలకు అనువైన రవాణా రూపొందించబడినది. ట్రామ్వేలు మొదటిలో గుర్రపు స్వారీ ద్వారా నడుపుతూ తరువాత ఆవరిలో నడిచేవి మరియు ఇప్పుడు విద్యుత్ ద్వారా నడిపారు. దీనికి బరువును లాగు సామర్థ్యం చాలా ఎక్కువ. మోటారు బస్సులకు అధిక ఆధరణతో పెద్ద నగరాలలో గంటలు తరబడి రద్దీ (ట్రాపిక్) ను తట్టుకోగలుగుతున్నారు. ట్రామ్ వేలు నెమ్మదిగా తగ్గిపోయాయి. 1933 వరకు మద్రాసు నగరంలో ట్రామ్ వేలు ఉండేవి.

6. రైల్వే రవాణా (Railway Transport)

జేమ్స్ వాట్ ఆవరి యంత్రం ఆవిష్కరణ ప్రపంచ వ్యాప్తంగా రవాణా విధానంలో విప్లవాత్మక మార్పుతెచ్చింది. రైల్వే రవాణా ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వ్యవస్థీకృతమైన ఒక రవాణా వ్యవస్థ, ఎక్కువ దూరం ప్రయాణించడానికి రైలు మార్గాలు అత్యంత చౌకైన మరియు వేగవంతమైన రవాణా మార్గాలు. రైల్వేలు అత్యావశ్యమైన ప్రజాసేవను అందిస్తున్నాయి.

11th_Commerce_Telugu_Chapter 14.indd 128 22-02-2023 11:32:12



ట్రామ్వేస్



రైల్వే రవాణా

భారతీయ రైల్వే ప్రపంచంలో అతి పెద్ద రైల్వే సంస్థ. భారతీయ దేశవ్యాప్త అనుసంధానంలో ఇది ప్రపంచంలోనే 4 వ పొడవైన మార్గం. ఇది భారతీయ రైల్వే యాజమాన్యంలో ఉంది మరియు 65000 కిలోమీటర్లకు పైగా పొడవైన మార్గం కలిగి వుంది. ఈ అనుసంధానం 2013 నాటికి సుమారు 8 బిలియన్ల మంది ప్రయాణికులను (ప్రపంచంలో అత్యధికం) మోసుకెళ్లింది.

పట్టాలను వేయడం వంతేనల నిర్మాణం లోకోమోటివ్ల కొనుగోలు వంటి వాటికి భారీ మూలధనం అవసరం. ఒక దేశం అతిపెద్ద ప్రజా ప్రయోజనాల్లో రైల్వేలు ఒకటి. రైలు రవాణా అనేది రైలు పట్టాలు (ట్రాక్) మీద నడిచే చక్రాల వాహనాలపై ప్రయాణీకులను మరియు సరకులను రవాణ చేసే ఒక సాధనం. పారిశ్రామిక విప్లవంలో రైలు రవాణా చాలా ముఖ్యమైనదని పేర్కొనబడినది. మూడు రకాల పట్టాలు పనిచేస్తున్నాయి.

అవి (i) మీటర్ గేజ్ (ii) బ్రాడ్ గేజ్ మరియు (iii) న్యారోగేజ్.

రైల్వే రవాణా యొక్క ప్రయోజనాలు (Advantages of Railway Transport)

1. ఎక్కువ దూర ప్రాంతాలకు బరువైన మరియు అధిక సరకులను తీసుకెళ్లడానికి రైల్వేలు భాగా ఉపయోగపడును.
2. పగలు, రాత్రి, అనక ఎక్కువ దూరం ప్రయాణించడానికి నిత్యము సేవలు అందిస్తుంది.
3. ఇది మోటారు రవాణా కంటే మెరుగైన సరకు మరియు వస్తువులకు భద్రతను అందిస్తుంది. సాధారణంగా మూసి ఉన్న బండ్లలో (closed wagons) రవాణా చేయుటవలన వస్తువులు ఎండ, వర్షం మొదలైన వాటికి గురికావు.
4. ప్రారంభ పెట్టుబడి చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ ధీర్ఘకాలంలో రైల్వేలో నిర్వహణ ఖర్చులు చాలా తక్కువగా ఉంటాయి మరియు ఇది రవాణాకు సరుకులను ఎక్కువ దూరం తీసుకెళ్లడం కొరకు మోటార్ రవాణా కంటే తక్కువ సమయం అవసరం అవుతుంది.
5. ఇది నిత్య కాల పట్టిని అనుసరించును మరియు సంవత్సరం పొడవునా దీని సేవలు లభ్యం అవుతుంది.
6. ఇది వర్షము లేదా మెరిస్ వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రభావితం కాక నిత్యము సేవలను అందిస్తుంది.

రైల్వే రవాణా లోని నష్టాలు (Disadvantages of Railway Transport)

1. తక్కువ దూరం ప్రయాణించే వస్తువుల రవాణాకు మోటారు రవాణా కంటే రైల్వే ధరలు ఎక్కువ.
2. ఇది ఒక నిర్ధిష్ట పట్టాల ద్వార కొనసాగుతూ, నిర్ధిష్ట మార్గము నుండి మరొక్క మార్గమునకు బదలి చేయబడదు.
3. గ్రామీణ ప్రాంతాల్లో, తగినంత ట్రాఫిక్కు లేనందున, దీని నిర్వహణ ఖర్చు అర్ధికవంతము కాకపోవును.

11th_Commerce_Telugu_Chapter 14.indd 129 22-02-2023 11:32:15

4. రైలు పట్టాలు మరియు ప్రారంభ పెట్టుబడి కొరకు భారీ అధిక పెట్టుబడి అవసరం అవుతుంది. ఇది వినియోగదారులపై చార్జీలు పెరగడానికి కారణమవుతుంది.

5. రైల్వేలను పూర్తిగా వినియోగించుకోకపోతే, వ్యాగన్లు, కోచ్లు. సగం ఖాళీ అయితే, రైల్వేపై భారీ ఆర్థిక భాగం పడుతుంది.

14.03 రవాణా ఇటీవలి ధోరణులు (Recent Trends in Transportation)

అ) మెట్రో రైలు (Metro Rail)

మెట్రో రైలు అనేది ఇక మాస్ రాపిడ్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ (MRTS) ఇది ఒక సౌకర్యవంతమైన. వేగవంతమైన. సమర్థవంతమైన. విశ్వసనీయమైన పట్టణ రవాణా విధానం. వేగవంతమైన రవాణాను భారీ రైల్, మెట్రో , సబ్వే, ట్యూబ్ లేదా అండర్ గ్రౌండ్ అని కూడా అంటారు. ఇది సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో కనిపించే ఒక రకమైన అధిక సామర్థ్యం కలిగిన ప్రజా రవాణా.

ఆ) మోనో రైలు (Monorail)

మోనో రైలు ఒక రైలు వంటిది. కానీ ఒక రైలు పట్టాలు సంతులనం చేసే రెండు పట్టాలకు బదులు, మోనోరైల్ ఒక పట్టాపైన సంతులనంగా నడపబడుతుంది. పెద్ద నగరాల చుట్టూ ప్రజలు ప్రయాణము చేయడానికి మోనోరైలు తరచుగా ఉపయోగించబడుతున్నాయి. కొన్ని మోనో రైల్లు అయస్కాంతా పట్టాలు ఉపయోగించడం వలన రైళ్ళ మధ్య ఘర్షణ తగ్గించవచ్చు. 19 వ శతాబ్దంలో మొదటి మోనో రైలు కనిపెట్టబడింది.

ఇ) బుల్లెట్ రైలు (Bullet train)

హై–స్పీడ్ రైలు అనే ఒక రకమైన రైలు రవాణా ఇది ప్రత్యేక రోటింగ్ స్టాక్ మరియు ప్రత్యేక పట్టాల యొక్క సమైఖ్యతను ఉపయోగించి, సంప్రదాయ రైలు ట్రాపిక్ కంటే గణనీయంగా వేగంగా పనిచేస్తుంది. 1964 లో జపాల్లో మొట్టమొదటి ఈ బుల్లెట్ రైలు కార్యకలాపాలు ప్రారంభించబడినది. హై–స్పీడ్ రైళ్లు సాధారణంగా నిరంతరంగా వెల్డెడ్ రైలు యొక్క ప్రామాణిక గేజే పట్టాలపై (standard gauge tracks) పని చేస్తాయి.



మెట్రో రైలు



మోనో రైలు

ఈ) గొట్టపు రవాణా (Pipeline Transport)

గొట్టము ద్వారా సరకులు లేదా పదార్థాలు రవాణా చేసే ఒక విధానం గొట్టములలో ద్రవము మరియు వాయువు రవాణా చేస్తారు. ముడి మరియు శుద్ధి చేయబడ్డ పెట్రోలియం, ఆయిల్, సహజవాయువు మరియు బయో ఇంధనం మొదలైన ఇంధనాలు, మరియు మురికి నీరు, బురద మరియు నీరు వంటి ఇతర ద్రవాలను రవాణా చేయడం కొరకు గొట్టములు ఉపయోగిస్తారు. వీటిని అమర్చడానికి భారీ పెట్టుబడి అవసరం అవుతుంది.

ఉ) కన్వేయర్ రవాణా (Conveyor Transport)

ఇది రవాణా విధానం యొక్క విస్తృత రకం, దీనిలో కన్వేయర్ బెల్ట్ యొక్క భావన నుంచి అభివృద్ధి చేసిన ఒక విధానం. ఉదాహరణ కన్వేయర్ బెల్ట్ వాటి చుట్టూ తిరిగే నిరంతర లూప్ మెటీరియలతో రెండు లేదా అంతకంటే ఎక్కువ కప్పి, ఎస్కలేటర్ , ఎలివేటర్, భవనము యొక్క అంతస్థులకు వ్యక్తులను తీసుకెళ్లడం మొదలైనవి.

11th_Commerce_Telugu_Chapter 14.indd 130 22-02-2023 11:32:17



బుల్లెట్ రైలు



గొట్టపు రవాణా



రోప్ ద్వారా రవాణా



హైపర్ లూప్ రవాణా

ఊ) రోప్ ద్వారా రవాణా (Ropeway Transport)

రోప్ వే అనేది నావల్ లిఫ్టింగ్ పరికరంలో మరో రవాణా మార్గం. రోడ్డు నిర్మాణం అవాస్తనికంగా మరియు ఖర్చులో కూడుకున్నది. నిర్ధిష్ట పరిమితి సరకులు లేదా వ్యక్తులను (నేవల్ లిఫ్టింగ్ పరికరం) విద్యుత్ సాయంలో రవాణా చేయవచ్చు. కొండ ప్రాంతాలలో రోప్ వే రవాణా వ్యవస్థ అనువైన రవాణా సాధనంగా ఉంటుంది.

ఎ) హైపర్ లూప్ రవాణా (Hyper loop Transport)

హైపర్ లూప్ అనేది ఒక ప్రతిపాదిత రవాణా వ్యవస్థ ఇది ఒక ట్యూట్ ద్వారా అధిక వేగంతో పాడ్లు లేదా కంటైనీర్లు ప్రయానించడానికి క్యూమ్ లోనికి పంప్ చేయబడుతుంది. ట్రైన్ పాడ్స్ అయస్కాంత లెవిటేషన్ టెక్నాలజీ ఉపయోగించి తేలుతాయి. లేదా ఎయిర్ కాస్టర్ స్కిస్ ఉపయోగించి తేలుతాయి. పక్లు ఎయిర్ హాకీ టేబుల్ వలే ప్రయాణిస్తాయి. సొరంగంలో అంత చిన్న ఘర్షణతో పాడ్ 760 mph యొక్క ప్రాజెక్ట్ చేయబడ్డ టాప్ స్పీడ్లలో అపారమైన వేగంతో ప్రయాణించగలుగుతుంది. హైపర్ లూప్ అనేది ఒక భవిష్యత్ రవాణా వ్యవస్థ. హైపర్ లూప్ కొరకు టన్నెల్స్ భూమి పైన లేదా దిగువన నిర్మించబడతాయి. కేవలం 3 మీటర్ల వ్యాసం వద్ద సంప్రదాయ రైలు లేదా రోడ్డు కంటే చిన్న గ్రౌండ్ పుట్ ప్రింట్ ఉండదు. ఎలస్ మస్క్ అనే పారిశ్రామికవేత్త 2012 లో ఈ రవాణా విధానాన్ని " ఐదవ రవాణా విధానం" గా ప్రతిపాదించారు.

ఆ) జల రవాణ (Water Transport)

నీరు ప్రకృతిప్రసాదించిన ఉచిత బహుమతి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని క్రమంగా వినియోగించుకోవడం ద్వారా మానవ నాగరికత, ఆర్థిక, రాజకీయ సైనిక కార్యకలాపాల కోసం జలవనరులను వినియోగించింది. నిర్మాణంలో గణనీయమైన మెరుగుదల డిజైన్ మోటివ్ పవర్, ఓడలు మరియు పడవల యొక్క వేగం మరియు భద్రత కారణంగా జల రవాణాలో గణనీయమైన పురోగతి చోటు చేసుకుంది.

11th_Commerce_Telugu_Chapter 14.indd 131 22-02-2023 11:32:20

జల రవాణా అనేది ఒక సముద్రం, మహాసముద్రం, సరస్సు, కాలువ , నది మొదలైన వాటిలో, ఓడ లేదా పడవ ద్వారా ప్రజలను వస్తువులను తరలించే ప్రక్రియ. జల రవాణా రెండు రకాలున్నవి.

1) స్వదేశ జలమార్గాలు

2) సముద్ర జలమార్గాలు.

(i) స్వదేశ జలమారాలు (Inland Waterways)

స్వదేశ జలమార్గాలలో నదులు, కాలువలు మరియు సరస్సులు ఉంటాయి. దీనిని అంతర్గత జల రవాణా అని కూడా అంటారు, సహజ సిద్ధంగా ప్రవ హించే నదులను సహజ జలమార్గాలు అంటారు. కాలువలు మరియు కాలువల్లో ప్రవహించే నదులు కృత్రిమ జలమార్గాలు అనే కోవకు చెందినవి. సాధారణంగా ప్రజలను, వస్తువులను రవాణా చేయడానికి నదులపై పడవలు, స్టీమర్లు నడుపుతుంటారు. నదులు తగినంత లోతుఉన్న చోట పెద్ద ఓడలు కూడా వాటి పై ప్రయాణించే అవకాశం ఉంది. కాలువలు మానవ నిర్మిత జలమార్గాలు, ప్రయోజనాల కొరకు ఇవి నిర్మించబడ్డాయి.



బోట్-హౌస్



యాచ్

స్వదేశ జలమార్గాల ప్రయోజనాలు (Advantages of inland waterways)

అ) ఇతర రవాణా విధానాల కంటే ఇది అత్యంత చౌకైన రవాణా విధానంగా పరిగణించబడుతుంది.

ఆ) రవాణా సమయంలో కులదుపులు మరియు వణుకువ లేకపోవడం వల్ల సరకులను సజావుగా తీసుకెళుతుంది. గాజు, మట్టితో చేయబడిన పెళుసుగా ఉండే వస్తువులకు ఎలాంటి నష్టం వాటిల్లకూండా రవాణచేయడానికి ఇది ఎంతో అనుకూలమైనది.

ఇ) భారీ సరకుల రవాణాకు తగినది.

ఈ) జల రవాణాలో కాలుష్యం తక్కువగా ఉంటుంది.

ఉ) రోడ్డు మరియు రైలు రవాణాలో పోలిస్తే, నది సేవలపై ప్రారంభ పెట్టుబడి అదేవిధంగా వాటి నిర్వహణ ఖర్చు చాలా తక్కువగా ఉంటుంది.

స్వదేశ జలమార్గాల నష్టాలు (Disadvantages of inland waterways)

అ) ఇది అత్యంత నెమ్మదిగా ఉండే రవాణా మార్గం. దీనితో పోలిస్తే, రైలు మార్గాలు వేగవంతమైన, సురక్షితమైన మరియు చౌకైన రవాణా మార్గాలు.

ఆ) వర్షకాలంలో వరదలు, వేసవి కాలంలో నీటి ప్రవాహం లేకపోవడం వల్ల పడవలు మరియు స్టీమర్లపై ప్రభావం చూపుతాయి.

ఇ) కొన్నిసార్లు నదులు కూడా తమ మార్గాన్ని మార్చుకుంటాయి. ఈ రవాణా సాధనాల వినియోగం నిలిచిపోవడానికి మరియు అనిశ్చితానికి దారితీస్తుంది.

(ii) మహాసముద్రము లేదా సముద్రము రవాణా (Ocean or Sea Transport)

ప్రపంచంలో దేశాల మధ్య ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక సంబంధాల అభివృద్ధితో సముద్ర రవాణా గణనయమైన పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ వాణిజ్యానికి సహాయం చేయడంలో గణనయమైన స్థానం కలిగిఉంది. చౌకదనం అనేది గొప్ప సుగుణం. దేశాల మధ్య తక్కువ వెలైన. భారీ సరకు రవాణా సముద్ర రవాణా పాత్ర ప్రశంసనీయం.

11th_Commerce_Telugu_Chapter 14.indd 132 22-02-2023 11:32:20

మహాసముద్ర రవాణా రకాలు
(Types of Ocean Transport)

మహాసముద్ర రవాణాను రెండు విస్తృత విభాగాలుగా విభజించవచ్చు.

అ) తీర ప్రాంత రవాణా (Coastal shipping)

ఫ్యాక్టరింగ్ అనేది లాటిన్ పదం "*facere*" నుంచి వచ్చింది. దీని అర్థం తయారు చేయడం లేదా చేయు అని అర్థం ఫ్యాక్టరింగ్ అనేది ఒక ఏర్పాటు, దీనిలో కంపెనీ యొక్క వర్తక రుణాలను ఒక ఆర్థిక సంస్థకు తరగు ద్వారా విక్రయించబడుతుంది. ఫ్యాక్టర్ ఒక సంస్థ యొక్క ఖాతా వసూలన్ను (రుణగ్రస్తులు మరియు వసూలు బిల్లులు) కొనుగోలు చేసే ఏజెంట్ మరియు దాని యొక్క నిర్వహన మూలధన (working capital) ఆవశ్యకతలను తీర్చడం యొక్క ప్రధాన ప్రయోజనం ఏమిటంటే, చిన్న లేదా పెద్ద వ్యాపార సంస్థ రోజువారీ చెల్లింపులను తీర్చడం కొరకు స్వల్ప కాలిక ఆర్థిక సహాయాన్ని (working capital) అందుకుంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సమర్పించిన నివేధికలో సి.యస్ కళ్యాణసుందరం నిర్వచనం ప్రకారం "ఒక ఆర్థిక సంస్థ" తన ఖాతాదారులకు పరపతి మరియు సేకరణ విధులను నిర్వర్తించే నిరంతర ఏర్పాటుగా నిర్వచించాడు. (అప్పు నష్టాలకు సంబంధించి, అంటే, ఖాతాదారుల యొక్క ఆర్థిక అసమర్థత లేదా చెల్లించలేని విధంగా), అమ్మకపు పుస్తకాలను నిర్వహణ చేయడం, అటువంటి ఖాతాలకు సంబంధించిన ఇతర ఖాతా పుస్తకాల పనులకు హాజరు కావడం మరియు ఇతర సహాయక విధులను నిర్వహించడం:

ఫ్యాక్టరింగ్ రెగ్యులేషన్ చట్టము 2011 లో వసూలీ మరియు అనుబంధ బాధ్యతలు కేటాయించబడ్డ ఫ్యాక్టర్స్ నమోదు చేయడం మరియు నియంత్రణ చేస్తుంది.

సి) ఫ్యాక్టరింగ్ ప్రక్రియ (Factoring Process)

ఎ) ఇన్వాయిస్ కొనుగోలు కొరకు సాధారణంగా ఆర్థిక సంస్థలుగా ఉండే కారకంతో ఒక ఫ్యాక్టరింగ్ ఏర్పాటులోనికి సంస్థ ప్రవేశించింది.

బి) అరువు ప్రాతపదికన సరకులు విక్రయించినప్పుడల్లా, ఇన్వాయిస్ తయారు చేయబడుతుంది. మరియు దీని యొక్క ప్రతిని ఫ్యాక్టరింగుకు పంపబడుతుంది.

సి) సంస్థ ద్వారా చెల్లించాల్సిన రుణ మొత్తం ఫ్యాక్టరింగ్ బదిలీ చేయబడుతుంది మరియు ఇది ఖాతాదారులకు తెలియజేయబడుతుంది.

డి) గడువు తేదీనాడు, ఖాతాదారుల నుంచి ఫ్యాక్టరింగ్ ద్వారా మొత్తం సేకరించబడుతుంది.

సి) సేవా రుసుములను కలిగి ఉన్న తరువాత, మిగిలిన మొత్తాన్ని ఫ్యాక్టర్ ద్వారా సంస్థకు పంపబడుతుంది.



డి) ఫ్యాక్టరింగ్ యొక్క లక్షణాలు (Features of Factoring)

ఎ) పుస్తక – ఋణాల నిర్వహణ :

ఒక వ్యాపారి సంస్థ యొక్క రుణగ్రస్తులు ఖాతాలను నిర్వహించే బాధ్యతను ఒక ఫ్యాక్టర్ తీసుకొంటాడు.

బి) క్రెడిట్ కవరేజ్ :

ఈ ఫ్యాక్టర్ తన కీలక వ్యాపారంపై దృష్టి కేంద్రీకరించడానికి అమ్మకాల రాని బాకీలు నష్టపోయే అపాయాల భారాన్ని అంగీకరిస్తాడు.

11th_Commerce_Telugu_Chapter 16.indd 156 22-02-2023 12:12:23

సి) నగదు అడ్వాన్సు:

మొత్తం ఖాతాలో సుమారు 80 శాతం ముందస్తూ నగదుగా ఖాతాదారునికి చెల్లించబడుతుంది.

డి) ఖాతాదారులకు సలహా :

రిమైండర్ల (గుర్తుచేయడాలు) జారీ చేయడం, పాక్షిక చెల్లింపులు అందుకోవడం, చెక్కుల సేకరణ అనేది ఫ్యాక్టరింగ్ సేవలలో ఒక భాగం.

ఈ) ఖాతాదారులకు సలహా:

రుణగ్రస్తుల గత చరత్ర నుంచి ఖాతాదారుని యొక్క పరపతి అర్హత, ఖాతాదారుని యొక్క ఉత్పత్తుల గురించి ఖాతాదారుని యొక్క అవగాహన మొదలైన వాటి గురించి సలహా ఇవ్వగలుగుతుంది.

ఎఫ్) ఫ్యాక్టరింగ్ యొక్క రకాలు (Types of factoring)

ఎ) పూర్తి సేవ ఫ్యాక్టరింగ్ లేదా రీకోర్స్ ఫ్యాక్టరింగ్లేకుండా

ఒక ఫ్యాక్టరింగ్ ఫైనాన్సింగ్ అమ్మకాల ఖాతా పుస్తకాలను నిర్వహణ , తన స్వంత అపాయాల రుణ సేకరణ మరియు అవసరమైనపుడు సలహా సేవలను అందించడం వంటి పూర్తి సేవలను అందించడానికి అంగీకరించు విధనమును పూర్తిసేవా ఫ్యాక్టరింగ్ అని అంటారు.

బి) రీకోర్స్ ఫ్యాక్టరింగుతో:

ఫాక్టర్ పరపతి అపాయాలను తీసుకొనే ఫ్యాక్టర్లను రీకోర్స్ ఫ్యాక్టరింగ్ అని అంటారు. ఒక దేశ రుణగ్ర హీతగడువు తేదీనాడు చెల్లింపు చేయడంలో విఫలమైనట్లయితే అది ఫ్యాక్టరింగ్ ద్వారా తిరిగి సంస్థకు కేటాయించబడుతుంది. ఇక్కడ మొత్తం సేకరించే బాధ్యత అమ్మక సంస్థపై ఉంటుంది.

సి) పరిపక్వత ఫ్యాక్టరింగ్ :

ఈ రకంలో రుణగ్రహీతల నుంచి పరిక్వత సమయంలో మొత్తం సేకరించిన తర్వాత మాత్రమే సంస్థకు ఆర్థిక సహాయాన్ని ఫైనాన్స్ చేయడానికి ఫ్యాక్టరింగ్ అంగీకరస్తుంది.

డి) అంతర్జాతీయ ఫ్యాక్టరింగ్

ఎగుమతిదారుని యొక్క క్లెయింలు ఆర్థిక సంస్థకు అప్పగించనప్పుడు మరియు ఎగుమతి ఇన్వాయిస్ ఆధారంగా ముందస్తూ ఆర్థిక సహాయాన్ని అంతర్జాతీయ (ఇంటర్నేషనల్) ఫ్యాక్టరింగ్ అని అంటారు. క్లయింట్ సంస్థ ఫ్యాక్టర్ మరియు వినియోగదారులకు సంబంధించిన ఫ్యాక్టరింగ్ ప్రక్రియ దిగువ ఇవ్వబడింది.

ఈ) ఫ్యాక్టరింగ్ vs పోర్ఫైటింగ్

పోర్ఫైటింగ్ అనేది సరకులను మరియు సేవల ఎగుమతి నుంచి ఉత్పన్నమయ్యే వసూళ్ళ యొక్క బ్యాంకు లేదా ఏదైనా ఇతర ఆర్థిక సంస్థ ద్వారా నాన్ రీకోర్స్ కొనుగోలుగా నిర్వచించబడుతుంది.

భారతదేశంలో ఫ్యాక్టరంగ్ కంపెనీలకు ఉదాహరణలు:

క్యాన్ బ్యాంక్ ఫ్యాక్టర్స్ లిమిటెడ్ http://www.canbankfactors.com

SBI గ్లోబల్ : http://www.sbiglobal.in

IFCI ఫ్యాక్టర్స్ లిమిటెడ్: http://www.ifcifactors.com

ఎక్స్ పోర్టు క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: https://www.ecgc.in/Portal/productnservices/maturity/mfactoring.asp

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SIDBI):http://www.sidbi.com/?q=receivable-finance-scheme

G. ముగింపు

ఖాతాల వసూలలకు విరుద్దంగా ఆర్థిక సంస్థల నుంచి స్వల్పకాలిక అప్పులను పొందడం ద్వారా వ్యాపారాన్ని సజావుగా నడపడానికి ఫ్యాక్టరింగ్ సాయపడుతుంది. ఫ్యాక్టరింగ్ అనేది అంతర్జాతీయ ఎగుమతిలపై దృష్టి సాదించడం ద్వారా పోర్ఫైటింగ్ యొక్క వైవిధ్యాన్ని కలిగి ఉంటుంది.

11th_Commerce_Telugu_Chapter 16.indd 157 22-02-2023 12:12:23

క్రమ సంఖ్య	లక్షణాలు	ఫ్యాక్టరింగ్	పోర్ఫైంటింగ్
1.	ఆర్థిక సహాయ ఆధారము	ఆర్థిక సహాయము అనేది ఎగుమతిదారుని పరిపతి స్థోమతపై ఆధారపడి ఉంటుంది.	ఆర్థిక సహాయము అనేది భ్యాంకు యొక్క ఆర్థిక లభ్యతపై ఆధారపడి ఉంటుంది.
2.	ఖర్చు	ఖర్చును విక్రేత భరిస్తాడు.	ఖర్చును విదేశీ కొనుగోలుదారులు భరిస్తాడు.
3.	అనుకూలత	స్వల్ప కాలిక పరిపక్వలావాదేవీలకు అనుకూలమైది.	మద్యకాలిక పరిపక్వ లావాదేవీలకు అనుకూలమైనది.
4.	ఆర్థిక పరిధి	కేవలం కొంత శాతం మాత్రమే వసూలి యొక్క ప్యాక్టర్ ముందస్తు చేయబడుతుంది.	పూర్తి ఆర్థిక సహాయం లభ్యం అవుతుంది.
5.	అపాయం	అపాయాన్ని విక్రేతకు బదిలీ చేయబడును	అన్ని అపాయాలను పోర్ఫైటర్ భరిస్తాడు.





16.03 లాజిస్టిక్ (LOGISTICS)

ఎ. అర్థం : (Meaning)

సమర్థవంతమైన మరియు ప్రభావితమైన వస్తువుల పంపిణీ విధానమును సాధించడం కొరకు లాజిస్టిక్ రవాణా మరియు సంబంధిత ప్రాంతాల తార్కిక విస్తరణ గా చెప్పవచ్చు.



బి. లాజిస్టిక్స్ నిర్వహణ : (Logistics Management)

లాజిస్టిక్ నిర్వహణ అనేది సమయం మరియు స్థలాన్ని (తయారుదారుల నుండి వినియోగాదురుల వరకు) అధికమించుడానికి సరకులను అనుమతించడానికి అవసరమైన బౌతిక, నిర్వహణ మరియు సమాచారాత్మక పద్ధతి, డిజైను మరియు కార్యచరణగా నిర్వహించబడుతుంది. విభిన్న కార్యకాలాపాలు మరియు ఇతర విధుల సమైక్యత వీక్షణ అవసరం అవుతుందని ఇది తెలియజేస్తుంది. ఈ కార్యకలాపాలు వాల్యూ చైయిన్లో భాగంగా ప్రాతినిధ్యం వహిస్తాయి, దీనిని పోర్టర్ అనుసతినిచే జనరిక్ వాల్యూ చైయిన్ అని చెప్పబడింది. అన్ని సంస్థలు ప్రాధమిక మరియు మాధ్యమిక కార్యకలాపాల సమకూర్పుగా చూడబడతాయి.

11th_Commerce_Telugu_Chapter 16.indd 158 22-02-2023 12:12:23

సి. నిర్ణయాలు (Decisions)

లాజిస్టిక్స్ నిర్వహణ సమగ్ర విధానం కొరకు వివిధ నిర్ణయాలే అవసరం అవుతుయి. అవి : ఉత్పత్తి డిజైన్లు, ప్లాంటు యొక్క ప్రదేశము మార్కెట్లు/వనరుల ఎంపిక , ఉత్పత్తి రూపం, పంపిణీ/డీలర్ నెట్వర్క్ డిజైన్, గిడ్డంగుల ప్రదేశం, ప్లాంటు లే-అవుట్ మరియు లాజిస్టిక్స్, కేటాయింపు డిజైన్, ఉత్పత్తి ప్రణాళిక, సరకు నిల్వ నిర్వహణ, సరకు, నిల్వ స్థాయి. రవాణా మాధ్యమాల ఎంపిక షిప్పింగ్ పరిమాణ మరియు మార్గాల నిర్ణయాలు మరియు రవాణ ఒప్పందం, ప్యాకేజింగ్, వస్తువుల నిర్వహణ, గిడ్డంగుల కార్యకలాపాలు.

డి) ముఖ్య పాత్రలు (Key Actors)

షిప్పర్లు, (లాజిస్టిక్స్ యొక్క ఉపయోగదారులు) సరఫరధారులు (లాజిస్టిక్స్ సేవలు), క్యారియర్లు (రైలు, రోడ్డు, వాయు , నీరు, గొట్టం, రోప్,వె) గిడ్డంగుల ఏర్పాటుదారులు, టెర్మినల్ ఆపరేటర్లు (పోర్టులు, స్టెవడోర్లు మొదలైనది) ప్రభుత్వం (లాజిస్టిక్స్ రెగ్యులేటర్).

లాజిస్టిక్స్ పాత్రలను సమస్వయం చేయడంలో ప్రోయాక్టివ్ మేనేజ్మెంట్ దృష్టిని తీసుకొంటు సమస్వయం చేయడంలో క్రియాశీల నిర్వహణలో శ్రద్ద వహించే సంస్థలు లాజిస్టిక్స్ ఖర్చులు మరియు మెరెగైన వినియోగదారుల సేవలకు దారితీస్తుంది.

ఈ) ప్రభుత్వ పాత్ర : (Role of Government)

భారతదేశంలో లాజిస్టిక్సులో ప్రభుత్వం గణనీయమైన పాత్రను పోషిస్తుంది. లాజిస్టిక్స్ పై ప్రభావం చూపే ముఖ్యమైన చట్టాలు: కేంద్ర అమ్మకాల పన్ను మరియు ప్రాంతీయ అమ్మకాల పన్ను, కన్వెన్యెంటు పన్ను, తయారి సుంకము, ఆక్ట్రామ్ మరియు ప్రవేశ పన్ను, ప్యాకింగ్ వస్తువుల యొక్క ఉపయోగం MODVAT, GST, మోటార్ వాహనాల చట్టం మరియు ఇతర మోడ్ల కొరకు ఇదే విధమైన చట్టాలు మరియు పంపిణీ నియమాలు.

ఎఫ్) లాజిస్టిక్స్ దరఖాస్తులు వర్గీకరణ: (Classification of Logistics Applications)

ప్రత్యా మ్నాయాలను పరీక్షించడం మరియు మదింపు చేసే ప్రక్రియలో వివిధ కోణాల నుంచి వచ్చిన





ధరఖాస్తుల ఆధారంగా లాజిస్టిక్స్ నిర్వహణను వర్గీకరించవచ్చు. అవి 1. నిర్ణయాల ప్రకారం. 2. పాత్రుల వారీగా 3. ఇన్ బౌండ్ లాజిస్టిక్స్ మరియు అవుట్ బౌండ్ లాజిస్టిక్స్.

జి) లాజిస్టిక్స్ వ్యయం యొక్క అంశాలు : (Elements of Logistics Cost)

లాజిస్టిక్స్ ఖర్చులో ముఖ్యమైన అంశాలు: సరకు నిల్వ వనరులు (ప్రొడక్ట్ ఇన్వెంటరీ) ఫైఫ్లైన్ ఇన్వెంటరీ, గిడ్డంగి మరియు డీలర్ల వద్ద వస్తువుల సరకు నిల్వ, రవాణా గిడ్డంగి కార్యకలాపాలు, ప్యాకేజింగ్; రవాణా వినియోగదారుల షాపింగ్.

హెచ్) లాజిస్టిక్స్ నిర్వహణలో మోడల్స్ (Models in Logistics Management)

కార్యపరిశోధన (Operations Research) నుండి దిగువ పేర్కొన్న వివిధ పరియాణాత్మక మోడల్స్ ఉపయోగించి లాజిస్టిక్స్ యొక్క నిర్ణయ వ్యాప్తిని పరిష్కరించవచ్చు. 1) పోర్ట్ఫోలియో, మోడల్స్) మేధమేటికల్ ప్రోగ్రామింగ్ మోడల్స్, అలాట్ మెంట్, మోడల్, డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ డిజైన్ మోడల్స్.

11th_Commerce_Telugu_Chapter 16.indd 159 22-02-2023 12:12:23

3) ఇన్వెంటరీ మోడల్స్ 4) రూటింగ్ మోడల్స్, 5) షెడ్యూలింగ్ మోడల్స్ 6) ప్రత్యామ్నాయాల విశ్లేషణ

I. లాజిస్టిక్స్ మరియు మౌళిక సదుపాయాలు (Logistics and Infrastructure)

సాధారణంగా మంచి రవాణా, నిల్వ, హ్యాండింగ్ మరియు సమాచార మౌళిక సదుపాయాలే సమవర్ధతవంతమైన లాజిస్టిక్స్ నిర్వహణకు సాయపడుతుంది. భారతదేశంలో రవాణాలో ఎక్కువ భాగం రోడ్డు మరియు రైలు మార్గాల ద్వారా జరుగుతుంది. పైప్ లైన్, జలరవాణాను మరింత పూర్తిస్థాయిలో వినియోగించాల్సి ఉంటుంది. అధిక విలువ కలిగిన వస్తువుల కొరకు వాయు రవాణా ఉపయోగించబడుతుంది. రవాణా మౌళిక సదుపాయాలలో రైట్ ఆఫ్ వే వాహనాలు , ప్రేరణ శక్తి (Motive power) టెర్మినల్స్, నిర్వహణ / పద్ధతుల వంటి సమస్యలను గుర్తించడం కొరకు ప్రేమ్ వర్క్ ఉపయోగించబడుతుంది.

జె) సరఫరా గొలుసు నిర్వహణకు లాజిస్టిక్స్ నిర్వహణ : (Logistics Management to Supply Chain Management)

లాజిస్టిక్స్ నిర్వహణ, డిమాండ్ మరియు సరఫరా మధ్య ఒక స్థిర అంతరాన్ని సమర్ధవంతంగా నిర్వహించడంలో వ్యవహరస్తుంది. అయితే సరఫరా గొలుసు నిర్వహణ ప్రతిస్పందించే నాణ్యత మరియు డిజైన్ల వంటి విలువ సృష్టి యొక్క చురుకైన స్వభావాన్ని గుర్తించడానికి ప్రయత్నిస్తుంది. అందువల్ల, ఇది మరింత ఎక్కువ కాలము సమర్ధవంతమైన నిర్వహణ ప్రతిస్పందనను లక్ష్యంగా చేసుకుంటుంది. SCM ఖర్చును తగ్గించడం కంటే లాభముపై దృష్టి సాదిస్తుంది. LM ప్రక్రియ సరపరా ఆధారితమైనది మరియు SCM మరింత డిమాండ్ ఆధారితంగా ఉంటుంది.

16.04అవుట్‌సోర్సింగ్: (OUTSOURCING)

ఎ. అవుట్ సోర్సింగ్ యొక్క అర్థం : (Meaning of Outsourcing)

ఇటీవల సేవా రంగంలో ఒక కొత్త తరహావ్యాపారం ప్రపంచంలో ప్రాముఖ్యం పొందింది. దీనిని బిజనెస్ ప్రోసెస్ అవుట్ సోర్సింగ్ (BPO) అని అంటారు. BPO అనేది నిత్య స్వభావము ఉండే పనిని అవుట్ సోర్సింగ్ చేయడం, ఇది బాహ్య ఏజెన్సీకి తెలియజేస్తుంది. ఈ పద్ధతిని అమెరికాలో కొన్ని కంపెనీల్లో ప్రారంభించారు. ఒక కంపెనీ యొక్క ప్రతినిత్య పనిపై సమయం కేటాయించకుండా, క్లిష్టమైన సమస్యలపై దృష్టి సారిస్తారు. తరువాత కాలంలో ఇతర దేశాలలో కూడా ఇది ప్రాముఖ్యం పొందింది. ఉదాహరణకు ఒక ప్రకటన రూపకల్పన, అమ్మకాల తర్వాత సేవ ఖాతాల నిర్వహణ మొదలైనవి అవుట్ సోర్స్ చేయవచ్చు. కంపెనీలు తమ కీలక సామర్యాన్ని గుర్తించి, ఆ విధిపై దృష్టి కేంద్రీకరించాలి మరియు ఆ విధులలో ప్రత్యేకంగా ఉన్న ఇతర ఏజెన్సీలకు ఇతర ప్రతినిత్య విధులను అవుట్ సోర్స్ చేయాలి.



బి. అవుట్ సోర్సింగ్ యొక్క లక్షణాలు : (Features of Outsourcing)

1. ప్రధానముకాని వ్యవహారములను బయటి వ్యక్తికి బదిలీ చేయడం

నిర్వహణ, హౌస్ కీపింగ్ కంపెనీలు బయటివారికి అవుట్ సోర్సింగ్ చేయవచ్చు. వ్యాపారం యొక్క స్వభావాన్ని బట్టి కార్యకలాపాలు ప్రధానమైన లేదా ప్రధానములేని వ్యవహారాలుగా గుర్తించబడుతాయి.

2. ఔట్ సోర్సింగ్ ఒప్పందానికి లోబడి వుంటుంది

కంపెనీలు తమ ప్రధాన వ్యాపారంపై దృష్టి సారించి తమ కార్యకలాపాలను అవుట్ సోర్సింగ్ చేయడం ప్రారంభించడంతో, బాహ్య ఏజెన్సీలతో ఒక ఒప్పందం కుదుర్చుకుని, రోజువారీ కార్యకలాపాలను ఒప్పంద ప్రాతిపదికను నిర్వహిస్తాయి.

11th_Commerce_Telugu_Chapter 16.indd 160 22-02-2023 12:12:23

3. అవుట్ సోర్సింగ్ ద్వారా కార్యచరణ సామర్థ్యం

కంపెనీలు తమ వ్యాపార వ్యవస్థలో ప్రత్యేకతను కలిగి ఉంటాయి, ఎందుకంటే వారి వద్ద లభ్యం అయ్యే సమయాన్ని ఉత్పత్తి యొక్క నాణ్యతను మెరుగుపరచడానికి దారితీసే కీలక కార్యకలాపాల కొరకు ఉపయోగపడుతుంది.

4. మెరుగైన వినియోగదారుల సంతృప్తి

సకాలంలో డెలివరీ మరియు మెరుగైన సేవల ద్వారా వినియోగదారుల సంఖ్యను పెంచవచ్చు. అవుట్ సోర్సింగ్ వినియోగదారులు సంతృప్తికి సహాయపడుతుంది మరియు అదే ఉత్పత్తిని మళ్ళీ మళ్ళీ కొనుగోలు చేయడానికి సహాయపడుతుంది.

5. ఖర్చు తగ్గింపు

పోటీ ధరను నిర్ణయించడం కొరకు ప్రపంచ పోటీతత్వం ద్వారా మనుగడ సాగించడానికి మరియు లాభాన్ని పొందడానికి ఏకైక మార్గం. శ్రమ విభజన మరియు ప్రత్యేకతతో పాటుగా మంచి నాణ్యత కలిగి ఉత్పత్తి ఖర్చును తగ్గిస్తుంది. ఉదాహరణకు పరిశోధన మరియు అభివృద్ధి, తయారు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి మొదలైనవి.

సి) ప్రధాన్య మరియు ప్రధాన్యతలేని కార్యకలాపాలు: (Core and Non Core activities)

ప్రధాన్యతలేని కార్యకలాపాలు కంటే తమ కీలక కార్యకలాపాలపై ఆసక్తి కనబరిచే విధంగా కంపెనీలు దీర్ఘకాలంలో ప్రయోజనం పొందవచ్చు. ఒక కీలక కార్యకలాపంలో అనుభవం నైపుణ్యం, సమర్థత మరియు పెట్టుబడి వంటి రంగాలలో కూడా ప్రత్యేకత ఉండాలి. ప్రధాన్యములేని కార్యకలాపాలను వారి రంగంలో ప్రత్యేకత ఉన్న బయటి వారికి అవుట్ సోర్స్ చేయవచ్చు.

డి) ప్రయోజనాలు (Benefits)

1. కీలక కార్యకలాపాలపై దృష్టి కేంద్రీకరించడం

కంపెనీలు తమ ప్రధాన రంగము పై దృష్టి సాధించవచ్చు, కంపెనీ ప్రత్యేక సామర్థ్యం ఉన్న కొన్ని ప్రాంతాల్లో మిగిలిన కార్యకలాపాలు (నాన్ కోర్) బయటి ఎజెన్సీలకు అవుట్ సోర్స్‌గా చేయవచ్చు.

2. ఆర్థిక అభివృద్ధి భర్తీ చేయడానికి

అవుట్ సోర్సింగ్ వ్యవస్థాపకత్వాన్ని ఉద్దీపనం చేస్తుంది. ఉపాధి అవకాశాలను ప్రోత్సాహిస్తుంది. ఎగుమతులను విస్తరిస్తుంది. ఆర్థిక వ్యవస్థ యొక్క అద్భుతమైన ఎదుగులకు దోహదపడుతుంది.

3. ఉపాధి అవకాశాలను ప్రోత్సాహిస్తుంది

తమ ప్రధానము కాని (నాన్ కోర్) కార్యకలాపాలను అవుట్ సోర్సింగ్ చేస్తున్న కంపెనీలు ఇతర చిన్న వ్యాపార యూనిట్లు కార్యకలాపాలను చేపట్టడానికి అవకాశం కల్పిస్తాయి. ఇది మరిన్ని ఉద్యోగఅవకాశాలు మరియు కొత్త ఉపాధి మార్గాలను కల్పిస్తుంది.

4. పెట్టుబడి తగ్గింపు

అవుట్ సోర్సింగ్ ద్వారా కంపెనీలు బయటి వారి సేవలను అందిపుచ్చుకోవడం వల్ల పెట్టుబడుల ఆవశ్యకతలు తగ్గుతాయి. అందుబాటులో ఉన్న మొత్తాన్ని ఉత్పాదకంగా వినియోగించుకోవచ్చు మరియు ఇది లాభాలను పెంచుతుంది.

5. శ్రేష్ఠత కోసం అన్వేషణ

అవుట్ సోర్సింగ్ సంస్థలు రెండు విధాలుగా రాణించడానికి వీలు కల్పిస్తుంది, అవి చేసే కార్యకలాపాల్లో తమను తాము రాణించడం మరియు బాహ్య ఒప్పందాలు చేయడం ద్వారా వారి సామర్థ్యాలు విస్తరిస్తుంది.

ఈ) బిజినెస్ ప్రాసస్ అవుట్ సోర్సింగ్ (BPO) మరియు నాలెడ్జ్ ప్రాసస్ అవుట్ సోర్సంగ్ (KPO)

అర్థం : Meaning

BPO అనగా ఒక కంపెనీ యొక్క ప్రత్యేక పని లేదా ప్రక్రియను పూర్తి చేయడం కొరకు బాహ్య కంపెనీలు లేదా కంపెనీల సమూహ ఒప్పంద సేవలను పొందడం. అని అర్థం ఉదాహరణకు కాల్ సెంటర్లు, డేటా ఎంట్రీ మొదలైనవి. ఇది భారతదేశం, చైనా మొదలైన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లభించే చౌక శ్రమను (Cheap labour) ఉపయోగించడం ద్వారా ఖర్చును తగ్గిస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 16.indd 161 22-02-2023 12:12:23





Need అవసరం BPO

1. కీలక విధిపై దృష్టి కేంద్రీకరించడానికి
2. ప్రత్యేక ప్రయోజనం / సమర్థత
3. ఖర్చును తగ్గించడం
4. ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధి
5. లాభాలను పెంచడానికి
6. తరచు డిమాండు తీర్చడం.

జ్ఞానాధారమైన అవుట్ సోర్సింగ్ (Knowledge Process Outsourcing (KPO))

అర్థం : **Meaning** : KPO జ్ఞానాధారమైన ప్రక్రియను అవుట్ సోర్సింగ్ చేయడాన్ని సూచిస్తుంది. వ్యాపారాన్ని విజయవంతంగా మరియు తక్కువ ఖర్చుతో నడపడానికి సంస్థ వెలుపలి నుంచి అత్యున్నత జ్ఞానాధారిత పనిని (హై ఎండ్ నాలెడ్జ్ వర్క్) పొందడం అని అర్థం. క్లుప్తంగా KPO సంస్థలు జ్ఞాన సంబంధిత, సమాచారం సంబందిత, భాహ్య సంస్థల నుంచి చేయబడ్డ పనిని పొందుతారు. మరియు దీనిలో అధిక నైపుణ్యం కలిగిన సిబ్బంది నిమగ్నం చేస్తారు.





KPO అవసరం (Need for KPO)

1. ఉత్తమ నైపుణ్యాలను ఉపయోగించడం.
2. అధిక స్థాయిలో జ్ఞానం ఉపయోగం.
3. సంక్లిష్ట సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం.
4. వ్యయం తగ్గించుకొనడం.
5. ప్రధాన విధులపై ప్రత్యేక దృష్టి
6. అవుట్ సోర్స్ అపాయాలను తగ్గిస్తాయి.

11th_Commerce_Telugu_Chapter 16.indd 162 22-02-2023 12:12:24

16.05 ఈ – కామర్స్ (E-COMMERCE)

E - కామర్స్ లేదా ఎలక్ట్రానిక్ కామర్స్ అనేది ఇంటర్నెట్ వంటి ఎలక్ట్రానిక్ నెట్ వర్క్ ద్వారా సరుకులు మరియు సేవలు కొనుగోలు మరియు అమ్మకాలు చేయడం. E - వ్యాపారం అనేది ఒక విస్తృత పదం దీనిలో ఇంటర్నెట్ ద్వారా ఒక సంస్థ యొక్క అంతర్గత మరియు బాహ్య లావాదేవీ, జరుపుకొంటావి. అంతర్గత లావాదేవీల్లో ఆర్థిక సాయం ఉత్పత్తి, కార్యకలాపాలు మొదలైనవి ఉంటాయి. బాహ్య లావాదేవీల్లో వినియోగదారుల –సేవలు, విక్రయాల, మార్కెటింగ్ మరియు వ్యాపారం నుండి వ్యాపారాలకు లావాదేవీలు ఉంటాయి. 2015 కామర్స్, అనే పదం ప్రధానంగా బాహ్య లావాదేవీలును సూచిస్తుంది. డెలాయిర్ అసోసియేషన్ నివేదిక ప్రకారం 20 శాతం ఆదాయం E - కామర్స్ నుండి మాత్రమే వచ్చింది. ఆన్ లైన్ చిల్ల వ్యాపారం ద్వారా 20 శాతం ఆదాయాన్ని కలిగి ఉంది. E - కామర్స్ రంగంలో ప్రధాన విభాగాలు ఆర్యోగ్యం , విద్య, రియల్ ఎస్టేట్, ఆర్థిక సేవలు, డిజిటల్ డౌన్ లోడ్లు, ఆన్ లైన్ ప్రచారాలు మొదలైనవి.

బి. ఈ) కామర్స్ యొక్క సాధారణ ప్రభావం (General Impact of E – commerce)

భారతదేశంలో సుమారు 40 మిలియన్ల మంది ప్రత్యేకంగా లేదా పరోక్షంగా E – Commerce కామర్స్ రంగంలో పని చేస్తున్నారు.

1. ఆన్ లైన్ చిన్న చిల్లర వర్తకం ఆన్ లైన్ సేవలు, డిజిటల్ కామర్స్ మరియు మొదలైన రంగాల్లో వ్యవస్థాపకత కొరకు E - కామర్స్ గొప్ప అవకాశాలను సృష్టిస్తుంది.
2. E - కామర్స్ కంపెనీలు సరఫరా సంబంధిత ప్రాంతం, గిడ్డంగి మరియు డెలివరీ స్థాయిలలో బారీగా పెట్టుబడి పెట్టాయి.
3. E - కామర్స్ లావాదేవీలు పెరగడంతో, ఆర్థిక పరమైన, స్వాభావిక మరియు డేటా సెక్యూరిటీ సిస్టమ్ సంబందిత వస్తువుల అమ్మకం భారతదేశంలో అద్భుతమైన వృద్ధిని పొందగలిగినది.
4. E - కామర్స్ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్ళే సృజనాత్మక విధానాలను ప్రోత్సాహిస్తుంది, సాంఘిక ప్రసార మాధ్యమాలు మరియు సాంఘిక మాధ్యమాల వలయాలు social media networks కామర్స్ ద్వారా వినియోదారులతో లావాదేవీలు చేయడానికి కొత్త మార్గాలను ప్రారంభించాయి.
5. విస్తృత బ్రాండ్ అనుసంధానానికి ధన్యవాదాలు అనేక వ్యాపార ఆందోళనలు E - కామర్స్ వ్యాపారం యొక్క లావాదేవీల విధానానికి మారుతున్నాయి.
6. మరింత సమకాలీన వినియోగదారులు ఫ్లిప్ కార్ట్ మరియు అమెజాన్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు.
7. ప్రత్యక్ష మార్కెటింగ్ కంపెనీలు ఉత్పత్తులను ప్రమోట్‌చేయడానికిమరియువినియోగదారులకు సమర్థవంతమైన సేవలు అందించడం కొరకు ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నాయి.

సి) విక్రేతలపై E- కామర్స్ యొక్క ప్రభావం (Impact of E- commerce on vendors)

1) విక్రేతలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులను విస్తృతంగా చేరుకోగలరు.
2) మధ్యవర్తుల కనీస ఆవిష్కరణ కారణంగా వినియోగదారులకు సరకులను నేరుగా పంపిణీ చేయడం వల్ల వ్యాపార నిర్వహణ ఖర్చును తగ్గించడానికి ఇది సహాయపడుతుంది.
3) వివిధ కొనుగోలుదారులు మరియు విక్రయదారులతో వ్యాపార సంస్థలు ఒకరితోనొకరు పరస్పర సంప్రదింపులు చేస్తారు.
4) మార్కెటింగ్ ప్రయత్నాలు నిర్దిష్ట వినియోగదారులను చేరుకోవడమే వ్యాపార సంస్థల యొక్క ప్రధాన లక్ష్యమై ఉండును.

డి) కొనుగోలుదారులపై E- కామర్స్ యొక్క ప్రభావం (Impact of E-commerce on buyers)

1. మార్కెట్లో లభ్యం అయ్యే వివిధ రకాల ఉత్పత్తులు మరియు సేవలకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా వున్న సమాచారాన్ని కొనుగోలుదారులు పొందవచ్చు.

11th_Commerce_Telugu_Chapter 16.indd 163 22-02-2023 12:12:24

2. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా వారు ఉత్పత్తులు/సేవలను కొనుగోలు చేయవచ్చు.

3. e – కామర్స్ ద్వారా కొనుగోలు చేసే ఉత్పత్తులు ధరల ఆఫర్లు, డిస్కౌంట్ మొదలైన వాటి వల్ల సంప్రదాయ దుఖాణాలలో భౌతికంగా కొనుగోలు చేసిన వాటి కంటే తక్కువగా ఉంటాయి.

4. ఎలక్ట్రానిక్ మరియు సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులను కొనుగోలు చేసిన వెంటనే e – కామర్స్ మాధ్యమాల ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు.

5. వినియోగదారులు e – వేలంలో పాల్గొనవచ్చు. ఇది e – వాణిజ్యం ఒక భాగం మరియు ఉచిత మరియు నిష్పాక్షిక రీతిలో ఒప్పందాలు పొందగలరు.

6. వ్యక్తులు తాము ఉపయోగించిన ఉత్పత్తులను e – కామర్స్ మాధ్యమాల ద్వారా సాపేక్షంగా తేలికగా విక్రయించవచ్చు.

7. కొనుగోలుదారులు కొనుగోలు చేసే కొనుగోల వస్తువులకు సంబంధించి మెరుగైన నియమనిబంధనల బేరసారాలు మరియు సంప్రదింపులు జరపవచ్చు.

ఈ) కామర్స్ డొమైన్‌లు / మోడల్స్ (E – Commerce Domains/Models)

1. వ్యాపారము నుండి వినియోగదారులకు (B 2 C)

e – కామర్స్ విధానములో ఇది అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విధానం. ఈ మోడల్ క్రింద, వ్యాపార సంస్థలు నేరుగా వినియోగదారులకు విక్రయిస్తారు.

2. వ్యాపార నుండి వ్యాపారం (B 2 B)

ఈ విధానములో వ్యాపార సంస్థలు ఇంటర్నెట్ ద్వారా ఒకరితో ఒకరు లావాదేవీలు జరుపుతారు. ఉదాహరణకు స్నాప్‌డీల్, ఫ్లిప్‌కార్ట్, అలీబాబా, ఇండ్‌మార్ట్, ట్రేడ్ ఇండియా కామ్ మొదలైనవి.

3. వినియోగదారుల నుండి వినియోగదారులకు (C 2 C)

ఈ విధానములో ఆన్‌లైన్ ప్రచారాల ద్వారా లేదా వేలం ద్వారా లేదా మొబైల్ ద్వారా లేదా మార్కెట్ ద్వారా నేరుగా ఇతర వినియోగదారులకు విక్రయిస్తారు. ఉదాహరణకు C 2 C లో భారతీయ వ్యాపారులు క్రాఫ్టీ యాప్ (కొనుగోలు మరియు అమ్మకాలు) అనేవి చేతితో తయారు చేయబడ్డ వస్తువులు విస్తృత శ్రేణిలో ఉంటాయి. ఉపయోగించిన స్త్రీల ష్యాషన్ పాత వస్తువులను Onceagainstore. Com నుండి కొనుగోలు చేసే వెబ్‌సైట్. ఇతర quirkr, Olx, ebay మొదలైనవి.

4. వినియోగదారుల నుండి వ్యాపారాలకు (C 2 B)

ఈ మోడల్ వేలం మోడల్‌కు వ్యతిరేకమైనది. ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ వస్తువులు ఫర్నిచర్ మరియు అదే విధమైన వస్తువులాంటి ఉత్పత్తులను వెబ్‌సైట్ల ద్వారా వినియోగదారులచే వర్తకం చేయబడతాయి. ఉదాహరణ Naukri.com మరియు Monster.com ఈ విధనములో పనిచేస్తున్న భారతీయ కంపెనీలు.

5. వ్యాపారము నుండి ప్రభుత్వానికి (B 2 G)

ఈమోడల్ వ్యాపారం వినియోగదారుల ద్వారా ప్రభుత్వ సంస్థకు ఉత్పత్తులు మరియు సేవలను విక్రయించడానికి అవకాశం ఉంది. ఉదాహరణకు TCS ఆఫ్ లైన్ ప్రాసెస్‌లో భాగంగా భారతప్రభుత్వం కొరకు పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను నిర్వహిస్తుంది.

ముఖ్యమైన పదములు

ఫ్రాంఛైజర్	మర్కండైజింగ్
ద్రవ్యత	వినియోగదారులు
రవాణా కలాపాలు	అప్లికేషన్
ఫ్రాంఛైజీ	ప్రమాణీకరణ
ఫ్యాక్టర్	రీకోర్స్
డిజైన్	వ్యవహారాలు

11th_Commerce_Telugu_Chapter 16.indd 164 22-02-2023 12:12:24

ముఖ్యమైన పదములు (continue)

కార్యాచరణ ప్రత్యేకీకరణ
నైపుణ్యం
ప్రధాన కలాపాలు
కాల్‌సెంటర్
వ్యాపార ప్రక్రియ అవుట్ సోర్సింగ్
జ్ఞాన ఆధారిత ప్రక్రియ
అవుట్ సోర్సింగ్
ఆన్‌లైన్ వ్యాపారం
ఆర్థికాభివృద్ధి
ఎలక్ట్రానిక్
డిజిటల్
ఇంటర్నెట్ వ్యాపారం
లాజిస్టిక్స్
ఫ్యాక్టరింగ్

స్వీయ అధ్యయనం కోసం

మీ ప్రాంతంలో ఫ్రాంచైజీలకు సంబంధించిన ఐదు ఉదాహరణలను గుర్తించండి మరియు రాయండి.

(సూచన: కొరియర్లు, లినే ఇల్లు, శిక్షణా కేంద్రాలు)



సొంత ఆలోచన కోసం

మీరు ఆటోమొబైల్స్ కొరకు ఇగ్నీషన్ కాయిల్స్ యొక్క చిన్నతరహా తయారీదారుడు ఇది రాణీపేట్ కు దగ్గర్లో ఉంది. ఒక వేళ మీరు వారి నుంచి ఆర్డర్లు పొందినట్లయితే ఫ్యాక్షింగ్ ద్వారా మీరు ఏ విధంగా ఆర్థిక పరపతిని ఎలా పొందవచ్చో వివరించండి.

ఎ) ఫోర్డ్ ఇండియా – చెన్నై

బి) కున్ హ్యుండాయ్ – సిమోల్

సి) మారుతి సుజూకి– గుర్గావ్

ఏదైనా వ్యాపారం యొక్క కీలక కార్యకలాపాలను గుర్తించడానికి అవుట్ సోర్సింగ్ ప్రధానం లేని వస్తువుల యొక్క ప్రయోజనాలను విశ్లేషించడానికి

KPO అవసరమైన ప్రాంతాలను మదింపు చేయడానికి

కాల్ సెంటర్ల ప్రభావాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించడానికి



భవిష్యత్తు అభ్యసన కోసం

1. సరకులను తరలించే విధానాలను గుర్తించడం.
2. లాజిస్టిక్స్‌లో సమస్యలను అధిగమించే మార్గోపాయాలను చిత్తు చేయండి.
3. భారతదేశంలో లాజిస్టిక్స్ నిర్వహణ యొక్క భవిష్యత్తును ప్రాజెక్ట్ చేయండి.

1. ప్రధాన మరియు ప్రదానం లేని వస్తువులను వివక్షతకు సంబంధించిన విధానాలను సూచించండి.
2. BPO,KPO లోపాలను అధిగమించే మార్గోపాయాలను రాయండి.
3. ఆర్థికాభివృద్ధిపై అవుట్ సోర్సింగ్ యొక్క భవిష్యత్తును ప్రాజెక్ట్ చేయండి.

వస్తుసరఫరాలోని కార్యకలాపాలను గుర్తించడం

లాజిస్టిక్స్ యొక్క ప్రయోజనాలను విశ్లేషించడం.

లాజిస్టిక్స్ నందు పయేవిషయాలలో ఎక్కువ దృష్టి పెట్టాలి.

లాభదాయకతపై లాజిస్ట్రోస్ యొక్క ప్రభావాన్ని విశ్లేషించి క్షున్నంగా అర్థం చేసుకోవడం

11th_Commerce_Telugu_Chapter 16.indd 165 22-02-2023 12:12:24

అభ్యాసం

QF5P6

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి

1. వ్యాపారం చేయడానికి లైసెన్స్ సౌలభ్యాలను అందించే ఒక నిరంతర సంబంధం శిక్షణ మరియు మార్కెటైజింగ్‌ని పరిగణలోకి తీసుకోవడాన్ని _____ అంటారు.

ఎ) ఫ్రాంచైజింగ్

బి) ఫ్యాక్టరింగ్

సి) సరపర గొలుసు నిర్వహణ

డి) మార్పిడి

2. ఎలక్ట్రానిక్ నెట్‌వర్క్ ద్వారా వస్తువుల క్రయ విక్రయాలను _____ అంటారు.

ఎ) ఈ–కామర్స్ బి) ఇంటర్నెట్

సి) వెబ్‌సైట్ డి) వర్తకం

3. ఉత్పత్తిదారుని నుంచి వినియోగదారుడికి వస్తువులను తరలించడానికి కార్యకలాపాలను నిర్వహించే వ్యవస్థ.

ఎ) రవాణా బి) లాజిస్టిక్స్

సి) ఛానల్స్ డి) మార్కెటింగ్

4. లాజిస్టిక్స్ యొక్క ప్రధాన ప్రయోజనం

ఎ) ఉత్పాదకత బి) ఖర్చు తగ్గించడం

సి) లంభదాయకత డి) నిల్వ

5. ఔట్ సోర్సింగ్ యొక్క ప్రధాన ప్రయోజనం

ఎ) ఉత్పాదకత బి) ఖర్చు తగ్గించడం

సి) నైపుణ్యం డి) ప్రమాణాల

జవాబులు

1. ఎ 2. సి 3. ఎ

4. బి 5. బి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. ఫ్రాంచైజీ ఎవరు?
2. ఫ్రాంచైజింగ్ వలన కలిగే రెండు నష్టాలను పేర్కొనండి?
3. BPO అనగా నేమి ?
4. లాజిస్టిక్స్ అనగానేమి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. ఫ్రాంచైజింగ్ రకాలు ఏవి?
2. ఫ్యాక్టరీ ప్రక్రియలోని దశలను జాబితా చేయండి.
3. కొనుగోలుదారులపై e- కామర్స్ ప్రభావం ఏమిటి?

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. ఫ్రాంచైజింగ్ యొక్క ప్రయోజనాలను విశదీకరించండి (ఏవేని 5)
2. ఫ్యాక్టరింగ్ లక్షణాలను గురించి వివరించండి (ఏవేని 5)

పరిశీలన గ్రంథాలు

1. లాజిస్టిక్స్ మరియు సరఫరా గొలుసు నిర్వహణ విధానాలు మరియు భావనలు జి. రఘురామ్ మరియు ఎస్. రంగరాజ్, మ్యాక్ మిల్లిన్ ఇండియా లిమిటెడ్.
2. www.bing.com
3. solutiondots.com
4. www. Zigya.com
5. https://m.meritnation.com
6. www.tisparkle.com
7. www.Flatworldsolutions.com
8. cdn.mos.cms.futurecdn.net

11th_Commerce_Telugu_Chapter 16.indd 166 22-02-2023 12:12:24



అంతర్జాల కృత్యము

ఇ-కామర్స్ గణాంకములు

ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన చిల్లర ఇ-కామర్స్ అమ్మక అభివృద్ధిని అన్వేషించండి.



సోపానములు:

- బ్రౌజర్‌ను తెరచి URL లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము.
- “STATISTICA-The Portal for Statistics” అను పేజి తెరపై ప్రత్యక్షమగును. అందులో “E-Commerce” అను మెనూను క్లిక్ చేయుము.
- “E-commerce worldwide - Statistics & Facts” అను పేజి తెరుచుకొనుము. అందులో “E-Commerce” అను Worldwide - important statistics అను శీర్షికలో 5 ఎంపికలు గలవు. అవి : (1) Overview (2) Digital shoppers (3) Shopping behaviour (4) Mobile retail (5) Digital payment
- “Overview” లో “Retail e-commerce sales growth worldwide 2014-2021” ను ఎంచుకొనుము.
- పిదప “sales growth worldwide from 2014 to 2021” అను ఎంపిక తెరపై కనిపించును. మీకు కర్సర్‌ను రేఖలపై కదిపినచో సంబందిత రేఖల దత్తాంశమఱు కనిపించును. ఇతర దత్తాంశములను కూడా అన్వేషించుము.
- గ్రాప్ మరియు సంబంధిత దత్తాంశమును PDF గా పెన్‌లోడ్ చేసుకొనుటకు కుడి ప్రక్కన పైభాగములో గల ఎంపికను క్లిక్ చేయవలెను. ఉచితముగా దీనిని ఉపయోగించుటకు నమోదు చేసుకొనుము



సోపానము 1



సోపానము 1



సోపానము 1

URL:

https://www.statista.com/

*చిత్రములు సూచనలకు మాత్రమే.

11th_Commerce_Telugu_Chapter 16.indd 167 22-02-2023 12:12:25

యూనిట్ V వ్యాపారం యొక్క సామాజిక బాధ్యత మరియు వ్యాపార నీతి - III

అధ్యాయం
17

వ్యాపారం యొక్క సామాజిక బాధ్యత
(SOCIAL RESPONSIBILITY OF BUSINESS)



అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. సామాజిక బాధ్యత అనే భావనమును మరింత మెరుగ్గా అర్థం చేసుకోవడం
ii. సామాజిక బాధ్యత అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని గుర్తించడం.
iii. సామాజిక బాధ్యతకు వ్యతిరేకంగా విభిన్న దృక్కోణాలను అర్థం చేసుకోవడం.
iv. వివిధ రకాల సామాజిక బాధ్యతలను పేర్కొనడం.

పరిచయం

లాభాన్ని సంపాదించడం కొరకు ఒక వ్యాపార సంస్థ ఆర్థిక కార్యకలాపాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది. ఈ సంస్థలు నేరుగా లాభాలు పొందని వివిధ కలాపాలపై డబ్బును ఖర్చు చేస్తుంది. ఉదాహరణకు నగరాల్లోని వీధులు మరియు చతరస్రాల ఉద్యానవనాలను అభివృద్ధి చేసే భాధ్యతను వ్యాపారవేత్తలు తీసుకుంటారు.



కొంతమంది వ్యాపారవేత్తలు ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచడం కొరకు తమ పరిశోదనలో నిమగ్నం అవుతారు. కొంత మంది తమ ఉద్యోగులు మరియు వారి కుటుంబములకు వసతి, రవాణా, విద్య మరియు ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నారు. కొన్ని చోట్ల వ్యాపారవేత్తలు పేద రోగులకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తారు. కొన్ని సమయాలలో జాతీయ మరియు క్రీడలను కూడా వారు ప్రాయోజితం (sponsor) చేస్తారు.

17.01 సామాజిక బాధ్యత భావనం (Concept of Social Responsibility)

సామాజిక బాధ్యత అనే పదాన్ని వివిధ రకాలుగా నిర్వచించబడును. ప్రతి వ్యాపారస్థుడు వ్యాపారం ద్వారా సంవృద్ధి సంపాదిస్తాడు మరియు ఈ సంవృద్ధి యొక్క ప్రయోజనాన్ని సమాజానికి తిరిగి ఇవ్వాలి.

ఇది స్వచ్ఛందమైనది. ఈ ప్రయోజనం వ్యాపారము యొక్క నైతిక బాధ్యత. ఈ ప్రయోజనాన్ని

11th_Commerce_Telugu_Chapter 17.indd 168 22-02-2023 12:14:20

సమాజానికి అందించడం వ్యాపారము యొక్క సామాజిక బాధ్యత అని చెప్పవచ్చు.

సామాజిక బాధ్యత యొక్క నిర్వచనం (Definition of Social Responsibility)

సామాజిక బాధ్యతకు కొన్ని ముఖ్యమైన నిర్వచనాలు ఈ క్రింది ఇవ్వబడినది.

" సామాజిక బాధ్యత అనే విదానాన్ని అనుసరించడం లేదా మన సమాజపు లక్ష్యాలు మరియు విలువల పరంగా లాంఛనీయమైన కార్యాచరణ మార్గాలను అనుసరించడమే సామాజిక బాధ్యత" **హోవార్డ్ ఆర్.**

" సామాజిక బాధ్యత, వారి కార్యకలాపాలు ప్రజల మంచిని ప్రోత్సాహించడానికి మన సమాజపు ప్రాథమిక నమ్మకాలను ముందుకు కొనసాగించడానికి, దాని స్థిరత్వం, బలం మరియు సామరస్యానికి దోహదం చేస్తుందా అని నిర్వాహకులు పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంటుంది–**పీటర్ ఎఫ్ డ్రక్కర్**

17.02 సామాజిక బాధ్యత అవసరం (Need for Social Responsibility)

ఈ క్రింది కారణాల వలన వ్యాపారం సమాజానికి బాధ్యత వహిస్తుందని బావించబడును

1. స్వయం – ఆసక్తి (Self-Interest)

కొన్ని సామాజిక బాధ్యతలను అంచన వేయడం ద్వారా మాత్రమే ఒక వ్యాపార సంస్థ మార్కెట్లో దీర్ఘకాలం కొనసాగగలదు. సాధారణంగా వ్యాపారవేత్తలు సమాజం యొక్క డిమాండ్లు మరియు ఆకాంక్షలను నెరవేర్చడం ద్వారా మరింత మెరుగ్గా విజయం సాధించగలరని గుర్తించబడును. పేద అజ్ఞానము మరియు అణిచివేతకు గురైన వారి కంటే మెరుగైన అధిక జీవన ప్రమాణస్థాయి కలిగిన, ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అనుకూలమైన వాతావరణం కలిగిన వ్యక్తులు మెరుగైన ఉద్యోగులు మరియు వ్యాపారస్తులు పొందివుంటారు. ఉదాహరణకు అధిక వేతనాలు మరియు మంచి పని పరిస్థితులు కల్పించడం వల్ల కార్మికులు కష్టపడి పనిచేయడాన్ని మరియు మరింత ఉత్పత్తి చేయడానికి స్ఫూర్తిని అందిస్తుంది. ఉద్యోగాలను వదలివేయడం (Labour turnover) మరియు గైరుహాజరీ తగ్గించడతాయి.

2. సమాజ సృష్టి (Creation of Society)

వ్యాపారం అనేది సమాజాన్ని సృష్టించడం మరియు సమాజ వనరులను ఉపయోగించుకోవడం వలన సమాజానికి తన బాధ్యతలను నిర్వర్తించబడును. సమాజం యొక్క డిమాండ్లకు వ్యాపారవేత్తలు ప్రతిస్పందించాలి మరియు సామాజిక వనరులను ప్రజల గరిష్ట ప్రయోజనం కొరకు ఉపయోగించాలి. దీర్ఘకాలంలో ఒక విజయవంతమైన వ్యాపారాన్ని సంతోషకరమైన సమాజం మరియు సంతృప్తికరమైన పని సామర్థ్య పునాదులపై నిర్మించవచ్చును.

3. సామాజిక శక్తి (Social Power)

వ్యాపారవేత్తలకు గణనీయమైన సామాజిక శక్తి ఉంటుంది. వీరి నిర్ణయాలు, చర్యలు సమాజం యొక్క జీవన విధానం మరియు అదృష్టాన్ని ప్రబావితం చేస్తాయి. ఉపాధి స్థాయి, ఆర్థిక ప్రగతి రేటు, వివిధ వర్గాల మధ్య ఆదాయ పంపిణీ వంటి ముఖ్యమైన అంశాలను వారు సమిష్టిగా దేశం కోసం నిర్ణయిస్తారు. వ్యాపారవేత్తలు సామాజిక బాధ్యతలను తమ సామాజిక శక్తికి అనుగుణంగా తీసుకోవాలి. వ్యాపార రంగంలో సామాజిక బాధ్యత వహించకుండా ప్రభుత్వ నియంత్రణలు మరియు సామాజిక బాధ్యత వహించకుండా ప్రభుత్వ నియంత్రణలు మరియు నిబంధనలలో జోక్యం చేసుకోనని వ్యాపారం సామాజిక శక్తిలో జోక్యం చేసుకోక తప్పదు. కాబట్టి వ్యాపార సంస్థలు సామాజిక భాధ్యతలను స్వీకరించడం ఒక సరైన నైతిక విషయం.

4. సమాజంలో హోదా (Image in the Society)

ఒక వ్యాపారం సామాజిక బాధ్యతలను ఊహించడం ద్వారా బహిరంగంగా తన హోదను మెరుగుపరుచుకోవచ్చు. కార్మికులు, వినియోగదారులు మరియు సరఫరాదారులతో మంచి సంబంధాలు వ్యాపార విజయానికి దోహదపడుతాయి. సామాజిక బాధ్యతలు వ్యాపార సంస్థలో ప్రజల విశ్వాసాన్నీ పెంపొందిస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 17.indd 169 22-02-2023 12:14:20

5. ప్రజా చైతన్యం (Public Awareness)

నేటి వినియోగదారులు మరియు కార్మికులు తమ హక్కులను గురించి బాగా అవగాహన కలిగి ఉంటారు. వినియోగదారులు సరసమైన ధరల వద్ద మెరుగైన నాణ్యత కలిగిన ఉత్పత్తులను ఆశిస్తారు. అలాగే కార్మికులు న్యాయమైన వేతనాలు ఇతక ప్రయోజనాలను కోరుకుంటారు. వారు యజమానులపై కార్మిక సంఘాల ద్వార ఒత్తిడి చేస్తారు. వ్యాపారస్థులు తన బాధ్యతలను నెరవేర్చకపోతే,పారిశ్రామిక అశాంతి, సంఘర్షణలు సమాజంలో చోటు చేసుకోబడతాయి.

6. సంస్థ స్వేచ్ఛ (Free Enterprise)

సామాజిక బాధ్యతలను స్వీకరించి, నిర్వర్తించే వ్యాపార సంస్థ గొప్ప స్వేచ్ఛను అనుభవిస్తుంది. ఉదాహరణకు కల్తీ చీకటి వ్యాపారం (black marketing) ఇతర సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యాపారులకు అడ్డుకట్ట వేయడం కోసం ప్రభుత్వం వినియోగదారుల రక్షణ చట్టాన్ని ఆమోదించింది. అందువల్ల వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రభుత్వ చర్యను పరిహరించడానికి సామాజిక బాధ్యతలు అవసరం అవుతాయి. ఇటువంటి చర్య వల్ల వ్యాపారంలో నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ తగ్గుతుంది.

7. చట్ట భద్రతలు (Law and Order)

సమాజంలో శాంతి భద్రతలు ఉంటేనే ఏ వ్యాపారమైనా మనుగడ సాగించగలదు మరియు అభివృద్ధి చెందగలదు. సమాజంలో బలహీన వర్గాల వారిని వ్యాపారం ఎక్కువ కాలం దోపిడి చేస్తే ఈ వర్గాలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటాయి. ఫలితంగా ఏర్పిడిన గందరగోళం వ్యాపార మనుగడకు ముప్పుగా ఉంటుంది.

8. నైతిక సమర్థత (Moral Justification)

భారతదేశం వంటి పెద్ద దేశంలో ప్రభుత్వం మాత్రమే అన్ని సమస్యలను పరిష్కరించలేవు. వ్యాపారంలో డబ్బు మరియు ప్రతిభ ఉండీ, ఇది సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి సహాయపడగలదు. ఉదాహరణకు, దేశంలో ప్రాంతీయ అసమానతలు, నిరుద్యోగం, నిరక్షరాస్యత, విదేశ మారక ద్రవ్య కొరత మరియు ఇతర సమస్యల పరిష్కారంలో వ్యాపారం కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా, కాలుష్యం ఆరోగ్య ప్రమాదాలు మొదలైన కొన్ని సామాజిక సమస్యలను వ్యాపారాలు సృష్టించును. అందువల్ల వ్యాపారాలు సామాజిక సమస్యలను పరిష్కరించడంలో సామాజానికి సహాయపడాలి.

9. సామాజిక – సాంస్కృతిక నిబంధనలు (Socio-Cultural Norms)

భారతదేశం ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది. ఈ వారసత్వాన్ని సంరక్షించి, ప్రోత్సహించడానికి తోడ్పడే వ్యాపారవేత్తలు సహజంగానే సమాజానికి మరియు ప్రభుత్వానికి మద్దతు లభిస్తుంది. అందువల్ల వ్యాపారాలు, అవకాశాల సమానత్వం ఉద్యోగులు మరియు వినియోగదారులతో ఆరోగ్యవంతమైన సంబంధాలు మొదలైన వాటిని ప్రోత్సాహించాలి.

10. వృత్తీకరణ (Professionalism)

వ్యాపార సంస్థల నిర్వహణ వృత్తిపరంగా ఉండును. యజమాని నిర్వహకుడు లాభం కోసం ఎక్కువ అత్యాశను కలిగి ఉంటారు. ఎందుకంటే అన్ని లాభాలు అతనికే (వారికే) వెళతాయి. కానీ ప్రశ్నార్థకమైన పద్ధతుల ద్వారా సంపాదించిన లాభాల నుంచి జీతగాళ్ళు మరియు అర్హత కలిగిన నిర్వహకులు లాభం పొందకపోవడం వల్ల ఆకర్షించడానికి అవకాశం తక్కువగా ఉంటుంది.

11. ధర్మకర్త (Trusteeship)

"డబ్బు లేదా ఆస్తిని కలిగి ఉన్నవారు వాటిని సమాజం యొక్క నమ్మకం కొరకు ఉపయోగించాలి" అని మహాత్మాగాంధీ సూచించారు. వ్యాపారస్తులు తమ స్వలాభం కోసం కాకుండా, సమాజపు మేలు కోసం వ్యాపార సంస్థలను నడపాలి.

17.03 సామాజిక బాధ్యత కొరకు పర మరియు వ్యతిరేక వాదనలు (Arguments For and Against Social Responsibility)

సామాజిక బాధ్యత కోసం వాదనలు, సామాజిక బాధ్యతను ఊహించడానికి హేతుబద్ద వాదనలు ఈ క్రింది విధముగా ఉన్నది.

11th_Commerce_Telugu_Chapter 17.indd 170 22-02-2023 12:14:20

1. భాగస్వాముల సంరక్షణ ఆసక్తి (Protection of Stakeholders Interest)

వ్యాపార సంస్థ అనేది ఆసక్తి గల వివిధ వ్యక్తులు లేదా (shareholders) భాగస్వాముల సంకీర్ణమైనది. ఉదాహరణము – వాటాదారులు, వినియోగదారులు, ఉద్యోగులు, సరపరాదారులు మొదలైనవారు. కాబట్టి వ్యాపారం వాటాదారులు యజమానుల ప్రయోజనం కోసం కాకుండా అందరి ప్రయోజనాల కోసం పనిచేయాలి.

2. సామాజిక అభివృద్ధి (Promotion of Society)

వ్యాపార అనేది సమాజం యొక్క ఉపవ్యవస్థ. ఇది సమాజం నుంచి మద్దతు మరియు సమాచారాన్ని సాంఘిక కారకాల రూపంలో పొందుతుంది. వ్యాపారం మరియు సమాజం మధ్య ఈ సంబంధాన్ని కొనసాగించడానికి సామాజిక బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరం.

3. సామాజిక ప్రభావాన్ని అంచనా వేయడం (Assessment of Social Impact)

ఒక వ్యాపార సంస్థ తన పని సమయంలో అనేక నిర్ణయాలు మరియు చర్యలను తీసుకొంటుంది. దీని కార్యకలాపాలు సమాజ ప్రయోజనాలు మరియు విలువలు బలమైన ప్రభావాన్ని చూపుతాయి. సమాజం యొక్క చట్టబద్దమైన ప్రయోజనాలను బలపరిచే ప్రతిఫలంగా వ్యాపారం సామాజిక బాధ్యతలను విధిగా నెరవేర్చాల్సి ఉంటుంది.

4. సంఘటిత సామాజిక శక్తి (Organised Social Power)

పెద్ద పెద్ద సంస్థలు తమ బహుళ కార్యకలాపాల ద్వారా బ్రహ్మాండమైన సామాజిక శక్తిని సంపాందించబడతాయి. సామాజిక బాధ్యత లేనప్పుడు సామాజిక శక్తిని దుర్వినియోగం చేయవచ్చు. సామాజిక శక్తికి, సామాజిక బాధ్యతకూ మధ్య సమతుల్యత ఉండాలి.

5. చట్టబద్దత (Legitimacy)

సామాజిక బాధ్యత స్వీకరించడానికి వ్యాపారం యొక్క జ్ఞానోదయం కలిగిన స్వయం – ఆసక్తి కలిగియుండాలి. సామాజిక బాధ్యత వ్యాపార ఆర్థిక లక్ష్యాలను చట్టబద్దం చేస్తుంది మరియు ప్రోత్సహిస్తుంది. సామాజిక జీవితాన్ని మెరుగు పరచడం ద్వారా వ్యాపారములో మెరుగైన వినియోగదారులు, ఉద్యోగులు మరియు ఇరుగుపొరుగు వారిని పొందవచ్చు. సామాజిక బాధ్యత వల్ల మంచి పౌరసత్వంతో పాటు మంచి వ్యాపారం కూడా అభివృద్ధి చెందును.

6. సామర్థ్యం (Competence)

వ్యాపార సంస్థ మరియు వారి నిర్వాహకులు ఆర్థిక సమస్యలను పరిష్కరించడంలో తమ సామర్థ్యం మరియు నాయకత్వాన్ని నిరూపించుకు తమ సామర్థ్యాన్ని ఉపయోగించి సామాజిక సమస్యలను పరిష్కరించడం ద్వారా నాయకత్వ పాత్ర పోషించడం సమాజం ఎదురుచూస్తుంది.

7. వృత్తిపరమైన ప్రవర్తన (Professional Conduct)

వృత్తిపరమైన నిర్వాహకులు సామాజిక సున్నితత్వాన్ని ప్రదర్శించడానికి మరియు మొత్తం సమాజానికి సేవ చేయాల్సి ఉంటుంది, నిర్వాహకులు వృత్తిపరమైన డిమాండ్లో సామాజిక బాధ్యత ఒకటో అవి సంబందిత కార్యకలాపాలు ప్రాంతానికి వర్తించే ప్రవర్తనా నియమావళి మరియు నైతిక ప్రవర్తనా నియమాళికి కట్టుబడి ఉంటాయి.

8. ప్రజాభిప్రాయం (Public Opinion)

సామాజిక బాధ్యతను ఒక లక్ష్యంగా స్వీకరించడం ద్వారా వ్యాపారం యొక్క ప్రజాభిప్రాయాన్ని మెరుగు పరచడానికి సహాయపడుతుంది. మంచి ప్రజాదారణ అనేది వ్యాపారానికి ఒక విలువైన ఆస్తి, ఉదాహరణకు ఉద్యావనములు, ట్రాపిక్కు నియంత్రించే నిర్వహణ మరియు అవగాహన శిభిరాను వ్యవస్థీకరించండి.

సామాజిక భాధ్యతకు వ్యతిరేక వాదనలు (Arguments Against Social Responsibilitly)

సామాజీక బాధ్యత భావనను విమర్శించే వారు ఈ క్రింది వాదనలను ముందుకు తీసుకొస్తారు.

11th_Commerce_Telugu_Chapter 17.indd 171 22-02-2023 12:14:20

1. భావనాత్మక స్పష్టత లోపించడం (Lack of Conceptual Clarity)

సామాజిక బాధ్యత అనే భావన చాలా అస్పష్టంగా విభిన్న భావనలకు అసంగతకాలుగా వుంటాయి. దీని అర్థం మేరకు పరిధిపై ఏకాభిప్రాయం వుండదు. ఇటువంటి పరిస్థితిలో సామాజిక భాధ్యతను స్వీకరించడం వ్యర్థం మరియు ప్రమాదకరం.

2. ఆర్థిక లక్ష్యాల విలీనం (Dilution of Economic Goals)

సామాజిక భాధ్యతను స్వీకరించడం ద్వారా వ్యాపారం ఆర్థిక లక్ష్యాలతో రాజీపడుతుంది వ్యాపారం ఒక ఆర్థిక సంస్థ మరియు దాని యజమానులకు గరిష్ట సంభావ్య లాభాలను అందించడం దాని యొక్క ఏకైక భాధ్యత. ఇతర బాధ్యతలను స్వీకరించడం ద్వారా దాని ఆర్థిక సంభావ్యత ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

3. సామాజిక నైపుణ్యం లేకపోవడం (Lack of Social Skill)

వ్యాపార సంస్థలు, వాటి నిర్వాహకులకు సామాజిక వ్యవహారాలను గురించి పెద్దగా పరిచయం వుండదు. సామాజిక సమస్యలను మరింత మెరుగ్గా వ్యవహరించగల ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థ వంటి ప్రత్యేక సామాజిక సేవ సంస్థలు ఉన్నాయి.

4. వినియోగదారులపై భారం (Burden on Consumers)

సామాజిక సమస్యలతో వ్యాపారం వ్యవహరిస్తే వ్యాపారం చేయడానికి అయ్యే ఖర్చు పెరుగుతుంది. ఈ ఖర్చులు అధిక ధరల రూపంలో వినియోగదారులు లేదా యజమానులు భరించాల్సి ఉంటుంది. దీని మూలముగా ఏర్పడే ఖర్చులను పన్ను రూపములో విధించడానికి దారితీస్తుంది.

5. అధికారం లేని బాధ్యత (Responsibility without Power)

వ్యాపార సంస్థలు కేవలం సామాజిక శక్తి మాత్రమే కాకుండా ఆర్థిక శక్తిని కూడ కలిగి ఉంటాయి. సామాజిక అధికారంతో సామాజిక బాధ్యతలను విధించడం అన్యాయం ఒకవేళ వ్యాపారం సామాజిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి అనుమతించినట్లయితే అది తన స్వంత విలువ వ్యవస్థను సమాజానికి హాని కలిగించవచ్చు.

6. బాధ్యతల దుర్వినియోగం (Misuse of Responsibilities)

సామాజిక బాధ్యతలను స్వీకరించడం చేత విలువైన నిర్వహణ సమయాన్ని మరియు సామాజిక కార్యాచరణ కార్యక్రమాలపై ప్రతిభను మళ్లించబడును. దీని ఫలితంగా విలువైన కార్పొరేట్ వనరులు విలీనం కావొచ్చు.

7. కొలమాని లోపం (Lack of Yard-stick)

వ్యాపారంలో నిర్ణయాలు తీసుకోవడానికి లాభదాయకత అనేది ఒక సాధారణ ప్రమాణం. సామాజిక బాధ్యతతో దానిని తారుమారు చేయడం వల్ల నిర్ణయం తీసుకొనే ప్రక్రియ చాలా సంక్షిష్టమైనది మరియు వివాదస్పదమైనది.

8. అనుచితమైన పాత్ర (Improper Role)

చట్టం మరియు నైతిక ఫరిధిలో పెట్టుబడిపై అత్యత్తమ ప్రతిఫలాన్ని పొందడం కొరకు దాని వనరులు మరియు వనరులను సమర్థవంతంగా ఉపయోగించబడును. వ్యాపారం ఇతర సంస్థలకు సామాజిక సేవను వదిలి తమ ఆర్థిక పని తీరుపై దృష్టి పెట్టాలి.

9. అధిక బరువుగల బాధ్యత (Over Loading Responsibility)

వ్యాపార సంస్థలు ఇప్పటికే వస్తువులు మరియు సేవలను అందించడం, ఉపాధిని సృష్టించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం మరియు పన్ను చెల్లింపుల ద్వారా ప్రజా ఖజానాకు సహకారం చేయడం ద్వారా సమాజానికి సేవ చేస్తున్నాయి. వారిపై మరిన్ని బాధ్యతలు మోపడం అన్యాయం.



11th_Commerce_Telugu_Chapter 17.indd 172 22-02-2023 12:14:21

17.04 సామాజిక బాధ్యత రకాలు (Kinds of Social Responsibility)

వ్యాపారం యొక్క సాయాజిక బాధ్యతను స్థూలంగా నాలుగు భాగాలుగా విభజించవచ్చు. ఇది దిగువ పేర్కొన్న విధంగా ఉంటాయి.

సామాజిక బాధ్యత రకాలు (Kinds of Social Responsibility)

1. **ఆర్థిక బాధ్యత** (*Economic Responsibility*)

   వ్యాపార సంస్థ అనేది ప్రాథమికంగా ఒక ఆర్థిక సంస్థ, అందువలన దాని ప్రధమ సామాజిక బాధ్యత ఆర్థికతను పొందడం అంటే సమాజం కొరకునే వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేయడం మరియు వాటిని లాభంతో అమ్మడం. ఈ బాధ్యతను నిర్వర్తించడంలో తక్కువ విచక్షణపొంది వుంటుంది.

2. **చట్టపరమైన బాధ్యత** (*Legal Responsibility*)

   ప్రతి వ్యాపారానికి తన దేశము యొక్క చట్టాల పరిధిలో పనిచేయాల్సిన బాధ్యత ఉంటుంది. ఈ చట్టాలు సమాజ శ్రేయస్సు కోసం ఉద్దేశించినవి కాబట్టి చట్టానికి కట్టుబడి ఉండే సంస్థ సామాజిక బాధ్యతాయుతమైన సంస్థగా ఉండాలి.

3. **నైతిక బాధ్యత** (*Ethical Responsibility*)

   ఇది సమాజం ద్వారా ఆశించే సంస్థ ప్రవర్తనను కలిగి ఉంటుంది. అయితే చట్టబద్ధమైనది కాదు ఉదాహరణకు ఒక వస్తువు కొరకు ప్రకటన చేసేటప్పుడు ప్రజల యొక్క మత పరమైన మనోభావాలను మరియు గౌరవాన్ని గౌరవించాలి. ఈ బాధ్యతను నిర్వర్తించడంలో స్వచ్ఛంద చర్య ఒక అంశంగా ఉంటుంది.

4. **విచక్షణా బాధ్యత** (*Discretionary Responsibility*)

   ఇది ఒక సంస్థ భావించే స్వచ్ఛంద బాధ్యత ఉదాహరణకు, విద్యా సంస్థలకు దాతృత్వ విరాళాలు అందించడం లేదా వరదలు లేదా భూకంపాల సమయంలో భాదిత వ్యక్తులకు సహాయం చేయడం. వ్యాపార ఊహాగానాల (స్పెక్యులేటివ్) కలాపాలను పరిహరించడం ద్వారా మూలధన పెట్టుబడిని సంరక్షించడం మరియు పెట్టుబడిపై మంచి ప్రతిఫలాలను అందించే ఆరోగ్యవంతమైన వ్యాపార సంస్థలను మాత్రమే చేపట్టడం అనేది కంపెనీ యాజమాన్యం యొక్క బాధ్యతగా ఉండును.

17.05 వివిధ ఆసక్తి వర్గాలకు సంబంధించిన సామాజిక బాధ్యత ఉండును (Social Responsibility towards Different Interest Groups)

వ్యాపారం సామాజిక బాధ్యత యొక్క భావన మరియు ప్రాముఖ్యతను గుర్తించిన తరువాత, వ్యాపారం విభిన్న వర్గాలకు సంబంధించిన వివిధ బాధ్యతలను దిగువ చర్చించబడినది. వ్యాపారం సాధారణంగా యాజమాన్యులు, పెట్టుబడిదారులు, ఉద్యోగులు, సరఫరాదారులు, వినియోగదారులు, పోటీదారులు, ప్రభుత్వం మరియు సమాజంలో అనుసంధానమగును. వీటిని ఆసక్తి వర్గాలు అని అంటారు. ఎందుకంటే వ్యాపారం యొక్క ప్రతి కార్యకలాపాలు ఈ వర్గాలు యొక్క ఆసక్తి ప్రత్యేక్షంగా లేదా పరోక్షంగా ప్రబావితం అవుతుంది.

విభిన్న ఆసక్తి వర్గాలకు సంబంధించి వ్యాపారస్తుల యొక్క బాధ్యత



i. వ్యాపారము
ii. ఉద్యోగులు
iii. పోటీదారులు
iv. ఖాతాదారులు
v. పెట్టుబడిదారులు
vi. ప్రభుత్వం
vii. సమాజం
viii. సరఫరాదారులు.

1. యజమాన్యుల పట్ల బాధ్యత (Responsibility towards Owners)

యజమానులు అనేవారు వ్యాపారం చేసే వ్యక్తులు వ్యాపార పరమైన నష్టాలను భరించేవారు. యజమానులకు వారి వ్యాపారముపై వుండవలసిన

11th_Commerce_Telugu_Chapter 17.indd 173 22-02-2023 12:14:21

ప్రాథమిక బాధ్యతలు:

అ. వ్యాపారాన్ని సమర్థవంతంగా నడపడం.

ఆ. పెట్టుబడి మరియు ఇతర వనరులను సక్రమంగా వినియోగించడం.

ఇ. మూలధన ఎదుగుదల మరియు పెరుగుదల.

ఈ. పెట్టుబడి పెట్టిన పెట్టుబడిపై ప్రతినిత్యం న్యాయమైన ప్రతిఫలాన్ని పొందడం.

2. పెట్టుబడిదారుల పట్ల బాధ్యత (Responsibility towards Investors)

డిబెంచర్లు, బాండ్లు, డిపాజిట్లు మొదలైన వాటిని పెట్టుబడి ద్వారా ఆర్థిక సహాయన్ని అందించే వారిని పెట్టుబడిదారులు అని కూడా పేర్కొన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, పెట్టుబడి పెట్టే ప్రతి వ్యక్తి ఈ కోవకుచెందిన వారే. పెట్టుబడిదారుల పట్ల వ్యాపార బాధ్యతలు:

అ. వారి పెట్టుబడి భద్రతను దృవీకరించడం.

ఆ. వడ్డీ ప్రతినిత్యం చెల్లించడం.

ఇ. అసలు మొత్తాన్ని సకాలంలో తిరిగి చెల్లించడం

3. ఉద్యోగుల పట్ల బాధ్యత (Responsibility towards Employees)

వ్యాపారం కొరకు ఉద్యోగులు లేదా కూలీలు పనిచేయాల్సి ఉంటుంది. ఈ ఉద్యోగులు తమ యొక్క అత్యుత్తమ శ్రమను వ్యాపార ప్రయోజనం కొరకు ఉపయోగిస్తారు. కాబట్టి ఉద్యోగుల ఆసక్తిపై శ్రద్ధ వహించడం ప్రతి వ్యాపారము యొక్క బాధ్యత. ఉద్యోగులు సంతృప్తిలైనప్పుడు మరియు సమర్థులైనప్పుడు మాత్రమే వ్యాపారం విజయవంతం అవుతుంది. తన ఉద్యోగుల పట్ల వ్యాపారం యొక్క బాధ్యతల్లో ఈ క్రింది వంటివి ఉంటాయి.

అ. జీతాలు, వేతాలను సకాలంలో క్రమం తప్పకుండా చెల్లించడం.

ఆ. సరైన పని, పరిస్థితులు మరియు సంక్షేమ సదుపాయాలు కల్పించడం.

ఇ. మెరుగైన భావితరం అవకాశాల కొరకు.

ఈ. ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ప్రావిడెంట్ ఫండ్, సమూహ భీమా, పెన్షన్, పదవీ విరమణ ప్రయోజనాలు మొదలైన సదుపాయాలు.

ఉ. గృహ, రవాణా, క్యాంటీన్, క్రెచ్‌లు (creche) మొదలైన మెరుగైన జీవన పరిస్థితులు.

ఊ. సకాలంలో శిక్షణ మరియు అభివృద్ధి.

4. సరఫరాదారుల పట్ల బాధ్యత (Responsibility towards Suppliers)

సరఫరాదారులు అనే వారు ముడి పదార్థాలు మరియు ఇతర వస్తువులు తయారుదారులకు మరియు వ్యాపారస్తులకు అవసరమైన వస్తువులను సరఫరా చేసే వ్యాపారస్తులు. పంపిణీదారులుగా పిలువబడే కొంతమంది సరఫరాదారులు తుది ఉత్పత్తులను వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు ఈ సరఫరదారుల పట్ల వ్యాపారం యొక్క బాధ్యతలు:

అ. సరకులు కొనుగోలు చేయడం కొరకు క్రమంతప్పకుండా ఆర్డర్లు ఇవ్వడం.

ఆ. నిష్పాక్షికమైన నియమ నిబంధనలపై వ్యవహరించడం.

ఇ. సహేతుకమైన పరిపతి కాలాన్ని పొందడం.

ఈ. సకాలంలో బకాయిలు చెల్లించడం.

5. వినియోగదారుల పట్ల బాధ్యత (Responsibility towards Customers)

వినియోగదారుల మద్దతు లేకుండా ఏ వ్యాపారం మనుగడ సాగించదు. ఇందులో భాగంగా వారి పట్ల వ్యాపారం యొక్క బాధ్యత ఈ దిగువ పేర్కొన్న సదుపాయాలను అందించాలి.

అ. ఉత్పత్తులు మరియు వినియోగదారుల అవసరాలను తీర్చాలి.

ఆ. ఉత్పత్తులు మరియు సేవలు గుణాత్మకంగా ఉండాలి.

ఇ. సరకులు మరియు సేవలు సరఫరాను నిత్యము జరుపాలి.

ఈ అధ్యాయనములో వ్యాపారము యొక్క సామాజిక బాధ్యత గురించి తెలసుకున్న తరువాత, సామాజిక బాధ్యత యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు. తరువాత అధ్యాయనములో

11th_Commerce_Telugu_Chapter 17.indd 174 22-02-2023 12:14:21

విజయగాథ (Success Story)

భారతదేశంలో టాటా గ్రూపు సమ్మేళనం వివిధ (Corporate Social Responsibility Examples in India)

టాటా గ్రూపు

ప్రాజెక్టులను నిర్వహిస్తుంది. వీటిలో చాలా వరకు సామాజిక పెరుగుదల మరియు పేదరిక నిర్మూలన కార్యక్రమాలు స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళ సాధికారత కార్యక్రమాలు, ఆధాయ కల్పన, గ్రామీణ సమాజ అభివృద్ధి ఇతర సామాజిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నది. విద్యారంగంలో టాటా గ్రూప్ అనేక సంస్థలకు ఉపకార వేతనాలు, మాన్యమును (ఎండోమెంట్స్) అందిస్తోంది.

మూలం : www.tata.com

మహీంద్రా మహీంద్రా

భారతీయ ఆటోమొబైల్ తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా (M&M) 1954లో K.C. మహీంద్రా విద్యా సంస్థను తరువాత 1969 లో విద్యను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో మహీంద్రా ఫౌండేషన్ను స్థాపించింది. ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సాయం అందించడం కొరకు సంస్థ ప్రధానంగా విద్య కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది. CSR కార్యక్రమాలు శిక్షణ వేతనం మరియు గ్రాంట్లు, జీవనోపాధి శిక్షణ, మారుమూల ప్రాంతాల కొరకు ఆరోగ్య సంరక్షణ, నీటి సంరక్షణ మరియు విపత్తు ఉపశమన కార్యక్రమాల్లో పెట్టుబడి పెడతారు. బాలికల విద్యపై దృష్టి సాదించే నాన్వీకలి, పారిశ్రామిక శిక్షణ కోసం మహీంద్రా ప్రైడ్ స్కూల్స్, మారుమూల ప్రాంతాల్లో ఆరోగ్య రక్షణ సేవల కోసం లైఫ్ ఎక్స్ప్రెస్ వంటి కార్యక్రమాలను M&M నిర్వహిస్తోంది.

మూలం: www.mahindra.com/

వ్యాపార పర్యావరణ మరియు రక్షణ గురించి ఉంటుంది. ఇది సంస్థ యొక్క స్థిరమైన ఎదుగుదల మరియు అభివృద్ధి కొరకు అంతర్గత మరియు బాహ్య వాతావరణాన్ని సంరక్షించడం కొరకు చర్యలు తీసుకొంటుంది.

ముఖ్యమైన పదాలు

ఆర్థిక కార్యకలాపాలు, భాగస్వాములు, సౌభాగ్యం, జీవన ప్రమాణం వనరులు, నీతి

సొంత ఆలోచన కోసం

11. వ్యాపార సంస్థల నైతిక మరియు అనైతిక విధానాలను గుర్తించడానికి.
2. వ్యాపార సంస్థల యొక్క సామాజిక ప్రతిస్పందనా విధానాలను అమలు చేసే స్థాయిని అర్థం చేసుకోవడానికి.
3. సమాజములో చిన్న, మధ్య, పెద్ద సంస్థల సామాజిక బాధ్యత యొక్క ప్రభావాన్ని విశ్లేషించడము.
4. వ్యాపార సంస్థల యొక్క సామాజిక బాధ్యతను నిర్వర్తించేటప్పుడు విభిన్న భాగస్వాముల ద్వారా పొందే ప్రయోజనాలను స్పష్టంగా గుర్తించడం.

భవిష్యత్తు అభ్యసన కొరకు

1. వ్యాపార సంస్థల యొక్క లాభదాయకతపై సామాజిక బాధ్యత యొక్క ప్రభావాన్ని మదింపు చేయడానికి.
2. సామాజిక బాధ్యత ఏ విధంగా నిర్వర్తించాలో అంచనా వేయడం.
3. సామాజికబాధ్యతాయుతమైనకార్యకలాపాలను చేపట్టే సంస్థలో భాగస్వాముల స్థాయిని చిత్రల ద్వారా తెలియజేయండి.

11th_Commerce_Telugu_Chapter 17.indd 175 22-02-2023 12:14:21

అభ్యాసము

I7WPK

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి

1. ఏ విధమైన బాధ్యత సమాజానికి లాభం చేకూరుస్తుంది.

ఎ) చట్టబద్ధమైనది. బి) నైతిక

సి) నీతి డి) ఆర్థిక

2. వారు మినహా సామాజిక బాధ్యత కలిగిన వ్యాపార సంస్థల యొక్క భాగస్వాములు.

ఎ) వాటాదారులు

బి) ఉద్యోగులు

సి) ప్రభుత్వం

డి) కంపెనీ

3. వ్యాపార సామాజిక బాధ్యతను కలిగి ఉండటం వల్ల సంస్థకు సహాయపడుతుంది.

ఎ) లాభాన్ని పెంచడం

బి) లాభాన్ని తగ్గించడం.

సి) స్థిరత్వం

డి) సమత్వము

4. సామాజిక బాధ్యతాయుతమైన వ్యాపారం ఈ క్రింది వస్తువులు ఉత్పత్తి చేస్తుంది.

ఎ) అధిక ధర

బి) తక్కువ ధర

సి) సరసమైన ధర

డి) మితమైన ధర

5. ఉద్యోగుల పట్ల సామాజిక బాధ్యత దిగువ పేర్కొన వాటిలో _____ మినహాగా వుంటుంది.

ఎ) సహేతుకమైన ప్రతిఫలం

బి) సరైన సదుపాయాలు

సి) సామాజిక భద్రత

డి) దోపిడి

జవాబులు

1. సి 2. డి 3. సి 4. సి 5. డి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు.

1. సామాజిక శక్తి యొక్క అర్థాన్ని ఇవ్వండి?
2. స్వేచ్ఛా వ్యాపారం అంటే ఏమిటి?
3. నైతిక బాధ్యత అంటే ఏమిటి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. సామాజిక బాధ్యత భావనను నిర్వచించండి?
2. వ్యాపారము పట్ల పెట్టుబడిదారులకు గల సామాజిక భాద్యతను తెలియజేయుము.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. సామాజిక బాధ్యత యొక్క భావన మరియు అవసరాన్ని సవిస్తరంగా వివరించండి.
2. సామాజిక బాధ్యతను మీరు ఎలా వర్గీకరిస్తారు?

పరిశీలన గ్రంథాలు

1. C.B. గుప్తా – వ్యాపార వాతావరణం.
2. ప్రొఫెసర్ M.B శుక్లా, టాక్స్ మన్స్ ప్రచురణ వ్యాపార పర్యావరణం.
3. కె. అశ్వత్థప్ప, హిమాలయా పబ్లిషింగ్ హౌస్ 12 వ ఎడిషన్ 2014 ఎసెన్షియల్ ఆఫ్ బిజినెస్.
4. పర్యావరణం A.C. ఫెర్నాడో, రిఫ్ తేది జనవరి 2011, పబ్లిఫర్ – పియర్సన్ ఇండియా, బిజినెస్
5. ఎన్విరాన్ మెంట్ డా.వి. రాధ. ప్రసన్న పబ్లిషర్, చెన్నై, బిజినెస్ ఎన్విరాన్ మెంట్.

11th_Commerce_Telugu_Chapter 17.indd 176 22-02-2023 12:14:21

అంతర్జాల కృత్యము

ప్రాజెక్టులను అన్వేషించుము

భారతదేశములోని CSR ప్రాజెక్టులను అన్వేషించుము



Transforming Education: Dell's 'School Adoption Program' and its grand outreach

Education is what builds a nation generation after generation and the process begins early on; first at homes/communities and then in the schools. India being a large country with a huge pop....

By Namit Hans | January 25, 2018

సోపానములు:

- బ్రౌజర్‌ను తెరచి URL లేదా QR ను స్కాన్ చేయుము.
- **CSRBOX** అను వెబ్‌సైట్ తెరుచుకొనుము "NEWS & STORIES" ను క్లిక్‌చేసి క్రింది వైపున గల "IMPACT STORIES" అను ఎంపికను ఎన్నుకొనుము.
- ఆ పేజీలో గల కథలను స్క్రోల్ చేసి నీకు నచ్చిన విద్యా సంబంధిత CSR కథలను ఎంపిక చేసుకొనుము.
- ఈ కృత్యము సంబంధించి ఒక గమనిక వ్రాసుకొని దానిని మీ స్నేహితులకు మరియు ఉపాధ్యాయులతో పంచుకొనుము.
- తమిళనాడులోని CSR PROJECTS ను కూడా గమనించుము.



సోపానము 1



సోపానము 2

URL:

https://csrbox.org/

*చిత్రములు సూచనకు మాత్రమే

11th_Commerce_Telugu_Chapter 17.indd 177 22-02-2023 12:14:22

యూనిట్ V వ్యాపారం యొక్క సామాజిక బాధ్యత మరియు వ్యాపార నీతి

అధ్యాయం
18

వ్యాపార నీతి మరియు కార్పొరేట్ పరిపాలన
(BUSINESS ETHICS AND CORPORATE GOVERNANCE)

எப்பொருள் யார்யார்வாய்க் கேட்பினும் அப்பொருள்
மெய்ப்பொருள் காண்ப தறிவு. -குறள் 423

Couplet:
To discern the truth in everything, by whomsoever spoken, is wisdom.

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. వ్యాపార నైతిక భావనను మరింత మెరుగ్గా అర్థం చేసుకోవడం.
ii. వ్యాపార నైతిక కీలక అంశాలను గుర్తించడం.
iii. వ్యాపార నైతిక ప్రవర్తనా నియమావళిని తెలుసుకోవడం.
iv. భారతదేశంలో కార్పొరేట్ పరిపాలన మరియు అంతర్జాతీయ స్థాయిలోని ముఖ్య సాధనలు మరియు MNC లను అర్థం చేసుకోవడానికి వీలగును.

ఈ అధ్యాయంలో వ్యాపార నైతికతకు సంబంధించిన ముఖ్యమైన భావనమును గూర్చి క్లుప్తంగా చర్చించబడింది. వ్యాపార నైతికత అనేది స్వల్పకాలంలో మరియు దీర్ఘకాలంలో అన్ని సంస్థలను నడపడానికి ఎంతో ముఖ్యమైనది. కార్పొరేట్ పరిపాలన ద్వారా పారదర్శకత స్పష్టంగా నిర్వచించబడింది మరియు అమలు చేయబడుతుంది. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో MNC ల పాత్ర లక్షణాలతో పాటుగా వివరించబడింది. అంతర్జాతీయ ముఖ్య సాధనల అవసరాన్ని కూడా ప్రధానంగా తెలియపరచినది.

18.01 వ్యాపారము యొక్క నైతిక భావనము (Concept of Business Ethics)

"వ్యాపార సంస్థలు వారు సేవ చేసే సమాజాలకు వారి కంపెనీల ఆసక్తికి అతీతంగా నడుపవలసిన అవసరం ఉంది"

– రతన్ టాటా, టాటా గ్రూపు మాజీ ఛైర్మన్.

"కేవలం డబ్బు మాత్రమే సంపాదించడంలో ఉన్న వ్యాపారం ఒక పేద (poor) తరహా వ్యాపారం"

– హెండ్రీ ఫోర్డ్, ఫోర్డ్ మోటార్ కార్పొరేషన్ వ్యవస్థాపకుడు.

నీతి అనేక గ్రీకు పదం ' ఎథోస్' నుంచి గ్రహించబడింది. జీవితం పట్ల ఒక వ్యక్తి యొక్క మౌలికమైన దృక్పదం అని అర్థం. మంచి చెడు , సరి మరియు తప్పులను నిర్ణయించడానికి ఉపయోగపడే నైతిక ప్రమాణాల నుంచి ఉత్పన్నమయిన ప్రవర్తనను ఇది పాటించును. నైతిక ప్రవర్తన అనేది సమాజం ద్వారా స్థాపించబడ్డ నైతిక ప్రమాణాలు లేదా ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఉండే చర్యలు. ఇది కాలక్రమేణా మారవచ్చు మరియు సంస్కృతి నుండి

11th_Commerce_Telugu_Chapter 18.indd 178 26-07-2022 14:32:43

సంస్కృతికి భిన్నంగా ఉండవచ్చు. ఉదాహరణకు, రాజకీయ లంచం లేదా డబ్బు చెల్లించడం ఒక సంస్కృతిలో ఆమోదించవచ్చు. కానీ మరో సంస్కృతిలో ఆమోదించకపోవచ్చు. వ్యాపారంలో నైతిక సమస్యలు అనివార్యమైనవి.

వ్యాపార నైతిక విలువలను యజమానులు నిర్వాహకులు మరియు వ్యాపార వ్యక్తులు అనుసరించవలసిన నైతిక ప్రమాణాల సమితిగా నిర్వచించబడవచ్చు. ఈ ప్రమాణాలు వ్యాపార వ్యక్తుల ప్రవర్తన మరియు శీలతను నిర్ణయిస్తాయి. వ్యాపార నీతి వ్యాపార సందర్భంలో ప్రవర్తనను ప్రతిబింబిస్తుంది.

వ్యాపార నీతి (Business Ethics)

ఒక వ్యాపారము సామాజిక దృష్టికోణం ప్రకారం ప్రజలకు వస్తువులు మరియు సేవలను సరఫరా చేయును, అయితే వ్యక్తిగత దృష్టికోణం నుంచి, ఏదైనా వ్యాపార సంస్థ లాభాన్ని ఆర్జించడం దాని యొక్క ప్రధాన లక్ష్యమైయుండును వ్యక్తిగత లక్ష్యం సామాజిక లక్ష్యాలతో సంఘర్షణకు వీలుకాకూడదు. ఈ రెండు లక్ష్యాలు సాధారణంగా ఒకదానితో మరొకటి విరుద్ధంగా ఉంటాయి. ఎందుకంటే ఒక వ్యాపార సంస్థ వ్యక్తిగత లక్ష్యంలో మంచి మరియు చెడు సామాజిక లక్ష్యం మరియు తద్విరుద్ధముగా ఉంటుంది. ఇది ఏది సరైనది మరియు ఏది తప్పు అనే ప్రశ్నను లేవనెత్తుతుంది. నైతిక విషయాలకు సంబంధించిన అంశం, వ్యక్తి మంచికి, సామాజిక మంచికి మధ్య ఉన్న సంబంధాలను ఏర్పరచబడుతుంది.



నైతిక ప్రమాణాలు తరచూ చట్టాలకులోబడి ఉంటాయి. ఉదాహరణకు వినియోగదారుల నుండి సరసమైన ధరలను వసూలు చేయడం, సరుకులను కొలవడానికి సరసమైన బరువులను ఉపయోగించడం కార్మికులకు సరసమైన చికిత్సను ఇవ్వడం, సరసమైన లాభాలను ఆర్జించడం మొదలైనవి.

అన్ని వ్యాపార సంస్థలు సమాజంలో పాటుగా వ్యాపారం యొక్క ఉనికి మరియు పురోగతికి నైతికముగా ఎంతో ముఖ్యమైనవని అర్థం చేసుకోవాలి. ఇది ప్రజా ప్రతిబింబాన్ని మెరుగుపరుస్తుంది. ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తుంది గొప్ప విజయానికి దారితీస్తుంది. నీతి మరియు లాభాలు దీర్ఘకాలంలో కలసిపోవును. ఇది జీవన నాణ్యత, జీవన ప్రమాణం మరియు వ్యాపార నాణ్యతను పెంపొందిస్తుంది.

18.02 వ్యాపారములోని ముఖ్య నైతిక అంశాలు (Key Elements Of Business Ethics)

వ్యాపార సంస్థను నడిపేటప్పుడు వ్యాపార నైతికతకు సంబంధించిన కొన్ని ప్రాథమిక అంశాలు:

1. ఉన్నత స్థాయి నిర్వహణ నిబద్ధత (Top Management Commitment)

మొత్తం సంస్థను నైతిక ప్రవర్తన వైపు నడిపించడానికి ఉన్నత నిర్వహణ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఏదైనా సంస్థలో ఉన్నత స్థాయి వ్యక్తులు బహిరంగంగా మరియు నైతిక ప్రవర్తనకు కట్టుబడ్డి ఉండాలి మధ్య మరము దిగువ స్థాయిలో పనిచేయు వ్యక్తులకు నైతిక ప్రవర్తనను పాటించడం కొరకు మార్గదర్శనం చేయాలి.

2. నియమావళి ప్రచురణ (Publication of a "Code")

సాధారణంగా వ్యాపార సంస్థల యొక్క ప్రవర్తనకు తమ స్వంత నైతిక ప్రవర్తనా నియమావళిని రూపొందిస్తాయి: వీటిని సంస్థలోని ఉద్యోగులు అనుసరించాలి సంస్థ సూత్రాలు కోడ్ అని పిలువబడే రాతపూర్వక పత్రములో నిర్వచించబడతాయి. ప్రవర్తనా నియమావళిలో పని ప్రాంతంలో ఆరోగ్యం

11th_Commerce_Telugu_Chapter 18.indd 179 26-07-2022 14:32:43

మరియు భద్రత, అమ్మకం మరియు మార్కెటింగ్ కార్యకలాపాలు, వ్యాపారంలో నైతిక విధానాలు మొదలైన వివిధ రంగాల్లో అనుసరించబడును.

3. సమ్మతి యంత్రాంగ వ్యవస్థాపన (Establishment of Compliance Mechanism)

సంస్థ యొక్క నైతిక ప్రమాణాలకు అనుగుణంగా వాస్తవ నిర్ణయాలు ఉండేలా చూడటం కొరకు తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. శిక్షణ, నియామకం, ఎంపిక మొదలైన వాటిలో నైతిక ప్రవర్తనా నియమావళిని అనుసరించే ఏ సంస్థ అయినా తప్పకుండా లాభదాయకంగా ఉంటుంది. అనైతిక ప్రవర్తనకు సంబంధించిన విషయాల గురించి ఉద్యోగులు స్వేచ్ఛగా నివేధించే వాతావరణాన్ని సంస్థ కల్పించాలి.

4. అన్ని స్థాయిలలో ఉద్యోగులు నిమగ్నం (Involving Employees at All Levels)

నైతిక వ్యాపారాన్ని పాటించడానికి విభిన్న స్థాయిలో పనిచేసే ఉద్యోగులు నైతిక విధానాలను అమలు చేస్తారు. అందువల్ల, నైతిక కార్యక్రమాల్లో నిమగ్నం కావడం అనేది తప్పనిసరి. ఉదాహరణకు సంస్థల ముఖ్యమైన నైతిక విధానాలను చర్చించడానికి మరియు ఈ పాలసీల పట్ల ఉద్యోగుల వైఖరులను పరిశీలించడానికి చిన్న ఉద్యోగుల బృందాన్ని ఏర్పాటు చేయవచ్చు.

5. ఫలితాలు కొలవడం (Measuring Results)

సంస్థలు ఎప్పటికప్పుడు నైతిక ప్రవర్తనను పాటించాలి నైతిక కార్యక్రమాల యొక్క తుది ఫలితాలను ఖచ్చితంగా లెక్కించడం కష్టం అయినప్పటికీ, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండే వాటిని పర్యవేక్షించడం కొరకు సంస్థలు ఖచ్చితంగా తనిఖీ చేయవచ్చు. తరువాత తదుపరి కార్యచరణ కొరకు ఉన్నత నిర్వహణ వ్యక్తులు మరియు ఇతర ఉద్యోగులు ఫలితాలను చర్చించాలి.

18.03 వ్యాపార నైతిక నియమావళి (Code of Business Ethics)

నైతిక ప్రవర్తన సాధారణంగా ఆమోదించబడిన సూత్రాలను నైతిక ప్రవర్తనా నియమావళి పత్రము చేకూర్చును. అవి ఒక సంస్థ యొక్క ఉద్దేశ్యాన్ని నిర్వచించే విలువలు మరియు సూత్రాల యొక్క ప్రకటనలు ఉద్యోగులు పాటించాల్సిన ప్రమాణాలను గురించి ఇది ఒక స్పష్టమైన చిత్రాన్నిఇస్తుంది. ఇది నిర్ణయాలు తీసుకోవడములో వారికి మార్గదర్శనం చేస్తుంది.

వ్యాపార నైతిక నియామావళిలో ఈ దిగువ పేర్కొన్నవి చేర్చబడతాయి:

1. సరసమైన ధరలకు వస్తువులను అందించడం.
2. నాణ్యమైన వస్తువులను సరఫరా చేయాలి మరియు అణకువ లేని మరియు ఉప ప్రమాణీకరణ వస్తువులను క్రమ విక్రమాలు చేయరాదు.
3. వినియోగదారుల ఫిర్యాదులను విని మరియు వాటిని తగ్గించడం.
4. వస్తువుల ధరలను అన్యాయంగా పెంచరాదు.
5. సరకుల నిలువ (హోర్డింగ్) మరియు చీకటి వ్యాపారమును (black marketing) ఆశ్రయించరాదు.





11th_Commerce_Telugu_Chapter 18.indd 180 26-07-2022 14:32:43

6. పోటీని ఎదుర్కొనే ఏకైక లక్ష్యంతో ధర కోతను ఆశ్రయించకూడదు.
7. తప్పుడు సమాచారం లేదా అతిశయోక్తితో కూడిన ప్రకటన జారీ చేయరాదు.
8. ఉద్యోగులకు న్యాయమైన వేతనాలు చెల్లించాలి మరియు వారిని దోపిడి చేయరాదు.
9. అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పించడం.
10. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే విధంగా ఉత్పత్తి విధానాన్ని రూపకల్పన చేయడం.
11. ఖాతా మరియు రికార్డుల పుస్తకాలను సరిగ్గా ఉంచడం.
12. క్రమం తప్పకుండా పన్నులు చెల్లించడం.
13. నష్టాలు సంభవించినప్పుడు కూడా ప్రభుత్వ నియమనిబంధనలను అదిగమించరాదు.

18.04 కార్పొరేట్ పాలన (Corporate Governance)

"కంపెని సరైన పాలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దేశాల సరైన పాలన వలే కీలకముగా మారుతుంది"

జేమ్స్ వోల్ఫెన్సన్,
ప్రపంచ భ్యాంకు అధ్యక్షుడు, *1999*

కార్పొరేట్ పాలన యొక్క అర్థం (Meaning of Corporate Governance)

కార్పొరేట్ పాలన అనేది అన్ని భాగస్వాముల యొక్క అత్యుత్తమ ఆసక్తుల కొరకు వ్యాపారులు నిర్దేశించబడి మరియు నియంత్రించబడే వ్యవస్థ. కార్పొరేట్ పాలన అనేది నైతిక నిష్పాక్షికమైన వ్యాపార విధానాలు, పారదర్శకత, బహిరంగపరచడం మరియు అన్ని వాటాదారుల యొక్క ప్రయోజనం కొరకు వ్యాపార ప్రవర్తనపై దృష్టి సారిస్తుంది. కార్పొరేట్ పాలన వివిధ వర్గాల వ్యక్తుల యొక్క హక్కులు మరియు బాధ్యతలను ముఖ్య కార్యనిర్వహకులు, బోర్డు డైరెక్టర్లు, వివిధ విభాగాల నిర్వాహకులు మరియు ఇతర భాగస్వాములకు సంబంధించినది. కంపెనీ యొక్క లక్ష్యాలు మరియు వాటి యొక్క పనితీరుపై విచారణ చేసే నిర్మాణాన్ని అందించడానికి ఇది సాయపడుతుంది.

కార్పొరేట్ పాలన వ్యక్తిగత లక్ష్యాలు సామాజిక లక్ష్యాలు, ఆర్థిక లక్ష్యాలు మరియు సామాజిక లక్ష్యాల మధ్య సంతులనాన్ని నిర్వహిస్తుంది. ఉదాహరణకు ఇన్ఫోసిస్, విప్రో,రిలయన్స్, హిందూస్థాన్ యూనిలివర్ లిమిటెడ్ వంటి కంపెనీలు కార్పొరేట్ పాలన సూత్రాలను అమలు చేశాయి. ఇవి నైతిక మరియు సమర్థవంతమైన ప్రవర్తనను కలిగి వుంటాయి.

నిర్వచనాలు (Definitions)

వివిద రచయితలచే వివిధ నిర్వచనాలు అందించబడ్డాయి. కొన్ని ముఖ్యమైన నిర్వచనాలు ఈ విధంగా ఉన్నాయి.

"కార్పొరేట్ పాలన నిష్పాక్షికత, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి సంబంధించినది."

- ప్రపంచ బ్యాంకు

"కార్పొరేట్ పాలన అనేది కంపెనీలను నిర్దేశించి నియంత్రించబడే వ్యవస్థగా నిర్వచించడుతుంది."

- క్యాడ్ బరీ కమిటీ

కార్పొరేట్ పాలన యొక్క ప్రయోజనాలు (Benefits of Corporate Governance)

కార్పొరేట్ పాలనలో పారదర్శకమైన నిర్వహణ ద్వారా సమతుల్య ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది. కార్పొరేట్ పాలన ద్వారా అన్ని భాగస్వాములు ఆసక్తులను సంరక్షించడం మరియు ప్రోత్సహించడం జరుగును. కార్పొరేట్ పాలన యొక్క కొన్ని ప్రయోజనాలు దిగువ పేర్కొన్న విధంగా ఉంటాయి.

1. మంచి కార్పొరేట్ పాలన కార్పొరేట్ విజయం మరియు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది.
2. సంస్థల స్థిరమైన ఎదుగుదలకు దోహదపడుతుంది.
3. వివిధ భాగస్వాముల ఆసక్తులను సమలేఖనం చేస్తుంది.
4. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మెరుగుపరుస్తుంది మరియు మూలధనాన్ని పెంచడానికి దోహదపడుతుంది.

11th_Commerce_Telugu_Chapter 18.indd 181 26-07-2022 14:32:43

5. కంపెనీలకు మూలధన ఖర్చును తగ్గిస్తుంది.
6. వాటాల ధరపై సానుకూల ప్రభావం చూపుతుంది.
7. సంస్థ లక్ష్యాలను సాధించడానికి నిర్వాహకులకు ప్రోత్సాహాన్ని అందిస్తుంది.
8. వ్యర్థ, అవినీతి, ప్రమాదాలు మరియు దుర్వినియోగాలను తొలగిస్తుంది.
9. కంపెనీ యొక్క ప్రతిబింబాన్ని మెరుగుపరుస్తుంది.
10. సంస్థ వాటాదారులకు ప్రయోజనం చేకూర్చడానికి నిర్వహించబడుతుంది.
11. వనరులను సమర్థవంతంగా కేటాయించడాన్ని ధృవీకరిస్తుంది.
12. ఒక బలమైన బ్రాండును ఒక నైతిక వ్యాపారంగా రూపొందిస్తుంది.

భారతదేశంలో బహుళజాతి సంస్థలు (Multinational Corporations in India)

అర్థం (Meaning)

భారత ఆర్థిక వ్యవస్థ అన్ని చోట్ల అభివృద్ధి చెందుతూ భారీ లాభాలను ఆర్జించే వ్యాపారాలను స్థాపించబడింది. కంపెనీలు తమ పరిమాణం (మూలధనం, ఉద్యోగుల సంఖ్య) వివిధ దేశాల కంపెనీలతో పోటి పడుతూ పెరిగినవి. బహుళ జాతీయ కార్పొరేషన్ యొక్క భావనము ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో తన వ్యాపారాన్ని కలిగి ఉన్నందున కొద్ది కాలములోనే ప్రాముఖ్యతను సంతరించుకుంది.

నిర్వచనం (Definition)

MNC అనేది అనేక దేశాలలో కార్యకలాపాలను కొనసాగించే ఒక సంస్థగా నిర్వచించబడును. అయితే ఒక దేశం నుంచి నిర్వహణచేయబడును.

బహుళ జాతి సంస్థ అనేది ఒకటి కంటే ఎక్కువ దేశాల్లో వ్యాపారం చేసే సంస్థ. వివిధ దేశాల్లో ఎగుమతి, తయారీ వంటి వివిధ కార్యకలాపాల్లో పాల్గొంటుంది.

ఏదైనా కంపెనీ ఒక దేశం కంటే ఎక్కువ దేశాలనుంచి తన కార్యకాలాపాలను లేదా ఉత్పత్తి లేదా సేవలను నిర్వహిస్తున్నప్పుడు, ఒక బహుళజాతి కంపెనీ లేదా కార్పొరేషన్ MNC వలే సిఫారస్సు చేయబడుతుంది. దీని ప్రధాన కార్యాలయం ఒక దేశములో ఉండి వివిధ దేశాల్లో అనేక ఇతర కార్యకలాపాల కోసం వివిధ విభాగాలు కలిగి ఉండును. ప్రధాన కార్యాలయం వున్న దేశాన్ని స్వదేశం అని అంటారు. ప్రపంచీకరణ మరియు అంతర్జాతీయ సంబంధాలలో ముఖ్యమైన పాత్ర పోషించడమే కాకుండా ఈ బహుళజాతి కంపెనీలు ఒక దేశ ఆర్థిక వ్యవస్థలోనూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోనూ ముఖ్యమైన ప్రభావాన్ని కలిగి ఉన్నాయి. కొన్ని MNC ల యొక్క బడ్జెట్ ఎంత ఎక్కువగా ఉన్నదంటే, కొన్నిసార్లు అవి ఒక దేశం యొక్క GDP (స్థూల దేశీయ ఉత్పత్తి) ని కూడా అధిగమిస్తుంది.

MNC ల యొక్క లక్షణాలు (Features of MNCs)

MNC ల యొక్క ప్రధాన లక్షణాలు లేదా అంశాలు దిగువ పేర్కొన్నవిధంగా ఉంటాయి (The main features or elements of MNCs are as follows)

1. కొన్ని దేశాలలో వ్యాపారం చేస్తున్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను పరిగణనలోకి తీసుకుంటుంది.
2. అంతర్జాతీయంగా వారి ఆస్తుల్లో గణనీయమైన భాగాన్ని పెట్టుబడి పెట్టడం.
3. ఇవి భారీ పారిశ్రామిక / వ్యాపార సంస్థలు.
4. అంతర్జాతీయ ఉత్పత్తిలో నిమగ్నమై అనేక దేశాలలో సంస్థలను నిర్వహిస్తుంది.
5. అంతర్జాతీయ స్థాయిలో వారు నిర్వహణ నిర్ణయాలు తీసుకుంటారు.
6. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దేశాలలో ఉత్పత్తి చేసి చాలా దేశాలలో అమ్ముతారు.
7. వారి అంతర్జాతీయ కార్యకలాపాలు మొత్తం వ్యాపార సంస్థలలో సమీకృతం చేయబడతాయి.

భారతదేశంలో MNC ఎందుకు (Why MNC's in India)

భారతదేశంలో అనేక MNC లు రావడానికి కారణాలు ఈ విధంగా ఉన్నాయి.

11th_Commerce_Telugu_Chapter 18.indd 182 26-07-2022 14:32:43

1. భారతదేశంలో భారీ మార్కెట్ ఉంది.
2. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఇది ఒకటి.
3. FDI ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల పాలసీలు
4. 1991 తరువాత దేశ ఆర్థిక సరళీకరణ
5. ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి నిరంతరంగా వివిధ విధానాలను ప్రోత్సాహిస్తుంది.

ముఖ్యాంశాలు 2015 (Highlights - 2015)

కర్మాగార ఉత్పత్తిలో భారతదేశము ప్రపంచంలో 10 వ స్థానం వహించినది.

తయారి రంగం 27.6% GDP పొందినది.

కొన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రవేటీకరణ చేయబడినవి. సరళీకరణ MNC లకు ఆకర్షించబడింది మరియు స్థానిక వ్యవస్థాపకులను ప్రోత్సహించింది.

సేవా రంగంలో 15 వ స్థానములో భారతదేశం నిలిచింది.

భారతీయ ఉత్పత్తులు మరియు సేవల కొరకు విదేశీ వినియోగదారుల నుంచి గిరాకి పెరిగినది.

భారతదేశంలో అండర్ సీ ఫైబర్- ఆప్టిక్ కేబుల్స్ యొక్క విస్తృతమైన నెట్ వర్క్ ఉంది.

ఇది భారతదేశం వ్యాపార ప్రక్రియ యొక్క అవుట్ సోర్సింగు కేంద్రంగా మారింది, యువ పట్టబద్రులకు భారతదేశం పెద్ద ఉపాది కల్పనగా మారింది.

మన పూర్వికులు ఊహించినట్లుగా భారతదేశం ఆర్థిక అభివృద్ధి సాదించింది.

భారత దేశంలో ప్రసిద్ధి చెందిన MNC లు

ఈ క్రింది వాటిలో కొన్ని ప్రముఖ బహుళజాతి కంపెనీలు పేర్లు ఉన్నాయి.

భారత దేశంలోMNC యొక్క ప్రవేశం యువ తరానికి ఉపాధి అవకాశాలను అందించి భారతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క ఎదుగుదల మరియు అభివృద్ధికి ఎంతో లాభదాయకంగా నిరూపించబడింది.

IBM Microsoft

Pepsi Co Sony

Vodafone Reebok Nokia

ముఖ్యాంశము

ప్రవర్తన, నైతికత, యంత్రాంగం, వాతావరణం, సరసమైన ధరలు, ప్రర్యవేక్షణ.

సొంత ఆలోచన కోసం

1. వివిధ ప్రసిద్ధి సంస్థలు అనుసరించే ఆచరణాత్మక ఉదాహరణలతో నైతిక విధానాలను వివరించండి.
2. వారి నిజ జీవిత విధానాన్ని విశ్లేషిస్తూ నైతిక విధానాలను అనుసరిస్తూ ప్రస్తుతం ఉన్న ప్రముఖ సంస్థకు సంబంధించిన సందర్భ పరిశీలనలను సృష్టించడం.
3. నైతిక ప్రవర్తనా నియామావళికి కట్టుబడి ఉండటం, దీర్ఘకాలం పాటు, స్వల్పకాలికముగా ఏ సంస్థ నిష్క్రమిస్తోందో వాటి ఆధారంగా నైతిక మార్గాలను గుర్తించడం.

భవిష్యత్తు అభ్యసన కొరకు

1. డబ్బు సంపాదన అనేది వ్యాపారం లేదా జీవితం యొక్క ఏకైక లక్ష్యం కాదు.
2. పర్యావరణం చట్టం మొదలైన వాటి పట్ల నైతిక మరియు పరిగణన లు తీసుకోవడం అనేది ఒక వ్యక్తి లేదా వ్యాపారం యొక్క ఆదాయాన్ని పెంపొందించే విధంగా విద్యార్థులు మనస్సు అంగీకరించ వలయును.

11th_Commerce_Telugu_Chapter 18.indd 183 26-07-2022 14:32:43

అభ్యాసము

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. సమాజానికి వస్తువుల గరిష్ట అమ్మకాలను చేయడానికి ఈ క్రింది వాటిలో ఏది సహాయపడుతుంది.

   ఎ) వ్యాపార విజయం

   బి) చట్టాలు మరియు నిబంధనలు

   సి) నీతి

   డి) వృత్తిపరమైన నిర్వహణ

2. _____ కు నైతికత ముఖ్యమైనది

   ఎ) ఉన్నత నిర్వహణ

   బి) మధ్య నిర్వహణ

   సి) నిర్వహణేతర ఉద్యోగులు

   డి) అన్నీ

3. దిగువ పేర్కొన్న వాటిలో ఏది వ్యాపార సంస్థలో సమర్థవంతమైన నైతిక విధానాలను ధృవీకరించదు.

   ఎ) నియమావళి యొక్క ప్రచురణ

   బి) ఉద్యోగుల నిమగ్నత

   సి) సమ్మతి యంత్రాంగాల స్థాపన

   డి) ఏదీ కాదు

4. ఉన్నత నిర్వహణ యొక్క పాత్ర మొత్తం సంస్థను ఈ విధంగా సలహా చేయడం

   ఎ) సాధారణ ప్రవర్తన

   బి) సంస్థాగత ప్రవర్తన

   సి) నైతికంగా సరైన ప్రవర్తన

   డి) వ్యక్తిగత ప్రవర్తన

5. ప్రామాణిక విధానాలకు దారితీసే ఉద్యోగుల నైతిక ప్రవర్తన _____ కు పలితమిస్తుంది.

   ఎ) మంచి ప్రవర్తన

   బి) చెడు ప్రవర్తన

   సి) నైతిక ప్రవర్తన

   డి) సరైన నిర్ణయం తీసుకోవడం.

జవాబులు

1. సి 2. డి 3. ఎ 4. సి 5. డి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. నీతి అంటే ఎమిటి?
2. నియమావళి (కోడ్) అనగానేమి?
3. ప్రవర్తన పై నైతిక ప్రవర్తనను ప్రభావితం చేసే రెండు మార్గాలను పేర్కొనండి.
4. కార్పొరేట్ పాలన యొక్క అవసరము ఏమిటి?
5 MNC లు అనగా నేమి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు.

1. వ్యాపార నీతిని నిర్వచించండి?
2. వ్యాపార నీతి అనే భావన అంటే ఏమిటి?
3. వ్యాపారంలో నైతికత ఎందుకు అవసరం?
4. కార్పొరేట్ పాలన యొక్క ప్రయోజనం ఏమిటి?
5. ఒక MNC యొక్క పనితీరును ఉదాహరణతో వివరించండి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. వ్యాపార నీతిలోని వివిధ కీలక అంశాలను వివరించండి.
2. వ్యాపార నైతిక నియమావళిని వివరించండి.
3. కార్పొరేట్ పాలన యొక్క ప్రాముఖ్యతను వాటాదారుల దృష్టికోణం నుంచి వివరించండి?
4. భారత కంపెనీల పనితీరుపై అంతర్జాతీయ అగ్ర స్థాయి యొక్క పాత్రను చర్చించండి.
5. MNC ల సంఖ్యను పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించండి.

పరిశీలన గ్రంథాలు

1. వ్యాపార వాతావరణం .....
2. బిజినెస్ స్టడీస్ – ధన్ పత్ రాయ్
3. వ్యాపార నీతి యరియు విలువలు – డాక్టర్ నీరు వసిష్ఠ్ మరియు డాక్టర్. నమితా రాజ్ పుత్.

11th_Commerce_Telugu_Chapter 18.indd 184 26-07-2022 14:32:43

యూనిట్ VI వ్యాపార ఆర్థికము

అధ్యాయం
19

వ్యాపార ఆర్థిక వనరులు
SOURCES OF BUSINESS FINANCE

குன்றேறி யானைப்போர் கண்டற்றால் தன்கைத்தொன்று
உண்டாகச் செய்வான் வினை. -குறள் 758

Couplet:
An undertaking of one who has wealth in one's hands is like viewing an elephant-fight from a hill-top.

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. వ్యాపార ఆర్థికము యొక్క అర్థం, స్వభావం మరియు ప్రాముఖ్యతను వివరించడం.
ii. వ్యాపార ఆర్థికము యొక్క అవసరాన్ని వివరించడం.
iii. వ్యాపార ఆర్థికము యొక్క వివిధ వనరులను వర్గీకరించడం.
iv. పొదుపు మరియు పెట్టుబడుల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం

పరిచయం

గత అధ్యాయం భీమా యొక్క ప్రాముఖ్యతను అవగాహన చేసింది. ప్రస్తుత అధ్యాయం వ్యాపార ఆర్థిక భావనపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తుంది. వ్యాపార ఆర్థికము యొక్క అవసరం, నిధుల వనరులు, పొదుపు మరియు వ్యక్తిగత పెట్టుబడి మార్గాల యొక్క ప్రాముఖ్యతను గురించి ఈ అధ్యాయములో క్లుప్తంగా చర్చించబడింది.

" ఆర్థికం అనేది ఏ వ్యాపారానికైనా జీవనాడి" ఆర్థికం లేకుండా ఏ వ్యాపార సంస్థ కూడా పనిచేయదు. స్థిర, పనిచేయు మూలధనం (capital) అవసరాల



కోసం వ్యాపార సంస్థలకు ఆర్థిక సాయం అవసరమగును. స్థావరాలు, యంత్రాలు, ఫర్నిచర్, బిగింపులు, వాహనాలు మొదలైన వాటిని కొనుగోలు చేయడం, ముడిపదార్థాల కొనుగోలు, జీతాలు మరియు వేతనాలు చెల్లింపు తంతి బిల్లులు, కొనుగోలుపై బరువు మరియు అమ్మకాలపై బరువు, విద్యుత్ ఛార్జీలు, ప్రీమియం, పాతసామాగ్రీలు మొదలైన వాటి యొక్క నిర్వహణ ఖర్చులు ఉంటాయి. యజమాని లేదా వ్యవస్థాపకుడు వ్యాపార ఆర్థికాన్ని అంచనా వేసి దానికి అనుగుణంగా, సంస్థలు యొక్క కార్యకలాపాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి వివిధ వనరులను వెతకాలి, నిధుల వనరులు అనే పదం ఒక సంస్థ కొరకు నిధుల సమీకరణ యొక్క వివిధ మార్గలను సూచిస్తాయి. ఈ అధ్యాయం ప్రతి పెట్టుబడి మూలాన్ని వెలుగులోకి తెస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 19.indd 185 22-02-2023 12:16:58

19.01 వ్యాపార ఆర్థికము యొక్క అర్థం మరియు స్వభావం (Meaning and Nature of Business Finance)

అర్థం (Meaning)

వ్యాపార ఆర్థికము అనే పదం వ్యాపార సంస్థల్లో ఉపయోగించే ఆర్థిక వనరులను తెలియజేస్తుంది. ఈ పదం ద్రవ్యం మరియు అప్పుగా వ్యాపారంలో పని చేయడమే అగును. వ్యాపార ఆర్థికము అనేది ప్రధానంగా తమ రోజువారీ కార్యకలాపాలను సజావుగా నిర్వహించడం కొరకు వ్యాపార సంస్థలకు నగదు మరియు పరపతి ఏర్పాటుకు సంబంధించినది.

పైన పేర్కొన్న నిర్వచనాల ద్వారా ఇది స్పష్టపరచును. 'వ్యాపార ఆర్థికము' అనే పదం ప్రధానంగా వివిధ వనరుల నుంచి నిధులను పొందడం మాత్రమే కాకుండా, అక్కడ నుంచి సమకూర్చబడిన నిధులను సామర్థ్యవంతంగా మరియు సమర్థవంతంగా ఉపయోగించుకోవడం గురించి ఇది స్పష్టం చేస్తుంది.

నిర్వచనం (Definition)

"ఆర్థిక విధి అనేది ఒక వ్యాపారం ద్వారా నిధులను పొందడం మరియు ఉపయోగించుకోవడం"

– ఆర్.సి. ఓప్పోర్న్

"ఆర్థికము అనేది వ్యాపార కార్యకలాపం, ఇది వ్యాపార సంస్థల యొక్క ఆర్థిక అవసరాలు మరియు మొత్తం లక్ష్యాలను చేరుకోవడంలో మూలధన నిధి యొక్క సముపార్జన మరియు సంరక్షణకు సంబంధించినది"

- బి.ఓ. వీలర్

వ్యాపార ఆర్థికము యొక్క స్వభావం మరియు ప్రాముఖ్యత (Nature and Significance of Business Finance)

వ్యాపార ఆర్థికము స్వభావం (Nature of Business Finance)

పై నిర్వచనాలు నుంచి ఈ క్రింది లక్షణాలు పొందవచ్చు.

1. వ్యాపార ఆర్థికము స్వల్ప, మధ్యతరహా మరియు దీర్ఘకాలికముగా ఉపయోగించే అన్ని రకాల నిధులు ఉంటాయి.
2. చిన్న మధ్య తరహా పెద్ద సంస్థలలో వ్యాపార ఆర్థికము అవసరం.
3. వ్యాపార ఆర్థికము యొక్క పరిమాణం ఒక వ్యాపార సంస్థ యొక్క స్వభావం మరియు పరిమాణాన్ని బట్టి మారుతుంది. మరోవిధంగా చెప్పాలంటే పెద్ద తరహా సంస్థల కంటే చిన్న మరియు మధ్యతరహా సంస్థలకు తక్కువ స్థాయి వ్యాపార ఆర్థిక సహాయం అవసరం అవుతుంది.
4. వ్యాపార ఆర్థికము యొక్క మొత్తం ఒక కాలానికి భిన్నంగా ఉంటుంది. మరోవిధంగా చెప్పాలంటే అధిక డిమాండు కాలములో వ్యాపార ఆర్థిక సహాయం యొక్క ఆవశ్యకత భారీగా ఉంటుంది. అయితే మందగలిగా ఉండే కాలములో తక్కువ స్థాయిలో ఉంటుంది.
5. వ్యాపార ఆర్థికము మొత్తం వ్యాపార సంస్థల కార్యకలాపాలు స్థాయిని నిర్ణయిస్తుంది.

వ్యాపార ఆర్థికము యొక్క ప్రాముఖ్యత (Significance of Business Finance)

తగినంత వ్యాపార ఆర్థికముతో మాత్రమే వ్యాపార సంస్థలు సామర్థ్యముగా మరియు సమర్థవంతంగా పనిచేస్తుంది. వ్యాపార ఆర్థికము లేకుండా ఇది వ్యాపార కార్యకలాపాలను విస్తరించదు. ఏ వ్యాపార సంస్థ యొక్క విజయం అనేది దాని నిధులను సమీకరించడం ఉపయోగించడం మరియు పంపిణీ చేసే విధానంపై ఆధారపడి ఉంటుంది. దిగువ అంశాలు వ్యాపార ఆర్థికము యొక్క ప్రాముఖ్యతను వెలుగులోకి తెస్తుంది.

1. తగిన వ్యాపార ఆర్థిక సహాయము ద్వారా ఉన్న సంస్థ ఏదైనా వ్యాపారములను తేలికగా ప్రారంభించవచ్చు.
2. ఆర్థిక సహాయము ద్వారా సరఫరదారుల నుంచి తేలికగా సరకులను ఉత్పత్తి చేయడం కొరకు ముడి పదార్థాలను కొనుగోలు చేయడానికి వ్యాపార వ్యవస్థలకు సహాయపడుతుంది.

11th_Commerce_Telugu_Chapter 19.indd 186 22-02-2023 12:16:58

3. మంచి ఆర్థిక మద్దతుతో సకాలంలో వేతనాలు, ఖర్చులు మొదలైన ఆర్థిక బాధ్యతలను వ్యాపార సంస్థ తీర్చగలదు.

4. వ్యాపార వాతావరణం వల్ల తలెత్తే ఏదైనా ఊహించని లేదా అనిశ్చితమైన అపాయాలను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి సంస్థలకు ఆర్థిక మద్దతు సహాయపడుతుంది. ఉదాహరణకు ఆర్థిక మందగమనం వాణిజ్య చక్రాలు, తీవ్రమైన పోటీ వినియోగదారుల ప్రాధాన్యతల్లో మార్పు మొదలైనవి.

5. బలమైన ఆర్థిక సహాయముతో సంస్థలు ప్రతిభావంతులైన వ్యక్తిని ఆకర్షించడానికి మరియు అత్యాధునికి సాంకేతిక పరిచయం చేయడానికి శక్తిని అందిస్తుంది.

19.02 వ్యాపార ఆర్థిక వనరులు (Sources of Business Finance)

ఆర్థిక వనరుల వర్గీకరణ (Classification of Sources of Finance)

వ్యాపార ఆర్థిక సహాయమును వాటి కాలావకాసమునకు సంబంధించి మూడు రకాలుగా విభజించవచ్చు. అంటే దీర్ఘకాలిక ఆర్థికము (5 సంవత్సరాల కంటే ఎక్కువ) మధ్యకాలిక ఆర్థికము (1 సంవత్సరం కంటే ఎక్కువ అయితే 5 సంవత్సరాల కంటే తక్కువ) మరియు స్వల్పకాలిక ఆర్థికము (1 సంవత్సరం లోపు) వ్యాపార కార్యకలాపాలను నిర్వహించబడును. దీర్ఘకాలిక ఆర్థికమును వాటాలు మరియు డిబెంచర్ల బారీ, వాణిజ్య బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల నుంచి నియమితకాల రుణాలు మరియు నిలబెట్టిన సంపాదన ద్వారా సేకరించవచ్చు. బ్యాంకుల నుంచి పబ్లిక్ డిపాజిట్లు, లీజింగ్, మధ్యకాలిక ఆర్థిక రుణాల ద్వారా సమీకరించవచ్చు మరియు ఆర్థిక సంస్థలు స్వల్పకాలిక ఆర్థికమును పబ్లిక్ డిపాజిట్లు, వర్తక రుణాలు, ఖాతాదారుల అడ్వాన్స్, తాకట్టు, నగదు రుణాలు, బ్యాంక్ ఓవర్ డ్రాఫ్ట్, ప్లెడ్జ్ మొదలైన వాటి ద్వారా పెంచవచ్చు.

వివిధ వనరుల ఆదారముపై వ్యాపార ఆర్థికమును మూడు రకాలుగా విభజింపబడును. అవి 1) కాలం ఆధారంగా 2) యాజమాన్యత ఆధారంగా 3) తరాల ఆధారంగా

కాలావది ఆధారంగా (On the basis of period)

మరల వివిధ రకాలు ఆర్థిక వనరులను కాలా ఆధార ప్రాతిపదికన మూడు రకాలుగా విభజించవచ్చు.

1. స్వల్పకాలిక ఆర్థికము, 2. మద్యకాలిక ఆర్థికము, 3. దీర్ఘకాలిక ఆర్థికము.

స్వల్పకాలక ఆర్థిక వనరులు (Sources of Short Term Finance)

ఒక సంవత్సరం లోపు వ్యాపార సంస్థలకు అవసరమైనవనరులను స్వల్పకాలిక నిధులు అని పిలువబడును. స్వల్పకాలిక ఆర్థికము యొక్క కొన్ని ముఖ్యమైనవనరులు దిగువన వివరించబడ్డాయి.

1. రుణాలు మరాయు అడ్వాన్సులు (Loans and Advances)

రుణం అనేది ఏకమొత్తంలో నేరుగా అడ్వాన్స్ చేయబడుతుంది. ఇది రుణ గ్రహీత పేరిట ప్రత్యేక రుణ ఖాతాకు జమ చేయబడుతుంది. రుణగ్రహీత వెంటనే మొత్తం నగదు రూపంలో ఉపసంహరణ చేసుకోవచ్చు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాయిదాల్లో తిరిగి చెల్లించవచ్చు. అయితే రుణాలు, అడ్వాన్సులపై వడ్డీని మంజూరు చేసిన తేదీ నుంచి తీసుకున్న మొత్తంపై లెక్కించబడుతుంది. ఇది సురక్షితముగా లేదా అసురక్షితముగా ఉండవచ్చు. స్థిర డిపాజిట్ రసీదులు, సరకులకు శీర్షిక పత్రం, వాటా, డిబెంచర్లు మొదలైన నిర్దిష్ట ఆస్తుల యొక్క తాకట్టు ద్వారా రుణాలు మరియు అడ్వాన్సులు మంజూరు చేయబడుతాయి.

2. బ్యాంక్ ఓవర్ డ్రాఫ్ట్ (Bank Overdraft)

బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ అనేది బ్యాంకు తన కరెంటు డిపాజిట్ ఖాతా నుంచి నిర్దిష్ట పరిమితిలో అవసరమైన అధిక మొత్తాన్ని తీసుకోవడానికి (ఓవర్ డ్రా) అనుమతిస్తుంది. వాస్తవంగా అధిక ఉపసంహరణ

11th_Commerce_Telugu_Chapter 19.indd 187 22-02-2023 12:16:58

(overdrawn) చేయబడ్డ మొత్తంపై మాత్రమే వడ్డీ వసూలు చేయబడుతుంది.

3. బిల్లు మార్పుపై డిస్కౌంటు చేయడం (Discounting Bills of Exchange)

అప్పుపై సరకులు విక్రయించినప్పుడు, సరఫరాదారులు సాధారణంగా ఆమోదించాల్సిన ఖాతాదారులపై మారక బిల్లులను రాస్తారు. అటువంటి మారక బిల్లుల కాలపరిమితి 15 రోజుల నుంచి 180 రోజుల వరకు ఉండవచ్చు. పరిపక్వత తేది వరకు బిల్లులను ఉంచుకోవడానికి బదులుగా, సాధారణంగా రుణగ్రహీతలు బ్యాంకుతో డిస్కౌంట్ పొందడానికి ఇష్టపడతారు. మారక బిల్లులను డిస్కౌంట్ చేయడం అనేది దాని పరిపక్వతకు ముందు చెల్లింపును పొందడం కొరకు బిల్లు అమ్మడం అనే చర్యను తెలియజేస్తుంది.

4. వర్తక పరపతి (Trade Credit)

సరకులు మరియు సేవలను కొనుగోలు చేయడం కొరకు ఒక వర్తకుడు మరో వర్తకునికి పొడిగించబడ్డ పరపతిని వర్ధక పరపతి అని అంటారు. కొనుగోలు చేసిన వారు కొనుగోలు చేసిన వెంటనే డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. అటువంటి పరపతి వర్తక రుణదాతలు, లేదా చెల్లించాల్సిన ఖాతాల ఆస్తి అప్పుల పట్టికలో కనిపిస్తుంది. స్వల్పకాలిక ఆర్థికము పెంపొందించడానికి వర్తక పరపతి అనేది ఎంతో సరళమైన మరియు సౌకర్యవంతమైన విధానం. ఈ సదుపాయాన్ని ఉపయోగించుకునే లాంఛనప్రాయమేమీ లేదు. వాణిజ్య పరపతికి ఎలాంటి భద్రత కల్పించాల్సిన అవసరం లేదు. బ్యాంకు రుణాల కంటే ఇది మరింత చౌకైనది అని చెప్పబడింది.

5. కుదువ (Pledge)

ఒక ఖాతాదారుడు ఒక వస్తువును రుణగ్రహీత (బ్యాంకరు) తో బదిలీ చేసి రుణం పొందుతాడు. రుణం తిరిగి చెల్లించేంత వరకు, ఆ వస్తువు రుణగ్రహీత యొక్క ఆధీనంలో ఉంటుంది. ఒకవేళ రుణగ్రహీత రుణాన్ని తిరిగి చెల్లించలేనట్లయితే, రుణగ్రహీత (బ్యాంకర్) ఆ వస్తువులను వేలం వేయబడుతుంది మరియు అమ్మకపు ద్వారా వచ్చే బకాయిని సర్దుబాటు చేస్తుంది.

6. తాకట్టు (Hypothecation)

ఇది ఆస్తి యొక్క ఒప్పంద శీర్షక పత్రాన్ని బ్యాంకు వారి వద్ద డిపాజిట్ చేయడం ద్వారా తీసుకున్న రుణం. ఆస్తి యొక్క భౌతిక స్వాధీనం రుణగ్రహీత వద్ద ఉంటుంది. రుణగ్రహీత రుణమొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే, సంబంధిత బ్యాంకర్ ద్వారా వేలంలో కొనుగోలు చేయబడ్డ వస్తువు విక్రయించబడుతుంది. ఈ తరహా రుణం పొందడం కొరకు వ్యాపార వ్యక్తులు సరకులు లేదా సాధానాలు తాకట్టు చేస్తారు. ఇది చరా ఆస్తి సెక్యూరిటీపై తీసుకున్న రుణం.

7. తనఖా (Mortgage)

భూమి, భవనం వంటి స్థిరాస్తులకు సంబంధించిన ఒప్పంద శీర్షక పత్రము మూలముగా బ్యాంకు నుంచి తీసుకున్న రుణం. వ్యాపారస్థులు ఆస్తులకు సంబంధించిన ఒప్పంద శీర్షక పత్రాన్ని బ్యాంకులో డిపాజిట్ చేసి రుణాలు పొందుతారు.

8. సెక్యూరిటీలకు వ్యతిరేకంగా రుణాలు (Loans Against the Securities)

స్థిర డిపాజిట్టు రసీదు, బుక్ డెబిట్లు (పుస్తక రుణం), భీమా పాలసీలు, సరఫర బిల్లులు, వాటా డిబెంచర్లు, కంపెనీ బాండ్లు, రైల్వే రసీదు, నౌక భార ప్రతం, ట్రస్ట్ రసీదు, గిడ్డంగిదారుని రసీదు, బుక్ డెబిట్ మొదలైన వివిధ రకాల సెక్యూరిటీల ఆధారంగా రుణాన్ని అందిస్తుంది.

9. స్వచ్ఛమైన రుణం (Clean Loan)

బ్యాంకులు తమ వినియోగదారుల యొక్క స్వభావం సామర్థ్యం మరియు స్థోమత ఆధారంగా బకాయి పరపతి అర్హత కలిగిన నిర్దిష్ట ఖాతాదారులకు స్వచ్ఛమైన రుణాన్ని అందిస్తాయి. ఇది ఎలాంటి భౌతిక భద్రత లేకుండా రుణాన్ని ముంజూరు చేస్తుంది. మరోవిధంగా చెప్పాలంటే, స్వచ్ఛమైన రుణం అనేది ఎలాంటి సెక్యూరిటీ లేకుండా లేదా వ్యక్తిగత భద్రత లేకుండా ఇవ్వబడ్డ రుణం.

11th_Commerce_Telugu_Chapter 19.indd 188 22-02-2023 12:16:58

10. కమర్షియల్ పేపర్ (Commercial Paper (CP))

కమర్షియల్ పేపర్ (Commercial paper) అనేది ప్రామిసరీ నోటు రూపంలో అసురక్షితమైన ద్రవ్య మార్కెట్ పరికరం. కార్పొరేట్లు, ప్రాథమిక డీలర్లు (Primary Dealers) ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్లు కమర్షియల్ పేపర్ జారీ చేయడానికి అర్హులు. దీనిని 1990 లో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం సెక్షన్ 45 W క్రింది భారతదేశంలో ప్రవేశపెట్టారు. తక్కువ కాలానికి నిధులను సమకూర్చడానికి సంస్థలు జారీచేయబడుతుంది. ఇది జారీ చేయబడ్డ తేదీ నుంచి కనీసం 7 రోజులు నుంచి గరిష్టంగా ఒక సంవత్సరంలోపల పరిపక్వము కొరకు జారీ చేయబడుతుంది.

11. కిరాయి కొనుగోలు ఆర్థికము (Hire Purchase Finance)

చిన్న తరహా సంస్థలు, కిరాయి కొనుగోలు ద్వారా పూర్తి చెల్లింపులు జరపకుండానే పారిశ్రామిక యంత్రాలు, కార్యాలయ పరికరాలు, వాహనాలు మొదలైనవి కొనుగోలు చేయవచ్చు. కిరాయి కొనుగోలు ద్వారా పొందిన ఆస్తులు సాయంతో వాటిని ఉత్పత్తి చేసి అమ్ముకోవచ్చు. సంపాదన చెల్లింపులు వాయిదాల్లో సులభంగా చెల్లించుకోవచ్చు. చివరిగా ఆస్తులు యజమానుడు సొంతం చేసుకోవచ్చు. ఇప్పుడు నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (National Small Industries Corporation -NSIC) వంటి అనేక ఏజెన్సీలు చిన్న తరహా యూనిట్లకు కిరాయి కొనుగోలు ప్రాతిపదికన యంత్రాలు మరియు పరికరాలను అందిస్తున్నాయి.

12. ఫ్యాక్టరింగ్ (Factoring)

పుస్తక రుణాలను విక్రయించడం లేదా తాకట్టు చేయడం ద్వారా వ్యాపార ఆర్థిక సహాయాన్ని పెంచే విధానాల్లో ఫ్యాక్టరింగ్ ఒకటి. ఈ విధానం కింద, వ్యాపార సంస్థలు డిస్కౌంట్ వద్ద ఒక ఫ్యాక్టర్ అని పిలవబడే ఫైనాన్స్ కంపెనీకి అందుకునే ఖాతాలను విక్రయిస్తుంది.

మధ్యకాల ఆర్థిక వనరులు (Sources of Medium Term Finance)

1. బ్యాంకుల నుంచి రుణాలు (Loans from Banks)

ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం నుంచి ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలం పాటు బ్యాంకు అప్పు ఇచ్చినప్పుడు దానిని మధ్యకాలిక రుణం అని అంటారు. బ్యాంకు ఆర్థికము యొక్క అన్ని భావనలు ఆర్థికము యొక్క దీర్ఘావది వనరుల క్రింద చర్చించబడ్డాయి.

2. ఆర్థిక సంస్థలు నుంచి రుణం (Loan from Financial Institutions)

ఆర్థిక సంస్థలు ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం నుంచి ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలానికి అప్పు ఇచ్చే చోటును మధ్యకాలిక రుణం అని అంటారు. సంస్థాగత ఆర్థికము యొక్క అన్ని భావనలు ఆర్థికము యొక్క దీర్ఘావది వనరుల కింద చర్చించబడ్డాయి.

3. కౌలు ఆర్థికం (Lease Financing)

లీజ్ ఫైనాన్సింగ్ అంటే కౌలు ద్వారా ఆస్తులు సేకరణను తెలియజేస్తుంది. అనేక చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు, స్థావరాలు మరియు సాధనాలు మరియు ఇతర శాశ్వత ఆస్తులను ప్రారంభ దశలో కొనుగోలు చేయడం కష్టం అవుతుంది. అటువంటి పరిస్థితులలో కౌలు వారికి మరింత సాయం చేస్తోంది. ఇక్కడ కౌలు (లీజింగ్) అనేది ఒక వ్యక్తి లేదా కార్పొరేట్ సంస్థ ద్వారా ఆస్తిని స్వంతం చేసుకోవడం, ఇది అద్దె ప్రాతిపదికిన మరో అవసరం ఉన్న వ్యాపార సంస్థకు ఉపయోగించడానికి ఇవ్వబడుతుంది.

ఆస్తిని కలిగి ఉన్న సంస్థను 'లెస్సర్ ' అని, ఆస్తిని కిరాయికి తీసుకున్న వ్యాపార సంస్థనే 'లెస్సీ' అని అంటారు. ఆ ఒప్పందాన్ని 'లీజ్' అంటారు. ఆస్తిని ఉపయోగించడం కొరకు కౌలుదారుకు అంగీకరించిన ప్రాతిపదికన కౌలుదారు స్థిర అద్దెను చెల్లిస్తాడు. కౌలు కాలం, అద్దె కాలం, చెల్లింపు విధానం మరియు నిర్వహణ కేటాయింపు వంటి

11th_Commerce_Telugu_Chapter 19.indd 189 22-02-2023 12:16:58

నియమనింబంధనలు కౌలు ఒప్పందంలో పేర్కొనబడ్డాయి. కౌలు కాలం ముగిసిన తరువాత ఆస్తి కౌలుదారునికి తిరిగి వెళుతుంది. ప్రత్యామ్నాయంగా కౌలుదారునికి కౌలుకు తీసుకున్న ఆస్తిని కౌలుదారునికి సంబంధించిన ఆస్తి ధర యొక్క విలువను చెల్లించడం ద్వారా కౌలుకు తీసుకోవచ్చు. అందువల్ల కౌలు ఫైనాన్స్ అనేది మధ్యకాలిక వ్యాపార ఆర్థికము యొక్క ఒక ప్రముఖ విధానం.

దీర్ఘకాలిక ఫైనాన్స్ వనరులు (Sources of Long Term Finance)

దీర్ఘకాలిక నిధులు వనరులు, ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పాటు వ్యాపార సంస్థలకు అవసరమైన వనరులను సూచిస్తాయి. దీర్ఘకాలిక వ్యాపార ఆర్థికము వివిధ వనరులు దిగువ క్లుప్తంగా వివరించబడ్డాయి.

1. వాటాలు (Shares)

కార్పొరేట్ సంస్థలు సాధారణంగా వాటా మూలధనము నుండి పెట్టుబడిని పొందబడతాయి. వీటిని వాటాలు అని పిలవబడే చిన్న యూనిట్లుగా విభజించవచ్చు. ప్రతి వాటాకు నామమాత్రపు విలువ ఉంటుంది. భారతీయ కంపెనీల చట్టం 2013 ప్రకారం వాటా అనగా ఒక కంపెనీ యొక్క వాటా మూలధనంలో ఒక భాగం అని వివరిస్తుంది. వాటా పొందినవారు కంపెనీ యొక్క ఆస్తులు మరియు లాభంపై ఆసక్తి ఉన్న వ్యక్తి అని అంటారు. ఈక్విటీ వాటాలు, ఆధిక్య వాటాలు అనే రెండు రకాల వాటాలు ఉన్నాయి.

i) ఈక్విటీ వాటాలు (Equity Shares)

ఈక్విటీ వాటాలను జారీ చేయడం ద్వారా సంగ్రహించే నిధులను ఈక్విటీ వాటా మూలధనంగా పేర్కొంటారు. ఒక కంపెనీ దీర్ఘకాలిక మూలధనాన్ని సంగ్రహించడానికి ఈక్విటీ వాటా అనేది అత్యంత ముఖ్యమైన మూలాధారం ఈ వాటాలు వార్షిక డివిడెంట్ చెల్లింపు మరియు పెట్టుబడిని తిరిగి చెల్లించే విషయంలో ఎటువంటి ప్రత్యేకత లేదా ప్రాధాన్యతా హక్కులను కలిగి ఉండవు. ఈక్విటీ వాటాదారులు తమ వద్ద ఉన్న వాటాల సంఖ్యకు అనుగుణంగా ఎక్కువ ఓటింగ్ హక్కులను కలిగి ఉంటుంది. దీంతో వారు కంపెనీ నిర్వహణలో పాల్గొంటారు.

ii) ఆధిక్య వాటాలు (Preference Shares)

ఆధిక్య వాటాల జారీ ద్వారా సంగ్రహించె నిధులను ఆధిక్య వాటా మూలధనం అని అంటారు. కంపెనీ నికర లాభాల నుంచి నిర్ణీత రేటు డివిడెంట్ చెల్లింపుకు ప్రాధాన్యత ఇచ్చే వాటాలను ఆధిక్య వాటాలు అని పేర్కొన్నారు. ఈక్విటీ వాటాదారులకు ఏదైనా డివిడెంట్ చెల్లించవలసి ముందు ప్రతి సంవత్సరం వారు డివిడెంట్ పొందుతారు. కంపెనీ రద్దు (లిక్విడేషన్) సమయంలో ఈక్విటీ వాటాదారుల యొక్క బకాయిలు చెల్లించడానికి ముందువారు తమ బకాయిలను పొందే హక్కు ఉంటుంది. అయితే వీరికి ఓటు హక్కు లేదు.

2) డిబెంచర్లు (Debentures)

దీర్ఘకాలిక రుణ మూలధనాన్ని పెంపొందించడానికి డిబెంచర్లు ఒక ముఖ్యమైన సాధనం. ఒక కంపెనీ డిబెంచర్ల జారీ ద్వారా నిధులను సేకరించవచ్చు. ఇది ఒక స్థిర వడ్డీరేటును కలిగి ఉంటుంది. డిబెంచర్లకు చందాలు ఇచ్చిన వ్యక్తిని డిబెంచరుదారుడు అని అంటారు. డిబెంచర్ ద్వారా నిధులను సంగ్రహించే సంస్థ లాభం లేదా నష్టం పొందినా నిర్ణీత తేదీలో వడ్డీని చెల్లించువలసి ఉంటుంది. వడ్డీ చెల్లించడంలో విఫలం కావడం వల్ల కంపెనీ రద్దుకు (లిక్విడేషన్) దారితీస్తుంది. డిబెంచరుదారునికి ఓటు హక్కు ఉండదు.

3) నిలుపుకున్న సంపాదన (Retained Earnings)

నిలుపుకున్న సంపాదన ప్రతి సంవత్సరం నికర లాభంలో కొంత భాగాన్ని నిలుపుకోవడం మరియు వ్యాపారంలో తిరిగి పెట్టుబడి పెట్టడం అనే ప్రక్రియను సూచిస్తుంది. దీనిని లాభాన్ని వెనుకకు పొందుపు చేయాలని కోరుకుంటాడు. ఇది అసంకల్పిత మరియు ఎదుగుదల అవసరాలను తీరుస్తుంది, ఇదే విధంగా సమీప భవిష్యత్తులో దాని వృద్ధి మరియు విస్తరణకు ఆర్థిక సాయం అందించడం కొరకు,

11th_Commerce_Telugu_Chapter 19.indd 190 22-02-2023 12:16:58

లాభం సంపాదించే కంపెనీ నికర లాభంలో కొంత భాగాన్ని కలిగి ఉంటుంది. ఇది ఫైనాన్స్ యొక్క అత్యంత సౌకర్యవంతమైన మరియు చౌకైన విధానంగా వివరించబడింది.

4) పబ్లిక్ డిపాజిట్లు (Public Deposits)

ఈ విధానం కింద కంపెనీలు ప్రసారమాధ్యమాలలో (advertisement) ప్రకటన ఇవ్వడం ద్వారా పబ్లిక్ డిపాజిట్లను ఆహ్వానిస్తాయి. ఇది ఎక్కువ కాలం డిపాజిట్ పథకాలను అందిస్తుంది. పబ్లిక్ డిపాజిట్ చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తి ఒక సరళమైన చర్యలను చేపట్టాల్సి ఉంటుంది. పబ్లిక్ డిపాజిట్లపై కంపెనీలు అందించే వడ్డీ రేట్లు బ్యాంకు కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. డిపాజిట్లపై వడ్డీ రేటు బ్యాంకు నుంచి తీసుకున్న అప్పు కంటే తక్కువ. కాబట్టి పబ్లిక్ డిపాజిట్లు కంపెనీకి చౌకగానే ఉంటాయి.

కంపెనీ తన యొక్క ఆస్తుల్లో దేనిని కూడా పబ్లిక్ డిపాజిట్లను ఆమోదించేటప్పుడు సెక్యూరిటీగా అందించాల్సిన అవసరం లేదు. అంతేకాకుండా డిపాజిట్టుదారులకు ఓటు హక్కు ఉండదు. కనుక కంపెనీ యొక్క నియంత్రణను కుదించబడదు.

5) వాణిజ్య బ్యాంకుల నుంచి దీర్ఘకాలిక రుణం (Long Term Loan from Commercial Banks)

వాణిజ్య బ్యాంకులు వివిధ అవసరాలకు అదేవిధంగా విభిన్న కాలవ్యవధులకు వ్యాపార ఆర్థికాన్ని పెంచడానికి ముఖ్యమైన వనరులు అని చెప్పబడును. ఆధునిక కాలంలో బ్యాంకులు 5 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పాటు దీర్ఘకాలిక రుణాలను అందిస్తాయి. బ్యాంకుల నుంచి తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను అందిస్తున్నాయి. ఈ రోజుల్లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ ద్వారా దీర్ఘకాలిక రుణాలు తీసుకునేందుకు సంబంధించిన లాంఛనాలు సరళతరం చేయబడ్డాయి.

6) ఆర్థిక సంస్థల రుణాలు (The Loans from Financial Institutions)

వ్యాపార సంస్థలకు దీర్ఘకాలం పాటు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారతదేశంలో వివిధ ఆర్థిక సంస్థలను ఏర్పాటు చేశాయి. ఈ సంస్థలు ఒక దేశం యొక్క పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. రుణ సాయంతో పాటు, వారు మార్కెట్ సర్వేలు నిర్వహిస్తారు. కంపెనీలను నిర్వహించడానికి రుణసంస్థలకు సాంకేతిక సహాయక మరియు ఆధునీకరణకు ఎక్కువ కాలం పాటు పెద్ద మొత్తంలో నిధులను అందిస్తాయి. రుణాన్ని తిరిగి చెల్లించడానికి ఎక్కువ కాలం తిరిగి చెల్లించేందుకు ఇవి అనుమతిస్తాయి. అందువల్ల రుణగ్రహీతలు తిరిగి చెల్లించే ఒత్తిడిని అనుభూతి చెందరు క్రెడిట్ రేటింగ్ కంపెనీల ద్వారా అధిక రేటింగ్ కలిగిన కార్పొరేట్లకు ఆర్థిక సంస్థలు ఎక్కువగా దీర్ఘకాలిక రుణాలను అందిస్తాయి.

యాజమాన్య ప్రాతిపదికపై (On the Basis of Ownership)



యాజమాన్యం ఆధారంగా వ్యాపార ఆర్థికాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు.

1. యజమాని నిధులు (Owner's Funds)

యజమాని యొక్క నిధులు అంటే సంస్థ యజమాని ద్వారా అందించబడే నిధులు, వీరు ఒక వ్యక్తి లేదా కంపెనీ యొక్క భాగస్వాములు లేదా వాటాదారులు కావొచ్చు. వ్యాపారంలో తిరిగి పెట్టుబడి పెట్టిన (లాభం లేదా తిరిగి సంపాధించిన సంపాదన) యజమాని నిధుల కింద వస్తాయి. ఈ నిధులను

11th_Commerce_Telugu_Chapter 19.indd 191 22-02-2023 12:16:58

వ్యాపార సంస్థ యొక్క జీవిత కాలంలో వాపస్సు చేయాల్సిన అవసరం లేదు. ఇది యజమానికి సంస్థ యాజమాన్యాన్ని నియంత్రించే హక్కును కల్పిస్తుంది.

2. అరువు తీసుకొన్న నిధులు (Borrowed Funds)

"అరువు తీసుకొన్న నిధులు" అనే పదం రుణాలు లేదా అరువుగా సేకరించబడ్డ నిధులని తెలియజేస్తుంది. ఉదాహరణకు డిబెంచర్లు, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల నుంచి రుణాలు, పబ్లిక్ డిపాజిట్లు, వర్తక పరపతి, కౌలు ఆర్థికం (లీజ్ ఫైనాన్సింగ్) కమర్షియల్ పేపర్లు, ఫ్యాక్టరింగ్ మొదలైనవి రుణగ్రహీత నిధులను ప్రాతినిధ్యం వహిస్తాయి.

1. ఈ అప్పు తీసుకున్న నిధులకు నిర్ణీత కాలవ్యవధి నిస్తుంది.
2. రుణదాతకు నిర్ణీత విరామాల వద్ద వడ్డీ నియత కాలానుసారంగా చెల్లించడం రుణగ్రహీత చట్టపరమైన బాధ్యత.
3. సాధారణంగా బాండ్లు, భూమి, భవనం, సరకు నిల్వ , వాహనాలు యంత్రాలు, వస్తువులకు సంబంధించిన పత్రాలు మొదలగు వాటి యొక్క కొన్ని ఆస్తుల భద్రతపై అప్పు తీసుకున్న నిధులు లభిస్తాయి.

నిధుల ఏర్పాటు ఆధారంగా (On the Basis of Generation of Funds)

నిధుల యొక్క వనరులను ఏర్పాటు ఆధారంగా రెండు విధాలుగా వర్గీకరించవచ్చు.

1. అంతర్గత మూలాలు (Internal Sources)

వ్యాపార సంస్థల లోపల నుంచి ఏర్పాటు చేయబడ్డ అన్ని వనరులు ఇందులో చేర్చబడతాయి. ఉదాహరణకు రాబడుల నుండి నిలబెట్టుకొన్న రాబడి (వర్తక రుణగ్రస్తులు మరియు రావలసిన బిల్లులు) పాత ఆస్థులను విక్రయించడం నుంచి మిగులు మరియు మొదలైన వాటిని కలిగి ఉన్న సంపాదన. ఈ వనరులు వ్యాపార సంస్థ యొక్క పరిమిత అవసరాలను మాత్రమే తీర్చగలవు

2. బాహ్య మూలాలు (External Sources)

బాహ్య వనరులలో వ్యాపార సంస్థ వెలుపల నుండి లభించు నిధుల నుండి ఉత్పత్తికి అవసరమైన అన్ని వనరులు లభిస్తాయి. ఉదాహరణకు వాటా మరియు డిబెంచర్ల జారీ, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పబ్లిక్ డిపాజిట్లు, ఫ్యాక్టరింగ్, లీజింగ్, కిరాయి కొనుగోలు మొదలైనవి.

19.03 వ్యాపార ఆర్థికము ఎంపికపై ప్రభావం చూపించే కారకాలు (Factors Influencing Choice of Business Finance)

వ్యాపార ఆర్థికము యొక్క ఎంపికపై వివిధ కారకాలు ప్రభావం చూపాయి. ఈ విషయాలు క్లుప్తంగా చర్చించబడ్డాయి.

1. ఖర్చు (Cost)

వ్యాపార సంస్థలు నిధులను సంగ్రహించి వినియోగించుకోవడానికి అయ్యే ఖర్చును విశ్లేషించాల్సి ఉంటుంది.

2. సంస్థ యొక్క ఆర్థిక సామర్థ్యం (Financial Capacity of the Firm)



11th_Commerce_Telugu_Chapter 19.indd 192 22-02-2023 12:16:59

అనధికార వడ్డీ వ్యాపారస్థులు (డబ్బు ఇచ్చువారు) (Informal money lenders)

తమిళనాడులోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో మరియు భారతదేశమంతటా కొన్ని సమూహాలు లేదా వ్యక్తులు అనధికారంగా డబ్బును అప్పుగా ఇచ్చేవారు. వారు అప్పు ఇవ్వడంలో అనైతిక విధానాలను అనుసరిస్తారు.

i) రోజువారీగా అధిక వడ్డీరేటును వసూలు చేయడం.

ii) డబ్బు మరియు కండరాల శక్తి ద్వారా రుణాలను తిరిగి సేకరించండం.

iii) రుణ గ్రహీతలను అవహేళన చేయడం కొన్ని సార్లు ఆత్మహత్యలకు దారితీస్తుంది.

iv) ప్రాజెక్ట్స్ ఫైనాన్స్ చేయడం కంటే రుణగ్రహీతల గురించి ఎక్కువగా ఎంచుకోవడం.

RBI మరియు వివిధ రాష్ట్రాల్లో సంబంధిత ప్రభుత్వాలు అనేక చట్టపరమైన నియంత్రణ చర్యలను చేపట్టాయి. అయితే ఇప్పటికీ అటువంటి చర్యలకు అవి అతీతం ఉదాహరణకు సమాచార నైపుణ్యతలో వేగవంతమైన పెరుగుదలతో వ్యక్తిగత ఫైనాన్సింగ్ ఒక అమోఘమైన మార్పుకు లోనయిపోయింది. పట్టణ వేతనదారులు తమతోటి తరగతి వారి మధ్య అప్పులు ఇవ్వడం ఎంతో ప్రజాదరణ పొందింది. Peer-to-peer lending వంటీ సైట్లు అత్యవసర పరిస్థితుల్లో నామమాత్రపు వంటి అడ్వాన్స్ తీసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది.

మైక్రో ఫైనాన్స్ లేదా ఫెనాన్సింగ్ చిన్న వ్యాపార సంస్థలకు నేడు వారి ఫైనాన్సింగ్ విధానాలలో పూర్తిగా అసంగతమైన 'అనధికారిక' మూలాల నుండి కాకుండా నైతిక మూలాల నుండి చూడవలసి ఉంది. అందువల్ల MSME, స్టాండ్ ఆప్ ఇండియా మరియు ముద్రా రుణాల కొరకు విన్నపించుకోవడానికి https://udyamimitra.in వంటి సైట్లను వ్యవస్థాపకులు సంప్రదించవచ్చు.

వెబ్ సైట్ పోర్టల్స్ https://www. vidyalakshmi.co.in/ వివిధ బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల్లో తదుపరి అధ్యయనాల కొరకు ఒక మాదిరి వడ్డీరేటులో విద్యావసతి అప్పు కొరుకు విద్యార్థులకు అందించడానికి అవకాశం కల్పిస్తుంది. జాతీయ విద్యా ఉపహార వేతన పోర్టల్ లింకేజిలను అందించడంలో ఈ పోర్టల్ సాయపడుతుంది. ఉదాహరణకు, వడ్డీ రేటు తక్కువగా ఉన్నట్లయితే, పబ్లిక్ డిపాజిట్లు డిబెంచర్లు, దీర్ఘకాలిక రుణాలు మొదలైనవి సూక్తమైన ఎంపికలు.

ఆర్థికంగా బలమైన సంస్థలు వడ్డీని సకాలంలో చెల్లించి, నిర్ణీత సమయంలో మూలధనాన్ని తిరిగి చెల్లించి, నిర్ణీత సమయంలో మూలధనాన్ని తిరిగి చెల్లించే సామర్థ్యం కలిగి ఉంటాయి. అటువంటి సంస్థలు అరువు వనరులను వెదకడానికి వెళ్ళవచ్చు. మరోవైపు ఒకవేళ సంస్థ ఆర్థికంగా స్థిరంగా లేనట్లయితే అది తన స్వంత వనరులపై ఆధారపడాల్సి ఉంటుంది.

3. సంస్థ యొక్క రూపాలు (Forms of Organisation)

నిధుల వనరుల యొక్క ఎంపిక అనేది సంస్థ యొక్క రూపంపై ఆధారపడి ఉంటుంది. ఏకైక యాజమాన్య మరియు భాగస్వామ్య సంస్థలు వాటాలు మరియు డిబెంచర్లను జారీ చేయలేవు. బ్యాంకు ఆర్థికము, లీజింగ్, కిరాయి కొనుగోలు, ఫ్యాక్టరింగ్ వంటి స్వల్పకాలిక వనరులపై వారు ఆధారపడాల్సి ఉంటుంది. మరోవైపు కంపెనీలు, ప్రభుత్వ సంస్థలు మరియు సహకార సంస్థలు వాటాలు, డిబెంచర్లు, పబ్లిక్ డిపాజిట్లు మొదలైన దీర్ఘకాలిక వనరుల నుంచి మరియు స్వల్పకాలిక వనరుల నుంచి నిధులను సమకూర్చబడును.

4. కాల వ్యవధి (Time Period)

వ్యాపార ఆర్థిక అవసరమైన కాలం అనేది తగిన మూలాన్ని నిర్ణయిస్తుంది. ఉదాహరణకు, తక్కువ కాలానికి నిధులు అవసరమైనప్పుడు, ఓవర్‌డ్రాఫ్ట్, నగదు పరపతి, బిల్లు డిస్కౌంటింగ్, తనఖా (mortgage), తాకట్టు, లీజ్, కిరాయి కొనుగోలు, ఫ్యాక్టరింగ్ మొదలైన బ్యాంకు ఆర్థిక సహాయం తగిన వనరులు. ఎక్కువ కాలం పాటు అవసరమయ్యే నిధులను వాటాలు, డిబెంచర్లు, బాండ్లు, నిర్ధిష్ట కాల రుణాలు వంటి వాటిని జారీ చేయడం ద్వారా తట్టుకోవచ్చు.

11th_Commerce_Telugu_Chapter 19.indd 193 22-02-2023 12:16:59

5. రిస్క్ ఫ్యాక్టర్ (Risk Factor)

స్వంత నిధులు ఎలాంటి అపాయాలను ఆహ్వానించవు, అయితే అప్పు తీసుకున్న నిధులను ఉపయోగించడం వల్ల చాలా అపాయాలు ఉంటుంది. వడ్డీ చెల్లించడంలో సంభావ్య అప్రమేయం మరియు పెట్టుబడి వ్యాపార సంస్థల యొక్క రద్దుకు దారితీయడమే కాకుండా వ్యాపార ప్రపంచంలో వ్యాపార సంస్థల యొక్క ప్రతిష్టను దెబ్బతీస్తుంది.

6. నియంత్రణ (Control)

ఈక్విటీ వాటాదారులు కార్పొరేట్ సంస్థల నిజమైన యజమానులు. కంపెనీ యొక్క నిర్వహణపై వీరు పూర్తి నియంత్రణను కలిగి ఉంటారు. ప్రస్తుత వాటాదారులు తమ నియంత్రణను కోల్పోవడానికి ఇష్టపడకపోతే, వారు ఆర్థిక వనరులను అనుబంధం చేయడానికి మరిన్ని ఈక్విటీ వాటాలను జారీ చేయరాదు. దీనికి విరుద్ధంగా అప్పు తీసుకున్న నిధులు కంపెనీ యజమాన్యం ద్వారా అమలు చేయబడ్డ నియంత్రణకు విఘాతం కలిగించవు. అందువల్ల కంపెనీ యొక్క నిర్వహణను నియంత్రణ చేయడం కొరకు అరువు తీసుకున్న వనరు తగినది.

7. అభివృద్ధి దశ (Stage of Development)

ఒక కొత్త వ్యాపార సంస్థ స్థాపించబడిన వ్యాపార సంస్థ ఫైనాన్స్‌ను సేకరించడం కంటె కష్టంగా ఉంటుంది. అందువల్ల ప్రాథమిక సంస్థ ఫైనాన్స్‌ను సేకరించడం కంటె కష్టంగా ఉంటుంది. అందువల్ల ప్రాథమిక దశలో యాజమాన్య వనరులపై ఆధారపడాల్సి రావొచ్చు. వ్యాపార ప్రపంచంలో వ్యాపార సంస్థ తనను తాను స్థాపించుటకు వచ్చిన తరువాత వారు అరువు తీసుకున్న నిధుల వనరును కట్టవచ్చు మరియు దాని ఆస్తులను ఆక్కడ భద్రతగా అందించవచ్చు.



"SAVE MONEY TO SAVE ALL"

8. సంస్థల పరపతి యోగ్యత (Credit Worthiness of Firms)

డిబెంచర్లు మరియు రుణదాతలు వంటి కొన్ని నిధుల వనరులు వ్యాపార సంస్థలు ఆస్తులను తనఖాలు (mortgages) అవసరం. ఇది ఆర్థిక మార్కెట్లో వ్యాపార సంస్థల యొక్క పరపతి యోగ్యతను దెబ్బతీస్తుంది. దీనికి విరుద్ధంగా వ్యాపార సంస్థలు వాటా మూలధనం నిలువ సంపాదన, అనురక్షితమైన రుణాలు మొదలైన వనరుల ద్వారా నిధులను సేకరించినప్పుడు మరియు తద్వారా ఆర్థిక మార్కెట్లో మంచి హోదాను కాపాడుకొన్నప్పుడు దాని ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేదు.

19.04 పొదుపు – పొదుపు యొక్క ప్రాముఖ్యత (Savings - Importance of Savings)

పొదుపు అనే భావన ఏ దేశ ఆర్థిక అభివృద్ధిలోనైన ముఖ్య పాత్ర పోషిస్తుంది. పొదుపు అనేది ఆదాయం మరియు వినియోగానికి మధ్య ఉండే తేడాగా నిర్వచించబడుతుంది. మరోవిధంగా చెప్పాలంటే ఇది ఒక విధమైన త్యాగంగా సూచిస్తుంది. డబ్బు సంపాదించడం తేలిక, కానీ దానిని సరైన రీతిలో ఉపయోగించడం మరియు భవిష్యత్తు కొరకు దానిని పొదుపు చేయడం చాలా కష్టం. పొదుపు అనేది ప్రతి ఒక్కరూ కూడా సజావు జీవితం గడపడానికి అవసరం ఉంది. పొదుపు చేయడం అనేది సంతోషకరమైన భవిష్యత్తుకు మార్గం. పొదుపు విలువకు ప్రాధాన్యత ఇస్తూ ప్రపంచ వ్యాప్తంగా "ప్రపంచ పొదుపు దినోత్సవం" ప్రోత్సహించబడింది. అక్టోబర్ 31ను అంతర్జాతీయ పొదుపు బ్యాంకు కాంగ్రెస్" ప్రపంచ పొదుపు దినంగా ప్రకటించింది. దిగువ పేర్కొన్న అంశాలు పొదుపు యొక్క ప్రాముఖ్యతను మెరుగు చేస్తుంది.

క్రింది అంశాలు పొదుపు యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తుంది

డిపాజిట్ ఖాతా, చిన్న పొదుపు పథకాలు, పరస్పర నిధులు, జీవిత భీమా పాలసీలు, ప్రభుత్వ కంపెనీల బాండ్లు, వాటాలు మొదలైన వాటిలో పెట్టుబడి పెట్టిన డబ్బు దేశం యొక్క మొత్తం ఆర్థికాభివృద్ధికి దారితీస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 19.indd 194 22-02-2023 12:16:59

1. బ్యాంకు డిపాజిట్లలో పొదుపు పెట్టిన డబ్బు ఆర్థిక వ్యవస్థ, పేదరిక నిర్మూలన వంటి వివిధ రంగాలలో ఉపాధి కల్పనకు దోహదపడుతుంది.
2. బ్యాంకు డిపాజిట్లలో మదుపు పెట్టిన పొదుపు దేశంలో పరపతి కల్పనకు దారితీస్తుంది. ఇది ఒక దేశంలో పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.
3. ప్రభుత్వ బాండ్లలో మరియు వివిధ సంస్థలలో పెట్టుబడి పెట్టిన పొదుపు ఒక దేశంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో గొప్ప చర్యలకు సహాయపడుతుంది.
4. ఎక్కువ పొదుపు ఉన్న దేశం ఆర్థిక మాంద్యం యొక్క పరిణామలను సులభంగా ఎదుర్కోగలదు.
5. ద్రవ్యోల్బణము యొక్క చెడు పర్యవసానాలను బలమైన పొదుపుతో సులభంగా తీర్చవచ్చు. ఫలితంగా ధరలు పెరిగిన దుష్ప్రభావం నియంత్రించవచ్చు.

19.05 వ్యక్తిగత పెట్టుబడి మార్గాలు (Personal Investment Avenues)

ప్రజలు పొదుపును ఆర్థిక భద్రత కొరకు పెట్టుబడి పెడతారు. వివిధ అవసరాల కోసం వివిధ పెట్టుబడుల మార్గాలలో తమ పొదుపును పెట్టుబడిగా పెడుతున్నారు. వారు వివిధ సెక్యూరిటీల్లో పెట్టుబడి పెట్టవచ్చు మరియు అధిక విలువ జోడింపుతో తమ పెట్టుబడులను తిరిగి పొందడానికి నిర్ణీత కాలం వరకు వేచి ఉండవచ్చు.

డబ్బు పెట్టుబడి పెట్టడానికి ముందు మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి: ద్రవ్యత లాభదాయకత మరియు భద్రత మరోవిధంగా చెప్పాలంటే కొన్ని పెట్టుబడులు ఎలాంటి నష్టం లేకుండా సులభంగా మరియు సరళంగా మార్కెట్లో లబ్ధి చేసుకోవచ్చు. అటువంటి పెట్టుబడులను ద్రవ్యత పెట్టుబడులు అని అంటారు. ఉదాహరణకు బ్యాంకు డిపాజిట్లు, ప్రభుత్వ బాండ్లు, పరస్పర నిధులు, బంగారం, వెండి, ప్లాటినం వంటి విలువైన లోహాలు కొన్ని ఇతర పెట్టుబడులు వెంటనే ద్రవ్యముగా మార్చబడవు అయితే పరిపక్వ సమయంలో అవి అధిక రాబడులను పొందుతాయి. ఉదాహరణకు వాటాలు, రియల్ అసెట్స్, డిబెంచర్లు, పబ్లిక్ డిపాజిట్లు, స్థిర డిపాజిట్లు, మనీ బ్యాంక్ బీమా పాలసీలు ఈ కోవకు చెందినవి.

కొన్ని ఇతర పెట్టుబడులు అధిక ఆదాయ సంపాదన అవకాశాలను అందిస్తాయి అయితే జూదం, గుర్రపు పందెం, లాటరీ, ఊహవ్యవహారాలు మొదలైన వాటి విషయంలో ఇవి పూర్తిగా అసురక్షితమైనవి. అందువల్ల వ్యక్తిగత పెట్టుబడిదారుడు మిగులు నిధులను న్యాయపరంగా నిల్వ చేయాలి, తద్వారా ద్రవ్యత భద్రత మరియు లాభదాయకతను సమతులనం చేయాలి.

వ్యక్తిగత పెట్టుబడిదారుడికి లభ్యం అయ్యే కొన్ని పెట్టుబడి అవకాశములు దిగువ పేర్కొనబడ్డాయి.

1. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (Public Provident Fund (PPF))

ఇది భారతదేశంలో పెట్టుబడిదారులకు సురక్షితమైన దీర్ఘకాలిక పెట్టుబడి ఎంపిక. ఇది పూర్తిగా పన్ను రహితమైనది. బ్యాంకు లేదా తపాల కార్యాలయములో PPF ఖాతా తెరవొచ్చు. డిపాజిట్ చేసిన డబ్బును 15 సంవత్సరాలకు ముందు ఉపసంహరించుకోలేము PPF మరియు పెట్టుబడిదారుడు ఈ ఖాతా నుంచి చక్రవడ్డీని పొందవచ్చు. అయితే పరిపక్వ తేదీ వద్ద చెల్లింపు కొరకు పరిపక్వత చేయబడ్డ మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి PPF ఒకవేళ పెట్టుబడిదారుడు ఎంచుకోనట్టయితే, తదుపరి ఐదు సంవత్సరాల పాటు కాలవ్యవధిని పొడిగించవచ్చు. అతడు / అమె ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పుడు PPF పెట్టుబడిపై పెట్టుబడిదారుడు (investor) ఖాతా నుండి రుణాన్ని తీసుకోవచ్చు.

2. పరస్పర నిధులు (Mutual Funds)

ఈక్విటీల్లో పెట్టుబడి చేయాలని అనుకునే వ్యక్తి, అపాయాలు మరియు తిరిగి పొందే మొత్తముతో బాండుని సాధారణంగా పరస్పర నిధులు పెట్టుబడి చేయవచ్చు. ఈ రోజుల్లో పరస్పర నిధుల ద్వారా

11th_Commerce_Telugu_Chapter 19.indd 195 22-02-2023 12:16:59

ప్రజల స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారు. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (Systematic investment plan) అనేది భారతదేశంలో అత్యుత్తమ పెట్టుబడి విధానాలలో ఒకటి .

3. ప్రత్యక్ష ఈక్విటీ లేదా వాటా కొనుగోలు (Direct Equity or Share Purchase)

ఒక వ్యక్తి వాటాలో పెట్టుబడిని ఎంచుకోవచ్చు. కానీ మార్కెట్ ధరను విశ్లేషించాల్సి ఉంటుంది. స్టాక్ మార్కెట్లో వర్తకము చేయబడ్డ వివిధ వాటాల యొక్క పేరు ప్రఖ్యాతలు, డివిడెంట్ చెల్లింపులో స్థిరత్వం కంపెనీ చేపట్టే ప్రాజెక్ట్ స్వభావం కంపెనీ కార్యకలాపాలు నిర్వహించే పరిశ్రమ యొక్క ఎదుగుదల అవకాశాలు వాటా పెట్టుబడిని పెట్టడానికి ముందు ఆలోచన చేయాలి దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెడితే మంచి రాబడి వచ్చే అవకాశం ఉంది. అయితే ఇందులో ఎలాంటి రాబడిలో పూచి ఉండదు. కనుక వాటాలో పెట్టుబడి చేయడం కూడా అపాయకరమైనది.

4. రియల్ ఎస్టేట్ పెట్టుబడి (Real Estate Investment)

రియల్ ఎస్టేట్ అనేది భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఒకటి. ప్లాట్ లేదా స్థలం కొనుగోలు చేయడం అనేది పెట్టుబడి అవకాశములలో అత్యుత్తమ నిర్ణయం. వాస్తవ ఆస్తి యొక్క విలువ ప్రాంతము యొక్క వైశాల్యం మరియు ఇతర సహాయక సదుపాయాలను బట్టి గణనీయంగా పెరుగుతుంది. అయితే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడిదారుడు రియల్ ఎస్టేట్ ఆస్తుల్లో పెట్టుబడి పెట్టడానికి ముందు శీర్షిక పత్రం యొక్క యథార్థతను ధృవీకరించడంలో జాగ్రత్తగా ఉండాలి మరియు రియల్ ఎస్టేట్ ఆస్తులు అమ్మకదారుని యొక్క పేరు ప్రఖ్యాతులను కూడా ధృవీకరించాలి.

5. లోహాలలో పెట్టుబడి పెట్టడం (Investing in Metals)

బంగారం, వెండి మరియు ప్లాటినం వంటి లోహాల పెట్టుబడి పురాతన మరియు సతతహరిత పెట్టుబడి ఉత్పత్తుల్లో ఒకటి చురుకైన మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా లోహాల విలువలు నెమ్మదిగా మరియు స్థిరంగా పెరుగుతాయి. కానీ పెట్టుబడిదారులు ఎలాంటి నష్టం లేకుండా వెంటనే మార్కెట్లో లోహాలను మార్చుకోవచ్చు. పెట్టుబడిదారుడు బంగారు డిపాజిట్ విధానం, బంగారు ఈటిఎఫ్ ETF బంగారు, బంగారు పరస్పర నిధులు మొదలైన పెట్టుబడి విధానములను ఎంచుకోవచ్చు, తద్వారా తక్కువ కాలంలో ప్రయోజనం పొందవచ్చు.

6. తపాల కార్యాలయ పొదుపు పథకాలు (Post Office Saving Schemes)

తపాల కార్యాలయ పొదుపు ఖాతా, తపాల కార్యాలయం రికరింగ్ డెపాజిట్ ఖాతా (RD), తపాల కార్యాలయ స్థిర డిపాజిట్ ఖాతా (FD/TD), తపాల కార్యాలయ నెలవారి ఆదాయ ఖాతా పథకాలు (MIS), వృద్ధాప్య పౌరుల పొదుపు పథకాలు (SCSS), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ (PPF), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ (NSC), కిసాన్ వికాస్ పత్రాలు (KVP), సుకన్య సమృద్ధి ఖాతా (SSA) వంటి వివిధ రకాల తపాల చిన్న పొదుపు పథకాలు ఉన్నాయి. పెట్టుబడిదారులు వారి అవసరాలకు తగిన తపాల పథకాలను ఎంచుకోవచ్చు. తపాల పెట్టుబడి పథకాలు సురక్షితమైన పెట్టుబడులు.

7. పబ్లిక్ డిపాజిట్లు (Public Deposits)

మంచి రాబడి ఇచ్చే విషయంలో బ్యాంకులో ఉన్న స్థిర డిపాజిట్ల కంటే పబ్లిక్ డిపాజిట్లు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయి. పెట్టుబడిదారుడు పెట్టుబడి కాలాన్ని చాలా జాగ్రత్తగా ఎంచుకోవాలి. పరిపక్వతకు ముందు అతడు / ఆమె డబ్బును వాపస్సు పొందడానికి అనుమతించబడరు. అయితే కంపెనీలు, సంస్థలు సేకరించిన పబ్లిక్ డిపాజట్లకు ఎలాంటి భీమా ప్రయోజనాలు అందించవు. ఇది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోకి రాదు. దీర్ఘకాలం పాటు పొదుపు చేసేందుకు ఇష్టపడే వారు పబ్లిక్ డిపాజిట్లను ఎంచుకోవచ్చు.

8. పబ్లిక్ (Bonds)

తమ కష్ట సంపాదన డబ్బును సురక్షితంగా పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులకు బాండు ఆదర్శవంతమైన పెట్టుబడి ఎంపికల్లో ఒకటి ప్రభుత్వ

11th_Commerce_Telugu_Chapter 19.indd 196 22-02-2023 12:16:59

మరియు ప్రైవేట్ రంగ సంస్థలు మరియు ఆర్థిక సంస్థలు రెండింటి ద్వారా బాండ్లు జారీ చేయబడతాయి. భారతదేశంలో ఎక్కువగా నాలుగు రకాల బాండ్లు ఉన్నాయి. అవి ప్రభుత్వ బాండ్లు, కార్పొరేట్ బాండ్లు, బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థల బాండ్లు మరియు పన్ను పొదుపు బాండ్లు బాండ్ అనే పదాన్ని ప్రభుత్వం సేకరించిన రుణానికి ఉపయోగిస్తారు. కార్పొరేట్ ప్రజల నుంచి రుణ మూలధనాన్ని వసూలు చేసినప్పుడు డిబెంచర్ అనే పదాన్ని ఉపయోగిస్తారు. బాండ్లలో పెట్టుబడి పూర్తిగా అపాయము లేకుండా ఉంటుంది.

9. యూనిట్ ఆధారిత బీమా పథకాలు (Unit Linked Insurance Plans (ULIP))

ULIP అనేది జీవిత బీమా ఆధారిత పథకం ఇది సెక్యూరిటీలు బాండ్లు లేదా పరస్పర నిధులు వంటి నాణ్యమైన పెట్టుబడుల్లో పెట్టుబడి కొరకు పెట్టుబడి అవకాశాలతో పాలసీదారుని అపాయాలకు పరిహారాన్ని అందిస్తుంది.

10. బ్యాంకు డిపాజిట్లు (Bank Deposits)

స్థిర డిపాజిట్ (FD) పెట్టుబడిదారుడు నిర్దిష్ట కాలానికి పెట్టుబడి పెట్టడానికి అవకాశం కల్పిస్తుంది. స్థిర డిపాజిట్లను కనీసం 7 రోజుల నుంచి గరిష్టంగా 10 సంవత్సరాల కాలం వరకు తెరవవచ్చు. సిర్ధ డిపాజిట్ గ్రహీత స్థిర డిపాజిట్ రసీదుపై రుణం తీసుకోవచ్చు. డిపాజిట్ చేసిన వారు పరిపక్వ తేదీకి ముందు స్థిర డిపాజిట్టను వాపస్సు తీసుకోలేరు.

రికరింగ్ డిపాజిట్ (RD) ఖాతా ప్రతినిత్య ఆదాయం పొందే వారికి మరో పెట్టుబడి అవకాశం. ఈ డిపాజిట్లను కనీసం 1 సంవత్సరం నుంచి గరిష్టంగా 10 సంవత్సరాల వరకు తెరవవచ్చు రికరింగ్ డిపాజిట్టుదారుడు చెల్లించిన వాయిదాలపై రుణం తీసుకోవచ్చు.

ముఖ్యపదాలు

వ్యాపార ఆర్థికం	వర్తకపు రుణం
కౌలు	
స్వంత పొదుపు	
వాటాదారులు	తనఖా

సందర్భ పరిశీలన

గోకుల్ స్టీల్ లిమిటెడ్ అనేది భారతీయ మార్కెట్ కొరకు ఉక్కు తయారు చేసే ఒక పెద్ద మరియు పరపతి యోగ్యమైన కంపెనీ ఇప్పుడు ఆసియా మార్కెట్టును వ్యాపింపజేయాలని భావిస్తోంది మరియు కొత్త ఆసియా మర్కెట్టును వ్యాపింపజేయాలని భావిస్తోంది మరియు కొత్త అధిక సాంకేతిక యంత్రాలపై పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకుంది. పెట్టుబడి పెద్దది కనుక, దీనికి దీర్ఘకాలిక ఆర్థికము అవసరం అవుతుంది. ఈక్విటీ వాటాలను జారీ చేయడం ద్వారా నిధులను సేకరించాలని నిర్ణయించింది. ఈక్విటీ వాటాల జారీలో భారీ ఖర్చు ఉంటుంది. వాటా జారీ ఖర్చులను తీర్చడం కొరకు, కంపెనీ ద్రవ్య మార్కెట్టుని తట్టాలని నిర్ణయించుకుంది.

ఎ) పై ప్రయోజనం కొరకు కంపెనీ ఉపయోగించడం ద్రవ్య మార్కెట్ సాధనాల పేరు మరియు వాటిని గూర్చి వివరించండి.

బి) సాధనాల ద్వారా కంపెనీ నిధులను పొందే కాలవ్యవధి ఎంత?

సి) ఈ సాధనాల ఉపయోగించగల ఏదైనా ఇతర ఉద్దేశ్యాన్ని పేర్కొనండి.

సొంత ఆలోచన కోసం

1) చిట్ ఫండ్ల పనితీరు
2) వెట్టి చాకిరీ కార్మికుల ఫైనాన్స్

భవిష్యత్ అభ్యసన కొరకు

1) చిన్న ఎగుమతి వ్యవస్థాపకులకు ఆర్థిక సహాయం చేయడం
2) యువ పట్టభద్రులు నడిపే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు ఆర్థిక సహాయం

11th_Commerce_Telugu_Chapter 19.indd 197 22-02-2023 12:16:59

అభ్యాసము

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. అవసరమైనప్పుడు డబ్బును సమకూర్చడం అంటే దేనిని నిర్వచించవచ్చు?

ఎ) ఆర్థికము
బి) బ్యాంకు
సి) నగదు నిర్వహణ
డి) వీటిలో ఏదీ కాదు

2. పెట్టుబడి యొక్క అంతర్గత వనరులు

ఎ) సరఫరాదారులు వంటి బయటివారి ద్వారా సమకూర్చబడుతుంది.
బి) వాణిజ్య బ్యాంకులు నుంచి రుణాల ద్వారా సమకూర్చబడుతుంది.
సి) వాటా జారీ ద్వారా సమకూర్చబడుతుంది.
డి) వ్యాపారములోపల సమకూర్చబడుతుంది.

3. డిబెంచర్ పొందినవారికి నిర్ణీత రేటుకు అర్హత ఉంటుంది.

ఎ) డివిడెండ్
బి) లాభాలు
సి) ఆసక్తి
డి) నిష్పత్తులు

4. పబ్లిక్ డిపాజిట్లు అనేవి నేరుగా డిపాజిట్ చేయబడ్డ డిపాజిట్లు.

ఎ) ప్రజలు
బి) దర్శకులు
సి) ఆడిటర్లు
డి) యజమానులు

5. ఈక్విటీ వాటాదారులు ఒక కంపెనీ యొక్క

ఎ) ఋణదాతలు
బి) యజమానులు
సి) ఋణగ్రస్తులు
డి) ఉద్యోగులు.

జవాబులు

1. ఎ 2. డి 3. సి 4. ఎ 5. బి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు.

1) డిబెంచర్లను గూర్చి క్లుప్తముగా రాయండి.
2) అప్పు తీసుకున్న నిధులకు సంబంధించిన రెండు వనరుల పేర్లను పేర్కొనండి.
3) తపాల పొదుపు పథకములకు రెండు ఉదాహరణము వ్రాయుము?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. వ్యాపార ఆర్థికమును నిర్వచించండి?
2. కుదువ (pledge) అంటే ఏమిటి?
3. కాలపరిమితి అధారముగా వ్యాపారనిధిని వర్గీకరించుము?

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. స్వల్పకాలిక ఆర్థిక వనరుల రకములను వివరించుము?
2. వ్యక్తిగత పెట్టుబడి మార్గాలు ఐదింటిని వివరించుము?

ప్రాజెక్టు పని

1. మీ ప్రాంతంలో ఉన్న బ్యాంకును సందర్శించి చిన్న వ్యాపార సంస్థలకు ఆర్థిక సహాయం అందించే వివిధ మార్గాల గురించి వారి నుంచి తెలుసుకోండి.
2. కుమారన్ తన తోలు సంచి వ్యాపారాన్ని ₹10,00,000 తో ఏకస్వామ్య యాజమానిగా పెట్టుబడితో ప్రారంభించాడు. ఇప్పుడు ఐదేళ్ల తర్వాత తన వ్యాపారాన్ని కంపెనీ రూపంలో విస్తరించాలిని నిర్ణయించుకున్నాడు. వాణిజ్యశాస్త్ర విద్యార్థిగా తన కంపెనీ కొరకు నిధులను సమాకూర్చడం కొరకు వివిధ దీర్ఘకాలిక ఆర్థిక వనరులను కనుగోనడం కొరకు మీ సూచనలను ఇవ్వండి.

పరిశీలన గ్రంథాలు

1. వ్యాపార ఫైనాన్స్ 1996 లో శ్రీవత్సద మరియు ఇతరులు హిమాలయా పబ్లిషింగ్ హౌస్, ముంబై
2. ఆర్థిక నిర్వహణ డా.వి మూర్తి 2016 మార్గమ్ పబ్లికేషన్ చెన్నై-17.

11th_Commerce_Telugu_Chapter 19.indd 198 22-02-2023 12:16:59

యూనిట్ VI ఆర్థిక వ్యాపారము

అధ్యాయం
20

అంతర్జాతీయ ఆర్థికము
(INTERNATIONAL FINANCE)

BHJ00

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

1. అంతర్జాతీయ ఆర్థిక ప్రాముఖ్యతను గురించి తెలియజేయడం
2. విదేశీయ ప్రత్యక్ష పెట్టుబడును గూర్చి విశదీకరించడం
3. విదేశీయ ప్రత్యేక్ష పెట్టుబడుల లాభాలు మరియు నష్టాల గురించి తెలుసుకొనడం
4. ప్రపంచ డిపాజిటుల రశీదు మరియు అమెరికా డిపాజటు రశీదుల యొక్క అర్థం గురించి తెలుసుకోవడం

20.01 అంతర్జాతీయ ఆర్థికము

అంతర్జాతీయ ఆర్థికము అనునది ఆర్థిక వ్యవస్థలోని ఒక భాగం రెండు లేదా అంతకన్నా ఎక్కువ దేశాలకు మధ్య ఏర్పడు నిధుల ద్రవ్యోల్బణం గురించి తెలియజేయడం. విదేశీయ ప్రత్యక్ష పెట్టుబడి మరియు నాణెము మార్పిడి రేటు మొదలగు వాటితో సన్నిహిత సంబంధము కలిగివుండును. బహుళజాతి సంస్థలు నిర్వాహణములో ఏర్పడునటువంటి రాజకీయ మరియు వీదేశీ మారక రిస్కు వంటి అర్థిక నిర్వహణకు సంబంధించిన సమస్యలకు పరిష్కారమును కనుగొనుటలో ముఖ్యమైన పాత్ర వహించును.

11th_Commerce_Telugu_Chapter 23.indd 220 19-07-2022 13:22:03

బి) పరోక్ష మార్గం లేదా మధ్యవర్తుల ద్వారా పంపిణీ

i. ఒప్పంద పంపిణీదారులు లేదా కాంట్రాక్ట్ ఒప్పంద

పెద్ద–స్థాయి ఉత్పత్తిదారులు గిడ్డంగి, రవాణా మరియు పంపిణీ కార్యకలాపాలను ఒప్పందంలోని మూడవ పక్షాలకు అవుట్సోర్స్ చేస్తారు. కాంట్రాక్టర్ ఆర్డర్‌లను అమలు చేయవచ్చు, చెల్లింపులను సేకరించవచ్చు మరియు కస్టమర్ సేవను నిర్వహించవచ్చు. అతనికి టర్నోవర్ ఆధారంగా కమీషన్ చెల్లిస్తారు. బహుళ–జాతీయ కంపెనీలు పంపిణీ ప్రక్రియను అవుట్‌సోర్స్ చేస్తాయి మరియు వాటి ప్రధాన ఉత్పత్తి ప్రక్రియపై దృష్టి పెడతాయి.

ii. తయారీదారు – మదింపు ఆధారిత పునఃవిక్రేత (VAR) లేదా పంపిణీదారు – వినియోగదారులు

మదింపు – ఆధారిత పునఃవిక్రేతలు ఉత్పత్తిదారుల నుండి తయారు చేయబడిన వస్తువులను స్వీకరిస్తారు, వాటిని వారి స్వంత వస్తువులుగా మిళితం చేస్తారు మరియు మదింపు ఆధారిత సేవను జోడించడం ద్వారా వాటిని వినియోగదారులకు విక్రయిస్తారు. మదింపు – ఆధారిత పునఃవిక్రేతలు ప్రపంచ–స్థాయి కస్టమర్ సంతృప్తిని అందిస్తాయి, ఎందుకంటే వారు అత్యంత సమర్థవంతమైన సాంకేతిక మద్దతును అందిస్తారు. మైక్రోసాఫ్ట్ అవ్నెట్ మరియు రెడింగ్టన్‌లను భారతదేశంలో మదింపు ఆధారిత పునఃవిక్రేతలుగా నియమించింది. సౌర విద్యుత్ పరికరాలను ఉత్పత్తిదారు నిర్మాణ సంస్థలను మదింపు ఆధారిత పునఃవిక్రేతలుగా నియమిస్తే, ఆ నిర్మాణ సంస్థలు అపార్ట్‌మెంట్ కొనుగోలుదారుల సౌలభ్యం కోసం సౌర విద్యుత్ పరికరాలను విక్రయించవచ్చు.

iii. ఉత్పత్తిదారు – పంపిణీ మార్గ భాగస్తులు – వినియోగదారులు

ఉత్పత్తిదారు మరియు పంపిణీ మార్గ భాగస్తుల మధ్య ఒక ఒప్పందం నమోదు చేయబడింది. ఉత్పత్తిదారుల భాగస్వామి యొక్క సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇస్తారు మరియు నాణ్యమైన ఉత్పత్తి మరియు సేవ భాగస్వామిచే హామీ ఇవ్వబడుతుందని ధృవీకరిస్తారు. పంపిణీ మార్గ భాగస్తులు మరియు ఉత్పత్తిదారు వారి సంబంధిత లక్ష్యాలను సాధించడానికి కలిసి పని చేస్తారు. డెల్, ఒక అమెరికన్ కంప్యూటర్ టెక్నాలజీ కంపెనీ, డెల్, భారతదేశంలో ఇంగ్రామ్ ఐరిస్, రెడింగ్టన్, నియోటెరిక్, మరియు హెచ్‌సిఎల్‌లతో పంపిణీ మార్గ భాగస్తులుగా ఒప్పందం కుదుర్చుకుంది. సిస్టమ్ ఇంటిగ్రేటర్లు (SIs) కన్సల్టెంట్‌లు, మేనేజ్డ్ సర్వీస్ ప్రొవైడర్లు (MSPs) ఇండిపెండెంట్ సాఫ్ట్‌వేర్ విక్రేతలను (ISVs) పంపిణీ మార్గ భాగస్తులు అని కూడా అంటారు.

iv. ఉత్పత్తిదారు –ఫ్రాంచైజర్ – వినియోగదారులు

ఉత్పత్తిదారులు పంపిణీ మార్గం ద్వారా వస్తువులు లేదా సేవలను స్వదేశంలో మరియు విదేశాలలో వినియోగిస్తారు. (మరొక పాఠంలో ఫ్రాంచైజింగ్‌పై ప్రత్యేక అధ్యాయాన్ని చదవండి)

v. ఉత్పత్తిదారు – చిల్లర వర్తకులు – వినియోగదారులు

గిడ్డంగులు, నిల్వలు, రవాణా మరియు వస్తువులను స్వయంగా పంపిణీ చేయడం మరియు వినియోగదారులకు వస్తువులను విక్రయించడం వంటి పనులను చేయడానికి చిల్లర వర్తకులు నెట్‌వర్క్‌ను సృష్టిస్తారు. విశిష్ట గుర్తింపు కోడ్‌తో కూడిన వస్తువులు మరియు ఇప్పటికే మార్కెట్‌లో ప్రవేశపెట్టిన ప్రముఖ వస్తువులు ఈ పద్ధతి ద్వారా పంపిణీ చేయబడతాయి.



vi. ఉత్పత్తిదారు –టోకు వర్తకులు – చిల్లర వర్తకులు – వినియోగదారులు

ఉత్పత్తిదారులు వస్తువులను తయారు చేసిన వెంటనే టోకు వర్తకులకు విక్రయిస్తారు. టోకు వర్తకులు

11th_Commerce_Telugu_Chapter 23.indd 221 19-07-2022 13:22:04

వస్తువులను నిల్వ చేయుట, గిడ్డంగి, రవాణా మరియు పంపిణీ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. టోకు వర్తకులు వేర్వేరు ఉత్పత్తిదారుల నుండి వివిధ రకాల వస్తువులను సేకరించి, చిన్న పరిమాణంలో చిల్లర వర్తకులకు అవసరమైన విధంగా విక్రయిస్తారు. చివరగా చిల్లర వర్తకులు వ్యక్తిగత తుది వినియోగదారులకు వస్తువులను విక్రయిస్తారు.

vii. ఉత్పత్తిదారులు – ఏజెంట్ – టోకు వర్తకులు – చిల్లర వర్తకులు – వినియోగదారులు

పైన పేర్కొన్న పంపిణీ మార్గాలతో పాటు, మధ్యవర్తులు, ఏజెంట్లు ఉత్పత్తిదారులు మరియు టోకు వర్తకుల పాత్రను పోషిస్తారు. వారు పడవ నడిపే వారి నుండి వ్యవసాయ ఉత్పత్తులను లేదా చేపలను సేకరిస్తారు. వారు టోకు వర్తకుల నుండి ఆర్డర్‌లను సేకరించి, టోకు వర్తకుల స్థానానికి సరుకులను తీసుకువస్తారు. ఏజెంట్లు వారి టర్నోవర్ ఆధారంగా కమీషన్ కోసం తమ విధులను నిర్వహిస్తారు.



viii. ఉత్పత్తిదారులు – అధీకృత డీలర్లు – వినియోగదారులు

వినియోగదారుతో సాధ్యమైనంత ఉత్తమమైన సంబంధాన్ని కొనసాగించడానికి, ఉత్పత్తిదారు అధీకృత డీలర్‌ను నియమించుకుంటారు. వారు ఉత్పత్తిదారుచే ఉత్పత్తి చేయబడిన అన్ని వస్తువులను స్వీకరిస్తారు మరియు వాటిని చిన్న పరిమాణంలో చిల్లర వర్తకులకు విక్రయిస్తారు. ఈ అధీకృత డీలర్లు ఉత్పత్తిదారు బ్రాండ్ పేరును ఉపయోగిస్తారు మరియు ఒక ఉత్పత్తిదారులతో మాత్రమే ఒప్పందం చేసుకుంటారు. అధీకృత డీలర్లు వినియోగదారులకు యంత్రాలను విక్రయిస్తారు మరియు వాటిని స్థాపన చేయడం వంటి సేవలను అందిస్తారు. క్రీడల వినియోగ వాహనాలు (కార్లు) అధీకృత డీలర్లు ద్వారా మాత్రమే అమ్ముతారు.

బి 2 బి మరియు బి 2 సి

ఉత్పత్తిదారులు మరియు టోకు వర్తకుల మధ్య, టోకు వర్తకులు మరియు చిల్లర వర్తకుల మధ్య జరిగే అన్ని కొనుగోళ్లు మరియు అమ్మకాల వ్యాపారాలను (బి 2 బి) వ్యవహారాలు అంటారు. ఒకవైపు ఉత్పత్తిదారులు లేదా టోకు వర్తకులు లేదా చిల్లర వర్తకులు మరియు మరోవైపు వినియోగదారుల మధ్య జరిగే అన్ని వ్యాపార వ్యవహారాలను (బి 2 సి) అంటారు.

II. వస్తువులు మరియు సేవల ఆధారంగా పంపిణీ మార్గాలు.

ఎ. వినియోగదారు వస్తువుల పంపిణీ మార్గాలు

నిత్యవసర వస్తువులైన కిరాణా సామాగ్రి, వస్త్ర రకాలు మొదలైన వినియోగ వస్తువుల కొనుగోలు తరచుగా జరుగుతుంది. ప్రతి కస్టమర్ వాటిని ఉపయోగించుకోవడానికి మరియు వాటిని ఖాళీ చేయడానికి కొనుగోలు చేస్తారు. మరుసటి రోజు లేదా వారం లేదా నెలలో తాజా కొనుగోళ్లు చేయాల్సిన అవసరం ఉంటుంది. రిఫ్రిజిరేటర్, టెలివిజన్, ఎల్ఈడీ బల్బులు, ఫ్యాన్, ల్యాప్‌టాప్ వంటి వినియోగదారులు ఉపయోగించే మన్నికైన వస్తువులు ఉన్నాయి.

అవి చాలా సంవత్సరాలుగా నిరంతరం ఉపయోగిస్తారు. తదుపరి కొనుగోలు కొన్ని సంవత్సరాల తర్వాత చేస్తారు. అలాగే వాటిని సంస్థాపన చేయాలి, సేవలు చేయాలి మరియు విడిభాగాలతో భర్తీ చేయాలి. వినియోగ వస్తువుల కోసం చిల్లర వర్తకుల దుకాణాలు, మన్నికైన వస్తువులను విక్రయించే చిల్లర వర్తకుల దుకాణాలు కంటే ఎక్కువగా ఉండాలి. కానీ పంపిణీ మార్గాలు రెండింటికీ ఒకే విధంగా ఉన్నాయి

బి. పారిశ్రామిక వస్తువుల పంపిణీ మార్గాలు

పారిశ్రామిక యంత్రాలు మరియు పరికరాలను పంపిణీ చేయడానికి పరిమిత సంఖ్యలో పంపిణీ మార్గాలు సరిపోతాయి. ఎందుకంటే ఈ తరహా వస్తువులను కొనుగోలు చేసి వినియోగించే వారి సంఖ్య తక్కువ. యంత్రాల సంస్థాపన, ఆపరేషన్ మరియు

11th_Commerce_Telugu_Chapter 23.indd 222 19-07-2022 13:22:04

నిర్వహణ కోసం ఉత్పత్తిదారు లేదా డీలర్ల నుండి సాంకేతిక సహాయం అవసరం. ఉత్పత్తిదారు తన విక్రయదారులు లేదా అధీకృత డీలర్ల ద్వారా యంత్ర పరికరాలను విక్రయిస్తాడు. MRI – శరీర భాగాల చిత్రాలను రూపొందించడానికి ఆసుపత్రులలో ఉపయోగించే మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ స్కానర్ అధీకృత డీలర్లు లేదా టోకు వర్తకుల ద్వారా వినియోగదారులకు అమ్మబడుతుంది.

ఇ. సేవలకు పంపిణీ మార్గాలు

సేవలు ఎప్పుడూ నిల్వ చేయబడవు. ఒక బ్యాంకింగ్ వ్యవహారాలు లేదా మొబైల్ కనెక్టివిటీ నిర్దిష్ట వినియోగదారునికి నిర్దిష్ట సమయంలో సృష్టించబడింది మరియు పంపిణీ చేయబడింది. తరచుగా ఉత్పత్తిదారు తన శాఖల ద్వారా ప్రత్యక్ష పంపిణీ మార్గం ద్వారా సేవలను నిర్వహిస్తారు. సమాచార సాంకేతికత (IT) కంపెనీలు తమకు కావాల్సిన వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయబడింది మరియు సవరించబడుతుంది. బీమా కంపెనీలకు శాఖలు ఉన్నాయి మరియు పాలసీదారులతో కనెక్ట్ అవ్వడానికి ఏజెంట్లను నియమించుకుంటాయి. మార్కెటింగ్ సేవల్లో వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి తయారీదారు వెబ్‌సైట్ విస్తృతంగా ఉపయోగించబడుతుంది. సేవల మార్కెటింగ్‌లో వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి ఉత్పత్తిదారు వెబ్‌సైట్ విస్తృతంగా ఉపయోగించబడుతుంది.

III. స్వదేశీ మరియు విదేశీ మార్కెట్ల ఆధారంగా పంపిణీ మార్గాలు.

స్వదేశీ మరియు విదేశీ స్థాయి మధ్యవర్తుల గురించి ఇప్పటికే మునుపటి పంక్తులలో వివరంగా వివరించారు. వస్తువులు లేదా సేవల అంతర్జాతీయ పంపిణీ రెండు ఉప వ్యవస్థలు ఉంటాయి. అవి స్వదేశీ పంపిణీ వ్యవస్థ మరియు విదేశీ పంపిణీ వ్యవస్థ. మధ్యవర్తుల కార్యకలాపాలను ఎగుమతి వ్యాపారులు, ఎగుమతి వర్తక సంస్థలు, ఎగుమతి ఏజెంట్లు, రాష్ట్ర వర్తక సంస్థలు, అనుబంధ సంస్థలు, లైసెన్సులు, ఫ్రాంచైజీలు మొదలైనవి వారిచే నిర్వహిస్తున్నారు.

23.03 పంపిణీ మార్గాన్ని నిర్ణయించే కారకాలు

వస్తువుల పంపిణీ మార్గాలను అనుకూలతను నిర్ణయించే కారకాలు క్రింది విధంగా ఉన్నాయి:

i. వస్తువుల లక్షణాలు

కాలానుగుణ వస్తువులు తక్కువ మధ్యవర్తుల ద్వారా మాత్రమే పంపిణీ చేస్తారు. వినియోగదారుని అవసరాలకు అనుగుణంగా తయారు చేయబడిన చవకైన వస్తువులు ప్రత్యక్షంగా వినియోగదారునికి పంపిణీ చేస్తారు. కానీ నాణ్యమైన వస్తువులను మధ్యవర్తుల ద్వారా పంపిణీ చేయాలి. వాహనాలను (ట్రక్) ఉపయోగించి చిన్న పంపిణీ మార్గం ద్వారా పంపిణీ చేయాలి. పువ్వులు, పాలు మొదలైన పాడైపోయే వస్తువులు చాలా తక్కువ జీవితకాలం పరిమితం కలిగి ఉంటాయి, కాబట్టి అవి వీలైనంత త్వరగా వినియోగదారులకు చేరాలి. ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్‌లు వంటి సాంకేతిక వస్తువులకు అమ్మకానికి ముందు మరియు తర్వాత సాంకేతిక సలహా అవసరం, కాబట్టి వాటిని ఉత్పత్తిదారు ప్రత్యక్షంగా లేదా కనీసం మధ్యవర్తి ద్వారా పంపిణీ చేయాలి.

ii. మార్కెట్ లక్షణాలు

వస్తువుల మార్కెట్ పరిమాణం పంపిణీ మార్గాన్ని నిర్ణయిస్తుంది. వస్తువులు పెద్ద భౌగోళిక ప్రాంతంలో పంపిణీ చేయబడితే, ఎక్కువ సంఖ్యలో మధ్యవర్తులు అవసరం. పరిమిత ప్రాంతంలో మాత్రమే పంపిణీ చేస్తే మధ్యవర్తులు లేకుండా ప్రత్యక్షంగా పంపిణీ చేయవచ్చు.

iii. వినియోగదారుల సంఖ్య

నిర్దిష్ట వినియోగదారుల ద్వారా మాత్రమే పెద్దమొత్తంలో వస్తువులను కొనుగోలు చేయాలంటే కేంద్రీకృత పంపిణీ వ్యవస్థ సరిపోతుంది. పెద్ద సంఖ్యలో వినియోగదారులు తక్కువ మొత్తంలో వస్తువులను కొనుగోలు చేస్తే పెద్ద సంఖ్యలో మధ్యవర్తులు అవసరం.

11th_Commerce_Telugu_Chapter 23.indd 223 19-07-2022 13:22:04

iv. మధ్యవర్తులు కారకాలు

అనుభవజ్ఞులైన మరియు పెద్ద మొత్తంలో వస్తువులను విక్రయించగల సామర్థ్యం కలిగిన మధ్యవర్తులకు మాత్రమే ఉత్పత్తిదారుచే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. మధ్యవర్తుల సంఖ్య పెరిగే కొద్దీ వస్తువుల ఉత్పత్తి ధర కూడా పెరుగుతుంది. అందువల్ల తక్కువ సంఖ్యలో మధ్యవర్తులను మాత్రమే వస్తువులను పంపిణీ చేయడానికి ఉపయోగించాలి. పంపిణీ ధరను తగ్గించడం ద్వారా అమ్మకాల ధరను తగ్గించగల పోటీదారు మాత్రమే ఎక్కువ సంఖ్యలో వస్తువులను విక్రయించగలరు. మధ్యవర్తుల సంఖ్యను పెరిగినప్పుడు ఉత్పత్తిదారుకు మరిన్ని సమస్యలు వస్తాయి. తక్కువ సంఖ్యలో మధ్యవర్తులు మాత్రమే నాణ్యమైన వినియోగదారులు సేవను అందించవచ్చు. కొన్ని ప్రాంతాల్లో మధ్యవర్తుల కొరత ఉంది. ఎక్కడైనా ఉత్పత్తిదారు విధానాలను మధ్యవర్తి అంగీకరించరు.

v. ఉత్పత్తిదారు సామర్థ్యం

ఆర్థికంగా సంపన్న ఉత్పత్తిదారులు దీర్ఘకాలంలో ఖర్చులను తగ్గించే ఉన్నత సాంకేతికత ఆధారిత మార్గాన్ని ఎంచుకోవచ్చు. పెద్ద నగరాలు, పట్టణాల్లో శాఖలను ఏర్పాటు చేసి దాని ద్వారా పెద్ద సంఖ్యలో వస్తువులను విక్రయిస్తున్నారు. వారు వినియోగదారులు ఆశించే అన్ని నాణ్యమైన సేవలను అందిస్తారు. చిన్న మరియు మధ్య తరహా ఉత్పత్తిదారులు తమ వస్తువులను పంపిణీ చేయడానికి మధ్యవర్తుల సహాయాన్ని కోరుకుంటారు. విస్తృత శ్రేణి వస్తువులను పంపిణీ చేయాలంటే ఉత్పత్తిదారు సుదీర్ఘ పంపిణీ మార్గాన్ని కలిగి ఉంటారు, ఎందుకంటే అతను పెద్ద సంఖ్యలో వస్తువులపై పంపిణీ ఖర్చును తగ్గించగలడు.

vi. పంపిణీ మార్గం ఖర్చు మరియు సమయం

మధ్యవర్తులు అందించే నాణ్యమైన సేవతో పాటు పంపిణీ మార్గం యొక్క ఖర్చుకు సంబంధితంగా ఉంటుంది. సాధారణ వస్తువులు సరసమైన ధరలకు వినియోగదారులకు సకాలంలో చేరాలి.

vii. వస్తువులతో పాటు అవసరమైన సేవలు

సంస్థాపన, ప్రదర్శించాల్సిన మొదలైన సేవలు అవసరమయ్యే యంత్ర పరికరాలను అటువంటి వస్తువులను పంపిణీ చేయడానికి తక్కువ పరిమాణంలో పంపిణీ మార్గం సరైనది. ఉత్పత్తిదారు లేదా అతని ద్వారా శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులు ఈ రకమైన వస్తువులకు అవసరమైన వృత్తి ద్వారా సరిపోతారు.

viii. వస్తువుల జీవిత చక్రం

ఇప్పటికే మార్కెట్‌లో బాగా పరిచయం చేయబడిన వస్తువులకు, సాధారణ పంపిణీ ద్వారా వెళితే సరిపోతుంది, కానీ మార్కెట్లోకి కొత్తగా ప్రవేశపెట్టిన వస్తువులకు అనుభవజ్ఞుడైన మధ్యవర్తి ద్వారా మార్కెటింగ్ చేయాలి.

23.04 మధ్యవర్తులు (Middlemen)

ప్రారంభ దశ ఉత్పత్తిదారు నుండి తుది దశ వినియోగదారు వరకు వస్తువులు లేదా సేవల మార్పిడిలో పాల్గొన్న వారందరూ మధ్యవర్తులు.

ఈ మార్పిడిలో పాల్గొన్న మధ్యవర్తులను రెండు ప్రధాన రకాలుగా విభజించవచ్చు.

1. వర్తక ఏజెంట్లు 2. వ్యాపార మధ్యవర్తులు

1) వర్తక ఏజెంట్లు

వర్తక (మర్కంటైల్) ఏజెంట్లను విధుల మధ్యవర్తులు అని కూడా అంటారు. ఒక వ్యాపారవేత్త తన తరపున వస్తువులను కొనడానికి మరియు విక్రయించడానికి ఒక వ్యక్తిని నియమిస్తాడు మరియు వస్తువులను తనఖా పెట్టి రుణం పొందే హక్కు కూడా అతనికి ఉంది. అతను వర్తక ఏజెంట్ అని అంటారు. అతనికి వస్తువులను స్వంతం చేసుకునే హక్కు లేదు. అతను చేసే వ్యాపారాన్ని బట్టి అతనికి కమీషన్ వస్తుంది.

23.05 వర్తక ఏజెంట్లు లేదా ఏజెంట్ మధ్యవర్తులు రకాలు

i. బ్రోకర్లు
ii. ఫాక్టర్లు
iii కమీషన్ ఏజెంట్లు

11th_Commerce_Telugu_Chapter 23.indd 224 19-07-2022 13:22:04

iv. డెల్–క్రెడెరే ఏజెంట్లు

v. వేలం పాటదారులు

vi. గిడ్డంగి నిర్వాహకులు.

(i) బ్రోకర్లు

బ్రోకర్ అంటే ఇతరుల కోసం బేరసారాలు చేసి వ్యాపారాన్ని లాభసాటిగా నడిపి దానికి కమీషన్ పొందే వ్యక్తి. అతను తన సేవలకు జీతం ' బ్రోకరేజీ ' అందుకుంటాడు. అతను కొనుగోలుదారుని మరియు విక్రేతను చర్చల ప్రక్రియకు తీసుకువస్తాడు మరియు వారి మధ్య ఒప్పందాలను ఖరారు చేసేలా ఏర్పాటు చేస్తాడు. ప్రధాన వ్యాపారవేత్త వస్తువుల స్వాధీనం చేసుకోవడం లేదా వస్తువుల యాజమాన్యాన్ని బ్రోకర్‌కు బదిలీ చేయరు. అతను ఒప్పంద నిర్ణయాలు మరియు బాధ్యతలకు వ్యక్తిగతంగా బాధ్యత వహించడు.

దుస్తులు, ఫర్నిచర్, ఆహారం, కలప మరియు ఉక్కు వంటి వస్తువులను బ్రోకర్లు ద్వారా విక్రయిస్తారు. వస్తువు యజమాని వివిధ ప్రాంతాల కోసం ఆ ప్రాంతంలో ఒక బ్రోకర్‌ను నియమిస్తాడు. కాబట్టి వారికి ఈ అంశంపై చాలా వ్యాపార పరిచయాలు ఉన్నాయి. తరచుగా రియల్ ఎస్టేట్ అనబడే గృహ, భూమి విక్రయ వ్యాపారంలో వినియోగదారులు బ్రోకర్లను నియమించుకుంటారు. కొనుగోలుదారు మరియు విక్రేత మధ్య బ్రోకర్ వ్యవహరిస్తాడు.

(ii) ఫాక్టర్లు

ఉత్పత్తిదారు తన వస్తువులను విక్రయించడానికి వస్తువులు కేటాయించబడిన మరియు నియమించబడిన వర్తక ఏజెంట్ను ఫాక్టర్ ఏజెంట్ అంటారు. అతను వస్తువులను కలిగి లేకపోయినా భౌతికంగా వస్తువులను స్వాధీనం చేసుకుంటాడు. దాని ముఖ్యవ్యక్తి పేరును వెల్లడించకుండా దాని స్వంత పేరుతో వస్తువులను విక్రయిస్తాడు. అతను వాటిని క్రెడిట్ మరియు ఇతర సంప్రదాయ నిబంధనలపై కూడా విక్రయించవచ్చు. అతను విక్రయించే వస్తువులకు డబ్బును స్వీకరించడానికి మరియు రసీదును జారీ చేయడానికి అతనికి హక్కు ఉంది. అతను తన చర్యలకు ఇతరులపై దావా వేయవచ్చు మరియు ఇతరులు అతనిపై దావా వేయవచ్చు. అతను చెల్లించని ఏదైనా రుసుము కోసం అతను కలిగి ఉన్న వస్తువులకు అతను అర్హులు.

(iii) కమీషన్ ఏజెంట్

కమీషన్ ఏజెంట్ అంటే తన లావాదేవీలన్నింటిపై నిర్ణీత కమీషన్ రేటుకు యజమాని తరపున వస్తువులను కొనుగోలు చేసి విక్రయిస్తాడు. అతని లావాదేవీలకు సంబంధించిన అన్ని నష్టాలను యజమాని భరించాలి. అతని కార్యకలాపాలు బ్రోకర్ కంటే చాలా భిన్నంగా ఉంటాయి. అతను అమ్మకాల ధరలు మరియు విక్రయాలకు సంబంధించిన నిబంధనల గురించి నిర్ణయాలు తీసుకుంటాడు. అతనికి మార్కెట్‌లోని వస్తువులు మరియు ట్రెండ్‌ల గురించి వృత్తిపరమైన జ్ఞానం ఉంది. అతనికి వస్తువులు లేదా కానీ వస్తువులను సంపాదించి తన పేరు మీద అమ్ముతాడు.

(iv) డెల్–క్రెడెరే ఏజెంట్లు

ఏదైనా ఒక ఏజెంట్ అరువుపై అమ్మకం చేసిన వస్తువుకు సరసమైన ధరను వసూలు చేస్తానని తన యజమానులకు హామీ ఇచ్చే ఏజెంట్‌ను 'డెల్ క్రెడెరే ఏజెంట్' అంటారు. అరువుపై వస్తువులకు కొనుగోలుదారు తగిన ధర చెల్లించడంలో విఫలమైనప్పుడు ఆ నష్టాన్ని స్వయంగా డెల్ క్రెడెరే ఏజెంట్ అంగీకరిస్తాడు. అతనికి రిస్క్ భరించడానికి డెల్–క్రెడెరే కమిషన్ అని పిలువబడే అదనపు కమీషన్ చెల్లించబడుతుంది. కొనుగోలుదారు యొక్క నిజాయితీ మరియు విశ్వసనీయత ఆధారంగా క్రెడిట్ పొడిగించగల వారిని అతను జాగ్రత్తగా ఎంపిక చేస్తాడు.

(v) వేలం పాటదారులు

తమ యజమానుల తరపున వేలం ద్వారా వస్తువులను విక్రయించే ఏజెంట్లు వేలం పాటదారులు అంటారు. వేలం అమ్మకం ప్రజలకు నోటిఫికేషన్ ద్వారా జరుగుతుంది. వార్తాపత్రికలు, పోస్టర్లు, కరపత్రాలు మరియు ప్రకటనలు మొదలైన వాటి ద్వారా

11th_Commerce_Telugu_Chapter 23.indd 225 19-07-2022 13:22:04

విస్తృతంగా ప్రచురించబడే తేదీ, సమయం, స్థలం మరియు వస్తువుల వివరాలను నోటీసు స్పష్టంగా పేర్కొంది. వేలం అమ్మకం "రిజర్వ్ తో"మరియు "రిజర్వ్ లేకుండా" ఉండవచ్చు. "రిజర్వ్ తో"వేలం జరిగిన సందర్భంలో, విక్రేత నిర్ణయించిన కనీస ధర కంటే తక్కువ అమ్మకం జరగదు, దీనిని "రిజర్వ్ ధర" అంటారు. "రిజర్వ్ లేకుండా" వేలం నిర్వహించబడితే, వేలంపాటదారు ఉత్పత్తిని అత్యధిక వేలంపాడేవాడు విక్రయించడానికి కట్టుబడి ఉంటాడు. వేలంపాడేవాడు ఆమోదించబడిన ధరను "నాక్ డౌన్ ధర" అంటారు. డెస్క్ మీద సుత్తిని కొట్టడం వేలంపాటదారుచే వేలంపాడేవాడు అంగీకరించినట్లు సూచిస్తుంది. అత్యధిక వేలంపాడేవాడు అంగీకరించిన తర్వాత, వేలంపాటదారుడు విక్రేత మరియు కొనుగోలుదారు ఇద్దరికీ ఏజెంట్ అవుతాడు. అతని సేవలకు, వేలంపాటదారుడు కమీషన్‌ను పొందటానికి అర్హులు, ఇది అమ్మకాల ఆదాయంలో కొంత శాతం.

(vi) గిడ్డంగి-నిర్వాహకులు

గిడ్డంగి-నిర్వాహకుడు తమ గిడ్డంగిలో వ్యాపారి వస్తువును నిల్వ చేయడానికి మరియు నిల్వ చేయడానికి వస్తువులను తీసుకుంటాడు. అతను చాలా శ్రద్ధతో మరియు బాధ్యతతో తన గిడ్డంగిలో వస్తువును ఉంచుతాడు. అతని పనికి ఒక మొత్తం జీతంగా చెల్లించబడుతుంది. మొత్తం అందుబాటులో లేనప్పుడు వస్తువును తన వద్ద ఉంచుకోవాల్సిన బాధ్యత అతనికి ఉంది. వస్తువు యజమాని నుండి భద్రంగా ఉంచడం కోసం స్వీకరించిన మరియు ఉంచిన వస్తువుల కోసం 'గిడ్డంగి రసీదు (లే) సర్టిఫికేట్' రసీదు. గిడ్డంగి రసీదు అనేది వస్తువును నిల్వ చేసినందుకు గిడ్డంగిని కలిగి ఉన్న వ్యక్తి అందుకున్న రసీదు పత్రం. ఇది వస్తువులకు



సంబంధించిన యాజమాన్యం పత్రం కాదు. అతను ' గిడ్డంగి వారెంట్'ని జారీ చేయవచ్చు, ఇది వస్తువులకు యాజమాన్యం పత్రంగా పరిగణించబడుతుంది.

(2) వ్యాపార మధ్యవర్తులు

వ్యాపార మధ్యవర్తి అనేది లాభం కోసం వారి స్వంత పేరుతో వస్తువులను కొనుగోలు చేసి విక్రయించే మధ్యవర్తి. వారు వస్తువుల యాజమాన్యం మరియు స్వాధీనం చేయడం ద్వారా వస్తువులను విక్రయిస్తారు. వారు తమ స్వంత పేరుతో వ్యవహరిస్తారు మరియు వ్యాపారంలో ఉన్న నష్టాలను అంగీకరిస్తారు. వ్యాపార మధ్యవర్తులను రెండు రకాలుగా విభజించవచ్చు.

1. టోకు వర్తకులు 2. చిల్లర వర్తకులు

1. **పూర్తి సేవా టోకు వర్తకులు:** పూర్తి-సేవ టోకు వర్తకులు అంటే తమ వినియోగదారులకు వస్తువులను నిల్వ చేయడం, గిడ్డంగులను ఏర్పాటు చేయడం, కొనుగోలుదారులకు రుణాలు ఇవ్వడం, వినియోగదారులకు సహాయం చేయడానికి అమ్మకందారులను నియమించడం మరియు వినియోగదారులకు వస్తువులను పంపిణీ చేయడం వంటి అనేక రకాల సేవలను అందిస్తారు.

2. **పరిమిత- సేవా టోకు వర్తకులు**: పరిమిత- సేవా టోకు వర్తకులు అంటే తమ వినియోగదారులకు నిర్దిష్ట సేవలను మాత్రమే చేయడం ద్వారా తక్కువ ధరకు వస్తువులను విక్రయించే వ్యక్తి. వినియోగదారులకు వస్తువులను అతని ఇంటికి వెళ్లి ఇవ్వడం, క్రెడిట్ సహాయం, అమ్మకందారులను నియమించడం వంటి సేవలను అందించడు. వస్తువులను పెద్దమొత్తంలో కొనుగోలు చేయడం వలన భారీ తగ్గింపు పొంది తక్కువ ధరలకు వస్తువులు కొంటారు. కాబట్టి అతను ఇతర చిల్లర వర్తకుల అమ్మకాల ధర కంటే తక్కువ ధరకు వస్తువులను అమ్ముకోగలుగుతారు.

3. **ఆమోదం లేకుండా యాజమాన్యం బదిలీ వ్యాపారులు** : ఇవి మరొక రకమైన పరిమిత-సేవ టోకు వర్తకులు. వారు వస్తువుల పై యాజమాన్యాన్ని తీసుకున్నప్పటికీ, వారు వాస్తవానికి వాటిని

11th_Commerce_Telugu_Chapter 23.indd 226 19-07-2022 13:22:04

వాటిని కలిగి ఉండరు లేదా నిర్వహించరు. వారు పెద్ద లేదా భారీ వస్తువులను నిర్వహిస్తారు. బదులుగా, వారు అమ్మకందారులను కనుగొని, వారి ఆర్డర్‌లను ఉత్పత్తిదారులకు పంపడం ద్వారా కమీషన్‌లను పొందుతారు, వారు వాటిని నేరుగా అమ్మకందారులకు పంపుతారు. మెయిల్–ఆర్డర్ టోకు వర్తకులు తమ వస్తువులను అమ్మకపు దళాలకు బదులుగా జాబితాలను (కేటలాగ్‌లను) ఉపయోగించి విక్రయిస్తారు మరియు ఆ తర్వాత వస్తువులను కొనుగోలుదారులకు పంపుతారు.

5. **వాహన వ్యక్తిగత డీలర్లు లేదా వాహన టోకు వర్తకులు:** వాస్తవానికి తమ వాహనలలో ఎక్కువ పాడైపోయే (ఉదా., తాజా చేపలు) వస్తువులను వాహనాల్లోకి ఎక్కించుకుని నివాస ప్రాంతాలకు వెళ్లి వాటిని వాహనాల్లో పెట్టి ప్రత్యక్షంగా వినియోగదారులకు విక్రయం చేస్తారు.
6. **ర్యాక్ వర్తకులు :** దుకాణాలలో తమ సొంత రాక్‌లపై ప్రదర్శించే పుస్తకాలు, అల్లిన వస్తువులు మరియు మ్యాగజైన్‌ల వంటి ప్రత్యేక వస్తువులను విక్రయిస్తారు. ర్యాక్ వర్తకులు వస్తువు యొక్క యాజమాన్యం అతని ఆధీనంలో ఉంటుంది. దుకాణం యజమాని వీటిని విక్రయించి నగదు పొందుతాడు. క్రమానుగతంగా, రోజులకు ఒకసారి వెళ్ళి ఎన్ని వస్తువులు విక్రయించబడినదో దానికి సంబంధిత మొత్తం అందిన తర్వాత రసీదులు జారీ చేస్తారు.

23.06 టోకు వర్తకులు

అర్థం వస్తువులను పెద్ద పరిమాణంలో లేదా పెద్దమొత్తంలో కొనడం మరియు అమ్మకం చేసే వర్తకాన్ని టోకు వర్తకం అంటారు. టోకు వర్తకంలో



పాలుపంచుకునే వారిని టోకు వర్తకులు అంటారు. టోకు వర్తకులు ప్రత్యక్షంగా ఉత్పత్తిదారుల నుండి పెద్దమొత్తంలో వస్తువులను కొనుగోలు చేసి, వాటిని చిన్న మొత్తంలో వినియోగదారులకు లేదా పారిశ్రామిక వినియోగదారులకు విక్రయిస్తారు. టోకు వర్తకులు మొదటి మధ్యవర్తి. అతను ఉత్పత్తిదారులను మరియు చిల్లర వర్తకులను కలుపుతాడు. టోకు వర్తకులు పెద్ద మొత్తంలో ఆర్డర్ చేసి ఉత్పత్తిదారు నుండి పెద్దమొత్తంలో వస్తువులను స్వీకరిస్తాడు మరియు వాటిని చిన్న పరిమాణంలో చిల్లర వర్తకులకు విక్రయిస్తాడు. ఈ విధంగా టోకు వర్తకులు ఉత్పత్తిదారులు మరియు చిల్లర వర్తకులకు సేవలు అందజేస్తాడు.

నిర్వచనం

కండిఫ్ ప్రకారం మరియు ఇప్పటికీ "టోకు వర్తకులు వాణిజ్య సరుకులను ఉత్పత్తిదారులు నుండి మొత్తంగా కొనుగోలు చేసి, చిల్లర వర్తకులు మరియు ఇతర వ్యాపారులకు విక్రయించే వారికి తప్ప వినియోగదారులకు ప్రత్యక్షంగా విక్రయించదు".

ఎవెలిన్ థామస్ ప్రకారం, "వాస్తవమైన టోకు వర్తకులు ఉత్పత్తిదారులు లేదా చిల్లర వర్తకులుగా లేకుండా, కానీ రెండింటి మధ్య సంబంధంగా పనిచేస్తుంది"..

23.07 టోకు వర్తకుల లక్షణాలు

ఈ క్రింది విధంగా టోకు వర్తకుల లక్షణాలు

1. టోకు వర్తకులు ఉత్పత్తిదారులు లేదా తయారీదారుల నుండి ప్రత్యక్షంగా వస్తువులను కొనుగోలు చేస్తారు.
2. టోకు వర్తకులు పెద్ద మొత్తంలో వస్తువులను కొనుగోలు చేస్తారు మరియు చిన్న పరిమాణంలో విక్రయిస్తారు.
3. టోకు వర్తకులు ఒక నిర్దిష్ట ఉత్పత్తి యొక్క వివిధ రకాలను విక్రయిస్తారు.
4. వారు వస్తువులను పంపిణీ చేయడానికి అనేక మంది ఏజెంట్లు లేదా కార్మికులను నియమిస్తారు
5. అతని వ్యాపారంలో పెట్టుబడి పెట్టడానికి వారికి పెద్ద మొత్తంలో మూలధనం అవసరం

11th_Commerce_Telugu_Chapter 23.indd 227 19-07-2022 13:22:04

6. వారు సాధారణంగా చిల్లర వర్తకులకు క్రెడిట్ సౌకర్యాన్ని అందిస్తారు
7. వారు ఉత్పత్తిదారులకు లేదా తయారీదారులకు ఆర్థిక సహాయం చేస్తారు.
8. ఒక నగరం లేదా పట్టణంలో, అవి సాధారణంగా మార్కెట్లోని ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఉంటాయి.

టోకు వర్తకుల రకాలు

1. తయారీదారు టోకు వర్తకులు

ఈ రకమైన టోకు వర్తకులు వస్తువులను తయారు చేయడంతో పాటు టోకు వ్యాపార కార్యకలాపాలలో కూడా పాల్గొంటారు. అతను ఉత్పత్తి చేసిన వస్తువులను టోకు వర్తక వ్యాపారంలో మాత్రమే కాకుండా, ఇతర ఉత్పత్తిదారులచే తయారు చేయబడిన వస్తువులను కూడా విక్రయిస్తాడు.

2. చిల్లర టోకు వర్తకులు

ఈ రకమైన టోకు వర్తకులు టోకు వ్యాపారం మరియు చిల్లర వ్యాపారం రెండింటినీ నిర్వహిస్తారు. అతను ఉత్పత్తిదారుల నుండి పెద్దమొత్తంలో వస్తువులను కొనుగోలు చేసి నిల్వ వుంచి వాటిని తన స్వంత చిల్లర దుకాణాలు ద్వారా ప్రత్యక్షంగా వినియోగదారులకు విక్రయిస్తారు.

ఉదా. సూపర్ బజార్.

3. వాణిజ్య టోకు వర్తకులు

ఈ రకమైన వాణిజ్య టోకు వర్తకులు వస్తువులను ఉత్పత్తి చేయరు లేదా ప్రత్యక్షంగా వినియోగదారులకు విక్రయించరు. అతను అధికారిక టోకు వర్తకులు లేదా నాణ్యమైన టోకు వర్తకులు'. అతను ఉత్పత్తిదారుల నుండి పెద్దమొత్తంలో వస్తువులను కొనుగోలు చేస్తాడు మరియు వాటిని చిల్లర వర్తకులకు తక్కువ పరిమాణంలో విక్రయిస్తాడు. ప్రత్యేకీకరణ ఆధారంగా టోకు వర్తకులను మూడు వర్గాలుగా విభజించవచ్చు.

ఎ) సాధారణ వర్తక టోకు వర్తకులు.

బి) ఒకే రకమైన వస్తువుల టోకు వర్తకులు

సి) ప్రత్యేక టోకు వర్తకులు

ఎ. సాధారణ వర్తక టోకు వ్యాపారులు: ఈ రకమైన టోకు వర్తకులు కిరాణా సామాగ్రి, ఎలక్ట్రికల్ పరికరాలు, మందులు, దుస్తులు వంటి వివిధ రకాల వస్తువుల వ్యాపారంలో నిమగ్నమై ఉన్నవారు. వారి వర్తకంలో పెరుగుతున్న ప్రత్యేకత కారణంగా ఈ రకమైన టోకు వర్తకుల ప్రాముఖ్యత పెరుగుతుంది.

బి. ఒకే రకమైన వస్తువుల టోకు వర్తకులు: ఈ రకమైన టోకు వర్తకులు ఒకే రకమైన ఉత్పత్తిని వివిధ ఉత్పత్తిదారుల నుండి వస్తువులను కొనడం మరియు విక్రయించడం అనే ఆచరణాత్మక పనిని చేసే వారు. ఉదాహరణకు రిఫ్రిజిరేటర్లను విక్రయించే టోకు వర్తకులు వివిధ రకాల ఉత్పత్తిదారుల వస్తువులను కూడా కలిగి ఉండవచ్చు.

సి. ప్రత్యేక టోకు వర్తకులు: ఈ రకమైన టోకు వర్తకులు ఒకే ఒక నిర్దిష్ట వస్తువును మాత్రమే విక్రయించే ప్రత్యేక విక్రేత. ఉదాహరణకు ఒక టోకు వర్తకులు టాటా టీని మాత్రమే విక్రయిస్తే అతను ప్రత్యేక టోకు వర్తకులు.

23.08 చిల్లర వర్తకులు – అర్థం

తుది వినియోగదారులకు తక్కువ మొత్తంలో వస్తువులను పంపిణీ చేసే వ్యాపారాన్ని చిల్లర వర్తకులు అంటారు. ఉత్పత్తిదారులు లేదా టోకు వర్తకుల చేతుల నుండి తుది వినియోగదారులకు లేదా వినియోగదారులకు వస్తువులను బదిలీ చేసే పంపిణీలో చిల్లర వర్తకులు తుది దశను సూచిస్తుంది. తుది వినియోగదారులకు ప్రత్యక్షంగా అమ్మకాలు చేస్తే అది చిల్లర వర్తకులుగా పరిగణించబడుతుంది. చిల్లర వర్తకులు అనేది వస్తువులు లేదా సేవల పంపిణీ, వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేయడం, సరైన నిల్వలను ఏర్పాటు చేయడం మరియు చిన్న పరిమాణంలో వస్తువులను అమ్మడం వంటి వాటిలో వివిధ విధులను నిర్వహిస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 23.indd 228 19-07-2022 13:22:05



నిర్వచనం

ఎస్. ఎవెలిన్ థామస్ ప్రకారం "ఆర్థిక గొలుసులోని అనేక సంబంధాలలో చివరిది చిల్లర వర్తకులు, తద్వారా వినియోగదారుల అవసరాలను తీర్చడానికి చిల్లర వర్తకుల ద్వారా సజావుగా మరియు సమర్థవంతంగా సంతృప్తి చెందుతాయి".

కండిఫ్ మరియు స్టిల్ ప్రకారం "చిల్లర వర్తకులు అనేది వ్యాపారం లేదా అప్పుడప్పుడు ఏజెంట్, దీని ప్రధాన వ్యాపారం ప్రత్యక్షంగా తుది వినియోగదారులకు విక్రయిస్తుంది".

చిల్లర వర్తకులు " తుది వినియోగదారునికి వస్తువుల పంపిణీలో నిమగ్నమైన వర్తక మధ్యవర్తి" గా నిర్వచించబడింది.

చిల్లర వర్తకం



23.09 చిల్లర వర్తకుల లక్షణాలు

చిల్లర వర్తకుల లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి

1. చిల్లర వర్తకులు సాధారణంగా వివిధ రకాల వస్తువుల నిర్వహణలో పాల్గొంటాడు. చిల్లర వర్తకుడు ఉత్పత్తిదారులు లేదా టోకు వర్తకుల నుండి పెద్దమొత్తంలో కొనుగోలు చేసి తక్కువ పరిమాణంలో తుది వినియోగదారులకు విక్రయిస్తారు.
2. చిల్లర వర్తకులు సాధారణంగా ప్రధాన మార్కెట్ ప్రాంతంలో లేదా సమీపంలో నిర్వహించబడుతుంది.
3. సాధారణంగా, చిల్లర వర్తకులు టోకు వర్తకుల నుండి అరువు మీద కొనుగోలు చేయడం మరియు వినియోగదారులకు నగదు కోసం అమ్మడం వంటివి చేస్తారు.
4. చిల్లర వర్తకులు ఉత్పత్తిదారుతో (టోకు వర్తకుల ద్వారా) పరోక్ష సంబంధాన్ని కలిగి ఉంటాడు కానీ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటాడు.



23.10 టోకు వర్తకులు మరియు చిల్లర వర్తకుల మధ్య వ్యత్యాసం

1. **సంబంధం:** టోకు వర్తకులు ఉత్పత్తిదారులు మరియు చిల్లర వర్తకుల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరిస్తాడు. మరోవైపు, చిల్లర వర్తకులు, టోకు వర్తకులు మరియు వినియోగదారుల మధ్య సంబంధాన్ని అందిస్తుంది. టోకు వర్తకులు మొదటి సంబంధంగా, అయితే చిల్లర వర్తకులు వస్తువుల పంపిణీ గొలుసులో తుది సంబంధం.

11th_Commerce_Telugu_Chapter 23.indd 229 19-07-2022 13:22:05

2. **కార్యకలాపాల పరిమాణం:** టోకు వర్తకులు పెద్ద ఎత్తున వ్యాపారాన్ని కొనసాగిస్తాడు మరియు భారీ మూలధనం అవసరం. మరోవైపు, చిల్లర వర్తకులు సాధారణంగా చిన్న ఒప్పందాన్ని కలిగి ఉంటాడు మరియు చిల్లర వర్తకంలో పెట్టుబడి పెట్టే మూలధనం చాలా తక్కువగా ఉంటుంది.
3. **వస్తువుల పరిధి:** టోకు వర్తకులు సాధారణంగా ఒక వస్తువును నిర్వహిస్తాడు. కానీ చిల్లర వర్తకులు వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేస్తాడు మరియు దాని తుది వినియోగదారుల వివిధ అవసరాలను తీరుస్తాడు.
4. **వ్యవహారాలు:** టోకు వర్తకులు సాధారణంగా అరువు మీద చిల్లర వర్తకులకు వస్తువులను విక్రయిస్తాడు. కానీ చిల్లర వర్తకుడు సాధారణంగా నగదు ఆధారంగా తుది వినియోగదారులకు వస్తువులను విక్రయిస్తాడు.
5. **అమ్మకం యొక్క ఉద్దేశ్యం:** టోకు వర్తకులు పున:విక్రయం కోసం వస్తువులను విక్రయిస్తాడు. మరోవైపు, చిల్లర వర్తకులు తుది వినియోగం లేదా ఉపయోగం కోసం వస్తువులను విక్రయిస్తాడు.
6. **పంపిణీ మూలం:** టోకు వర్తకులు ఉత్పత్తిదారులు మరియు వారి ఏజెంట్ల నుండి పెద్ద మొత్తంలో వస్తువులను కొనుగోలు చేస్తాడు. మరోవైపు, చిల్లర వర్తకులు సాధారణంగా టోకు వర్తకులు మరియు వారి ఏజెంట్ల నుండి తక్కువ మొత్తంలో వస్తువులను కొనుగోలు చేస్తాడు.
7 **స్థానం:** ఒక టోకు వర్తకులు తన వ్యాపారాన్ని పెద్ద వాణిజ్య నగరాల్లో నిర్వహిస్తాడు మరియు తన వ్యాపారాన్ని వివిధ ప్రాంతాలకు విస్తరింపజేస్తాడు. ఒక చిల్లర వర్తకులు ఒక చిన్న గ్రామం మరియు పెద్ద నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తాడు మరియు ఒక నిర్దిష్ట ప్రాంతంలో తన వ్యాపారాన్ని కనుగొంటాడు.

ముగింపులో పంపిణీ మార్గాలు వస్తువులు లేదా సేవల బదిలీని సులభతరం చేస్తాయి. ఇది ఉత్పత్తిదారు నుండి వినియోగదారులకు వస్తువులు లేదా సేవల ఉచిత ప్రవాహాన్ని అనుమతిస్తుంది.

విజయ గాధ



డాక్టర్ ఆరోక్యస్వామి వేలుమణి

భూమి లేని రైతు కొడుకు రూ. 2158 కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని కలిగి ఉన్నాడు. వేలుమణి చాలా దీనస్థితిలో ఉన్నందున పాఠశాల, కళాశాల చదువులకు ప్రభుత్వం రాయితీ ఇవ్వాలని కోరారు. నేడు, అతను భారతదేశం, బంగ్లాదేశ్, నేపాల్ మరియు మధ్యప్రాచ్యంలో 1,122 అవుట్‌లెట్‌లతో ప్రపంచంలోనే అతిపెద్ద థైరాయిడ్ పరీక్ష కంపెనీని కలిగి ఉన్నాడు! అతను 1979లో కోయంబత్తూరులోని జెమిని క్యాప్సూల్స్ అనే చిన్న ఫార్మాస్యూటికల్ కంపెనీలో షిఫ్ట్ కెమిస్ట్‌గా తన వృత్తిని ప్రారంభించాడు మరియు ప్రతి నెలా రూ. 150 సంపాదించాడు. మూడేళ్ల తర్వాత కంపెనీకి తెర పడిపోయింది, వేలుమణికి ఉద్యోగం లేకుండా పోయింది.

BARC లో 14 సంవత్సరాల పనిచేసిన తర్వాత, వేలుమణి తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. థైరాయిడ్ రుగ్మతలను గుర్తించే పరీక్షా ప్రయోగశాలలను ఏర్పాటు చేయడానికి థైరాయిడ్ బయోకెమిస్ట్రీలో తన నైపుణ్యాన్ని ఉపయోగించాలని అతను నిర్ణయించుకున్నాడు. తన ప్రావిడెంట్ ఫండ్ నుండి రూ. 1,00,000తో, వేలుమణి, 37 సంవత్సరాల వయస్సులో, దక్షిణ ముంబైలోని బైకుల్లాలో ఒక దుకాణాన్ని ప్రారంభించాడు.

థైరోకేర్ విలువ రూ. 3,377 కోట్లు (మే 2016లో) మరియు భారతీయ మార్కెట్‌లలో ప్రారంభించబడింది. కంపెనీలో వేలుమణికి 64% వాటా ఉంది, దీని విలువ రూ. 2,158 కోట్లు!

అయితే ఇది వేలుమణి మరియు అతని బృందంతో అంతం కాదు. థైరోకేర్ మాలిక్యులర్ ఇమేజింగ్ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్‌పై దృష్టి పెట్టడానికి అనుబంధ సంస్థను అభివృద్ధి చేయడానికి కూడా కృషి చేస్తోంది.

11th_Commerce_Telugu_Chapter 23.indd 230 19-07-2022 13:22:05

ముఖ్య పదాలు

పంపిణీ మార్గాలు	వేలందారులు
వర్తక ఏజెంట్లు	గిడ్డంగి నిర్వాహకులు
వర్తక మధ్యవర్తులు	టోకు వర్తకులు
చిల్లర వర్తకులు	చిల్లర వ్యాపారం



సందర్భ పరిశీలన

ఫ్యాషన్ షూలను ఉత్పత్తి చేయడానికి రామ పరిశ్రమ స్థాపించబడింది. మార్కెట్‌లోకి కొత్తవి కావడంతో టోకు వర్తకుల ద్వారా తమ వస్తువులను విక్రయించాలని నిర్ణయించుకున్నారు. ప్రతి జిల్లాలో ఒక టోకు వర్తకులను నియమించి, ఆ ప్రాంతంలో తాము ప్రత్యేక టోకు వర్తకులుగా ఉంటామని మౌఖికంగా హామీ ఇచ్చారు. మూడు సంవత్సరాల తర్వాత సమీక్షా సమావేశాలలో ఒకదానిలో సేల్స్ మేనేజర్ మాట్లాడుతూ, కంపెనీ ప్రత్యక్షంగా చిల్లర వర్తకులకు విక్రయిస్తే, వారు పోటీ ధరలను అందించగలుగుతారు, ఇది అమ్మకాల పరిమాణం మరియు చివరికి లాభాలను పెంచుతుంది. టోకు వర్తకుల నిర్మూలనకు ఆయన ప్రత్యక్షంగా మద్దతు పలికారు.

ఎ. కంపెనీ సేల్స్ మేనేజర్ సలహాను అనుసరించి చిల్లర వర్తకులతో ప్రత్యక్షంగా వ్యాపారాన్ని ప్రారంభించాలా?

బి. అదనపు లాభం పొందడానికి టోకు వర్తకులను అధిగమించినట్లయితే కంపెనీ ఏ విలువలను విస్మరిస్తుంది?

సమాధానాలు:

ఎ) లేదు, కంపెనీ సేల్స్ మేనేజర్ సలహాను అనుసరించి చిల్లర వర్తకులతో ప్రత్యక్షంగా వ్యాపారాన్ని ప్రారంభించాలని నేను అనుకోను. ఎందుకంటే టోకు వర్తకులు కొత్త ఉత్పత్తికి మార్కెట్‌ను తయారు చేయడానికి సేల్స్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నారు. కంపెనీ టోకు వర్తకులకు ప్రత్యేకంగా విక్రయిస్తామని మౌఖికంగా హామీ ఇచ్చినప్పటికీ, మార్కెట్‌లో కంపెనీ గురించి మంచి సంకేతాలు పంపకపోవచ్చు. టోకు వర్తకులు పోటీ వస్తువులను చాలా దూకుడుగా విక్రయించవచ్చు, ఇది కంపెనీ అమ్మకాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

బి) విలువలు విస్మరించబడ్డాయి

1. పరస్పర విశ్వాసం
2. నిజాయితీ
3. సంబంధాల ప్రాముఖ్యత



సొంత ఆలోచన కోసం

1. విద్యార్థుల సమీపంలోని టోకు వర్తకులు సంస్థని సందర్శించి అక్కడ నిర్వహించబడే వ్యాపార కార్యకలాపాలను చూడాలి.
2. విద్యార్థులు సమీపంలోని ద్విచక్ర వాహన షోరూమ్‌ని సందర్శించి, ఏ రకమైన పంపిణీకి సేనలను అనుసరిస్తారు.



భవిష్యత్ అభ్యాసం కోసం

1. ముఖ్యమైన పాత్రను పోషించే SOHO (చిన్న కార్యాలయం – హోమ్ ఆఫీస్) పద్ధతి ఉంటుందని విద్యార్థి తెలుసుకోవాలి.
2. విద్యార్థులు ఆన్‌లైన్ వర్తకం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, ఈ రంగంలో భవిష్యత్ పరిణామాలకు అనుగుణంగా వాటిని అభివృద్ధి చేయాలి.

11th_Commerce_Telugu_Chapter 23.indd 231 19-07-2022 13:22:05

అభ్యాసము

IGDB3

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. టోకు వర్తకులు మరియు వినియోగదారుల మధ్య అనుసంధానకర్తగా పనిచేసే వర్తక మధ్యవర్తి _____ ని సూచిస్తుంది.

ఎ. ఉత్పత్తిదారు　　బి. మధ్యవర్తి
సి. చిల్లర వర్తకులు　　డి. వినియోగదారులు

2. పంపిణీ మార్గాలలో మొదటి మధ్యవర్తి ఎవరు?

ఎ. టోకు వర్తకులు　　బి. ఉత్పత్తిదారు
సి. చిల్లర వర్తకులు　　డి. వినియోగదారులు

3. _____ ఉత్పత్తిదారు నుండి వస్తువులను కొనుగోలు చేయండి మరియు చిల్లర వర్తకులకు అమ్మండి.

ఎ. ఉత్పత్తిదారు　　బి. టోకు వర్తకులు
సి. చిల్లర వర్తకులు　　డి. వినియోగదారులు

4. _____ కేవలం కొనుగోలుదారుని మరియు అమ్మకదారుని పరిచయం చేసే ఏజెంట్లు.

ఎ. మధ్యవర్తి　　బి. కమిషన్ ఏజెంట్
సి. అమ్మకం ఏజెంట్　　డి. స్టాకియెస్ట్

5. వ్యాపారి మధ్యవర్తులను _____ వర్గాలుగా వర్గీకరించవచ్చు.

ఎ. మూడు　　బి. రెండు
సి. ఐదు　　డి. నాలుగు

జవాబులు :

1. సి　2. ఎ　3. బి　4. ఎ　5. బి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. మధ్యవర్తి అనగా ఎవరు?
2. టోకు వర్తకులను నిర్వచించండి.
3. బ్రోకర్ అనగా ఎవరు?
4. వ్యాపారి మధ్యవర్తుల వర్గీకరణలు ఏమిటి?
5. వర్తక ఏజెంట్లు ఎవరు?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. వర్తక ఏజెంట్ల రకాలను వివరించండి.
2. టోకు వర్తకుల యొక్క ఏదైనా మూడు లక్షణాలను వివరించండి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. చిల్లర వర్తకుల యొక్క లక్షణాలు ఏమిటి?
2. టోకు వర్తకుల విధులు ఏమిటి? (ఏదైనా 5)
3. చిల్లర యొక్క విధులు ఏమిటి? (ఏదైనా 5)

పరిశీలనా గ్రంథాలు

1. Gupta. C.B.'I.S.C Commerce' 2017 edition, S. Chand and Company. New Delhi-64.

11th_Commerce_Telugu_Chapter 23.indd 232　19-07-2022 13:22:05

భాగం VII వర్తకము

అధ్యాయం
24

చిల్లర వర్తకం (RETAILING)

DAC4B

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. చిల్లర వర్తకం యొక్క అర్థాన్ని అర్థం చేసుకోవడం.

ii. చిల్లర వర్తకంలో వర్తకుల అర్థం మరియు రకాలను వివరించడం.

iii. చిన్న తరహా మరియు పెద్ద తరహా చిల్లర వర్తకుల యొక్క వివిధ స్వరూపాలను వివరించడం.

iv. అంతర్గత వర్తకాన్ని ప్రోత్సహించడంలో వాణిజ్య గదుల పాత్రను పేర్కొనడం

24.01 పరిచయం (Introduction)

తుది వినియోగదారులకు ప్రత్యక్షంగా వస్తువులు లేదా సేవలను తక్కువ మొత్తంలో విక్రయించే ప్రక్రియను చిల్లర వర్తకం అని అంటారు.

24.02 చిల్లర వర్తక వ్యవస్థల రకాలు

వ్యాపారం యొక్క పరిమాణం, విక్రయించిన వస్తువుల స్వభావం, ధర మరియు సేవ మరియు వ్యాపార సంస్థ యొక్క యాజమాన్యం ఆధారంగా ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు:

i. సంచార లేదా కదిలే వర్తకుల, ii. స్థిర దుకాణం చిన్న చిల్లర వర్తకులు, iii. స్థిర దుకాణం పెద్ద ఎత్తున చిల్లర వర్తకులు,

I. సంచార లేదా కదిలే వర్తకులు

వ్యాపారం చేయడానికి స్థిరమైన స్థలం లేకుండా వినియోగదారులు ఉన్న చోటికి వెళ్లి విక్రయించే వారిని సంచార వర్తకులు అంటారు. వీరిని కదిలే (మొబైల్) వర్తకులు అని కూడా అంటారు. వారు పండ్లు, కూరగాయలు, చేపలు, దుస్తులు మరియు పుస్తకాలు వంటి రోజువారీ వినియోగ వస్తువులను తక్కువ ధరలకు విక్రయిస్తారు. ఈ వ్యాపారానికి తక్కువ

చిల్లర వర్తకులు

సంచార లేదా కదిలే వర్తకులు	స్థిర దుకాణం చిన్న చిల్లర వర్తకులు	స్థిర దుకాణం పెద్ద ఎత్తున చిల్లర వర్తకులు
ఎ. పెడ్లర్లు మరియు హాకర్లు	ఎ. వీధి వర్తకులు	ఎ. డిపార్ట్మెంటల్ స్టోర్స్
బి. వీధి వర్తకులు	బి. సాధారణ దుకాణాలు	బి. గొలుసు దుకాణాలు
సి. మార్కెట్ వర్తకులు	సి. ఒకే రకమైన దుకాణాలు	సి. వినియోగదారుల సహకార దుకాణాలు
డి. చౌక జాక్స్ వర్తకులు	డి. ప్రత్యేక దుకాణాలు	డి. సూపర్ మార్కెట్లు
	ఇ. ఉపయోగించిన వస్తువుల దుకాణాలు	ఇ. అద్దె కొనుగోలు మరియు వాయిదా
		ఎఫ్. మెయిల్ ఆర్డర్ ఇళ్ళు
		జి. షాపింగ్ మాల్స్
		హెచ్. స్వయంచాలక అమ్మకం యంత్రాలు
		ఐ. టెలిమార్కెటింగ్
		జె. ఆన్లైన్ షాపింగ్

11th_Commerce_Telugu_Chapter 24.indd 233 26-07-2022 14:34:59

మొత్తంలో పెట్టుబడి అవసరం. ఈ క్రింది విధంగా సంచార వర్తకుల రకాలు ఉన్నాయి:

ఎ) పాదచారుల వ్యాపారులు (పెడ్లర్స్) మరియు హాకర్స్

పాదచారుల అమ్మకందారులు, తమ వస్తువులను తలపై లేదా భుజాలపై మోస్తూ ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్లి వస్తువులను విక్రయించే వ్యక్తులు. బస్ స్టాప్‌లు, రైలు స్టేషన్‌లు, పబ్లిక్ పార్కులు మరియు ఉద్యానవనాలు, నివాస ప్రాంతాలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాలు వంటి వివిధ ప్రదేశాలలో తమ వస్తువులను విక్రయించే చిన్న చిల్లర వర్తకులు, వస్తువులను ప్రదేశానికి తీసుకెళ్లడానికి సౌకర్యవంతమైన వాహనాలను ఉపయోగిస్తారు.



బి. వీధి వర్తకులు

వ్యాపారులు రహదారి ఫుట్‌పాత్పై లేదా రహదారి చివర (పేవ్మెంట్) కూర్చుని పండ్లు, కూరగాయలు, పుస్తకాలు మొదలైన వస్తువులను వీధి విక్రేతలు అంటారు



సి. మార్కెట్ వర్తకులు

ఒక నిర్దిష్ట రోజు లేదా తేదీ (ఆదివారాలు, శుక్రవారాలు, పదవ తేదీలలో) జరిగే మార్కెట్‌లకు వెళ్లే అమ్మకందారులను మార్కెట్ వర్తకులు అంటారు. వారు ధర తక్కువగా ఉండే కొన్ని రకాల రోజువారీ సరుకులను మాత్రమే వ్యాపారం చేస్తారు. ఉదాహరణ: పొల్లాచ్చి, రాణిపేటై మరియు మనప్పారైలో వారపు మార్కెట్లు.



డి. చౌక జాక్స్ వర్తకులు

ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో తాత్కాలికంగా దుకాణాన్ని వుంచి కొన్ని రోజులు మాత్రమే అక్కడే ఉండి అమ్మేవారిని చౌక జాక్స్ వర్తకులు అంటారు. ఇంకా వారు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్ళి గృహోపకరణాలు, దుస్తులు, పాత్రలు, ప్లాస్టిక్ వస్తువులు, బూట్లు, పాదరక్షకాలు అమ్మడం మరియు గడియారాల మరమ్మతులు వంటి వినియోగ వస్తువులు లేదా సేవలలో నిమగ్నమై ఉన్నారు.

II. స్థిర దుకాణం చిల్లర వర్తకులు

తమ వస్తువులను విక్రయించడానికి స్థిర ప్రదేశంలో దుకాణాన్ని ఏర్పాటు చేసి వస్తువులను నిల్వ వుంచి వ్యాపారాన్ని నిర్వహించే చిల్లర వర్తకులను స్థిర దుకాణం చిల్లర వర్తకులు అంటారు. వారు తమ వినియోగదారులకు సేవలందించడానికి ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలించకుండా అదే స్థలంలో అనేక సంవత్సరాల పాటు అమ్మకాలను కొనసాగిస్తారు. అమ్మకాల స్థలం, వస్తువుల పరిమాణం మరియు స్వభావాన్ని బట్టి వాటిని రెండు రకాలుగా విభజించవచ్చు.

11th_Commerce_Telugu_Chapter 24.indd 234 26-07-2022 14:35:00

అవి: ఎ. స్థిర దుకాణం చిన్న చిల్లర వర్తకులు మరియు బి. స్థిర దుకాణం పెద్ద చిల్లర వర్తకులు

స్థిర దుకాణం చిన్న చిల్లర వర్తకులు

తక్కువ మూలధనంతో మితమైన సరుకులను నిల్వ వుంచుకొని నిర్దిష్ట ప్రదేశంలో స్థిర వ్యాపారం చేసే వారిని స్థిర దుకాణం చిన్న చిల్లర వర్తకులు అని అంటారు.

1. వీధి దుకాణాలు

ఈ చిన్న దుకాణం నిర్వాహకులు సాధారణంగా వీధి క్రాసింగ్‌లలో లేదా ఇతర రద్దీగా ఉండే వీధి మూలల వద్ద దుకాణాలు ఏర్పాటు చేసి వినియోగదారులను ఆకర్షిస్తారు మరియు అల్లిన వస్తువులు, బొమ్మలు, శీతల పానీయాలు వంటి వివిధ రకాల చౌకైన వస్తువులను విక్రయిస్తారు. వారు తమ వస్తువులను స్థానిక సరఫరాదారులు మరియు టోకు వర్తకుల నుండి పొందుతారు.



2. సాధారణ దుకాణాలు

సాధారణ దుకాణాలు ఒకే పైకప్పు క్రింద అనేక రకాల వస్తువులను విక్రయిస్తాయి, ఇది సాధారణంగా



సమీప ప్రాంతాలలో నివసించే వినియోగదారుల రోజువారీ అవసరాలను తీర్చడానికి స్థానిక మార్కెట్ మరియు నివాస ప్రాంతాలలో కనుగొనబడుతుంది. వారు అనుకూలమైన సమయాల్లో ఎక్కువ గంటలు తెరిచి ఉంటారు మరియు వారి సాధారణ వినియోగదారులకు తరచుగా క్రెడిట్ సౌకర్యాలను అందిస్తారు. ఉదాహరణకు, కిరాణా, బ్రెడ్, వెన్న, టూత్‌పేస్ట్, సబ్బులు, వాషింగ్ పౌడర్, శీతల పానీయాలు, స్నాక్స్, స్టేషనరీ మరియు సౌందర్య సాధనాలను విక్రయించే కిరాణా దుకాణం.

3. ఒకే రకమైన దుకాణాలు

ఒక నిర్దిష్ట రకం వస్తువులను మాత్రమే విక్రయించే చిల్లర వర్తకమును ఒకే రకమైన దుకాణాలు అని అంటారు. రెడీమేడ్ వస్త్రాలను మాత్రమే విక్రయించే దుకాణాలు, పాదరక్షకాలను మాత్రమే విక్రయించే దుకాణాలు, స్టేషనరీలు మాత్రమే విక్రయించే దుకాణాలు, మందులు మాత్రమే విక్రయించే దుకాణాలు, ఫర్నిచర్ మాత్రమే విక్రయించే దుకాణాలు మొదలైనవి ఇందులో ఉన్నాయి.

4. ప్రత్యేక దుకాణాలు

ఒకే రకమైన వస్తువులలో ఒక నిర్దిష్ట రకాల వస్తువులను మాత్రమే విక్రయించే చిల్లర దుకాణాలను ప్రత్యేక దుకాణాలు అంటారు.

ఉదాహరణకు స్వీట్స్ పరంగా తిరునెల్వేలి అల్వా మాత్రమే అమ్మేవారు, బట్టల దుకాణంలో పిల్లల బట్టలు మాత్రమే అమ్మేవారు మొదలైనవి.

5. ఉపయోగించిన వస్తువుల దుకాణాలు

ఉపయోగించిన వస్తువులు మరియు ఉత్పత్తి సంస్థలు ద్వారా నాణ్యత లేనివి అని కేటాయించిన వస్తువులను విక్రయించే వారిని ఉపయోగించిన వస్తువులను అమ్మకందారులు అంటారు. పుస్తకాలు, ఫర్నిచర్, పాత్రలు, బట్టలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటిని ఈ విధంగా అమ్ముతున్నారు.

III. స్థిర దుకాణం పెద్ద చిల్లర వర్తకులు

అధిక మూలధనంతో పెద్ద మొత్తంలో వస్తువులను నిల్వ వుంచుకొని ఒక నిర్దిష్ట ప్రదేశంలో పెద్దమొత్తంలో చిల్లర వర్తకం చేయు సంస్థలను స్థిర దుకాణం పెద్ద చిల్లర వర్తకులు అని అంటారు.

11th_Commerce_Telugu_Chapter 24.indd 235 26-07-2022 14:35:00

పట్టణీకరణ, ఆధునికీకరణ మరియు ఇతర కారణాల వల్ల ఇవి ప్రాచుర్యం పొందాయి. పెద్ద మొత్తంలో చిల్లర వర్తకుల యొక్క అత్యంత సాధారణ రూపాలు క్రింది విధంగా ఉన్నాయి:

1. డిపార్ట్‌మెంటల్ దుకాణాలు
2. గొలుసు దుకాణాలు లేదా బహుళ దుకాణాలు
3. సూపర్ మార్కెట్లు
4. వినియోగదారుల సహకార దుకాణాలు
5. అద్దె కొనుగోలు మరియు వాయిదా వర్తకులు
6. షాపింగ్ మాల్స్
7. మెయిల్ ఆర్డర్ ఇళ్ళు
8. స్వయంచాలక అమ్మకం యంత్రాలు
9. టెలి–మార్కెటింగ్
10. ఆన్‌లైన్ షాపింగ్

1. డిపార్ట్‌మెంటల్ స్టోర్

డిపార్ట్‌మెంటల్ స్టోర్ అనేది అనేక రకాల వస్తువులను అందించే అతిపెద్ద చిల్లర వ్యాపార సంస్థ, ఇవి బాగా నిర్వచించబడిన విభాగాలుగా వర్గీకరించబడింది. ప్రతి డిపార్ట్‌మెంట్ ఒక నిర్దిష్ట ఉత్పత్తి శ్రేణిలో ప్రత్యేకతను కలిగి ఉంటుంది, ఇది ప్రతి వినియోగదారు యొక్క అవసరాలను ఒకే పైకప్పు క్రింద తీర్చడానికి ఉద్దేశించబడింది. ప్రతి విభాగం ప్రత్యేక దుకాణం వలె కేంద్రీకృత కొనుగోలు, అమ్మకాలు మరియు అకౌంటింగ్ వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా జరుగుతాయి. డిపార్ట్‌మెంటల్ స్టోర్ యొక్క పరిపాలనా కార్యకలాపాలు జనరల్ మేనేజర్ ద్వారా నిర్వహిస్తారు. జనరల్ మేనేజర్ ప్రతి విభాగానికి డిపార్ట్‌మెంట్ మేనేజర్‌లను నియమిస్తాడు.



లక్షణాలు

i. భారీ వ్యవస్థ (Large Size):

అధిక పెట్టుబడి పెట్టి జాయింట్ స్టాక్ కంపెనీని ఏర్పాటు చేయడానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా నిర్వహించబడుతుంది. ఒక పెద్ద మొత్తంలో చిల్లర వర్తక సంస్థ డిపార్ట్‌మెంటల్ స్టోర్. జనరల్ మేనేజర్ మరియు అనేక డిపార్ట్‌మెంటల్ మేనేజర్ల సహాయంతో మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నారు.

ii.సూపర్ మార్కెట్ అమ్మకాలు (Wide Choice:)

మానవ అవసరాలకు కావాల్సిన అన్ని రకాల వస్తువులు ఒకే స్థలంలో 'గుండుసూది నుండి వాహనాల వరకు' విక్రయించబడుతున్నందున వినియోగదారులు కావలసిన దానిని కొనుగోలు చేసి ప్రయోజనం పొందవచ్చు. ఇంకా ఒకే రకమైన వస్తువుల యొక్క అనేక రకాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

iii. విభాగాల అనుసంధానం(Departmentally organised)

అమ్మకానికి అందించే వస్తువులు వివిధ విభాగాలుగా విభజించబడినది. ప్రతి విభాగంలో ఒక్కొక్క రకమైన వస్తువులను విడివిడిగా అమ్ముతున్నారు.

iv. కొనుగోలు సౌకర్యాలు (Facilities provided):

ఇది వినియోగదారులకు రెస్టారెంట్, విశ్రాంతి గదులు, వినోదం, ప్యాకింగ్, ఉచిత హోమ్ డెలివరీ, పార్కింగ్ మొదలైన అనేక సౌకర్యాలు మరియు సేవలను అందించుట వలన కుటుంబ సమేతంగా వచ్చి వస్తువులు కొనుక్కోవచ్చు.

v. కేంద్రీకృత కొనుగోలు (Centralised puchasing)

అన్ని కొనుగోళ్లు కేంద్రంగా మరియు ప్రత్యక్షంగా ఉత్పత్తిదారుల నుండి చేయబడతాయి మరియు ప్రత్యేక గిడ్డంగులను నిర్వహిస్తాయి, అయితే అమ్మకాలు వివిధ విభాగాలలో వికేంద్రీకరించబడింది.

11th_Commerce_Telugu_Chapter 24.indd 236 26-07-2022 14:35:00

ప్రయోజనాలు (Advantages)

i. కొనుగోలు సౌకర్యాలు

డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లు ఒక కుటుంబంలోని సభ్యులందరికీ ఒకే చోట అవసరమైన అన్ని వస్తువులను కొనుగోలు చేయడానికి గొప్ప సౌకర్యాన్ని అందిస్తాయి. అన్ని డిపార్ట్‌మెంట్‌లలో అందుబాటులో ఉన్న అనేక రకాల వస్తువులు వినియోగదారులకు సమయాన్ని ఆదా చేయడంలో సహాయపడతాయి మరియు షాపింగ్ పూర్తి చేయడానికి ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి పరుగెత్తాల్సిన అవసరం లేదు.

ii. ఆకర్షణీయమైన సేవలు

ఇది వినియోగదారులకు ఇంటికి వస్తువుల పంపిణీ, టెలిఫోన్ ఆర్డర్‌ల అమలు, విశ్రాంతి గదులు, రెస్టారెంట్లు, సెలూన్‌లు, పిల్లల ఆట కేంద్రాలు మొదలైన గరిష్ట సేవలు మరియు సౌకర్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

iii. కేంద్ర స్థానం

ఈ దుకాణాలు సాధారణంగా కేంద్ర ప్రదేశాలలో ఉంటాయి కాబట్టి వాటిని ఎక్కువ మంది వ్యక్తులు సులభంగా చేరుకోవచ్చు.

iv. మధ్యవర్తి తొలగింపు

డిపార్ట్‌మెంటల్ స్టోర్ చిల్లర వర్తకం మరియు గిడ్డంగి రెండింటి విధులను మిళితం చేస్తుంది. వారు ఉత్పత్తిదారుల నుండి ప్రత్యక్షంగా కొనుగోలు చేస్తారు మరియు ప్రత్యేక గిడ్డంగులను నిర్వహిస్తారు. ఇది ఉత్పత్తిదారులు మరియు వినియోగదారుల మధ్య అవాంఛనీయ మధ్యవర్తులను తొలగించడంలో సహాయపడుతుంది.

v. భారీ స్థాయి కార్యకలాపాల ఆర్థిక వ్యవస్థలు

డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లు పెద్ద ఎత్తున నిర్వహించబడతాయి, అనగా పెద్దమొత్తంలో వస్తువులను కొనుగోలు చేస్తారు, కాబట్టి వారు ప్రత్యేక తగ్గింపు ప్రయోజనాన్ని పొందుతారు. క్రమంగా, వినియోగదారులు తమ వస్తువులను నాణ్యమైన మరియు తక్కువ ధరలో పొందుతారు.

పరిమితులు (Limitations)

i. కార్యకలాపాల యొక్క అధిక ధర

డిపార్ట్‌మెంటల్ స్టోర్‌కు కేంద్ర స్థలంలో విశాలమైన పార్కింగ్‌తో కూడిన పెద్ద భవనం అవసరం. ఇది జీతాలు, భవనం నిర్వహణ, వినియోగదారుల సేవలు, ప్రకటనలు మొదలైనవాటికి ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఫలితంగా, స్థాపన మరియు మరియు కార్యకలాపాల యొక్క ఓవర్ హెడ్ ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది.

iii. అధిక ధరలు

అధిక నిర్వహణ ఖర్చుల కారణంగా, డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో వస్తువుల ధరలు తులనాత్మకంగా ఎక్కువగా ఉంటాయి. ధనవంతులు మాత్రమే డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో వస్తువులను కొనుగోలు చేయగలరు.

iii. దూరం

ఇది నగరం యొక్క కేంద్ర ప్రదేశంలో ఉంది, శివారు ప్రాంతాలలో నివసించే ప్రజలు దుకాణానికి చేరుకోవడానికి చాలా దూరం ప్రయాణించాలి.

iv. వ్యక్తిగత సంభందం లేకపోవడం

వినియోగదారులతో వ్యక్తిగత సంబంధాన్ని కొనసాగించడం దుకాణాల నిర్వహణకు చాలా కష్టంగా ఉంటుంది. జీతం తీసుకునే సిబ్బంది వినియోగదారుల సంతృప్తి మరియు సద్భావనను పొందడంలో ఆసక్తి చూపకపోవచ్చు.

v. స్థాపించడం కష్టం

డిపార్ట్‌మెంటల్ స్టోర్‌ను స్థాపించడానికి మరియు నిర్వహించడానికి పెద్ద మొత్తంలో మూలధన పెట్టుబడి, నైపుణ్యం కలిగిన నిర్వాహకులు మరియు సిబ్బంది అవసరం.

vi. అధిక ప్రమాదం

నగరం కేంద్ర స్థానంలో ఉండటం వలన పెద్ద మొత్తంలో నిర్వహణ ఖర్చుల కారణంగా నష్టపోయే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇంకా ధరల హెచ్చుతగ్గులు వలన వినియోగదారుల ప్రాధాన్యతల కారణంగా ఎక్కువ నష్టపోయే అవకాశం ఉంది.

11th_Commerce_Telugu_Chapter 24.indd 237 26-07-2022 14:35:00

2. గొలుసు దుకాణాలు లేదా బహుళ దుకాణాలు

వేర్వేరు ప్రదేశాలలో తయారీదారులు లేదా మధ్యవర్తుల యాజమాన్యం మరియు నిర్వహించబడే ప్రామాణిక మరియు బ్రాండెడ్ వినియోగదారు వస్తువులను కలిగి ఉండే మరియు నిర్వహించే సాధారణ చిల్లర వర్తక దుకాణాలు సాధారణంగా గొలుసు దుకాణాలు లేదా బహుళ దుకాణాలుగా సూచించబడతాయి. యునైటెడ్ స్టేట్స్‌లో, వీటిని గొలుసు దుకాణాలు అని అంటారు, అయితే ఇవి ఐరోపాలోని అనేక దుకాణాల వలె ప్రసిద్ధి చెందాయి. తరచుగా ఒకే రకమైన వస్తువులు అమ్ముడవుతాయి మరియు వాటిలో ప్రత్యేకత కలిగి ఉంటారు. భారతదేశంలో ఇలాంటి దుకాణాలు చాలా ఉన్నాయి. ఉదాహరణకు: **బాటా**.



లక్షణాలు (Features)

1. స్థానం

ఈ దుకాణాలు తగినంత సంఖ్యలో వినియోగదారులకు ప్రాప్యత కలిగి ఉన్న జనావాస ప్రాంతాలలో ఉన్నాయి.

2. వస్తువు స్వభావం

ప్రతినిత్య జీవితంలో అవసరమైన దీర్ఘకాలం పాటు ఉపయోగించబడు కొన్ని రకాల వస్తువులు మాత్రమే విక్రయించబడతాయి, ఉదాహరణకు బాటా షూ కంపెనీ బూట్లు, పాలిష్‌లు, సాక్స్‌లను మాత్రమే విక్రయిస్తుంది.

3. కేంద్రీకృత నిర్వహణ

ఈ దుకాణాల్లో విక్రయించే అన్ని వస్తువులను ఒకే చోట తయారు చేయవచ్చు లేదా కేంద్రంగా కొనుగోలు చేయవచ్చు. ప్రధాన కార్యాలయం నుండి శాఖలకు వస్తువులు అవసరం మేరకు పంపిణీ చేయబడును. శాఖ నిర్వాహకులు శాఖ నిర్వహణకు బాధ్యత వహిస్తారు. ప్రధాన కార్యాలయం అన్ని శాఖల విక్రయాలు, సరుకు నిల్వ మరియు ఖాతాలు మొదలైన వాటిని పర్యవేక్షిస్తుంది.

4. స్థిర ధర

అన్ని దుకాణాలు వస్తువులకు ఒకే ధరను నిర్ణయించబడ్డాయి మరియు వస్తువులను నగదుకు మాత్రమే విక్రయిస్తారు.

5. అమ్మకందారులు పాత్ర

వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వస్తువులను ఎంచుకోవడానికి మరియు కొనుగోలు చేయడానికి పూర్తి సహకారంతో ఇక్కడ ఉన్న అమ్మకందారులు చురుకైన పాత్ర పోషిస్తారు. .

ప్రయోజనాలు (Advantages):

i. పెద్ద మొత్తంలో ఆర్థిక వ్యవస్థలు

బహుళ దుకాణాలు తయారీదారులు లేదా మధ్యవర్తుల యాజమాన్యంలో ఉన్నాయి మరియు నిర్వహించబడతాయి. కేంద్రీకృత మరియు పెద్దమొత్తంలో కొనుగోలు చేయడం వల్ల ఖర్చులు తగ్గుతాయి.

ii. మధ్యవర్తుల తొలగింపు

వస్తువులు సాపేక్షంగా తక్కువ ధరలకు బహుళ దుకాణాలలో విక్రయిస్తారు. వినియోగదారులకు ప్రత్యక్షంగా విక్రయించడం ద్వారా, అనవసరమైన మధ్యవర్తులను తొలగించవచ్చు.

iii. రాని బాకీలు లేవు

ఈ దుకాణాలలో అన్ని అమ్మకాలు నగదు ఆధారంగా మాత్రమే జరుగుతాయి. కాబట్టి, ఎటువంటి రాని బాకీలు తలెత్తవు మరియు మూలధనం తగ్గే అవకాశం లేదు.

iv. షాపింగ్‌లో సౌకర్యం

అన్ని ప్రధాన ప్రాంతాల్లో దుకాణాలు ఉన్నాయి. అందువల్ల, కొనుగోలు చేయడానికి వినియోగదారులు ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం లేదు.

11th_Commerce_Telugu_Chapter 24.indd 238 26-07-2022 14:35:01

v. ప్రజల విశ్వాసం

బహుళ దుకాణాలు వాటి స్థిరమైన ధరలు, ప్రామాణిక నాణ్యత, ఏకరీతి ప్రదర్శన మరియు అమ్మకందారుల సహాయంతో వస్తువుల ఎంపిక కారణంగా ప్రజల విశ్వాసాన్ని పొందుతాయి.

పరిమితులు (Limitations)

i. కొన్ని వస్తువులను మాత్రమే అమ్మడం

బహుళ దుకాణంలో నిర్దిష్ట రకాల వస్తువులను మాత్రమే విక్రయిస్తున్నందున వినియోగదారులు నిర్దిష్ట వస్తువులను మాత్రమే కొనుగోలు చేయగలరు.

ii. సౌకర్యాల లేకపోవడం

ఈ దుకాణాల్లో వినియోగదారులకు ఆశించిన అరువు అమ్మకాలు , ఇంటికి పంపిణీ చేయుట, విశ్రాంతి గదులు, ఆట స్థలాలు వంటి సౌకర్యాలు అందుబాటులో లేవు.

iii. వ్యక్తిగత పరిచయం లేకపోవడం

యజమాని వినియోగదారులతో ప్రత్యక్ష వ్యక్తిగత పరిచయం తీసుకునే అవకాశం లేదు. చెల్లింపు సిబ్బంది ప్రతి వినియోగదారులపై వ్యక్తిగత ప్రేరణతో పని చేసే అవకాశం లేదు.

iv. వశ్యత

అన్ని శాఖలు కేంద్ర నియంత్రణలో ఉంటాయి మరియు అన్ని దుకాణాలకు ఏకరీతి విధానాలు అవలంబించబడ్డాయి.

3. సూపర్ మార్కెట్లు

సూపర్ మార్కెట్ అనేది ఒక పెద్ద చిల్లర వర్తక దుకాణం, ఇది తక్కువ ధర ఆకర్షణ, అనేక రకాల మరియు కలగలుపు, స్వీయ–సేవ మరియు వ్యాపార ఆకర్షణపై ఎక్కువ ప్రాధాన్యత ఆధారంగా అనేక రకాల వినియోగ వస్తువులను విక్రయిస్తుంది. వర్తకం చేసే వస్తువులు సాధారణంగా ఆహార వస్తువులు మరియు తక్కువ ధర, బ్రాండెడ్ మరియు అనేక రకాలుగా ఉపయోగించే వినియోగదారు వస్తువులైన కిరాణా, పాత్రలు, దుస్తులు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు మరియు మందులు. ఉదాహరణకు: నీలగిరి



సూపర్ మార్కెట్ యొక్క ముఖ్యమైన లక్షణాలు క్రింద ఇవ్వబడ్డాయి:

1. సూపర్ మార్కెట్లు సాధారణంగా ప్రధాన షాపింగ్ కేంద్రాలలో ఉంటాయి.
2. అటువంటి దుకాణాల్లో ధర మరియు నాణ్యత ట్యాగ్‌లతో స్పష్టంగా లేబుల్ చేయబడిన ర్యాక్‌లపై ఉంచబడిన వస్తువులు,
3. వినియోగదారులు తమ అవసరాలకు సంబంధించిన వస్తువులను తీసుకొవడానికి దుకాణాలలోకి తరలిస్తారు, వాటిని నగదు కౌంటర్‌కు తీసుకువస్తారు, చెల్లింపులు చేసి హోమ్ డెలివరీ చేస్తారు.
4. వస్తువులు నగదు ఆధారంగా మాత్రమే విక్రయిస్తారు. ఎలాంటి రుణ సదుపాయాలు అందుబాటులో లేవు.
5. సూపర్ మార్కెట్లు డిపార్ట్‌మెంటల్ ఆధారంగా నిర్వహించబడతాయి.
6. దీనికి భారీ పెట్టుబడి అవసరం.

4. వినియోగదారుల సహకార దుకాణాలు

వినియోగదారుల సహకార దుకాణం అనేది చిల్లర వర్తక సంస్థ, రోజువారీ ఉపయోగం యొక్క వస్తువులను సహేతుకమైన తక్కువ ధరలకు పొందేందుకు వినియోగదారులచే నిర్వహించబడుతుంది మరియు నియంత్రించబడుతుంది. తయారీదారులతో ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరచుకోవడం ద్వారా మధ్యవర్తులకు లాభాలను తొలగించడం దీని ఉద్దేశ్యం. మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ వర్గానికి చెందిన వారు తప్పనిసరిగా కనీసం 25 మంది వ్యక్తులు కలిసి

11th_Commerce_Telugu_Chapter 24.indd 239 26-07-2022 14:35:02

స్వచ్ఛంద సంఘాన్ని ఏర్పాటు చేసి, సహకార సంఘాల చట్టం కింద నమోదు చేసుకోవాలి.

సహకార దుకాణం యొక్క మూలధనం సభ్యులకు వాటాలను జారీ చేయడం ద్వారా సేకరించబడుతుంది. దుకాణం నిర్వహణ ప్రజాస్వామ్యబద్ధమైనది మరియు ఎన్నికైన మేనేజింగ్ కమిటీకి అప్పగించబడుతుంది, ఇక్కడ నియమం ఒక వ్యక్తికి ఒక ఓటు. తమిళనాడులో సహకార దుకాణాలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఉదాహరణకు, చెన్నైలోని కామధేను మరియు చింతామణి సహకార సూపర్ మార్కెట్లు, వెల్లూరులోని కర్ణగం మొదలైనవి.



5. అద్దె కొనుగోలు మరియు వాయిదాల వర్తకులు

అద్దె కొనుగోలు వర్తకం అనేది అమ్మకందారుడు కొనుగోలుదారుకు వస్తువులను విక్రయించడానికి అంగీకరించినప్పుడు మరియు ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత కొనుగోలుదారు వస్తువులను స్వీకరించినప్పటికీ, చివరి వాయిదా చెల్లించే వరకు హక్కు వర్తించదు. కొనుగోలుదారు ప్రారంభంలో పెద్దమొత్తంలో లేదా ధరలో కొంత భాగాన్ని, అంటే ముందుగానే మరియు వాయిదాలలో చెల్లించాలని కోరుకుంటాడు. అప్పటి వరకు అమ్మకందారుడు వస్తువు స్వంతం చేసుకుంటాడు. కొనుగోలుదారు చెల్లించడంలో విఫలమైతే, అమ్మకందారుడు వస్తువును ఉపసంహరించుకునే హక్కును కలిగి ఉంటాడు. ఇది కూడా ఒక రకమైన క్రెడిట్ అమ్మకం. టెలివిజన్లు, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు మరియు వాషింగ్ మెషీన్లు వంటి మన్నికైన వస్తువులు మాత్రమే అద్దె అమ్మకానికి అనుకూలంగా ఉంటాయి.

వాయిదాల విధానం అనేది ఒక రకమైన కొనుగోలు, దీనిలో వస్తువు యొక్క ధర మొత్తాన్ని ప్రారంభంలో చెల్లించబడదు కానీ వాయిదాలలో చెల్లించబడుతుంది. దీనిని వాయిదా చెల్లింపు విధానం అని కూడా అంటారు. ఈ విధానంలో, మొదటి వాయిదా చెల్లించిన వెంటనే వస్తువుల శీర్షిక మరియు యాజమాన్యం కొనుగోలుదారుకు పంపబడుతుంది. చెల్లించడంలో విఫలమైతే అమ్మకందారు వస్తువులను స్వాధీనం చేసుకోలేరు కానీ కోర్టుల ద్వారా బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి పొందలేరు.

మెయిల్ ఆర్డర్ ఇళ్ళు : మెయిల్ ఆర్డర్ హౌస్‌లు తమ వస్తువులను మెయిల్ ద్వారా విక్రయించే చిల్లర దుకాణాలు. ఈ రకమైన వర్తకంలో సాధారణంగా కొనుగోలుదారులు మరియు అమ్మకందారుల మధ్య ప్రత్యక్ష వ్యక్తిగత పరిచయం ఉండదు.

6. తపాలా ద్వారా వర్తకము

వినియోగదారు నుండి ఆర్డర్‌లను స్వీకరించడం ద్వారా వస్తువులను తపాలా మార్గంగా వారి యొక్క ఇంటికి పంపిణీ చేయు వర్తకమును తపాలా ద్వారా వర్తకము అని అంటారు. ఈ విధానములో కొనుగోలుదారులు మరియు అమ్మకందారుల మధ్య ప్రత్యక్ష సంబంధం ఉండదు.

ప్రక్రియ

1. **ప్రకటనలు :** అమ్మబడు వస్తువుల గురించి వివరాలు వార్తాపత్రికలు, టెలివిజన్‌లు, మొబైల్ ఫోన్‌లు మొదలైన వాటి ద్వారా ప్రకటనలు చేస్తారు.
2. **ఆర్డర్ స్వీకరించడం మరియు వస్తువులను పంపడం :** ఆర్డర్‌లను స్వీకరించిన తర్వాత, వస్తువులను పోస్టాఫీసు ద్వారా వాల్యూ పేయబుల్ పోస్ట్ (VPP) ద్వారా వినియోగదారులకు పంపుతారు.

3. తగిన మొత్తాన్ని అందుకోవడం : వినియోగదారుడు వస్తువుల ధరను పూర్తిగా లేదా వస్తువులు అందిన తర్వాత ముందుగానే చెల్లించవచ్చు. ఈ విధానంలో రాని బాకీలు వుండదు. పాలు వంటి పాడైపోయే వస్తువులు మెయిల్ ఆర్డర్ ద్వారా అమ్మకానికి తగినవి కావు. తగిన వస్తువులు పుస్తకాలు, గడియారాలు మొదలైనవి.

11th_Commerce_Telugu_Chapter 24.indd 240 26-07-2022 14:35:02

7. స్వయంచాలక అమ్మకం యంత్రాలు (AVM)

స్వయంచాలక అమ్మకం యంత్రాలు అనేది యంత్రం ద్వారా ప్రత్యక్షంగా వినియోగదారునికి వస్తువులను విక్రయించే యంత్రం. ఇది నాణేలు లేదా టోకెన్ల ద్వారా నిర్వహించబడే యంత్రం. కొనుగోలుదారు యంత్రంలోకి నాణెం లేదా కార్డును చొప్పిస్తే కొంత మొత్తంలో వస్తువులు బయటకు వస్తుంది, వాటిని అందుకుంటారు. ఇవి బ్యాంకుల్లోని ఏటీఎంల మాదిరిగా పనిచేస్తాయి. ఇటువంటి యంత్రాలు రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, పెట్రోల్ పంపులు మరియు బస్ స్టేషన్లతో సహా ప్రదేశాలలో అమర్చబడి ఉంటాయి. ఉదాహరణ (AVMs) ల ద్వారా ఆవిన్ డైరీ మిల్క్, టీ, శీతల పానీయాలు.

ఈ రకమైన చిల్లర వర్తకం పాశ్చాత్య దేశాలలో ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం భారతదేశంలోనూ మంచి ఆదరణ పొందుతోంది.



8. షాపింగ్ మాల్స్

అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (IFC) అనేది అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రైవేట్ రంగాన్ని అభివృద్ధి చేయడానికి సలహా సేవలను అందించే అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. ఇది 1956 సంవత్సరంలో స్థాపించబడింది మరియు దీని ప్రధాన కార్యాలయం వాషింగ్టన్ (Washington DC) లో ఉంది. 184 సభ్య దేశాలతో పనిచేస్తుంది. పేదరికాన్ని నిర్మూలించడం, విద్య మరియు ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు స్థిరమైన వ్యవసాయ అవకాశాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా అభివృద్ధి చెందుతున్న మరియు అభివృద్ధి చెందని దేశాలలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం దీని లక్ష్యం.

బహుళజాతి పెట్టుబడి బాధ్యత ఏజెన్సీ (MIGA)

ఇది రాజకీయ ప్రమాద బీమా మరియు క్రెడిట్ విస్తరణ బాధ్యతను అందించే బహుళజాతి ఆర్థిక సంస్థ. ఈ సంస్థ అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజకీయ మరియు వాణిజ్యేతర నష్టాలకు వ్యతిరేకంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అందించేందుకు భద్రతను కల్పిస్తుంది. దీని ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉంది. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది.

పెట్టుబడి వివాదాలను పరిష్కరించే అంతర్జాతీయ కేంద్రం (ICSID)

పెట్టుబడి వివాదాలను పరిష్కరించే అంతర్జాతీయ కేంద్రం అనేది అంతర్జాతీయ వివాదాలలో రాజీ మరియు మధ్యవర్తిత్వం అందించడానికి 1966లో స్థాపించబడిన స్వయంప్రతిపత్త సంస్థ. ఇది వాషింగ్టన్‌లో ఉంది.

11th_Commerce_Telugu_Chapter 27.indd 281 22-02-2023 12:28:56

అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) అనేది వాషింగ్టన్ నగరంలో ప్రధాన కార్యాలయం కలిగిన అంతర్జాతీయ సంస్థ. ఇది 1945 డిసెంబర్ 27న బ్రిట్టన్ వుడ్ కాన్ఫరెన్స్ సిఫార్సుపై స్థాపించబడింది. ఇందులో 189 సభ్య దేశాలు ఉన్నాయి. ఇది సభ్య దేశాలకు

వారి వాణిజ్య చెల్లింపులలో అసమానతలను భర్తీ చేయడానికి స్వల్పకాలిక రుణాన్ని అందిస్తుంది.

అంతర్జాతీయ ద్రవ్య నిధి యొక్క లక్ష్యాలు

అంతర్జాతీయ ద్రవ్య నిధి యొక్క లక్ష్యాలు ఈ క్రింది విధంగా పేర్కొనబడింది.

ఎ. అంతర్జాతీయ ద్రవ్య సహకారాన్ని ప్రోత్సహించడం

బి. సమతుల్య అంతర్జాతీయ వర్తకాన్ని నిర్ధారించడం

సి. మారకపు రేటు స్థిరత్వాన్ని నిర్ధారించడం

డి. బహుపాక్షిక చెల్లింపులను ప్రోత్సహించడం ద్వారా మారకపు పరిమితులను తొలగించడం లేదా తగ్గించడం.

ఇ. దేశాల మధ్య వాణిజ్య చెల్లింపుల సమతుల్యతను సర్దుబాటు చేయడానికి సభ్య దేశాలకు ఆర్థిక సహాయం అందించడం

ఎఫ్. చెల్లింపు సమతుల్యతలో సంభవించే అసమానతను తగ్గించడం.

అంతర్జాతీయ ద్రవ్య నిధి యొక్క విధులు

అంతర్జాతీయ ద్రవ్య నిధి యొక్క విధులు ఈ క్రింద విధంగా ఇవ్వబడ్డాయి.

1. ఇది అంతర్జాతీయ స్థాయిలో స్వల్పకాలిక క్రెడిట్ సంస్థగా పనిచేస్తుంది.
2. ఇది మార్పిడి రేట్ల సాధారణ సర్దుబాట్లు చేయడానికి సహాయపడుతుంది.
3. ఇది సభ్య దేశాల కరెన్సీలను కలిగి ఉంటుంది. దీని నుండి అరువు తీసుకున్న సభ్య దేశాలు కరెన్సీ విలువను పొందవచ్చు.
4. మంచి బలమైన ఆర్థిక మరియు ద్రవ్య విధానాన్ని అనుసరించే దేశాలను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక స్థిరత్వం మరియు ప్రపంచ వృద్ధికి దారితీస్తుంది.
5. సభ్య దేశాల సమర్థవంతమైన విధానాలను బలోపేతం చేయడానికి మరియు అమలు చేయడానికి సాంకేతిక సహాయం మరియు శిక్షణను అందిస్తుంది. బ్యాంకింగ్, ఆర్థిక, ద్రవ్య మరియు వినిమయ విధానాలను రూపొందించడంలో సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది.
6. ఇది సభ్య దేశాల వాణిజ్య సమతుల్యతలో సంభవించే అసమానతలను సర్దుబాటు చేయడానికి సహాయపడుతుంది.

మీకు తెలుసా?

ప్రత్యేక సొంతవాడకాల (డ్రాయింగ్) హక్కులు

ప్రత్యేక సొంతవాడకాల హక్కులు అని పిలవబడేవి 1969 లో అంతర్జాతీయ ద్రవ్య నిధి అదనపు అంతర్జాతీయ రిజర్వ్ ఆస్తిగా రూపొందించింది. దీనినే పేపర్ గోల్డ్ అంటారు. ప్రారంభంలో 1973 వరకు ప్రత్యేక సొంతవాడకాల హక్కుల విలువ ఒక (SDR) డాలర్‌కు సమానమైన 0.888671 గ్రాముల స్వచ్ఛమైన బంగారం విలువగా నిర్ణయించబడింది. 1973లో బ్రిటిష్ వుడ్ వ్యవస్థ పతనం తర్వాత, ప్రత్యేక సొంతవాడకాల హక్కులు కరెన్సీల బాస్కెట్‌గా పిలువబడింది. 2016, అక్టోబర్ 1 నుండి ప్రత్యేక సొంతవాడకాల హక్కుల బాస్కెట్‌లో (SDR) డాలర్, యూరో, చైనీస్ రెన్మిన్బి, జపనీస్ యెన్ మరియు బ్రిటిష్ పౌండ్ స్టెర్లింగ్ ఉన్నాయి. ప్రత్యేక సొంతవాడకాల హక్కుల విలువ అంతర్జాతీయ ద్రవ్య నిధి వెబ్‌సైట్‌లో ప్రతిరోజూ ప్రచురించబడుతుంది.

ఇది లండన్ సమయానికి మధ్యాహ్నం గమనించిన స్పాట్ ఎక్స్చేంజ్ రేట్ల ఆధారంగా (US) డాలర్లలో ప్రతి కరెన్సీ బాస్కెట్ విలువ మొత్తంగా లెక్కించబడుతుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సభ్య దేశాలకు వారి కోటాకు అనులోమానుపాతంలో ప్రత్యేక సొంతవాడకాల హక్కులను కేటాయిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధికి చెందిన సభ్యుడు స్వచ్ఛంద మార్పిడి కోసం ప్రత్యేక సొంతవాడకాల హక్కులను మార్పిడి చేసుకోవచ్చు లేదా అంతర్జాతీయ ద్రవ్య నిధి నిర్దేశించిన విధంగా ఉచితంగా ఉపయోగించే కరెన్సీలను మార్చుకోవచ్చు. అంతేకాకుండా, వాణిజ్య చెల్లింపుల నిల్వలో అసమతుల్యతను సరిచేయడానికి సభ్యులు అనుకూలమైన వడ్డీ రేటుతో అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి రుణం తీసుకోవచ్చు.

11th_Commerce_Telugu_Chapter 27.indd 282 22-02-2023 12:28:56

అంతర్జాతీయ ద్రవ్య నిధి మరియు భారతదేశం
Free Convertibility of Indian Rupee

అంతర్జాతీయ ద్రవ్య నిధిని స్థాపించిన తర్వాత భారత రూపాయి విలువ ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి.గతంలో ఇది పౌండ్ స్టెర్లింగ్‌తో ముడిపడి ఉంది మరియు విదేశీ మారకపు విలువను నిర్ణయించారు. దీని విలువ ఇప్పుడు బంగారం ఆధారంగా నిర్ణయించబడుతుంది మరియు సులభంగా మార్చగలిగే కరెన్సీగా మారింది.

1. అభివృద్ధి కార్యకలాపాలకు రుణం

భారతదేశం తన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి వివిధ రకాల రుణ సౌకర్యాలను పొందింది.

2. విదేశీ కరెన్సీని కొనుగోలు చేసే సామర్థ్యం

అభివృద్ధి కార్యకలాపాల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు విదేశీ కరెన్సీలను కొనుగోలు చేయవచ్చు.

3. నిపుణుల సలహా

ఆర్థిక సమస్యలను పరిష్కారానికి భారతదేశం అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి నిపుణుల సలహాలను కోరుతుంది. ఇది తన 5 సంవత్సరాల ప్రణాళికకు ఆర్థిక సహాయం చేయడానికి సంబంధించి భారతదేశానికి విలువైన సలహాలను అందించింది.

4. సకాలంలో సహాయం

భారతదేశం తన వాణిజ్య చెల్లింపుల నిల్వలలో లోటును తాత్కాలికంగా తొలగించడానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి సకాలంలో సహాయాన్ని పొందింది. 1966లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం తర్వాత అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి భారతదేశమునకు సహాయాన్ని అందించింది. ఇది ముడి చమురు కొరతను అధిగమించేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి సహాయాన్ని పొందింది. 1980 మరియు 1983 మధ్య భారతదేశంలో ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి సహాయం పొందింది.

5. ప్రకృతి విపత్తు సమయంలో ఆర్థిక సహాయం

వరదలు, కరువు, భూకంపాలు మరియు చైనా మరియు పాకిస్తాన్‌ల ఆక్రమణ వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడిన ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి భారతదేశం మరింత ఆర్థిక సహాయాన్ని పొందింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి సాంకేతిక సహాయాన్ని అందుకుంటుంది.

6. ప్రపంచ బ్యాంకులో సభ్యత్వం

అంతర్జాతీయ ద్రవ్య నిధిలో భారతదేశ సభ్యత్వం ఉన్నదాని ఆధారంగా ప్రపంచ బ్యాంకులో సభ్యత్వం పొందవచ్చు.

7. 1991 ఆర్థిక సంక్షోభం సమయంలో సహాయం

1990లో భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. భారత ప్రభుత్వం దాదాపు దివాళా తీసే దశకు చేరుకుంది. ఇది తన బంగారు నిల్వలను



సరళీకృత మారకపు రేటు నిర్వహణ వ్యవస్థ (LERMS)

సరళీకృత మారకపు రేటు నిర్వహణ వ్యవస్థ 1992-93 బడ్జెట్‌లో ప్రవేశపెట్టబడింది. సరళీకృత మారకపు రేటు నిర్వహణ వ్యవస్థలో, ఎగుమతిదారులు వస్తువులు లేదా సేవల గ్రహీతలు మరియు విదేశాల నుండి చెల్లింపులను స్వీకరించేవారు తమ విదేశీ మారకపు రసీదులలో ఎక్కువ భాగాన్ని మార్కెట్ నిర్ణయించిన ధరలకు విక్రయించవచ్చు అదేవిధంగా, వస్తువులు లేదా సేవలను దిగుమతి చేసుకోవాల్సిన లేదా విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉన్నవారు తమ లావాదేవీలు సరళీకృత మారకపు నియంత్రణ వ్యవస్థలో అర్హత కలిగి ఉంటే, అధీకృత డీలర్ల నుండి మార్కెట్ నిర్ణయించిన ధరలకు విదేశీ మారకాన్ని కొనుగోలు చేయవచ్చు. అయితే, నిర్దిష్ట ప్రాధాన్యత దిగుమతులు మరియు లావాదేవీలకు సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారిక రేట్ల వద్ద విదేశీ మారక ద్రవ్యాన్ని అందుబాటులో ఉంచడానికి పథకంలో ఏర్పాట్లు చేయబడ్డాయి.

11th_Commerce_Telugu_Chapter 27.indd 283 22-02-2023 12:28:56

తనఖా పెట్టడం ద్వారా వాణిజ్య చెల్లింపుల నిల్వ సంక్షోభాన్ని పరిష్కరించడానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి సహాయం పొందింది.

27.04 దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సంఘం (South Asian Association for Regional Co-Operation-SAARC)

దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సంఘం అనేది దక్షిణాసియాలోని దేశాల ప్రాంతీయ అంతర్ ప్రభుత్వ సంస్థ మరియు ఆ దేశాల భౌగోళిక రాజకీయాల సంఘం. సభ్య దేశాలలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్, శ్రీలంక, పాకిస్తాన్ మరియు మాల్దీవులు ఉన్నాయి. ఇది 1985 డిసెంబర్ 8న స్థాపించబడింది. దీని కార్యాలయం బంగ్లాదేశ్‌లోని ఢాకాలో స్థాపించబడింది.

దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సంఘం యొక్క లక్ష్యాలు

దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సంఘం యొక్క లక్ష్యాలు క్రింది వాటిని కలిగి ఉన్నాయి.

1. ఆసియా ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడం
2. సభ్య దేశాలలో ఆర్థికాభివృద్ధి, సామాజిక కార్యక్రమాలు మరియు సాంస్కృతిక అభివృద్ధిని సాధించడం.
3. సభ్య దేశాలలో ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేయడం
4. సభ్య దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు మరియు అంతర్జాతీయ మరియు ప్రాంతీయ సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం.
5. ప్రాంతంలోని సభ్య దేశాల మధ్య శాంతిని కొనసాగించడం.

కౌన్సిల్

అగ్రస్థానంలో ఉన్న దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం సభ్యదేశాల నాయకులచే ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కలుస్తుంది. ప్రధాన కార్యాలయం నేపాల్‌లో ఉంది. దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం సభ్యులచే నియమించబడిన సెక్రటరీ జనరల్ నేతృత్వంలో ఉంటుంది.

విధులుజి

దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం యొక్క విధులు హైలైట్ చేయబడ్డాయి.

1. అభివృద్ధి ప్రణాళికను పర్యవేక్షించడం మరియు సమన్వయం చేయడం
2. దేశాల మధ్య ప్రాంతీయ ప్రాధాన్యతలను నిర్ణయించడం
3. ప్రాంతం లోపల మరియు వెలుపల సహకారాన్ని సమీకరించడం.
4. సభ్య దేశాలకు ఫైనాన్సింగ్ కోసం విధానాలతో వ్యవహరించడం

ముఖ్య పదాలు

ప్రపంచ వర్తక సంస్థ (WTO)
స్థూల జాతీయోత్పత్తి (GDP)
సుంకాలు మరియు వర్తకంపై సాధారణ ఒప్పందం (GATT)
ప్రత్యేక సొంతవాడకాల (డ్రాయింగ్) హక్కులు (SDR)
పునర్నిర్మాణం మరియు అభివృద్ధి కోసం అంతర్జాతీయ బ్యాంక్ (IBRD)
అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF)

సొంత ఆలోచన

i. ప్రపంచ వర్తక సంస్థ అంతర్జాతీయ వ్యాపారంలో కీలక పాత్ర పోషించింది.
ii. ప్రపంచాన్ని ప్రపంచ గ్రామంగా మార్చేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి, పునర్నిర్మాణం మరియు అభివృద్ధి కోసం అంతర్జాతీయ బ్యాంకు మరియు దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం మొదలైన వాటి పాత్ర.

భవిష్యత్ అభ్యాసం కోసం

i. ప్రపంచ వాణిజ్య సంస్థ – కొత్త ఒప్పందాలు
ii. అంతర్జాతీయ వ్యాపారంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రపంచ బ్యాంకు మరియు దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సంఘం ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి.

11th_Commerce_Telugu_Chapter 27.indd 284 22-02-2023 12:28:56

అభ్యాసము

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. సుంకాలు మరియు వర్తకంపై సాధారణ ఒప్పందంపై సంతకం చేసిన తేదీ _____

ఎ. 30-అక్టోబర్-1947
బి. 29-అక్టోబర్-1947
సి. 28-అక్టోబర్-1947
డి. 26-అక్టోబర్-1947

2. ప్రపంచ వర్తక సంస్థ _____ న స్థాపించబడింది.

ఎ. 1-1-1996
బి. 1-1-1997
సి. 1-1-1995
డి. 1-1-1994

DQRU2

3. ప్రపంచ వర్తక సంస్థ యొక్క ప్రధాన కార్యాలయం _____ లో ఉంది.

ఎ. న్యూయార్క్
బి. లండన్
సి. జెనీవా
డి. బ్రెజిల్

4. ప్రపంచ వర్తక సంస్థ యొక్క రోజువారీ పరిపాలన _____ కి అప్పగించబడింది.

ఎ. కార్యనిర్వాహక మండలి
బి. జనరల్ కౌన్సిల్
సి. అడ్మినిస్ట్రేటివ్ కౌన్సిల్
డి. జనరల్ బాడీ

5. ప్రపంచ బ్యాంకు _____ లో ఉంది.

ఎ. వాషింగ్టన్ డిసి
బి. న్యూయార్క్
సి. టోక్యో
డి. హాంకాంగ్

జవాబులు

1. ఎ 2. సి 3. సి 4. బి 5. ఎ

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు.

1. ప్రపంచ వర్తక సంస్థ అనగా నేమి?
2. ప్రపంచ బ్యాంకు అంటే మీ ఉద్దేశం ఏమిటి?
3. ప్రత్యేక సొంతవాడకాల (డ్రాయింగ్) హక్కులు అనగా నేమి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. అంతర్జాతీయ ద్రవ్య నిధి IMF యొక్క ఏవైనా మూడు లక్ష్యాలను వ్రాయండి
2. దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సంఘం SAARC యొక్క విధులను పేర్కొనండి. (ఏదైనా 3)
3. ప్రపంచ వర్తక సంస్థ WTO యొక్క ఏవైనా మూడు ప్రయోజనాలను వ్రాయండి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు.

1. ప్రపంచ వర్తక సంస్థ WTO యొక్క లక్ష్యాలను సూచించండి (ఏదైనా 5)
2. అంతర్జాతీయ ద్రవ్య నిధి IMF యొక్క విధులను వ్రాయండి (ఏదైనా 5)

పరిశీలనా గ్రంథాలు

1. ISC Commerce by S B Gupta - S Chand's Company Ltd New Delhi.2017
2. International Business Theory and Practises by Ghanshyam Sharma-Centrum Press-2012
3. Experiencing International Business Management by Routledge-2017

11th_Commerce_Telugu_Chapter 27.indd 285 22-02-2023 12:28:56

యూనిట్ VIII అంతర్జాతీయ వాణిజ్యము

అధ్యాయం **28**

వర్తకపుశేషం మరియు చెల్లింపుల శేషం
(BALANCE OF TRADE AND BALANCE OF PAYMENTS)

பொறையொருங்கு மேல்வருங்கால் தாங்கி இறைவற்கு
இறையொருங்கு நேர்வது நாடு. -குறள் 733

Couplet:

A kingdom is that which can bear any burden that may be pressed on it (from adjoining kingdoms) and (yet) pay the full tribute to its sovereign.

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. చెల్లింపుల శేషం అర్థం, నిర్వచనం మరియు నిర్మాణం అనువాటిని గురించి వివరించుట

ii. వ్యాపార శేషం అర్థము, నిర్వచనం మరియు నిర్మాణం అనువాటిని గురించి వివరించుట.

వ్యాపార శేషం మరియు చెల్లింపుల శేషం అనువాటిని అంతర్జాతీయ వాణిజ్యములో ముఖ్యమైన అంశాలుగా కలవు ఈ రెండింటి వివిద అంశము గూర్చి ఈ పాఠంలో వివరించబోతున్నది.

28.01 చెల్లింపుల శేషం (Balance of Payments)

అర్థం

నిర్దిష్టమైన ఒక కాలములో ఒక దేశములో నివశించువారికి ఇతర దేశాలలో నివశించు వారికి మధ్య ఏర్పడు అన్ని ఆర్థిక కలాపాలను సరైన నమోదులో ఒక నివేదికను చెల్లించుటను "చెల్లింపుల శేషం " అగును (ఉదా ॥ కు ఒక సం॥ ము)

వీటిలో ఎగుమతిలో ఏర్పడు చెల్లింపులు మరియు వసూలు ఒక దేశములో నివశించు వారు పొందబడు సరకులు మరియు సేవలు చేర్చబడివుండును. దిగుమతి సమయంలో వారు చెల్లించిన మొత్తము అందించబడిన సేవలు మన దేశమునుండి విదేశములకు మార్చబడిన మూలదనము అనుననవి చేర్చబడినవి.

చెల్లింపుల శేషం తయారీ ఉద్దేశము (Purpose of Preparing Balance of Payments)

చెల్లింపుల శేషం అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ద్రవ్య స్థితిని విశ్లేషించడానికి ప్రధానా సాధనమును ఇది ఒక నిర్దిషమైన కాలములో సంస్థలో జరిగిన నగదు ప్రక్రీయలు సంస్థయొక్క వసూలు, చెల్లింపుల ఖాత వంటివి దేశానికి అందిస్తుంది.

దేశము యొక్క వాణిజ్య పథకములు మరియు ద్రవ్యయం ద్రవ్య అమర్చాడములో చేల్లింపు శేషం సహాయపడును. విధాని నిర్ణయాలు తీసుకోవడంలో దాని ముఖ్యమైన వాణిజ్యభాగస్వాముల యొక్కచేల్లింపు శేషం స్థితిని నిశితంగా ప్రభుత్వంగమనించండి. ఒక దేశము దాని అభివృద్ధికి కావలసినంత ఆర్థిక ఉత్పతిని చేయువలసియున్నది. సంవత్సరమునకు లేక మూడు నెలలకు నీవేదకను సంమర్పించ వలయును.

11th_Commerce_Telugu_Chapter 28.indd 286 22-02-2023 12:32:26

చెల్లించు శేషం యొక్క నికరఫలితం (Net Result Revealed by BOP)

చెల్లింపుల శేషం ఒక దేశము యొక్క ఎగుమతి దాని దిగుమతి కన్నా అదికముగా వున్నమెడల మిగులు సూచించును. ఈ విదమైన పరిస్థితులు ప్రభుత్వము మరియు నివాసులు సురక్షితముగా వుండుటను సూచించును. అవి స్వదేశీయ ఉత్పత్తుకి కావలసిన మూలదనము అందించు స్థితిలో కలదు. ఈ విధమైన అనుకూల పరిస్థితులలో ఒతర దేశాలకు ఋణాలు అందించుటకు ఆ దేశ సరుకులను కానుగోలు చేయుటకు దాని యొక్క ఆర్థిక పరిస్థితులు అదికరించును. అత్యదిక ఎగుమతి కారణముగా దేశము యొక్క అర్థిక అభివృద్ధి కాలక్రమీణ అదికరించును. ఇది దృడమైన స్వదేశీయ మార్కెట్‌ను సృష్టించును. ఇది కరెన్సి మార్పుల హెచ్చు తగ్గుల నుండి ఆర్థికమును కాపాడును

ఒక దేశము యొక్క దిగుమతి అనునది ఎగుమతి కన్నా అదికముగా ఉండుట వలన కొరతలను సూచించునదిగా వుండును. ఈ విధమైన పరిస్థితులు అనునవి దిగుమతి చేయుటకు అవసరమగు మొత్తమును ఇతర దేశాలనుండి. ఋణముగా పొందవలసిన పరిస్థితులకు దారితిస్తుంది. ఇది తాత్కాలికముగా తక్కువ కాల ఆర్థిక అభివృద్ధిని ఏర్పాటుచేస్తుంది. ఇది భవిష్యత్తులో తమ యొక్క జీతమును ఋణాలుగా ఇచ్చుటకు సమ్మతించి ప్రస్తుత చదువుల ఖర్చులకు విద్యార్థుల బ్యాంకునుండి విద్యాఋణం పొందుట వంటివి.

నిర్వచనం (Definition)

అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం నివేదనలు అందించు దేశాలు, నిర్దిష్ట కాలములో అన్ని ఆర్థిక లావాదేవీలు సరైన ఒక క్రమబద్దమైన నమోదు, కాలానికి చెల్లించు శేషం అగును.

డోమిని సల్వటోరిన్ ప్రకారం (In the words of Domini Salvatore)

నిర్దిష్టమైన కాలములో సాదారణముగా ఒక కాలండర్ సం॥లో ఇతర అన్నిదేశాలలో నివశించువారితో ఒక దేశములో నివశించు వారి యొక్క అన్ని నడవడికలు, ఉద్దేశాలు నమోదు చేయబడు ఒక గాలరీ నివేదికయే చెల్లింపుల శేషం స్థితి అగును.

చెల్లించు శేషం యొక్క లక్షణాలు (Features of Balance of Payments)

చెల్లించు శేషం యొక్క లక్షాణము ఈ క్రింద పేర్కొనబడినవి.

1. ఇది ఒక దేశము మరియు ప్రపంచములోని ఇతరదేశాలకు మధ్య గల క్రమబద్దమైన నమోదు అగును.
2. ఇది మూడు నెలలకు ఒక సారి లేదా 12 నెలలకు ఒక సారి తయారుచేయబడును.
3. ఇది కంటికి కనిపించే వంటివి లేదా కంటికి కనిపించని వంట్టి ఆర్థిక లావాదేవీలను కల్గియుండును.
4. ఇది ప్రస్తుతం జరిగే అకౌంటింగ్‌లు మూలదన అకౌంటింగ్‌లు నమోదు చేయబడు అన్ని ఆర్థిక లాదాదేవిలను కలిగియుండును.
5. ఆర్థిక లావాదేవిలు జంట్టపద్దు పద్దతి ప్రకారం నమోదు చేయబడుచున్నది. దాని ప్రకారం వసూలు, క్రెడిట్ నివేదిక, చేల్లింపులు డేబిట్ నివేదిక నమోదు చేయుబడుచున్నవి.
6. ఒక విదేశీయ వాణిజ్యములో ఒక దేశము యొక్క స్థితిని చూపించుచున్నది.
7. ఇతర దేశాలకు చెల్లించాల్సిన చేల్లింపుకన్న పొందవలసినవి వసూలు అధికముగా వుండుట వలన చెల్లించు స్థితి అనుకూల లేదా మిగిలు స్థితిని చూపించును. ఇతర దేశాలకు చెల్లించాల్సిన చేల్లింపు కన్న పొందాల్సినవి. వసూలు తక్కువగా వుండునప్పుడు అది ప్రతికుల లేదా కొరత స్థానాన్ని చూపించును.
8. జ్వరమాని మానవుని శరీరములోని ఉష్ణోగ్రతను తెలియజేయు విధముగానే చేల్లింపు శేషం దేశము యొక్క ఆరోగ్యమైన ఆర్థిక స్థితిని తెలుసుకొనుటకు ఉపయోగపడును– అనుకూలమైన చెల్లించు శేషం ఒక దేశము యొక్క ఆర్థిక అభివృద్ధిని. ప్రతికూలమైన చెల్లించు శేషం, ఒక దేశము యొక్క ఆర్థికము వెనుకంజవేయుటను సూచించును.

11th_Commerce_Telugu_Chapter 28.indd 287 22-02-2023 12:32:26

28.02 వ్యాపార శేషం (Balance of Trade)

అర్థము

వ్యాపార శేషం అనునది ఒక సం॥లో ఒక దేశము యొక్క ఎగుమతి మరియు దిగుమతిని తెలియజేయును. ఒక దేశము యొక్క ఎగుమతి కన్నా వాని దిగుమతి కొలత తక్కువగా వున్న యెడల అది అనుకూలమైన వ్యాపార శేషం తెలియజేయును. ఒక దేశము యొక్క ఎగుమతి కన్నా దాని దిగుమతి కొలత అధికముగా వున్నచో అవి ప్రతికూల వ్యాపారశేషం సూచించును.

చెల్లింపుల శేషం మరియు వాణిజ్య శేషం

చెల్లింపుల శేషం మరియు వాణిజ్య శేషం మధ్యగల వ్యత్యాసాలు ఈ క్రింద పేర్కొనబడినవి.

చెల్లింపుల శేషం ఆకృతి

చెల్లించు శేషం నాలుగు వర్గాలుకలవు. అవి ప్రస్తుత ఖాతా, మూలధనఖాతాలు మరియు మూలధన ఖాతాలు అనువాటిని గురించి తెలుసుకొందాము.

వాడుక ఖాతాలు ప్రస్తుత ఖాతా (Current Account)

చెల్లించు స్థితి వాడుక ఖాతాలో రెండు వర్గాలు కవు.

చెల్లింపుల శేషం వాణిజ్య శేషం మధ్యగ ల తేడాలు

ఆదారలు	చెల్లింపుల శేషం	వాణిజ్యశేషం
1. అర్ధము	ఒక నిర్దిష్ట కాలములో ఒక దేశములోని నివాసులకు, ఇతర దేశాలలోని నివాసులకు మధ్య ఏర్పడు అన్ని ఆర్థిక లావాదేవిల సరైన నమోదు ఒక సమోరు అగును.	ఒక దేశము యొక్క ఎగుమతి మరియు దిగ ుమతి విలువలకు మధ్య గల నికర విలువలను సూచించును.
2. లావాదేవిల ప్రాత	ఇది సరకులు మరియు సేవలశో సంబందము కల్గిన లావాదేవిలు రెండింటిని నమోదుచుయును.	ఇది సరకులకు సంబందించిన లావాదేవిలను మాత్రమేనముదు చేయును.
3. మూలధన లావాదేవిల	ఇది మూలధన లావాదేవిలను నమోదు చేయును.	ఇది మూలధన లావాదేవిలను నమోదుచేయదు.
4. నిర్మాణము	ఇందులో వాణిజ్య శేషం సేవల శేషం ఒక పేజీలో చెల్లించుట మార్పిడి మరియు మూలధన లావాదేవిలను సూచించును.	చెల్లింపుల శేషం వాడుక ఖాతాలో ఒక భాగం అగును.
5. నికర ప్రభావం స్థానము.	ఎల్లప్పుడూ పొందుట మరియు చెల్లించుట సమతుల్యంగా వుండును.	ఇది అనుకూలముగానో లేదా ప్రతికూలముగానో సమతుల్యము గానో ఉండును.
6. ఆర్థిక పరిస్థితుల తెలియజేయును	దేశము యొక్క ఆర్థిక అభివృద్ధిని నెఱుతుల్యంగా సహాయపడును.	దేశము యొక్క ఆర్థిక అభివృద్ధిని సూచించటం లేదు.
7. ప్రతికూలమైన పరిస్థతులను సరిదిద్దడం	ప్రతికూలమైన చెల్లింపుల శేషం లోటు బాట్లకు దారితీయును	ప్రతి కులమైన వాణిజ్య పరిస్థితులు అనుకూలమైన చెల్లింపుల శేషం పరిస్థితులుగా మార్చవచ్చును.

11th_Commerce_Telugu_Chapter 28.indd 288 22-02-2023 12:32:26

వర్తమాన ఖాతా

పరపతి	వ్యయ అంశాలు
1. సరుకుల ఎగుమతి (కనబడునది)	1. సరుకుల దిగుమతి
2. కనబడని ఎగుమతులు	2. కనబడని దిగుమతులు
1. అంతర్జాతీయ రవాణా సేవల విక్రయం 2. అంతర్జాతీయ బ్యాంకింగ్ సేవల విక్రయం 3. అంతర్జాతీయ కబీమా సేవల విక్రయం 4. విదేశాల పెట్టుబడి మరియు ఋణమొత్తాలపై ఆదాయరాబడి 5. భారతదేశంలో విదేశీ యాత్రికుల ఖర్చులు, వ్యయాలు	1. విదేశాల నుండి రవాణా సేవల కొనుగోలు 2. విదేశాల నుండి బ్యాంకింగ్ సేవల కొనుగోలు 3. విదేశాల నుండి బీమా సేవల కొనుగోలు 4. భారతీయులు విదేశాలను సందర్శించుట 5. విదేశాల నుండి ఇతర సేవల కొనుగోలు 6. స్వదేశంలో ఇంటి నిర్మాణ రుణంపై వడ్డీ

1. కనిపించే వాణిజ్యం – వస్తువుల దిగుమతి మరియు ఎగుమతి
2. కనిపించని వాణిజ్యం – బ్యాంకింగ్, షిప్పింగ్ శాఖ, భీమా, రవాణా మరియు ప్రయాణం అను సేవలను పొందుట మరియు చెల్లించుట.

మూలధన ఖాతా (CAPITAL ACCOUNT)

మూలధన ఖాతాలో మూడు వర్గాలు కలవు.

1. ప్రైవేట్ మూలధనం
2. బ్యాంకింగ్ మూలధనం
3. కార్యాలయమునకు సంబందించిన మూలధనం

1. ప్రైవేట్ మూలధం

ప్రైవేట్ మూలధనం విదేశీయ పెట్టుబడులు, దిర్ఘకాల ఋణాలు డ్రిబెంచర్లు) మరియు విదేశీయ ద్రవ్య డిపాజిట్ అనునవి కలిగియుండును.

2. బ్యాంకింగ్ మూలధనం

విదేశీయ చలామణినిని చేయుటకు అదికారమును కల్గిన వాణిజ్య బ్యాంకులు సహకార బ్యాంకులు బాహ్య నిదులకు సంబందించిన ఆస్తులు మరియు బాధ్యతల పరిమాణం, బ్యాంకు మూలధనంలో చేరివుంటుంది.

3. కార్యాలయాలకు సంబందించిన మూలధనం

కార్యాలయాలకు సంబందించిన మూలధనములో విదేశీయ ధనం, ప్రభుత్వం దగ్గర గల ప్రత్యేక హక్కులు, అను రకాలు గల రిజర్వు బ్యాంకు ఆస్తులు అనునవి చేరివుంటాయి.

పదకోశము

1. చెల్లింపుల శేషం
2. వాణిజ్య శేషం
3. ప్రస్తుత ఖాతా
4. మూలధన ఖాతా



భవిష్యత్ అభ్యసనకు

1. చెల్లింపుల శేషం మరియు వాణిజ్యయల యొక్క ప్రభావం
2. ప్రపంచీకరణ గ్రామాల అవశ్యకత గ ూర్చి.



మన ఆలోచనకు

1. దేశము యొక్క ఆర్దిక అభివృద్ధికి చెల్లింపుల శేషం ఒక సాధనం.
2. చెల్లింపుల సమశేషం మరియు వాణిజ్య శేషం ముఖ్యత్వము

11th_Commerce_Telugu_Chapter 28.indd 289 22-02-2023 12:32:26

అభ్యాసము

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. ఒక దేశములో నివాసులకు వేరొక దేశములోని నివాసస్థులకు మధ్య జరగు లావాదేవిలు నమోదుచేయబడు నివేదిక
   ఎ) చెల్లింపుల సల్వత శేషం
   బి) వాణిజ్య శేషం శేషం
   సి) వసూలు చెల్లింపుల నివేదిక
   డి) అకౌంటింగ్ నివేదిక

2. చెల్లింపుల శేషంను కల్గియుండునది
   ఎ) ప్రస్తుత ఖాతా
   బి) మూలధన ఖాతా
   సి) రసీదు మరియు చెల్లింపుల ఖాతా
   డి) ప్రస్తుత ఖాతా మరియు మూలధన ఖాతా

3. విదేశీయల డిబెంచర్లు మరియు విదేశి కరెన్సిల భీమా నమోదు చేయబడునది.
   ఎ) కార్యాలయమును సంబందించిన మూలధనం
   బి) ప్రైవేట్ మూలధనం
   సి) బ్యాంకు మూలధనం
   డి) కార్యాలయానికి సంబందించిన మూలధనంలేదా విదేశియ కరెన్సీల విలువ

4. కార్యాలయానికి సంబందించిన మూలదనం అనునది
   ఎ) బారత దేశ రిజర్వు బ్యాంకు విదేశీయ కరెన్సి విలువ
   బి) ప్రభుత్వ ప్రత్యేక వాడుకాల హక్కు
   సి) అ) మరియు ఆ) రెండునూ
   డి) విదేశియ మూలధనము.

5. చెల్లింపుల శేషం మిగులును చూపించునది.
   ఎ) ఎగుమతి, దిగుమతి కన్నా అధికముగా వుండుట
   బి) దిగుమతి ఎగుమతి కన్న అధికముగా వుండుట
   సి) ఎగుమతి, దిగుమతి సమతుల్యముగా ఉండుట
   డి) దిగుమతి మరియు ఎగుమతి రెండునూ శేషంకు అదాకముగా ఉండుట

జవాబులు

1. ఎ 2. డి 3. బి 4. సి 5. ఎ

II. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

1. చెల్లింపుల శేషి అనగా నేమి?
2. వాణిజ్య శేషి అనగా నేమి?

III. క్లుప్త సమాధాన ప్రశ్నలు

1. ప్రస్తుత ఖాతాలో డెబిట్ వైపు కనబడే వర్గాలు ఏవె? (ఏవైనా 5)
2. మూలధన ఖాతాలో అమరియున్నవి ఏవి?

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. చెల్లింపుల శేషం లో ముఖ్యాంశాలు ఏవేని పదింటిని వివరించండి?
2. చెల్లింపుల శేషం వాణిజ్య శేషం మధ్యగల తేడాలు ఏవి? (ఏవైనా ఐదు).

పరిశీలన గ్రంథాలు

1. Hand book of Business studies by Preeti Sharma. Arihant Prakhashan Meerut
2. ISC Commerce by S B Gupta - S Chand's Company Ltd New Delhi.2017
3. International Trade by Jingon-Sulthan Chand- 2017

11th_Commerce_Telugu_Chapter 28.indd 290 22-02-2023 12:32:26

యూనిట్ VIII భారతదేశ ఒప్పంద చట్టం

అధ్యాయం
29

ఒప్పందము యొక్క అంశాలు (ELEMENTS OF CONTRACT)

செய்வானை நாடி வினைநாடிக் காலத்தோடு
எய்த உணர்ந்து செயல். -குறள் 516

Couplet:
Let king first ask, 'Who shall the deed perform?' and 'What the deed?' Of hour befitting both assured, let every work proceed.

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. ఒప్పందపు అర్థమును మరియు నిర్వచనాన్ని తెలుసుకోలరు.
ii. ఒప్పందము యొక్క అంశాలను తెలుసుకోగలరు.
iii. ఒప్పందములోని రకాలను తెలుసుకోగలరు.

29.01 అర్థము మరియు నిర్వచనము (Meaning and Definition)

నాగరిక సమాజంలో మన ప్రవర్తనలను నిశించే నియమల సమితి ని చట్టం అంటారు. కావున అనాగరిక సమాజానికి చట్టం అవసరం లేదు చట్టాన్ని గురించి ప్రతి ఒకరు తెలుసుకొని యుండాలి. ఒక వ్యక్తికి చట్టాన్ని గురించి తెలుయలేదన్నప్పటికీ అతనికి చట్టం నుండి మినహాయింపు ఉండదు.

సహజంగా జీవితంలో సత్ప్రవర్తన సమాజము క్రమశిక్షణ కొరకు రూపొందించబడిన ఒక నియామాన్నే చట్టం అంటారు. నాగరీక సమాజవృద్ధికి, సమాజంలో శాంతి, ఐకమత్యం, న్యాయం, సాంఘిక భద్రత మరియు క్రమశిక్షణ మొదలైనవి చట్టం సహాయంలో కొనసాగించుటకు వీలగును. ప్రతి దేశంలోను రాజ్యాంగ చట్టం, పౌరచట్టం, క్రిమినల్ చట్టం , పన్నుల చట్టం, కార్మిక చట్టం, వ్యాపార చట్టం మొదలగు చట్టాలు కలవు. ప్రతి చట్టాన్ని నిర్వహించడానికి ఒక ప్రభుత్వ శాఖ పనిచేస్తుంది.

భారతీయ ఒప్పంద చట్టం (The Indian Contract Act)

వాణిజ్య చట్టంలో భారతీయ ఒప్పంద చట్టం ముఖ్యమైన స్థానం కలిగియున్నది. భారతీయ ఒప్పంద చట్టం లేకుండా, వర్తకంచేయడం మరియు ఇతర వాణిజ్య కార్యకలపాలను నిర్వహించడం చాలా కష్టతరం. ఇది వర్తకలను మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. ఒప్పందంలో పాల్గొను వ్యక్తులు తమ హక్కులు మరియు విధులను

11th_Commerce_Telugu_Chapter 29.indd 291 22-02-2023 12:34:38



ఏర్పాటు చేసుకొనుటకు వీలగును. తమ విధులను నిర్వహించని యెడల నష్టపడిన వ్యక్తికి తగు పరిష్కారాలు చేయుటకు అవకాశం కల్పించును.

భారతీయ ఒప్పంద చట్టం ఏదో ఒక రీతిలో ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు పుస్తకములను కొనుగోలు చేయుట, చలనచిత్రాలను వీక్షించుట, బ్యాంకు నుండి రుణాలు పొందుట, బస్సులో ప్రయాణించుట మొదలగు పలు రోజువారి జీవిత కార్యకలాపాలు ఒప్పంద కార్యక్రమాలగును. భారతీయ ఒప్పంద చట్టం చాలాభాగం బ్రిటేషు చట్టాన్ని అనుసరించే రూపొందించబడినది. భారతీయ ఒప్పంద చట్టము 1872, సెప్టెంబరు 1 వ తేది నుండి జమ్ముకాశ్మీరీ మినిహా భారతదేశ మంతటా అమలులోకి వచ్చింది. సాధారణ సూత్రాలను ప్రతిపాదించి, వాణిజ్య కార్యకాలాపాలను నిర్వహించుటకు ఈ చట్టం వర్తిస్తుంది.

భారతీయ ఒప్పంద చట్టం రెండు భాగాలుగా విభజించబడియున్నది. అవి (There are two parts of Indian Contract Act namely)

1. సాధారణ ఒప్పందాలు
2. ప్రత్యేక ఒప్పందాలు

ఒప్పందం ముక్క అర్థము (Meaning of Contract)

భారతదేశ ఒప్పంద చట్టం 1872 ప్రకారం, ఒప్పందము అనునది చట్టముచే అమలుపరచబడు ఒక ఒడంబడిక చట్టముచే అమలుపరచబడిని ఒడంబడికలు ఒప్పందాలు కావు ఒకరికొకరు సమ్మతిని తెలియజేయు వాగ్దానము లేదా వాగ్దానాల సమితిని ఒడంబడిక అంటారు. ఒక ప్రతి ప్రాధనను అంగీకరించి నపుడు వాగ్దానము కలుగును. దీని

నిర్వచనము

ప్రతిపాదన సెక్షన్ 2 (9) ఒక వ్యక్తి ఒక పనిని చేయుటకో లేదా చేయకుండుటకో తన సమ్మతిని మరొకరికి తెలియజేసి, దాని ద్వారా ఆ పనిని చేయటకో లేదా చేయకుండుటకో అతని సమ్మతిని పొందుటకు ప్రయత్నించిన మొదటి వ్యక్తి ఆఫర్ లేదా ప్రతిపాదన చేసినట్లగును.

అంగీకారం (సెక్షన్ 2(b) ఏ వ్యక్తికి ప్రతిపాదన (ఆఫర్) ఇవ్వబడిందో ఆవ్యక్తి ఆ ప్రతిపాదనకు సమ్మతిని తెలియజేస్తే, ఆ చర్యను అంగీకారము అంటారు.

ఒడంబడిక (సెక్షన్ 2 (e) ఒకరికొకరు సమ్మతిని తెలియజేయు వాగ్దానము లేదా వాగ్దానాల సమితిని ఒడంబడిక అంటారు. ఒడంబడిక = ఆఫర్ + అంగీకారం.

సమ్మతి (సెక్షన్ 2(d) ప్రకారం హామీఇచ్చు వ్యక్తి యొక్క కోరిక మేర హామీని పొందినవారో లేదా ఇతరులో ఏదేని చర్యను చేసినట్లైనా లేదా చేయకుండిన లేదా చేయదునని లేదా చేయకుండుదనని హామి ఇచ్చినట్లైతే, ఈ చర్యను చేయుట లేదా చర్యను చేయకుండుటను సమ్మతి అని అంటారు.

ఒప్పందము (సెక్షన్ 2(h) చట్టముచే అమలుచేయబడు ఒడంబడికను ఒప్పందము అంటారు.



11th_Commerce_Telugu_Chapter 29.indd 292 22-02-2023 12:34:38

ద్వారా అంగీకరించబడిన ప్రతిపాదనంకు ఒడంబడిక అని తెలుస్తున్నది. ఒడంబడిక అనునది ఒక వ్యక్తి నుండి ప్రతిపాదన మరియు అవతలి వ్యక్తి నుండి అంగీకారం అను రెండిటిని కలిగియుండెను.

ఒడంబడిక = ప్రతిపావదన + అంగీకారం.

ఒప్పందం = ఒడంబడిక + చట్టముచే అమలు చేయుట.

29.02 క్రమబద్ధమైన ఒప్పందపు అంశాలు (Essentials of a Valid Contract)

సెక్షన్ 10 ప్రకారం, అన్ని ఒడంబడికలు ఒప్పందాలగును. వ్యక్తుల స్వేచ్ఛాసమ్మతిలో, అర్హత గల వ్యక్తులు, చట్టబద్ధమైన సమ్మతి కొరకు మరియు చట్టబద్ధమైన లక్ష్యమునుకు మరియు చెల్లని ఒప్పందం అని బహిర్గతంగా చెప్పబడిన ఒప్పందం. ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది మధ్యలో ఏర్పడితే అవి ఒప్పందాలగును.

1. ప్రతిపాదన మరియు అంగీకారం:

ఒడంబడికలో ఖచ్చితుగా ఇద్దరు వ్యక్తులు ఉండాలి. ఒక వ్యక్తి ప్రతిపాదనను ఇచ్చువారు మరియు మరొక వ్యక్తి దానిని అంగీకరించువారు.

2. చట్ట సంబంధము:

వ్యక్తుల మధ్య చట్ట సంబంధమును ఏర్పరచుకొను కోరిక ఉండవలెను. గృహ సంబంధ మరియు సాంఘిక ఒడంబడికలు ఏ విధంగాను ఒప్పందాలు కావు.

3. చట్టబద్ధమైన ప్రతిఫలం (సెక్షన్ 2 (d)

ఒప్పంద చట్టం సెక్సన్ .... ప్రకారము ప్రతిఫలం అనునది మనము నిర్వర్తించిన పనికి తిరిగి లభించు ఫలితమగును. ప్రతిఫలం లేని ఒడంబడికలు ఒప్పందాలు కావు. ప్రతిఫలం అనునది నగదు రూపంగానో లేదా వస్తువుగానో లేదా సేవ రూపంలో లేదా శ్రమ రూపంలోనో లేదా సలహాగానో లేదా తెలివిగానో ఉండవచ్చును. ప్రతిఫలం అనునది చట్టమునకు విరుద్ధముగానో సభ్యతలేనిదిగానో లేదా ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ఉండకూడదు.

4. చట్టబద్ధమైన లక్ష్యాలు (సెక్షన్ 23)

ఒడంబడిక యొక్క లక్షము చట్టబద్ధమైనదిగా మరియు న్యాయసమ్మతిమైనదిగా ఉండాలి. చట్టమునకు విరుద్ధముగానో లేదా సభ్యతలేనిదిగానో లేదా ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ఉండకూడదు. క్రిమినల్ చర్యకు పాల్పడుటకు ఇద్దరు వ్యక్తులు ఒడంబడిక ద్వారా ఒప్పందము చేసుకొనరాదు.

5. స్వేచ్ఛా సమ్మితి (సెక్షన్ 13 మరియు 14)

వ్యక్తుల సమ్మతి స్వేచ్ఛగాను మరియు నిజాయితిగాను ఉండాలి. ఒకే విషయాన్ని, ఒకే సమయంలో ఒకే లక్ష్యముతో స్వేచ్ఛగా ఆంగీకరించడాన్ని సమ్మతి అంటారు. అనగా ఏకాభిప్రాయమును కలిగియుండవలెను. బలవంతంగా ఒప్పించడం, తగని పలుకలడి, వంచన, తప్పుగా పేర్కోనడం లేదా తప్పు మొదలగు కారణాల వలన ఏర్పడు సమ్మతి సమ్మతిగా పరిగణించబడదు.

6. ఒప్పందదారుల అర్హత (సెక్షన్ 11)

ఒప్పందములో పాల్గొను అర్హతకలిగిన వ్యక్తులు ద్వారా చేసుకోబడు ఒడంబడికలు మాత్రమే ఒప్పందములు అగును. ఈ క్రింది వ్యక్తులు ఒప్పందాలు చేసుకొనుటకు అర్హులు అని చట్టం తెలియజేస్తుంది.

అ) చట్టబద్ధమైన అర్హత వయస్సు కలిగినవారు

ఆ) మన:స్థిమితం కలిగినవారు

ఇ) చట్టముచ అర్హతలేని వారుగా ప్రకటించబడనివారు.

7. నిబంధనల యొక్క నిశ్చయిత (సెక్షన్ 29)

ఒక ఒప్పందము చెల్లుబాటగునదిగా ఉండవలెనన్నా దాని నిబంధనలు సృష్టమైనవిగా ఉండవలెను. ఉదాహరణకు ..... అను వ్యక్తి నాకారును విక్రయించుటకు సమ్మతిస్తున్నాను. .... అని అనే వ్యక్తికి తెలియజేసెను. అను వ్యక్తి వద్ద 4 కారులు కలవు ఇక్కడ వాటిలో ఏకారును అమ్మతాడని తెలియజేయలేదు. ఈ ఒప్పందంలో నిబంధనలు సృష్టంగా లేవు.

11th_Commerce_Telugu_Chapter 29.indd 293 22-02-2023 12:34:38

8. అమలు పరిచే సాధ్యం (సెకన్ 56)

చేసుకొను ఒప్పందము అమలుచేయుటకు సాధ్యమైనదిగా ఉండెవలెను. అమలుపరచ వీలుకాని దానిని అమలుచేస్తానని పేర్కొను ఒడంబడిక ప్రారంభ దశలో అమలుపరచ వీలుకానిది కావున ఈ ఒప్పందము చెల్లదు.

9. చెల్లదు అని ప్రకటించబడనవి.

చట్టము ద్వారా అమలుపరచబడు వేలు కలవిగా ఒప్పందము ఉండాలి. కొన్ని ఒప్పందాలు బహిర్గతంగా చట్ట విరుద్ధమైనవి మరియు చట్టము ద్వారా చెల్లనివి అని ప్రకటించబడినది.

10. అవసరమగు చట్ట సాంప్రదాయాలు:

ఒప్పందం అనునది మౌఖికంగానో లేదా ప్రతపూర్వకంగానో ఉండవచ్చు. వ్రాయబడి, నమోదుచేయబడి ఉండవలెనని చట్టముచే చెప్పబడు ప్రత్యేక ఒప్పందము వ్రాతపూర్వకంగాను, నమోదు చేయబడి దృవీకరణ పత్రము పొంది ఉండవలెను. ఈ చట్ట సంబంధ సాంప్రదాయాలను పాటించని ఒప్పందాలు చట్టం ద్వారా అమలు పరచబడవు. ఉదాహరణకు నిర్ధిష్ట కాలపరిమితిలోవు తిరిగి చెల్లించు రుణ ఒప్పందము వ్రాతపూర్వకమైనదిగా ఉండవలెను.

అన్ని ఒపందాలు ఒడంబడికలగును, కానీ అన్ని ఒడంబడికలు ఒప్పందాలు కావు. ఒప్పందాలు రెండు రకాలుగా వర్గీకరించబడెను.

అ) చట్టముచే అమలుపరచ సాధ్యం కాని ఒప్పందం – చెల్లుబాటు తరమైన ఏ అంశాలు ఇందులో లేవు.

ఆ) చట్టముచే అమలుపరచ సాధ్యపడు ఒప్పందం– చెల్లుబాటు తరమైన అన్ని అంశాలు ఇందులో కలవు.

29.03 ఒప్పందముల వర్గీకరణం– ఒప్పందముల రకాలు (Classification of Contract)

TYPES OF CONTRACTS

I. ఒప్పందముల వర్గీకరణం (On the Basis of the validity)

ఒప్పందము మరియు ఒడంబడికల మధ్య గల వ్యత్యాసాలు:

S.No	ఆధారాలు	ఒప్పందం	ఒడంబడిక
1	నిర్వచనం	చట్టముచే అమలుపరచ సాధ్యపడు ఒడంబడిక ఒప్పందముగును.	ఒకరికొకరు ప్రతిఫలమును కలుగజేయు వాగ్ధానము లేదా వాగ్ధానాల సమితిని ఒడంబడిక అంటారు.
2	అమలు చేసే సామర్థ్యం	ప్రతి ఒడంబడిక అమలుపరచ సాధ్యమైనది.	అన్ని ఒడంబడికలు అమలు పరచ వీలైనవి కావు.
3	పరస్పర సంబంధం	ఒప్పందము ఒడంబడికను కలిగియుండును.	ఒక ఒడంబడిక అనునది ఒప్పందాన్ని కలిగినదికావు.
4	చెల్లుబాటు	న్యాయసమ్మతమైన ఒడంబడికలు మాత్రమే ఒప్పందములగును.	ఒడంబడికలు న్యాయసమ్మతమైనవి గాను మరియు న్యాయ విరుద్ధమైనవిగాను ఉంటాయి.
5	చట్టవరమైన బాధ్యత	ప్రతి ఒప్పందము న్యాయ సమ్మతమైన లక్ష్యమును కలిగియుండును.	ప్రతి ఒడంబడిక న్యాయసమ్మితమైన లక్ష్యమును కలిగి యుండనవసరం లేదు.

11th_Commerce_Telugu_Chapter 29.indd 294 22-02-2023 12:34:38



1. క్రమబద్ధమైన ఒప్పందము

చట్టం ద్వారా అమలుపరచలడు ఒక ఒడంబడికను చెల్లుబాటయ్యే ఒప్పందము అంటారు. ఉదాహరణకు .... అనే వ్యక్తి అతని కారును 2 లక్షలకు .... కి అమ్ముటేనని ఒప్పందము కుదుర్చుకున్నాడు. అలాగే – కూడా కొనుక్కోవడానికి ఒప్పుకొన్నాడు. ఇది ఒక చెల్లుబాటయ్యే ఒప్పందము.

2) చెల్లని ఒప్పందం 2(j)

చట్టం ద్వారా అమలుపరచ సాధ్యంకాని ఒక ఒడంబడికను చెల్లుబాటుకాని ఒప్పందము అంటారు. ఉదాహరణకు మాదకద్రవ్య విక్రయదారుల మధ్య ఏర్పరచుకొను కొనుగోలు మరియు అమ్మకపు ఒప్పందములు.

3) చెల్లకూడని ఒప్పందం 2(i)

ఒకరు లేదా ఎక్కువ వ్యక్తుల కోరిక ప్రకారం చట్టం ద్వారా అమలుపరచ వీలు కలిగియుండి, మరో తరపు వ్యక్తి లేదావ్యక్తుల కోరిక ప్రకారం అమలుపరచ సాధ్యంకాని ఒడంబడికను రద్దయ్యే అవకాశమున్న ఒప్పందం అంటారు.

4. న్యాయవిరుద్ధమైన ఒప్పందము

చట్టముచే నిషేధించబడిన ఒప్పందమును న్యాయవిరుద్ధమైన ఒప్పందం అంటారు. అన్ని న్యాయవిరుద్ధమైన ఒడంబడికలు రద్దగును. కానీ రద్దయిన ఒప్పందాలు లేదా ఒడంబడికలన్నియు తప్పనిసరిగా న్యాయవిరుద్ధమైనవిగా ఉండనవసరం లేదు అనైతిక లేదా ప్రజా విధానానికి విరుద్ధమైన ఒప్పందాలు సహజంగానే న్యాయవిరుద్ధమైన ఒప్పందములు

1. న్యాయ విరుద్ధమైన ఒప్పందాలలో లాగాకాకుండా ఒప్పందాలలో పాల్గోను వ్యక్తులకు శిక్షవిధించబడదు.
2. న్యాయ విరుద్ధమైన ఒడంబడికలో ప్రారంభింలోనే రద్దగును. అయితే కొన్ని సమయాలలో చెల్లుబాటయ్యే ఒప్పందాలు పరిణామల క్రమంలో రద్దగును.

5. అమలుపరచ సాధ్యంకాని ఒప్పందము

ఒక ఒప్పందము కొన్ని సాంకేతిక లోపాల కారణంగా అమలుపరచ సాధ్యంకాదు అనగా వ్రాతపూర్వకంగా లేనివి, ముద్ర) లేనివి మొదలగునవి. వీటిని వ్యక్తులు ఆచరించగలరు కాని న్యాయస్థానాలు ఖచ్చితంగా ఆచరించమని ఆదేశించలేవు.

II. నిర్మాణం ప్రకారం
(On the Basis of the Formation)

1. ఒప్పందం విస్పష్టమైన ఒప్పందం

మౌఖికంగా లేదా వ్రాతపూర్వకంగా ఏర్పడిన ఒప్పందం సెక్షన్ 9 ప్రకారం, వ్రాతపూర్వకంగా తెలియజేసిన ప్రతిపాదన లేదా వాగ్దానాల సమ్మతిని బహిర్గతమైనవి అని చెప్పబడుతుంది. ఉదాహరణకు "నా సైకిలును 1000 కు కొనగలవా?" అని Q ని అడగగా, దానికి Q లో కొంటాను అని చెప్పెను.

2. ప్రచ్ఛన్నమయన ఒప్పందం

వ్రాతపూర్వకంగా కాకుంగా పాల్గోనే వ్యక్తుల నడవడికల ఆధారంగా ఏర్పడు ఒప్పందమును సూచించిన ఒప్పందం అంటారు. ఉదాహరణకు A అనే వ్యక్తి ప్రజా బస్సులో ప్రయాణించునపుడు, అతను ఆ ప్రయాణ ఖర్చును చెల్లించవలసిన నిబంధన సూచించబడుతుంది.

11th_Commerce_Telugu_Chapter 29.indd 295 22-02-2023 12:34:38

3. పాక్షిక ఒప్పందం :

ఇది చట్టం ద్వారా ఏర్పరచబడిన ఒప్పందం అగును. నిజానికి ఇది ఒప్పందమే కాదు. ఒక వ్యక్తి మరొక శ్రమతో తనను సంపన్నుడిగా చేసుకోకూడదు అనే సిద్ధాంత ఆదారమైనది. మరో విధంగా చెప్పాలంటే ఒక తరపు వారి అభ్యర్థన మేరకు మరో తరపు వారి మధ్య స్వతంత్రగా ఏర్పడు ఒప్పందము.

4. అనుక్తమైన ఒప్పందం :

ఒప్పందంలో పాల్గొను వ్యక్తుల నడవడిక మరియు కల్పన ఆధారంగా ఏర్పడు ఒప్పందం పరోక్ష ఒప్పందం అని పిలువబడును. ఉదాహరణకు స్వయంచాలక మాత్రం నుండి నగదును స్వీకరించుట.

III. పనితీరు ఆధారంగా (On the Basis of Performance)

1. అమలుపరచబడిన ఒప్పందం :

ఒక ఒప్పందము ద్వారా పాల్గొను ఇద్దరు వ్యక్తులు ఒప్పందం ప్రకారం వారివారి బాధ్యతలను నెరవేర్చినపుడు ఆ ఒప్పందము అమలుపరచబడిన ఒప్పందమగును. ఉదాహరణకు విక్రయదారుడు ఒకడు రొక్కమునకు టి.వి.ని ఒకరికి అమ్మెను. ఇందులో విక్రయదారుడు, కొనుగోలుదారుడు ఇద్దరూ తమ బాధ్యతలను నెరవేర్చియున్నారు.

2. అమలుపరచవలసిన ఒప్పందం:

ఒప్పందములో పాల్గొనియున్న ఇద్దరు వ్యక్తుల మధ్య బాధ్యతలు నెర్చవేర్చబడకుండా ఉన్నట్లయితే ఆ ఒప్పందమును అమలుపరచవలసిన ఒప్పందమగును. ఉదాహరణకు .... అను వ్యక్తి ... అను వ్యక్తికి మంది ద్విచక్ర కొనుటకు ఒప్పుకొనెను. మరియు 15 జూచులు నూగదం చేల్చిచటకు అంగీకరించేను .... ద్విచక్ర బండిని 20 జున్‌లో ఇచ్చుటకు అంగీకరించే సందర్భములో ఆ ఒప్పందము అమలుపరచవలసి ఒప్పందమగును.

3. ఏకపక్ష ఒప్పందం:

ఈ ఒప్పందంలో పాల్గొను వ్యక్తులలో ఒకటి మాత్రమే తన వాగ్ధానాన్ని లేదా బాధ్యతను నెరవేర్చిన పిదప మారోకరు తన బాధ్యతను నెరవేర్చలేరు. ఉదాహరణకు .... అను వ్యక్తి .... అను వ్యక్తి వద్ద నుండి వస్తువులను కొనుగోలు చేయుటకు .... చెల్లిస్తానని ఒప్పుకొనెను ... అనునతను వస్తువులను తీసుకొచ్చిన తార్వతనే .... అనునతను రొక్కమును అందించును. దీనిలో ..... అను వస్తువులను తెచ్చిన పిదపనే ఒప్పందము ఏర్పడుచున్నది.

4. ద్విపక్ష ఒప్పందము:

ఒప్పందలో పాల్గొను ఇద్దరు వ్యక్తులు తమ తమ వాగ్ధానాన్ని నెరవేర్చుటకు ప్రారంభమును దానిని " ద్వి పక్ష ఒప్పందం' అంటారు. ఉదాహరణకు .... ఫియట్ కారును ..... లకు అమ్ముతానని ..... కు వాగ్ధానం చేసెను. ఆ ప్రతిపాదనను ... స్వీకరిస్తే ... కారును .... కు అమ్మవలెను. అలాగే .... అతనికి ..... చెల్లించి కారును కొనుగోలు చేయవలెను.

పదకోశము

ఒడంబడిక	అంగీకారం	న్యాయసమ్మతమైన
రద్దగుట	అమలుపరచగల	ప్రతిఫలం
ప్రతిపాదన	సమ్మతి	చెల్లుబాటు
వాగ్ధానం	బలవంతం	వేలం
Enforceable		



మన ఆలోచనకు

1. A అను వ్యక్తి B వ్యక్తికి (రూ ॥ 20,000) చెల్లించడానికి ఒప్పుకొనెను. ప్రతిఫలంగా B అను వ్యక్తి లారీ నుండి 10 బస్తాల చెక్కెరను, 5 ని॥ లో డించవలెను. ఇది చెల్లుబాటయ్యే ఒప్పందమేనా?
2. X కి ఇలా వ్రాసెను. " ఒక డాక్టర్ గా రుసుము తీసుకోకుండా నా భర్యకు వైద్య సేవలందించబండి నేను మీకు Y చెల్లిస్తాను. " కాని "X" నగదును చెల్లించలేదు Y కి సలహాఇవ్వండి.
3. P 10 సంవత్సరలలో Q కు ..... బాకీపడెను. కాని కాలపరిమితి లోపు చెల్లింలేదు. .... అను నతను P కు ప్రామిసరీ నోటు వ్రాసి ఇచ్చిన్నాడు. ఇది చెల్లుబాటయ్యే ఒప్పందమేనా? అవును అంటే కారణాలు తెలపండి.

11th_Commerce_Telugu_Chapter 29.indd 296 22-02-2023 12:34:38

భవిష్యత్తులో మరింత తెలుసుకొందాం

1. ఈ పాఠ్యాంశమును అభ్యసించిన పిదప క్రమబద్ధమైన ఒప్పందమును అవసరమయ్యే అంశాలను గుర్తించగలము.
2. ఈ పాఠాంశమును అభ్యసించిన పిదప ప్రతిపాదన మరియు అంగీకారముల అర్థము సులభతరమగును.
3. ప్రతి ఫలము, తిరిగి చెల్లించవలసిన అవసరాన్ని అర్థం చేసుకోగలము.
4. ఒప్పందంలో పాల్గొనటకు కావలసిన అర్హతలు మరియు అనర్హతలు గురించి వర్గీకరించగలము.
5. పాక్షిక ఒప్పందం అర్థాన్ని తెలుసుకొని దానిని ఇతర ఒప్పందాల నుండి బేధపరచగలము.

అభ్యాసము

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. చట్టం ద్వారా అమలుపరచదగిన ఒక ఒడంబడిక

ఎ) నెరవేర్చగల అంగీకారము
బి) అంగీకరించబడ్డ ప్రతిఫలం
సి) సమ్మతించిన వాగ్దానము
డి) ఒప్పందము

2. ఒకరికొకరికి ప్రతిఫలమును కలుగజేయు ప్రతి వాగ్దానము లేదా వాగ్దానాల సమితి అనునది

ఎ) ఒడంబడిక
బి) ఒప్పందము
సి) ప్రతిపాదన
డి) అంగీకారము

3. చెల్లుబాటు కాని ఒప్పందం సూచించునది.

ఎ) సహజంగానే న్యాయసమ్మతము కాని ఒడంబడిక
బి)చట్టం ద్వారా అమలుపరచ వీలుకాని ఒడంబడిక
సి) న్యాయ విధానాలను అతిక్రమించు ఒడంబడిక
డి) ప్రజా విధానానికి వ్యతిరేఖమైన ఒడంబడిక.

4. చెల్లుబాటయ్యే అంగీకారము

ఎ) సృష్టమైనది
బి) అర్హతలేనిది
సి) సృష్టమైన మరియు అర్హతలేనిది
డి) షరతులతో కూడినది

5. మైనర్‌లో లేదా మైనర్ ద్వారా ఏర్పడిన ఒప్పందము

ఎ) క్రమబద్ధమైన ఒప్పందం
బి) చెల్లని ఒప్పందం
సి) రద్దయ్యే ఒప్పందం
డి) పాల్గొన్న ఏక్క వ్యక్తి కోరిక ప్రకారవ రద్దయ్యే ఒప్పందం

జవాబులు

1. డి 2. ఎ 3. బి 4. సి 5. బి

II సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

1. చట్టం అంటే ఏమిటి?
2. ఒప్పందమును అనగానేమి.
3. భారత ఒప్పంద చట్టమును ఎన్ని రకములుగా వర్గీకరించవచ్చు?

III Short Answer Questions

1. ప్రతిపాదన అనగానేమి?
2. ఒడంబడిక అనగానేమి?
3. రద్దయ్యే ఒప్పందము అనగానేమి?

IV దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. క్రమబద్ధమైన ఒప్పందమునకు అవసరమగు అంశాలను గురించి వివరించండి?
2. ఒప్పందము మరియు ఒడంబడికను బేధపరచుము?
3. చెల్లుబాటు ప్రకారం, ఒప్పందములోని వర్గీకరణలను వివరించుము?

11th_Commerce_Telugu_Chapter 29.indd 297 22-02-2023 12:34:38

యూనిట్ IX భారతీయ ఒప్పంద చట్టం

అధ్యాయం
30

ఒప్పంద ఆచరణ
(PERFORMANCE OF CONTRACT)

GEBX2

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. ప్రతిపాదన ఆచరణ, నిర్వచనము మరియు దాని ప్రధాన అంశాలను తెలుసుకోవడం

ii. ఆచరణ కాలపరిమితి మరియు స్థలమునకు సంబంధించిన నియమాలను తెలుసుకోవడం

iii. ఉమ్మడి హక్కులు మరియు బాధ్యతల గురించి వివరించడం.

30.01 పరిచయం

ఒప్పందంలో పాల్గొనే వ్యక్తులు తమ బాధ్యతలను పూర్తి చేసినట్లయితే ఒప్పందం ఆచరించబడినదిగా భావించబడుతుంది. ఒప్పంద చట్టం 37 ప్రకారం లేదా మరేదైనా చట్టం క్రింద కార్యాచరణకు వీలుకాని పక్షంలో ఒప్పందంలోని ప్రతి వ్యక్తి తాము పూర్తిచేయవలసిన విధులను ఆచరించుటకు బాధ్యతగలవారవుతారు. ఇద్దరు తమ విధులను నిర్వర్తించడం ద్వారా లేదా నేరవేర్చడానికి రెండు మార్గము కలవు. ఒప్పందమును నెరవేర్చడానికి రెండు మార్గములు కలవు. 1. వాస్తవ ఆచరణ 2. ఆచరణకు ప్రయత్నం

i. వాస్తవ ఆచరణ (Actual Performance)

ఒప్పందంలో పాల్గొన్న వ్యక్తులు తాము ఒప్పుకొన్న విధులను నెరవేర్చిట్లయితే దానిని వాస్తవ ఆచరణ అంటారు. వాస్తవ ఆచరణలో, వ్యక్తులు ఒప్పందంలో కుదుర్చుకొన్న అన్ని బాధ్యతలను పూర్తిచేయువలసి ఉంటుంది.

ii. ఆచరణ ప్రయత్నం (Attempted Performance)

వాగ్దానం చేసినవారు ఒప్పందం ప్రకారం తన బాధ్యతను నెరవేర్చడానికి ప్రయత్నించినప్పుడు, వాగ్దానం పుచ్చుకొన్నవారు దానిని తిరస్కరించినచో దానిని ఆచరణ ప్రయత్నం లేదా నెరవేర్చడానికి ప్రయత్నం అని అంటారు.

చట్టప్రకారం ఆచరించగల ఒప్పందము యొక్క ఆవశ్యక అంశాలు (సెక్షన్ 38) (Essentials of a Valid Tender of Performance (Section 38))

ఒక ఒప్పందం నందు ఈ క్రింద కనబరిచన ఆవశ్యక అంశాలు ఉండవలెను.

i) ఇది నిబంధనలేనిదిగా ఉండవలెను.

ii) ఒప్పందంలోని పూర్తి బాధ్యతను ఆచరించునట్లగా ఉండవలెను. ఒప్పందములోని కొంత భాగాన్ని మాత్రము ఆచరించినట్లుగా ఉండకూడదు.

iii) ఒక వ్యక్తి ఒప్పందమును ఆచరింపడానికి సుముఖత కలిగిన వాడుగాను, స్థోమత గలవాడు గాను ఉండవలెను.

iv) దీనిని సరియైన కాలపరిమితిలో, ప్రదేశములో ఆచరించవలెను.

v) ఇది ఖచ్చితమైన రూపంలో ఉండాలి.

vi) ఇది తగు వ్యక్తిచే ఆచరించబడాలి. అనగా వాగ్దానమును పొందువానిచే లేదా అతనిచే ఆంగీకరించబడిన ఏజెంటు చేత ఆచరించబడాలి.

11th_Commerce_Telugu_Chapter 30.indd 298 22-02-2023 12:35:59

vii) వస్తువుల కొనుగోలు ఒప్పందంలో, వాగ్దానం పొందువానికి ఆ వస్తువులను పరిశీలించడానికి ఒక న్యాయమైన అవకాశం కల్పించాలి.

viii) ఉమ్మడి వాగ్దానం పొందినవారిలో ఎవరైనా ఒకరికి అవకాశం కల్పించాలి.

ఆచరణను ఎవరు కోరవచ్చు? (Who can Demand Performance?)

చెల్లుబాటు అయ్యే ఒప్పందం యొక్క ఆచరణను అభ్యర్థించు వ్యక్తులు క్రిందివారు

1. **వాగ్దానం పొందువాడు:** వాగ్దానం పొందువాడు మాత్రమే ఒప్పందమును ఆచరించమని కోరే అవకాశంగల ఏకైక వ్యక్తి.
2. **న్యాయ ప్రతినిధి:** న్యాయ ప్రతినిధి కూడా కొన్ని సమయంలో ఆచరించమని కోరవచ్చు.
3. **మూడవ వ్యక్తి:** కొన్ని సందర్భాలలో మూడవ వ్యక్తి కూడా ఆచరించమని కోరే హక్కు కలిగి ఉంటారు.

30.02 ఒప్పందమును ఎవరు ఆచరించవచ్చును? (Who will Perform the Contract?)

i) వాగ్దానం చేసిన వ్యక్తి (సెక్షన్ 40) (Promisor himself (Section 40))

వాగ్దానం చేసిన వ్యక్తి లేదా అతని తరపున న్యాయ ప్రతినిధి లేదా అతనిచే నియమించబడ్డ అర్హత కలిగిన ఇతర వ్యక్తిచే ఆచరించవలెను. వ్యక్తిగత నైపుణ్య ఒప్పందాలలో వాగ్దానం చేసిన వ్యక్తి ఆచరించాలి.

ఉదాహరణ : X అను వ్యక్తి Y వ్యక్తి యొక్క గృహ నిర్మాణ నమూనా పటాన్ని చిత్రించి ఇస్తానని వాగ్దానం చేసినట్లయితే X మాత్రమే దానిని ఆచరించవలెను. ఎందుకనగా ఆ వాగ్దానం అతని నైపుణ్యం ఆధారంగా ఇవ్వబడింది.

ii) ప్రతినిది (సెక్షన్ 40) (Agent (Section 40))

వాగ్దానము చేసిన వ్యక్తి వ్యక్తిగత నైపుణ్యమును నమ్మి ఒప్పందము కుదుర్చుకొనిన యెడల, ఆ తరహా ఒప్పందంలో ప్రతినిధి కూడా ఆచరించవచ్చు. (Sec 40, పేరా 2 ప్రకారం)

iii) న్యాయపరమైన ప్రతినిధి (సెక్షన్-40) (Representations (Section 37))

వ్యక్తిగత నైపుణ్యమునకు సంబంధంచి ఏర్పడిన ఒప్పందములో వాగ్దానము చేసినవారు ఒప్పందమును తానే ఆచరించవలెను. ఒకవేళ వాగ్దానం చేసినవ్యక్తి మరణించిన యెడల ఆ ఒప్పందము సమసిపోతుంది. కాని వ్యక్తిగత నైపుణ్యాలపై ఆధారపడని ఒప్పందాలలో అతని చట్టపరమైన వారసులు వాగ్దానమును ఆచరించవచ్చు.

ఉదాహరణ : M అను వ్యక్తి తన కారును N అను వ్యక్తికి ఒక వారము తరువాత 1,00,000 కు అమ్ముతానని వాగ్దానం చేసెను. అయిన 5 రోజులలో M మరణించిన యెడల, M అను వ్యక్తి యొక్క చట్టపరమైన వారసుడు దీని బాధ్యతను స్వీకరిస్తాడు. కావున M యొక్క చట్టపరమైన ప్రతినిధికి 1,00,000 చెల్లించి M యొక్క కారును కొనుగోలు చేయవచ్చును.

iv) మూడవ వ్యక్తికి (సెక్షన్ 41) (Third Person (Section 41))

వాగ్దానం పొందినవారు ఇతర వ్యక్తి ఒప్పందమును ఆచరించడానికి ఆంగీకరించిన యెడల, వాగ్దానం చేసిన వ్యక్తియే ఆచరించాలని నిర్బంధించరాదు.

v) ఉమ్మడి వాగ్దానాలు (Joint Promisors)

(అ) ఉమ్మడి బాధ్యతల అప్పగింత (సెక్షన్ 42)

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది కలిసి వాగ్దానాలు చేసిన యడల, ఆ వాగ్దానాలను అందరూ కలిసి ఆచరించవలెను. ఉమ్మడి వాగ్దానాలు చేసిన వ్యక్తులలో ఎవరైనా ఒకరు మరణించినచో అతని వారసుదారుడు జీవించియున్న మిగిలిన వాగ్దానదారులతో కలిసి ఆచరించవలెను. ఉమ్మడి వాగ్దానాలు చేసిన అందరూ వ్యక్తులు మరణించినచో వారివారి వారసుదారులు కలిసి బాధ్యతలను ఆచరించవలెను.

(ఆ) ఉమ్మడి హక్కుల అప్పగింత (సెక్షన్ 45)

చాలా మంది వ్యక్తులు కలిసి ఒక వ్యక్తి వద్ద నుండి వాగ్దానమును పొందినపుడు, అందరూ కలిసి

11th_Commerce_Telugu_Chapter 30.indd 299 22-02-2023 12:35:59

ఆ వాగ్దానమును ఆచరించమని నిర్బంధించుటకు అర్హులు. వాగ్దానము పొందిన వారిలో ఎవరైనా ఒకరు మరణించినచో, అతని వారసుడు మిగిలిన జీవించియున్న వాగ్దానం పొందిన వారితో కలిసి వాగ్దానం ఆచరించుమని నిర్బంధించ అర్హుడవుతాడు. వాగ్దానము పొందిన వారందరు చేసిన అతనని దానిని ఆచరించమని నిర్బంధించ అర్హులవుతారు.

vi) వాగ్దాన ఆచరణ కాలపరిమితి మరియు ప్రదేశము: (సెక్షన్ 46 మొదలు 50 వరకు) (Time and place of Performance of Promise)

ఒప్పందదారులకు మధ్య గల బడంఒడికను అనుసరించి ఆచరణ ప్రదేశము మరియు కాలపరిమితి ఉంటుంది.

ఉదాహరణ X అను వ్యకి Y అను వ్యక్తికి 10,000 ఇస్తానని Z అను వ్యక్తి ద్వారా వాగ్దానం చేసెను. అయిన X అను వ్యక్తి Y అను వ్యక్తికి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చలేదు. ఇక్కడ వాగ్దానమును నెరవేర్చమని కోరుటకు Z కు ఎటువంటి హక్కు లేదు. కానీ Y కి మాత్రమే కలదు.

కొన్ని ప్రత్యేక సందర్భాలలో, ఒప్పందములో సభ్యుడు కాని 3 వ వ్యక్తి కూడా వాగ్దానాన్ని నెరవేర్చమని కోరవచ్చు. ఉదాహరణకు నమ్మకమునకు సంబంధించిన వాటిలో, వివాహ పరిష్కారాలు మొ॥నవి. వాగ్దానము చేసిన వ్యక్తి మరణించిన యెడల, అతడు నియమించిన ప్రతినిధిని ఆ వాగ్దానమును ఆచరించమని కోరవచ్చు.

ఒక ఒప్పంద ఆచరణ ప్రదేశము, కాలపరిమితి మరియు రీతికి సంబంధించిన చట్ట నియమాలు (Legal provisions regarding the time, place and manner of performance of a contract)

ఒప్పంద ఆచరణ ప్రదేశము, కాలపరిమితి మరియు రీతిని ఒప్పందములో పాల్గొను వ్యక్తులు తీర్మానించుకొనవలెను. దీని కొరకు చట్టములో 46 మొదలు 50 వరకు అనేక చట్ట నియమాలు సూచించబడింది. దీనికి సంబంధించిన చట్ట నియమాలు క్రింది కనబరచబడినవి.

1. న్యాయమైన కాలపరిమితిలోపల ఆచరణ (సెక్షన్ 46)

ఒప్పందము ఆచరించడానికి కాలపరిమితిని తీర్మానించకుంటే, వాగ్దానము చేసిన వ్యక్తి ఒక న్యాయమైన కాలపరిమితిలోపు. ఒప్పందమును ఆచరించవలెను. నాయ్యమైన కాలపరిమితి అనునది ఒప్పందమునకు లేదా ఒప్పందంలో పాల్గొనే వ్యక్తుల మనస్తతత్వం అనుసరించి నిర్ణయించబడును.

2. ఆచరణకు కాలపరిమితి ప్రదేశము సూచించబడిన యెడల (సెక్షన్ 47)

కొన్ని సందర్భాలలో ఆచరణకు కాలపరిమితి మరియు ప్రదేశము సూచించబడినచో వాగ్దానం పొందిన వ్యక్తివాగ్దానం ఆచరించమని కోరని యెడల, ఇటువంటి పరిస్థితులలో వాగ్దానం చేసిన వ్యక్తి తెలియజేసిన కాలపరిమితిలో, వాణిజ్య సమయానికి చెప్పిన ప్రదేశములో ఆ వాగ్దానమును నెరవేర్చవలెను.

3. ఒక నిర్ధిష్ట రోజున ఆచరణ (సెక్షన్ 48)

ఒప్పందము ఆచరించుటకు నిర్ధిష్టమైన తేది నిర్ణయించబడియున్నా కూడా, వాగ్దానము పొందినవాడు కోరిన రోజు మాత్రమే వాగ్దానం చేసిన వ్యక్తి ఆవాగ్దానమును నెరవేర్చవలెను.

4. ప్రదేశమును నిర్ణయించని మరియు వాగ్దానం పొందినవారు కోరని సందర్భాలలో ఆచరణ (సెక్షన్ 49)

కొన్ని సందర్భాలలో వాగ్దానం ఆచరించు ప్రదేశము నిర్ణయించబడియుండదు మరియు వాగ్దానం పొందినవారు ఆచరించమని కోరరు. అలాంటి సందర్భాలలో వాగ్దానం చేసిన వారికి వాగ్దానాన్ని ఆచరించడానికి అనువైన ప్రదేశము మరియు కాలపరిమితిని కల్పించుట వాగ్దానం పొందిన వారి బాధ్యత అవుతుంది.

11th_Commerce_Telugu_Chapter 30.indd 300 22-02-2023 12:35:59

ఉదాహరణ : M అను వ్యక్తి N అను వ్యక్తికి 1000 కిలోల ధాన్యాన్ని సరఫరా చేస్తానని వాగ్దానం చేశాడు. ఇప్పుడు N అను వ్యక్తి దానిని స్వీకరించుటకు సరియైన సమయమును మరియు అనువైన ప్రాంతమును నిర్ణయించవలెను. తరువాత M అను వ్యక్తి ఆ సమయానికి ఆ ప్రదేశములో ధాన్యాన్ని అందించవలెను.

5. ప్రామిసీ చెప్పిన విధంగా ఆచరణ (సెక్షన్ 50):

వాగ్దానం పొందిన వ్యక్తి వాగ్దాన ఆచరణరీతి మరియు అనుసరించి ఒప్పందమును ఆచరించవలెను.

ఉదాహరణ : A అను వ్యక్తి మరియు B అను వ్యక్తి పరస్పరం బాకీపడియున్నారు. అనగా A వ్యక్తి B అను వ్యక్తి వద్ద 1000 అప్పు తీసుకొనియున్నాడు. అలాగే B అను వ్యక్తి A అను వ్యక్తి వద్ద 1500 అప్పు తీసుకొనియున్నాడు. B తాను అధికంగా తీసుకొన్న 500 ను A కు చెల్లిస్తాడు. దీనిలో A మరియు B కు మధ్య గల పరస్పర ఒప్పందము రద్దగును.

30.03 పరస్పర వాగ్దానాలు (సెక్షన్ 2 (f)) (Reciprocal Promises (Section 2 (f))

ఒక వ్యక్తి మరొక వ్యక్తి చేసిన వాగ్దానానికి ప్రతిఫలంగా వాగ్దానం చేస్తే ఆ రెండు వాగ్దానాలను పరస్పర వాగ్దానాలు అంటారు.

ఉదాహరణ X అను వ్యక్తి తన ఇంటిని 5,00,000 లకు Y అను వ్యక్తికి అమ్ముతానని వాగ్దానం చేసెను. ఇందులో వాగ్దానాలు పరస్పర వాగ్దానాలుగా కలవు. X అను వ్యక్తి తన ఇంటిని 5,00,000 లకు Y వ్యక్తికి అమ్ముతానని వాగ్దానం చేసెను. అలాగే Y అను వ్యక్తి X అను వ్యక్తి 5,00,000 లు చెల్లించి ఆ ఇంటిని కొనుగోలు చేస్తానని వాగ్దానం చేసేను.

పరస్పర వాగ్దానాల రకాలు (Kinds of Reciprocal Promises)

1. పరస్పర మరియు వ్యక్తిగత వాగ్దానాలు (Mutual and Independent)

ప్రతి ఒక్కరు మరొకరు వారి వాగ్దానాన్ని ఆచరించు వరకు ఎదురుచూడకుండా తమ తమ వాగ్దానాలను ఆచరిస్తే ఆ వాగ్దానాలు పరస్పర మరియు వ్యక్తిగత వాగ్దానాల వుతాయి. ఉదాహరణ జూన్ 10 న రాము, సోముకు ధాన్యమును సరఫరా చేస్తే 10,000 ఇస్తానని వాగ్దానం చేసెను. జూన్ 18 న ధాన్యాన్ని సరఫరా చేస్తానని వాగ్దానం చేసెను.



(i) సమయము, ప్రదేశము మరియు విధానం మొదలగునవి ఒప్పందం ఆచరించడంలో ప్రధానమైన అంశాలగును.

(ii) చెల్లుబాటగు ఆచరణ ఒప్పందము ఎల్లప్పుడూ ఒప్పందము ఆచరించడానికి అవసరమగును.

2. పరస్పర మరియు ఆశ్రిత వాగ్దానాలు : (Mutual and Dependent)

ఈ విధమైన వాగ్దానాలలో ఒక వ్యక్తి ఆచరణ మరొకరు తన స్వంత వాగ్దానాన్ని ముందుగానే ఆచరించడం పై ఆధారపడి ఉంటుంది. ఇది పరస్పరం మరియు ఆశ్రిత వాగ్దానం అంటారు. ఉదాహరణకు A అను వ్యక్తి B అను వ్యక్తికి ఇంటిని నిర్మించి ఇస్తానని వాగ్దానం చెసేను. అదేవిధంగా B అను వ్యక్తి ఇంటి నిర్మాణానికి అవసరమగు సిమెంటు మరియు ఇతర గృహ నిర్మాణసామగ్రిని A వ్యక్తిని సరఫరా చేస్తానని వాగ్దానం చేసెను. కనుక A వాగ్దానం అనునది B. వాగ్దానాన్ని ఆచరించడం పై ఆధారపడి ఉండును.

3. పరస్పర మరియు ఏకకాలంలో ఆచరించవలసిన వాగ్దానాలు (Mutual and Concurrent)

రెండు వాగ్దానాలు ఏకకాలంలో ఆచరించవలసినప్పుడు, ఆ వాగ్దానాలను పరస్పర మరియు ఏకకాలంలో ఆచరించవలసిన వాగ్దానాలు అంటారు.

11th_Commerce_Telugu_Chapter 30.indd 301 22-02-2023 12:35:59

చెల్లింపుల కేటాయింపు (సెక్షన్ 59 మొదలు 61 వరకు) (Appropriation of Payments [Section 59 – 61])

ఒక ఋణగ్రస్తుడు, ఒక ఋణదాతకు వివిధ రకాల అప్పులు చెల్లించవలసియున్నది. కాని అతను పూర్తి అప్పుకు సరిపడు చెల్లింపులు కాకుండా ఏదో కొంత చెల్లించెను. ఇలాంటి సందర్భాలలో ఆ చెల్లింపును ఎవరికి అప్పు కేటాయించాలి అను ప్రశ్న ఉత్పన్నమవుతుంది.

1. చెల్లింపుల కేటాయింపు (Appropriation of Payments)

కొన్నిసార్లు, ఒక రుణగ్రస్తులు ఒకే రుణదాతకు అనేక రకాల అప్పులను కలిగి ఉంటాడు మరియు అన్ని అప్పులను చెల్లించడానికి అతనికి సరిపోదు. అటువంటి సందర్భంలో ఏ నిర్ధిష్ట రుణాన్ని చెల్లించాలనే ప్రశ్న తలెత్తుతుంది. చట్టంలోని సెక్షన్ 59 నుండి 61 వరకు ఈ ప్రశ్నకు సమాధానాన్ని అందించే చెల్లింపు కేటాయింపుకు సంబంధించి క్రింది నియమాలను నిర్దేశిస్తుంది.

స్పష్టమైన సూచనల ప్రకారరం కేటాయింపు (Appropriation as Per express Instructions)

రుణదాతకు అనేక రుణాలు చెల్లించాల్సిన ప్రతి రుణగ్రస్తులు తన రుణదాతకు ఏ నిర్ధిష్ట రుణానికి చెల్లింపును కేటాయించాలో లేదా సర్దుబాటు చేయాలో సూచించే హక్కును కలిగి ఉంటాడు. అందువల్ల ఒక నిర్ధిష్ట రుణాన్ని విడుదల చేయడానికి చెల్లింపు అవసరమని రుణగ్రస్తులు స్పష్టంగా పేర్కొన్నట్లయితే, దానికి అనుగుణంగా చెల్లింపు చేయాలి.

ఉదాహరణ : X అనే వ్యక్తి Y అనే వ్యక్తి వద్ద 20,000, 30,000 మరియు 50,000 అను 3 రకాల అప్పులను కలిగియున్నాడు. Y అనే వ్యక్తికి 50,000 చెల్లించి, 3వ అప్పుకు దానిని జమచేయమని కోరగా, Y ఆ చెల్లింపును స్వీకరిస్తే, అతను దానిని 3 వ అప్పుకు జమచేయవలెను.

2. తీర్చవలసిన అప్పును సూచించనప్పుడు (సెక్షన్ 60)

ఋణగ్రహీత, అతను పంపిన మొత్తాన్ని నిర్ధిష్టఋణాన్ని తీర్చడానికి ఉపయోగించమని కోరినప్పుడు, ఈ మొత్తాన్ని ఋణదాత స్వీకరించి, తన ఇష్టప్రకారం ఏదేని ఋణానికి జమచేయవచ్చును.

ఉదాహరణ: P కి అప్పుచ్చిన రుణత Q, వివిధ రకాల అప్పులు Q కి చెల్లించవలసివుంది. Q రూలు 10,000 చెల్లించమని P ని కోరాడు P 10,000 రూలు లు చెల్లించాడు. ఈ మొత్తంను Q చెల్లించమని కోరిన అప్పునకు జమ చేయడం జరుగుతుంది.

3. ఋణగ్రస్తుడు సూచించనప్పుడు మరియు ఋణదాత కేటాయించనప్పుడు (సెక్షన్ 61) (Application of payment where neither party appropriates [61])

ఒప్పంద సభ్యులు ఏ ఋణానికి అని కేటాయించినప్పుడు ఋణము పుచ్చుకొన్న తేదిల ఆధారంగా ముందుగా తీసుకొన్న అప్పుకు జమచేయాలి. (చట్టం 1963) ఒక వేళ అన్ని ఋణాలు ఒక తేదిలో తీసుకొని ఉంటే అన్నింటికి నిష్పత్తి ప్రకారం జమచేయాలి.

ముఖ్యమైన పదాలు

వాగ్దానము	కంతు
వాగ్దానం పొందువాడు	బేషరుతుగా
వాగ్దాన కర్త	టెండర్

సొంత ఆలోచనకొరకు

1. ఆచరణను గుర్తించుటకు వాస్తవ ఆచరణ లేదా ఆచరణకు ప్రయత్నించుటను బేధపరచి తెలుసుకోవచ్చును.
2. ఆచరణ సమయము మరియు ప్రదేశముకు సుబంధించిన చట్ట నియమలను అర్థం చేసుకోవచ్చు

11th_Commerce_Telugu_Chapter 30.indd 302 22-02-2023 12:35:59

భవిష్‌త్ అభ్యసన కొరకు

1. ఒప్పందంలోని ఆచరణ విధానాలను వర్గీకరించవచ్చు.
2. ఒప్పంద ఆచరణలో పాల్గొనవలసిన వ్యక్తులను గుర్తించవచ్చును.

అభ్యాసము

U4P6J

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. చెల్లుబాటయ్యే ఆచరణ ఒప్పంద సభ్యులు, తమ బాధ్యతలను నెరవేర్చట, ఈ ఒప్పందము

ఎ) ఒప్పంద ఆచరణ

బి) ఆచరించబడుతుంది

సి) చెల్లుబాటప్పుడు

డి) చట్టబద్ధమైనది అవుతుంది.

2. క్రింద కనబరిచిన వ్యక్తులలో ఎవరు ఒప్పందమును ఆచరించగలరు?

ఎ) వాగ్ధానం ఇచ్చువారు మాత్రమే

బి) వాగ్ధానం చేసిన వారి న్యాయపరమైన ప్రతినిధి

సి) వాగ్ధానదారుని ప్రతినిధి

డి) పై వన్నియూ

3. A, B, C ఉమ్మడి ఒప్పందం ప్రకారం 50,000 D కి చెల్లించవలెనని ఒప్పందం కుదుర్చుకొనబడింది. దానిని ఆచరించక మునుపే D మరణించెను. ఇది ఏరక ఒప్పందము

ఎ) C మరణం తర్వాత ఒప్పందం చెల్లదు

బి) C యొక్క న్యాయపరమైన ప్రతినిధులతో కలిసి A మరియు B అను వారిచే ఆచరించవలసిన ఒప్పందం

సి) A మరియు B మాత్రమే ఆ ఒప్పందమును ఆచరించవలెను.

డి) A,B మరియు D లకు మధ్య క్రొత్త ఒప్పందమును ఏర్పరచు కొనవలెను.

4. వీరిలో ఎవరు వాగ్ధానము ఆచరించమని కోరుటకు వీలుకాదు.

ఎ) వాగ్ధానము పొందువారు

బి) ఉమ్మడిగా వాగ్ధానము చేసినవారు.

సి) వాగ్ధానము పొందినతను మరణించిన తర్వాత వారి వారసుడు

డి) ఒప్పందం లేని 3 వ వ్యక్తి

5. 3 వ వ్యక్తి అని ఎవరిని పిలుస్తాము?

ఎ) వాగ్ధానం చేయువారు

బి) వాగ్ధానం పొందువారు

సి) ప్రతినిధి

డి) న్యాయమైన ప్రతినిధి

జవాబులు

1) ఎ 2) డి 3) బి 4) డి 5) సి

II చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. ఒక ఒప్పందమును ఆచరించుటకు గల మార్గాలేవి?
2. చట్టపరమైన ప్రతినిధి అనునతడెవరు?
3. ప్రతినిధి అనునతడెవరు?
4. ద్వైపాక్షిక వాగ్ధానమునకు నిర్వచించుము?

III చిన్న సమాధాన ప్రశ్నలు

1. ఒప్పందంను అమలు చేయమని ఎవరు కోరవచ్చు?
2. ఒప్పంద ఆచరణను ఎవరు చేపడతారు?
3. ద్వైపాక్షిక వాగ్ధానమును రకాలేవి?

IV దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. చట్ట ప్రకారము చెల్లదగిన ఒక ఒప్పందము ఆవశ్యకమైన అంశాలేవి?
2. చెల్లింపుల కేటాయింపు ఏ విధంగా నడుస్తుందో తెలియజేయండి?

11th_Commerce_Telugu_Chapter 30.indd 303 22-02-2023 12:35:59

యూనిట్ IX భారతీయ ఒప్పంద చట్టం

అధ్యాయం **31**

ఒప్పందము రద్దు మరియు ఉల్లంఘన
(DISCHARGE AND BREACH OF A CONTRACT)

W50SA

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. ఒప్పంద రద్దు పరిస్థితుల అర్థము మరియు విధానాలను తెలుసుకోవడం.

ii. ఒప్పంద రద్దు చేయు విధానాలలో పనితీరు యొక్క అశంభవాన్ని విశ్లేషించడం.

iii. ఒప్పంద ఉల్లంఘన అనేది ఒప్పంద రద్దు చేసే మార్గాలలో ఒకటిగా అర్థం చేసుకోవడం.

vi. ఒప్పంద ఉల్లంఘన వలన బాధపడు వ్యక్తి తనకు అందుబాటులో ఉన్న పరిష్కారాలను తెలుసుకోవడం.

31.01 ఒప్పంద రద్దు (Discharge of Contract)

ఒప్పంద రద్దు అనునది సభ్యుల మధ్య నున్న ఒప్పంద సంబంధాన్ని రద్దు పరచు కోవడాన్ని సూచిస్తుంది. ఒప్పందం మూలంగా ఏర్పరచబడిన హక్కులు మరియు భాధ్యతలు ఆచరించిన పిదప ఒప్పందం రద్దు అవుతుంది. కొన్ని సందర్భాలలో ఇతర హక్కులు మరియు బాధ్యతల ఆచరణ మూలంగా కూడా ఒప్పంద రద్దు అగవచ్చు. అసలు ఒప్పందములో సంబందము లేకుండా ఉంచాయి.

ఒప్పంద రద్దు పద్ధతులు

వివిధ చట్టములు, వివిధ రద్దు పద్ధతులను అందించుచున్నాయి.

1. ఆచరణ మూలంగా రద్దు (Discharge by Performance)

ఒప్పందంలో పాల్గొన్న వ్యక్తులు తమ బాధ్యతలను ఆచరిస్తే, ఒప్పందము నెరవేర్చబడినదిగా భావింపబడును. ఆచరణ అనునది ఒడంబడిక అనుసరించి ఉండవలెను. వాగ్దానము చేసినట్లు, నిర్ధిష్ట కాలంలో నిర్ధిష్ట ప్రదేశంలో ఒప్పందం ఆచరించ బడవలెను.

ఆచరణ రెండు రకాలుగా ఉంటుంది అవి:

1. వాస్తవ ఆచరణ
2. ఆచరణ ప్రయత్నం

2. ధ్వైపాక్షిక బడంబడిక ద్వారా సమ్మతము (By Agreement on Consent)

ఒప్పందంలో పాల్గొనే వ్యక్తుల ఒడంబడికను ఇరుపక్షాలు అంగీకరించడం మూలంగా ఒప్పందాన్ని పూర్తి చేయవచ్చు. ఒడంబడిక పర్యవసనంగా ఒప్పందము ఏర్పడువిధంగా అందులో పాల్గొను వ్యక్తులు సమిష్టితో ఒడంబడికను పూర్తిచేయవచ్చు. ద్వైపాక్షిక ఒడంబడిక మూలంగా రద్దు ఈ క్రింది కనబరిచిన ఏదేని పద్ధతి ద్వారా ఉండవచ్చును. ఒక విషయం ఏర్పాటు అయినవిధంగానే నాశనం చేయవచ్చును.

(i) **వ్యక్తిపరచడం:** ఒప్పందము ఏర్పాటు చేయునపుడు లేక ఏర్పాటుకు తర్వాత గాని సమ్మతి ఇవ్వవచ్చును.

11th_Commerce_Telugu_Chapter 31.indd 304 19-07-2022 14:48:31

(ii) **సూచించడం:** సూచించిన సమ్మతి ములముగా కూడా ఒప్పందము రద్దు చేయబడును.క్రింది వివిధ పద్ధతిలలో రద్దుచేయబడు సూచించిన సమ్మతి పేర్కొనబడియున్నది.

అ) నవీకరణ ఆ) మార్పు

ఇ) మాంధ్యం ఈ) ఉపశమనం

ఉ) ఒప్పందం మరియు సంతృప్తి

ఊ) మాఫీ ఎ) విలీనం.

3. ఆచరణ సాధ్యం కాక పోవడం వలన రద్దు

కొన్ని పరిస్థితుల ప్రభావం చేత ఒక ఒప్పందమును ఆచరించడానికి సాధ్యపడక పోవచ్చును. దానినే ఆచరణ సాధ్యంకాకపోవడం వలన రద్దు అంటారు.

ఆచరణ సాధ్యంకాక పోవడం వలన జరుగు రద్దు రెండు రకాలు (సెక్షెను 56) అవి.

i) ఒప్పందము ఏర్పడునపుడే ఆచరణ సాధ్యం కాని పరిస్థితి

ii) ఒప్పందము ఏర్పడినా ఆచరణ సాధ్యంకాని పరిస్థితి ఒండబడిక ఏర్పడునప్పుడే అది ఆచరణ సాధ్యంకాదు అనునది.

i) ఒప్పంద సభ్యులకు తెలిసియుండవచ్చును.

ii) ఒప్పంద సభ్యులకు తెలియక పోవచ్చును. అదే విధంగా ఒప్పందం ఏర్పడిన తరువాత కలుగు వైల్యం లేదా మధ్యలో కలుగు రద్దు మొదలగునవి.

i) ఒప్పంద సభ్యుల కట్టుబాట్లను దాటిన కొన్ని పరిస్థితులు లేదా

ii) వాగ్దానం చేసిన లేదా పొందిన వారి కొన్ని చర్యల వలన ఏర్పడవచ్చు.

4. కాల పరిమితి మించి పోవడం వలన ఉత్సర్గము

పరిమిత చట్టం 1963 ప్రకారం, ఒక ఒప్పందము నిర్ణీత కాలపరిమితిలోపు ఆచరించబడవలెను. ఒప్పందము ఆచరించబడకుండా ఉన్నచో దాని కారణంగా నష్టపోయిన వ్యక్తి నిర్ధిష్ట కాలంలోపు చట్టరీత్యా చర్యలు చేపట్టిన యెడల, ఒప్పందమును ఆచరించ మనే హక్కును కోల్పోవును.

5. చట్టం ద్వారా రద్దు

చట్టం ద్వారా ఉత్సర్గము అనునది చట్టం కలుగజేసుకొని ఒక ఒప్పందాన్ని రద్దు చేయుటను సూచిస్తుంది. ఒది క్రింది కనబరచిన ఏదేని ఒక పద్ధతిలో చేయవచ్చును.

i) మరణం : వ్యక్తిగత నైపుణ్యం పై ఆధారపడిన ఒప్పందాలలో, వాగ్దానం చేసిన వ్యక్తి మరణించినచో ఆ ఒప్పందము ముగింపుకు వచ్చును.

ii) విలీనం : ఒక వ్యక్తి యొక్క కనీస హక్కు అతనికి లభించునప్పుడు అతనికి గల అధిక హక్కుతో విలీనమగుటను సూచించును. ఇందులో కనీస హక్కుగల ఒప్పందము రద్దగును.

iii) దివాలా : ఒప్పందములోని వ్యక్తి దివాలా అయినప్పుడు, అతడి తీర్పుకు ముందు జరిగిన అన్ని బాధ్యతల నుండి తప్పింపబడతాడు.

vi) అనధికార ఒప్పందం నిబంధనల : ఒప్పందములో పాల్గొన్న ఒక వ్యక్తి అవతలి వ్యక్తి అనుమతి తీయకుండా ఒడంబడిక నిబంధనలలో మార్పుచేస్తు ఆ ఒప్పందము ముగింపు వచ్చును.

31.02 ఒప్పంద ఉల్లంఘన - పరిష్కారాలు (Remedies for Breach of Contract)

ఒప్పందములో పాల్గొను వ్యక్తులందరూ తమతమ బాధ్యతలను నెర వేర్చవలెను. ఒప్పందంలో

11th_Commerce_Telugu_Chapter 31.indd 305 19-07-2022 14:48:31

పాల్గొన్న ఒక వ్యక్తి తన బాధ్యతలను ఆచరించని యెడల, ఒప్పంద ఉల్లంఘన జరుగును. ఇతర పార్టీ లేక పార్టీలను బాధపడ్డ లేక గాయపడిన పార్టీలు అని పిలువబడును.

పరిష్కారాలు :

ఒప్పంద ఉల్లంఘన వలన నష్టపోయిన వ్యక్తికి క్రింద కనబరచిన పరిష్కారాలు లభించుటకు ఆస్కారము కలదు. అవి. isted as follows

i) ఒప్పందమును రద్దుపరచు కొనుట

ii) ప్రత్యేక ఆచరణ కొరకు దావా

iii) నిషేదం కోసం దావ్వా

iv) పనికి తగిన వేతనం కొరకు దావా

v) కలిగిన నష్టానికి పరిహారం

(i) ఒప్పందమును రద్దుపరచు కొనుట (Recission of Contract)

ఒప్పందములో పాల్గొన్న ఒక వ్యక్తి నిబంధనను ఉల్లంగించినప్పుడు, మరొకరు ఒప్పందము రద్దయినట్లు భావించవచ్చు మరియు నష్టపోయిన వ్యక్తి ఒప్పందములోని తన అన్ని బాధ్యతల నుండి తప్పించబడును.

ఉదాహరణ *M* అనువ్యక్తి *N* అను వ్యక్తికి నిర్ధిష్ట తీదిలో తన యొక్క కారును అమ్ముతానని వాగ్దానము చేసెను. అలాగే *N* అనువ్యక్తి ఆ నిర్ధిష్ట తేదీ యందు కారు ధరను చెల్లిస్తానని ప్రతివాగ్దానం చేస్తాడు. ఇప్పుడు *N* అను వ్యక్తి ఆరోజు నగదు చెల్లించని నిరాకరిస్తాడు.

(ii) ప్రత్యేక ఆచరణ కొరకు దావా (Claim for Specific Performance)

కొన్ని సందర్భాలలో పరిష్కారాలు, ఒప్పంద ఉత్సర్గమునకు తగు పరిష్కారము కాదు. ఇలాంటి సందర్భములలో న్యాయస్థానాలు ఒప్పందము ప్రకారం, వాగ్దానాన్ని నెరవేర్చమని ఆదేశించవచ్చును. ఒప్పంద విధానాలు మరియు నిబంధనలను అనుసరించి వాగ్దానాన్ని నెరవేర్చాలి.

ప్రత్యేక ఆచరణ కొరకు న్యాయస్థానములు ఆదేంశించ గల కొన్ని పరిస్థితులు క్రింది కనపరచబడియున్నవి.

1. ఒప్పందము ఆచరించకపోవడం వలన ఏర్పడిన నష్టాన్నికి తగిన నగదులో పరిహారము చేయలేనప్పుడు.
2. ఒప్పందము తగిన అంగీకరించిన చట్టం అమలు చేయని కారణంగా డబ్బు రూపములో పరిహారము పొందలేము.
3. ఒప్పందము ఆచరించక పోవడం వలన ఏర్పడు అసలైన నష్టాన్ని గణించుట అవకాశం లేనప్పుడు.

అయితే క్రింద కనపరచిన పరిస్థితులలో ప్రత్యేక ఆచరణ కొరకు న్యాయస్థానాలు ఆదేశించలేవు.

1. నష్టపరిహారం సరిపడు పరిష్కారంగా ఉన్నప్పుడు.
2. ఒప్పందంలోని నిబంధనలే సృష్టంగా లేనప్పుడు.
3. ఒప్పందము ఇరుపక్షాల వారికి వర్తించనప్పుడు.
4. ఒప్పందము రద్దు పరచుకోనే స్వభావం ఉన్నప్పుడు.
5. నమ్మకమును వమ్ముచేయు విధంగా నమ్మకము కలిగించనతను నడుచు కొనునప్పుడు.
6. ఒప్పందము వ్యక్తిగత నైపుణ్యంపై ఆధారపడినప్పుడు.
7. ప్రభుత్వ సంస్థలు తమ సంస్థాగత విధులను ఉల్లంఘించిన ఒప్పందాలలో పాల్గొన్నప్పుడు
8. ఒప్పంద ఆచరణను న్యాయ స్థానం వలన పర్యవేక్షించవీలు లేని పక్షంలో.

(iii) నిషేదం కోసం దావా

ఒక నిర్ధిష్ట పనిని ఒక వ్యక్తి చేయుకుండునట్లు, నిషేదించు ఆజ్ఞను, న్యాయస్థాన నిషేదాజ్ఞ అంటారు. ఒక వ్యక్తి ఒక పనిని చేయకూడదని న్యాయ స్థానము నిషేదాజ్ఞను జారీ చేయవచ్చును.

క్రింద కనబరచిన దావాలలో న్యాయస్థాసం నిషేదాజ్ఞనం జారీ చేయవచ్చు.

1) నివారించగల ఒప్పందము ఉన్నప్పుడు.

11th_Commerce_Telugu_Chapter 31.indd 306 19-07-2022 14:48:31

2) చెల్లుబాటు కాని ఒప్పందముగా ఉంటే (లేదా)

3) చెల్లుబాటు కాని ఒప్పందమని కనిపెట్టినచో

(iv) పనికి తగిన వేతనం కొరకు దావా

ఒప్పందములో పాల్గొన్న ఒక వ్యక్తి వాగ్దానమును నెరవేర్చిన పిదప మరొక వ్యక్తి ఒడంబడికను ఉల్లంఘించుట వలన పనికి తగిన వేతనం అనే అంశం కలుగుతుంది. " ఎంత సంపాదించబడినదో అంత" అని దాని అర్థము, " కష్టానికి తగ్గ ఫలితము" ఒప్పందములో ఒక భాగము నెరవేర్చబడి మరొక భాగము నెర వేర్చుటకు ఆటంకము కలిగినచో ఒప్పందములో ఒక భాగమును పూర్తి చేసిన వ్యక్తికి పరిహారము లభింప చేయుటకు మార్గము చూపును.

పనికి తగిన వేతనం కొరకు దావా వేయుటకు అనుమతించు పద్ధతులు

అ) ఒక ఒప్పందము చెల్లదని కనుగొన్నప్పుడు.

ఆ) ప్రతిఫలం ఇవ్వాలనే ఆకాంక్ష లేకుండా ఏ పనిచేయునప్పుడు

ఇ) ఒక వ్యక్తి పూర్తి ఒప్పందమును నెరవేర్చ తునప్పుడు (లేదా) నెర వేర్చకుండా వదిలి వేయునప్పుడు.

ఈ) ఒక ఒప్పందము విభజించి పంచగలిగినదిగా ఉన్నప్పుడు.

ఉ) ఒక ఒప్పందము మోసపూరితంగా ఆచరించినప్పుడు.

(v) నష్టానికి పరిహారం

పరిహారము అనునది ఒప్పందమును మీరుటచే బాదింపబడిన వ్యక్తి కల్గిన నష్టాన్ని సరిచేయు విధంగా తప్పుచేసిన వ్యక్తిచే అందించబడు డబ్బు 'పరిహారము' అగును. కనుక బాదింపబడిన వ్యక్తి ఒప్పంద ఉల్లంఘనకు కారణమైన వ్యక్తిపై చట్టపరమైన చర్య తీసుకోవచ్చు. భారతీయ ఒప్పంద చట్టం 1872లోని సెక్షన్ 73 ఒప్పందాన్ని ఉల్లంఘించిన వ్యక్తిని తద్వారా బాధిత వ్యక్తికి పరిహారం చెల్లించడానికి బాధ్యత వహిస్తుంది. నష్టపరిహారాలు నాలుగు రకాలు కలవు అవి.

1. సాదారణ పరిహారాలు.
2. ప్రత్యేక పరిహారాలు
3. ప్రతీకారం మరియు ఆదర్శప్రాయమైన పరిహారాలు.
4. నామ మాత్రపు పరిహారాలు.

ముఖ్యపదాలు

ఒప్పంద ఉల్లంఘన	తిప్పి చేల్లించడము
నిషేదాజ్ఞ	మార్పిడి (నవీకరణ)
తప్పించడం (ఉపశమనం)	రద్దు పరచుట.



సొంత ఆలోచన కోసం

1. ఒప్పంద రద్దునకు సంబందించిన చట్ట పరమైన పద్ధతులను వివరించుము.
2. ఒప్పంద రద్దునకు గల మార్గాలు.



భవిష్యత్ అభ్యాసం కోసం

1. ఒప్పంద ఉల్లంఘన వలన ఏర్పడు ప్రభావాలను తెలుసుకోవచ్చు.
2. ఒప్పంద రద్దు మార్గాలు మరియు ఒప్పంద రద్దు కానపుడు కలుగు ప్రభావాలను ఉదాహరణములలో వివరించుట.
3. ఒప్పంద ఉల్లంఘన కొరకై పరిష్కారాల చట్టపరమైన పరిష్కారాల ప్రభావాలను వివరించుట.

11th_Commerce_Telugu_Chapter 31.indd 307 19-07-2022 14:48:31

అభ్యాసము

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. ఒక చెల్లుబాటుయ్యే ఒప్పంద ఆచరణలో ఒప్పందదారుని బాధ్యత
   ఎ) ఒప్పందం రద్దుగును.
   బి) ఆచరణ చేయబడును.
   సి) చెల్లుబాటుకాదు.
   డి) వీటిలో ఏదీకాదు

EJONW

2. సెక్షను 56 క్రింద చెల్లు బాటు కాని ఒక ఒప్పందము
   ఎ) రద్దగును
   బి) చెల్లు బాటు కాదు.
   సి) చెల్లు బాటగును.
   డి) ఆచరణ సాధ్యం కాదు.
3. చాలా సందర్భాలలో ఆచరణ సాధ్యంకాని ఒడంబడికలు.
   ఎ) రద్దగును. బి) చెల్లుబాటుకాదు
   సి) చెల్లుబాటుగును. డి) పై వేవియూ కావు
4. పరస్పర ఒప్పందం ద్వారా రద్దు ఉండవచ్చు.
   ఎ) నూతనీకరించుట బి) రద్దగుట
   సి) మార్పు డి) పైన ఉన్నవన్నీ
5. ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు ఇచ్చే పరిహారం
   ఎ) నష్టపరిహారం బి) పారితోషికము
   సి) నగదు డి) చెక్కు

జవాబులు

1. ఎ 2. ఎ 3. బి 4. డి 5. ఎ

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. పనస్పర (ద్వైపాక్షిక) ఒడంబడిక ద్వారా ఒప్పంద రద్దు రకాలేవి?
2. ఆచరణ సాధ్యం కాని ఒప్పంద రకాలేవి?
3. నష్టపరిహారములలోని రకములు వ్రాయుము?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. ఒప్పంద రద్దు మార్గములను వివరింపుము?
2. కోర్డు నిషేదాజ్ఞ జారీచేయుటకు గల వివిధ రకములైన కారణలేవి?

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. ఒప్పంద రద్దు యొక్క మార్గములను వివరింపుము?
2. నష్టపరిహారము అనగానేవి? నష్టపరిహార రకములేవి.

పరిశీలన గ్రంధాలు

1. Mercantile Law – N.D.Kapoor
2. Contract & Specific Relief – Avtar Singh
3. Indian Contract Act - - Taxmann's
4. The Indian Contract and Specific Relief Act – Pollock & Mulla
5. Indian Contract Act – Dr R.K.Bangla
6. Digest of Indian Contract Act – Sandeer Bhalla
7. www.newlawman.com
8. www.lawbusinessman.com

11th_Commerce_Telugu_Chapter 31.indd 308 19-07-2022 14:48:31

యూనిట్ X ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులు

అధ్యాయం
32

ప్రత్యక్ష పన్నులు
(DIRECT TAXES)

BTD8V

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

i. ప్రత్యక్ష పన్ను అర్థం మరియు దాని రకాలను తెలుసుకోవడం
ii. ఆదాయపు పన్ను మరియు దాని లక్షణాలను అర్థం చేసుకోవడం
iii. ఆదాయపు పన్ను యొక్క ప్రాథమిక అంశాలను వివరించడం
iv ఆదాయం, స్థూల మొత్తం ఆదాయం మరియు మొత్తం ఆదాయం ఆదాయం యొక్క ముఖ్యాంశాలను అర్థం చేసుకోవడం



32.01 పన్ను యొక్క అర్థం (Meaning of Tax)

పన్ను అనేది రాష్ట్ర ఆదాయానికి ప్రభుత్వం యొక్క తప్పనిసరి సహకారం. ఇది వ్యక్తులు మరియు సంస్థల వ్యాపారం నుండి వచ్చే ఆదాయం లేదా లాభాలపై విధించబడుతుంది. ఇది వస్తువులు, సేవలు లేదా లావాదేవీల ధరలో చేర్చవచ్చు. ప్రభుత్వానికి పన్ను అనేది ప్రాథమిక ఆదాయ వనరు. ఈ ఆదాయం పౌర పరిపాలన, అంతర్గత మరియు బాహ్య భద్రత, భవన మౌలిక సదుపాయాలు మొదలైన ఖర్చులకు ఉపయోగిస్తారు.

పన్నుల రకాలు

రెండు రకాల పన్నులు ఉన్నాయి – ప్రత్యక్ష పన్నులు మరియు పరోక్ష పన్నులు.

i. **ప్రత్యక్ష పన్ను:** ఒక వ్యక్తి యొక్క ఆదాయం లేదా అతని సంపదపై విధించిన పన్ను, ఆ వ్యక్తి (లేదా అతని కార్యాలయం) ప్రత్యక్షంగా ప్రభుత్వానికి చెల్లించినట్లయితే, దానిని ప్రత్యక్ష పన్ను అంటారు ఉదా. ఆదాయపు పన్ను, సంపద పన్ను, మూలధన లాభాల పన్ను, సెక్యూరిటీల లావాదేవీ పన్ను, అంచు ప్రయోజనాల పన్ను (2005 నుండి), బ్యాంకింగ్ నగదు లావాదేవీల పన్ను (రూ. 50,000 మరియు అంతకంటే ఎక్కువ – 2005 నుండి) మొదలైనవి. భారతదేశంలో అన్ని ప్రత్యక్ష పన్నులు కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ద్వారా విధించబడతాయి మరియు నిర్వహించబడతాయి.

ii. **పరోక్ష పన్ను:** ఒక వ్యక్తి (అమ్మకందారు) యొక్క వస్తువులు లేదా సేవలపై పన్ను విధించినట్లయితే. ఇది కొనుగోలుదారుల నుండి సేకరించి అమ్మకందారు ద్వారా ప్రభుత్వానికి చెల్లిస్తారు. దీనిని పరోక్ష పన్ను అంటారు. ఉదాహరణ: వస్తువులు మరియు సేవల పన్ను GST.

32.02 ఆదాయపు పన్ను (Income Tax)

ఆదాయపు పన్ను అనేది ప్రత్యక్ష పన్ను, దీని కింద వ్యక్తులు మరియు ఇతర కృత్రిమ సంస్థలు (భాగస్వామ్య సంస్థ, కంపెనీ మొదలైనవి) వంటి వ్యక్తి సంపాదించిన ఆదాయం, లాభాలు లేదా లాభాలపై పన్ను లెక్కించబడుతుంది.

11th_Commerce_Telugu_Chapter 32.indd 309 22-02-2023 12:38:32

ఆదాయపు పన్ను యొక్క ప్రాథమిక అంశాలు (Basic Concepts of Income Tax)

i. మదింపుదారు [సెక్షన్. 2(7)]

ఈ చట్టం ప్రకారం ఏదైనా పన్ను లేదా ఏదైనా ఇతర చెల్లింపును చెల్లించే వ్యక్తిని మదింపుదారుడు అంటారు. ఇది అతని ఆదాయాన్ని అంచనా వేయడానికి లేదా అంచు ప్రయోజనాలను అంచనా వేయడానికి ఏదైనా చర్య తీసుకున్న ప్రతి వ్యక్తిని కలిగి ఉంటుంది.

ii. వ్యక్తి [సెక్షన్ 2 (31)]

'వ్యక్తి' అనే పదంలో ఈ కింది వాటిని కలిగి ఉంటుంది

(i) ఒక వ్యక్తి,
(ii) హిందూ అవిభక్త కుటుంబం (HUF),
(iii) ఒక కంపెనీ,
(iv) ఒక సంస్థ,
(iv) వ్యక్తుల సంఘం లేదా వ్యక్తిగత సంస్థ, విలీనం చేసినా, చేయకపోయినా,
(vi) స్థానిక అధికారం, మరియు
(vii) చట్టపరమైన కృత్రిమ వ్యక్తులు ఉదా., ఒక విగ్రహం లేదా దేవత.

మీకు తెలుసా?

భారతీయ పన్నుల వ్యవస్థ నిర్మాణం

భారతీయ పన్నుల వ్యవస్థ ప్రపంచంలోని అతిపెద్ద వ్యవస్థలలో ఒకటి. పన్ను విధించే అధికారం భారత రాజ్యాంగం నుండి పొందబడింది మరియు చక్కగా నిర్మాణాత్మకమైనది. పన్నుల పరిపాలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరియు ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక సంస్థల మధ్య స్పష్టమైన సరిహద్దును కలిగి ఉంటుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 (ఏడవ షెడ్యూల్) కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల చట్టబద్ధమైన పన్ను అధికారాలను (పన్నులతో సహా) స్పష్టంగా నిర్వచించింది.

iii. మదింపు సంవత్సరం (A.Y) [సెక్షన్ 2 (9)]

ఈ పదం సెక్షన్ 2(9) కింద నిర్వచించబడింది. పన్ను చెల్లించే సంవత్సరాన్ని మదింపు సంవత్సరం అంటారు. ఇది సాధారణంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమై తదుపరి సంవత్సరం మార్చి31తో ముగిసే 12 నెలల కాల వ్యవధిని కలిగి ఉంటుంది.

iv. గత సంవత్సరం (P.Y) [సెక్షన్ (3)]

ఆదాయం సంపాదించు సంవత్సరాన్ని గత సంవత్సరం అంటారు. ఇది సాధారణంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమై తదుపరి సంవత్సరం మార్చి31తో ముగిసే 12 నెలల కాల వ్యవధిని కలిగి ఉంటుంది. దీనిని మదింపు సంవత్సరం తరువాత ఆర్థిక సంవత్సరం అని కూడా అంటారు.

V. ఆదాయం [సెక్షన్ 2 (24)]

ఆదాయం కింది వాటిని కలిగి ఉంటుంది.

i. వ్యాపారం లేదా వృత్తి యొక్క లాభాలు మరియు ఆదాయాలు.
ii. డివిడెండ్
iii. స్వచ్ఛంద సంస్థ / మతపరమైన ట్రస్ట్ లేదా విశ్వవిద్యాలయం / విద్యా సంస్థలు లేదా ఆసుపత్రులు /ఎన్నికల ట్రస్ట్ నుండి స్వచ్ఛంద సహకారం [w.e.f.01.04.2010]
iv. జీతం పన్ను విధించదగిన u/s 17కి బదులుగా సముచితమైన లేదా లాభం యొక్క విలువ మరియు వ్యక్తిగత ఖర్చులు లేదా కార్యాలయం యొక్క విధుల నిర్వహణ లేదా లాభదాయక ఉపాధి కోసం ప్రత్యేకంగా మంజూరు చేయబడిన సామాజిక భత్యం లేదా ప్రయోజనం.
v. ఎగుమతి ప్రోత్సాహకాలు, పన్ను మినహాయింపులు, నగదు పరిహారం మద్దతు, లైసెన్స్‌ల అమ్మకం మొదలైనవి.
vi. అటువంటి సంస్థ నుండి ఒక సంస్థ యొక్క భాగస్తులు సంపాదించిన వడ్డీ, జీతం, బోనస్, కమీషన్ లేదా వేతనం.
vii. మూలధన లాభాలు % U/S % 45 వసూలు చేయబడుతుంది.
viii. బ్యాంకులో తమ సభ్యులతో సహకార సంఘంగా వ్యాపారం చేయడం వల్ల వచ్చే

11th_Commerce_Telugu_Chapter 32.indd 310 22-02-2023 12:38:32

లాభాలు మరియు ఆదాయాలు.

ix. లాటరీలు, క్రాస్‌వర్డ్ పజిల్‌లు, గుర్రపు పందాలు, కార్డ్ గేమ్‌లు మరియు ఏ విధమైన ఇతర గేమ్‌లతో సహా లేదా జూదం లేదా ఏదైనా రూపంలో లేదా స్వభావంతో కూడిన బెట్టింగ్‌ల నుండి గెలుపొందడం.

x. పరిగణించబడే ఆదాయం u/s 41 లేదా 59.

xi. ప్రావిడెంట్ ఫండ్, సూపర్‌యాన్యుయేషన్ ఫండ్ మొదలైన సంక్షేమ నిధి సహకారం కోసం తన ఉద్యోగుల నుండి మదింపుదారు అందుకున్న మొత్తాలు.

xii. బోనస్‌తో సహా ప్రధాన బీమా పథకం కింద అందుకున్న మొత్తం.

xiii. ఒప్పందం ప్రకారం స్వీకరించిన మొత్తం – (ఎ) ఏదైనా వ్యాపారానికి సంబంధించి కార్యాచరణను నిర్వహించకపోవడం లేదా (బి) ఏ విధమైన అవగాహనను పంచుకోకపోవడం – ఎలా, పేటెంట్, కాపీరైట్ మొదలైనవి.

xiv. డైరెక్టర్ లేదా కంపెనీలో గణనీయమైన ఆసక్తి ఉన్న వ్యక్తి లేదా డైరెక్టర్ లేదా అలాంటి వ్యక్తి యొక్క బంధువు ద్వారా కంపెనీ నుండి పొందిన ఏదైనా ప్రయోజనం లేదా అదనపు ఆదాయం.

xv. సెక్షన్ 56 (2) u/s కింద స్వీకరించబడిన విరాళం మరియు ఇతరులు.

vi. వ్యవసాయ ఆదాయం [సెక్షన్ 2(1A)]

భారతదేశంలో ఉన్న మరియు వ్యవసాయ అవసరాల కోసం ఉపయోగించే భూమి నుండి పొందిన ఏదైనా అద్దె లేదా ఆదాయం. వ్యవసాయ ఆదాయం పన్ను u/s 10(1) నుండి పూర్తిగా మినహాయించబడింది మరియు మొత్తం ఆదాయంలో భాగం కాదు.

ఆదాయ అంశాలు [సెక్షన్ 14]

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 14, మదింపుదారు యొక్క మొత్తం ఆదాయాన్ని లెక్కించే పద్ధతులను నిర్వచిస్తుంది. ఈ పద్ధతుల కింద మదింపుదారు యొక్క ఆదాయం ఐదు అంశాల క్రింద వర్గీకరించబడింది. ప్రతి అంశానికి సంబంధించిన ఆదాయాలు విడివిడిగా లెక్కించబడతాయి.

ఐదు అంశాల క్రింద ఆదాయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

(i) జీతాల నుండి వచ్చే ఆదాయం (సెక్షన్ 15–17)

(ii) ఇంటి ఆస్తి నుండి వచ్చే ఆదాయం (సెక్షన్ 22–27)

(iii) వ్యాపారం లేదా వృత్తిపరమైన వ్యాపారం యొక్క లాభాలు మరియు ఆదాయాలు నుండి వచ్చే ఆదాయం (సెక్షన్లు 28– 44)

(iv) మూలధన లాభాలు నుండి వచ్చే ఆదాయం (సెక్షన్ 45–55)

(v) ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం (సెక్షన్ 56–59)

స్థూల మొత్తం ఆదాయం (GTI) [సెక్షన్ 80 B (5)]

పైన పేర్కొన్న ఐదు అంశాలకు సంబంధించిన ఆదాయాలు ఆదాయపు పన్ను చట్టంలో ఇచ్చిన నిబంధనల ప్రకారం ప్రత్యేకంగా లెక్కించబడతాయి. ఈ అంశాల క్రింద లెక్కించబడిన ఆదాయం గత మరియు ప్రస్తుత నష్టాలను సర్దుబాటు చేసిన తర్వాత ఏకీకృతం చేయబడుతుంది మరియు అలా సంపాదించిన మొత్తాన్ని 'స్థూల ఆదాయం' అంటారు.

ఆదాయం	₹
(i) 'జీతాలు' నుండి ఆదాయం	*xxxx*
(ii) 'ఇంటి ఆస్తి' నుండి ఆదాయం	*xxxx*
(iii) 'వ్యాపారం లేదా వృత్తిపరమైన వ్యాపారం' నుండి ఆదాయం	*xxxx*
(iv) 'మూలధన లాభాలు' నుండి ఆదాయం	*xxxx*
(v) 'ఇతర వనరుల' నుండి ఆదాయం	*xxxx*
స్థూల మొత్తం ఆదాయం (GTI)	*xxxx*

మొత్తం ఆదాయం (T.I.) [సెక్షన్ 2 (45)]

స్థూల మొత్తం ఆదాయంలో, ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80 ప్రకారం కొన్ని మినహాయింపులకు లోబడి ఉంటుంది. ఈ మినహాయింపులను అనుమతించిన తర్వాత, మనకు లభించే సంఖ్యను ' మొత్తం ఆదాయం' అని అంటారు మరియు ఈ సంఖ్య యొక్క పన్ను బాధ్యత స్థిర రేట్ల వద్ద లెక్కించబడుతుంది.

11th_Commerce_Telugu_Chapter 32.indd 311 22-02-2023 12:38:32

స్థూల మొత్తం ఆదాయం	xxxx
తీసివేత : మినహాయింపులు (సెక్షన్లు 80C నుండి 80 U)	xxxx
మొత్తం ఆదాయం (T.I.)	xxxx

80C తగ్గింపులు ; మినహాయింపులు ప్రావిడెంట్ ఫండ్, జీవిత బీమా ప్రీమియం, పిల్లల ట్యూషన్ ఫీజు, ఆరోగ్య బీమా ప్రీమియం, జాతీయ పొదుపు ధృవీకరణ పత్రంలో పెట్టుబడి, గృహ రుణాలకు చెల్లించే వడ్డీ మొదలైనవి.

వ్యక్తిగత ఆదాయం కోసం ఆదాయపు పన్ను రేటు లెక్కింపు

2021-22 మదింపు సంవత్సరం ప్రకారం

మొత్తం ఆదాయం (రూ)	ఆదాయపు పన్ను రేటు
వరకు 5.00,000	లేదు
5.00,001 – 7,50,000	10%
7,50,001 – 10,00,000	15%
10,00,001 – 12,50,000	20%
12,50,001 – 15,00,000	25%
15,00,000 పైన	30%

ముఖ్య పదాలు

ప్రత్యక్ష పన్ను పరోక్ష పన్ను మదింపు సంవత్సరం

గత సంవత్సరం మదింపుదారుడు వ్యక్తి

వ్యవసాయ ఆదాయం

అభ్యాసము

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. ఆదాయపు పన్ను అనునది

ఎ) వ్యాపార పన్ను బి) ప్రత్యక్ష పన్ను
సి) పరోక్ష పన్ను డి) వీటిలో ఏవీ కాదు

2. మదింపు సంవత్సరం కాల వ్యవధి

ఎ) ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు
బి) మార్చి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు
సి) జూలై 1 నుండి జూన్ 30 వరకు
డి) జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు

3. ఆదాయం సంపాదించు సంవత్సరాన్ని _____ అంటారు

ఎ) మదింపు సంవత్సరం
బి) గత సంవత్సరం
సి) కాంతి సంవత్సరం
డి) క్యాలెండర్ సంవత్సరం

4. ఐదు అంశాల క్రింద ఉన్న మొత్తం ఆదాయాన్ని _____ అంటారు

ఎ) స్థూల మొత్తం ఆదాయం
(బి) మొత్తం ఆదాయం
(సి) జీతం ఆదాయం
డి) వ్యాపార ఆదాయం

5. భారతదేశంలో ఆర్జించే వ్యవసాయ ఆదాయం _____

ఎ) పూర్తిగా పన్ను విధించదగినది
బి) పూర్తిగా మినహాయింపు
సి) ఆదాయం కోసం పరిగణించబడలేదు
డి) పైవేవీ కాదు

జవాబులు

1. బి 2. ఎ 3. బి 4. బి 5. బి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. ఆదాయపు పన్ను అంటే ఏమిటి?
2. గత సంవత్సరం అనగా నేమి ?
3. మదింపు సంవత్సరం అంటే ఏమిటి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. ఆదాయం యొక్క ఐదు అంశాలను జాబితా చేయండి.

11th_Commerce_Telugu_Chapter 32.indd 312 22-02-2023 12:38:32

2. కింది వాటిని క్లుప్తంగా వ్రాయండి:
   ఎ. ప్రత్యక్ష పన్ను బి. పరోక్ష పన్ను
3. వ్యక్తి అనే పదం ఎవరిని కలిగి ఉంటుంది?

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. ఆదాయముతో సంఘటితమైన అంశాలను తెలియజేయుము.

పరిశీలన గ్రంథాలు

1. V.P.Gaur, et.al., Income Tax Law and Practice: Incorporating Income tax Act, 1961 As Amended Up –to –Date, (Assessment Year 2017-18) 45th Edition, Kalyani Publishers, New Delhi 2017.
2. A. Murthy., IncomeTax Land and Practice: Assessment Year 2017-18, 5th edition, Vijay Nicole Imprints Private Limited Chennai.
3. The Institute of Chartered Accountants of India, Taxation (Part – I: Income-tax, ICAI Bhawan, Indraprastha Marg, New Delhi.



అంతర్జాల కృత్యము

ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులు: GST లెక్కింపు

GST పన్ను మరియు పన్ను తర్వాత చెల్లించాల్సిన మొత్తాన్ని లెక్కింపు



దశలు:

- కింది బ్రౌజర్‌ను తెరిచి, ఇచ్చిన URL ని టైప్ చేయండి (లేదా) శీఘ్ర కోడ్‌ని QR కోడ్‌ని) ఉపయోగించండి.
- GeoGebra అనే "COMMERCE" వర్క్ బుక్ తెరపై కనిపిస్తుంది. ఇందులో వాణిజ్యం కోసం అనేక వర్క్ షీట్‌లు ఇవ్వబడ్డాయి, "GST CALCULATOR" కాలిక్యులేటర్" పేరుతో వర్క్‌షీట్‌ను తెరవండి
- మీరు సంబంధిత పెట్టెల్లో GST రేటు మరియు మొత్తాన్ని నమోదు చేసి ఎంటర్ నొక్కండి.
- మీరు 3 సమాధానాలను పొందుతారు

1. GST మొత్తం,
2. ధర మాత్రమే నమోదు చేయబడితే, మీరు పన్ను తర్వాత మొత్తాన్ని పొందుతారు.
3. మీరు GST ని కలిగి ఉన్న మొత్తాన్ని నమోదు చేస్తే, విలువ ధర ం + GST ని పొందుతారు.



దశ1



దశ2



దశ3

URL:

https://ggbm.at/b9jZFxRE

*చిత్రాలు సూచిక మాత్రమే

11th_Commerce_Telugu_Chapter 32.indd 313 22-02-2023 12:38:32

యూనిట్ X ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులు

అధ్యాయం
33

పరోక్ష పన్నులు
(INDIRECT TAXATION)

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకునే అంశాలు

1. పరోక్ష పన్ను యొక్క అర్థాన్ని అర్థం చేసుకోవడం
2. ప్రత్యక్ష పన్నులు మరియు పరోక్ష పన్నుల మధ్య తేడాలను తెలుసుకోవడం
3. వస్తువులు మరియు సేవల పన్ను (GST) యొక్క అర్థం, రకాలు మరియు లక్ష్యాలను వివరించడం వస్తువులు మరియు సేవల పన్ను (GST) బోర్డు మరియు దాని విధుల గురించి తెలుసుకోవడం

33.01 పరోక్ష పన్ను అర్థం

వస్తువులు మరియు సేవలపై పరోక్ష పన్ను విధించబడుతుంది. దీన్ని అమ్మకందారులు కొనుగోలుదారుల నుంచి సేకరించి అమ్మకందారుల ద్వారా ప్రభుత్వానికి చెల్లిస్తారు. ఇది కొనుగోలుదారులపై పరోక్షంగా విధించినందున దీనిని పరోక్ష పన్ను అంటారు. ఉదా (GST) వస్తువులు, సేవల పన్ను మరియు ఎక్సైజ్ పన్నులు క్రింది పటము ప్రత్యక్ష పన్ను మరియు పరోక్ష పన్ను భావనలను క్షుణ్ణంగా వివరిస్తుంది.

ప్రత్యక్ష పన్నులు మరియు పరోక్ష పన్నుల మధ్య తేడాలు

ప్రత్యక్ష పన్నులు మరియు పరోక్ష పన్నుల మధ్య ప్రధాన తేడాలు పట్టికలో ఇవ్వబడ్డాయి.

33.02 వస్తువులు మరియు సేవల పన్ను (GST) – అర్థం

వస్తువులు మరియు సేవల పన్ను (GST) అనేది వస్తువులు మరియు సేవల పన్ను సరఫరా (వినియోగం)పై విధించే ఏకైక పన్ను. ఇది గమ్య ఆధారిత వినియోగ పన్ను మరియు సరఫరా గొలుసులోని ప్రతి స్థాయిలో ఆ విలువ ఆధారిత వస్తువులపై వసూలు చేస్తారు.

భారతదేశంలోని ఉత్పత్తిదారు అతను/ఆమె ఎక్కడ తయారు చేసినా వస్తువులు మరియు సేవల పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. మద్యం మరియు కొన్ని పెట్రోలియం ఉత్పత్తులు మినహా అన్ని వస్తువులు మరియు సేవలకు వస్తువులు మరియు సేవల పన్ను వర్తిస్తుంది. వస్తువులు మరియు సేవల పన్ను చట్టం నాలుగు వేర్వేరు పన్ను రేట్లను నిర్దేశిస్తుంది. అంటే 5%, 12%, 18% మరియు 28%.



11th_Commerce_Telugu_Chapter 33.indd 314 22-02-2023 12:39:23

ప్రత్యక్ష పన్నులు మరియు పరోక్ష పన్నుల మధ్య తేడాలు

ఆధారం	ప్రత్యక్ష పన్నులు	పరోక్ష పన్నులు
1. అర్థం	ఒక వ్యక్తి యొక్క ఆదాయం లేదా సంపదపై విధించిన పన్నును ఆ వ్యక్తి (లేదా అతని కార్యాలయం) ప్రత్యక్షంగా ప్రభుత్వానికి చెల్లించినట్లయితే, దానిని ప్రత్యక్ష పన్ను అంటారు.	ఒక వ్యక్తి వస్తువులు లేదా సేవలపై పన్ను విధించినట్లయితే, మరొక వ్యక్తి (అమ్మకందారు) కొనుగోలుదారు నుండి వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లిస్తే దానిని పరోక్ష పన్ను అంటారు.
2. సంఘటనలు మరియు ప్రభావం	అదే వ్యక్తి మీద పడుతోంది. ఒక వ్యక్తి యొక్క ఆదాయంపై విధించబడుతుంది మరియు అదే వ్యక్తి ద్వారా చెల్లించబడుతుంది.	వివిధ వ్యక్తుల మీద పడుతోంది. అమ్మకందారులపై విధించబడింది, కానీ వినియోగదారుల నుండి వసూలు చేయబడుతుంది మరియు అమ్మకందారులచే చెల్లించబడుతుంది.
3. ఎగవేత	పన్ను ఎగవేతకు అవకాశాలు ఉన్నాయి	పన్ను ఎగవేతకు అవకాశం తక్కువ
4. ద్రవ్యోల్బణం	ప్రత్యక్ష పన్ను ద్రవ్యోల్బణాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.	పరోక్ష పన్ను ద్రవ్యోల్బణానికి దోహదం చేస్తుంది.
5. మార్చడం	ఇతరులకు మార్చలేరు	ఇతరులకు మార్చవచ్చు
6. ఉదాహరణలు	ఆదాయపు పన్ను, సంపద పన్ను	వస్తువులు మరియు సేవల పన్ను, ఎక్సైజ్ పన్ను.

ఒక రాష్ట్రంలో రూ. 20 లక్షల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారులకు వస్తువులు మరియు సేవలపై మినహాయింపు ఉంది. ఈ చిన్న వ్యాపారులు వస్తువులు మరియు సేవల పన్ను కింద నమోదు చేయవలసిన అవసరం లేదు. అయితే అంతర్ రాష్ట్రాల మధ్య వ్యాపారం చేసే వ్యాపారులు రూ. 20 లక్షల కంటే తక్కువ అమ్మకాలు జరిగినా కూడా వస్తుసేవల పన్ను కింద నమోదు చేసి పన్ను చెల్లించాలి. ఈశాన్య రాష్ట్రాలు (8) హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ మరియు కాశ్మీర్‌లకు వస్తుసేవల పన్ను చట్టంలో ప్రత్యేక నిబంధనలు రూపొందించబడ్డాయి.

వస్తువులు మరియు సేవా పన్ను (Goods and Service Tax)

వస్తుసేవల పన్నుల చట్టాన్ని 2017, ఏప్రిల్ 12 నాడు ఆమోదం పొంది 2017,జూలై 1 నుండి అమలులోనికి వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే అతిపెద్ద పన్ను సంస్కరణ. రష్యా, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్, చైనా వంటి అనేక దేశాలు ఇప్పటికే వస్తుసేవల పన్నును ప్రవేశపెట్టాయి.

భారత రాజ్యాంగం నుండి పన్ను విధించే హక్కు వచ్చింది. ఒకే వస్తువులు మరియు సేవలపై పన్నులు విధించేందుకు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతించడానికి రాజ్యాంగానికి ప్రత్యేక సవరణ చట్టం అవసరం. దీని ప్రకారం 101వ రాజ్యాంగ సవరణ చట్టం 2016 ఆమోదించబడింది మరియు 2016, సెప్టెంబర్ 8న రాష్ట్రపతి ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం, వస్తువులు మరియు సేవా పన్నును అమలు చేయడానికి వస్తువులు మరియు సేవా పన్ను కౌన్సిల్ అని పిలువబడే ఒక రాజ్యాంగ సంస్థను ఏర్పాటు చేయాలి.

వస్తువులు మరియు సేవా పన్ను రకాలు (Kinds of GST)

వస్తువులు మరియు సేవా పన్ను మూడు రకాలు: కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను CGST రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను కేంద్ర పాలిత వస్తువులు మరియు సేవల పన్ను SGST/UGST, మరియు అంతరరాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను IGST

ఎ. **CGST** – కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను

11th_Commerce_Telugu_Chapter 33.indd 315 22-02-2023 12:39:24

కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టం 2017 ప్రకారం ఒక రాష్ట్రంలో (రాష్ట్రాల లోపల) అన్ని వస్తువుల సరఫరాపై కేంద్ర ప్రభుత్వం విధించిన పన్ను.

బి. SGST – రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను

రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలచే విధించిన పన్ను. (తమిళనాడు ప్రభుత్వం ఆమోదించిన తమిళనాడు వస్తువులు మరియు సేవల పన్ను చట్టం 2017)

సి. UGST – కేంద్ర పాలిత వస్తువులు మరియు సేవల పన్ను

కేంద్రపాలిత ప్రాంత వస్తువులు మరియు సేవల పన్ను చట్టం 2017 ప్రకారం భారతదేశంలోని ఐదు కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనలచే విధించిన పన్ను.

డి. IGST – అంతరరాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను

అంతరరాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టం 2017 ప్రకారం కేంద్ర ప్రభుత్వం విధించిన మరియు సేకరించిన మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయం పంచబడుతుంది.

ఇ. ఎగుమతులపై అంతరరాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను

వస్తువులు మరియు సేవల పన్ను ప్రకారం ఉన్న అన్ని ఎగుమతులు అంతరరాష్ట్ర సరఫరాగా పరిగణించబడతాయి. ఎగుమతులు సున్నా రేటు పన్ను అయినందున, భారతదేశం నుండి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువులు మరియు సేవలపై వస్తు మరియు సేవల పన్ను విధించబడదు. ఎగుమతులపై ఇప్పటికే చెల్లించిన అన్ని ఇన్‌పుట్ పన్నులు తిరిగి చెల్లించబడతాయి.

33.03 వస్తువులు మరియు సేవల పన్ను బోర్డు (GST Council)

వస్తుసేవల పన్ను బోర్డు వస్తుసేవల పన్ను అమలును పర్యవేక్షిస్తుంది. కానీ కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను మరియు అంతరరాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టాలను నిర్వహించే బాధ్యత సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్‌పై ఉంటుంది. బోర్డు వస్తువులు మరియు సేవల పన్ను రేట్లు, అంతరరాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను విభజన, మినహాయింపులు, నమూనా వస్తువులు మరియు సేవల పన్ను చట్టాలు వంటి వాటిపై సిఫార్సులు చేస్తుంది.

కేంద్ర ఆర్థిక మంత్రి వస్తుసేవల పన్ను బోర్డుకు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని రాష్ట్ర మంత్రి మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక మంత్రులందరూ ఇందులో సభ్యులుగా ఉంటారు. కేంద్ర ప్రభుత్వానికి 1/3 వంతు ఓటింగ్ అధికారం మరియు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు 2/3 వంతు ఓటింగ్ అధికారం ఉంటుంది. బోర్డు యొక్క అన్ని నిర్ణయాలు మొత్తం ఓట్లలో 3/4వ వంతుతో మాత్రమే ఆమోదించబడతాయి. ప్రతి రాష్ట్రానికి దాని పరిమాణం లేదా జనాభాతో సంబంధం లేకుండా ఒక ఓటు ఉంటుంది. 2017 నాటికి, ఇరవై నాలుగు బోర్డు సమావేశాలు జరిగాయి.

వస్తుసేవల పన్ను బోర్డుతో పాటు, వస్తుసేవల పన్నుల కోసం సచివాలయంను క్రింది అధికారులచే ఏర్పాటు చేయబడుతుంది.

1. వస్తు సేవల పన్ను బోర్డు తాత్కాలిక కార్యదర్శిగా రెవెన్యూ శాఖ కార్యదర్శిని నియమిస్తారు.
2. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ (CBEC) చైర్‌పర్సన్ శాశ్వత కన్వీనర్‌గా (నాన్ ఓటింగ్) గా ఉంటారు.
3. వస్తుసేవల పన్ను యొక్క అదనపు కార్యదర్శి పదవిలో ఒకటి.
4. వస్తువులు మరియు సేవల పన్ను బోర్డు సచివాలయంలో నాలుగు కమిషనర్ పోస్టులు సృష్టించబడుతుంది.

వస్తువులు మరియు సేవల పన్ను యొక్క లక్ష్యాలు (Objectives of GST)

1. వస్తు మరియు సేవల పన్ను యొక్క ప్రాథమిక లక్ష్యం భారతదేశంలో ఒకే విధమైన పన్ను రేటుతో సాధారణ మార్కెట్‌ను సృష్టించడం (ఒక దేశం, ఒకే పన్ను, ఒక మార్కెట్)

11th_Commerce_Telugu_Chapter 33.indd 316 22-02-2023 12:39:24

2. పన్ను మినహాయింపు ప్రభావాన్ని నివారించడానికి, వస్తువులు మరియు సేవల పన్ను ఇన్‌పుట్ పన్ను క్రెడిట్‌గా అదే లావాదేవీలకు ముందస్తు పన్నులను సర్దుబాటు చేయడానికి అనుమతిస్తుంది.

3. భారతీయ ఎగుమతులను పెంచడానికి, ఇన్‌పుట్‌లపై ఇప్పటికే విధించిన వస్తువులు మరియు సేవల పన్ను ఉపసంహరించబడుతుంది, కాబట్టి ఎగుమతులపై పన్ను ఉండదు.

4. పన్ను ఆధారాన్ని పెంచడం వల్ల పన్ను చెల్లింపుదారుల సంఖ్య మరియు పన్ను రాబడి పెరుగుతుంది

5. పన్ను నివేదిక ప్రక్రియను సులభతరం చేయడానికి సాధారణ ఫారాలు అందించబడ్డాయి. వ్యాపార పన్నుల కార్యాలయాలను సందర్శించకుండా నివారణ చేసుకోవడం సులభం.

6. పన్నుల చెల్లింపు మరియు ఫారాలను సమర్పించ డానికి ఆన్‌లైన్ సౌకర్యాలను అందించడం. వస్తువులు మరియు సేవల నెట్‌వర్క్ (GSTN) వస్తుసేవల పన్ను నిర్వహణకు సమాచార సాంకేతిక వ్యవస్థ ఏర్పాటు చేయబడింది.

వస్తువులు మరియు సేవల పన్ను ప్రయోజనాలు (Benefits of GST)

ఎ. సమాజానికి, దేశానికి (To the Society and country)

1. వస్తువులు మరియు సేవల పన్ను ఏకీకృత సాధారణ జాతీయ మార్కెట్ మరింత విదేశీ పెట్టుబడులను ఆకర్షించే అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలను ఏకీకృతం చేస్తుంది.

2. ఇది దిగుమతి చేసుకున్న వస్తువులు మరియు భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన వస్తువుల మధ్య పన్నులో సమతుల్యతను తెస్తుంది. అన్ని దిగుమతి చేసుకున్న వస్తువులన్నింటికీ అంతరరాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను విధించబడుతుంది, ఇది ఉత్పత్తి చేయబడిన వస్తువులపై విధించబడిన కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను మరియు రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్నుల మొత్తానికి ఎక్కువ లేదా తక్కువ సమానంగా ఉంటుంది. అనేక పన్నుల తొలగింపు ప్రపంచ మార్కెట్‌లో పోటీ పద్ధతిలో భారతీయ వస్తువుల ధరలను పెంచుతుంది.

3. ఇది ఉత్పత్తి, ఎగుమతులు, జిడిపిని ప్రోత్సహిస్తుంది. ఆర్థిక కార్యకలాపాలు పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధికి దారి తీస్తుంది.

4. మరింత ఉపాధి అవకాశాల కల్పన ద్వారా పేదరికాన్ని నిర్మూలించడం జరుగును.

5. ఇది మరింత పన్ను సమ్మతిని (అధిక పన్ను చెల్లింపుదారులు) పెంచుతుంది. దీంతో ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది.

6. ఇది పారదర్శకంగా ఉంటుంది మరియు ప్రపంచవ్యాప్తంగా 'వ్యాపారం చేయడం సులభం'గా భారతదేశం యొక్క నాణ్యతను మెరుగుపరుస్తుంది.

7. ఏకరీతి పన్ను రేట్లు రాష్ట్రాల మధ్య పన్ను ఎగవేత మరియు పన్ను రేటు అసమానతలను తగ్గిస్తాయి.

బి. వ్యాపార సంఘానికి (To Business Community)

1. పదిహేడు పన్నులు రద్దు చేయబడ్డాయి మరియు అవన్నీ ఒకే పన్ను వ్యవస్థగా సృష్టించబడ్డాయి. ఇది కొన్ని పన్ను మినహాయింపులతో కూడిన సాధారణ పన్ను విధానం.

2. ఇన్‌పుట్ పన్ను క్రెడిట్ పన్నుల పతనం ప్రభావాన్ని తగ్గిస్తుంది. సగటు పన్ను భారాన్ని తగ్గించడానికి తయారీదారులను ప్రోత్సహిస్తుంది. "మేక్ ఇన్ ఇండియా" ప్రచారానికి సహాయపడుతుంది మరియు భారతదేశంలో ఉత్పత్తి ప్రాజెక్టుకు సహాయం చేస్తుంది.

3. సాధారణ విధానాలు, వస్తువులు మరియు సేవల యొక్క సాధారణ వర్గీకరణ మరియు కాలపరిమితి పన్నుల వ్యవస్థకు ఎక్కువ నిశ్చయతను ఇస్తుంది.

4. వస్తువులు మరియు సేవల పన్ను నెట్‌వర్క్ (GSTN) నిర్వహణను తగ్గిస్తుంది, మానవశక్తి మరియు వనరులపై పెట్టుబడిని తగ్గించడం ద్వారా సామర్థ్య అభివృద్ధి సాధించబడుతుంది.

5. అన్ని కార్యకలాపాలు GSTN పోర్టల్ ద్వారా నిర్వహించబడుతున్నందున వస్తువులు మరియు సేవల పన్ను నెట్‌వర్క్ అవినీతి రహిత పరిపాలనను నిర్ధారిస్తుంది.

11th_Commerce_Telugu_Chapter 33.indd 317 22-02-2023 12:39:24

ముఖ్య పదాలు

పరోక్ష పన్ను
విలువ ఆధారిత పన్ను
భద్రతా లావాదేవీ పన్ను
ఎక్సైజ్ డ్యూటీ
కస్టమ్ డ్యూటీ
వస్తువులు మరియు సేవల పన్ను
వస్తువులు మరియు సేవల పన్ను బోర్డు
భారత రాజ్యాంగం

6. దేశవ్యాప్తంగా ఒకే విధమైన ధరను అందిస్తుంది. అన్ని రాష్ట్రాలలో వ్యాపార విస్తరణను సులభతరం చేస్తుంది.

సి. వినియోగదారులకు (To Consumers)

1. అనుమతించబడిన ఇన్‌పుట్ పన్ను క్రెడిట్ వినియోగదారులకు ధరలను తగ్గిస్తుంది.
2. అన్ని చిన్న చిల్లర వ్యాపారులందరికీ పన్ను మినహాయింపు ఉంటుంది. మరియు వారి నుండి కొనుగోలు చేయడం వినియోగదారులకు తక్కువ ఖర్చుతో కూడుకున్నది.

వస్తువులు మరియు సేవల పన్ను అప్రయోజనాలు (Disadvantages of GST)

వస్తువులు మరియు సేవల పన్ను పైన పేర్కొన్న ప్రయోజనాలే కాకుండా అనేక కారణాల వల్ల విమర్శించబడింది. వస్తువులు మరియు సేవల పన్ను యొక్క అప్రయోజనాలు క్రింది విధంగా ఉన్నాయి:

i. భారతదేశంలోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై వస్తువులు మరియు సేవల పన్నులు ప్రతికూల ప్రభావం చూపాయని వివిధ ఆర్థికవేత్తలు అంటున్నారు. ఇది కొత్త గృహాల ధరకు 8 శాతం వరకు జోడించబడుతుంది మరియు డిమాండ్‌ను 12 శాతం తగ్గిస్తుంది.

ii. మరొక విమర్శ ఏమిటంటే, కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను, రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను అనేది సెంట్రల్ ఎక్సైజ్ / సేవా పన్ను, VAT మరియు CST కి కొత్త పేర్లు తప్ప మరొకటి కాదు. అందువల్ల, పన్ను సంఖ్యలో పెద్దగా తగ్గింపు లేదు అని చెప్పబడును.

iii. అనేక చిల్లర వస్తువులపై ప్రస్తుతం 4% మాత్రమే పన్ను విధిస్తున్నారు. వస్తుసేవల పన్ను తర్వాత, వస్త్రాలు మరియు బట్టల ధరలు పెరగవచ్చు.

iv. విమానయాన పరిశ్రమ దెబ్బతింటుంది. విమాన ఛార్జీలపై సేవా పన్ను ప్రస్తుతం 6 నుంచి 9 శాతానికి పెంచారు. వస్తువులు మరియు సేవల పన్నుతో, ఈ రేటు సమర్థవంతంగా పదిహేను శాతానికి మించి పన్ను రేటును రెట్టింపు చేస్తుంది.

v. వస్తువులు మరియు సేవల పన్నులను అంగీకరించడం మరియు పన్ను విధానాన్ని మార్చడం వల్ల సమస్యలు కలిగి ఉంది.

అభ్యాసము

I. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

1. GST కౌన్సిల్ చైర్మన్ ఎవరు?

ఎ) ఆర్‌బిఐ గవర్నర్ బి) ఆర్థిక మంత్రి
సి) ప్రధాన మంత్రి డి) భారత రాష్ట్రపతి

2. GST అంటే

ఎ) వస్తువులు మరియు సరఫరా పన్ను
బి) ప్రభుత్వ అమ్మకపు పన్ను
సి) వస్తువులు మరియు సేవల పన్ను
డి) సాధారణ అమ్మకపు పన్ను

3. GST అంటే ఎలాంటి పన్ను?

ఎ) ప్రత్యక్ష పన్ను
బి) పరోక్ష పన్ను
సి) సి) వస్తువులు మరియు సేవల రకాన్ని బట్టి
డి) అన్ని వ్యాపార సంస్థలు

6QA70

4. IGST అంటే ఏమిటి?

(ఎ) అంతరరాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను
(బి) భారతీయ వస్తువులు మరియు సేవల పన్ను

11th_Commerce_Telugu_Chapter 33.indd 318 22-02-2023 12:39:24

(సి) ప్రారంభ వస్తువులు మరియు సేవల పన్ను

(డి) పైవన్నీ

5. భారతదేశంలో GST ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

ఎ) ఏప్రిల్ 1, 2017

బి) జనవరి 1, 2017

సి) జూలై 1, 2017

డి) మార్చి 1, 2017

జవాబులు

1.బి 2. సి 3. బి 4. ఎ 5. సి

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. పరోక్ష పన్ను అనగా నేమి?
2. భారతదేశంలో విధించే పరోక్ష పన్నులకు ఏవైనా రెండు ఉదాహరణలు ఇవ్వండి.
3. వస్తువులు మరియు సేవల పన్నులు అనగా నేమి?
4. కేంద్ర వస్తువులు మరియు సేవల పన్నులు అనగా నేమి?

III. చిన్న సమాధాన ప్రశ్నలు

1. వస్తువులు మరియు సేవల పన్నుల యొక్క లక్ష్యాలు ఏమిటి? (ఏదైనా 3)
2. వస్తువులు మరియు సేవల పన్నుల యొక్క ఏవైనా మూడు లోపాలను వ్రాయండి.

IV. దీర్ఘ సమాధాన ప్రశ్నలు

1. ప్రత్యక్ష పన్నులు మరియు పరోక్ష పన్నుల మధ్య తేడాను గుర్తించండి. (ఏదైనా 5)
2. వస్తువులు మరియు సేవల పన్నుల వివిధ రకాలను వివరించండి.

పరిశీలన గ్రంథాలు

1. Awdhesh Singh, 2017, GST Made Simple: A Complete Guide to Goods and Services Tax in India (Second Edition)
2. Taxman, 2017, GST Manual, Taxman Publications
3. Taxman, 2017, GST Acts with Rules & Forms (Incorporating Notifications Issued till 17-11-2017)
4. www.gstcouncil.gov.in/
5. www.cleartax.in
6. www.taxmann.com
7. www.indiafilings.com

11th_Commerce_Telugu_Chapter 33.indd 319 22-02-2023 12:39:24

A-Z పదకోశం

Acceptance	అంగీకారం
Advertisement	ప్రకటన
Agreement	ఒప్పందం
Amalgamation	సంయోగము
Artificial Person	కృత్రిమ మానవుడు
Assessement Year	పన్ను అంచనా సంవత్సరముపన్ను అంచనా సంవత్సరము
Assessee	పన్ను చెల్లింపుదారుడు
Agricultural Income	వ్యవసాయ ఆదాయం
Barter System	వస్తుమార్పిడి విధానం
Business	వ్యాపారం / వాణిజ్యం
Business Organisation	వ్యాపార సంస్థ
Bonded Warehouse	నియంత్రిత సరకుల గిడ్డంగి
Business Process Outsourcing(BPO)-	బిజినెస్ ప్రాసస్ ఔట్ సోర్సింగ్
Business Ethics	వ్యాపార నైతికత
Broker	దళారీ
Balance of Payments	చెల్లింపుల శ్లేషం
Balance of Trade	వ్యాపార శేషం
Breach of Contract	ఒప్పంద ఉల్లంఘన
Commerce	వర్తకం / వాణిజ్యం
Credit Standing	అప్పుపొందు అర్హత (రుణార్హత)
Coparceners	సహభాగస్తులు
Common Seal	అధికారముద్ర
Consumer Cooperatives	వినియోగదారుల సహకార సంఘం
Credit Co Operatives	పరిమితి సహకార సంఘం
Commercial Banks	వాణిజ్యబ్యాంకులు
Cash credit	నగదు రుణం
Credit Card	క్రెడిట్‌కార్డు
Common Carrier	కామర్ క్యారియర్ (సాధారణ వాహకం)
Causa Proxima (Proximate cause)	సమీపకారణం
Channels of Distribution	పంపిణీ విధానాలు
Cheap Jacks	చీప్‌జాక్స్ (చవక సాధనం)
Chambers of Commerce	వాణిజ్య సంఘము
Consideration	స్వీకృతి

Glossary.indd 320 20-07-2022 16:39:00

Contract	ఒప్పందము
Communication	సమాచార పంపిణీ
CGST	కేంద్ర వస్తుసేవల పన్ను
Dayabhaga Law	దాయబాగ చట్టం
Dissolution	రద్దు
Domestic industry	స్వదేశీ పరిశ్రమ
Development Bank	అభివృద్ధి బ్యాంకు
Debit Card	డెబిట్‌కార్డు
Dock Warrant	డాక్ వారెంట్
Discharge of contract	ఒప్పందం నెరవేర్చడం
Direct Tax	ప్రత్యక్షపన్ను
Economic Activities	ఆర్థిక వ్యవహారాలు
Employment	ఉద్యోగం / ఉపాధి
Exploitation	మోసగించుట
E.Business	ఎలక్ట్రానిక్ బిజినెస్
E.Commerce	ఎలక్ట్రానిక్ కామర్స్
Entrepot Trade	ప్రవేశ వర్తకం
Export Trade	ఎగుమతి వర్తకం
Export and Import Bank	ఎగుమతి మరియు దిగుమతి బ్యాంకు
Fixed Deposits	స్థిరడిపాజిట్ (స్థిరధరావతు)
Food Corporation of India	భారత ఆహార సంస్థ
Franchiser	ప్రాంచైసర్
Franchisee	ప్రాంచైసీ
Factor	కారకం
Fair Prices	చౌక ధరలు
Foreign Direct Investment	విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి
Foreign Currency Convertible Bond-	విదేశీ ద్రవ్యమార్పిడి పత్రం
Foreign Trade	విదేశీ వర్తకం
Guarantee	పూచీ/ జామీను
Global Enterprises	అంతర్జాతీయ సంస్థ
Government Company	ప్రభుత్వ కంపెనీ
Global Depository Receipt	అంతర్జాతీయ డిపాజిటరీ రశీదు
Gross Domestic Product (GDP)	స్థూల స్వదేశీ ఉత్పత్తి
Goods and Services Tax (GST)	వస్తు-సేవల పన్ను
GST Council	వస్తు సేవల పన్నుల కౌన్సిల్
Hindrances	అవరోధాలు

Glossary.indd 321 20-07-2022 16:39:01

Human Activities	మానవ కార్యకలాపాలు
Housing Cooperatives	గృహనిర్వాణ సహకార సంఘం
Host Country	ఆతిథ్య దేశం
Hawkers	హాకర్స్
Hire Purchase System	అద్దె కొనుగోలు పద్ధతి
Industry	పరిశ్రమ
Indemnity	నష్టపరిహారం
Internal Trade	స్వదేశీ వర్తకం
International Business	అంతర్జాతీయ వర్తకం
Import	దిగుమతి
International Bank for Reconstruction and Development (IBRD)- World Bank	అంతర్జాతీయ పునర్మిర్మాణము మరియు అభివృద్ధి బ్యాంకు – ప్రపంచ బ్యాంకు
Internation Monetory Fund (IMF)	అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ
Indirect Tax	పరోక్ష పన్ను
Integrated Goods and Services Tax (IGST)	సమీకృత వస్తు సేవల పన్ను
Knowledge Process Outsourcing	నాలెడ్జ్ ప్రొసెస్ అవుట్ సోర్సింగ్
Limited Capital	పరిమిత మూలధనం
Lender of last resort	అంతిమ రుణదాత
Letter of Credit	పరపతి లేఖ
Mitigation	మిటిగేషన్ (ఉపశమనం)
Mortgage	తనఖా
Micro Small and Medium Enterprises (MSME)	సూక్ష్మచిన్నతరహా మరియు మధ్య తరహా సంస్థలు
MUDRA Bank	ముద్రా బ్యాంకు
Middlemen	మధ్యవర్తులు
Mercantile Agents	వర్తక ప్రతినిధులు
Multiple Shops	బహుళ దుకాణ సముదాయము
Non-Economic Activities	ఆర్థికేతర వ్యవహారాలు
Nationalisation	జాతీయీకరణ
Non Core Activities	ప్రముఖ వ్యవహారాలు కానిది
Oligopoly	సముదాయిక గుత్త విధానం
Offer	ప్రతిపాదన
Peddlers	చిల్లర వ్యాపారులు
Promise	వాగ్దానం
Promiser	వాగ్దానకర్త
Promisee	వాగ్దానం పొందిన వ్యక్తి

Glossary.indd 322 20-07-2022 16:39:01

Previous Year	గత సంవత్సరం
Person	వ్యక్తి
Recurring Deposits	ప్రత్యావర్తిక నిక్షేపాలు
Retailer	చిల్లర వర్తకుడు
Salesmanship	విక్రయ కర్తృత్వం
Sole Proprietorship	ఏకస్వామ్య వ్యాపారం
Service Motto	సేవా దృక్పథం
Specialisation	ప్రత్యేకీకరణ
Special Drawing Rights (SDR)	ప్రత్యేక స్వీకరణ హక్కులు
South Asian Association for Regional Cooperation (SAARC)	దక్షిణ ఆసియా ప్రాంతీయ సహకార సమాఖ్య
State Warehousing Corporation-	రాష్ట్ర గిడ్డంగి కార్పోరేషన్
Subrogation	ప్రతినివేశము
Surrender Value	సరెండర్ విలువ
Social Power	సమాజాధికారం
Stakeholder	స్టేక్ హోల్డర్
Social Responsibility	సాంఘిక బాధ్యత
Share Holder	వాటాదారుడు
Self Help Group	స్వయం సహాయక సంఘం
Specialty Stores	ప్రత్యేక స్టోర్స్
Seconds Shops	సెకండ్ షాపు
State Goods and Services Tax (SGST)	రాష్ట్ర వస్తుసేవల పన్ను
Trade	వర్తకం
Tender	టెండరు
Tramps	సంచాపలు
Trade Credit	వర్తకపు రుణం
Unlimited liability	అపరిమిత రుణబాధ్యత
Voluntary Association	స్వచ్ఛంద సంఘం
Voting Rights	ఓటింగ్ హక్కు
Valid Contract	అమలు చేయగల ఒప్పందం
Void Contract	అమలుకాని ఒప్పందం
Warehouse	గిడ్డంగి
Warehousing	గిడ్డంగి సౌకర్యం
Way Bill	సరకుల రవాణా రసీదు
World Trade Organisation	ప్రపంచ వాణిజ్య సంస్థ

Glossary.indd 323 20-07-2022 16:39:01

Higher Secondary - Class XI - Commerce
List of Reviewers & Translators
TELUGU MEDIUM

Academic Coordinator

Dr. M.Ethirajulu,
Senior Lecturer,
SCERT,
Chennai-6.

Reviewers

G. Jaya Chandran,
SPL. GR. P.G. Asst (Commerce),
Dr.R.K.B.H.S.S, Thiruthani,
Thiruvallur District

G.Sasidhar
P.G.T. (Commerce)
G.B.H.S.School, Pallipat
Tiruvallur Dt

Proof Work

P. Thulasiram,
B.T. Asst (Telugu)
P.G.G.H.S.S, Egmore,
Chennai-08

Translators

Rajendra Reddy
P.G. Asst (Commerce),
R.V. G. B. H. S. School - Hosur
Krishnagiri District.

M. Murugesan
P.G. Asst (Commerce),
R. V. G. B. H. S. School - Hosur
Krishnagiri District.

G. Srinivasulu
P.G.T. (Commerce)
G.H.S.School, K.G.Kandiga
Tiruvallur Dt

G. Sekar
P.G. Asst (Commerce),
G. B. H. S. School - Denkanikota
Krishnagiri District.

Damodaran
B. T. Asst,
G. B. H. S. School - Denkanikota
Krishnagiri District.

Manohar
B. T. Asst,
G. B. H. S. School - Denkanikota
Krishnagiri District.

ICT

D. Vasuraj
P.GT. & H.O.D., (Maths),
KRM Public School, Chennai.

EMIS Technology Team

R.M. Satheesh
State Coordinator Technical,
TN EMIS, Samagra Shiksha.

K.P. Sathya Narayana
IT Consultant,
TN EMIS, Samagra Shikaha.

R. Arun Maruthi Selvan
Technical Project Consultant,
TN EMIS, Samagra Shiksha.

Wrapper Design

Kathir Arumugam

Layout

Daniel
Ashok Kumar
Yuvaraj Ravi
Balasubramani
PechiMuthu

In-House QC

Ashok kumar

Co-ordinator

Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at:

Glossary.indd 324 20-07-2022 16:39:01